*నీవూ బైబిలును అర్థం చేసికొనగలవు*

# పాత నిబంధన సర్వే

# ఆదికాండము – మలాకీ


**బాబ్ అట్లే**

**వ్యాఖ్యానములలో ప్రొఫెసరు**

**(బైబిలు వ్యాఖ్యానము)**



**BIBLE LESSONS INTERNATIONAL: MARSHALL, TEXAS**

**2002 (Revised 2010)**

# పాత నిబంధన సర్వే

## ఆదికాండము – మలాకీ

### డా. బాబ్ అట్లే

బైబిల్ లెసన్స్ ఇంటర్నేషనల్

## విషయసూచిక

I. బైబిలు పఠణానికి మంచి మార్గదర్శిని. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 5

II. ప్రారంభ ప్రసంగము

A. పదముల ప్రయోగము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 15

B. పాత నిబంధనను ఎందుకు చదవాలి. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 15

C. పాత నిబంధనను ఎలా చదవాలి. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 15

D. ప్రధాన దేశపటము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 17

E. ప్రధాన కాలరేఖ. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 18

III. తోరా

A. ఆదికాండము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 25

B. నిర్గమకాండము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 41

C. లేవీకాండము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 54

D. సంఖ్యాకాండము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 73

E. ద్వితీయోపదేశ కాండము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 82

IV. పూర్వపు ప్రవక్తలు

A. యెహోషువా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 93

B. న్యాయాధిపతులు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 103

C. రూతు (రచనలు) . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 112

D. సమూయేలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 118

E. రాజులు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 129

V. చార్టు – విభజింపబడిన రాజ్యములోని రాజులు . . . . . . . . . . . . . . . . . . . 150

VI. రచనలు

A. దినవృత్తాంతములు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 156

B. ఎజ్రా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 163

C. నెహెమ్యా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 171

D. ఎస్తేరు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 179

VII. జ్ఞాన సాహిత్యము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 187

A. హెబ్రీ పద్యకావ్యము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 192

B. గ్రంథములు

యోబు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 195

కీర్తనలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 204

సామెతలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 216

ప్రసంగి. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 223

పరమ గీతములు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 231

VIII. ప్రధాన ప్రవక్తలు

A. పాతనిబంధన ప్రవచనమునకు పరిచయము. . . . . . . . . . . . . . . . . . . 239

B. గ్రంథములు

యెషయా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 245

యిర్మీయా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 273

విలాపవాక్యములు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 282

యెహెజ్కేలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 288

దానియేలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 297

IX. చిన్న ప్రవక్తలు

హోషేయా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 304

యోవేలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 311

ఆమోసు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 319

ఓబద్యా . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 230

యోనా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 238

మీకా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 344

నహూము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 350

హబక్కూకు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 358
జెఫన్యా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 364
హగ్గయి. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 360
జెకర్యా. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 376
మలాకీ. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 384

# బైబిలును చదివి అర్థము చేసికోడానికి మార్గదర్శకాలు:

## సత్యాన్ని పరిశోధించడానికి ఒక వ్యక్తిగత పరిశోధన

మనము సత్యాని తెలిసికోగలమా? అది ఎక్కడ ఉంటుంది? తర్కానుసారముగా దీనిని మనము కనుగొనగలమా? దీనికి అంతిమ ప్రమాణం ఉందా? మన జీవితాలను, మన ప్రపంచాన్ని నడిపించగల సంపూర్ణతలు ఏవి? జీవితానికి అర్థం ఉందా? మనం ఎక్కడికి వెళ్ళుతున్నాము? ఈ ప్రశ్నలు – ఆలోచింపగల ప్రజలను వేధించే ప్రశ్నలు – ఆదికాలము నుండి ఇవి మనుష్యుల మేధస్సులను పట్టి పీడిస్తున్నాయి (ప్రసంగి 1:13-18; 3:9-11).

నా జీవిత పరిపూర్ణ కేంద్రీయత కొరకు నేను చేసిన నా సొంత పరిశోధన నాకింకా గుర్తుంది.  యౌవ్వన వయస్సులోనే నేను క్రీస్తును అంగీకరించాను. ప్రధమంగా దీనికి  కారణం మా కుటుంబనకు సంబంధించిన ప్రముఖుల ఇచ్చిన సాక్షాలు. అయితే నేను పెరిగి పెద్దయ్యే కొద్దీ నా గురించిన, నా ప్రపంచాన్ని గురించిన నాకున్న ప్రశ్నలు కూడా నాతో పాటు పెద్ద వైనాయి. కేవలం స్వల్పమైన సాంస్కృతిక మతసాంప్రదాయాల కట్టుబాట్లు నేను చదివిన అనుభవాలకు లేక సంఘర్షణలకు పూర్తి అర్థాన్ని ఇవ్వలేక పోయాయి.  నేను గందరగోళంతో, పరిశొధనలతో, ఆత్రుతో ఉన్న రోజులు అవి.  నేను నివసించే కఠిన ప్రపంచము, మృదువైన నాకు చాలాసార్లు నిరాశనే మిగిల్చింది.

ఈ ముగింపు ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయని చాలమంది చెప్పుకొన్నారు కానీ పరిశోధించిన తరువాత నేను కనుగొన్నది ఏమిటంటే వీరిచ్చిన సమాధానాలు అన్నీ కేవలము (1) సొంత వేదాంతాలు (2) పురాతన నమ్మకాలు (3) సొంత అనుభవాలు (4) మానసిక ప్రక్రియలను ఆధారం చేసుకొన్నాయి అని.  నాకు పరిశీలన, కొంత ఆధారము, కొంత విచక్షణ లాంటి ఆధారాలు నాకున్న ప్రపంచ దృక్పధానికి, సంపూర్ణ కేంద్రియతకు, నా జీవిత ఉద్దేశానికి కొంత మేరకు అవసరము.

ఇవన్నీ నేను నా సొంత బైబిలు అధ్యయనంలో కనుగొన్నాను. అటు తరువాత నా నమ్మకాన్ని దృఢపరచుకోనేందుకు ఋజువుల కొరకు వెదకటం ప్రారంభించాను. అందులో భాగంగా నేను కనుగొన్నవి: (1) బైబిలుకు ఉన్న పురావస్తు శాస్త్రముచే నిర్ధారింపబడి నమ్మదగిన చరిత్ర (2) పాత నిబంధనలోని ప్రవచనాల ఖచ్చితత్వం, (3) పదహారు వందల సంవత్సరాల ఉత్పాదన అయిన ఐక్యత గలిగిన బైబిలు సందేశము, మరియు (4) బైబిలుతో నిత్యము ఉన్న సంబంధాన్ని బట్టి జీవితాలు మార్చబడ్డాయి అని చాలామంది నాకు చెప్పిన వారి సొంత సాక్షాలు. క్రైస్తవత్వము ఒక విశ్వాసము మరియు నమ్మకాల ఐక్య పద్ధతి కలిగిఉన్నట్లు ఇది మానవ జీవితం లోని అతి క్లిష్టమైన ప్రశ్నలతో వ్యవహరించగల సామర్ధ్యంము ఇది కలిగి ఉంది.  ఇది నాకు విచక్షణ గల చట్రాన్ని మాత్రమేకాదు, బైబిలు విశ్వసంచడానికి నాకు కలిగిన అనుభవ ఉద్రిక్తానందాన్ని, నిలకడను కూడా ఇచ్చింది.

నేను లేఖనాల ద్వారా క్రీస్తును అర్థము చేసికొన్న ప్రకారము నా జీవితానికి పరిపూర్ణత దొరికిందనుకొన్నాను. ఇది ఒక ఉత్తేజక అనుభవము, వ్యాకులము నుండి విడుదల మాత్రమే అయింది. అయినా, ఈ గ్రంధానికి ఇన్ని విభిన్న అర్థాలున్నాయన్న వాదన, మరి ముఖ్యముగా  కొన్నిసమయాలలో ఒకే రకమైన సంఘాలు, వివేకాన్ని బోధించే పాఠశాలల లోపలనే ఇవి ఉన్నాయని తెలుసికొన్న మొదట్లో నేనెంత విభ్రాంతికి, బాధకు గురైయ్యానో, నాకింకా గుర్తుంది.  బైబిలు యొక్క  దైవావేశాన్ని, విశ్వాస్యతను ఉద్ఘాటించుట అనేది కేవలం ప్రారంభమే గాని,  ముగింపు కాదు. లేఖనము లోని అనేక కష్టమైన భాగాలను చాలామంది భిన్నముగా మరియు ఒకదానితో ఒకటి సంబంధము లేనట్లు వ్యాఖ్యానించి, మాదే న్యాయమైనదని ఆరోపించు కొనుచుండగా వీటిని నేను ఎలా పరీక్షించాలి లేక ఎలా త్రోసిపుచ్చాలి?

ఈ కార్య భారమే నా జీవితానికి ఉన్న గురి, విశ్వాస యాత్రగా మారింది.  క్రీస్తులో నాకున్న విశ్వాసము నాకు తెలిసి ఈ క్రింది వాటిని నాకు కలుగజేశాయి.  పురాతన సాహిత్యాని వ్యాఖ్యానించడానికి న్యాయమైన అందుబాటు కొరకు నేను వెతుకుతున్నపుడు, చరితాత్మక, సాంస్కృతి పరమైన, మతపరమైన, అనుభవపరమైన పక్షపాతం నాలోనే ఉందని తెలిసికొని ఆశ్చర్యపడ్డాను. చాలాసార్లు కేవలము నా సొంత కోణాలను

దృఢపరచుకొనేందుకు బైబిలును చదివేవాడ్ని. నా సొంత అభద్రతలను అసమగ్రత పిడివాదంతో బలపరచుకోవడానికి మాత్రమే ఇది ఉపయోగపడేది. ఇలా చేశానని నాకు తలంపుకొచ్చినప్పుడు ఎంత బాధపడ్డానో!

నేను ఎన్నటికీ నా సంపూర్ణ లక్ష్యాన్ని నెరవేర్చకోలేకపోయినా, నన్ను పక్షిపాతిని చేసే విషయాలు ఎక్కడ ఉన్నాయో వాటిని కనుగొని గుర్తించుట వలన, బైబిల్ని చదువుటలో కొంత ప్రావీణ్య తను పొందగలిగాను. నేను ఏవి చెప్పాలనుకొన్నానో వాటిని చెప్పనీయకుండా నన్ను అడ్డుకోనేవేవో గుర్తించినప్పుడు నాలోని పక్షపాత ధోరణిని తగ్గించుకోగలిగాను. వాటినుండి పూర్తిగా విడుదల పొందలేదు గాని కొంత సొంత బలహీనతలను ఎదుర్కొన గలిగాను. చాలాసార్లు వ్యాఖ్యాతే అర్థవంతంగా బైబిలు చదవడానికి అతి పెద్ద విరోధి!

నేను బైబిలు చదివేటప్పుడు నాకున్నకొన్ని పూర్వోహాలు వ్రాస్తాను, వాటిని బట్టి నీవుకూడా,ఒక పాఠకునిగా నాతో పాటు పరిశీలించి, తెలుసు కోవచ్చు.

(1) ఒక సత్య దేవుడు స్వయంగా తన్నుతాను తెలియజేసికొన్న ఒకే ఒక దైవావేశ గ్రంథం బైబిలు అన్నది నా నమ్మకము. కాబట్టి ఒక ప్రత్యేక చారిత్రాత్మక నేపథ్యములో, ఒక మానవ గ్రంథకర్త ద్వారా చెప్పబడిన అసలు దైవ గ్రంథకర్త (ఆత్మ) యొక్క ఉద్దేశ వెలుగులో ఇది వ్యాఖ్యానించబడాలి.

(2) బైబిలు ఒక సామాన్యమైన వ్యక్తికి – ప్రజలందరి కొరకు వ్రాయబడినది నా నమ్మకం. ఒక చారిత్రాత్మక మరియు సాంస్కృతిక సందర్భంలో దేవుడు తనను తానే అనుగుణ్యపరచుకొని మనతో స్పష్టంగా మాట్లాడాడు. దేవుడు సత్యాన్ని దాచుకోలేదు – మనకు విపులంగా అర్థం కావాలని ఆశించాడు. కనుక తన కాలపు కాంతిలో తప్ప మన రోజులకు తగినట్టుగా దీనిని వ్యాఖ్యానించ కూడదు. బైబిలును మొట్టమొదట వినిన లేక చదివిన వారికి కలగని భావము మనకు కలగకూడదు. మామూలు మనుష్యులు మాట్లాడుకొనే ధోరణిలో అర్థం చేసుకోనేటట్లు ఇది ఉండాలి.

(3) బైబిలు మొత్తానికి ఒకే సమాచారము, ఒకే ఉద్దేశము ఉందని నా నమ్మకము. ఇందులో కష్టమైన లేక ప్రతికూలమైన వాక్యాలున్నప్పటికి, దీనిని ఇదే సంధించుకొనదు. కాబట్టే బైబిలుకు మంచి వ్యాఖ్యత ఎవరని అడిగితే అది - బైబిలే.

(4) అసలైన మరియు దైవావేశిత గ్రంథకర్త ఇచ్చ ప్రకారం బైబిలు వాక్యాలన్నిటికీ ఒకే అర్థము ఉందని నా నమ్మకము. అసలు గ్రంథకర్త ఉద్దేశము ఖచ్చితంగా ఏంటో మనకు ఎప్పటికి అర్థం కానప్పటికీ, చాలా సూచికలు మనలను ఈ దశలో నడిపిస్తాయి:
   a) సందేశాన్ని వ్యక్తము చేయడానికి ఎన్నుకొనిన పద్ధతి (సాహిత్యానికి సంబంధించిన పద్ధతి)
   b) లేఖనాలను సేకరించిన చారిత్రాత్మక విధానం లేక/మరియు ప్రత్యేక సందర్భము
   c) గ్రంధము మొత్తములో ఉన్న సాహిత్య సందర్భముతో పాటు ఒక్కొక్క సాహిత్య భాగము
   d) ప్రతి వాచిక భాగము, సందేశమంతటితో ఏకీభవించునట్లుగా మూలగ్రంధ రూపకల్పన
   e) సందేశాన్ని చెప్పడానికి ఉపయోగించిన ప్రత్యేక వ్యాకరణ నిర్మాణము
   f) సందేశాన్ని తెలియపరుచుటకు ఉపయోగించిన పదజాలము

గ్రంధంలోని భాగాలను చదివేటప్పుడు పైన చదివిన విషయాలు మన గురిగా ఉండాలి. బైబిలును అర్థవంతముగా చదవడానికి నేను అనుసరించిన పద్ధతిని వివరించడానికి మునుపు, విభిన్నరకాల వ్యాఖ్యానాలకు కారణమైన యుక్తముకాని కొన్ని పద్ధతుల ఉపయోగాన్ని గురించి వివరిస్తాను. ఆ హేతుకలను కచ్చితంగా వదిలిపెట్టాలి:

(1) బైబిలు లోని సాహిత్య సందర్భానుచిత గ్రంధాలను పట్టించుకోకుండా, ప్రతి వాక్యాన్ని, అసంపూర్ణ వాక్యాలను, ఇంకాచెప్పాలంటే విడి విడి పదాలను సయితం గ్రంథకర్త తలంపులతో లేక విశాల ఉద్దేశాలతో సంబంధము లేని వివరణలను కూడా సత్యాలనే చెప్పడము. దీనినే మామూలాగా "ప్రూఫ్-టెక్స్టింగ్" అని పిలుస్తారు.


(2) గ్రంధాల చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, వాటికి బదులు ఏవైతే మూల గ్రంధానికి కొద్దో గొప్పో లేక అసలు పూర్తిగా బలపరచకుండా ఉంటాయో వాటిని పొందుపరచడం.

(3) గ్రంధాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, ఇదేదో ఈ దినపు ఆధునిక క్రైస్తవుల కొరకు వ్రాయబడిన పట్టణ ప్రాతఃకాల వార్తాపత్రిక లాగా చదవడం.


(4) పుస్తకాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను, దృష్టాంతాల ద్వార త్రోసిపుచ్చి, ఆది గ్రంధకర్త ఉద్దేశముతోగాని, అసలు ఆదిమ శ్రోతలతో గాని సంబంధం లేని తత్వ/వేదాంత జ్ఞానముతో సందేశాన్ని ఇవ్వడము.

(5) ఒకని సొంత మతపద్ధతులను, చిన్న సిద్ధాంతాలను, సమకాలీన అంశాలు ఏవైతే అసలు గ్రంథకర్త ఉద్దేశాలకు సంభందించి ఉండవో వాటిని ఉంచి, అసలు సందేశాన్ని త్రోసిపుచ్చి, మార్చి వేయడము. తరచుగా ఈ విపరీతము ఎప్పుడు జరుగుతుందంటే ఉపన్యాసకుడు బైబిలును తనకు అనుకూలముగా మార్చుకొని చదివినప్పుడు. దీనినే మామూలుగా "రీడర్ రెస్పాన్స్" ("గ్రంధం-నాకు -తోచినట్లు" వ్యాఖ్యానము) అని సూచిస్తారు.

మానవ వ్రాతమూలకాన్నిటిలో, సమాచారాలలో సంబంధమున్న కనీసపు అంతర్భాగాలను మూడు కనుగొనవచ్చు:




గతంలో ఈ మూడింట్లో ఏదో ఒక అంశాన్ని పలురకాల చదివే పద్ధతుల కొరకు వాడేవారు. అయితే దైవావేశిమైన బైబిలును ఉన్నది ఉన్నట్లు చెప్పాలంటే, సవరించిన క్రింది రేఖాచిత్రం ఎక్కువ అనుగుణమైనది:




వాస్తవానికి వివరణ ప్రక్రియలో అంతర్భాగాలైన ఈ మూడింటిని పొందు పరచాలి. అయితే పరిశీలన చేసికోవడానికి మొదటి రెండు అంతర్భాగాల పైన నా వ్యాఖ్యానము కేంద్రికరింప బడింది: మూల గ్రంథకర్త మరియు మూల వాక్యము. నాకు వచ్చిన నిందలకు నా ప్రతిస్పందన (1) మూలపాఠాన్ని దృష్టాంతముగా లేక ఆధ్యాత్మికంగా చేయడం మరియు (2) "రీడర్ రెస్పాన్స్ " వ్యాఖ్యానము (ఏమి నాకు అర్ధమైనదో అది). నిందలు ప్రతి రంగంలో వస్తాయి. మనము ఎప్పుడూ మన హేతువులను, పక్షపాత ధోరణలను, సాంకేతిక పరిజ్ఞానాలను అన్వయాలను తనిఖి చేసుకొంటూ ఉండాలి. అయితే మన వ్యాఖ్యానాలకు కొలబద్దలు, హద్దులు, సూచనలు లేనట్లయితే తనిఖీ చేసుకోవడం

ఎలా? ఇక్కడే నేను వీలైనంత విలువైన వ్యాఖ్యనాన్ని ఇవ్వడానికి, గ్రంథకర్త యొక్క ఉద్దేశము మరియు మూలగ్రంధ విధానము నాకు సూచనలను అందించాయి.

చదవడానికి తగని సాంకేతిక పరిజ్ఞానం వెలుగులో స్థిరంగా కొనసాగడానికి, పరిశీలించుకోవడానికి, అర్ధవంతముగా బైబిలు చదవడానికి, వ్యాఖ్యానించడానికి ఎన్నుకోవలసిన విధానాలు ఏవి?

ఈ సందర్భములో ఒకే రకమైన వాటిని వ్యాఖ్యానించడానికి అవసరమయ్యే ప్రత్యేక మెళుకువలు గురించి నేను వివరించడం లేదు గాని బైబిలులోని అన్ని వ్యాక్యాలకు ఉపయోగపడే ధృడమైన గూడార్ధం నిచ్చే సహజ సూత్రాలను చెపుతాను. ప్రత్యేకమైన పుస్తకాలను అర్ధం చేసికోవడానికి చదవవలసిన మంచి పుస్తకం ఏదంటే Gordon Fee and Douglas Stuart చే వ్రాయబడిన *How To Read The Bible For All Its Worth*, Zondervan ముద్రింపబడవిన (*హౌటు రీడ్ ది బైబిలు ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* రచయితలు: గోర్డాన్ ఫీ మరియు డగ్లాస్ స్టువర్ట్, ముద్రణ: జొన్డెర్వాన్).

మొదట నా విధానము పాఠకుడు పరిశుద్ధాత్మచే వెలిగింపబడుట పైన కేంద్రీకరించాను. ఇలా వెలిగింపబడుట నాలుగు వ్యక్తిగత పఠన వృత్తాల ద్వారా జరుగుతుంది. ఇది ఆత్మను, గ్రంధ అంశాన్ని, పాఠకుని ప్రముఖులుగా ఉంచుతుందే గాని, అధమముగా కాదు. ఇది పాఠకుని అనుచిత వ్యాఖ్యాతల ప్రేరణ నుండి కూడా రక్షిస్తుంది. నేనిలా చెప్పడం విన్నాను: "బైబిలు వ్యాఖ్యానాలకే పరిమితమైపోయింది" అని. ఇది వ్యాఖ్యానాలను తక్కువ చేయడం కాదు గాని ఉపయోగించడానికి సరియైన సందర్భము ఉండాలన్నదే నా విన్నపము.

మనము గ్రంథములోని వాక్యాల ద్వారానే మన వ్యాఖ్యానాలను బలపరచుకోవాలి. కనీస పరిశీలకు ఐదు విధానాలు ఉన్నాయి:

(1) చారిత్రాత్మక నేపధ్యము
(2) సాహిత్య సందర్భము
(3) వ్యాకరణ నిర్మాణములు (శబ్దప్రయోగము)
(4) సమకాలీన పద ప్రయోగం
(5) తగిన సమాంతర వాక్యభాగాలు

మన వ్యాఖ్యానాలకు తగిన కారణాలు మరియు తార్కాణాలు మనమే అందించకలిగి ఉండాలి. మన విశ్వాసానికి, కార్యాలకు బైబిలు ఒకటే మనకున్న మూలాధారము. విచారకర విషయమేమిటంటే ఇది ఏమైతె బోధిస్తున్నదో లేక నొక్కిచెప్పుతున్నదో దానినే తరచుగా క్రైస్తవులు అంగీకరించరు.

వ్యాఖ్యాన ప్రావీణ్యత కొరకు రూపించబడిన నాలుగు పఠనా వలయాలు:

(1) మొదటి పఠనావలయం
  a) పుస్తకాన్ని ఒక్కసారిగా చదివి పూర్తి చేయి. మరొక విభిన్న తర్జుమాతో మళ్ళీ చదువు, ఈసారి వీలైతే విభిన్న సిద్ధాంతము ఉన్న తర్జుమాలో చదువు
    i. పద పదానికి (NKJV, NASB, NRSV)
    ii. చలనశీలతతో సరిసమానమైన (TEV, JB)
    iii. వ్యాఖ్యానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)
  b) పుస్తకమంతటిలో ఉన్న మూల ఉద్దేశము కొరకు చూడండి. ఇతివృత్తం గుర్తించండి.
  c) (వీలైతే) ఇతివృత్తాన్నిలేదా మూల ఉద్దేశాన్ని సూచించే ఒక సాహిత్య భాగాన్ని, ఒక అధ్యాయాన్ని, ఒక పేరాగ్రాఫ్ ను లేక ఒక వాక్యాన్ని వేరుచేయండి.
  d) ప్రధానమైన సాహిత్యాన్ని గుర్తించు

i. పాతనిబంధన గ్రంధం

1. హీబ్రూ వివరణాత్మకము
2. హీబ్రూ కావ్యము (జ్ఞాన సాహిత్యము, కీర్తనలు)
3. హీబ్రూ ప్రవచనాలు (గధ్యము, పధ్యము)
4. ధర్మశాస్త్ర సాంకేతికాలు

ii. క్రొత్త నిబంధన

1. వృత్తాంతాలు (సువార్తలు, అపోస్తులుల కార్యాలు)
2. ఉత్తరాలు/పత్రికలు
3. అంత్యకాల సాహిత్యాలు

(2) రెండవ పఠన వలయం

a) మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, ప్రాముఖ్యమైన అంశాలు లేక సంగతుల కొరకు వెతకండి.
b) ప్రధానమైన అంశాలను గుర్తించి, వాటిలో ఉన్న ముఖ్య విషయాలను సంగ్రహముగా వ్రాసుకోండి.
c) మీ ఉద్దేశానికి సంబంధించిన వాక్యాలను పరిశీలించి విశద పరచుకోండి.

(3) మూడవ పఠన వలయం

a) మళ్ళీ మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, వ్రాయబడిన బైబిలు గ్రంధములో నుండే చారిత్రాత్మక పరిస్థితులను, ప్రత్యేక సందర్భాలను గుర్తించండి.
b) బైబిలు గ్రంధములో ప్రస్తావించిన చారిత్రాత్మక సమాచారాల పట్టిక తయారు చేయండి.
   i. గ్రంధకర్త
   ii. కాలము
   iii. గ్రహీతలు
   iv. వ్రాయడానికి గల ప్రత్యేక కారణం
   v. వ్రాయడానికి గల ఉద్దేశానికి సంబంధించిన సంస్కృతిక కోణాలు
c) బైబిలులో ఏ భాగాన్నైతే వ్యాఖ్యానిస్తున్నావో దాని రూపురేఖను పేరాగ్రాఫ్ స్థాయిలో విస్తరించుకో. సాహిత్య భాగాన్ని ఎప్పుడూ గుర్తించి రూపొందించుకో. ఇవి చాలా అధ్యాయాలు కావచ్చు లేక పేరాగ్రాఫ్ లు కావచ్చు. ఇది అసలు గ్రంధకర్త యొక్క తర్కాన్ని మరియు విషయము యొక్క నిర్మాణాన్ని అనుసరింపచేస్తుంది.
d) నీవు అధ్యయన ఉపకరణాలను ఉపయోగించుకొని చారిత్రాత్మక పరిస్థితులను పరిశీలించుకో.

(4) నాల్గవ పఠన వలయం

a) ప్రత్యేకమైన సాహిత్య భాగాన్ని విభిన్న తర్జుమాలో మరొకసారి చదవండి
b) సాహిత్య లేక వ్యాకరణ నిర్మాణాల కొరకు చూడండి
   i. పలుమార్లు వస్తున్న వచనాలు
   ii. పలుమార్లు వస్తున్న వ్యాకరణ నిర్మాణాలు
   iii. విభేదించుకొనే అంశాలు
c) ఇవ్వబడిన అంశాలను పట్టికచేయండి
   i. ప్రాముఖ్యమైన షరతులు
   ii. అసాధారణ షరతులు

iii. ముఖ్యమైన వ్యాకరణ నిర్మాణాలు

iv. విశేషించి కష్టమైన పదాలు, ఉప వాక్యాలు, మరియు వాక్యాలు

d) పొంతన ఉన్న సమాంతర విషయాలు కొరకు చూడండి

i. వీటిని ఉపయోగించి నీ అంశము మీద స్పష్టంగా బోధించగలిగిన విషయాలు చూడండి

a. "సిస్టమాటిక్ థియాలజీ" పుస్తకాలు

b. అన్వయింప బడిన బైబిళ్ళు

c. పదాల పట్టికలు

ii. నీవు వ్రాసిన దానిలో ప్రతికూలమైన జతలు ఉన్నాయోమో చూడు. బైబిలు సత్యాలు చాలా తార్కిక పరమైన జతలుగా ఉంటాయి. బైబిలు యొక్క బిగువును పూర్తిగా అర్థం చేసికొనక పోవడంవలననే మత శాఖలు ఏర్పడ్డాయి. మన వ్యాఖ్యానంలో శాస్త్ర సిద్ధమైన సమతౌల్యం ఉంచుటకు బైబిలు మొత్తం దైవావేశం కనుక సందేశం యొక్క పూర్తి అర్థం కొరకు వెతకాలి.

iii. ఒకే పుస్తకం, ఒకే గ్రంథకర్త, ఒకే రకములో ఉన్న సమంతరాల కొరకు చూడంది. బైబిలు తనకుతానే మంచి వ్యాఖ్యత ఎందుకంటే దీనికి ఉన్నది ఒకే గ్రంథకర్త, ఒకే ఆత్మ.

e) చారిత్రాత్మక పరిస్థితులను మరియు సందర్భాలను గమనించడానికి మీ అధ్యయన ఉపకరణాలను ఉపయోగించండి.

i. అధ్యయన బైబిళ్ళు

ii. బైబిలు యొక్క సర్వ విద్యాసంగ్రహమనే గ్రందాలు, చిన్ని పుస్తకాలు మరియు నిగ్గంటువులు.

iii. బైబిలు ఉపోద్ఘాతాలు

iv. బైబిలు వ్యాఖ్యానాలు (నీవు అధ్యయనం చేసే ఈ సమయంలో నీ వ్యక్తిగత అధ్యయనం సరిచేసికోనుటకు గతము మరియు వర్తమాన విశ్వసించిన సమాజాన్ని ఆహ్వానించు).

ఈ సమయంలో అన్వయింపు వైపు తిరుగుదాము. ఇప్పటివరకు విషయాన్ని ఉన్నది ఉన్నట్లు ఎలా అర్థం చేసికోవాలో చూసాము. ఇప్పుడు దానిని మీ జీవితానికి, సంస్కృతికి అన్వయించుకోవాలి. నేను బైబిలు యొక్క ఆధిపత్యాన్ని ఇలా నిర్వచిస్తాను. "బైబిలు అసలు గ్రంథకర్త ఆ రోజులలో ఏమి చెప్పాడో ఆ సత్యాన్ని ఈ రోజులకు అన్వర్తించుకోవడమే"

ఆసలు గ్రంథకర్త కాలము మరియు తర్కము ప్రకారం ఏమి ఆశించాడో దాన్ని ముందు అనుసరించి తరువాత వ్యాఖ్యానించాలి. దాని కాలములో బైబిలు ఏమి చెప్పిందో తెలుసుకొనక పోతే దానిని మన రోజులకు అన్వర్తించుకోలేము. బైబిలు వాక్యాలు అర్థం కాకపోతే అవి ఎప్పటికి అర్థం కావు.

పేరాగ్రాఫ్ స్థాయిలో నీవు విశ్లేషించిన క్లుప్త అంశాలు (చదివే క్రమం #3) నీ నడిపింపు. దరఖాస్తు పేరాగ్రాఫ్ స్థాయిలో ఉండాలి గాని పదాల స్థాయిలో ఉండకూడదు. సందర్భాలను బట్టి పదాలకు అర్థం ఉంటుంది; అసంపూర్ణ వాక్యాలు సందర్భాని బట్టి అర్థము యిస్తాయి. సందర్భాన్ని బట్టి వాక్యాలు అర్థాన్నిస్తాయి. వాఖ్యాన ప్రక్రియలో సమకూడిన దైవావేశిత వ్యక్తి ఎవరంటే ఒక్క అసలు గ్రంథకర్త మాత్రమే. పరిశుద్ధాత్మ వెలుగు నడిపింపును కేవలము మనము అనుసరించే వారు మాత్రమే. అయితే వెలిగింపబడడమంటే దైవావేశితము పొందడమని కాదు. "ప్రభువు ఇలా చెప్పుతున్నాడు" అని చెప్పడానికి అసలు గ్రంథకర్త ఉద్దేశానికి మనలను మనము అప్పచెప్పుకోవాలి. ప్రాముఖ్యంగా మొత్తము రచన యొక్క సహజ ఉద్దేశానికి సంబంధించి దరఖాస్తు ఉండాలి. ప్రత్యేక సాహిత్య భాగాలు మరియు పేరాగ్రాఫ్ స్థాయిలు, ఆలోచనల యొక్క ఉత్పత్తి.

మన దైనందిక వ్యవహారములు మన బైబిలు వ్యాఖ్యానము కాకూడదు, బైబిలునే మాట్లాడనివ్వాలి. ఇలా చేయాలంటే మనము అంశము యొక్క సూత్రాల వైపునకు లాగబడాలి. అంశము సిద్ధాంతాన్ని బలపరిచినప్పుడే దీనికి విలువ. దురదృష్టవశాత్తు చాలాసార్లు మన సిద్ధంతాలు కేవలం "మన" సిద్ధాంతాలే - పాఠ్యము యొక్క సిద్ధంతాలు కావడము లేదు.

బైబిలుని అన్వయించు కొనేటప్పుడు గుర్తించుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే (ప్రవచనాలలో తప్ప) ఒక ప్రత్యేక బైబిలు వాచనానికి ఒకే ఒక భావమే అర్ధవంతమైనది. అసలు గ్రంథకర్త తన రోజులలో ఏ విపత్తు అవసరాన్ని ఉద్దేశించి వ్రాసాడో ఆదే భావమై ఉండాలి. ఈ ఒక్క భావము నుండే అవసరమైన అనేక అర్థాలు ఉత్పత్తి అవుతాయి. అన్యయించుకొనే వారి అవసరాలను ఆధారం చేసికొని అర్థాలు ఉన్నా అవి అసలు గ్రంథకర్త అర్థానికి సంబంధించి ఉండాలి.

ఇప్పటివరకు నేను వాఖ్యనము మరియు అన్వర్తింపులలో చేరిక ఉండే తర్కము మరియు పాఠ్య అనుసరణలను గురించి తర్కించాను. ఇప్పుడు ఆత్మ వైపుగా ఉన్న వ్యాఖ్యానమును గురించి క్లుప్తంగా వివరిస్తాను. ఈ క్రిందివి నాకెంతగానో సహాయపడ్డాయి:

(1) ఆత్మ సహాయము కొరకు ప్రార్థించండి (1 కొరింథి. 1:26-2:16).

(2) వ్యక్తిగత క్షమాపణ మరియు తెలిసి చేసిన పాపముల పరిహారము కొరకు ప్రార్థించండి (చూ. 1 యోహాను 1:9)

(3) దేవుని గురించి తెలిసుకోవడానికి మరింత ఆశ కలగాలని ప్రార్థించండి (చూ. కీర్త. 19:7-14; 42:1; 119:1 సగం).

(4) వెంటనే మీ సొంత జీవితానికి ఏ నూతన దృక్పధాన్నైనా అన్వయింపజేసికోండి .

(5) వినయముగా ఉండి నేర్చుకోవాలనే తపన కలిగి ఉండండి.

తర్క విధానాన్ని మరియు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు విధానాన్ని రెంటిని సమతూల్యము చేయడము చాల కష్టం. ఈ రెంటిని సమతౌల్యము చేయడానికి క్రింద ఇవ్వబడిన ఉదాహరణలు నాకు సహాయపడ్డాయి:

(1) James W. Sire, Scripture Twisting (జేమ్స్ డబ్ల్యు. సైర్, *స్క్రిప్చర్ ట్విస్టింగ్*), పేజీలు.17-18 నుంచి:

"దేవుని ప్రజల మనసులకు వెలిగింపు వస్తుంది – కేవలము ఒక ఆత్మ కార్యమే కాదు. బైబిలుపరమైన క్రైస్తవ్యములో గురు తరగతులు ఉండవు, వెలిగించము గాని ఉండదు, సరియైన వ్యాఖ్యానము తీసికొని వచ్చే ప్రజలు ఉండరు. కాబట్టి ఎవరికైనా పరిశుద్ధాత్మ వ్యాఖ్యానము చేయుటకు ప్రత్యేక జ్ఞానం, తెలివి, ఆత్మ నడిపింపు కలిగి ఉంటే వారు దానిని ఒక హోదాగా ఎంచకూడదు. ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నా, వ్యాఖ్యానించడానికి బైబిలే అధికారి. దాని ద్వారానే ఒకరు నేర్చుకోవాలి, తీర్మానించాలి ప్రతిపాదించాలి. సంగ్రహించి చెప్పాలంటే బైబిలంతటి మీద నాకు కలిగిన ఊహ ఏమిటంటే ఇది మానవ జాతికి దేవుడు బయలు పరచిన సత్యము. అది మాట్లాడే విషయాలకు అదే చివరి అధికారి. ఇదేమి అర్థము కాని ఒక అద్భుతము కాదు. ప్రతి సంస్కృతి లోని సామాన్య మానవునికి చాలినంతగా అర్థమవుతుంది."

(2) Kierkegaard మీద, Bernard Ramm దీనిని కనుగొన్నాడు, *Protestant Biblical Interpretation* (బెర్నార్డ్ రామ్ లో కనుగొన్న కిర్కేగార్డ్, [*ప్రొటెస్టంట్ బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్*] ((Grand Rapids, Mich.: Baker Book House, 1970) పే. 75:

కిర్కేగార్డ్ ప్రకారం నిజంగా బైబిలు చదవాలంటే అందులోని వ్యాకరణము, చరిత్ర అర్థం చేసికోవడం చాలా అవసరము. "బైబిలును ఒక దేవుని పలుకులా చదవాలంటే తన హృదయంలో, తన నోటితో, తన బొటని వేలిపైన లేచి – ఆతృతతో, దేవునితో మాట్లాడుతూ చదవాలి. బైబిలును ఆలోచన లేకుండా లేక నిర్లక్ష్యంగా లేక ఒక పాఠ్య పుస్తకంలాగా, లేక ఒక ఆచారముగా చదివితే దేవుని వాక్యాని చదివినట్లు కాదు. ఒకడు దీనిని ప్రేమ లేఖ చదివినట్లు చదివితే దేవుని వాక్యాన్ని చదివినట్లు."

(3) H. H. Rowley, *The Relevance of the Bible* (హెచ్. హెచ్. రోలె *ది రెలెవెన్సె ఆఫ్ ది బైబిల్*) పే. 19లో చెప్పినట్లు:

"కేవలం జ్ఞానంతో బైబిలుని అర్థం చేసికొన్నంత మాత్రాన అందులోని సంపదనంతా పొందినట్లు కాదు. అవి ఉపయోగపడవని కాదు గాని పూర్తి అర్థానికి అవి మాత్రమే సరిపోవు. ఆ ఆత్మ సంబంధ అవగాహనకు మేధస్సుకు మించిన మరికొంత ఏదో అవసరమై ఉంది. ఆత్మ విషయాలను గ్రహించడానికి ఆత్మే అవసరమై ఉంది. బైబిలు విద్యార్థులు ఆత్మ విషయాలను అంగీకరించే ప్రవర్తన కలిగి ఉండాలి. అలాగే దేవుని తెలుసుకొనే ఆతృత కలిగి వాళ్ళను వారు దేవునికి అప్ప చెప్పుకోవాలి. శాస్త్రీయమైన నేర్పుకు మించి. గ్రంధాలన్నిటిలోని అత్యున్నత సంపదను స్వాధీనపరచుకోవాలి."

*Study Guide Commentary* ఈ క్రింది పద్ధతుల ద్వారా మీ వ్యాఖ్యాన విధానాలకు సహాయ పడుటకు వీలైన విధంగా రూపొందించ బడినది:

1. ప్రతి పుస్తకానికి ముందు పరిచయ పలుకులు క్లుప్తంగా ఇవ్వబడ్డాయి. "చదివే ప్రక్రియ #3" చదివిన తరువాత ఈ సమాచారాన్ని పరిశీలించండి.
2. ప్రతి అధ్యాయ ప్రారంభంలో సందర్భ ప్రవీణతలు ఇవ్వబడ్డాయి. విద్యా విభాగాలు ఎలా నిర్మించబడ్డాయో చూడడానికి ఇవి మీకు సహాయం చేస్తాయి.
3. ప్రతి అధ్యాయం లేక విద్యా విభాగాల ప్రారంభంలో పెద్ద పేరాగ్రాఫ్ విభజనలు మరియు అనేక అధునిక తర్జుమాల నుండి వాటి వివరణ ఇవ్వబడింది:
   a. ది యునైటెడ్ బైబిలు సొసైటీ గ్రీక్ టెక్స్ట్, సవరించిన నాల్గవ ముద్రణ (UBS4)
   b. ది న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు, 1995 అధునిక (NASB)
   c. ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (NKJV)
   d. ది న్యూ రివైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ (NRSV)
   e. టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (TEV)
   f. ది జెరూసలెం బైబిలు (JB)

   పేరాగ్రాఫ్ విభజనలు దైవపేశంతో జరిగినవి కావు. అవి సందర్భాన్ని బట్టి నిర్ధారించబడినవి. విభిన్న తర్జుమా సిద్ధాంతాల నుండి అనేక అధునిక తర్జుమాలను పోల్చి, అసలు గ్రంథకర్త ఉద్దేశాన్ని విశ్లేషించగలిగాము. ఒకొక్క పేరాగ్రాఫ్ ఒకొక్క పెద్ద సత్యాన్ని కలిగి ఉంది. దీనిని "విషయ వాక్యము" లేక "మూల వాక్యము యొక్క కేంద్రము" అని పిలుస్తారు. ఈ సమాలోచనే సరైన చారిత్రాత్మక, వ్యాకరణ వ్యాఖ్యానానికి కీలకము. ఎవరైన వ్యాఖ్యానించినా, బోధించినా, ఉపన్యసించినా ఒక పేరాగ్రాఫ్ కంటే తక్కువ చేయకూడదు! ఇంకా గుర్తించుకోవలసిన విషయం ఏమిటంటే ఒక పేరాగ్రాఫ్, దాని చుట్టూ ఉన్న పేరాగ్రాఫ్ లతో సంబధం కలిగి ఉంటుంది. అందుకనే మొత్తం పుస్తకం లోని పేరాగ్రాఫ్ స్థాయి రూపురేఖలు చాల ముఖ్యము. దైవాపేశుడైన అసలు గ్రంథకర్త అంశము యొక్క న్యాయ పరంపరము ఏమైతే ఉందో దానిని మనం అనుసరించ వలసి ఉంది.
4. నోట్స్ వాక్యము వెంబడి వాక్యాన్ని అనుసరిస్తాయి. ఇవి అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశాలను అనుసరించుటకు మనలను బలవంతం చేస్తాయి. అనేక విషయాల నుండి సమాచారాన్ని ఈ నోట్స్ అందిస్తాయి:
   a. సాహిత్య విషయాలు
   b. చారిత్రాత్మక, సాంస్కృతిక దృక్పధాలు
   c. వ్యాకరణ సమాచారము
   d. పదముల ధ్యానము
   e. సంభందించిన సమాంతర వాక్యాలు

5. కొన్ని ముఖ్య వ్యాఖ్యాన సందర్భాలలో, అనేక ఆధునిక తర్జుమాల ద్వారా న్యూ అమెరికన్ స్టాండర్డ్ వెర్షన్ (ఆధునిక1995) ముద్రణ ఇవ్వబడినది:
   a. The New King James Version (NKJV) (ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (NKJV), ఇవి "టెక్సుస్ రేసెప్తుస్" చేతివ్రాత విషయాలను అనుసరించింది.
   b. The New Revised Standard Version (NRSV) (ది న్యూ రివైస్డ్స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ఎస్ వి), ఇది నేషనల్ కౌన్సిల్ అఫ్ చర్చెస్ వారి రేవైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ నుంచి వాక్యానికి వాక్యం పునర్విమర్శ
   c. The Today's English Version (TEV) (ది టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (TEV), ఇది అమెరికన్ బైబిలు సొసైటి నుంచి క్రియాశీలక సరియైన తర్జుమ.
   d. The Jerusalem Bible (JB) (ది జెరూసలెం బైబిలు (జె బి), ఇది ఫ్రెంచ్ కాతోలిక్ డైనమిక్ సరియైన తర్జుమా ను ఆధారము చేసికొన్న ఇంగ్లీష్ తర్జుమా.
6. ఎవరైతే గ్రీకు భాషను చదవలేరో, ఇంగ్లీష్ తర్జుమాలను పోల్చుకోవడం వలన సమస్యలను గుర్తించడానికి ఇది సహాయ పడుతుంది.
   a. చేతివ్రాతల తేడాలు
   b. పదాల అర్థాలకు ప్రత్యామ్నాయాలు
   c. మరియు కట్టడాలు మరియు వ్యాకరణ సమస్యలు
   d. సంధిగ్ధమైన విషయాలు
7. ప్రతి అధ్యాయ ముగింపులో చర్చించడానికి తగిన ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి ఆ యా అధ్యాయాలలో ఉన్న విషయాల ముఖ్య వ్యాఖ్యానాన్ని ఎదుర్కొనడానికి ఇవ్వబడ్డాయి.

*Study Guide Commentary* (స్టడీ గైడ్ కామెంటరీ) సంచికలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి:

| | |
|---|---|
| Vol. 0 | "You Can Understand the Bible" (యు కెన్ అండర్స్టాండ్ ది బైబిలు) సెమినారు |
| Vol. 1 | The First Christian Primer (ది ఫస్ట్ క్రిష్టియన్ ప్రీమెర్): మత్తయి |
| Vol. 2 | The Gospel According to Mark (ది గాస్పెల్ అకార్డింగ్ టు మార్క్): మార్కు మరియు 1 & 2 పేతురు |
| Vol. 3A | Luke the Historian (లూక్ ది హిస్టోరియన్): లూకా సువార్త (2003లో లభ్యము) |
| Vol. 3B | Luke the Historian (లూక్ ది హిస్టోరియన్): అపోస్తులుల గ్రంధము (2003లో లభ్యము) |
| Vol. 4 | The Beloved Disciple's Memoirs and Letters (ది బిలవ్డ్ డిసైపిల్స్ మెమోరీస్ అండ్ లెటర్స్): యోహాను సువార్త మరియు 1, 2, 3 యోహాను |
| Vol. 5 | The Gospel According to Paul (ది గాస్పెల్ అకార్డింగ్ టు పాల్): రోమీయులకు వ్రాసిన పత్రిక |
| Vol. 6 | Paul's Letters to a Troubled Church (పాల్స్ లెటర్స్ టు ఎ ట్రబుల్డ్ చర్చ్): 1, 2 కొరింథీయుల పత్రికలు (2002 నుండి అందుబాటులో ఉంది) |
| Vol. 7 | Paul's First Letters (పాల్స్ ఫస్ట్ లెటర్స్): గలతీయులకు మరియు 1, 2 థెస్సలోనీయులకు వ్రాసిన పత్రికలు |
| Vol. 8 | Paul's Prison Letters (పాల్స్ ప్రిజన్ లెటర్స్): కొలస్సీయులకు, ఎఫెసీయులకు, ఫిలోమోను, ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలు |
| Vol. 9 | Paul's Fourth Missionary Journey (పాల్స్ ఫోర్త్ మిషనరి జర్నీ): 1 తిమోతి, తీతు, 2 తిమోతి |

Vol. 10 The Superiority of the New Covenant (ది సుపీరియర్టీ ఆఫ్ ది న్యూ కావెనెంట్): హెబ్రీయులకు వ్రాసిన పత్రిక

Vol. 11 Jesus' Half-Brothers Speak (జీజస్ హాఫ్-బ్రదర్స్ స్పీక్): యాకోబు మరియు యూదా పత్రికలు

Vol. 12 Hope in Hard Times—The Final Curtain (హోప్ ఇన్ హార్డ్ టైమ్స్-ది ఫైనల్ కర్టెన్: ప్రకటన

Vol. 1AOT How It All Began (హౌ ఇట్ ఆల్ బిగాన్): ఆదికాండము 1-11

# ప్రారంభ ఉపన్యాసం

I. సహజంగా ఉపయోగించే పదాల నిర్వచనము

A. దేవుని యొక్క పేర్లు

1. ఎల్ (El)
2. ఎలోహిము (Elohim)
3. యెహోవా (YHWH)
4. అదోను (Adon)
5. ఎల్ షద్దాయి (El Shaddai)

B. పాఠ్యగ్రంధాల మరియు తర్జుమాల పేర్లు

1. మెసోరిటిక్ పాఠ్యము (Masoretic Text (MT)
2. సెప్ట్యూజింట్ (Septuagint (LXX)
3. వల్గేట్ (Vulgate)
4. మిద్రాష్
   a. హలకా (Halakah) – తోరా మీద వ్యాఖ్యానము
   b. హగ్గడ (Haggada) - మొత్తము పా.ని. లోని కథలు మరియు ఉపమానాలు
5. తల్మడ్ (Talmud)
   a. మిష్నా (Mishnah) – తోరా మీద మునుపటి ప్రాముఖ రబ్బీల నుండి వచ్చిన నోటిపరంపరలు
   b. గమార (Gemara) – మిష్నా మీద ఆ తరువాత వచ్చిన రబ్బీల వాఖ్యానము
6. తర్గమ్స్ (Targums)
7. మృతసముద్ర చుట్టలు (Dead Sea Scrolls)

II. పాత నిబంధనను ఎందుకు చదవాలి

A. యేసు మరియు అపోస్తులలు కలిగి ఉండిన లేఖనము ఇది ఒకటే. తరచూ దీని నుండే వారు ఉదహరించారు.

B. ఇది దేవుని యొక్క స్వీయబయలుపాటు. ఇది ఆత్మప్రేరణ గలది.

1. మత్తయి 5:17 సంగం
2. 2 తిమోతి 3:15-17
3. 1 కొరింథీయులు 2:9-13
4. 1 థెస్సలోనీకయులకు 2:13
5. 1 పేతురు 1:23-25
6. 2 పేతురు 1:20-21
7. 2 పేతురు 3:15-16

C. ఇది మన కొరకు వ్రాయబడింది.

1. రోమీయులకు 4:23-24; 15:4
2. 1 కొరింథీయులకు 9:9-10; 10:6, 11

D. క్రైస్తవులు దీనికి ఎలా స్పందించాలి?

1. అనేక చారిత్రాత్మక సమీకరణలు
2. పూర్తిగా అనుసరించడం
3. పూర్తిగా పట్టించుకొనక పోవడం
4. దీనిని ఒక బయలుపాటు వలె గౌరవించడం, తప్పని విధివలె కాదు
5. ఇది రక్షణ కొరకు ఉద్దేశింపబడింది కాదు
   a. రోమీయులకు 4
   b. అపోస్తులుల కార్యములు 15; గలతీయులకు 3
6. హెబ్రీయులకు
7. ఇది మానవుని దేవుని చేత ఇవ్వబడిన బయలుపాటు. మన జీవితాలలో దీనికి ఒక ఉద్దేశ్యము ఉంది. క్రొ.ని. కు ఇది ఒక పునాదిని నిర్మిస్తున్నది (నెరవేర్పు కొరకు ఇవ్వబడిన వాగ్ధానము)

## III. మనము పాత నిబంధనను (బైబిలు) ఎలా చదవాలి, కొన్ని ప్రాధాన విశ్లేషణాత్మక సూత్రాలు:

A. బైబిలు ఒక సాధారాణ మానవ భాషలో వ్రాయబడింది:

1. దేవుడు సత్యాన్ని దాచిపెట్టుటలేదు.
2. మనము అర్ధము చేసికొనేట్లు దేవుడే తనను తాను అనుకూలపరచుకొన్నాడు.

B. అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశానుకూలంగా విశ్లేషించడమే అసలైన వ్యాఖ్యానం. గ్రంధకర్త ద్వారా ఉపయోగించబడిన సాధారణ పదాల అర్ధాలు మరియు అసలు శ్రోతల ద్వారా అర్ధము చేసికోబడిన విధంగా చేయడం ద్వారానే ఇది వీలవుతుంది. కాబట్టి, వాక్యాన్ని సరిగా విశ్లేషించడానికి ఈ క్రింది సమాచారాన్ని తప్పనిసరిగా పరిగణించుకోవాలి:

1. చారిత్రాత్మక పరిస్థితులు;
2. సాహిత్యపరమైన సందర్భము;
3. ప్రక్రియ (సాహిత్య రకము);
4. వ్యాకరణము (శబ్దప్రయోగ లక్షణం);
5. పదాల యొక్క సమకాలిక అర్ధాలు;
6. గ్రంధకర్త యొక్క పాఠ్యభాగాల రూపరచన.

C. మొత్తము బైబిలు దైవ ప్రేరితం (2 తిమోతి 3:16), కాబట్టి, బైబిలుకు మంచి విశ్లేషకుడు ఎవరంటే బైబిలే. దీనిని మనము "విశ్వాసము యొక్క సారూప్యత" లేక సమాంతర పాఠ్యభాగాలు అని పిలుస్తాము:

1. మనము స్పష్టమైన వాక్యభాగం కొరకు చూద్దాం;
2. మనము దేవుని యొక్క మొత్తంమీది ఉద్దేశము కొరకు చూద్దాం;
3. సరస్పరం వ్యతిరేకించుకొనే జంటపదాలలో ఉన్న సత్యం కొరకు చూద్దాం.

D. ఒకడు సంస్కృతి మరియు అస్థిరమైన సత్యాలను సంస్కృతికి వేరుగా మరియు నిత్య సత్యాలగా ఎలా వేరుచేయగలడు?

1. ఒక క్రొ.ని. గ్రంధకర్త ద్వారా పా.ని. సత్యము నిర్ధారించబడగలదా?
2. ఈ సత్య ప్రదర్శనలో బైబిలు తన ఏకీభావములో ఉందా?
3. సత్యము స్పష్టమైన సాంస్కృతిక పదాలను ధరించి ఉందా?

## IV. పా.ని. నకు సంబంధించునట్లుగా ప్రాచీన తూర్పుసమీక ప్రాంతము యొక్క ప్రాధమిక దేశ పటము

A. నీటి ప్రవాహాలు (దక్షణం నుండి తూర్పుకు)

1. మధ్యదరాసముద్రము (మహా లేక పెద్ద సముద్రము
2. నైలు నది
3. ఎఱ్ఱ సముద్రము
4. అక్కోబు లోయ
5. ఐగుప్తు నది (లేక సెలయేరు)
6. ఉప్పు నది (మృత సముద్రము)
7. యొర్ధాను నది
8. జబోకు నది
9. ఆర్నోను నది
10. గలిలయ సముద్రము (కిన్నెరతు సముద్రము)
11. యూఫ్రటీసు నది
12. టిగ్రీసు నది
13. పర్షియా ఖాతము (దిగువ సముద్రము)

B. పా.ని. లో దేవుని ప్రజలను ప్రభావితం చేసిన దేశాలు (దక్షణం నుండి తూర్పుకు)

1. రోము
2. గ్రీసు
3. కఫ్తోరు (క్రేతు)
4. కితిము (కుప్ర)
5. ఐగుప్తు
6. ఫిలిష్తియా
7. యూదా
8. ఇశ్రాయేలు
9. ఏదోము
10. మోయాబు
11. అమ్మోను
12. ఫొనీషియా (లెబానోను)
13. సిరియా
14. హిత్తీ (అనటోటియా)
15. అరేబియా
16. అష్షూరు
17. బబులోను
18. పర్షియా
19. మిద్యాను
20. ఎలాము

C. ప్రధాన దేశాలలోని ముఖ్యపట్టణాలు [రెండవ పరీక్ష]

1. మెంఫిసు (ఐగుప్తు)
2. యెరూషలేము (యూదా)
3. సమరియా (ఇశ్రాయేలు)
4. తైరు (ఫోనేషియా)
5. దమస్కు (సిరియా)
6. నెనెవే (అష్షూరు)
7. బబులోను (బబులోను)
8. సుసా (పర్షియా)

D. ఇతర ముఖ్య పట్టణాలు (మూడవ పరీక్ష)

| | |
|---|---|
| 1. ఊరు | 6. బెత్లెహేము |
| 2. హారాను | 7. హెబ్రోను |
| 3. మెగిద్దో | 8. బెయేర్షెబా |
| 4. షెకెము | 9. అవారీసు/యోను/తనీసు |
| 5. యెరికో | 10. తెబెరియా |

E. పర్వతాలు [మూడవ పరీక్ష]

| | |
|---|---|
| 1. అరారాతు | 5. కర్మేలు |
| 2. హెర్మోను | 6. నెబో/పిస్గా |
| 3. తాబోరు | 7. సీయోను/మోరేబు (యెరూషలేము) |
| 4. ఎబాలు లేక గెరిజము (షెకెము) | 8. సీనాయి/హోరేబు |

## V. పాత నిబంధన యొక్క ప్రాథమిక కాల చక్రము

A. కాలము తెలియని సంఘటనలు (ఆది. 1-11)

| | |
|---|---|
| 1. సృష్టి | 3. జలప్రళయము |
| 2. పతనము | 4. బాబేలు గోపురము |

B. పది కాలాలు మరియు సంఘటనలు:

1. పితృక్రమానుగత కాలము (ఆది. 12-50 & యోబు – క్రీ. పూ. 2000.
2. నిర్గమనము (నిర్గమం) – క్రీ.పూ. 1445/1290.
3. విజయము (యెహోషువా) – క్రీ. పూ. 1400/1250
4. ఐక్య ఏకరాజ్యాధిపత్యము (సౌలు, దావీదు, సొలొమోను) – క్రీ. పూ. 1000
5. విభజింపబడిన ఏకరాజ్యాధిపత్యము (రెహోబాము – ఎరోబాము I) – క్రీ. పూ. 922.
6. సమరియా పతనము (ఇశ్రాయేలు) – క్రీ. పూ. 722
7. యెరూషలేము పతనము (యూదా) – క్రీ. పూ. 586
8. కోరేషు యొక్క శాసనము (పర్షియా) – క్రీ. పూ. 538
9. రెండవ దేవాలయము – క్రీ. పూ. 516
10. పా.ని. యొక్క ముగింపు (మలాకీ) – క్రీ. పూ. 430


C. దేవుని ప్రజల యొక్క ప్రధాన శత్రువులు

| | |
|---|---|
| 1, ఐగుప్తు | 6. బబులోను |

2. కనాను
3. ఫిలిష్తియా
4. సిరియా
5. అష్షూరు
7. పర్షియా
8. గ్రీసు
9. రోము

D. కాలచక్రములోని రాజులు


1. ఐక్య ఏకచత్రాధిపత్యము
    a. సౌలు
    b. దావీదు
    c. సొలొమోను
2. ఇశ్రాయేలు
    a. ఎరొబాము I
    b. ఆహాబు
    c. ఎరొబాము II
    d. హోషియా
3. యూదా
    a. రెహొబాము
    b. ఉజ్జయి
    c. హిజ్కియా
    d. మనేష్హ
    e. యోషీయా
    f. యెహోయాహాజు (3 నెలలు)
    g. యెహోయాహాజు
    h. యెహోలాకీము (3 నెలలు)
    i. సిద్కియా)
    j. గెదల్యాను (పర్షియా గవర్నరు
4. పర్షియా
    a. కోరేషు II (క్రీ. పూ. 550-530)
    b. కాంబిసను (క్రీ. పూ. 530-522)
    c. దర్యేషు I (క్రీ. పూ. 522-486)
    d. హషస్త I (క్రీ. పూ. 486-465)
    e. అర్తహషస్త I (క్రీ. పూ. 465-424)
5. యూదా మరియు ఇశ్రాయేలు రాజులు అలాగే అష్షూరు, బబులోను, పర్షియా, రాజులు మరియు గ్రీసు రాజుల పూర్తి జాబితా కొరకు 1 మరియు 2 వ. రాజుల గ్రంధాల ముగింపులో చూడండి.



మలాకీ
అర్తహషస్త I (P)
హషస్త I - అహష్వేరోషు (P)
దర్యావేషు I (P)
కాంబీసు II (P)
కోరేషు II (P)
బెల్షెజరు (B)
నెబోనిదను (B)
నెబుకద్నెజరు (B)
నెబోపొలాజరు (B)
అష్షూర్బనిపాలు (A)
ఎస్సార్హద్దోను (A)
సన్హెరీబు (A)
సర్గోను II (A)
షల్మనజరు V (A)
తిగ్లత్పిలేసెరు III (A)
యోనా
యెరూషలేము ప్రాకారములు - నెహెమ్యా
మూడవ తిరుగు ప్రయాణం - ఎజ్రా
రెండవ తిరుగు ప్రయాణం - జెరుబ్బాబెలు
మొదటి తిరుగు ప్రయాణం– షెష్బజ్జరు
p - గెదల్యాను (P)
o - సిద్కియా (J)
n - యెహోయాకీము (J)
m - యెహోయాకీను (J)
l - యెహోయాహాజు (J)
k - యోషీయా (P)
j - మనష్షే (J)
i - హిజ్కియా (J)
h - ఉజ్జియా (J)
g - యరొబాము II (I)
f - అహాబు (I)
e - యరొబాము I (I)
d - రెహబాము (J)
c - సొలొమోను (UM)
b - దావీదు (UM)
a - సౌలు (UM)
బాబేలు గోపురము (4)
నోవహు జలప్రళయము (3)
మానవ పతనము (2)
సృష్టి (1)


## జలమార్గాలు




## ప్రాచీన సమీప తూర్పు ప్రాంతాలు


ప్రాచీన
తూర్పు సమీప ప్రాంతాలు
సిరియా
అష్షూరు
ఏలాము
బబులోను
ఐగుప్తు
మిద్యాను
అరేబియా
N
W
E
S


పర్వతాలు ^
ముఖ్యపట్టణాలు *
N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


ఇతర పట్టణములు
ప్రాచీన సమీప
తూర్పు ప్రాంతము
N
W
E
S
1.
2.
3.
4.
5.
6.
7.
8.
9.
10.

# ఆదికాండమునకు పరిచయము

I. గ్రంథము యొక్క పేరు

A. హీబ్రూ భాషా గ్రంథములో (MT) ఈ పదము, *Bereshith* "ఆది యందు" లేక "ప్రారంభములో" అనేది మొదటి పదము.

B. సప్ప్యూజింట్ తర్జుమాలో ఇది "జెనెసిస్" అని ఉంది, అర్ధము "ప్రారంభము" లేక "ఆది" అని. ఇది ఆ.కా. 2:4a నుండి తీసికొనబడింది. ఇది బహుశా గ్రంధకర్త యొక్క "అవుట్ లైన్-వచనము" లేక బబులోనీయ కునేఫార్మ్ గ్రంధకర్తలు చేసినట్లు విభిన్న మతసిద్ధాంత పరమైన వ్యక్తుల చరిత్రలను కలిపడానికి వాడిన ముద్ర కావచ్చు. ఈ ప్రధాన అవుట్ లైన్ వచనము ముందు కంటె వెనుకకు చూస్తున్నది.

II. కానసైజేషన్

A. "తోరా" లేక "ఉపదేశాలు" లేక "ధర్మశాస్త్రము" అని పిలువబడే హెబ్రీ సిద్ధాంతములో మొదటి భాగము.

B. సప్ప్యూజింటులో ఈ భాగము పెంటాటెచ్ (అది., ఐదు చుట్టలు) అని పిలువబడింది.

C. ఇంగ్లీషులో కొన్ని సార్లు ఇది "మోషే యొక్క ఐదు గ్రంధాలు" అని పిలువబడింది.

D. ఆదికాండము-ద్వితాయోపదేశ కాండము మోషే చేత తన జీవిత కాలములో ఆయనకు సృష్టి పట్లగల అక్కర యొక్క నిరంత వృత్తాంతము.

III. సాహిత్యప్రక్రియ - ఆదికాండము ప్రధానముగా ఒక మతసిద్ధాంత, చారిత్రిక వృత్తాంతము. అయితే ఇది ఇతర సాహిత్య రకాలను కూడా కలుపుకొంది:

A. పద్య రచన, ఉదాహరణ, 2:23; 4:24 (1-2 కూడా కావచ్చు)

B. ప్రవచనము, ఉదాహరణ, 3:15; 49:1 సగం (అలాగే పద్యరచన)

IV. కారకర్తృత్వము

A. బైబిలు తనంతట తానుగా గ్రంధకర్త యొక్క పేరు చెప్పలేదు. ఎజ్రా, నెహెమ్యాల వలె "నేను" భాగాలు గాని లేక అపోస్తులుల కార్యాలలో వలె "మేము" అనే భాగాలు ఇందులో లేవు.

B. యూదా పరంపరలు:

1. దీనిని మోషే వ్రాశాడు అని పురాతన యూదా గ్రంధకర్తలు అంటున్నారు:

   a. దాదాపు క్రీ.పూ. 185లో వ్రాయబడిన Ben Sirah యొక్క "Ecclesiasticus" 24:23

   b. ఒక తల్మాడు భాగము, Baba Bathra 14b

   c. యేసు పరచర్యకు కేవలం కొంతకాలము ముందు ఒక యూదా పండితుడు, అలెగ్జెంఢ్రియా యొక్క Philo, ఐగుప్తు చేత వ్రాయబడిన వృత్తాంతము

   d. కేవలం యేసు పరచర్యకు ముందు ఒక యూదా చారిత్రకారుడు, Flavius Josephus చేత వ్రాయబడిన వృత్తాంతము

2. తోరా ఒక ఐక్యపరచబడిన చారిత్రిక వృత్తాంతము. ఆదికాండము తరువాత ప్రతి గ్రంధము “మరియు” (సంఖ్యలు మినహా) అనే సముచ్చయముతో ప్రారంభమైంది.

3. ఇది మోషేకు కలిగిన బయలుపాటు

   a. మోషే వీటిని వ్రాయవలెనని చెప్పబడ్డాడు

      (1) నిర్గమకాండము 17:14

      (2) నిర్గమకాండము 24:4,7

      (3) నిర్గమకాండము 34:27,28

      (4) సంఖ్యాకాండము 33:2

      (5) ద్వితీయోపదేశ కాండము 31:9,22,24-26

   b. మోషే ద్వారా మాట్లాడుతాను అని దేవుడు చెప్పాడు:

      (1) ద్వితీయోపదేశ కాండము 5:4-5, 22

      (2) ద్వితీయోపదేశ కాండము 6:1

      (3) ద్వితీయోపదేశ కాండము 10:1

   c. ప్రజలతో తోరా పదాలు ద్వారా మట్లాడాలని మోషే చెప్పబడ్డాడు:

      (1) ద్వితీయోపదేశ కాండము 1:1,3

      (2) ద్వితీయోపదేశ కాండము 5:1

      (3) ద్వితీయోపదేశ కాండము 27:1

      (4) ద్వితీయోపదేశ కాండము 29:2

      (5) ద్వితీయోపదేశ కాండము 31:1,30

      (6) ద్వితీయోపదేశ కాండము 32:44

      (7) ద్వితీయోపదేశ కాండము 33:1

4. పా.ని. గ్రంధకర్తలు దీనిని మోషేకు ఆపాదించారు:

   a. యెహోషువా 8:31

   b. 2 రాజులు 14:6

   c. ఎజ్రా 6:18

   d. నెహెమ్యా 8:1; 13:1-2

   e. 2 దినవృత్తాంతములు 25:4; 34:12; 35:12

f. దానియేలు 9:11

g. మలాకీ 4:4

C. క్రైస్తవుల యొక్క పరంపరలు

1. యేసు తోరా నుండి ఉదాహరణలను మోషేకు ఆపాదించాడు:

a. మత్తయి 8:4; 19:8

b. మార్కు 1:44; 7:10; 10:5; 12:26

c. లూకా 5:14; 16:31; 20:37; 24:27,44

d. యోహాను 5:46-47; 7:19,23

2. ఇతర క్రొ.ని. గ్రంథకర్తలు తోరా నుండి ఉదాహరణలను మోషేకు ఆపాదించారు:

a. లూకా 2:22

b. అ.కా. 3:22; 13:39; 15:1, 15:21; 26:22; 28:23

c. రోమీయులకు 10:5, 19

d. 1 కొరింథీయులకు 9:9

e. 2 కొరింథీయులకు 3:15

f. హెబ్రీయులకు 10:28

g. ప్రకటన 15:3

3. ఆది సంఘ ఫాదర్లు చాలా మంది మోషే గ్రంథకత్వాన్ని అంగీకరించారు. అయినా ఇరేనియస్, అలెగ్జాండ్రియా క్లెమెంట్, ఓరిజన్, టర్టూలియన్ లకు ప్రస్తుత ఆదికాండము యొక్క సూత్రబద్ధమైన నిర్మాణానికి సంబంధించి మోషే గ్రంథకత్వము పట్ల అనేక ప్రశ్నలు కలిగి ఉండినారు.

D. ఆధునిక పాండిత్యము

1. తోరాకు కొన్ని కూర్పుకు సంబంధించిన చేర్పులు ఉన్నాయ అనడము స్పష్టము (సమకాలపు పాఠకులు పురాతన పనిని మరింత అర్థముచేసికొనుటకు వీలుగా ఉండచ్చు, ఇది ఐగుప్తీయ లేఖకుల లక్షణము):

a. ఆదికాండము 12:6; 13:7; 14:14; 21:34; 32:32; 36:31; 47:11

b. నిర్గమకాండము 11:3; 16:36

c. సంఖ్యాకాండము 12:3; 13:22; 15:22-23; 21:14-15; 32:33 సగం

d. ద్వితీయోపదేశ కాండము 3:14; 34:6

e. పురాతన లేఖకులు ఉన్నతమైన శిక్షణ, విద్య కలిగా ఉండారు. వారి నైపుణ్యాలు దేశ దేశానికి విభిన్నముగా ఉంటాయి:

(1) మెసోపొటామియలో అయితే వారు దేనినైనా మార్చేటప్పుడు చాలా జాగ్రత్త వహించేవారు, ఖచ్చితత్వము కొరకు వారి పనిని పరిశీలించుకొనే వారు కూడా. ఇక్కడ ఒక షోమ్రోనీయ లేఖకుని ఫూట్ నోట్ ఇవ్వబడింది: ("ప్రారంభము నుండి చివరి వరకు పని పూర్తి అయింది అంటే, అది ఎత్తి వ్రాసి ఉండాలి, సవరించబడి ఉండాలి, పోల్చబడి ఉండాలి, సంతకము తరువాత సంతకము చేయబడి ఉండాలి" దాదాపు క్రీ. పూ. 1400 నుండి)

(2) ఈజిప్టులో అయితే వారు పూరాతన పాఠ్యాలను వారి సమకాల పాఠకులు కొరకు స్వేచ్ఛగా ఆధునీకరించేవారు. Qumran లేఖకులు ఈ విధానాన్ని అనుసరించేవారు.

2. 19వ. శతాబ్ద పండితులు తోరా చాలా కాల నిడివిలో అనేక ఆధారాలతో ఏర్పడిన ఒక సమ్మేళనమైన దస్తావేజు (Graft-Wellhausen). ఈ సిద్ధాంతము ఈ క్రింది వాటిమీద ఆధారపడింది:

   a. దేవునికున్న విభిన్న పేర్లు
   b. పాఠ్యములో స్పష్టముగా కనిపించే ఒకదానితో ఒకటి విబేధించుకొనే అంశాలు
   c. వృత్తాంతాల సాహిత్య నిర్మాణాలు
   d. వృత్తాంతాల మతపరమైన వృత్తాంతాలు

3. ఊహించబడ్డ ఆధారాలు, తారీఖులు:

   a. J ఆధారము (యెహోవా కొరకు ప్రయోగము) - క్రీ. పూ. 950.
   b. E ఆధారము (ఎలోయిము కొరకు ప్రయోగము) - క్రీ. పూ. 850.
   c. JE మిశ్రమము - క్రీ. పూ. 750.
   d. D ఆధారము ("ధర్మశాస్త్ర గ్రంథము", 2 రాజులు 22:8, దేవాలయాన్ని జోసయ తిరిగి ఆధునీకరించే కాలముతో కనుగొనబడింది. బహుశా ఇది ద్వితీయోపదేశ కాండము కావచ్చు. ఇది జోసయ కాలములో ఆయనను ప్రోత్సహించడినాని తెలియని గ్రంధకర్త ద్వారా వ్రాయబడింది) - క్రీ. పూ. 621.
   e. P ఆధారము (తిరిగి వ్రాయబడిన పా.ని. యొక్క గురు సంబంధితాలు, ప్రత్యేకించి ఆచారాలు మరియు పద్ధతులు) – క్రీ. పూ. 400.
   f. తోరాలొ కూర్పుల చేర్పులు ఉన్నాయి అన్నది స్పష్టము. ఇవి ఏవేవి అని యూదులు ఉద్ఘాటిస్తున్నారంటే:
   g. ఏది ఏమైనా, జె. ఇ డి. పి. సిద్ధాంతము తోరా ఆధారాలకంటే ఇది ఆధునిక సాహిత్య సిద్ధాంతాలు, విభజనలు అని చెప్పుచున్నాడు (చూ. (R.K. Harrison, *Introduction to the Old Testament*, (ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్) 495-541 పేజీలు మరియు *Tyndale's Commentaries* "Leviticus" (టిన్డేల్స్ కామెంటరీస్, "లెవేటికస్"),15-25 పేజీలు
   h. హెబ్రీ సాహిత్యము యొక్క లక్షణాలు

      (1) ఆ.కా. 1 & 2 లాగా పరస్పరము విభేదించుకొనేవి, హీబ్రూలో సర్వసాధారణము. ఒక ప్రత్యేక వృత్తాంతములో అనుసరించబడి, సహజముగా ఒక సామాన్య వివరణ ఇవ్వబడుతుంది (అది., పది ఆజ్ఞలు మరియు పరిశుద్ధ కోడ్). ఇది బహుశా సత్యాలు చెప్పడానికి లేక మాటద్వారా జ్ఞాపకముంచుకొనడానికి ఒక విధానము కావచ్చు.
      (2) దేవునికి ఇవ్వబడిన రెండు సహజ పేర్లు మతపరంగా చాలా ప్రాముఖ్యమైనవిని పురాతన రబ్బీలు చెప్పుతున్నారు:

         a) యెహోవా – ఇశ్రాయేలీయులకు ఆయన ఒక రక్షకుడుగాను, విమోచకునిగాని సంబంధించి ఉండగా ఇది దైవానికి ఉన్న ఒడంబడిక పేరు (చూ. కీర్త, 103).
         b) ఎలోయిము – భూమి మీద ప్రతి ప్రాణికి ఒక సృష్టికర్త, అనుగ్రహించువాడు, స్థిరపరచేవానిగా ఉన్న దైవము (చూ. కీర్త. 104).

      (3) ఇది ఐక్య సాహిత్యాలలో ఉండడానికి వివిధ శైలులు మరియు పదజాలాలు బైబిలేతర తూర్పుప్రాంత సాహిత్యాలలో ఇది సర్వసాధారణము (Harrison, 522-526 పేజీలు).

E. ఆదికాండము వ్రాయడానికి మోషే కొనేఫార్మ్ దస్తావేజులు లేక మెసొపొటేమియ నోటి పరంపర సాంప్రదాయాల శైలులను ఉపయోగించాడని పురాతన తూర్పు సమీప సాహిత్య ఆధారాలు ఉన్నాయి. ఇది దైవావేశాన్ని తక్కువ చేయడము కాదు కానీ, ఆదికాండము యొక్క సాహిత్య ప్రక్రియను వివరించడానికి చేసే ప్రయత్నము. ఆకా. 37 ప్రారంభములో ఉన్న గుర్తింపగలిగిన ఐగుప్తీ శైలి, నిర్మాణము ప్రభావాలు మోషే సాహిత్య ఉత్పాదనలను గాని లేక ఇశ్రాయేలీయుల కాలములోని ఐగుప్తు మరియు మెసొపోటమియా సాహిత్యాలను గాని ఉపయోగించాడని తెలియజేస్తున్నది. మోషే విద్య పూర్తిగా ఐగుప్తీయతతో కొనసాగింది! పెంటాటెయెచ్ సాహిత్య నిర్మణము ఎలా జరిగిందో చెప్పలేము. మోషే లేఖకులను మరియు/లేక వ్రాయబడిన మరియు చెప్పబడిన పరంపరలను వాడుకొన్నా, ఆయనే పెంటాటెయెచ్ లోని ఎక్కువ భాగానికి ఆయనే సంగ్రకుడు, గ్రంధకర్త అని నేను నమ్ముతున్నాను. పా.ని.లోని ఈ మొదటి కొన్ని పుస్తకాల చారిత్రికత్వము మరియు విశ్వసనీయతలు ఖచ్చితం.

## V. కాలము

A. ఆదికాండము జగత్తు సృష్టి నుండి అబ్రహాము యొక్క కుటుంబము వృత్తాంతాల వరకు వ్రాయబడింది. ఆ కాలముతోని లౌకిక సాహిత్యము నుండి అబ్రహాము జీవించిన కాలమును తెలిసికోవచ్చు. దాదాపు ఈ కాలము క్రీ.పూ. 2000, క్రీ.పూ. రెండవ సహస్రాబ్దిలో ఉండచ్చు, దీనికి ఉన్న ఆధారాలు

1. కుటుంబానికి తండ్రి ఒక యాజకుని వలె వ్యవహరించడము (యాకోబు వలె)
2. పశువుల మందలు, గొర్రెల మందలను కాచుకొనే దేశదిమ్మరులుగా జీవితము సాగడము
3. ఈ కాలములోని సెమైటిక్ ప్రజలు (హీబ్రు అరబ్బీ మాట్లాడే వారు) ప్రవాసాలు వెళ్ళడము

B. ఆదికాండము 1-11 అధ్యాయాల ఆది సంఘటనలు వాస్తవ చారిత్రిక సంఘటనలు (చారిత్రిక నాటకీయ ప్రక్కియ కావచ్చు) అయితే ప్రస్తుతము అభ్యమైయే జ్ఞానముతో దానిని వెలికి తీయలేము.

C. ఆదికాండము చదివేటప్పుడు ఐగుప్తు నుండి దేవుని ప్రజలను బయటికి మోషేద్వారా నడింపింపబడిన సంఘటనలు (1) 1 రాజులు 6:1 ప్రకారము క్రీ. పూ. 1445 లోనైనా; లేక (2) ఆధునికి పురావస్తుశాఖ ఆధారాలను బట్టి క్రీ. పూ. 1290 లోనైనా జరిగిన సంఘటనలని గుర్తుంచుకోవాలి. కాబట్టి అవి తెలియని గ్రంధకర్త ఆధారితాలైన నోటి మాటల పరంపరలైనా, లేక ప్రత్యక్షముగా దేవుని బయలుపాటులైనా, మోషే "అంతా ఎలా ప్రారంభమైంది" మరియు "ఎందుకు" అనే విషయాలను నమోదు చేశాడు.

## VI. చారిత్రాత్మక పరిస్థితులను దృఢపరచుటకు ఉన్న ఆధారాలు

A. ఇతర బైబిలు గ్రంధాలు

1. సృష్టి – కీర్తనలు 8; 19; 50; & 104
2. అబ్రహాము యొక్క కాలము – యోబు

B. పురావస్తుశాస్త్ర ఆధారాలు

1. దాదాపు క్రీ. పూ. 2500 కాలములో అక్కాడియనులో వ్రాయబడి ఉత్తర సిరియాలో ఉండిన ఎల్బా కునేయిఫార్మ్ పలకలు ఆదికాండము 1-11 సంస్కృతి పరిస్థితుల సాహిత్యానికి సరిపోయిన తొలి ఆధారాలు.
2. సృష్టి
   a. సృష్టితో దగ్గరగా వ్యవహరించేది మెసొపొటేమియా వృత్తాంతము, *Enuma Elish*, ఇది వ్రాయబడింది దాదాపు క్రీ. పూ. 1900-1700 నందు, ఇది నెనేవే లోని అషుర్ బనిపాల్ యొక్క లైబ్రరీలో, మరియు ఇతర స్థలాలలో దొరికాయి. ఇక్కడ అక్కాడియన్ లో మర్దూక్ చే సృష్టిని గురించి వివరించబడిన ఏడు శరాకారలిపి పలకలు కూడా ఉన్నాయి.
      (1) దేవుళ్ళైన *Apsu* (స్వచ్ఛమైన నీరు-పురుషుడు) మరియు *Tiamat* (ఉప్పు నీరు – స్త్రీ) లకు నిబద్ధతలేని, అల్లరి పిల్లలు ఉండినారు. ఈ ఇద్దరు దేవుళ్ళు వారి పిల్ల దేవుళ్ళను శాంతింపజేయడానికి ప్రయత్నించారు.
      (2) దేవుని పిల్లలలో ఒకడైన *Marduk* (అకస్మాత్తుగా వచ్చిన బబులోని పట్టణ ప్రధాన దేవుడు), *Tiamat* ను ఓడించినాడు. ఆమె శరీరములో నుండి భూమిని ఆకాశాన్ని కలుగజేశాడు.
      (3) *Marduk* మరొక ఓడిపోయిన దేవుడైన *Kingu* నుండి మానవాళిని కలుగజేశాడు. ఆయన *Apsu* మరణము తరువాత *Tiamat* కు మగ సహాయిగా ఉండినవాడు. మానవాళి *Kingu* యొక్క రక్తము నుండి వచ్చింది.
      (4) బబులోను వాసులు వారి దేవగణము నుండి *Marduk* ను ప్రధాన దేవుణ్ణి చేశారు.
   b. "సృష్టి ముద్ర" ఒక శారాకారలిపిగల పలక. ఇందులో దిగంబరులైన ఒక పురుషుడు, ఒక స్త్రీ, ఒక చెట్టు, ఆ చెట్టు నుండి ఒక సర్పము వచ్చి స్త్రీ మెడమీద ఉండి ఆమెతో మాట్లడుతున్నట్లు చిత్రింపబడి ఉంది.
3. సృష్టి మరియు జలప్రళయము – "*The Atrahasis Epic*" ఇది తక్కువ దేవుళ్ళ వలన జరిగింది అని చెప్పుతున్నది. ఎందుకంటే వారికున్న పని వత్తిడి, ఈ దిగువస్థాయి దేవుళ్ళ పని చేయడానికి సృష్టింపబడిన ఏడు మానవ జంటలు (బంకమట్టి నుండి, రక్తము నుండి, లాలాజలము నుండి) దీనికి కారణము అంటూది. మానవులు ఎందుకు నాశనము చేయబడ్డారు అంటే: (1) విస్తరించిన జనాభా (2) శబ్దము. మానవులు సంఖ్య తెగులు ద్వారా, రెండు కరవులు ద్వారా చివరికి ఒక వరద ద్వారా తగ్గంచాలని *Enlil* చేయాలను కొన్నాడు. అత్రాహిసిస్ పడవను నిర్మించి, అందులోనికి కాపాడుటకు జంతువులను ఎక్కించాడు. ఈ ప్రధాన సంఘటనలు ఇదే విధముగా ఆదికాండము 1-8లో కూడా నమోదుచేయబడ్డాయి. ఈ కునెయిఫార్మ్ తారీఖులు, క్రీ. పూ. 1900-1700లోని *Enuma Elish* మరియు *Gilgamesh Epic*, లాంటి తారీఖులు కలిగి ఉన్నాయి. అన్నీ కూడా అక్కాడియన్ లోనే ఉన్నాయి.
4. నోవహు జలప్రళయము
   a. *Eridu Genesis* అని పిలువబడే నిప్పూర్ నుండి వచ్చిన, క్రీ.పూ. 1600 కాలపు ఒక సమ్మేరియన్ పలక *Zivsudra* మరియు రాబోవు జలప్రళయము గురించి చెప్పింది.
      (1) *Enka*, నీళ్ళ దేవుడు రాబోవు వరదలను గురించి హెచ్చరించాడు.
      (2) *Zivsudra*, ఒక రాజు-యాజకుడు, ఒక పెద్ద ఓడలో రక్షింపబడ్డాడు.
      (3) వరద ఏడు రోజుల పాటు జలప్రళయము ఉండినది
      (4) *Zivsudra* ఓడలోని ఒక కిటికీ తెరచి, ఆరిన నేల కనిపిస్తుందేమోనని తెలిసికొనుటకు అనేక పక్షులను బయటికి పంపాడు.
      (5) ఆయన ఓడ నుండి బయటికి వచ్చిన తరువాత ఒక ఎద్దును, ఒక గొర్రెను బలి ఇచ్చాడు.
   b. నాలుగు సమేరియన్ పలకల మిళితమై ఉన్న బబులోను వరద వృత్తాంతము, *Gilgamesh Epic* అసలు కాలము క్రీ. పూ. 2500-2400, వ్రాయబడిన మిశ్రమ అక్కాడియను శరాకారలిపి ఆ తరువాత వచ్చింది. ఇది వరదలో

బ్రతికి బయటపడిన, *Utnapishtim, Uruk* రాజైన *Gilgamesh* తో తాను ఎలా ఈ గొప్ప వరద నుండి తప్పించుకొని, నిత్యజీవము అనుగ్రహము పొందాడో తెలియజేశాడు.

(1) నీళ్ళ దేవుడైన *Ea,* రోబోవు వరదలను గురించి *Utnapishtim* ను గురించి హెచ్చరించి (బబులోను రూపమైన *Zivsudra*) ఒక ఓడను నిర్మించుకోమని చెప్పాడు.

(2) *Utnapishtim* మరియు తన కుటుంబము, వారితో పాటు కొన్ని స్వస్థత మూలిక మొక్కలు వరదలలో నుండి బ్రతక కలిగాయి.

(3) వరదలు ఏడు దినములు కొనసాగాయి.

(4) ఓడ ఉత్తర పర్షియాలోని, నిసిర్ పర్వతము మీద నిలిచింది.

(5) ఇంకా ఆరిన నేల కనిపిస్తున్నదేమో అని తెలిసికొనడానికి ఆయన మూడు వేర్వేరు పక్షులను పంపాడు.

5. ఈ పురాతన వరదలను గురించి వివరించిన మెసొపొటేమియ సాహిత్యాలన్ని కూడా ఒకే ఆధారాలనుండి సమాచారాన్ని సేకరించాయి. పేర్లలో తరచూ తేడాలు ఉన్నాయి కానీ వృత్తాంతాలు అన్ని కూడా ఒకటే. దీనికి ఒక ఉదాహరణ *Zivsudra*, *Atrahasis*, *Utnapishtim* ఈ పేర్లు అన్ని కూడా ఒకే రాజును సూచిస్తున్నాయి.

6. ఆదికాండము ఆది సంఘటనల చారిత్రిక సామాంతరాలు మానవాళి చెదిరిపోకముందు (ఆదకాండము 1-11) ఉన్న జ్ఞానము మరియు దేవునితో అనుభవనాన్ని గురించి వివరిస్తున్నాయి. నిజమైన చారిత్రిక ప్రధాన జ్ఞాపకాలు సహజముగా ప్రపంచమంతా సంభవించే మామూలు వరదల వృత్తాంతాలుగా విస్తరించబడి, పుక్కిటి పురాణాలైనాయి. ఇది సృష్టి (ఆ.కా. 1,2) వరదలు (ఆ.కా. 6-9) కు మాత్రమే కాక, మానవ మరియు దేవదూత గణాలకు (ఆదికాండము 6) కూడా చెప్పబడింది.

7. పేట్రియార్చిస్ దినము (మధ్య యుగము)

   a. మారి శిలాపలకలు – చట్ట పరమైన శరాకారలిపి (అమ్మోనీయుల సంస్కృతి), క్రీ. పూ. 1700 నుండి అక్కాయిలోని వ్యక్తిగత పాఠ్యము.

   b. నూజి శిలాఫలకలు – భద్రపరిచిన కొన్ని కుటుంబాల శారాకారలిపి (హోరిటె లేక హరియన్ సంస్కృతి) దాదాపు క్రీ. పూ. 1500-1300 అక్కాడియన్ లో వ్రాయబడింది. ఇది దాదాపు SE నెనెవే నుండి 100 మైళ్ళ దూరములో ఉంది. మరి కొన్ని ప్రత్యేక ఉదాహరణల కొరకు Walton, 52-58 పేజీలు చూడండి.

   c. అలాలాక్ పలకలు - దాదాపు క్రీ. పూ. 2000 నాటి పశ్చిమ సిరియా లోని శారాకారలిపి పాఠ్యాలు.

   d. ఆదికాండములో చెప్పబడిన కొన్ని దేవుళ్ళ పేర్లు మారి పలకలు: Serug, Peleg, Terah, Nahor బైబిలుకు సంబంధించిన ఇతర పేర్లు కూడా సర్వసాధారణం: ఇస్సాకు, యాకోబు, లెబనాను, యేసేపు లాంటివి.

8. "హిత్తీయులతో పాటు పురాతన హీబ్రూ కూడా ఖచ్చితమైన, నిమగ్నత, బాధ్యత కలిగి తూర్పు సమీప చరిత్రను నమోదించే వారిగా పోల్చిచూసే చారిత్రిక శాస్త్ర అధ్యయనాలు తెలుపుతున్నాయి." R. K Harrison, *Biblical Criticism* (బిబ్లికల్ క్రిటిసిజమ్), 5 పే.

9. బైబిలు చారిత్రాత్మకను నిర్మించడానికి పురావస్తు శాస్త్రము నిరూపింపబడిన మంచి సహాయము. అయినా కొంత జాగ్రత్త అవసరము. పురావస్తు శాస్త్రము పూర్తిగా నమ్మతగిని మార్గదర్శిని కాదు ఎందుకంటే:

   a. ఆది పరిశోధనలలోని సరిపోనంత సాంకేతిక ప్రక్రియలు

   b. కనుగొనబడిన చిత్రాలుపైన విభిన్న, ఆంశాల వ్యాఖ్యానాలు

   c. పురాతన తూర్పు సమీపములోని క్రమాల సంఘటనలలో ఏకాభిప్రాయము లేకపోవడము (ఇది చెట్టు వలయము, కుండలనుండి అభివృద్ధి చెందినప్పటికి).

C. John H. Walton యొక్క *Ancient Israelite Literature in Its Cultural Context* (ఏన్షియంట్ ఇశ్రాలైట్ లిటరేచర్ ఇన్ ఇట్స్ కల్చరల్ కాంటెక్స్ట్) Grand Rapids, MI: Zondervan, 1990. 23-34, 32-34 పేజీలలో కనుగొనబడిన ఐగుప్తీయుల సృష్టికి సంబంధించిన వృత్తాంతాలు.

1. ఐగుప్తీయుల సాహిత్యములో సృష్టి ఒక నిర్మాణములేని, గజిబిజీగా ఉన్న, పూర్వోత్ప నీటినుండి ప్రారంభమైంది. నిరాకారమైన నీటి నుండి సృష్టి క్రమంగా నిర్మాణమైంది.
2. మెంఫిస్ నుండి వచ్చిన ఐగుప్తీయుల సాహిత్యము Ptah పలికిన మాటనుండి సృష్టింపబడింది.

D. సృష్టిశాస్త్రం మీద ఉన్న సువార్త పరిచర్యలోని సమూహాల చిరునామాలు:

1. Institute for Creation Research (Young Earth)
   P. O. Box 2667
   El Cajon, CA 92021-0667 2.
2. Reasons to Believe (Old Earth)
   P. O. Box 5978
   Pasadena, CA 91117

## VII. **సాహిత్య భాగాలు** (పూర్వోత్తర సంబంధాలు)

A. మోషే ఉపయోగించిన వచనము "జాతుల యొక్క" ఆధారముతో సంగ్రహము (*toledoth*):

1. పరలోకము మరియు భూమి యొక్క పుట్టుక, 1:1-2:3
2. మానవాళి పుట్టుక, 2:4-4; 26
3. ఆదాము వంశావళి, 5:1-6:8
4. నోవాహు వంశావళి, 6:9-9:17
5. నోవాహు కుమారుల యొక్క వంశావళి, 10:1-11:9
6. షేము వంశావళి, 11:10-26
7. తెరాహు యొక్క వంశావళి (అబ్రహాము), 11:27-25:11
8. ఇష్మాయేలు వంశావళి, 25:12-18
9. ఇస్సాకు వంశావళి, 25:19-35:29
10. ఏశావు వంశావళి, 36:1-8
11. ఏశావు కుమారుల వంశావళి, 36:9-43
12. యాకోబు వంశావళి, 37:1-50:26 (#1-11 లకు మెసొపొటేమియన్ సాహిత్య పూర్వపరము ఉంది అయితే #12 కు ఐగుప్తు సాహిత్య వాసన ఉంది.)

B. ఉద్దేశము యొక్క సంగ్రహము

1. మానవుని యొక్క మానవుని కొరకు సృష్టి, 1-2

2. మానవాళి మరియు సృష్టి యొక్క పతనము, 3:1-11:26
3. మానవులందరి కొరకు ఒక మానవుడు (3:15), 12-50
    a. అబ్రహాము (12:1-3), 11:27-23:20
    b. ఇస్సాకు, 24:1-26:35
    c. యాకోబు, 27:1-36:4
        (1) యూదా (మెస్సయ వంశావళి)
        (2) యేసేపు (రెండింతల భూమి స్వాస్థ్యము), 37:1-50:26

## VIII. ప్రధాన సత్యాలు

A. ఇది అంతా ఎలా జరిగింది?
1. దేవుడు (1-2). బైబిలు యొక్క ప్రాపంచిక దృష్టి బహుదేవతారాధన కాదు, కాని ఏకదేవతారాధన. ఇది సృష్టి "ఎలా" అన్నదాని మీద గురి ఉంచలేదు కాని "ఎవరు" అన్నదానిమీద గురి ఉంచింది. తన కాలంలో ఇది పూర్తిగా ప్రత్యేకమైనది.
2. దేవునికి సహవాసము కావాలి. మానవునితో దేవుడు సహవాసము చేయడానికి సృష్టి కేవలము ఒక వేదిక.
3. ఆదికాండము 1-3 మరియు 12 అధ్యాయాలు లేకుండా మిగితా బైబిలును అర్థము చేసికొనే అవకాశము లేదు.
4. మానవులు దేవుని చిత్తాన్ని అర్థము చేసికొన్నంత మేరకు వారు విశ్వాసము ద్వారా స్పందించవలసి ఉంది (ఆదికాండము 15:6 మరియు రోమా 4).

B. ప్రపంచము ఎందుకింత చెడ్డగా, అన్యాయముగా ఉంది? ఇది "చాలా మంచిది" గా ఉండినది (1:31), అయితే మానవుడు పాపము చేశారు (3). వచ్చిన ఘోరమైన ఫలితాలు మనకు తెలిసినవే:
1. కయీను హేబేలును చంపాడు (4)
2. లెమకు యొక్క పగ (4:23)
3. మానవుని దుర్మార్గము (6:5,11-12; 8:21)
4. నోవాహు తాగుబోతు తనము (9)
5. బాబేలు గోపురము (11)
6. ఊరు లోని బహుదేవతారాధన

C. దేవుడు దీనిని ఎలా సరిచేయబోతున్నాడు?
1. మెస్సయ రాబోవుచున్నాడు (3:15)
2. అందరినీ పిలవడానికి దేవుడు ఒకని పిలిచాడు (ఆ.కా. 12:1-3 & నిర్గ. 19:5-6)
3. పడిపోయిన మానవులతో పని చేయడానికి దేవుడు తన కృపానుగ్రహాలను బట్టి ఇష్టపడ్డాడు (ఆదాము, హవ్వ, కయీను, నోవాహు, అబ్రహాము, యూదులు, అన్యులు):
    a. వాగ్దానాలు
    b. నిబంధనలు (షరతులు లేనివి మరియు షరతులు కలవి)
    c. బలియర్పణలు

d. ఆరాధన

## IX. క్లుప్తంగా నిర్వచించడానికి పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు వచనాలు

1. "దేవుడు చెప్పాడు. . ." 1:3,6,9,14,20,24 (NASB & NIV)
2. "చేయుదుము. . . 1:26; 3:22; 11:7 (NASB & NIV)
3. "మన పోలిక చొప్పున" 1:26,27; 5:1,3; 9:6 (NASB & NIV)
4. "ప్రభువైన దేవుడు నడచెను" (మానవీకరణము) 3:8 (NASB & NIV)
5. నెఫీలులు 6:4 (NASB & NIV)
6. నిబంధన 6:18; 9:9-17 (NASB & NIV)
7. "అబ్రహాము యెహోవాను నమ్మెను, అయన అది అతనికి నీతిగా ఎంచెను 15:6 (NIV, "అబ్రహాము యెహోవాను నమ్మెను మరియు ఆయన దానిని నీతిలో ప్రమాణికము చేసికొనెను")
8. కృప (*hesed*) 24:12,27; 32:10 (NIV, "దయ")
9. కుటుంబ విగ్రహాలు (*teraphim*) 31:19,30,34 (NIV, "ఇంటి దేవతలు")
10. భవిష్యవాణి 44:5 (NASB & NIV)

B. వ్యక్తులను క్లుప్తముగా గుర్తించుట

| | |
|---|---|
| 1. సేతు 4:25 | 11. హాగరు 16:1 |
| 2. హనోకు, 5:21-24 | 12. ఇష్మాయేలు, 15:15; 25:12-19 |
| 3. మెతూషెల, 5:22,25-27 | 13. ఇస్సాకు, 21:3 |
| 4. షేము, 9:18; 10:27-31 | 14. లాబాను, 24:29 |
| 5. కనాను, 9:20-27 | 15. కెతూరా, 25:1 |
| 6. నిమ్రోదు, 10:8-10 | 16. యాకోబు (ఇశ్రాయేలు), 25:26; 32:28 |
| 7. తెరహు, 11:24-32 | 17. దీనా, 30:21 |
| 8. లోతు, 11:31 | 18. పోతిఫరు, 37:36 |
| 9. అబ్రహాము, 12:18 | 19. తామారు, 38 |
| 10. మెల్కీసెదకు, 14:18 | 20. మనష్షే & ఎఫ్రాయిము, 41:51,52 |

## X. దేశపటములోని ప్రదేశములు

A. మొదటి దేశపటము – ఆదికాండము 1-11 (సంఖ్యద్వారా)

| | |
|---|---|
| 1. ఏదేను తోట, 2:8 | 7. నెనెవే, 10:12 |
| 2. హిద్దెకెలు నది, 2:14 | 8. సినీయులు, 10:16 |

3. యూఫ్రటీసు నది, 2:14
4. అరారాతు కొండలు, 8:4
5. షీనారు, 10:10; 11:2
6. బాబేలు, 10:10; 11:9
9. సొదొమ, 10:19; 13:10
10. కల్దీయుల ఊరు అను పట్టణము, 11:28
11. హారాను, 11:31-32

B. ఆదికాండము 12-50 కొరకు రెండవ దేశపటము (సంఖ్యద్వారా)

1. షెకెము, 12:6; 33:18
2. బేతేలు, 12:8; 13:3; 35:6
3. నెగెబు, 12:9; 13:1
4. యోర్దాను నది, 13:10-11
4. హెబ్రోను, 13:18; 23:2
6. ఉప్పు సముద్రము, 14:3
7. కాదేషు బర్నియా, 14:7; 16:14
8. దమస్కు, 14:15
9. షాలేము, 14:18
10. ఐగుప్తు నది, 15:18
11. షూరు అరణ్యము, 16:7
12. మోయాబు, 19:37
13. అమ్మోను, 19:38
14. బెయేర్షెబా, 21:14; 26:33
15. ఫిలిష్తీయుల దేశము, 21:32
16. పారాను అరణ్యము, 21:21
17. మోరీయా దేశము, 22:2
18. ఆరాము, 24:10
19. ఏదోము, 25:30; 36:1; 8-9,19
20. యబ్బోకు రేవు, 32:22
21. బేత్లెహేము, 35:19
22. గోషెను దేశము, 45:10; 46:34

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు


### ఆదికాండము 1-11 మీద ప్రశ్నలు


1. దేవుని పుట్టుకను గురించి బైబిలు తర్కిస్తున్నదా?
2. సృష్టిని గురించి బైబిలు సామాన్య శాస్త్రముతో విభేదిస్తున్నదా?
3. ఆదికాండము 1 ఎలా ఇతర తూర్పు ప్రాంత, సృష్టి వృత్తాంతాలకు సంబంధించి ఉంది?
4. *fiat* మరియు *ex nihilo* పాదాలను నిర్వచింపుము.
5. 1 మరియు 2 అధ్యాయాలలో ఎందుకు దైవానికి రెండు విభిన్న పేర్లు ఇవ్వబడింది?
6. మానవ సృష్టి విషయంలో రెండు వేర్వేరు వృత్తాంతాలు ఉన్నాయా?
7. పురుషుడు మరియు స్త్రీ దేవుని పోలికలో సృష్టింపబడ్డారు అనగా అర్థము ఏమిటి?
8. ఒక దేవునికి సంబంధించి బహువచనము ఎందుకు ఉపయోగింపబడింది? 1:26,27; 3:22; 11:7
9. మిగతా బైబిలును అర్థము చేసికోడానికి 3 వ. అధ్యాయం ఎందుకు కీలకమైనది?
10. జంతువులు మాట్లాడుట చేత (3:1) ఈ వృత్తాంతము పురాణసంబంధితమని నిరూపిస్తున్నదా?
11. 3:15 వచనము ఎందుకు అంతగా ప్రాముఖ్యమైనది?
12. 3:16వ. వచనము ఎలా ఆధునిక జీవితానికి అన్వయింపబడుతుంది?


13. ఏదేను తోటలో రెండు ప్రత్యేక వృక్షాలు ఉన్నాయా లేక ఒకటేనా?
14. కయీను వంశము నుండి వచ్చిన సమాజము యొక్క అభివృద్ధిని పట్టిక చేయండి, 4:16-24.
15. జలప్రళయము యొక్క ఉద్దేశ్యము ఏమిటి?
16. మానవుడు కట్టుతున్న బాబేలు గోపురము యొక్క ఉద్దేశ్యము ఏమిటి?


## అదికాండము 12:50 యొక్క ప్రశ్నలు

1. నోవహు మరియు అబ్రహాము నిబంధనల మధ్య ఉన్న తేడా ఏమిటి?
2. అబ్రహాము నిబంధన యూదేతరులకు సంబంధించి ఎలా సంబంధము కలిగి ఉంది?
3. 12 వ. అధ్యాయంలో అబ్రాముకు ఉన్న బలహీనత మరియు విశ్వాస హీనతకు ఉన్న రెండు సంకేతాలు ఏమిటి?
4. మెల్కీసెదకు ఎవరు మరియు అబ్రాము ఆయనకు ఎందు పదవవంతు ఇచ్చాడు?
5. 15:12-21 ఎందుకు అంత ప్రాముఖ్యమైనది?
6. 18వ. అధ్యాయంలోని ముగ్గురు వ్యక్తులు ఎవరు? (ఎందుకు మరియు ఎక్కడ)
7. శారను వివాహము చేసికొనుటను గురించి అబ్రహాము ఎందుకు అబద్ధము చెప్పాడు? ఆయన ఎవరితో అబద్ధము చెప్పాడు?
8. ఎందుకు రెబాకా మరియు యాకోబు ఇస్సాకును మోసగించారు (27)
9. ఎందుచేత రూబేను, లేవీ మరియు సిమ్యోను మెస్సయా వంశము గురించిన విషయంలో తృణీకరించబడ్డారు (34 & 49)
10. యేసేపు యొక్క కలలను నీ సొంత మాటలలో వివరింపుము. (37)
11. ఎందుకని యేసేపు తన సహోదరులను గుర్తుపట్టనట్లు నటించాడు?
12. ఎందుచేత యేసేపు కుమారులు ప్రతి ఒక్కరు యాకోబు ఇతర పిల్లలతో సమానముగా స్వాస్థ్యాన్ని పంచుకొన్నారు?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


ఆదికాండము 12-50
N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# నిర్గమకాండమునకు పరిచయము

I. గ్రంధము యొక్క పేరు

A. హెబ్రీ (MT) నందు ఇది గ్రంధము యొక్క మొదటి పదము, "మరియు పదములు ఇవి (పేర్లు)."

B. LXX తర్జుమాలో ఇది *ek 'odos*, దీని అర్థము "బయటపడడం" లేక "వెలుపులకు దారి."

C. లాటిన్ లోని Vulgate of Jerome లో ఇది "నిర్గమము"

II. కాననైజేషన్

A. ఇది "తొరా" లేక "ఉపదేశములు" లేక "ధర్మశాస్త్రము" అని పిలువబడే హెబ్రీ కనోన్ యొక్క మొదటి భాగములోని ఒక భాగము.

B. LXX లో ఈ భాగము పెంటాటెచ్ (ఐదు చుట్టలు) వలె చెప్పబడింది.

C. ఇంగ్లీషులో కొన్నిసార్లు ఇది "మోషే యొక్క ఐదు గ్రంధములు" అని పిలువబడింది.

D. ఇందులో సృష్టికార్యము నుండి మోషే యొక్క జీవితం వరకు కొనసాగిన చారిత్రాత్మ వృత్తాంతము మోషే ద్వారా చెప్పబడింది, ఆదికాండము – ద్వితీయోపదేశకాండము.

III. సాహిత్యప్రక్రియ – నిర్గమకాండ గ్రంధములో మూడు రకాల సాహిత్య ప్రక్రియలు ఉన్నాయి.

A. చారిత్రాత్మక వృత్తాంతము, నిర్గ. 1-19; 32-34

B. పద్యకావ్యము, నిర్గ. 15

C. మందసము యొక్క వివరణలు, నిర్గ. 25-31, మరియు దీని నిర్మాణము, 35-40

IV. గ్రంథకర్తృత్వం

A. తొరా ఒక ఐక్య వృత్తాంతమై ఉంది. నిర్గమకాండము "మరియు" అనే ఒక సముచ్చయంతో ప్రారంభమవుతున్నది. ఆదికాండము యొక్క అవుట్ లైన్ నందు పూర్తి తర్కణము చూడుము.

B. నిర్గమకాండములోని అనేక స్థలాలు ఇది మోషే వ్రాశాడు అని చెపుతున్నవి:

1. 17:14 2. 24:4,12 3. 34:27, 28

C. యెహోషువా 8:31 వచనాలు నిర్గమకాండము 20:25 ను ఉదహరించి, దీనిని మోషేకు ఆపాదించాయి. యేసు నిర్గ. 20:12,17 ను ఉదహరించి, మార్కు 7:10 లో దీనిని మోషేకు ఆపాదించాడు.

## V. నిర్గమకాండము యొక్క కాలము

A. నిర్గమకాండము యొక్క కాలము మీద రెండు పండితవర్గ అభిప్రాయాలు ఉన్నాయి:

1. 1 రాజులు 6:1 ఇలా చెపుతున్నది, "నిర్గమము తరువాత 480 సంవత్సరములలో సొలొమోను యొక్క దేవాలయము కట్టడము ప్రారంభమైనది":
   a. క్రీ. పూ. 970లో సొలొమోను పరిపాలించుటకు ప్రారంభించాడు. ఇది *Qarqar* (క్రీ. పూ. 853) యొక్క యుద్ధాన్ని ఒక నిర్దేశిత ప్రారంభ తేదీగా ఉపయోగించుకొని చెప్పబడింది.
   b. దేవాలయము అతని పారిపాలనలో నాల్గవ సంవత్సరము (క్రీ. పూ. 965) కట్టబడింది, మరియు నిర్గమము దాదాపు క్రీ. పూ. 1445/6 లో జరిగింది.
2. ఇది 18వ. ఐగుప్తీయుల రాజ్యాధిపత్యంలో వ్రాయబడింది.
   a. అణిచివేయసిన ఫరో బహుశా *Thutmose* III కావచ్చు (క్రీ. పూ. 1490-1436).
   b. నిర్గమము యొక్క ఫరో బహుశా Amenhotep II కావచ్చు (క్రీ. పూ. 1436-1407).
      (1) కొంతమంది యెరికో యొక్క ఆధారము *Amenhotep* III (క్రీ. పూ. 1413-1377) పరిపాలనా కాలములో యెరికో మరియు ఐగుప్తుల మధ్య దౌత్య సంబంధాలు ఏమీ జరగలేదు అనునదే అని విశ్వసిస్తున్నారు.
      (2) *Amarna* పాఠ్యభాగాలు *Amenhotep* III యొక్క పరిపాలనా కాలంలో *Habiru* కనాను దేశము పొంగిపొర్లుటను గురించి ఆస్ట్రసా మీద దౌత్యసంబంధాలను గురించి నమోదు చేసినది.
      (3) ఒకవేళ నిర్గమము యొక్క కాలము 13వ. శతాబ్దము అయినట్లైతే, నిర్గమము కాలము చాలా తక్కువగా ఉంటుంది.
3. ఈ తారీఖులతో వీలగు సమస్యలు ఏమిటంటే:
   a. సప్త్యూజింటు (LXX)కు 480 కాకుండా 440 సంవత్సరాలు మాత్రమే ఉంటుంది.
   b. 480 సంవత్సరాలు అంటే ఒక్కొక్కరికి 40 సంత్సరాలు ఆయుష్యు అనుకొంటే 14 తరాలుగా ఇది తెలియజేస్తున్నది, కాబట్టి, ఇది ఒక సూచనప్రాయమైన తారీఖు.
   c. అహరోను నుండి సొలొమోను వరకు 12 తరాల యాజకులు ఉన్నారు (చూ. 1 దిన. 6), తరువాత సొలొమోను నుండి రెండవ దేవాలయము వరకు 12 తరాలు ఉన్నాయి. యూదులు, గ్రీకుల వలె, 40 సంత్సరాల తరముగా గుర్తించబడింది. కాబట్టి, ఇక్కడ వెనుక మరియు ముందు 480 సంత్సరాల కాలము ఉంది (సూచనప్రాయంగా ఉపయోగింపబడిన సంఖ్యలు) (చూ. Bimson యొక్క *Redating the Exodus and Conquest* [రిడేటింట్ ది ఎక్సోడస్ అండ్ కాంక్వెస్ట్]).

4. ఇక్కడ కాలాన్ని ప్రస్తావిస్తున్న పాఠ్యభాగాలు మూడు ఉన్నాయి:
   a. ఆదికాండము 15:13,16 (చూ. అ.కా. 7:6), 400 సంవత్సరాల బానిసత్వము;
   b. నిర్గమకాండము 12:40-41 (చూ. గలతీ. 3:17);
      (1) MT – ఐగుప్తులో 430 సంవత్సరాల విదేశీవాసము
      (2) LXX – ఐగుప్తులో 215 సంవత్సారాల విదేశీవాసము
   c. న్యాయాధిపతలు యెఫ్తాను కాలము మరియు విజయములకు మధ్య 11:26 – 300 సంవత్సరములు (1445 కాలమును బలపరచుతున్నది)
   d. అ.కా. 13:19, నిర్గమము, అరణ్యప్రయాణము మరియు విజయాలు – 450 సంవత్సరాలు
5. రాజుల గ్రంధకర్త ప్రత్యేక చారిత్రిక సూచనలను ఉపయోగించాడు మరియు ఆయన సంఖ్యలను సంపూర్ణము చేయలేదు (Edwin Thiele, *A Chronology of the Hebrew Kings* (ఎ క్రొనాలజీ ఆఫ్ ది హెబ్రూ కింగ్స్), 83-85 పేజీలు.

B. పురావస్తుశాస్త్రము యొక్క ప్రాయోగిక ఋజువు క్రీ. పూ. 1290 కాలాన్ని లేక 19వ. ఐగుప్తీయుల రాజ్యాధిపత్యమును సూచిస్తున్నది.

1. యేసేపు ఇదే దినమున తన తండ్రిని మరియు ఫరోనును దర్శించగలిగాడు. మొదటి స్వదేశీయైన ఫరో ఐగుప్తు పట్టణాన్ని తెబెసు నుండి తిరగి నైలు డెల్టా, Avaris/Zoan/Tanis అని పిలువబడే ప్రాంతానికి మార్చడానికి ప్రారంభించాడు, ఇది పాత Hyksos ముఖ్యపట్టణము, *Seti I* (1309-1290). ఆయన అణగద్రొక్కిన ఫరో కావచ్చు.
   a. ఇది ఐగుప్తు యొక్క Hyksos పాలన గురించిన రెండు సమాచారాలకు సరిపోతున్నట్లుంది.
      (1) Rameses II యొక్క కాలములోని స్థూపము ఒకటి కనుగొనబడింది, అది నాలుగు వందల సంవత్సరములకు మునుసు కనుగొనబడిన Avaris యొక్క స్మారక చిహ్నంగా ఉంది (Hyksos ద్వారా క్రీ. పూ. 1700 కాలములోనిది)
      (2) ఆదికాండము 15:13 యొక్క ప్రవచనము 400 సంవత్సరాల అణచివేతను గురించి మాట్లాడుతున్నది
   b. ఇది యేసేపు యొక్క అధికారము *Hyksos* (సెమిటికు) ఫరో పరిపాలన క్రింద ఇవ్వబడింది. ఇది నిర్గ. 1:8 లోని క్రొత్త ఐగుప్తీయుల క్రొత్త ఆధిపత్యము సూచిస్తున్నది.
2. ఐగుప్తీయుల పదము *Hyksos* కు అర్ధము "విదేశీ పరిపాలకులు", వీరు ఐగుప్తేతర సెమిటకు పరిపాలకుల సమూహము, వీరు 15 మరియు 16వ. రాజ్యాధిపత్య కాలములో ఐగుప్తును స్వాధీనములో ఉంచుకొని ఉండినారు (క్రీ. పూ. 1720 – 1570). కొంతమంది వీటిని యేసేపు అధికారామునకు వచ్చిన దానితో సంబంధింపచేస్తున్నారు. ఒకవేళ మనము నిర్గ. 12:40 లో ఉన్న 400 సంవత్సరాలను క్రీ. పూ. 1720 నుండి తీసివేసిన మనకు దాదాపు క్రీ. పూ. 1290 వస్తుంది.
3. సేతు I యొక్క కుమారుడు రామెసేస II (1290-1224). ఈ పేరు హెబ్రీ బానిసలు కట్టిన గిండంగి పట్టణాలలో ఒకదానిలో వ్రాయబడి ఉంది, నిర్గ. 1:11. అలాగే ఐగుప్తులో గోషనుకు దగ్గరగా ఉన్న ఇదే జిల్లా రామెసేస అని పిలువబడింది, ఆది. 47:11. Avaris/Zoan/Tanis క్రీ.పూ. 1300-1100 నుండి ""House of Rameses"" అని పిలువబడింది.
4. రామెసేస II వలె, Thutmoses III గొప్ప నిర్మాణకుడుగా పేరున్న వాడు.
5. రామెసేస II కు 47 మంది కుమార్తెలు ఉండేవారు, వారు వేర్వేరు అంతఃపురాలలో నివసించే వారు.

6. పురాతనవస్తు శాస్త్రము కనాను యొక్క దాదాపు అన్ని పెద్ద పెద్ద గోడలు (హజూరు, దెబీరు, లాచషు) నాశనము చేయబడి తరువాత వెనువెంటనే క్రీ. పూ. 1250 ప్రాంతంలో కట్టబడ్డాయని తెలుపుతున్నది. 38 సంవత్సరాల అరణ్యవాస ప్రయాణమును బట్టి ఇది క్రీ. పూ. 1290 కి సరిపోతున్నది.
7. పురావస్తుశాస్త్రము ఇశ్రాయేలు దక్షణ కనానులో ఉండినట్లు రమెసేస వారుసుడు *Merneptah* (క్రీ. పూ. 1224-1214 [చూ. క్రీ. పూ. 1220 కాలములోని మార్నెప్తా స్థూపము]) స్థూపము మీద ఒక సూచనను కనుగొన్నారు.
8. క్రీ. పూ. 1300 ప్రాంతంలో ఏదోము మరియు మోయాబు ఒక గొప్ప దేశీయ గర్తింపు కలిగి ఉండినట్లు తెలుస్తున్నది. ఈ దేశాలు 15వ. శతాబ్దములో నిర్వహించబడలేదు (Glueck).
9. John J. Bimson చేత వ్రాయబడి *Redating the Exodus and Conquest* అని పేరుపట్టబడి, University of Sheffield, 1978 చే ముద్రింపబడిన గ్రంథము ముందుకాలము కొరకు ఉన్న పురావస్తుశాస్త్రమునకు సంబంధించిన అన్ని ఆధారాకు విరోధంగా తర్కించింది.

## VI. నిర్గమకాండమునకు సంబంధించిన ఇతర సంశయాలు

A. ఎంతమంది ప్రజలు నిర్గమములో ఉండినారో అన్నది సందేశము

1. అక్కడ 600,000 మంది యుద్ధము చేయగల పురుషులు ఉండిరి అని సంఖ్యాకాండము 1:46; 26:51లో నమోదు చేయబడి ఉంది (20-50 సంత్సారాల వయస్సుగలవారు, నిర్గ. 38:26). కాబట్టి, స్త్రీలను, పిల్లలను, ముసలివాళ్ళను లెక్కకు తీసికొంటే 1.5 నుండి 2.3 మిలియను ప్రజలు ఉండే అవకాశముంది.
2. అయినా, వెయ్యి సంఖ్యకు ఉపయోగించే హెబ్రీ పదము *Eleph* కు ఈ క్రింది అర్థాలు ఉన్నాయి:
   a. ఒక కుటుంబము లేక గోత్రము యొక్క సంఖ్య, యెహోషువా 22:14; న్యాయాధిపతులు 6:15; 1 సమూ. 23:23, జెకర్యా 9:7
   b. ఒక సైనిక భాగము, నిర్గ. 18:21,25; ద్వితీ. 1:15
   c. అక్షరాక్షరంగా ఒక వెయ్యి, ఆది. 20:16; నిర్గ. 32:28
   d. సాంకేతికంగా ఉపయోగింపబడింది, ఆది. 24:60; నిర్గ. 20:6 (ద్వితీ. 7:9); 34:7; యిర్మియా. 32:18
   e. యుగారిటికు నుండి (ఒక సెమెటికు సంబంధించిన భాష), ఇవే అక్షరాలు *alluph* గా ఉంది, దీనికి అర్థము "సరదారు" (చూ. ఆకా. 36:15). దీని అర్థము సంఖ్యా. 1:39 లో దాను నుండి 60 మంది సరదారులు మరియు 2700 మంది పురుషులు ఉండినారు. సమస్య ఏమిటంటే ఎప్పుడు కొన్ని జాతులలో పురుషులు సంఖ్యకు ఇంతమంది సరదారులు ఉండినారు.
   f. దీన్ని గురించి NIV Study Bible, పే. 186లో మంచి వివరణ ఉంది.
3. పురావస్తుశాస్త్రము ఈ కాలములో ఐగుప్తు మరియు అష్షూరు సైన్యాన్ని పదుల వేలుగా అంచనావేసింది. యెహోషువాలో కొన్ని వాక్యభాగాలు ఇశ్రాయేలుకు దాదాపు 40,000 సైన్యమున్నట్లు తెలియజేస్తున్నట్లున్నాయి (చూ. యెహోషువా 4:13; 7:3; 8:3,11,12).

B. నిర్గమము యొక్క మార్గము సందేహాస్పదము

1. (1) ఐగుప్తీయుల పట్టణాలు; (2) నీటి మార్గాలు; మరియు (3) మునుపటి హెబ్రీ బసచేసిన స్థలాలు అన్ని కూడా అనిశ్చిత్తాలే.
2. "ఎర్రసముద్రము" అనేది ఉన్నది ఉన్నట్లు చెప్పాలంటే, *Yam Suph*, ఇది:
   a. "సముద్రపు మొక్కలు" లేక "సముద్రపు రెల్లులు" అనే అర్థాన్ని కలిగి ఉంది. ఇది ఉప్పు నీళ్ళను, యోనా 2:5; 1 రాజులు 9:26 లేక మంచి నీరు, నిర్గ. 2:3; యెషయా 19:26 కూడా సూచించవచ్చు, దీనినే Vulgate మరియు తరువాత King James Version కూడా అనుసరించింది.
   b. "దక్షణ దిశలోని సముద్రము" లేక "(భూమి యొక్క) చివరిలో ఉన్న సముద్రము" అని సూచిస్తున్నది. ఇది ఇంకా అధునిక ఎర్ర సముద్రము, హిందూ మహాసముద్రము లేక పర్షియా ఖాతమును కూడా సూచిస్తున్నది.
   c. పా.ని. లో అనేక ప్రయోగాలు ఉన్నాయి (చూ. సంఖ్యా. 33:8,10).
3. మూడు వివిధ జలప్రవాహాలకు సంబంధించి ఇక్కడ మూడు వీలగు జలమార్గాలు ఉన్నాయి:
   a. ఒక ఉత్తర మార్గము – ఇది మధ్యధరా కోస్తా వెంబడి ఉన్న మార్గము, ఇది "పాలస్తీన మార్గము" అని పిలువబడే వాణిజ్య రహదారి వెంట సాగుతున్నది. ఇది బహుశా వాగ్దానభూమికి అతి దగ్గర దారి కావచ్చు. ప్రవాహము తాకుతున్న స్థలాలు బహుశా సిర్బోనిసు సరస్సు లేక మెంజాల్క్ సరస్సు కావచ్చు, ఇవి లోతులేని మరియు చిత్తడిగా ఉన్న ప్రాంతాలు. ఏది ఏమైనా, ఈ ప్రతిపాదనను ఖండిస్తున్న నిర్గ. 13:17 వచనాన్ని మనము పరిగణలోనికి తీసుకోవాలి. అలాగే ఈ మార్గములో ఉన్న ఐగుప్తీయుల కోటలు కూడా ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి.
   b. మధ్య జలమార్గము – ఇది మధ్య సరస్సులు అని పిలువబడే: (1) ""The Bitter Lakes"; (2) "Lake Balah"; (3) "Lake Timsah." చేరిక చేసికొని ఉంది. ఇది కూడా షూరు యొక్క అరణ్యము గుండా వెళుతున్న బాటసారుల దారిని వెంబడిస్తున్నది.
   c. దక్షణ మార్గము – ఇందులో ఎక్కువ భాగం ఉప్పునీరు కలిసి ఉన్న ప్రాంతం, ఇప్పుడు దీనిని మనం ఎర్ర సముద్రము అని పిలుస్తున్నాము. ఇక్కడ కూడా ఈ ప్రాంతం నుండి ఎసోన్గెబెరులోని "King's Highway" (దమస్కుకు వెళ్ళే ఉపసర్గ యోర్ధాను రోడ్డు) తో కలిపే బాటసారుల దారి ఉంది.
      (1) దీనిని ఖండిస్తున్నదేమిటంటే ఈ ప్రవాహంలో నీటి రెల్లులు లేకపోవడం.
      (2) దీనికి సంబంధించిన 1 రాజులు 9:26 వచనము ఎసోన్గెబెరు అనేది ఏలతు మీద ఉన్నట్లు తెలియజేస్తున్నది. ఇది బహుశా ఎఱ్ఱ సముద్రంలో ఒక భాగమైన అక్వాబా ఖాతము కావచ్చు (చూ. సంఖ్యా. 21:4; ద్వితీ. 27; న్యాయా. 11:16; యిర్మియా 49:12).
   d. సంఖ్యాకాండము 33 సమస్యను స్పష్టంగా తెలియజేస్తున్నది. 8a వచనములో వారు "సముద్రముగుండా వెళ్ళిరి" అని తరువాత 10వ. వచనములో వారు "ఎఱ్ఱసముద్రము" దగ్గర బస వేసిరి అని ఉంది, ఈ నీటిసమూహము పేరు.
   e. ఏ నీటి ప్రవాహమును వారు దాటినా, ఇది కేవలం దేవుని యొక్క అద్భుతకార్యమై ఉంది. వారున్న నది ఒడ్డుకు కొట్టుకొని వచ్చిన ఐగుప్తీ సైనికుల శవాల నుండి ఇశ్రాయేలుకు ఆయుధాలను అనుగ్రహించడం మరొక ఆద్భుతకార్యము, నిర్గ. 14:30; 15:4-5.
   f. మరొక సాహిత్యము "the *yom suph*" దక్షణ దిశలోని అజ్ఞాత, రహస్య నీటి ప్రవాహము. కొన్ని సాహిత్యాలలో ఇది "*yom suph*" అని పిలువబడిన హిందూమహాసముద్రము లేక బంగాళాఖాతము అని ఉంది.
4. సీనాయి పర్వతము యొక్క ప్రదేశము కూడా సందేహాస్పదమే

a. ఒకవేళ మోషే సూచనప్రాయంగా కాకుండా ఉన్నది ఉన్నట్లు మూడు దినముల ప్రయాణమును గురించి ఫరోతో మాట్లాడి ఉండినట్లైతే (3:18; 5:3; 8:27), దక్షణ సీనాయి ద్వీపకల్ప సాంప్రదాయిక ప్రదేశానికి వెళ్ళడానికి ఎక్కువైన సమయమేమీ కాదు. కాబట్టి, కొంతమంది పండితులు ఈ పర్వతాన్ని కాదేషు బర్నేయ యొక్క సరస్సుకు సమీపాన ఉంచారు.

b. సీను అరణ్యము యొక్క "Jebel Musa," అని పిలువబడే సాంప్రదాయక ప్రదేశమును అనకూలపరచు విషయాలు అనేకములు ఉన్నాయి:

(1) పర్వతము ముందర పెద్ద మైదానము,

(2) ద్వితీ. 1:2 సీనాయి పర్వతమునుండి కాదేషు బర్నేయాకు పదకొండు దినాల ప్రయాణము అని చెపుతున్నది,

(3) "సీనాయి" అనేది హెబ్రీ పదము కాదు. బహుశా ఇది సీను అరణ్యమునకు సంబంధించి ఉండచ్చు, ఇది ఒక చిన్న ఎడారి పొదను సూచిస్తున్నది. పర్వతానికి హెబ్రీ పేరు హోరేబు (అరణ్యము).

(4) సీనాయి పర్వతము క్రీ. శ. 4వ. శతాబ్దము నుండి ఒక సాంప్రదాయక స్థలముగా ఉంది. ఇది "మిద్యాను దేశము" లో ఉంది, ఇందులో సీనాయి ద్వీవకల్పము మరియు ఆరేబియాలు చేరిక కలిగి ఉన్నాయి.

(5) పురావస్తు శాస్త్రము నిర్గమము యొక్క వృత్తాంతములోని కొన్ని పట్టణాలు సీనాయి ద్వీపకల్పము యొక్క దక్షణ దిశలో ఉన్నట్లు నిర్ధారించినట్లు అనిపిస్తున్నది (Elim, Dophkah, Rephidim).

## VII. చారిత్రాత్మక పరిస్థితిని దృఢపరుస్తున్న ఆధారాలు:

A. ఐగుప్తు నుండి నిర్గమమును గురించిన వ్రాతపూర్వక ఆధారాలు అసలు లేవు. ఐగుప్తీయుల దేవుళ్ళను *YHWH* పూర్తిగా ఓడించిన కోణంలో చూస్తే ఇలా అసలు లేకపోవడం అసహజమేమీ కాదు.

B. *Decalog* లాగే ఉన్న ధర్మశాస్త్రాల యొక్క సంస్కృతి ఉదాహరణలు కొన్ని ఉన్నాయి:

1. ఇసిను రాజు (క్రీ. పూ. 1934-1924) నుండి వచ్చిన *Laws of Lipit-ishtar* (సుమేరియను).
2. దాదాపు క్రీ. పూ. 1800 కాలము లోనిఅష్నున్న రాజైన దాదుషా పరిపాలన నుండి *Laws of Eshnunna* (పాత బబులోనీయులు).
3. బబులోను రాజైన హమ్మురబి (క్రీ. పూ. 1728-1686) నుండి వచ్చిన హమ్మురబి సంహితము
4. దాదాపు క్రీ. పూ. 1650 లోని హిత్తీయుల రాజులు Mupsilis I మరియు Hattusilis I యొక్క సంహితాలు.
5. మెసొపొటేమీయుల న్యాయ సంహితాలు ప్రధానంగా పౌర ధర్మశాస్త్రాల మీద గురి ఉంచగా బైబిలు ధర్మశాస్త్రాలు ప్రధానంగా మత/ఆచార సంస్కృతి ధర్మశాస్త్రాల మీద గురి ఉంచాయి. ". . . మేము శరాకారలిపి ధర్మశాస్త్రాలన్నిటిలో పౌర పక్షపాతాలను మరియు ఇశ్రాయేలీయుల ధర్మశాస్త్రాలలో సంస్కృతి పరమైన పక్షపాతాలను సూచించవచ్చు..., మెసొపొటమియాలో, సమాజమునకు సంబంధించిన ఏవగింపు అత్యంతముగా దృష్టింపబడింది; ఇశ్రాయేలీయులలోనైతే, చివరకు ఏవగింపు అంతా దేవునికి విరోదంగానే." Walton, పే. 80.
6. *Essays on Old Testament History and Religion*, Oxford, 1966, 81-132 పేజీలలో Albrect Alt రెండు రకాల ధర్మశాస్త్రాలను గుర్తించాడు:

a.తర్కశాస్త్రము, ఇది షరత్తులుగల వాక్యాంగాలు.  ఇవి "ఒకవేళ...అప్పుడు" అనే నిర్మాణము ద్వారా సూచించబడ్డాయి. ఇవి మతపరమైన లేక సాంఘికపరమైన నమూనాలతో సంబోధించుట లేదు కాని నిషేదాలు మరియు పర్యావసానాలను చెపుతున్నాయి.

b. స్పష్టమైనది, ఇది షరతులుగల వాక్యాంగాలను ఉపయోగించలేదు.

(1) నిర్గ. 21 మరియు ద్వితీ. 27:15-26 ప్రధమపురుషను ఉపయోగించి, కొన్ని ప్రత్యేక సమయాలలో వ్యక్తిగతానికి సంబంధింపచేసింది.

(2) లేవీ. 18:7-17 మరియు నిర్గ. 20/ద్వితీ. 5 మధ్యమపురషను ఉపయోగించి, అవకాశములో ఎక్కువ సార్వజనీకముగా ఉన్నది.

c. మెసొపొటేమియా ధర్మశాస్త్రము ప్రధమంగా తార్కకముకాగా, ఇశ్రాయేలీయుల ధర్మశాస్త్రము ప్రధమంగా సర్వ స్పష్టముగా ఉన్నది.

C. మోషేకు వ్రాయడం చేతకాదు అనే పాత సరళ వాదమునకు సంబంధించి, పురావస్తుశాస్త్రము ఆది కనానీయుల అక్షరమాల ఉండినట్లు నిర్ధారించింది, మోషే కాలములో ఇది ఐగుప్తులో ఉపయోగించబడింది.

1. క్రీ. పూ. 1400 లోని ఉత్తరప్రత్యుత్తరాలు సీనాయి యొక్క ఐగుప్తీయుల గనులలో సెమిటికు బానిసలుకు సంబంధించి కనుగొనబడ్డాయి (చూ. Albright, BASOR, #110 [1948], పే 12-13).

2. Valley of Queens నుండి ఓస్ట్రకాన్ (పగిలిన కుండ పెంకులు వ్రాయడానికి ఉపయోగింపబడుట) తెలుసులో కనుగొనబడ్డాయి, Albright, BASOR, #110 (1948), పే 12.

## VIII. సాహిత్య భాగాలు (ప్రకరణం)

A. క్లుప్త సంగ్రహము

1. ఐగుప్తులోని ఇశ్రాయేలీయులు, 1-11

2. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచి వెళ్ళుట, 12-18

3. సీనాయి పర్వతము దగ్గర ఇశ్రాయేలీయులు, 19-40

a. సీనాయి పర్వతము దగ్గర జీవితము యొక్క ధర్మశాస్త్రము, 19-24

b. సీనాయి పర్వతము దగ్గర ఆరాధన యొక్క ధర్మశాస్త్రము, 25-40

(1) మందసము యొక్క ఆకృతి, 25-31

(2) తిరుగుబాటు మరియు నిబంధన నవీకరణము, 32:34

(3) మందసమును కట్టుట, 35-40

B. తెగులు

1. ఇవి ఐగుప్తు దేవుళ్ళ మీద దేవుని తీర్పును తెలియజేస్తున్నాయి.  ఇవి దాదాపు 18 నెలల కాలంలో జరిగాయి.  ఇవి ప్రకృతి సంఘటనలుగా ఉన్నను ఇవి ఈ క్రిందివాటితో కలయిక కలిగా ఉండినాయి:

a. ప్రకృతికి అతీతమైన కాలము

b. ప్రకృతికి అతీతమైన తీవ్రత

c. ప్రకృతికి అతీతమైన ప్రదేశము

2. పది తెగుల యొక్క క్లుప్త సంగ్రహము

   a. నైలునది రక్తముగా మారడం, 7:14-25

   b. కప్పలు, 8:1-15

   c. పేలు, కీటకాలు, 8:16-19

   d. ఈగలు, 8:20-32

   e. పశువుల యొక్క వ్యాధులు, 9:1-7

   f. గడ్డలు, 9:8-12

   g. వడగండ్లు, 9:13-35

   h. మిడుతలు, 10:1-20

   i. అంధకారము, 10:21-29

   j. మరణదూత, మొదటి సంతానము చనిపోవుట, 11:1-8

C. 23వ. అధ్యాయంలోని విందులు/ఉపవాస దినాలు:

1. వారాంతర సబ్బాతు, 23:3
2. పస్కాపండుగ (14వ. నీసాను మాసము), 23:5; నిర్గ. 12
3. పులియని రొట్టెల పండుగ (15వ-21 నీసాను మాసము), 23:6-8; ద్వితీ. 16:1-8
4. ప్రధమ ఫలాలు (22వ. నిసాను), 23:9-14
5. పెంతుకోస్తు లేక విందుల వారాలు (21వ. నిసాను తరువాత 50 దినాలు, 6వ. సీవాను), 23:15-21; ద్వితీ. 16:9-12
6. బూరలు ఊదుట (1వ. తిష్రి), 23:23-25; సంఖ్యా. 29:1-6
7. ప్రాయశ్చిత్తార్థ దినము (10వ. తిష్రీ), 23:26-32; సంఖ్యా. 29:7-11
8. పర్ణశాల విందులు (15వ. తిష్రీ), 23:33-44; సంఖ్యా. 29:12-40; ద్వితీ. 16:13-17

D. వివరణాత్మక రూపురేఖ

1. R. K. Harrison, *Introduction to the OT* (ఇంట్రోడక్షన్ టు ది ఓటి), పే. 560-562 చూడుము
2. E. J. Young, *An Introduction to the OT* (యాన్ ఇంట్రోడక్షన్ టు ది ఓటి), పే. 63-72 చూడుము
3. NIV Study Bible, పే. 85-87 చూడుము

## IX. ప్రధాన సత్యాలు

A. ఇది ఆదికాండములోని చరిత్రను కొనసాగిస్తున్నది. ఇది ఎన్నుకొన్నబడిన ఒక కుటుంబము ఎలా ఒక ఎన్నుకొన్న దేశముగా అభివృద్ధి చెందినదో వ్రాసింది. వారు ఐగుప్తులో బానిసత్వములో ఉన్నప్పటికి, వారు వాగ్దాన దేశాన్ని పొందబోతారు (ఆది. 12:1-3; 15:16).

B. ఇది సీనాయి పర్వతము (హోరేబు) యొక్క నిబంధనలను గురించి వ్రాసింది

1. మనము ఎలా జీవించాలి! (పది ఆజ్ఞలు మరియు అనుభందాలు)
2. మనము ఎలా ఆరాధించాలి! (మందిరాలు, యాజకులు, పద్ధతులు, కాలాలు, ఆచారాలు)
3. ఇది దేవాలయాన్ని "ఎలా" నిర్మించాలి అనేది (లేవీకాండము)

C. ఇది దేవుడు అబ్రహాముకు చేసిన వాగ్దానాల యొక్క ప్రేమకనికరాల గొప్ప కార్యాలను గురించి వ్రాసింది, ఆది. 15:16.

D. దేవుడు ఫరోతో చేసిన వ్యవహారము దేవుని యొక్క సర్వశక్తిమంతము మరియు మానవుని ఐచ్ఛిక స్వేచ్ఛల మధ్య ఉన్న సమతౌల్యతను తెలుపుతున్నది:

1. దేవుడు ఫరో మనస్సును కఠినపరచాడు
   a. 7:3, 13
   b. 9:12
   c. 10:1, 20, 27
   d. 11:10
   e. 14:4, 8

2. ఫరో తన మనస్సును కఠినపరచుకొన్నాడు
   a. 8:15,32
   b. 9:34

## X. పదములు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులను గురించిన క్లుప్త నిర్వచనాలు

A. పదములు మరియు వచనాలు

1. జన్మ పీటలు, 1:16 (NIV, కాన్పు పీటలు)
2. నీ చొప్పులు విడువుము, 3:5 (NASB & NIV)
3. "మూడు దినముల ప్రయాణము," 3:18; 5:3; 8:27 (NASB & NIV)
4. "నేను ఆయన మనస్సును కఠినపరుస్తాను" 4:21; 7:3, 13; 9:12, 35; 10:1, 20, 27 (NASB & NIV)
5. మంత్రజ్ఞులు, 7:11,22 (NASB & NIV)
6. నిర్దోషమైన, 12:5 (NIV, లోపములేని)
7. మేఘస్థంభము, 13:21-22 (NASB & NIV)
8. ప్రవక్త్రి, 15:20 (NASB & NIV)
9. రొట్టె (మన్నా), 16:4, 8, 14-15, 31 (NASB & NIV)
10. యాజక రాజ్యము, 19:4-6 (NASB & NIV)
11. సమూల నాశనము (*herem*), 22:20 (NIV, నాశనముచేయబడిన)

12. పవిత్ర స్థంభాలు, 23:24 (NIV, పవిత్ర రాళ్ళు)
13. ఏఫోదు, 25:7 (NASB & NIV)
14. కరుణాపీఠము, 25:17 (NIV, యర్పణ కప్పు)
15. *Urim* మరియు *Thummin*, 28:30 (NASB & NIV)
16. గ్రంథము, 32:32-33 (NASB & NIV)
17. సన్నిధి రొట్టెలు, 35:13 (NASB & NIV)

B. వ్యక్తులను గురించిన క్లుప్త నిర్వచనాలు

1. హిక్సోస్, 1:8
2. యెహోవా దూత, 3:1,4
3. నేను (యెహోవా), 3:14; 6:3 (NIV, నేను అనువాడను)
4. రగూయేలు, 2:18; యిత్రో, 3:1; 18:11-12
5. ఫినెహాసు, 6:25
6. సంహారకుడు, 12:23
7. నాదాబు & అబీహు, 24:1
8. అమాలేకు, 17:8-16
9. కెరూబు, 25:19

## XI. దేశపటాల ప్రదేశాలు (సంఖ్యల వారిగా)


1. పీతోము, 1:11
2. రామెసేస, 1:11
3. మిద్యాను, 2:15
4. హోరేబు పర్వతము, 3:1
5. గోషెను, 8:22
6. యామ్ సుఫ్, 10:19 (NIV, ఎఱ్ఱసముద్రము)
7. షూరు అరణ్యము
8. సీను అరణ్యము
9. పారాను అరణ్యము
10. సముద్రమార్గము (ఫిలిష్తీయులు), 13:17
11. అగాబ ఖాతము


## XII. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఫరో హెబ్రీయులకు ఎందుకు భయపడ్డాడు? 1:7-10
2. మగ పిల్లలు ఎందుకు నైలు నదిలో పడవేయబడిరి? ఫరో కుటుంబము ఎందుకు నైలు నదిలో స్నానం చేయవలసి వచ్చింది? నైలునది రక్తముగా మారడము అనేది ఎందుకు ప్రాముఖ్యమైనది?
3. మోషే ఎందుకు మిద్యానుకు పారిపోయాడు?
4. దేవుడు తన నామమును మోషేకు తెలియపరడం ఎందుకు ప్రాముఖ్యమై ఉంది? (3:13-16)
5. *YHWH* మరియు ఐగుప్తు దేవుళ్ళ మధ్యన ఉన్న ఘర్షణను గురించి 3:22 ఏమి చెపుతున్నది?
6. ఆదికాండము 4:26 లోని *YHWH* యొక్క ప్రత్యక్షత కోణంలో నిర్గ. 6:3 వచనాన్ని ఎలా వివరించగలము?
7. తెగులు ఎలా ఐగుప్తు మతాన్ని ప్రభావితం చేసినది?
8. దేవుడు ఫరో యొక్క స్వేచ్ఛాఎన్నికను తీసివేసి ఆయన హృదయాన్ని కఠినపరచాడా?
9. ప్రథమ సంతానము యొక్క మరణము ఎందుకంత ప్రాముఖ్యమైనది?

10. హెబ్రీయులు వారి యుద్ధపరికరాలను ఎక్కడ నుండి పొందారు?
11. 18వ. అధ్యాయంలోని యిత్రో పట్ల మోషే యొక్క క్రియ ఆయన *YHWH* యందు విశ్వాసి అని ఏ విధములుగా తెలియజేసింది?
12. ఇశ్రాయేలీయులు ఒక యాజకరాజ్యము అనేది దేనిని తెలియజేస్తున్నది?
13. పది పదములను పట్టిక చేయండి.
14. 23 అధ్యాయంలోని విందు దినములను పట్టిక చేయండి.
15. మందిరము మరియు దాని సామగ్రి యొక్క పటము గీయండి.
16. 32 అధ్యాయంలోని బంగారు దూడ దేనిని సూచిస్తున్నది?

# నిర్గమము




పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# లేవీకాండమునకు పరిచయము

I. గ్రంథము యొక్క పేరు

A. హెబ్రీ పాఠ్యభాగము (MT) ఇది గ్రంథము యొక్క మొదటి పదముగా ఉంది, "మరియు ఆయన (యెహోవా) పిలచెను."

B. తల్మాడు (మిష్నా) దీనిని "యాజకుల ధర్మశాస్త్రము" అని పిలిచింది.

C. LXX భాషాంతరములో ఇది "లేవీయుల గ్రంథము" అని ఉంది.

D. జెరోము యొక్క లాటిన్ వల్గేట్ దీనికి "లేవీకాండము" అని నామకరణము చేసింది.

II. కననైజేషన్

A. ఇది హెబ్రీ కనాను అని పిలువబడే "తొరా" లేక "బోధలు" లేక "ధర్మశాస్త్రము" నందలి భాగాలలోని మొదటి భాగము.

B. LXX లో ఈ భాగము పెంటాటచ్ (ఐదు చుట్టలు)గా పిలువబడింది.

C. ఇంగ్లీషులో కొన్నిసార్లు ఇది "మోషే ఐదుగ్రంధాలు" అని పిలువబడింది.

D. మోషే యొక్క సృష్టికార్యము నుండి మోషే జీవితం వరకు వ్రాసిన వృత్తాంతాలు, ఆదికాండము-ద్వితీయోపదేశకాండము, లో ఇది కూడా చేరి ఉంది.

III. **సాహిత్య ప్రక్రియ** – ఈ గ్రంథము ప్రధానంగా ఒక 8-10 అధ్యాయాలు తప్ప, ధర్మశాస్త్రమునకు సంబంధించినది.

IV. **గ్రంధకర్తృత్వము** – 1:1 అధ్యాయం తరచూ పలుమార్లు వచ్చిన నిర్మాణక్రమమే ఉంది (35 సార్లు) "యెహోవా మోషేతో చెప్పాడు." ఆదికాండము యొక్క ఆవరణరేఖలో పూర్తి వివరాలు చూడుము.

V. **కాలము** – సంఖ్యా. 1:1ని నిర్గ. 40:2,17తో పోల్చిచూడుము. ఇది మోషేకు యెహోవా చేత నిర్గమము తరువాత 2వ. సంత్సరము 1వ. నెల ఇది ఇవ్వబడినట్లు తెలియజేస్తున్నది. నిర్గమకాండము ఆవరణరేఖలో పూర్తి వివరాలు చూడుము.

VI. చారాత్రాత్మక పరిస్థితిని దృఢపరచే ఆధారాలు

A. మెసొపొటేమీయాలోని మతాచార ధర్మశాస్త్రాలు

1. ప్రాథమికంగా బలియర్పణ దేవుని ఇవ్వబడిన ఒక అర్పణ భోజనం. పీఠము భోజనము ఉంచిన ఆయన భోజన బల్ల. పీఠము ప్రక్కనే దేవుని మన్నను పొందడానికి సుగంధ ధూపకుంపటి ఉంచబడుతుంది. రక్తములో ఎలాంటి ఆరాచాల సూచనలు లేవు. జంతువు యొక్క గొంతును కసాయివాడు కోస్తాడు. ఆహారము దేవుళ్ళు, యాజకరాజు మరియు సభ్యుల మధ్య పంచుకోబడుతుంది. అర్పించినవానికి ఏమీ ఇవ్వబడదు.
2. ఇక్కడ ఎలాంటి ప్రాయశ్చిత్త బలియర్పణ ఉండేది కాదు.
3. అనారోగ్యము మరియు శ్రమలు దేవుళ్ళ ద్వారా ఇవ్వబడేవి. ఒక జంతువు తేబడి, నాశనము చేయబడేది; ఇది అర్పించువాని స్థానంలో ప్రత్యాయమ్నానముగా పనిచేసేది.
4. ఇశ్రాయేలీయుల ఆచారాలు భిన్నంగా మరియు ప్రత్యేకంగా ఉండేవి. చూడడానికి ఇది కనీస అవసరాలకు ఒక వ్యక్తి చేసిన కష్టంలో కొంత భాగం ఇవ్వడం నుండి ప్రారంభమైనట్లుంది (చూ. ఆకా. 4:1-4; 8:20-22).

B. కనానులోని ఆచార సంస్కారాల ధర్మశాస్త్రాలు (చాలావరకు ఇశ్రాయేలీయులకు ఉన్న లాంటివే)

1. ఆధారాలు
   a. బైబిలు వృత్తాంతాలు
   b. ఫొనేషీయుల సాహిత్యము
   c. క్రీ. పూ. 1400 ప్రాంతములోని కనానీయుల దేవతలు మరియు ఇతిహాసాలను గురించిన యుగారిటిక్ నుండి రాస్ షమ్రా పలకలు.
2. ఇశ్రాయేలీయుల మరియు కనానీయుల బలియర్పణలు చాలా వరకు ఒకటిగానే ఉండేవి. ఏదిఏమైనా, కనాను బలియర్పణములలో నేరస్తుని యొక్క రక్తము మీద ఎక్కువ ప్రాముఖ్యత ఉండేది కాదు.

C. ఐగుప్తునందలి ఆరాచ సంస్కారాల యొక్క ధర్మశాస్త్రాలు

1. బలులు అర్పించబడేవి కాని అంత ప్రాముఖ్యకలిగి ఉండలేదు
2. బలియర్పణలు ఏమంత ప్రాముఖ్యము కాదు కాని అర్పించేవాని మనసు ప్రధానమై ఉండేది
3. దేవుళ్ళ యొక్క కోపాని చల్లార్చడానికి బలియర్పణలు అర్పించబడేవి
4. అర్చకుడు విమోచన లేక క్షమాపణను కొరకు ఎదురుచూసేవాడు

D. ఇశ్రాయేలీయుల బలియర్పణల విధానం – ఇశ్రాయేలీయుల బలియర్పణలు ఏ మాత్రము సంబంధించక పోయినప్పటికి చాలా వరకు కనానీయుల బలియర్పణలకు చాలా దగ్గరగా ఉండేవి.

1. వివరణాత్మక వచనాలు
   a. బలియర్పణలు మానవాళికి దేవుని యొక్క అవసరతకు ఒక స్వాభావిక అభివ్యక్తత
   b. బలియర్పణలను క్రమబద్ధము చేసిన పా.ని. ధర్మశాస్త్రాలు బలియర్పణలను చేయమని చెప్పలేదు (చూ. ఆది. 7:8; 8:20)
   c. బలి ఒక అర్పణముగా ఉండేది (జంతువులు లేక మొక్కల ధాన్యాలు)
   d. దేవునికి శ్రద్ధాంజలిగా పీఠము మీద చంపబడినది పూర్తిగా గాని లేక పార్శముగా గాని అర్పించాలి
   e. పీఠము బలియర్పించే ఒక స్థలముగా మరియు దేవుని యొక్క ప్రత్యక్షతకు ఒక చిహ్నముగా ఉండేది
   f. యర్పణ బాహ్య ఆరాధనకు గుర్తుగా ఉండేది (బయటికి పలికే ఒక ప్రార్థన)

g. బలియర్పణ యొక్క నిర్వచనము ఏమిటంటే, “కార్యశీలక ప్రార్థనలు” లేక “ఆచార ప్రార్థనలు.” మన ఆచారాల ప్రాముఖ్యత మరియు మన సంస్కృతిపరమైన పక్షపాతాల వ్యతిరేకతలు Gordon J. Wenham లో చెప్పబడ్డాయి (Tyndale, Numbers, పే. 25-39). లేవీకాండము మరియు సంఖ్యాకాండల రెండింటిలో దీనికి సంబంధించిన విషయాలు చాలా ఉన్నాయి, ఇవి మోషే మరియు ఇశ్రాయేలుకు ఎంత ప్రాముఖ్యమైనవో తెలుపుతున్నాయి.

2. బలియర్పణలలో ఇవి చేరిక కలిగి ఉన్నాయి

a. దేవునికి పారితోషకాలు

(1) భూమి అంతా యెహోవాదే అనే గుర్తింపు ఇందులో ఉంది

(2) మానవుడు కలిగి ఉన్నదంతా దేవుని సొంతమే

(3) కాబట్టి, మానవుడు దేవునికి కప్పము చెల్లించడము న్యాయమైనదే

(4) ఇది ఒక ప్రత్యేక రకమైన శ్రద్ధాంజలి లేక బహుమానము. మానవుడు తన సొంత ఉనికిని నిలుపుకోడానికి అవసరమైన విషయమై ఉంది. ఇది ఏదో కొంత ఇవ్వడానికంటె అధికమైనది, ఇది తనకు అవసరమైన వాటిలో ఒకటి. ఇది తనను తాను కొంతభాగము దేవునికి అర్పించుకోవడం.

(5) బహుమానాన్ని నాశనము చేయడాన్ని బట్టి ఇది మళ్ళీ తిరిగి పొందలేము

(6) దహనబలి అదృశ్యంగా మారి పైకి దేవుని రాజ్యానికి వెళ్ళుతుంది

(7) మునుపు బలిపీఠాలు దేవుడు ప్రత్యక్షమైన స్థలాలలో కట్టేవారు. పీఠాలు ఒక పరిశుద్ధ స్థలాలుగా పరిగణించబడేవి కాబట్టి, అర్పణలు ఇక్కడకు తేబడేవి.

b. ఒకని పూర్తి జీవితాన్ని దేవునికి సమర్పించడాన్ని తెలియపరుస్తున్నది

(1) మూడు స్వచ్ఛంద బలియర్పణలలో దహనబలియర్పణ ఒకటి

(2) దేవునికి మన లోతైన శ్రద్ధాంజలిని తెలియజేయడానికి జంతువు మొత్తాన్ని దహించడము

(3) ఇది దేవునికి ఇచ్చే పారితోషము యొక్క పూర్తి భావవ్యక్తీకరణ.

c. దేవునితో సహవాసము

(1) బలియర్పణ అంశములోని రాత్రిభోజనము

(2) దేవుడు మరియు మానవుల యొక్క సహవాసానికి గుర్తు అయిన సమాధాన అర్పరణకు ఒక ఉదాహరణ కావచ్చు

(3) ఈ సహవాసాన్ని పొందడానికి లేక తిరిగి పొందడానికి బలియర్పణ సమర్పించబడింది

d. పాప పరిహారము

(1) మానవుడు పాపము చేసినప్పుడు, పోగొట్టికొనిన దేవుని సహవాసము పునరుద్ధరణ కొరకు (నిబంధన) దేవుని అడగాలి

(2) సహావాసము పాడైపోయినందున ఇక్కడ పాపికి పాప అర్పణలో సహవాస భోజనము లేదు

(3) రక్తము యొక్క ప్రాముఖ్యత

a) మానవుని కొరకు పీఠము మీద ఉంచబడింది

b) యాజకుని కొరకు ముసుకుపై ఉంచబడింది

c) ప్రధాన యాజకుడు మరియు ప్రజల కొరకు కరుణపీఠము మీద ఉంచబడింది (లేవీ. 16)

(4) ఇక్కడ రెండు రకాల పాపమునకు సంబంధించిన అర్పణలు ఉన్నాయి. రెండవది దోషార్పణము లేక అపరాధముల అర్పణము అని పిలువబడింది. ఇందులో దోషి తన సహ ఇశ్రాయేలుతో సహవాసమును పునర్నించుకోవాలి, ఇది జంతుబలితో తీసివేయబడుతుంది లేక నాశనము చేయబడుతుంది.

(5) ఇక్కడ కావాలనే లేక ముందు పన్నాగముతో చేసిన పాపమునకు బలియర్పణ ఉండేది కాదు, 4:1, 22, 27; 5:15-18; 22:14

## E. వివిధ బలియర్పణలకు పద్ధతులు

1. 1వ. అధ్యాయం

   a. ఒక ప్రారంభ సూత్రము, "యెహోవా మోషేతో మాట్లాడెను," 1:1-2; 4:1; 5:14; 6:1,19; 7:22, 28

      (1) పశువులు లేక గొఱ్ఱెల మందల ద్వారా

      (2) "ఎప్పుడు" 2వ. వచనము ఇది తప్పనిసరి అని కాకుండా ఇష్టపూర్వకంగా అని తెలియజేస్తున్నది

   b. దహన బలిపీఠము, 3-17 (6:8-13)

      (1) పీఠము

         a) గుడార ద్వారపు పీఠము, లేక తుమ్మకఱ్ఱ యొక్క పీఠము అనే పిలువబడే ఇత్తడి పీఠము ఇత్తడితో కప్పబడి ఉండేది (చూ. నిర్గ. 27)

         b) దీని వలన ఇది పరిశుద్ధ స్థలములోని ధూపపు పీఠము (బంగాలు పీఠము) నకు భిన్నంగా తెలియబడేది (చూ. నిర్గ. 30)

         c) ఇత్తడి పీఠము నుండి బొగ్గులు దూప పీఠమునకు తీసికొనిపోబడేవి

         d) ఇత్తడి పీఠము గుడారము యొక్క ప్రవేశ ద్వారము మధ్యలో ఉండేది

         e) పీటమునకు కొమ్ములు ఉండేవి, ఇవి చాలా పరిశుద్ధముగా ఎంచబడేవి. ఈ కొమ్ములకు రక్తము పూయబడేది (చూ. నిర్గ. 30:10).

         f) ఈ కొమ్ములు బహుశా ఈ కింది వాటికి ఉద్దేశింపబడి ఉండచ్చు:

            i. అర్పణను పైకి ఎత్తిపట్టి ఉన్న చేతులకు సూచనగా ఉంది

            ii. బలము లేక అధికారము కలిగి ఉండడానికి గుర్తు కావచ్చు (ద్వితీ. 33:17; 2 సమూ. 22:3)

            iii. ఆ తరువాత, ఎవరైనా ముందుగా వచ్చి ఈ కొమ్ములను పట్టుకొన్నట్లైతే వాడు తరువాత న్యాయస్థానము తీర్పు చెప్పే వరకు కాపాడబడుతాడు (చూ. రాజులు 1:50-51; 2:28)

      (2) బలిసమర్పణ

         a) మచ్చలేని ఎద్దు, దీని ప్రాముఖ్యత మరియు ఖరీదును బట్టి ఇది ముందుగా చెప్పబడింది, 3వ. వచనము

         b) మగ మేక లేక గొఱ్ఱె, 10వ. వచనము

         c) పావురాయి లేక లేత కపోతములు, 14వ. వచనము (పేదల ఆహారము కొరకు)

      (3) దహనబలి యొక్క ప్రదేశము గుడార సమావేశ ముఖద్వారము దగ్గర ఉండేది

      (4) చేతులు పైన ఉంచుట – ఇది కేవలం ఎద్దులకు మాత్రమే, మేకలు, గొఱ్ఱెలు లేక పక్షులు మీద ఉంచేవారు కాదు, 4వ. వచనము

         a) అర్పకుడు దీనిని స్వయాన చేసేవాడు (యాజకుడు కాదు)

b) చాలామంది దీనిని దోషము బద్వాడ చేయడానికి ఒక గుర్తుగా భావించారు

c) మరికొంతమంది దీని అర్థము ఈ కింది వలె విశ్వసించారు

i. ఈ జంతువు ప్రత్యేకించి ఈ వ్యక్తి నుండి వచ్చింది

ii. ఈ బలియర్పణము అర్చకుని పేరుమీద చేయబడుతుంది

iii. ఈ బలియర్పణము యొక్క ఫలితము ఎవరైతే దాని మీద చేతులుంచారో వారికి సంబంధించినది

(5) వధించుట

a) ఎద్దు – బలి ఇచ్చువాని ద్వారా "యెహోవా యెదుట". సమర్పించువాడే జంతువును చంపి, చర్మము తీసి, ముక్కలుగా కత్తిరించాలి. ఆ మనిషి జంతువుని బలిపీఠము దగ్గరకు తీసికొని వచ్చినప్పుడు యాజకుని వంతు ప్రారంభమవుతుంది (సమాజిక బలియర్పణలకు ఇది వర్తించదు).

b) గొఱ్ఱె లేక మేక, 11వ. వచనము – "దేవుని యెదుట పీఠమునకు ఉత్తరపు దిశలో". ఈ తక్కువ జంతువులకు ఈ ప్రత్యేక స్థలము చెప్పబడింది.

c) పక్షి – ఈ బలియర్పణ యాజకునిచే చంపబడి, యర్పించబడుతుంది. అర్పించువాడు పక్షి యొక్క ఈకలను తీసివేయాలి.

(6) రక్తమును ఎలా ఉపయోగించాలి

a) జంతువులు

i. యాజకుడు రక్తమును పీఠము మీద పోస్తాడు, దాని చుట్టు చల్లుతాడు.

ii. జంతువు యొక్క ప్రాణము రక్తములో ఉంటుంది (చూ. 9:4; లేవీ. 17:11). ప్రాణము దేవునికి సంబంధించినది కాబట్టి, రక్తము మానవుడు దేవునికి ఇచ్చు నైవేధ్యముగా పరిగణింపబడదు.

iii. పక్షి యొక్క రక్తము పీఠము ప్రక్కన ఇమిడిపోయి, అగ్నిలో కాల్చబడదు.

(7) కళేబరమును ఉపయోగించే విధానము

a) ఎద్దు, 6వ. వచనము

i. అర్పణ యొక్క చర్మాన్ని అర్పించువాడు తీస్తాడు. యాజకుడు చర్మాన్ని తీసికొంటాడు (చూ. 7:8)

ii. అర్పించువాడు ముక్కలుగా కోస్తాడు

iii. ఈ ముక్కలను యాజకుడు పీఠము మీద బ్రతికినప్పుడు ఎలా ఉంటుందో అలా పేర్చతాడు

iv. కాళ్ళు మరియు పేగులను పెద్ద తొట్టిలోని నీళ్ళతో కడుగుతారు

v. యాజకుడు మొత్తాన్ని బలిపీఠము మీద కాల్చుతాడు

c. దహనబలి ఇచ్చే సందర్భము

(1) పర్ణశాలలు, గుడారపు విందులు

(2) ప్రాయశ్చిత్త దినము

(3) వారాలు, మొదటి ఫలాలు లేక పెంతుకోస్తు విందులు

(4) బూరల విందులు

(5) దాన్యపు వెన్నుల కట్ట (లేవీ. 23)

(6) పులియని రొట్టెల విందు, పస్కాపండుగ

(7) నెల ఆరంభము, నెలపొడుపు

(8) సబ్బాతు

d. దహన బలి యొక్క ప్రాముఖ్యత

(1) దేవునికి ఒక పారితోషకము

(2) ఎంతో విలువైన బలియర్పణగా పరిగణింపబడింది

(3) చూడడానికి ఇది సహజ పాపము అంశముతో వ్యవహరింపబడుతున్నది లేక కృతజ్ఞతార్పణముగా ఉంది

(4) బలియర్పణ భావానికి సంపూర్ణ ప్రదర్శన

(5) ఒకని జీవితాన్ని అర్పించడానికి ఒక గుర్తు

(6) ఒకని పూర్తి జీవితాన్ని దేవుని యొక్క సేవకు ప్రాయశ్చిత్తము చేసినట్లు సూచిస్తున్నది

(7) అర్పణ యొక్క శ్రేణీకృత విలువ

a) ఎద్దు

b) గొఱ్ఱె – మేక

c) పక్షులు

(8) ఆత్మసంబంధ స్మృతిగలిగిన ప్రతి ఒక్కరూ దేవుని సమీపించాలని ఇది చూపుతున్నది. దేవుడు మానవులందరికి అవకాశమిస్తున్నాడు.

e. యాజకునికి ప్రత్యేక సలహాలు, 6:8-12

(1) బలిపీఠపు అగ్నిగుండము మీద దహనబలిని రాత్రంతా ఉంచుతారు

(2) దహన బలి క్రింద అగ్ని నిర్విరామంగా మండుతూ ఉండాలి

(3) యాజకుని యొక్క వస్త్రాలకు సంబంధించి కూడా సలహాలు ఉన్నాయి

(4) బూడితను తీసివేయడంను గురించిన సలహాలు ఉన్నాయి

2. 2:1-16 అధ్యాయం (6:14-23)

a. పరిచయము

(1) ఈ అధ్యాయం ధాన్యపు అర్పణను గురించి చెపుతున్నది

(2) ధాన్యపు అర్పణ “బహుమానము” అనే మూలార్ధము నుండి వచ్చింది. జంతేతర లేక వృక్ష్యాదుల బహుమానాలకు ఇది సాంకేతిక పదంగా మారిపోయింది.

(3) నిర్గమము తరువాత ధాన్యఅర్పణము దహనబలి మరియు శాంతి అర్పణలకు ఒక అనుబంధము వలె కనిపిస్తున్నది, ఈ అర్పణ కేవలం నిరుపేదలు మాత్రమే అర్పించేవారని రబ్బీలు చెపుతున్నారు.

(4) సంఖ్యా. 18:19 మరియు 2 దిన. 13:5 లో ఉప్పు నిబంధన కూడా ప్రస్తావించబడింది. ఉప్పు పులియబెట్టడానికి ఉపయోగించే సేమిరికి వ్యతిరేకము. ఇది నిబంధన దేవునికి ఒక గుర్తుగా ఉపయోగింపబడింది ఎందుకంటే దీనిని కల్తీ చేయలేము మరియు చాలాకాలము నిల్వ ఉంటుంది.

b. ధాన్యార్పణ ఒకని కష్టాన్ని దేవునికి సమర్పించుట వలె ఉంది

(1) ఇది ప్రజల యొక్క అనుదిన ఆహారము నుండి దేవునికి ఇచ్చే కానుక

(2) సహజంగా ఇది దహన లేక శాంతి అర్పణలకు ఒక అనుబంధము (ప్రత్యేకించి నిర్గమ పూర్వ దినములలో).

(3) బలియర్పణము యాజకునికి దేవుడు ఇచ్చే ఆహారము. కాల్చబడిన దానిలో చిన్న భాగము మొత్తమునకు ఒక గుర్తు.

(4) “జ్ఞాపకముగా” అనే పదము అర్పణ యొక్క భాగాన్ని, లేక యెహోవా యెదుటకు తీసికొని వచ్చిన మొత్తము లోని భాగాన్ని తెలియజేస్తున్నది.

(5) ఈ పాతనిబంధన అంశాన్ని క్రొత్తనిబంధన యొక్క ప్రభురాత్రి భోజనము “జ్ఞాపకము” వలె వ్యక్తము చేస్తున్నది.

(6) “పరిశుద్ధత” మరియు “అతిపరిశుద్ధత” అనే పదాలకు మధ్య తేడా ఏమిటంటే:

a) “పరిశుద్ధత” – యాజకుడు మరియు ఆయన కుటుంబము శుభ్రమైన స్థలములో ఎక్కడైనా దీనిని తినవచ్చు

b) “అతిపరిశుద్ధత” – కేవలం యాజకులు మాత్రమే తినాలి మరియు గుడార సమావేశపు ఆవరణములో మాత్రమే తినాలి

c. రకములు

(1) పులియని పిండి (ధనవంతులకు), 2:1-3

(2) పులిసిన రొట్టెలు లేక పిండివంట, 2:4-11

(3) మొక్కజొన్న కంకి లేక గోధములు (పేదల కొరకు), 2:12-16

a) పిలియని పిండి ఒక గొప్ప అర్పణము. ఇది చాలా మంచి గోధుమ పిండి.

b) పులిసిన పిండివంట

i. ఇందులో నూనె వేయబడుతుంది

ii. రొట్టెలు కాల్లే బట్టీ మీద చేయబడుతుంది, 4వ. వచనము

iii. ఒక ఇనుప పెనము మీద చేయబడుతుంది, 5వ. వచనము

iv. ఒక మట్టితో చేసిన పేంపుడు పెనము మీద చేయబడుతుంది, 7వ. వచనము

c) మొక్కజొన్న లేక గోధుమ పచ్చటి కంకులు

i. ఎండబెట్టాలి

ii. ముతకగా దంచాలి

iii. అధిధులకు వడ్డించాలి

d. పదార్థాలు

(1) మచ్చలేని జంతువులకు ప్రతిగా మంచి పిండి

(2) నూనె ఒక సంపన్నతకు గుర్తు, కాబట్టి దేవుని ప్రత్యక్షతకు ఇది గుర్తుగా ఉంది

a) దీనిని ఆహారము, బలియర్పణ, ఔషదము మరియు అభిషేకానికి ఉపయోగించేవారు

b) బహుశా అర్పణ నూనెకు బదులుగా నూనెను వాడేవారేమో

(3) సాంబ్రాణి భారతదేశము లేక అరేబియా నుండి కావచ్చు

a) ఇది సువాసన గల ఒక స్వచ్ఛమైనదిగా ఎంచబడేది

b) ప్రార్థన మరియు స్తుతికి గుర్తుగా ఉండేది

(4) ఉప్పు

a) ప్రాణాధారము అలాగే నాణ్యతను కాపాడడానికి

b) బహుశా చాలా వరకు నిల్వ ఉంచేదానికి కంటె బల్ల సహవాసమునకు ఉపయోగించేవారు

(5) మినహాయింపబడిన పదార్థాలు

a) పులిసినది మినహాయింపబడింది, 11 వచనము

i. బహుశా పులిసిపోతుందనే కారణం కావచ్చు

ii. పులియడం మోసానికి సంబంధించినదిగా చూడబడింది

iii. మొదటి ఫలాలతో యాజకునికి సమర్పించాలి

b) తేనె మినహాయించబడింది

i. తెనె తెనెపట్టు నుండి కాక పండ్లనుండి తీయబడింది

ii. బహుశా కనానీయుల ఆచారాలలో ఉపయోగిస్తారు కాబట్టి కావచ్చు

e. అర్పణ యొక్క ఆచారము

(1) ఇది యాజకుని వద్దకు తీసికొని రాబడేది. ఆయన కార్యక్రమానంతా కొనసాగిస్తాడు (2:2, 9, 16)

(2) అర్పణలో కొంత భాగము యాజకునిచే దేవాలయములో తినబడేది. ఇది చాలా పరిశుద్ధమైనది.

f. ప్రాముఖ్యత

(1) తక్కువ నుండి ఎక్కువ వరకు ఇవ్వబడేది

(2) ఇందులో కొంతభాగము కాల్చబడడం ఒకని కష్టములో కొంత భాగం దేవునికి ప్రాయశ్చిత్తం చేయడాన్ని తెలియజేసేది

(3) దీని స్పష్టమైన అర్థము

a) దహనబలి – ఒకని జీవితాన్ని సమర్పించడము

b) భోజన సమర్పణ – ఒకని అనుదిన కష్టాన్ని అంకితము చేయడం

g. ధాన్య సమర్పణ కొరకు ఇవ్వబడిన ప్రత్యేక సలహాలు, 6:14-23

(1) పీఠము ముందు సమర్పించాలి

(2) దేవునికి కష్టం ఒక నైవేధ్యముగా ఇవ్వబడినప్పటికి, ఇది నిజానికి యాజకుని జీవనోపాధిగా ఉంటుంది

3. 3:1-17 అధ్యాయం (7:13-34) శాంతి అర్పణము

a. పరిచయము

(1) ఎందుకు

a) సహవాస భోజన అర్పణము

b) నిబంధన అర్పణము

c) సమూహిక అర్పణము

d) ముగింపు అర్పణము

(2) ఇది దేవునికి కృతజ్ఞతలును తెలియజేస్తున్నది ఎందుకంటే దేవునితో, కుటుంబముతో మరియు స్నేహితులతో ఉన్న సంబంధాన్ని బట్టి.

(3) ఇది సహజంగా వరుస అర్పణకార్యాలలో ఇది చివరి కార్యము, ఇందులో సమైఖ్యత నిర్మించబడుతుంది.

(4) దహనబలి విధేయత యొక్క బహుమూల్యత తెలియపరచబడుతుంటే, శాంతి అర్పణలో దేవునితో సహవాసము యొక్క ఆనందము మరియు సంతోషాన్ని తెలియజేస్తున్నది.

(5) మచ్చలేని మగ లేక ఆడ

(6) అర్పణలోని రకాలు

a) మంద నుండి; మగ లేక ఆడ

b) గొఱ్ఱెకు మరియు మేకకు తేడాను ఎత్తి చూపేది ఎదంటే గొఱ్ఱె తోక లావుగా ఉంటుంది

i. మందలోని గొఱ్ఱెపిల్ల – మగ లేక ఆడ

ii. మందలోని మేక – మగ లేక ఆడ

b. ఆచారము

(1) అర్పణను ప్రదర్శించడము

a) అర్చన మీద చేతులను ఉంచడము

b) సమావేశ పర్ణశాల ద్వారము ఎదుట దీనిని చంపడము

c) ఈ అర్పణము దహనబలి లాగానే గుర్తించబడింది

d) పీఠము చుట్టూర రక్తాన్ని చల్లడము

e) ఎన్నుకోబడిన భాగాలు పీఠము మీదనే దేవునికి కాల్చడం

i. కొవ్వు భాగ్యమునకు గుర్తు

ii. మూత్రపిండాలు, కాలేయము భావోద్రేకాలకు మూలముగా ఎంచబడ్డాయి

iii. కొవ్వు భాగాలు అర్పించేవాని దహనబలి మీద లేక ఉదయపు గొఱ్ఱెపిల్ల బలి మీద ఉంచేవారు

(2) కృతజ్ఞతార్పణలో ఈ క్రిందివి చేర్చబడి ఉంటాయి (7:11-14)

a) నూనెతో కలిపిన పులియని రొట్టె

b) నూనె రాసిన పులియని రొట్టె పొరలు

c) నూనెతో కలిపిన మంచి పిండి

c. యాజకుని భాగము,7:28-34

(1) రొమ్ము ఒక మంగళిహారతి వలె యాజకుని సంబంధించినది

(2) హారతి అర్పణ ఇచ్చేవాని చేతులలో మరియు యాజకుని చేతులలో ఉంచే అర్పణగా చూడబడింది. ఇది అర్పకుడు దేవునికి అర్పించే అర్పణగా దృష్టించబడింది మరియు ఆ తరువాత ఇది తిరిగి యాజకునికి ప్రతిష్ఠార్పణముగా ఇవ్వబడుతుంది.

(3) కుడి తొడ యాజకునికి అధికారపూర్వకంగా సంబంధించబడుతుంది

(4) అల్లాడింపబడు అర్పణ దేవుని వైపుకు ఎత్తి తరిగి ప్రతిష్ఠార్పణముగా యాజకునికి ఇవ్వబడుతుంది

d. అర్పించేవాని భాగము, 7:15-18

(1) కృతజ్ఞతార్పణము ఇవ్వబడిన దినమే తినబడాలి, 15వ. వచనము

(2) అతడు అర్పించుబలి మ్రొక్కుబడియే గాని స్వేచ్ఛార్పణయేగాని అయినయెడల అతడు దాని నర్పించు నాడే తినవలెను, 16వ, వచనము

(3) ఈ భాగమంతా దేవునిని ఇవ్వబడే అర్పణము కాదు కాని, దేవుని చేత యాజకునికి ఇవ్వబడే అర్పణము

(4) దేవుడు సూచనప్రాయంగా అర్పించేవానితో, వాని కుటుంబముతో మరియు స్నేహితులతో ఈ అర్పణలో కలిసి భోంచేస్తాడు

(5) ఈ అర్పణ సహవాస సంబంధాలు మళ్ళీ పునర్నించబడినట్లు నొక్కి చెప్పబడుతుంది

## 4. 4:1-5:13 అధ్యాయం (6:24-30) పాపపరిహారార్థబలి

a. పరిచయము

(1) ప్రాయశ్చిత్తములో ప్రాముఖ్యమైన అంశాలలో ఇది మొదటి బలి

(2) ఈ బలియర్పణ మానవునికి మరియు దేవునికి మధ్య నిబంధనను తిరిగి నిర్మింపబడుతుంది.

(3) ఈ బలియర్పణలో ఈ క్రిందివి చేరికై ఉంటాయి:

a) తెలియక చేసిన పాపములు

b) ఏమరుపాటుగా చేసిన పాపములు

c) అలవాటుగా చేసిన పాపములు

d) పట్టించుకోకుండా చేసిన పాపములు

e) దేవునికి విరోధంగా అహంకార తిరుగుబాటుతో ఉద్దేశపూర్వకంగా చేసిన పాపములకు ఇది ప్రాయశ్చిత్తాన్ని కలిగించదు. ఉద్దేశపూర్వకంగా, మితిమీరి, పన్నాగముతో చేసిన పాపములకు ప్రాయశ్చిత్తము లేదు (చూ. సంఖ్యా. 15:27-31).

b. అర్థము

(1) ఈ బలియర్పణ పాపములకు దోషము మరియు శిక్షకు పరిహారార్థముగా ఉంటుంది.

(2) ఇందులో దేవుని భాగమైన కృపాకనికరాలు మరియు మానవుని భాగమైన విశ్వాసము అనేవి ఇమిడి ఉంటాయి.

(3) ఏ బలియర్పణము గాని కేవలం ఆచారపూర్వకమైన అర్పణ అయితే ఏమీ సాధించలేదు. ఈ క్రియ వెనుకనున్న అర్పకుని యొక్క విశ్వాసము క్రియ చేస్తుంది.

(4) అయినప్పటికి, బలియర్పణ అనేది అర్పించేవాడు వ్యక్తంచేసే భావానికంటె మించినది. ఇది తనకు ఏదో కొంత చేస్తుంది. దేవునితో సంబంధాన్ని ఇది తిరిగి నిర్మిస్తుంది.

(5) ఆచారాలు దేవుని చేత ఇవ్వబడిన పూర్వస్థితీకరణకు ఉద్దేశింపబడింది, వ్యక్తిగత విశ్వాసానికి ఇది ప్రత్యామ్నాయము కాదు.

(6) విశ్వాసముతో సంబంధము లేకుండా ఏ విధమైన మతపరమైన కార్యాన్ని దేవుడు అసహ్యించుకొంటాడు, యెషయా 1:10-20; ఆమోసు 5:21-24; మీకా 6:6-8.

c. ఆచారాలు

(1) ప్రధానయాజకునికి సంబంధించినవి, 3-12 వచనాలు

a) ప్రధానయాజకుడు – అభిషేకింపబడిన యాజకుడు

i. పాపము, ప్రజలను తప్పు త్రోవపట్టించుట

ii. పాపము, వ్యక్తిగత స్వభావలక్షణాలలో

iii. ప్రధానయాజకుడు, సమాజము యొక్క ఒక ఆత్మసంబంధ ప్రతినిధి. ఆయన పాపము చేస్తే, అందరూ ఆయనలో పాపము చేసినవారవుతారు. ఇది సమూహితను గురించిన యూదుల అవగాహన (చూ. యెహోషువా 7; రోమీయులకు 5:12సగం).

b) పద్ధతులు

i. ప్రధానయాజకుడు మచ్చలేని లేగదూడను బలిపీఠము దగ్గరకు తీసికొని వస్తాడు.

ii. దాని తలమీద ఆయన చేతులుంచుతాడు

iii. ప్రధానయాజకుడు జంతువును బలి ఇస్తాడు

iv. తెర ముందర ప్రధానయాజకుడు రక్తాన్ని మూడుసార్లు చల్లుతాడు

(a). ఇది ప్రతిష్ఠగుడారమును పవిత్రపర్చుతుంది

(b). దేవుని దగ్గరకు సాంకేతికంగా ద్వారము తెరుస్తుంది

(c). సుగంధద్రవ్య బలిపీటము యొక్క కొమ్ముల మీద రక్తము ఉంచబడుతుంది

(d). మిగిలిన రక్తము దహనబలి పీఠము క్రింద పోయబడుతుంది

v. కాల్చబడిన కొవ్వు అంతా పీఠము మీద ఉంచబడుతుంది

vi. మిగిలిన జంతువుని గుడారపు బయట ఒక శుభ్రమైన స్థలానికి తీసికొనిపోబడుతుంది, 12వ. వచనము, అక్కడ పీఠము నుండి తెచ్చిన బూడిదను వేస్తారు. అక్కడ, మిగిలిన జంతు శరీరాన్ని కాల్చుతారు.

(2) ప్రజల కొరకు, 13-21 వచనాలు

a) ధర్మశాస్త్రములోని ఆజ్ఞలను వారు మీరినప్పుడు వారు పాపము చేసినవారవుతారు, 13-21 వచనాలు

b) పద్ధతులు

i. పెద్దలు పీఠము దగ్గరకు మచ్చలేని ఎద్దును తెస్తారు

ii. పెద్దలు దాని తలమీద చేతులుంచుతారు

iii. పెద్దలు జంతువును సంహరిస్తారు

iv. ప్రధానయాజకుడు తెరముందు ఏడు సార్లు రక్తాన్ని చల్లుతాడు.

(a). ఇది ప్రతిష్ఠగుడారమును పవిత్రపర్చుతుంది

(b). దేవుని దగ్గరకు సాంకేతికంగా ద్వారము తెరుస్తుంది

(c). సుగంధద్రవ్య బలిపీటము యొక్క కొమ్ముల మీద రక్తము ఉంచబడుతుంది

(d). మిగిలిన రక్తము దహనబలి పీఠము క్రింద పోయబడుతుంది

v. కాల్చబడిన కొవ్వు అంతా పీఠము మీద ఉంచబడుతుంది

vi. మిగిలిన జంతువుని గుడారపు బయట ఒక శుభ్రమైన స్థలానికి తీసికొనిపోబడుతుంది, 12వ. వచనము, అక్కడ పీఠము నుండి తెచ్చిన బూడిదను వేస్తారు. అక్కడ, మిగిలిన జంతు శరీరాన్ని కాల్చుతారు.

(3) నాయకుల కొరకు, 22-26 వచనాలు

a) నాయకుడు (పాలకుడు) 22-26 వచనాలు

i. జాతి నాయకుడు

ii. సమాజంలో బాధ్యతగల వ్యక్తి

iii. పెద్ద

b) పద్ధతులు

i. నాయకుడు బలిపీఠము దగ్గరకు ఒక మగ మేకను తెస్తాడు (ముసలి, బొచ్చు మేక).

ii. నాయకుడు దాని మీద చేతులుంచుతాడు.

iii. నాయకుడు జంతువును సంహరిస్తాడు

iv. ప్రధానయాజకుడు దహనబలియర్పణ యొక్క పీఠపు కొమ్ములు మీద రక్తాన్ని ఉంచుతాడు-మిగిలిన రక్తాన్ని బలియర్పణ పీఠము క్రింద పోస్తాడు.

v. కొవ్వు మొత్తము పీఠము మీద కాల్చుతారు

vi. మిగిలిన భాగాన్ని యాజకులు తింటారు.

(4) వ్యక్తిగతంగా ఒక్కొక్కరి కొరకు, 27-35 వచనాలు

a) వ్యక్తుల కొరకు – ఒకడు ఎప్పుడైతే తాను పాపము చేశానని తెలుసుకొంటాడో అప్పుడు వాడు ఈ బలి అర్పించవలసి ఉంటుంది.

b) పద్ధతులు

i. వ్యక్తి బలిపీఠము దగ్గరకు ఒక మగ మేకను తెస్తాడు (ముసలి, బొచ్చు మేక).

ii. వ్యక్తి దాని మీద చేతులుంచుతాడు.

iii. వ్యక్తి జంతువును సంహరిస్తాడు

iv. ప్రధానయాజకుడు దహనబలియర్పణ యొక్క పీఠపు కొమ్ములు మీద రక్తాన్ని ఉంచుతాడు-మిగిలిన రక్తాన్ని బలియర్పణ పీఠము క్రింద పోస్తాడు.

v. కొవ్వు మొత్తము పీఠము మీద కాల్చుతారు

vi. మిగిలిన భాగాన్ని యాజకులు తింటారు.

(5) పాపపరిహారార్థ బలిలోప్రత్యేక విషయాలు చేరికై ఉన్నాయి, 5:1-13 (ఇవి ఒక నిబంధన భాగస్వామికి విరోధంగా ఉద్దేశ్యపూర్వకంగా చేసిన పాపము వలె కనిపిస్తున్నాయి)

a) ఒకవేళ సాక్షి ముందుకు వచ్చి సాక్ష్యము ఇవ్వకపోతే (సమాచారము అందించకపోతే), 5:1

b) అపవిత్ర జంతువును తాకితే, 5:2

c) అపవిత్ర మనిషిని తాకితే, 5:3

d) అనవసరంగా ఆలోచించకుండా ప్రమాణము చేస్తే, 5:4

e) పై పాపములకు ఇవ్వవలసిన బలియర్పణలు:

i. ఆడ మేక లేక గొఱ్ఱె

ii. రెండు పావురాలు లేక రెండు కపోతాలు

iii. 1/10 ఎఫాల మెత్తటి పిండి

(6) పాపపరిహారార్థ ఆచారాలు, 6:24-30

a) మిగిలింది యాజకుడు తింటాడు.

b) ఒకవేళ రక్తము వస్త్రాల మీద పడితే, వస్త్రాలు ఉతకాలి

c) ఒకవేళ రక్తము మట్టి కుండ మీద పడితే, కుండ పగులగొట్టాలి.

d) ఒకవేళ రక్తము ఇత్తడి పాత్ర మీద పడితే, పాత్ర శుభ్రపరచాలి.

e) ఒకవేళ దహనబలి యొక్క రక్తము పరిశుద్ధ స్థలములోనికి తీసికొని వస్తే అప్పుడు మాంసము కాల్చాలి, దానిని యాజకుడు తినకూడదు.

(7) పాప పరిహారార్థ బలి యొక్క ప్రాముఖ్యత

a) పన్నాగంతో చేసిన పాపమునకు బలియర్పణ లేదు—కేవలం అనుకొని లేక తెలియక చేసిన పాపములకు మాత్రమే బలియర్పణ ఉంది, 5:15, 18.

b) క్షమాపణలో ఏవేవి చేరికై ఉంటాయి:

i. మానవుని భాగమైన విశ్వాసము

ii. దేవుని భాగమైన కృపకనికరాలు

5. 5:14-19 అధ్యాయం అపరాధ లేక దోషపరిహారార్థ బలి

a. పరిచయము

(1) పాపపరిహారార్థ బలి చేసిన పాపముతో వ్యవహారిస్తున్నట్లు, అపరాధ పరిహారార్థ బలి నిబంధ భాగస్వామికి చేసిన నష్టము, వీలైనంత పరిహారముతో వ్యవహారిస్తున్నది.

(2) పాపపరిహారార్థ బలి మరియు అపరాధ పరిహారార్థ బలి రెండు చాలా వరకు ఒకటే.

(3) పది ఆజ్ఞలలో ఒక వ్యక్తి యొక్క హక్కులు చెప్పబడ్డాయి (నిర్గ. 20; ద్వితీ. 5)

a) కుటుంబము

b) మంచిని సంపాదించుకొనుట

c) జీవితము

(4) ఈ బలియర్పణ పాపము చేసి మన సహోదరునికి చేసిన నష్టము మరియు జరిగిన నష్టము మరియు 1/5 ఎక్కువ నష్టపరిహారము.

b. బలియర్పణ క్రిందకు వచ్చేపాపములు

(1) దేవునికి లేక ఆయనకు సంబంధించినవి

a) మొదటి ఫలాలు

b) జేష్ఠ సంతానము, 14-16

c) పదవ భాగము

d) తప్పుగా ఇచ్చిన బలియర్పణము

e) నాసి రకపు కానుకలు

(2) "ఒకవేళ యెహోవా ఆజ్ఞాపించిన వాటిని ఒక వ్యక్తి తెలియ అనుసరించక పోయినప్పటికి, వాడు అపరాధి, ఈ శిక్షను అనుభవించవలసి ఉంటుంది."

F. ప్రాచీన బలియర్పణలు అనే కారణాలను బట్టి అర్పించబడేవి:

a. ఆగ్రహించిన దేవుని కోపాన్ని చల్లార్చడానికి

b. దేవత యొక్క ఆకలిని తీర్చడానికి

c. దేవతతో కలిసి భోంచేయడానికి

d. స్తుతించడానికి

e. క్షమాపణ లేక సమైఖ్యత యొక్క భావాన్ని పొందడానికి

## VII. సాహిత్య భాగాలు (సందర్భాలు)

A. క్లుప్త ఆవరణ రేఖ:

1. 1-16 అధ్యాయాలు – పరిశుద్ధుడైన దేవుని దగ్గరకు ఎలా సమీపించడము?
2. 17-26 అధ్యాయాలు – పరిశుద్ధుడైన దేవునితో ఎలా సహభోజనము కొనసాగించడము?

B. గ్రంధకర్త యొక్క సొంత పరిచయ సూత్ర ప్రయోగము, "యెహోవా మోషే (లేక అహరోను)తో చెప్పెను. . ."
1. ఈ బయలుపాటు అంశాలు కొంతకాల సమయంలో ఇవ్వబడ్డాయి అని ఇది తెలియజేస్తున్నది.
2. ఈ సూత్రము కనిపించే ప్రదేశాలు: 1:1-3:17; 4:1-5:13; 5:14-19; 5:20-26; 6:1-11; 6:12-16; 6:17-7:21; 7:22-38; 8:1-10:20; 11:1-47; 12:1-8; 13:1-59; 14:1-32; 14:33-57; 15:1-33; 16:1-34; 17:1-16; 18:1-3; 19:1-37; 20:1-27; 21:1-24; 22:1-16; 22:17-25; 22:26-33; 23:18; 23:9-22; 23:26-32; 23:33-44; 24:1-23; 25:1-26:46; 27:1-34;

C. విస్తరించబడ్డ ఆవరణరేఖ
1. అపవిత్రను తొలిగించడం, 1-16 అధ్యాయాలు
   a. బలియర్పణల యొక్క ఆజ్ఞలు, 1:1-7:38
      (1) దహనబలి, 1:3-17 & 6:8-13 అధ్యాయాలు
      (2) విందు అర్పణలు, 2:1-17 & 6:14-23 అధ్యాయాలు
      (3) సమాధాన బలియర్పణ, 3:1-17; 7:33 & 7:11-21
      (4) పాపపరిహారార్థ బలి, 4:1; 5:13 & 6:24-30 అధ్యాయాలు
      (5) దోషపరిహారార్థ బలి, 5:14-6:7; 7:1-10 అధ్యాయాలు
         a) యెహోవానిబంధనకు విరోధంగా చేసిన అనాలోచిత పాపము, 4:1-35; 5:14-19
         b) నిబంధన భాగస్వామికి చేసిన ఉద్దేశపూర్వక పాపము, 5:1-13; 6:1-7
         (1-6:7 అధ్యాయాలు ప్రజల కొరకు; 6:8-7:36 అధ్యాయాలు యాజకులు)
   b. యాజకుల ప్రాయశ్చిత్తము, 8:1-10:20
      (1) అభిషేకించడానికి సిద్ధపాలు, 8:1-5
      (2) కడుగుట, వస్త్రాలు మరియు అభిషేకము, 8:6-13
      (3) బలియర్పణను అభిషేకించడం, 8:14-32
      (4) మోషే అహరోనుకు సూచనలు ఇచ్చుట, 9:1-7
      (5) అహరోను మరియు కుమారుల ప్రారంభము, 9:8-21
      (6) అహరోను ప్రజలను ఆశీర్వదించి యెహోవాను స్తుతించుట
      (7) నాదాబు మరియు అబీహు యొక్క పాపము, 10:1-3
      (8) వారి విధి మరియు తొలగింపు, 10:4-7
      (9) విధిలో ఉన్నప్పుడు ద్రాక్షరసము నుండి దూరంగా ఉండుట, 10:8-11
      (10) బలియర్పణలో యాజకుని పాత్ర, 10:12-20

   c. పవిత్రత మరియు అపవిత్రత, 11-15 అధ్యాయాలు
      (1) జంతువులు, 11వ. అధ్యాయం (చూ. ద్వితీ. 14:6-20)

(2) శిశువు జన్మము, 12వ. అధ్యాయం

(3) చర్మ వ్యాధులు, 13-14 అధ్యాయాలు

a) వ్యక్తిలో, 13:1-46

b) బట్టలలో, 13:47-59

c) శుద్ధీకరణము, 14:1-32

d) గృహములలో, 14:33-53

e) సంగ్రహము, 14:54

(4) శరీర ద్రవాల నుండి శుద్ధీకరణ (పురుషులు మరియు స్త్రీలు), 15వ. అధ్యాయం

d. ప్రాయశ్చిత్త దినము (Yom Kippur), శుభ్రపరచే వార్షిక దినము, 16వ. అధ్యాయం (ఇది చూడడానికి 1-16 అధ్యాయాల ముగింపుగా ఉంది)

(1) యాజకుని సిద్ధపాటు, 16:1-4

(2) ప్రధాన యాజకుని పాప పరిహారార్థ బలి, 16:5-10

(3) ఆచార సంస్కరణ, 16:23-28

(4) వార్షిక చట్టము, 16:29-34

2. దేవునితో పరిశుద్ధత మరియు సహవాసాన్ని పునర్నిర్మించుకొనుట, 17-26 అధ్యాయాలు

a. పానముచేయబడ్డ రక్తము, 17:1-16

b. మతము మరియు నీతినియమాల స్థాయిలు, 18:1-20:27

(1) వాతివరసలేని లైంగిక సంబంధము

(2) లైంగిక పాపములు

(3) శిక్షలు, 20వ. అధ్యాయం

c. యాజకుల పరిశుద్ధత, 21:1-22:23

d. సంవత్సరాంతపు విందు దినముల పరిశుద్ధత, 23:1-24:23

(1) సబ్బాతు, 23:1-3

(2) పస్కా మరియు పులియని రొట్టె, 23:5-8

(3) ప్రధమ ఫలాలు, 23:9-14

(4) కోతకాలము, 23:15-24

(5) పెంతుకోస్తు, 23:23-25

(6) ప్రాయశ్చిత్త దినము, 23:26-32 (కేవలం ఉపవాస దినము)

(7) ప్రత్యక్షపు గుడారాలు (పర్ణశాలలు), 23:33-43

e. ప్రత్యేక సంవత్సరాలు, 25:1-55

(1) విశ్రాంతి దినమునకు సంబంధించినది, 2-7 వచనాలు

(2) ఉత్సవానికి సంబంధించినది, 8-55 వచనాలు

a) ఆచారాలు, 8-12 వచనాలు

b) ప్రతిఫలాలు, 13-34 వచనాలు

c) ప్రతి ఆజ్ఞలోని వ్యక్తి యొక్క విలువ మరియు స్వేచ్ఛ, 35-55 వచనాలు

f. నిబంధన ఆశీర్వాదము మరియు శాపము, 26:1-46

3. అనుబంధము (ప్రమాణాలు), 27:1-34

a. వ్యక్తులు, 1-8 వచనాలు

b. జంతువులు, 9-13 వచనానలు

c. స్థావరాలు, 14-15 వచనాలు

d. దేశాలు, 16-25

e. తొలిచూలులు, 26-27 వచనాలు

f. అర్పించబడినవి, 28-39 వచనాలు

g. పదవభాగము, 30:34 వచనాలు

## VIII. ప్రధాన సత్యాలు

A. లేవీకాండ గ్రంథము ఇశ్రాయేలు జనాంగము యొక్క పౌర మరియు మతసంబంధిత జీవితము కొరకు ఉన్న చట్టపరమైన విషయాలను గురించి చెపుతున్నది. ఇది నిర్గ. 25-40 లోని ప్రత్యక్షగుడారము యొక్క ఉపయోగానికి మార్గదర్శకాలను ఇస్తున్నది.

B. ఇది ఒక పాపియైన మానవుడు పరిశుద్ధుడైన దేవునిని ఎలా చేరాలో మరియు ఆయన ఎలా సహవాసాన్ని కొనసాగించాలో వివరిస్తున్నది. గ్రంథములో "పరిశుద్ధత" కీలకమై ఉంది (చూ. 11:44 {మత్తయి 5:48}).

C. అత్యద్భుతాలు, పాపియైన మానవుడు తన దగ్గరకు రావాలని దేవుడు కోరుకొంటున్నాడు, అందుకు ఆయన బలియర్పణ విధానాలను ఒక మార్గము వలె అనుగ్రహించాడు.

D. యెహోవా యొక్క స్వభాలక్షణాలు బయలుపరచబడ్డాయి:

1. బలియర్పణల విధానాన్ని అనుగ్రహించుట ద్వారా, చూ. 1-7 అధ్యాయాలు (కృప)
2. చారిత్రాత్మక క్రియలు ద్వారా, చూ. 8-10 అధ్యాయాలు (న్యాయము)
3. తన ప్రజలతో ఆయన యొక్క నిర్విరామ ప్రత్యక్షతల ద్వారా (విశ్వసనీయత)

## IX. పదములు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తుల యొక్క క్లుప్త నిర్వచనము

A. పదములు మరియు వచనాలు

1. ప్రాయశ్చిత్తము, 1:4; 4:26 (NASB & NIV)
2. ఇంపైన సువాసన, 1:9,13, (NIV, ఆనందింపచేసే సువాసన)
3. పొరపాటున చేయరాని కార్యాలు, 4:1,22,27; 5:15-18; 22:14 (NASB & NIV)
4. పరిహారము, 6:5 (NASB & NIV)


5. అల్లాడింపబడు అర్పణ, 7:30 (NIV, ఊపుట)
6. పరిశుద్ధత (*kadosh*), 11:44 (NASB & NIV)
7. కుష్ఠువ్యాధి, 13:1సగం, (NIV, చర్మ అంటువ్యాధి)
8. బలిమేక, 16:8 (NASB & NIV)
9. మేకదయ్యాలు, 17:7, (NIV, మేక విగ్రహాలు)
10. సోదెచెప్పుట, 19:26 (NIV, సోదె)
11. నిండు సంత్సరము, 25:30 (NASB & NIV)


B. క్లుప్తముగా వ్యక్తుల యొక్క గుర్తింపు
1. నాదాబు మరియు అబీహు, 10:1
2. విడచిపెట్టే మేక, 16:8, 10 (NIV, బలిమేక కొరకు)
3. మోలెకు, 18:21; 20:2

## X. దేశపటాల ప్రదేశాలు – లేవు

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. బలియర్పణ విధానము దేనిని తెలియజేస్తున్నది? ఎందుకు “రక్తము” తరచుగా చెప్పబడింది (3:17; 7:26; 17:11)?
2. మానవ పాపములను జంతువు యొక్క మరణము ఎలా క్షమించగలదు?
3. ఐదు రకాల బలియర్పణలలో మూడు స్వచ్ఛందంగా ఎందుకు ఉన్నాయి?
4. మరణమునకు విలువుగా అహరోను కుమారులు ఏమి చేశారు?
5. పవిత్ర మరియు అపవిత్ర జంతువుల మధ్యలో ఎందుకు వ్యత్యాసము ఉంది?
6. ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన విందులన్నిటిలో ప్రాయశ్చిత్త దినము ఎలా ప్రత్యేకమై ఉంది?
7. సబ్బాతు సంవత్సము మరియు ఉత్సవ సంవత్సరముల వెనుక దాగి ఉన్న సత్యము ఏమిటి?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# సంఖ్యాకాండమునకు పరిచయము

I. గ్రంథము యొక్క పేరు

A. హెబ్రీలో (MT) దీనికి ఇవ్వబడిన నామకరణము "అరణ్యము నందు." ఇందులో ఇది మొదటి పదము కాదు కాని మొదటి వచనము, ఐదవ పదము.

B. LXX లో ఇది "సంఖ్యాకాండము" అని నామకరణము కలిగి ఉంది , ఎందుకంటే, 1-4 & 26 అధ్యాయాలలో ప్రజాసంఖ్య రెండు సార్లు తీసికొనబడి ఉంది.

II. కననైజేషన్

A. ఇది "తొరా" లేక "బోధలు" లేక "ధర్మశాస్త్రము" అని పిలువబడే హెబ్రీ కనాను యొక్క మొదటి భాగములోని ఒక భాగము.

B. LXX లో ఈ భాగము పెంటాటెచ్ (ఐదు గ్రంథపు చుట్టలు) అని తెలియబడింది.

C. ఇంగ్లీషులో కొన్నిసార్లు ఇది "మోషే యొక్క ఐదు గ్రంథాలు" అని పిలువబడింది.

D. మోషే యొక్క సృష్టికార్యము నుండి మోషే జీవితం వరకు వ్రాసిన వృత్తాంతాలు, ఆదికాండము-ద్వితీయోపదేశకాండము, లో ఇది కూడా చేరి ఉంది.

III. సాహిత్యప్రక్రియ ఈ గ్రంథము చాలా వరకు నిర్గమకాండము వలె ఉంటుంది. ఇది చారిత్రిక వృత్తాంతము మరియు న్యాయశాస్త్రము అలాగే బిలాము యొక్క ప్రాచీన పద్యకావ్య దైవోక్తులు యొక్క మిశ్రమమై ఉంది (చూ. సంఖ్యా. 23-24).

IV. గ్రంథకర్తృత్వము

A. ఇది తొరా వ్రాయబడిన దానికి "The Book of the Wars of *YHWH*," పేరు గలిగిన మొదటి గ్రంథము ఇది, 21:14-15. మోషే వ్రాయబడిన ఇతర గ్రంథాలను కూడా ఉపయోగించుకొని ఉండచ్చని ఇది స్పష్టంగా తెలియజేస్తున్నది.

B. ఈ గ్రంథము అరణ్య సంచార కాలములోని సంఘటనలను నమోదు చేసి ఉండచ్చిని, చేసినాడని తెలియజేస్తున్నది.

C. సంఖ్యాకాండము స్పష్టముగా సంపాదకీయ చేర్పుల చేర్చినట్లు అనేక ఉదాహరణలను కూడా చూపుతున్నది (బహుశా యెహోషువా లేక సమూయేలు):

1. 12:1,3 2. 13:22 3. 15:22-23 4. 21:14-15 5. 32:22సగం 6. 32:33 సగం.

D. కొన్ని ప్రత్యక్ష సూచనలలో తప్ప చాలాసార్లు మోషే ఒక మూడవ వ్యక్తిగా సూచించబడ్డాడు. ఇది ఈ గ్రంధాలను సంకలనం చేయుటలో మోషే లేఖకుల సహాయం తీసికొన్నాడని తెలుపుతున్నది.

E. సంఖ్యాకాండము రెండు ఇశ్రాయేలీయేతర సాహిత్య ఉత్పత్తులను కలుపుకొని ఉండాన్ని గమనిస్తే ఆశ్చర్యమేస్తుంది: (1) 21:27-30 లోని అమ్మోరీయుల ఎత్తిపొడుపు పద్యకావ్యము (బహుశా 30వ. వచనము ఇశ్రాయేలీయుల చేర్పు కావచ్చు); మరియు (2) 23-24 వచనాలలో మోయాబు రాజైన బలాకుతో బిలాము యొక్క సంభాషణ. అవి వ్రాయబడిన లేక చెప్పబడిన అంశాలు ఈ గ్రంధము సంకలనములో చేర్చబడ్డాయి అని తెలుపుతున్నాయి (చూ. *The Book of the Wars of the Lord* [ది బుక్ ఆఫ్ వార్స్ ఆఫ్ ది లార్డ్]).

## V. కాలము

A. స్వయాన ఈ గ్రంధమే మనకు కాలాన్ని తెలుపుతున్నది:

1. ఇది నిర్గమము తరువాత 2వ. సంత్సరములోని 2వ. మాసంలో వ్రాయబడింది అని 1:1; 10:10 తెలియజేస్తున్నది. దీని తరువాత ఇక్కడ 38 సంవత్సరాల అరణ్య ప్రయాణ కాలము ఉంది.
2. 9:1 వచనాలు ఇది నిర్గమము తరువాత 2వ. సంవత్సరములోని 1వ. మాసం వ్రాయబడిందని తెలియజేస్తున్నది.

B. నిర్గమము యొక్క కాలము సరిగా తెలియదు. ఇది బహుశా క్రీ. పూ. 1440లో గాని లేక క్రీ. పూ. 1290 లో గాని అయి ఉండచ్చు.

## VI. చరిత్రను నిర్ధారించడానికి ఉన్న ఆధారాలు

A. సంఖ్యాకాండము నుండి ఐగుప్తీయుల సంస్కృతిని ప్రతిబింబింపచేస్తున్న నాలుగు విషయాలు ఉన్నాయి:

1. జాతులు చేత వేయబడిన హెబ్రీ బస గుడారము (సంఖ్యా 2:1-31; 10:11-33) మరియు జాతుల యొక్క ప్రయాణ సిద్ధబాట్లు (సంఖ్యాక. 1-7). ఇది సరిగ్గా ఆర్మర్నా పాఠ్యాల నుండి తెలుపుబడిన రమేసేసు II తన సిరియా పరివారమును ఉపయోగించుకొనిన క్రమానికి సరిపోతున్నది. క్రీ. పూ. 1300 కాలములోని ఈ కనాను గ్రంధాలు కనాను మరియు ఐగుప్తుల మధ్య జరిగిన సాంఘిక, రాజకీయ, మతాల అన్యోన్య క్రియలను గురించి వివరిస్తున్నది. క్రీ. పూ. మొదటి శతాబ్దములోని అష్షూరీయుల ఉటుకు చిత్రము నుండి మనము తెలిసికొనినట్లు ఈ ఐగుప్తీయుల విన్యాసం మరియు సిద్ధపాట్లు మారిపోయాయి. అష్షూరీయులు గుండ్రముగా బసలను వేసుకొనేవారు.

2. సంఖ్యాకాండము 10 లోని వెండి బూరలు ఐగుప్తీయుల ఆధారాలను ప్రతిబింబిస్తున్నాయి. పురావస్తుశాస్త్రము దాదాపు క్రీ. పూ. 1350 ప్రాంతములో టుటన్కామెను పరిపాలనలో అవి ప్రస్తావించబడినట్లు ప్రత్యేకంగా కనుగొన్నది. అలాగే ఈ వెండి బూరలు అర్మార్న పాత్యాలలో మత మరియు పౌర పనులకు ఉపయోగింపబడడం సర్వసాధారణముగా ఉన్నది.

3. 15 మరియు 16వ రాజ్యాధిపత్య సెమెటికు పరిపాలకులైన *Hyksos* చేత గుర్రాలచే లాగబడే రథాలు ఐగుప్తుకు పరిచయం చేయబడ్డాయి. అలాగే ఎద్దులచే లాగబడే రథాలకు కూడా ఐగుప్తు ప్రత్యేకం. అవి క్రీ. పూ. 1470 లో Tuthmose III యొక్క సిరియా బసలలో కూడా చూడగలము. కనాను ప్రజలకు ఈ బండ్లు సరిగా తెలియవు ఎందుకంటే బహుశా కనాను చాలా ఎగుడు దిగుడు మరియు కొండ ప్రాంతము కాబట్టి కావచ్చు. యాకోబును తీసికొని రావడాన్ని ఈ బండ్లే పంపబడ్డాయి (ఆది. 45:19, 21, 27). ఇవి ఇంకా నిర్గమకాండములో హెబ్రీయుల చేత ఉపయోగింపబడ్డాయి కూడా (సంఖ్యా. 7:3, 6, 7).

4. హెబ్రీయుల చేత ఐగుప్తీయల నుండి అనుసరించబడిన మరొక చివరి అంశము యాజకులు పూర్తిగా వెంట్రుకలను గొరుగుకొనడం (8:7).

B. 1-4 మరియు 26 లో కనుగొనబడిన రెండు ప్రజాసంఖ్యలు ఈ కింది వాటిలో సమాంతరముగా చెప్పబడ్డాయి:

1. క్రీ. పూ. 1700 లలోని మారి పలకలు
2. ఐగుప్తు యొక్క పాత రాజ్యకాలములోని దస్తావేజు, క్రీ. పూ. 2900 – 2300.

## VII. సాహిత్య భాగాలు (సందర్భము)

A. భౌగోళిక పరిస్థితుల ఆధారితంగా క్లుప్త అవరణ రేఖ:

1. వాగ్ధాన దేశము వెళ్ళే ప్రయాణానికి సీనాయి పర్వతంలో సిద్ధపాట్లు, 1:1-10:10.
2. వాగ్ధఆన దేశమునకు ప్రయాణము, 10:11-21:35
   a. కాదేషుకు, 10:11-12:16
   b. కాదేషులో, 13:1-20:13
   c. కాదేషు నుండి, 20:14-21:35
3. మోయాబు మైదానములోని సంఘటనలు, 22:1-36:13

B. వివరణాత్మక అవరణ రేఖ

1. R.K. Harrison, *Introduction to the Old Testament* (ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), పేజీలు. 614-615.
2. E. J. Young, *An Introduction to the Old Testament* (యన్ ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), పేజీలు. 84-90.
3. NIV Study Bible, పేజీలు. 187-188.

C. సంఖ్యాకాండములో ఉన్న ఇబ్బందులలో ఒక ఇబ్బంది దీని అంశాలు అసహజ రీతిలో రూపొందించడము; అది., న్యాయశాస్త్రము మరియు వృత్తాంతము మిశ్రమము చేయబడడం మరియు ఉప అంశాలు ఇందులో కలిపి ఉంచడము. దీని నిర్మాణమును గురించిన సిద్ధాంతాలు:

1. స్పష్టంగా "documentary hypothesis"యొక్క ప్రతిపాదకులచేత ఉపయోగింపబడింది, J.E.D.P. గ్రంధాన్ని అనేక చారిత్రకు సంబంధించని, మొసాయికు ఆధారాలుకు విభజించింది.
2. J. S. Wright లేఖకులతో తన జీవిత ముగింపులో సమాలోచన చేసి మొసాయికు అంశాల యొక్క సంకలనాన్ని ప్రతిపాదించాడు. సంఖ్యాకాండములో ప్రత్యేకమైన సమాధాన-విందు గమనించబడింది కాని మోషే యొక్క జీవితకాలంలో హీనస్థితికి చేరింది.
3. Gordon J. Wenham (*Tyndale Commentary on Numbers*, [టిండేల్ కామెంటరీ ఆన్ నంబర్స్] 14-18 పేజీలు) నిర్గమకాండము, లేవీకాండము మరియు సంఖ్యాకాండము నుండి బైబిలుపరమైన అంశాలను ఉపయోగించి ఒక త్రిక సమాంతరాన్ని ప్రతిపాదించింది, మరియు వాటిని మూడు ప్రయాణాలకు సంబందింపజేసింది: (1) ఎఱ్ఱసముద్రము నుండి సీనాయికి; (2) సీనాయి నుండి కాదేషుకు; (3) కాదేషు నుండి మోయాబుకు. ఇలా “ప్రయాణాలు” మరియు “ఆగడాలు” రెండింటికి సంబంధించన అంశాలు చేయడం ద్వారా ఒక చెప్పుకోతగ్గ సమాంతరము విశదముగా మారింది. ఆయన ఇంకా ఈ త్రికి సమాంతరత్వమును ఆది. 1:11; ఆది. 12:50 మరియు ద్వితీయోపదేశ కాండమునకు సంబంధింపజేశాడు. చూడడానికి ఇది చాలా మంచిదిగా ఉంది. ఇది ప్రాచీన తూర్పు సమీప గ్రంధకర్తలు సాహిత్య నిర్మాణాలు లేక విధానాలు కలిగి ఉండారని తెలుపుతున్నది, ఇవి వారి సాహిత్య నమూనాలను నియంత్రించాయి కాని ప్రాశ్చాత్యులగా ఇవి మనకు తెలియవు.

## VIII. ప్రధాన సత్యాలు

A. ఇది ఆదికాండములో ప్రారంభమైన చారిత్రాత్మక వృత్తాంతము యొక్క కొనసాగింపు. అయితే ఇది ఒక “ప్రాశ్చాత్య చరిత్ర” కాదని ఇది ఒక తూర్పు సమీప సిద్ధాంతపరమైన చరిత్ర అని మనము గుర్తించుకోవాలి. సంఘటనలు ఒక క్రమబద్ధంగా నమోదు చేయబడలేదు కాని దేవుని బయలుపాటు మరియు ఇశ్రాయేలీయుల లక్షణాలను తెలియజేయడానికి ప్రత్యేకించబడింది.

B. ఇది దేవుని స్వభావలక్షణాలను తెలియజేస్తున్నది:

1. ఆయన ప్రత్యక్షత మేఘములో చూడబడింది:
   a. మేఘము ప్రత్యక్షపు గుడారము యొక్క “అతిపరిశుద్ధ స్థలము” మీద కమ్ముకొంది, 9:15. దేవుడు ఇది ఒక మార్గము మరియు దేవుడు మరియు మానవుడు కలుసుకొనే స్థలముగా దీనిని అంగీకరించెను!
   b. మేఘము ప్రజలను నడిపించింది, 9:17-23. దేవుడు వారితో ఉండి, తన సన్నిధిలో వారిని నడిపించెను.
   c. మేఘము మోషేకు తనకు తానుగా దేవుని సన్నిధిని బయలుపరచుకొనుటకు మూర్తీభవించుకొంది, 11:17,25; 16:42-43.
   d. మేఘము న్యాయతీర్పులో అలాగే బయలుపాటులో దేవుని యొక్క ప్రత్యక్షతకు గుర్తుగా ఉండెను, 12:1-8; 14:10.
   e. దేవుని ప్రత్యక్షతకు మేఘము కేవలం ఇశ్రాయేలీయులకు మాత్రమే కాక, చుట్టుప్రక్కలున్న అన్యులకు కూడా కనిపించే ఒక గుర్తుగా ఉండినది, 14:14; 23:21.

f. నిర్గమము మరియు అరణ్య ప్రయాణ కాలములో దేవుని సన్నిధి మేఘములో గుర్తువలె సాదృశ్యముగా ఉండి, ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశములో ప్రవేశించగానే కనిపించకుండా పోయింది కాని దేవుని సన్నిధి వారికి మందసముగా దృష్టింపబడింది, 35:34.

2. ఆయన కృప మరియు కనికరము ఇందులో ఉండినది:

a. ఆయన నాయకులు పట్ల వారి సణుగుడు మరియు తృణీకరణల మధ్య సయితము ఆయన సన్నిధి వారి మధ్య ఉండినది, 11:1; 14:2,27,29,36; 16:11,42; 17:5; 20:2; 21:5.

b. ఎడారిలో వారికి ఆయన ఆహారము అనుగ్రహించుట:

(1) నీరు

(2) ఆహారము

a) మన్నా (అనుదినము, ఒక సబ్బాతు దినము తప్ప)

b) పూరేళ్లు (రెండుసార్లు)

(3) చినిగిపోని వస్త్రాలు

(4) మేఘము

a) నీడ

b) వెలుగు

c) నడిపింపు

d) బయలుపాటు

c. మోషే యొక్క మధ్యస్త సంభాషణను శ్రద్ధతో ఆలకించుట:

(1) 11:2

(2) 12:13

(3) 14:13-20

(4) 16:20-24

(5) 21:7

3. తన నీతిన్యాయాలలో (పరిశుద్ధత):

a. 38 సంవత్సరాల అరణ్య ప్రయాణ కాలమైన ఇశ్రాయేలు యొక్క శిక్ష (14)

b. వాగ్దాన దేశములో ప్రవేశింపకుండునట్లు మోషేకు ఇవ్వబడిన శిక్ష (20:1-13; 27:14; ద్వితీ. 3:23-29).

c. కోరహు మరియు రూబేనీయుల నాయకుల యొక్క మరణము, (16:1-40).

d. మోషే మరియు అహరోను నాయకత్వాన్ని వ్యతిరేకించిన ప్రజల మీదకి వచ్చిన తెగులు, 16:41-50).

e. లేవీయుల చేతిలో అపరాధులను సంహరించుట ద్వారా దేవుని చేత పిత్తిము లోని విగ్రహారాధనకు తీర్పు పొందుట, (25).

C. ఇశ్రాయేలీయులు నిబంధన ఒప్పందము వలె సీనాయి పర్వతము మీద స్థిరపడగా, *YHWH* మీద నమ్మకము మరియు తన మాటలకు ఖండితమైన విధేయత అనేవి కీలక అంశాలుగా మారాయి.

## IX. పదములు మరియు/లేక వచనములు మరియు వ్యక్తులను గురించిన క్లుప్త నిర్వచనము

A. పదాలు మరియు వచనాలు (NASB):

1. గుడారములో కలయిక, 1:1 (NASB & NIV)
2. విడిపింపబడిన వారు, 3:46 (NIV, విమోచన)
3. నాజీరు, 6:2 (NASB & NIV)
4. విదేశీవాసము, 9:14 (NIV, పరదేశి)
5. మేఘము, 9:15 (NASB & NIV)
6. "వారి మధ్యనున్న మిశ్రితజనము," 11:4 (NASB & NIV)
7. "వారి బట్టు చింపుకొని" 14:6 (NASB & NIV)
8. కుచ్చులు, 15:38 (NASB & NIV)
9. *Sheol* 16:30 (NIV, సమాధి)
10. యెఱ్ఱని పెయ్య, 19:2 (NASB & NIV)
11. తాపకరములైన సర్పములు, 21:6 (NIV, విషపూరితమైన సర్పములు)
12. ఆశ్రయపురము, 35:6 (NASB & NIV)
13. ప్రతిహత్యచేయువాడు, 35:19,21 (NASB & NIV)

B. క్లుప్తముగా గుర్తించతగ్గ వ్యక్తులు:

1. కూషుదేశపు స్త్రీ, 12:1 (NIV, "ఆయన కూషీ భార్య")
2. అనాకు, 13:28,33
3. యోబూసీయులు, 13:29
4. కోరహు, 16:1 (NIV, "కొరాతు")
5. బిలాము, 22:5
6. బాలాకు, 22:41

## X. దేశపటము యొక్క ప్రదేశములు (సంఖ్యల వారిగా)

1. ఎష్కోలు లోయ, 13:23 (ఉత్తర హెబ్రోను)

2. రాజమార్గము, 20:17

3. పిస్గా కొండ, 21:20

4. అర్నోను నది, 21:24

5. యబ్బోకు నది, 21:24

6. అష్షూరు, 24:22

7. షిత్తీము, 25:1

8. సిన్నెరతు సముద్రము, 34:11 (NIV, “కిన్నెరతు సముద్రము”)

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఇతర జాతులతో పాటు లేవీయులు ఎందుకు లెక్కింపబడలేదు, 1:49?

2. లేవీయులు ఎలా ప్రథమ సంతానమునకు సంబంధించి ఉన్నారు,3:12-13?

3. వ్యభిచారమునకు పరీక్షను గురించి వివరించండి, 5:16సగం.

4. నజీలు మ్రొక్కుబడికి కావసిన ఆవశ్యకతలను పట్టిక చేయండి, 6:1సగం.

5. 8:24 తో 4:3 అధ్యాయాన్ని ఎలా వివరించగలవు?


6. 12:3 వచనాన్ని మోషే వ్రాసాడా?


7. దేవుడు ఎందుకు 40 సంత్సరాల అరణ్య ప్రయాణ సమయమును నియమించాడు?

8. 15వ. అధ్యాయంలోని పాపము మరియు బలియర్పణకు సంబంధించి “అనుకోకుండా” అనే పదానికి అర్థము ఏమిటి?

9. 20వ. అధ్యాయంలోని మోషే యొక్క పాపము ఏమిటి? దాని పర్యవసానాలు ఏమిటి?

10. బిలాము యొక్క గాడిద నిజంగా మాట్లాడినదా? 22:28. బలాకు ఇశ్రాయేలును ఓడిస్తాడని బిలాము ఎలా చెప్పాడు?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# ద్వితీయోపదేశ కాండమునకు పరిచయము

## I. ప్రాముఖ్యత

A. క్రొత్తనిబంధనలో చాలా తరచుగా ఉదహరించబడిన పా.ని. గ్రంథాలలో ఇది ఒకటి (ఆదికాండము, నిర్గమకాండము, కీర్తనలు, మరియు యెషయా). ద్వితీయోపదేశకాండము 83 సార్లు ఉదహరించబడింది.

B. పా.ని. నుండి యేసుకు ఇష్టమైన గ్రంథాలలో ఇది ఒకటి:

1. అరణ్యమందు ఆయన సాతానుచే శోధించబడినప్పుడు దీనికి రెండుసార్లు ఉదహరించాడు (మత్తయి 4:1-16; లూకా 4:1-13).
2. ఇంకా ఇది కొండమీది ప్రసంగానికి అవరణరేఖ అయి కూడా ఉండే అవకాశముంది, మత్తయి 5-7
3. యేసు ద్వితీ. 6:5 ను ఒక ప్రధాన ఆజ్ఞగా ఉదహరించాడు, మత్తయి 22:34-40; Mk. 12:28-34; Lk. 10:2528.
4. యేసు పా.ని. యొక్క ఈ భాగాన్ని (అది. – ద్వితీ.) చాలా తరచుగా ఉదహరించాడు ఎందుకంటే ఆయన కాలములోని యూదులు దీనిని గురుసిద్ధాంతం యొక్క గొప్ప అధికారిక భాగంగా పరిగణించేవారు.

C. ఇది పూర్వపు దేవుని బయలుపాటుకు ఒక క్రొత్త పరిస్థితికి వాక్యాన్ని విశ్లేషించడానికి ఇది మనకున్న ఒక ప్రధాన ఉదాహరణ. ఈ ఉదాహరణకు నిర్గ. 20 వర్సెస్ ద్వితీ. 5 లోని పది ఆజ్ఞల మధ్య ఒక చిన్న తేడా ఉంది. నిర్గమకాండము 20 అరణ్య ప్రయాణ కాలము కాగా ద్వితీ. 5 కనానులో స్థిరపడిన జీవితానికి ఒక సిద్ధపాటై ఉంది.

D. దాని సొంత మాటలల్లో ద్వితీయోపదేశ కాండము మోషే చేత వరుస సందేశాలు ఈ క్రింది వాటిని ఇవ్వబడింది:

1. ఇశ్రాయేలుకు చేసిన దేవుని యొక్క విశ్వసనీయమైన కార్యాలను తిరిగి లెక్కించుట;
2. సీనాయి పర్వతము మీద ఇవ్వబడిన ధర్మశాస్త్రమును తిరగి ఉద్ఘాటించుట;
3. కనానులో వ్యవసాయ జీవితానికి దీని సూచనలను పునర్విశ్లేషణ చేయుట;
4. వాగ్దాన దేశములో నిబంధన పునరుజ్జీవ ఉత్సవము కొరకు సిద్ధపాటు (యెహోషువా);
5. మోషే యొక్క మరణాన్ని నమోదు చేయుట మరియు యెహోషువాకు అధికారాన్ని అప్పగించుట

E. దీని సాహిత్య నిర్మాణమును గురించి ఈ రోజుల్లో మతపండితుల మధ్యలో ఉన్న సంవాదంలో ద్వితీయోపదేశ కాండము కూడా ఉంది. ఆధునిక పాండిత్యము పెంటాటచ్ పరమైన మిశ్రమాల యొక్క దీని సిద్ధాంతాలను విభజించి ఉన్నారు.

## II. గ్రంధము యొక్క పేరు

A. హెబ్రీలో పెంటాటచ్ యొక్క పుస్తకాలకు వాటి మొదటి పది పదాలు ఆ గ్రంధము యొక్క పేరుగా పెట్టబడింది, సహజంగా వాటి మొదటి పదము:

1. ఆదికాండము, "ఆదియందు"

2. నిర్గమము, " చెప్పిన పేర్లు ఇవే"
3. లేవీకాండము, "మరియు ఆయన పిలిచెను"
4. సంఖ్యాకాండము, "అరణ్యమందలి"
5. ద్వితీయోపదేశకాండము, "చెప్పిన మాటలు ఇవే"

B. తల్మడులో (17:18 మీద Mishnah Hattorah) ఇది "ధర్మశాస్త్రము తిరిగి చెప్పుట" అని పిలువబడింది.

C. పా.ని. గ్రీకు భాషాంతరములో, క్రీ. పూ. 250 ప్రాంతంలో వ్రాయబడి, సప్త్యూజింటు (LXX) అని పిలువబడినది దీనిని "రెండువ ధర్మశాస్త్రము" అని పిలిచింది, దీనికి కారణం 17:18 తప్పుగా భాషాంతరము చేయబడడం.

D. Jerome యొక్క Latin Vulgate నుండి మన ఇంగ్లీషు పేరు "రెండవ ధర్మశాస్త్రము" వచ్చింది (Deutro-nomian).

III. కననైజేషను - తొరాలో ఇది ముగింపు గ్రంథము, ఇది హెబ్రీ గురు సిద్ధాంతాల యొక్క విభజనలలోని మూడు భాగాలలో మొదటి దాన్ని రూపొందించింది.

A. తొరా లేక ధర్మశాస్త్రము – ఆదికాండము-ద్వితీయోపదేశ కాండము

B. ప్రవక్తలు:
1. పూర్వపు ప్రవక్తలు – యెహోషువా-రాజులు (ఒక రూతు తప్ప)
2. తరువాత ప్రవక్తలు – యెషయా-మలాకీ (ఒక దానియేలు మరియు విలాపవాక్యాలు తప్ప)

C. రచనలు:
1. మెగేలోతు (5 గ్రంథపు చుట్టలు):
   a. పరమగీతాలు
   b. ప్రసంగి
   c. రూతు
   d. విలాపవాక్యాలు
   e. ఎస్తేరు
2. దానియేలు
3. జ్ఞాన సాహిత్యము
   a. యోబు
   b. కీర్తనలు
   c. సామెతలు
4. 1 & 2 దినవృత్తాంతములు

## IV. సాహిత్యప్రక్రియ

A. ద్వితీయోపదేశ కాండము ఒక వరుస సందేశాలుగా ఉన్నది, దీనితో పాటు ఒక సర్వసాధారణ పరిచయము మరియు మోషే యొక్క మరణమును గురించిన వివరణ ముగింపు ఉంది. ఈ సందేశాలు మోషే యోర్దాను నది తూర్పు వైపున ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశము దాటక ముందు ఇచ్చాడు.

B. ఈ గ్రంధములో మోషే వ్రాసిన ప్రాచీన పాట/కీర్తన కూడా కలిగి ఉంది, 31:30-32:43 అధ్యాయాలు

C. ఆది. 49 లాగే ద్వితీ. 33 యాకోబు సంతానమును గురించిన ప్రవచనమై ఉంది.

D. ఈ గ్రంధములో మోషే యొక్క మరణమునకు సంబంధించిన వృత్తాంతము కూడా ఉంది, 34వ. అధ్యాయం.

## V. గ్రంధకర్తృత్వము

A. యూదా పరంపరలు

1. పురాతన పరంపరలు మోషే గ్రంధకర్త అని ఏకీభవించి ఉన్నాయి.
2. ఇది ఈ క్రింది వాటిలో చెప్పబడింది:
   a. తల్మాడు - Baba Bathra 14b
   b. మిష్నా
   c. Ben Sira యొక్క ప్రసంగి 24:23 (ఇది దాదాపు క్రీ. పూ. 185 లో వ్రాయబడింది).
   d. అలెగ్జాండ్రియా యొక్క ఫిలో
   e. ఫ్లేవియస్ జోసెఫస్
3. స్వయాన గ్రంధమే తెలియజేస్తున్నది:
   a. న్యాయాధిపతులు 3:4 మరియు యెహోషువా 8:31
   b. “మోషే మాట్లాడాడు”:
      (1) ద్వితీ. 1:1,3
      (2) ద్వితీ. 5:1
      (3) ద్వితీ. 27:1
      (4) ద్వితీ. 29:2
      (5) ద్వితీ. 31:1, 30
      (6) ద్వితీ. 32:44
      (7) ద్వితీ. 33:1

c. "యెహోవా మోషేతో మాట్లాడాడు":

(1) ద్వితీ. 5:4-5,22

(2) ద్వితీ. 6:1

(3) ద్వితీ. 10:1

d. "మోషే వ్రాసెను"

(1) ద్వితీ. 31:9, 22, 24

(2) నిర్గ. 17:14

(3) నిర్గ. 24:4, 12

(4) నిర్గ. 34:27-28

(5) సంఖ్యా. 33:2

e. యేసు ద్వితీయోపదేశ కాండములో నుండి సూచించి లేక ఉదహరణగా తీసికొని "మోషే చెప్పె"/మోషే వ్రాసెను" అని చెప్పడాడు:

(1) మత్తయి 19:7-9; మార్కు 10:4-5 – ద్వితీ. 24:1-4

(2) మార్కు 7:10 – ద్వితీ. 5:16

(3) లూకా 16:31; 24:27, 44; యోహాను 5:46-47; 7:19,23

f. మోషే గ్రంధకర్తగా పౌలు ఉద్ఘాటించాడు:

(1) రోమా. 10:19 – ద్వితీ. 32:21

(2) 1 కొరింథీ. 9:9 – ద్వితీ. 25:4

(3) గలతీ. 3:10 – ద్వితీ. 27:26

(4) అ. కా. 26:22; 28:23

g. పేతురు తన పెంతుకోస్తు ప్రసంగంలో మోషేను ఒక గ్రంధకర్తగా నొక్కి చెప్పాడు – అ. కా. 3:22

h. హెబ్రీ గ్రంధకర్త మోషేను ఒక గ్రంధకర్తగా చెప్పాడు – హెబ్రీయులకు 10:28; ద్వితీ. 17:2-6

B. ఆధునిక పాండిత్యము

1. Graf-Wellhausen theory of multiple authorship (J.E.D.P.), అనుసరించే 18 మరియు 19వ. శతాబ్దపు పండితులు చాలామంది ద్వితీయోపదేశ కాండము ఒక యాజకుడు/ప్రవక్త చేత యూదాలోని యోషియా యొక్క పరిపాలనలో తన ఆత్మసంబంధ సంస్కరణ కొరకు వ్రాయబడిందని చెపుతున్నారు. అంటే దీని అర్థము ఈ గ్రంధము దాదాపు క్రీ. పూ. 621 ప్రాంతంలో మోషే పేరుతో వ్రాయబడి ఉండచ్చు.

2. వారు వీటిని ఆధారము చేసికొని ఉన్నారు:

a. 2 రాజులు 22:8; 2 దిన. 34:14-15. "యెహోవా మందిరమందు ధర్మశాస్త్రగ్రంథము నాకు దొరికెనని"

b. 12వ. అధ్యాయం ప్రత్యక్షగుడారము మరియు ఆ తరువాత దేవాలయమునకు ఒకే స్థలాన్ని తర్కించింది,

c. 17వ, అధ్యాయం తరువాతి రాజును తర్కించింది;

d. పురాతన తూర్పు ప్రాంతాలలో మరియు యూదా పరిధిలో ఒక ప్రాముఖ్యమైన వ్యక్తి పేరుతో ఆ తరువాత కాలంలో గ్రంధాలు వ్రాయబడడం వాస్తవమైన విషయమే;

e. ద్వితీయోపదేశ కాండము మరియు యెహోషువా, రాజులు మరియు యిర్మీయాల మధ్య శైలి, భాషీవిధానం మరియు వ్యాకరణములు ఒకలాగే ఉన్నాయి;

f. ద్వితీయోపదేశ కాండము మోషే యొక్క మరణ వృత్తాంతాన్ని నమోదు చేసింది, 34వ. అధ్యాయం;

g. పెంటాటెచ్ లో స్పష్టంగా సంపాదకీయంలో ఆ తరువాత చేసిన చేర్పులు ఉన్నాయి;

(1) ద్వితీయోపదేశ కాండము 3వ:14

(2) ద్వితీయోపదేశకాండము 34:6

h. కొన్నిసార్లు దేవుళ్ల పేర్లు: ఎల్, ఎల్ షాద్దై, ఎలోహిమ్, యెహోవా అనేవి వివరింపలేని రకమైన పేర్లుగా ఉన్నాయి, ఇవి చూడడానికి ఐక్య పాఠ్యభాగాలు మరియు చారిత్మాత్మక కాలాలలో ఉపయోగింపబడ్డాయి.

## VI. కాలము

A. ఒకవేళ మోషే ద్వారా వ్రాయబడినట్లైతే, కాలము మరియు ఐగుప్తు నుండి నిర్గమము యొక్క కాలమునకు రెండు అవకాశాలు ఉన్నాయి:

1. ఒకవేళ 1 రాజులు 6:1 ఉన్నది ఉన్నట్లు తీసికొంటే అప్పుడు ఇది దాదాపు క్రీ. పూ. 1445. (Thutmose III మరియు Amenhotep II యొక్క రాజ్యాధిపత్యము):

a. LXX లో 480 సంవత్సరాలకు బదులు 440 సంవత్సారాలు ఉందిజ

b. ఈ సంఖ్య బహుశా సంవత్సరాలను కాక తరాలను సూచించవచ్చు (సాంకేతికము).

2. నిర్గమము క్రీ. పూ. 1290 కొరకు పురావస్తుశాస్త్ర ఆధారాలు (19వ. ఐగుప్తీయుల సామ్రాజ్యము):

a. సేతు I (1390-1290) ఐగుప్తీయుల ముఖ్యపట్టణాన్ని తెబెసు నుండి ద్వీప ప్రాంతము – జోను/తనీసుకు మార్చాడు.

b. రామెసేస II (1290-1224):

(1) ఈయన పేరు హెబ్రీ బానిసలచే కట్టబడిన పట్టణములో కనిపించింది, ఆది. 47:11; నిర్గ. 1:11;

(2) ఆయనకు 47 మంది కుమార్తెలు ఉండిరి:

(3) ఆయన వారసత్వముగా తన పెద్ద కుమారుడు పొందలేదు.

c. పాలస్తీనాలోని ప్రధాన ప్రాకారాలు గల పట్టణాలు క్రీ. పూ. 1250 ప్రాంతంలో నాశనము చేయబడి త్వరత్వరగా తిరిగి కట్టబడ్డాయి.

B. అనేక మంది వ్రాశారు అనే ఆధునిక పండితుల సిద్ధాంతము:

1. J (యెహోవా) క్రీ. పూ. 950
2. E (ఎలోహిము) క్రీ. పూ. 850
3. JE (మిశ్రమము) క్రీ. పూ. 750
4. D (ద్వితీయోపదేశ కాండము) క్రీ. పూ. 621
5. P (యాజకులు) క్రీ. పూ. 400

## VII. చారిత్రాత్మక పరిస్థితిని నిర్ధారణ చేయుటకు ఆధారాలు

A. క్రీ. పూ. 2వ. సహస్రాబ్ది హిత్తీయ ఒప్పందము మనకు ఒక ప్రాచీన, చారిత్రాత్మిక సమకాలీన సమాంతరాన్ని ద్వితీయదేశ కాండము యొక్క నిర్మాణాన్ని ప్రతిపాదించింది (అలాగే నిర్గ.-లేవీ. మరియు యెహోషువా 24). ఈ సంహిత విధానం క్రీ. పూ. 1వ. సహస్రాబ్ది ద్వారా మార్చబడింది. ఇది మనకు ద్వితీయోపదేశ కాండము యొక్క చారిత్రాత్మిక కొరకు ఆధారాన్ని ఇస్తున్నది. ఈ అంశము యొక్క మరింత వివరణ కొరకు G.E. Mendenhall యొక్క *Law and Covenants in Israel and the Ancient Near East* (లా అండ్ కావనెంట్స్ ఇన్ ఇశ్రాయేల్ అండ్ ది ఏంషియన్ట్ నీయర్ ఈస్ట్) చూడుము.

B. హిత్తీయ విధనం మరియు దీని ద్వితీ. సమాంతరాలు:

1. పీఠిక (ద్వితీ. 1:1-5, వక్త యొక్క పరిచయము, యెహోవా)
2. రాజు యొక్క మునుపటి కార్యాల పునర్విమర్శ (ద్వితీ. 1:6-4:49 ఇశ్రాయేలీయల కొరకు దేవుని యొక్క గత కార్యాలు)
3. ఒప్పందము యొక్క పదాలు (ద్వితీ. 5-26):
   a. సాధారణము (ద్వితీ. 5:26):
   b. ప్రత్యేకించబడినది (ద్వితీ. 12:26)
4. ఒప్పందము యొక్క ఫలితము (ద్వితీ. 27:29):
   a. ప్రయోజనాలు (ద్వితీ. 28)
   b. పర్యవసానాలు (ద్వితీ. 27)
5. దైవము యొక్క సాక్ష్యము (ద్వితీ. 30:19; 31:19, అలాగే 32, ఒక సాక్ష్యము వలె మోషే యొక్క కార్యశీలత పాట):
   a. దైవము యొక్క దేవాలయములోని ఒక ప్రతి
   b. సంవత్సరమునకు ఒకసారి చదవడానికి ఆశ్రితునితో ఒక ప్రతి
   c. తరువాత అష్షూరు మరియు సిరియా ఒప్పదాల నుండి హిత్తీయ ఒప్పదం యొక్క ప్రత్యేకతలు:
      (1) రాజు యొక్క గత కార్యాల యొక్క చారిత్రాత్మకపరమైన పునర్విమర్శ:
      (2) శాపము యొక్క భాగము ఒక చిన్నది పలుకుట

## VIII. సాహిత్యభాగాలు (సందర్భాలు)

A. గ్రంథము యొక్క పరిచయము, 1:1-5

B. మొదటి ప్రసంగము, 1:6-4:43 (ఈ కాలము కొరకు యెహోవా యొక్క గత కార్యాలు):

C. రెండవ ప్రసంగము, 4:44-26:19 (ఈ కాలము మరియు అన్ని కాలాలకు యెహోవా యొక్క ధర్మశాస్త్రము):

1. సాధారణము – పది ఆజ్ఞలు (5-11)
2. ప్రత్యేక ఉదాహరణలు మరియు అన్వయింపులు (12:26)

D. మూడవ ప్రసంగము, 27:30 (భౌష్యత్తు కొరకు యెహోవా యొక్క ధర్మశాస్త్రము 27-29):

1. శాపములు (27)
2. ఆశీర్వాదములు (28)
3. నిబంధన పునరుద్ధరణ (29-30)

E. మోషే యొక్క చివరి మాటలు, 31:33:
1. "వీడ్కోలు" ప్రసంగము, 31:1-29
2. మోషే యొక్క కీర్తన, 31:30-32:52
3. మోషే యొక్క ఆశీర్వాదములు 33:1-29

F. మోషే మరణము, 34

## IX. ప్రధాన సత్యాలు

A. వాగ్దాన దేశమునకు ప్రవేశింక మునుపు చివరి సిద్ధపాటు. దేశము మరియు సంతానము కొరకు అబ్రహాముకు (ఆది. 12:1-3) దేవుని యొక్క వాగ్దానము. పా.ని. దేశము మీద గురి ఉంచింది.

B. మోషే ప్రజలను వ్యవసాయ జీవితానికి వర్సెస్ దేశసంచార జీవితానికి సిద్ధపరుచుట. ఆయన సీనాయి నిబంధనను వాగ్దాన దేశమునకు సంధానము చేసికొన్నాడు.

C. ఈ గ్రంథము దేవుని యొక్క గత, వర్తమాన, భౌష్యత్తు విశ్వసనీయతను ఉద్ఘాటిస్తున్నది. నిబంధన, ఏదిఏమైనను, ఒక షరతుతో కూడినది! ఇశ్రాయేలు స్పంధించి, విశ్వాసము, పశ్చాత్తాపము మరియు విధేయతలో నిరంతరము కొనసాగాలి. ఒకవేళ వారు అలా ఉండకపోతే 27-29 అధ్యాయాలలోని శాపాలు నిజమవుతాయి.

## X. క్లుప్తముగా నిర్వచించవలసిన వ్యక్తులు, పదాలు మరియు/లేక వచనాలు

A. పదములు మరియు వచనాలు:

1. "భూమ్యాకాశములను మీమీద సాక్షులుగా ఉంచుచున్నాను" 4:26 (NASB & NIV)
2. "తండ్రుల దోషము కుమారుల మీదికి రప్పించుచు. . .," 5:9 (NIV, పిల్లలను వారి తండ్రుల మీదికి రప్పించుచు, మూడు మరియు నాలుగు తరముల వరకు రప్పించుచు")
3. "...వేయి తరముల వరకు కరుణించువాడనై ఉన్నాను...," 5:10 (NIV, ... కానీ వెయ్యి తరముల వరకు ప్రేమ చూపువాడనై")
4. "ఆలకింపుము" (షేమా) 6:4 (NASB & NIV)
5. "నీ కన్నుల నడుమ బాసికములవలె ఉండవలెను," (తాయెతులు) 6:8 (NIV, "ఒక గుర్తువలె...")

6. “నీ ఇంటి ద్వార బంధముల మీద వాటిని వ్రాయవలెను,” (*mezuzah*) 6:9 (NIV, “తలుపు చట్రాలు”)
7. “నిషేదాజ్ఞ క్రింద” *herem*, 13:17 (NIV, “నాశనమైన వస్తువులు”)
8. “ఆకాశములో ఉన్న దేనికైనను,” 17:3 (NIV, “ఆకాశ నక్షత్రములు”)
9. “అగ్నిగుండము దాటించు,” 18:10 (NIV, “బలియర్పణలు”)
10. కర్ణపిశాచము, 18:11 (NASB & NIV)
11. విమోచించిన, 21:8 (NASB & NIV)
12. “ప్రేమింపబడని,” 21:15 (NIV, “ఇతరుల కొరకు కాదు”)
13. “మ్రానుమీద వ్రేలాడదీసిన,” 21:23 (NASB & NIV)
14. “కుక్క విలువ,” 23:18 (NIV, “మగ వ్యభిచారి యొక్క సంపాదన”)
15. “పరిత్యాగపత్రము,” 24:1 (NASB & NIV)
16. “తైలముతో తలనంటుకొనుట” 28:40 (NIV, “నూనెను ఉపయోగించుట”)

B. క్లుప్తముగా నిర్వచించవలసిన వ్యక్తులు:


1. అనాకిము, 1:28 (NIV, “అనాకీయులు”)
2. రెఫాయీము, 3:11 (NIV, “రెఫాయీయులు”)
3. హిత్తీయులు, 7:1
4. అష్షేరిము, 7:5 (NIV, “అషేర స్థంభాలు”)
5. ప్రవక్త, 18:15-22
6. యెషూరూను, 32:15; 33:5, 26


## XI. దేశపటాలలోని ప్రదేశాలు (సంఖ్యను బట్టి)

1. హోరేబు పర్వతము, 1:2,6,19; 4:10,15
2. శేయీరు పర్వతము, 1:2,44; 2:1,4,5,8,12,22 ( ఒక పర్వత శ్రేణి)
3. కాదేషు బర్నియా, 1:46; 32:51 (NIV, “కాదేష్”)
4. బాషాను, 1:4; 3:1,3,4,10,11,13; 4:43,47
5. ఏలతు, 2:8 (ఎసీయోను-గెబరు)
6. హెర్మోను పర్వతము, 3:8,9; 4:48
7. ఏబాలు కొండ, 11:29; 27:4, 13
8. గెరీజము కొండ, 11:29; 27:12
9. హోరు కొండ, 32:50 (ఎబెలు హోరను)

## XII. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ద్వితీయోపదేశ కాండము ఎలా నిర్గమకాండము మరియు సంఖ్యాకాండానికి (ప్రక్రియ) భిన్నముగా ఉంది?
2. ఎందుకు మోషే మళ్ళీ నిర్గమకాండము యొక్క చరిత్రిన తిరిగి చెప్పాడు?
3. మీ పిల్లలకు ఉపదేశించడానికి ఎందుకు ఇక్కడ అనేక సూచనలు ఉన్నాయి, (4:9; 6:7, 20-25; 11:19; 32:46)?
4. ఎలా ద్వితీయోపదేశకాండము 5 అధ్యాయములోని పది ఆజ్ఞల భాషీయము నిర్గమకాండము 20కి భిన్నముగా ఉంది?
5. ఎందుకని వారు పవిత్ర స్థంభాలు మరియు వారి అష్షరీములను పడగొట్టమని చెప్పబడ్డారు?
6. ఎలా 10:12-21 వచనాలు ద్వితీయోపదేశకాండము యొక్క ప్రత్యేకతను చెపుతున్నాయి?
7. ఎందుకు 27-29 అధ్యాయాలు పాతనిబంధన మొత్తాన్ని విశ్లేషించడానికి ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి?
8. మోషే మరణాన్ని ఎవరు నమోదు చేశారు (34)?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# యెహోషువా గ్రంధానికి పరిచయము

I. గ్రంధము యొక్క పేరు

A. గ్రంధము యొక్క పేరు మోషే యొక్క వారసుడు మరియు ఈ గ్రంధము యొక్క ప్రధాన పాత్రధారుని నుండి వచ్చింది.

B. ఇతని పేరు రెండు హెబ్రీ పదాల నుండి వచ్చింది:

1. యెహోవా (J తో పాటు ఒక హల్లు)
2. రక్షణ (హోషేయా)

C. ఇది సరిగ్గా హెబ్రీలో యేసు లాంటిది (మత్తయి 1:21).

II. కననైజేషను

A. యెహోషువా "ప్రవక్తలు" అని పిలువబడే హెబ్రీ గురుసిద్ధాంత భాగాలలో మొదటి గ్రంధము.

B. ఈ భాగము రెండు భాగాలుగా విభజింపబడింది:

1. పూర్వపు ప్రవక్తలు, ఇందులో యెహోషువా – రాజులు (ఒక రూతు తప్ప) చేరికై ఉన్నాయి.
2. తరువాత ప్రవక్తలు, ఇందులో యెషయా – మలాకీ (దానియేలు మరియు విలాపవాక్యాలు తప్ప) చేరికై ఉన్నాయి.

III. సాహిత్యప్రక్రియ

A. ఈ చారిత్రిక గ్రంధాలు ఆదికాండములో ప్రారంభమైన దేవుని ప్రజల యొక్క చరిత్రను కొనసాగిస్తున్నాయి. ఇది ప్రాశ్చాత్య వృత్తాంతాల చరిత్ర కాదు కాని ఒక ఎన్నిక చేసికోబడిన సిద్ధాంతపరమైన చరిత్ర. అట్లని ఇది సత్యము మరియు ఖచ్చితమైనది కాదు అని కాదు కాని దీని అర్ధము గ్రంధకర్తలు, దేవుడు, మానవుడు, పాపము, రక్షణ మొదలగు వాటిని గురించిన సిద్ధాంతపరమైన సత్యాలను ఉపదేశించడానికి కొన్ని సంఘటనలను ఎన్నుకొన్నారు. ఈ విషయంలో వారు క్రొత్త నిబంధనలోని సువార్తలు మరియు అపోస్తులుల కార్యాలతో సమానముగా ఉన్నారు.

B. యూదుల చరిత్ర చుట్టప్రక్కల ఉన్నవారి చరిత్ర వలె చక్రీయము కాదు, వారి చరిత్ర ప్రకృతి ఋతువులను ఆధారము చేసికొని ఉండేది, అయితే యూదుల చరిత్ర ఒక "లక్ష్యాత్మకం." దీనికి ఒక లక్ష్యం, ఒక ఉద్దేశ్యము ఉంది. దేవుడు ముందుగా నిర్ణయించిన లక్ష్యం వైపుగా అది., పతనమైన లోకాన్ని విమోచించునట్లు ముందుకు కదిలాడు (అది. 3:15).

IV. గ్రంధకర్తృత్వము

A. పరంపరాగతమైన గ్రంధకర్త యెహోషువా:

1. ఇతని అసలు పేరు హోషేయా (రక్షణ), సంఖ్యా. 13:8.
2. మోషే ఇతని పేరును యెహోషువాగా మార్చాడు (యెహోవా రక్షణై "ఉన్నాడు"), సంఖ్యా. 13:16.
3. తెలియని కారణాలను బట్టి ఈయన పేరు వివిధ విధాలుగా పలుకబడింది:
   a. *yeshoshu'a* (సాధారణముగా) యెహోషువా 1:1
   b. *yehoshu'a,* ద్వితీ. 3:21
   c. *hoshe'a* ద్వితీ. 32:44
   d. *yeshu'a,* నెహెమ్యా 8:17

B. Baba Bathra 14b ఒక తన మరణ వృత్తాంతాన్ని తప్ప ఈ గ్రంధాన్ని యెహోషువా వ్రాసాడు అని, ఆయన మరణము యాజకుడైన ఎలియాజరు, 24:29-30 మరియు తన కుమారుడు ఫినేహాసు (సంఖ్యా. 25:7-13; 31:6:8; యెహోషువా 22:10-34) చేత వ్రాయబడిందని మరియు గ్రంధము ఎలియాజరు మరణముతో ముగింపబడింది, 24:31-33 అని చెపుతున్నది.

C. వ్యక్తిగా యెహోషువాను గురించి:

1. ఐగుప్తులో ఒక బానిసగా జన్మించాడు
2. ఏడుమంది గూఢచారులలో ఒకడు; కేవలం ఈయన మరియు కాలేబు మంచి నమ్మకమైన రిపోర్టును తెచ్చారు (సంఖ్యా. 14:26:34)
3. నిర్గమము యొక్క అనుభవమంత ఈయన మోషేకు నమ్మకమైన సేవకుడుగా ఉండినాడు. ఈయన ఒక్కడు మాత్రమే మోషేతోపాటు సీనాయి పర్వతము మీదకి వెళ్ళాడు (సగం దూరం – నిర్గ. 24:13-14).
4. ఇశ్రాయేలీయుల సైన్యానికి అధిపతి (నిర్గ. 17:8-13)
5. మోషే వారసుడుగా కనానుకు విజవంతంగా నడిపించాడు (ద్వితీ. 31:23)

D. యెహోషువా గ్రంధకర్త అని చెప్పడానికి ఉన్న కొన్ని ఆధారాలు:

1. గ్రంధము ఈయన దేవుని యొక్క నిబంధనను ప్రజలకు వ్రాశాడు అని చెపుతున్నది, 24:26, కాబట్టి ఆయన వ్రాయగలడని మనకు తెలుస్తున్నది.
2. ఇది స్పష్టంగా ప్రత్యక్షసాక్షంగా ఉంది:
   a. "మన," 5:1 (MSS తేడా)
   b. "యెహోషువా వారికి సున్నతి చేయించెను," 5:7-8
   c. ప్రభువు యొక్క దూతతో యెహోషువా యొక్క వ్యక్తిగత కలయిక, 5:13-15
   d. "ఆమె (రాహాబు) నేటివరకు ఇశ్రాయేలీయుల మధ్య నివసించుచున్నది" 6:25 (ఇది ఆ తరువాత చేసిన సంపాదకీయము కాదు కాని ఇది సమకాలీన ఒక ప్రత్యక్ష్యసాక్షము)
3. ఆయన కొంత వ్రాతపూర్వక ఆధారాలను ఉపయోగించాడు:
   a. యాషారు గ్రంధము, 10:13 (2 సమూ. 1:18)

b. "ఒక గ్రంథములో," 18:9

4. పురాతన పట్టణాలు పేర్లు యొక్క ఖచ్చితత్వము సమకాలీన గ్రంథకర్తకు సరిపోతున్నాయి కాని ఆ తరువాత చేసిన సంపాదికుడు(లు)కు కాదు:

a.యెరూషలేము యెబూసీ అని పిలువబడింది, 15:8; 18:16, 28

b. హెబ్రోను కిర్యతర్బ అని పిలువబడింది, 14:15; 15:13,54; 20:7; 21:11

c.కిర్యత్యారీమ బాలాగా పిలువబడింది – 15:9, 10

d. సీదోను ఫొనేషియాలో ప్రధాన పట్టణముగా సూచించబడింది కాని తైరుగా కాదు, 11:8; 19:28, ఆ తరువాత ఇది ఒక ప్రధాన పట్టణముగా మారింది.

5. యెహోషువా గ్రంథము పెంటాటచ్ వలె, కొంత సవరింపు కూర్పులు కలిగి ఉంది:

a.యెహోషువా మరణము

b. ఆ తరువాత హెబ్రోను విజయము, 14:6-15; 15:13-14

c.ఆ తరువాత దెబీరు విజయం, 15:15,49

d. దాన యొక్క ఉత్తర వలస, 19:47

e."ఈ దినము వరకు" అనే పదము అనేక సార్లు వచ్చింది, ఇది ఆ తరువాత జరిగిన కూర్పును తెలియజేస్తున్నది, 4:9; 5:9; (6:25); 7:26 (రెండుసార్లు); 8:28-29; 9:27; 10:27; 13:13; 14:14; 15:63; 16:10; 22:3

E. ఆధునిక పాండిత్యము:

1. పెంటాటచ్ మరియు యెహోషువా మధ్యన పోలికలను గమనించండి:

a.శైలి

b. భాషీయత

2. J, E, D, P యొక్క దస్తావేజు పరికల్పనలు ఈ గ్రంథము అనేక హస్తాల ద్వారా చాలా కాలము వ్రాయబడింది అని తెలుపుతున్నది:

a. J ఆదారాలు 1-12 అధ్యాయాల భాగాలను వ్రాసింది, ఇది వ్యక్తిగత యుద్ధాల మీద గురి ఉంచింది (క్రీ. పూ. 950-850)

b. E ఆధారాలు 1-12 అధ్యాయాల భాగాలను వ్రాసింది, ఇవి ఐక్య దండయాత్రల మీద గురి ఉంచింది (క్రీ. పూ. 750)

c. J & E మిశ్రమమైన A క్రీ. పూ. 650లో జరిగింది, ఇందులో J లోని ఎక్కువభాగం మినహాయించబడింది

d. గ్రంథము ద్వితీయోపదేశకాండమును వ్రాసిన యోషియా కాలములోని యాజకుడు/ప్రవక్తల ద్వారా తిరిగి సవరించబడింది. ఈ వ్యక్తి లేక గుంపు ద్వితీయోపదేశ ఆధారము అని పిలువబడ్డారు. ఈ ఆధారము కూడా క్రీ. పూ. 621 లోని యోషియా సంస్కరణను బలపరచడానికి ద్వితీయోపదేశ కాండమును కూడా వ్రాసింది, వీరు ఒకేఒక సత్య దేవాలయమైన యెరూషలేము మీద దృష్టి ఉంచారు.

e. P ఆధారము ఒక యాజకుల గుంపు, వీరు క్రీ. పూ. 400 కాలంలో 13-21 అధ్యాయాలను వ్రాశారు.

f. ఇంకా ముందు ముందు మరి కొన్ని చేర్పులు క్రీ. పూ. 3వ. శతాబ్దములో జరిగాయి.

3. పూర్వోహ సిద్ధాంతాన్ని గమనించండి! ఇది ఎలా పాఠ్యమును దాని చారిత్రపరమైన స్థితి మరియు గ్రంథకర్తనుండి వేరుచేసి తీసివేసినదో గమనించండి. ఇది ఆధునిక సాహిత్య సిద్ధాంతాల వెలుగులో పురాతన పాఠ్యములను విభజించడానికి ఒక ఆధునిక ప్రయత్నముగా ఉంది. ఏది ఏమైనా, దీనిని ఇలా చెప్పాలి:

a. గ్రంథము యొక్క గ్రందకర్తృత్వము యెహోషువా అని చెప్పబడలేదు.

b. మోషే మరణము వలె యెహోషువా యొక్క మరణము గ్రంథములో వ్రాయబడింది.

c. పా.ని. గ్రంథాలలో కొంత సవరణలు జరుగుతున్నట్లు అనిపిస్తున్నది.

d. పా.ని. కలుగజేసిన నిర్మాణము యొక్క పద్ధతి దైవప్రేరణ అని మనము అంగీకరిస్తున్నాము.

e. ఒక Hexateuch విరోధమైన ఆధారము. (ఆది. – యెహోషువా):

(1) యూదా పరంపరలలో మోషే ఐదు గ్రంథాలకు (పెంటాటచ్) మరియు హెబ్రీ పండిత గ్రంథాల భాగమే "ప్రవక్తల" తో ప్రారంభమైన యెహోషువాకు మధ్య స్పష్టమైన తేడా ఉంది:

a) క్రీ. పూ. 185 ప్రాంతములో వ్రాయబడిన *Ecclesiasticus* యొక్క గ్రంధకర్త Ben Sira తేడాను తీసికొని వచ్చాడు, 48:22-45:12.

b) Falvius Josephus తన గ్రంథమైన *Contra Apioness* 1:7సగం లో తేడాను తీసికొని వచ్చాడు.

c) పెంటాటచ్ యొక్క Masoretic Text (MT) యొక్క లేఖకుల యొక్క ముగింపు నోట్ లో తేడాను చేశారు.

d) "the *Haphtaroth*" అని పిలువబడే సమాజమందిరాలలోని వారం వారము బైబిలు పాఠకము కూడా తేడాను చూపింది.

e) సమరీయులు పెంటాటచ్ ను ఒక దైవ వాక్యముగా పరిగణించారు కాని యెహోషువాను అలా పరిగణించలేదు.

(2) అంతర్గత ఆధారము (Young, పే. 158):

a) యెహోషువాలోని వ్యక్తిగత సర్వనామము యొక్క ప్రత్యేక ప్రయోగము పెంటాటచ్ లో లేదు.

b) యెరికో పట్టణము వేరే విధంగా పిలువబడింది

c) "ఇశ్రాయేలీయుల దేవుడు" అనే దేవుని యొక్క పేరు యెహోషువాలో 14 సార్లు కనిపిస్తుంది కాని పెంటాటచ్ లో ఒకసారి కూడా లేదు.

f. వారి ప్రస్తుత పరిస్థితికి ఈ పా.ని. ఎలా రూపొందించుకొన్నారో అనే విషయం గురించి మనకు తెలియదు అనే విషయాన్ని మనం అంగీకరించక తప్పదు.

## V. కాలము

A. ఈ గ్రంథము వాగ్దాన దేశమును స్వతంత్రించుకొనుటను గురించి వ్రాసింది; నిర్గమము మరియు అరణ్య ప్రయాణ కాలాలు మనకు సరిగా తెలియవు కనుక స్వతంత్రించుకొన్న కాలము కూడా మనకు తెలియదు:

1. క్రీ. పూ. 1445 - 40 -- దాదాపు 1400 ( 1 రాజులు 6:1)
2. క్రీ. పూ. 1290 - 40 – దాదాపు 1250 (పురావస్తుశాస్త్రము)

B. ఇశ్రాయేలీయుల స్వతంత్రించుకొన్న తరువాత కొన్ని పట్టణాలు పేర్లు మార్చాబడ్డాయి. ఒక ఉదాహరణగా కనానీయ పట్టణము జెఫతు ఆ తరువాత హోర్మాగా మార్చబడింది, న్యాయాధిపతులు 1:16-17. ఏది ఏమైనా, ఆ తరువాత పెట్టబడిన పేరు యెహోషువా 12:14; 15:30; 19:4 వచనాలలో తిరిగి మునుపటి వలె పిలువబడింది.

C. ఇది దావీదు పరిపాలన కాలంలో సమూయేలు ద్వారా వ్రాయబడిందని, సమూయేలు బహుశా షిలో పరంపరలకు ఆధారమై ఉండచ్చు అని R. K. Harrison ఊహించాడు (చూ. *Introduction to the Old Testament* [ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్], పే. 673 చూడుము).

## VI. చారిత్రాత్మక పరిస్థితిని నిర్ధారించుటకు ఆధారాలు

A. పురావస్తు శాస్త్రము కనానులోని పెద్ద ప్రాకారాల పట్టణాలు దాదాపు అన్నీ క్రీ. పూ. 1250 ప్రాంతంలో నాశనము చేయబడి, త్వరితగతిని కట్టబడ్డాయని తెలుపుతున్నది:

1. హాసోరు
2. లాకీషు
3. బేతేలు
4. దెబీరు (పూర్వము కెరీయోతు సెఫరు లేక కెరీతు సెఫరుగా పిలువబడింది, 15-15)

B. పురావస్తుశాస్త్రము బైబిలు యెరికో పతనము యొక్క వృత్తాంతాన్ని నిర్ధారించలేదు, త్రోసివేయను లేదు. ఎందుకంటే ఆ స్థలము గుర్తించలేని స్థితిలో ఉండినది:

1. వాతావరణము/ప్రదేశము
2. ఆ తరువాత పాత స్థలాలలో పాత సామగ్రిని ఉపయోగించి తిరిగి కట్టడలు నిర్మించబడ్డాయి
3. పొరల యొక్క కాలాలు నిర్ధారించలేక పోవడం

C. పురావస్తు శాస్త్రము ఏబాలు పర్వతము మీద ఒక పీఠాన్ని యెహోషువా 8:30-31 కి సంబంధించినట్లుగా కనుగొంది (ద్వితీ. 27-2-9). ఇది *Mishnah* (తల్మూడు) లోని వివరణకు చాలా దగ్గర పోలిక కలిగి ఉంది.

D. యుగారిటులో కనుగొనబడిన Ras Shamra పాఠ్యాలు క్రీ. పూ. 1400 ప్రాంతంలోని కనానీయ జీవితం మరియు మతములను తెలిపింది:

1. ఏకదేవతారాధన లక్షణాలుగల ఆరాధన (సంతానసాఫల్య ఆచాచాలు)
2. ఏలు ముఖ్య దేవత
3. ఏలు యొక్క సహవాసి అషేరా (ఆ తరువాత ఆమె బేలుకు సహవాసిగా ఉండినది)
4. వారి కుమారుడు బేలు (హదాదు), తుఫాను దేవుడు
5. కనానీయుల దేవగణాలలో బేలు “ఉన్నత దేవుడు”గా మారాడు. అనాతు ఆయన సహవాసి.
6. ఆచారాలు ఐగుప్తు యొక్క ఇసిసు మరియు ఓరిసిసుకు సమానముగా ఉన్నాయి
7. బేలు దేవత యొక్క ఆరాధన స్థానిక “ఉన్నత స్థలాలు” లేక రాతి వేదికలు మీద గురి ఉంచింది (ఆచారిక వ్యభిచారము)
8. బేలు దేవత ఒక రాతి స్థంభాన్ని పైకి ఎత్తుట చేత గుర్తించబడేది (లింగ సంబంధితము), అయితే అషేరా మరియు అష్తార్తె చెక్కిన ఒక చెక్క పాము లేక ఒక బ్రతికిన వృక్షము ద్వారా గుర్తింపబడేది, ఇది “జీవవృక్షము”గా గుర్తించబడింది.

E. ప్రాంతాలలోని ప్రధాన సామ్రాజ్యాలు (హిత్తీయ, ఐగుప్తీయ మరియు మెసొపొటేమియా) Late Bronze Age (క్రీ. పూ. 1550 - 1200)గా తెలియబడిన కాలములోని పాలస్తీనాను ప్రభావితము చేయలేపోయాయని పురావస్తుశాస్త్రము నిర్ధారించలేక పోయింది.

F. ప్రాచీన పట్టణాల యొక్క పేర్ల యొక్క నిఖచ్చితమైన జాబితా సమకాలీన గ్రంధకర్తకు సరిపోయాయి కాని తరువాత సంపాదకుడు (లు)కు కాదు:

1. యెరూషలేము యెబీసీ అని పిలువబడింది, 15:8; 18:16,28 (15:28 యెరూషలేములోని ఒక ప్రాంతంలో ఇప్పటికిని యెబీసీయులు నివాసముంటున్నారు అని చెపుతున్నది)
2. హెబ్రోను కిర్యతర్బా అని పిలువబడింది, 14:15; 15:13,54; 20:7; 21:11
3. కిర్యత్యారీమ బాలాగా పిలువబడింది, 15:9,10
4. దెబీరు కిర్య త్సన్నాగా పిలువబడింది, 15:49
5. సీదోను ఒక ఫొనేషియా పట్టణముగా సూచించబడింది, తూరు కాదు, 11:8; 13:6; 19:28, ఆ తరువాత ఇది ఒక ప్రధాన ముఖ్యపట్టణముగా మారింది.

G. యెహోషువా 24వ. అధ్యాయం సరిగ్గా క్రీ. పూ. రెండవ సహస్రాబ్ది యొక్క హిత్తీయ ఒడంబడిక విధానానికి సరిగ్గా సరిపోతున్నది.

## VII. సాహిత్యభాగాలు (ప్రకరణం)

A. భౌగోళికపరమైన కదలిక గ్రంధానికి బాహ్యరేఖను రూపొందించింది:

1. మోయాబు మైదానముతో ప్రారంభమైంది, 1-2
2. యెరికో సమీపంలోని గిల్గాలుకు యొర్దాను నదిని దాటుట, 3-4
3. మధ్య కనాను సైనిక బస, 5:1-10:15
4. దక్షిణ కనాను సైనిక బస, 10:16-43
5. ఉత్తర కనాను సైనిక బస, 11:1-23
6. తెగల మధ్య భౌగోళిక పరమైన దేశ విభజన, 12-21

B. ఒక క్లుప్త బాహ్యరేఖ

1. కనానును స్వతంత్రించుకొనుట, 1-11
2. తెగల మధ్యన వాగ్దాన దేశము పంచుకొనబడుట, 12-21
3. యెహోషువా యొక్క తుది పలుకులు మరియు మరణము, 22-24

## VIII. ప్రధాన సత్యాలు

A. దేశమును గురించి (ఆది. 15:16) దేవుడు అబ్రహాముకు ఇచ్చిన వాగ్దానం (ఆది. 12:1-3) యెడల దేవుని యొక్క సామర్థ్యము మరియు విశ్వసనీయతను ప్రదర్శించుటకు.

B. ఆదికాండములో ప్రారంభించబడి ఒక క్రొత్త కాలాములోనికి నడిపిస్తున్న చరిత్రను ఇది కొనసాగిస్తున్నది. ఈ కాలంలో, స్వచ్ఛంద జాతుల సమాజాలు కేంద్రీయ ఐక్య కారకంగా ఉండేవి. కేంద్రీయ ప్రభుత్వము లేదు.

C. "యెహోవా యుద్ధము" అనే భావం (*herem* – "ధ్వజము క్రింద") చూడడానికి మనకెంతో క్రూరంగా ఉన్నప్పటికి, కనానీయులు ఇశ్రాయేలీయులకు విరోధంగా చేసిన పాపములకు వారిని దేవుడు హెచ్చరించాడు. వారి పాపములను బట్టి దేశము నుండి వారిని వెళ్ళగొట్టాడు, ఇవే పాపములను బట్టి దేవుడు యూదులను కూడా వెళ్ళగొట్టాడు (నిర్గమము, అష్షూరు మరియు బబులోను ద్వారా).

## IX. క్లుప్తముగా నిర్వచింపతగ్గ పదాలు లేక/మరియు వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనములు:

1. రేవులు 2:7 (NASB & NIV)
2. రాతికత్తులు, 5:2 (NASB & NIV)
3. "పాలు తేనెలు ప్రవహించు దేశము," 5:6 (NASB & NIV)
4. "నీ పాద రక్షలను తీసివేయుము," 5:15 (NIV, "నీ చెప్పులను విడువుము")
5. "పరిశుద్ధత" (*kadosh*), 5:15
6. "శాపము క్రింద ఉన్నది," (*herem*), 6:17 (NIV, "అంకితము")
7. "సూర్యుడా, నీవు గిబియోనులో నిలువుము," 10:12 (NASB & NIV)
8. "ఈ రాజుల మెడలమీద మీ పాదములనుంచుడి" 10:24 (NASB & NIV)
9. (లేవీయుల పట్టణాలు), 21:1-3 (NIV, మేము నివసిసించుటకు మాకు పట్టణములను ఇవ్వుమని మోషే ఆజ్ఞాపించబడ్డాడు")
10. "యెహోవా దాసుడు," 24:29 (NASB & NIV)

B. క్లుప్తముగా గుర్తించదగిన వ్యక్తులు:

1. రాహాబు, 2:1
2. "యెహోవా సేనాధిపతి," 5:14 (NIV, "యెహోవా యొక్క సైన్యానికి అధిపతి,")
3. ఆకాను, 7:1
4. సెలోఫెహాదు, 17:3
5. ఫీనేహాసు, 22:12

X. దేశపటాల ప్రదేశాలు (సంఖ్యను బట్టి)

1. మహానది, 1:4
2. షిత్తీము, 2:1
3. ఆదామను పురము, 3:16
4. హాయి, 7:2
5. గిబియోను, 9:3
6. నెగెవు, 11:16
7. అరాబా, 11:16
8. హెష్బోను, 12:5
9. ఐగుప్తు ఏరు, (*wadi al 'arish*), 15:4 (NIV, "ఐగుప్తు యొక్క సెలయేరు")
10. హిన్నోము లోయ, 15:8 (NIV, "బెన్ హిన్నోము యొక్క లోయ")
11. షెకెము, 17:7
12. మెగిద్దో, 17-11
13. షిలోహు, 18:1
14. బెయేర్షబా, 19:2

XI. క్లుప్త సమాధానాల కొరకు విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఏ విధంగా దేవుడు మోషేను ప్రోత్సహించినట్లు యెహోషువాను ప్రోత్సహించాడు (1:1సగం; 5:13-15)?

2. విశ్వాసమును బట్టి ఇశ్రాయేలీయులు ఎలా యోర్దానను దాటవలసి వచ్చిందో వివరించండి (3).

3. మన్నా ఎందుకు నిలిపివేయబడింది?


4. హాయిలో ఇశ్రాయేలు సైన్యము ఎందుకు ఓడించడింది?


5. గిబియోను ఎలా యెహోషువాను మోసగించాడు?

6. 10వ. అధ్యాయం ఒక అద్భుతము అనేది వాస్తవమా? ఎందుకు/ఎందుకు కాదు?

7. లేవీ పట్టణాలకు మరియు ఆశ్రిత పట్టణాలకు మధ్యనున్న సంబంధాన్ని వివరించండి.

8. 22వ. అధ్యాయంలో తటస్థించిన సమస్య ఏమిటి?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S



పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# న్యాయాధిపతులకు పరిచయము

## I. గ్రంథము యొక్క పేరు

A. దీని పేరు హెబ్రీ పదమైన "షోఫేటిమ్" నుండి వచ్చింది, అర్థము "వివాదమును తీర్చుకొనుట." ఈ హెబ్రీ పదము ఈ కిందివాటికి సమానముగా ఉంది:

1. "రాజప్రతినిధి" అనే దానికి ఫొనేషియా పదము
2. "పాలకుడు" అనే దానికి అకాడియన్ పదము
3. "ప్రధాన న్యాయమూర్తి" అనే దానికి కార్తజినియను పదము

B. LXX లో ఇది "*kritai*" లేక న్యాయాధిపతులు వలె తర్జుమా చేయబడింది.

C. మన ఇంగ్లీషు పేరు Vulgate యొక్క "*judicum*" నుండి వచ్చింది.

D. ఇంగ్లీషులోని దీని పేరు మనలను తప్పుదారి పట్టిస్తున్నది ఎందుకంటే ఇందులోని వ్యక్తులు న్యాయ సంబంధ విధానాలలో పనిచేయుట లేదు కాని దేవుని చేత లేపబడిన శక్తివంతమైన స్థానికి నాయకులు వలె ఉన్నారు, ఆయన ప్రజలను విదేశీ పీడుతుల నుండి విడిపించే ఒక ప్రత్యేక పని కొరకు (చూ. 2:16) వారు ఆత్మచేత నింపబడ్డారు (3:10; 6:34; 11:29; 14:6,19; 15:14). దీనికి సరిపడే పేరు "విమోచకులు" అనేది కొంత బాగుండేది.

## II. కననైజేషను

A. ఇది హెబ్రీ గురుశాస్త్ర గ్రంథములోని రెండవ పుస్తకములోని రెండవ భాగము. ఇది ప్రవక్తలు అని పిలువబడింది.

B. ఈ రెండవ విభజనకు రెండు ఉప విభజనలు ఉన్నాయి:

1. మనము చారిత్రిక గ్రంథాలు అని పిలిచే పూర్వపు ప్రవక్తలు: యెహోషువా – రాజులు (రూతు తప్ప)
2. మనము ప్రవక్తలు అని పిలిచే ఆ తరువాతి ప్రవక్తలు: యెషయా – మలాకీ (దానియేలు, విలాపవాక్యాలు తప్ప)

## III. సాహిత్యప్రక్రియ – ఇది ఒక ప్రాధమిక చరిత్ర వృత్తాంతము

## IV. గ్రంధకర్తృత్వము

A. బైబిలే ఈ విషయమై మౌనం వహించింది

B. Baba Bathra 14b దీనిని సమూయేలు వ్రాశాడు అని అంటున్నది, తన పేరు ఉన్నది, న్యాయాధిపతులు మరియు రూతును ఆయన వ్రాశాడు అని చెపుతున్నది.

C. ఈ గ్రంథము అనేక సంవత్సరాల నిడివిని కలిగి ఉంది, కాబట్టి దీనికి ప్రత్యక్షసాక్షియైన గ్రంధకర్త ఒకడే లేడు

D. ఈ గ్రంథము బహుశా ఈ క్రింది వాటి నుండి కూర్చబడి ఉండే అవకాశముంది:

1. అనేక తెలియబడని పేర్లుగల గ్రంథాలు, క్రిందివాటి వలె:
   a. "యెహోవా యుద్ధముల గ్రంథము" ఇది సంఖ్యా. 21:14 లో ఒక చారిత్రిక ఆధారముగా చెప్పబడింది.
   b. "యాషారు గ్రంథము" ఇది మరొక చారిత్రక ఆధార గ్రంథము వలె యెహోషువా 10:13 మరియు 2 సమూ. 1:18లో వ్రాయబడింది.
2. అనేక నోటిమాటల పరంపర ఆధారాలకు కూడా అవకాశముంది. వ్రాతపూర్వక కొరముట్లు చాలా ఖరీదు మరియు తీసుకెళ్ళడానికి చాలా కష్టము కనుక ప్రాచీన తూర్పు సమీపప్రాంతాలలో ఖచ్చితమైన నోటి చరిత్రలు చాలా సర్వసాధారముగా ఉండేది. ఒక ఉదాహరణ:
   a. 1 దిన. 29:29 లోని "దీర్ఘదర్శి సమూయేలు,... ప్రవక్తయగు నాతాను,... దీర్ఘదర్శి గాదు మాటలనుబట్టియు"

E. చూడడానికి అసలు సంగ్రాహకుడు దీనిని తొలి ఐక్య రాజ్యాధిపత్యపు కాలములో వ్రాసినట్లుంది:

1. బేత్లెహేము తరచూ ప్రస్తావించబడ్డ దాన్ని బట్టి ఇది దావీదు కాలాన్ని ప్రతిబింబిస్తున్నది (చూ. 17:7,8,9; 19:1,2,18 [రెండుసార్లు]).
2. అనేక పాఠ్యాలు "ఆ కాలములో ఇశ్రాయేలీయులకు రాజు లేడు" అనే వచనాన్ని బట్టి ఒక ఏకచత్రాధపత్యమును ప్రతిబింబిస్తున్నాయి (చూ. 17:6; 18:1; 19:1; 21:25). ఇశ్రాయేలీయులకు కాకపోయినా, ప్రక్క దేశాలన్నిటికి రాజులు ఉండేవారు.

F. ఆ తరువాత ఉన్న సంపాదకీయునకు ఆధారాలు ఉన్నాయిం

1. 18:30 ఈ కిందివాటిని ప్రతిబింబిస్తున్నది:
   a. క్రీ. పూ. 722 లో ఉత్తర పది జాతుల యొక్క అష్షూరీయుల నిర్గమము.
   b. ఏలీ కాలములోని పాలస్తీయుల ఓడ పట్టుబడడం కావచ్చు, 1 సమూ. 1-7
2. యూదా పరంపరలు పా.ని. లోని భాగాలు యిర్మియా మరియు/లేక ఎజ్రాల ద్వారా సవరించబడ్డాయి అని నొక్కిచెపుతున్నాయి. పా.ని. తయారు యొక్క ప్రస్తుత నిర్మాణము మనకు దొరకలేదు. ఏది ఏమైనా, ఇది ఈ పా.ని. యొక్క గ్రంధాల దైవ ప్రేరణకు ఎలాంటి తాకిడి కాలేదు.

V. కాలము

A. ఒకవేళ సంగ్రహుని ద్వారా గ్రంథము దావీదు కాలములో వ్రాయబడి ఉన్నప్పటికి, దీని అర్థము దీని చారిత్రిక అంశాలు ప్రత్యక్షసాక్షినుండి రాలేదు అని కాదు. దీనికి ఇక్కడ రెండు ఉదాహరణలు ఉన్నాయి:

1. 1:21 వచనములో యెబూసీయులు ఇంకా యెబూసు (ఆ తరువాత యెరూషలేము) యొక్క లోపలి కోటను ముట్టడించి ఉండిరి. దావీదు ఈ కోటను 2 సమూ. 5:6సగం వచనము వరకు జయించలేదు.
2. 3:3 వచనములో సీదోను, తూరు కాదు, ఫొనేషియా యొక్క ప్రధాన పట్టణముగా జాబితా చేయబడి ఉండెను.

B. ఈ గ్రంథము సమూయేలు పుట్టుక తరువాత యెహోషువా యొక్క విజయ మొదలుకాలము నుండి ఉన్నది. ప్రారంభకాలము నిర్గమము యొక్క కాలము మీద ఆధారపడి ఉన్నది (క్రీ. పూ. 1445 లేక క్రీ. పూ. 1290), క్రీ. పూ. 1350 లేక క్రీ. పూ. 1200. ముగింపు కాలము బహుశా క్రీ. పూ. 1020 కాగల వీలుంది, ఇది సౌలు యొక్క పరిపాలన ప్రారంభ కాలము (Bright).

C. న్యాయాధిపతులకు ఇవ్వబడిన కాలాలన్ని కలుపుకొని చూస్తే ఇది దాదాపు 390-410 మధ్య కావచ్చు. ఇది క్రమానుసారముగా తీసికొనకూడదు ఎందుకంటే 1 రాజులు 6:1 నుండి బైబిలు ఇక్కడ నిర్గమమునకు మరియు క్రీ. పూ. 965, సొలోమోను యొక్క దేవాలయ కట్టడములకు మధ్యన 480 సంవత్సరాలు ఉన్నట్లు తెలుపుతున్నది. అంటే దీని అర్థము న్యాయాధిపతులు మునుపు స్థానిక నాయకులుగా ఉండి, వారి కాలాలు లెక్కించకుండా ఉండచ్చు.

## VI. చారిత్రిక పరిస్థితి

A. న్యాయాధిపతులలోని తొలి అధ్యాయాలు యెహోషువా యొక్క విజయాలు చాలా తక్కువగా ఉండడాన్ని చూపుతున్నాయి. యెహోషువా ప్రధానంగా కనాను ప్రాకార పట్టణాలను మరియు వాటి సైన్య శక్తులను జయించాడు. దేవుడు వారి వారి ప్రదేశాలలోని జాతులకు కష్టమైన పనులకు అప్పగించాడు, 2:6. నిర్గమము మరియు విజయాలలో దేవుని అద్భుతాలను చూడని ఇశ్రాలీయ తదుపరి క్రొత్త తరమును పరీక్షించడమే దీని వెనుకనున్న ఆశయం, 2:1-10; 3:1.

B. క్రొత్త తరము పరీక్షలో నిలబడలేదు, 2:11సగం; 3:7,12; 4:1; 6:1; 10:6; 13:1. వారి పాపములను బట్టి దేవుడు విదేశీ పీడకులను పంపుటచేత తన ప్రజలను శిక్షించాడు. ప్రజలు పశ్చాత్తాపము నొంది, సహాయము కొరకు దేవునికి మొఱ్ఱపెట్టుకొన్నారు. దేవుడు “విమోచకుని” పంపాడు. ఆ తరువాత కొంత కాలము దేశము సమాధానంతో ఉండినది. ఇదే ప్రధానంగా న్యాయాధిపతులు గ్రంథము యొక్క వివరణా విధానమై ఉంది, 2:6-16:31. (”పాపము, దుఃఖము, ప్రాధేయత, రక్షణ).

## VII. సాహిత్యభాగాలు

A. చూడడానికి న్యాయాధిపతుల యొక్క కాలము సిద్ధాంతపరంగా మూడు వేర్వేరు విధాలుగా వివరించబడినట్లుంది. ఈ మూడు దృష్టికోణాలు గ్రంధానికి బాహ్యరేఖను రూపొందిస్తున్నాయి:

1. యెహోషువా యొక్క విజయపరంపరల ఫలితాలు

2. విమోచకుల యొక్క ఆవశ్యకత
3. మత భ్రష్టత్వము యొక్క ఉదాహరణలు

B. గ్రంధము యొక్క క్లుప్త బాహ్యరేఖ:
1. విజయపరంపరల క్లుప్త వృత్తాంతము, 1:1-2:5
2. పాపము, దేవుని ప్రజల యొక్క తీర్పు మరియు విమోచన, 2:6-16:31
3. ఆ కాలములోని నీతి పరిస్థితిని బయలుపరచే దేవుని ప్రజల యొక్క పాపములకు మూడు ఉదాహరణలు:
   a. మీకా యొక్క విగ్రహారాధన, 17
   b. దానీయుల వలస, 18
   c. గిబియోను వ్యభిచార పాపము, 19-21

C. ప్రధాన న్యాయాధిపతులు మరియు వారి శత్రువులు:

| పేరు | పాఠ్యభాగము | శత్రువు | సమాధానకాలము (1) లేక తీర్పు యొక్క కాలము (2) |
|---|---|---|---|
| 1. ఒత్నీయేల | 3:7-11 | మెసొపొటేమియా (కుషన్-రిషాతియమ్) | 40 సంవత్సరాలు (1) |
| 2. ఏహూదు | 3:12-30 | మోయాబు (ఎగ్లోను) | 80 సంవత్సరాలు (1) |
| 3. దెబోరా (బరకు) | 4:1-24 (గద్యభాగము) 5:1-31 (పద్యభాగము) | కనానీయులు (యాయేలు మరియు సీసెరా) | 40 సంవత్సరాలు (1) |
| 4. గిద్యోను | 6 – 8 | మిద్యానీయులు & అమాలేకీయులు | 40 సంవత్సరాలు (1) |
| 5. యెఫ్తా | 10:17-12:7 | అమ్మోరీయులు (& ఎఫ్రాయీముు) | 6 సంవత్సములు |
| 6. సమ్సోను | 13 – 16 | ఫిలిష్తీయులు | 20 సంవత్సరములు |

D. చిన్న న్యాయాధిపతులు:

| పేరు | పాఠ్యభాగము | శత్రువు | తీర్పు కాలము |
|---|---|---|---|
| 1. షమ్గరు | 3:31 | ఫిలిష్తీయులు | ? |
| 2. తోలా | 10:1-2 | ? | 23 సంవత్సరాలు |
| 3. యాయీరు | 10:3-5 | ? | 22 సంవత్సరాలు |
| 4. ఇబ్సాను | 12:8-10 | ? | 7 సంవత్సరాలు |
| 5. ఏలోను | 12:11-12 | ? | 10 సంవత్సరాలు |
| 6. అబ్దోను | 12:13-15 | ? | 8 సంవత్సారాలు |

E. అబిమెలెకు, 9:1-57

1. ఈయన ఉంపుడుకత్తె ద్వారా గిద్యోనుకు పుట్టిన కుమారుడు
2. ఈయన కేవలం ఒకే పట్టణమును ప్రభావితం చేశాడు, షెకెము
3. ఈయన ఇతర న్యాయాధిపతుల కంటె భిన్నమైన వాడు

VIII. ప్రధాన సత్యాలు

A. ఈ గ్రంథము స్పష్టంగా పతనము యొక్క నిరంతర ఫలితాలను చూపుతున్నది:
1. ప్రతి తదుపరి తరము నిబంధనను ఉల్లంఘించి, కనాను సాఫల్య దేవుళ్ళను పూజించడానికి పూనుకొన్నారు.
2. చివరికి వాగ్దానదేశములో సయితము, దేవుని చేత ఇవ్వబడిన తెగల కేటాయింపులతో సహా, దాను తెగ ఫిలిష్తీయులను ఓడించడానికి దేవుని మీద ఆధారపడడానికి బదులు ఉత్తర సరిహద్దులలో పునర్నిర్మాణం చేసికోడానికి ఇష్టపడ్డారు.

B. తన ప్రజలను శిక్షించడానికి దేవుడు అన్యజనులను ఉపయోగించుకొన్నారు (తరువాత సిరియా, అష్షూరు, బబులోను). ఇది ద్వితీ. 27-29 యొక్క శాపించే భాగాలను ప్రతిబింబిస్తున్నాయి.

C. ఈ గ్రంథము ఐక్యజాతులను నడింపిచడానికి నీతిగల రాజు యొక్క ఆవశ్యకతను తెలుపుతున్నది.

D. ఈ గ్రంథము ఆదికాండములో ప్రారంభమైన యూదా ప్రజలయొక్క చరిత్రను కొనసాగిస్తున్నది.

IX. క్లుప్తముగా నిర్వచించతగ్గ పదములు మరియు/లేక వచనములు మరియు వ్యక్తులు

A. పదములు మరియు వచనములు:
1. కాళ్లు చేతుల బొట్టనవ్రేళ్లు కోయబడి, 1:7 (NASB & NIV)
2. బూరను ఊదగా, 3:27 (NIV,"...బూర")
3. మునుకోలు కర్ర, 3:31 (NASB & NIV)
4. ప్రవక్త్రి, 4:4 (NASB & NIV)
5. పరిగె, 8:2 (NASB & NIV)
6. "శకునగాండ్ల మస్తకివృక్షము" (*terebinth*), 9:37 (NIV, "శకునగాండ్ల చెట్టు")
7. షిబ్బోలెతు, 12:6 (NASB & NIV)
8. "ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను" 17:6; 18:1; 19:1; 21:25 (NIV, "ప్రతివాడు వాడి దృష్టికి ఏది మంచిదో అలా ప్రవర్తించెను")
9. "గృహదేవతలు," (*teraphim*), 18:17 (NIV, "కుటుంబ దేవుళ్ళు")
10. "పోకిరులు" (*belial*), 19:22 (NIV, "భక్తిహీనులు")

B. క్లుప్తముగా గుర్తించతగ్గ వ్యక్తులు:

1. సీసెరా, 4:2
2. బారాకు, 4:6
3. యాయేలు, 4:17
4. యెరుబ్బయలు, 6:32; 7:1
(NIV, "యెరుబ-బాలు")
5. అబీమెలెకు, 9:1
6. కెమోషు, 11:24
7. దాగోను, 16:23


## X. దేశపటాల ప్రదేశాలు (సంఖ్యను బట్టి)


1. ఖర్జూరచెట్ల పట్టణము, 1:16; 3:13
2. అరాదు, 1:16
3. బేతేలు, 1:22
4. మెగిద్దో, 1:27
5. గెజెరు, 1:29
6. అక్కో, 1:31
7. హాసోరు, 4:2
8. రామా, 4:5
9. తాబోరు కొండ, 4:6
10. కీషోను ఏరు, 4:7
11. యెజ్రెయేలు లోయ, 6:33
12. షెకెము, 9:1
13. మిస్పా, 10:17
14. అర్నోను నది, 11:13
15. యబ్బోకు నది, 11:13
16. తిమ్నాతు, 14:1
17. అష్కెలోను, 14:19
18. గాజా, 16:1
19. షిలోహు, 18:31
20. యెబూసు, 19:10
21. గిబియా, 19:12

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. యెహోషువా 1:12 లోని విజయపరంపరల వృత్తాంతాలు న్యాయా. 1-2 వృత్తాంతాలకు ఎందుకు వ్యత్యాసంగా ఉన్నాయి?
2. ఎందుకని ఇశ్రాయేలు జాతులు కనానీయులను చంపిరి మరియు వారితో ఎందుకు నిబంధనలను చేసికొనలేదు?
3. ఎందుకని కొంతమంది ప్రధాన న్యాయాధిపతలుగాను మరి కొంతమంది ఉపన్యాయాధిపతులుగా పిలువబడిరి?
4. స్త్రీ నాయకత్వాన్ని ఉపయోగించుకొనుటను గురించి 4 -5 అధ్యాయాలు ఏమి చెపుతున్నాయి?
5. 7వ. అధ్యాయంలో గిద్యోను తన సైన్యాన్ని తగ్గించుకోవాలని దేవుడు ఎందుకు ఆశించాడు?
6. యెఫ్తా తన కుమార్తెను దేవునికి బలియర్పించినాడా (11:30-40)?
7. దేవుడు సిమ్యోను వంటి కామాతురత గల వారిని ఎలా ఉపయోగించకొంటాడు?

8. దానా జాతి వేరే స్థలానికి వెళ్ళి స్థిరపడడం ఎలా తీవ్రమైన పాపముగా ఎంచడింది?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# రూతు గ్రంధానికి పరిచయం

## I. గ్రంధము యొక్క పేరు

ఈ గ్రంధానికి ఇందులోని ఒక ప్రధానపాత్ర, మోయాబురాలైన రూతు యొక్క పేరుపెట్టబడింది. ఈమె దావీదు మరియు యేసుకు వారసురాలు, మత్తయి 1:5.

## II. కననైజేషను

A. ఈ గ్రంధము "రచనలు" అని పిలువబడే హెబ్రీ గురుశాస్త్రాల భాగములోని మూడవ విభజనై ఉంది.

B. అలాగే ఇది మెగిలోతు లేక "ఐదు చుట్టలు" అని పిలువబడే ప్రత్యేక గుంపు యొక్క చిన్న గ్రంధాలలో ఒక భాగము కూడా. ఈ చిన్న గ్రంధాలలోని పుస్తకాలు ఏమిటంటే: రూతు, ఎస్తేరు, ప్రసంగి, పరమగీతాలు మరియు విలాపవాక్యాలు, ఇవి వివిధ విందు దినాలలో చదవబడుతాయి. రూతు పెంతుకోస్తు లేక విందు వారాలలో చదవబడుతుంది.

C. LXX రూతును న్యాయాధిపతుల గ్రంధము తరువాత ఉంచింది. *Contra Apion*, 1:8 లో Josephus పా.ని. లో కేవలం 22 పుస్తకాలు మాత్రమే ఉన్నాయి అని చెపుతున్నాడు. ఇది న్యాయాధిపతులు మరియు రూతు గ్రంధాలను ఒక పుస్తకముగా చేసింది. కాబట్టి "రచనలు" యొక్క భాగము ఆ తరవాత చేర్చబడి ఉండచ్చు (Jerome).

## III. సాహిత్యప్రక్రియ

A. ఈ గ్రంధము స్పష్టంగా చరిత్రాత్మక వృత్తాంతము సంభాషణ రూపంలో చెప్పబడింది. ఇది 85 వచనాలు; ఈ సంఖ్యలో 50 ప్రశ్నోత్తరాలు ఉన్నాయి. ఈ గ్రంధకర్త అద్భుతమైన కధలుచెప్పేవాడుగా ఉన్నాడు.

B. కొంతమంది పండితులు ఈ క్రింది కారణాలను బట్టి ఇది ఒక డ్రామా అని, చరిత్ర కాదని చెపుతున్నారు.

1. ఇందులోని పాత్రల పేర్ల యొక్క సాంకేతికపరమైన అర్ధాలు
   a. మహ్లూను = అనారోగ్యము
   b. కిల్యోని = వృధా
   c. ఓర్పా = మెడబిరుసు
   d. నయోమి = నా మధురమైన
2. సూచిన ప్రాయంగా లేకపోయినా, ఇందులోని అన్ని పాత్రలు చాలా ఘనమైనవిగా ఉన్నాయి
3. న్యాయాధిపతుల కాలంలో ప్రాత్రలు ఒక బలమైన మత విశ్వాసాన్ని ప్రదర్శించారు, 1:1

## IV. గ్రంథకర్తృత్వము

A. పా.ని. లోని అనేక గ్రంథాలవలె ఈ గ్రంథము కూడా ఎవరు వ్రాశారో తెలియదు.

B. సమూయేలు తన గ్రంథాన్ని మరియు న్యాయాధిపతులను, రూతును వ్రాశాడని Baba Bathra 14b చెపుతున్నది. రూతు 4:17,22 దావీదు బాగా పరిచయస్తుడే అన్నట్లు చెప్పుతున్నదానిబట్టి, ఇదే అయి ఉండచ్చు, ఇదేమీ అసాధ్యము కాదు.

C. రూతు 4:7 "ఇది మునుపటి దినముల యందు ఒక ఆచారముగా ఉండేది" అనే వచనము ఆ తరువాత గ్రంథకర్తను లేక కూర్పరిని గురించి తెలుసుతున్నది.

## V. కాలము

A. కథ యొక్క సంఘటనలు న్యాయాధిపతుల కాలములో జరిగాయి, 1:1 (క్రీ. పూ. 1350 లేక 1200 నుండి క్రీ. పూ. 1020 వరకు). LXX ఈ గ్రంథాన్ని న్యాయాధిపతుల తరువాత ఉంచడానికి కారణం ఇదేనేమో.

B. ఇది ఇశ్రాయేలు మరియు మోయాబుల మధ్య సమాధాన కాలములో ఇది జరిగి ఉండాలి:
   1. న్యాయాధిపతులు 3:12-30 యొక్క కోణములో ఇది చాలా ఆశ్చర్యకరముగా ఉంది
   2. ఏది ఏమైనా, ఈ కాలములో సమాధానము ఉండినది, 1 సమూ. 22:3-4 (అది., సౌలు).

C. ఈ గ్రంథము ఎప్పుడు వ్రాయబడింది?:
   1. ఈ గ్రంథము వ్రాయబడిన కాలము స్పష్టంగా దావీదు పరిపాలన కాలము, 4:17-22. చారిత్రాత్మక వృత్తాంతము దావీదు వంశక్రమంలో మోయాబీయులు ఆయనకు ఒక మెప్పుకోలుగా ఉండి ఉండలేదు! (చూ. ద్వితీ. 23:3)
   2. రూతు గ్రంథము యొక్క శైలి, బాషీయత సమూయేలు గ్రంథము వలె ఉంది కాని దిన వృత్తాంతాల వలె లేదు.

## VI. చారిత్రిక పరిస్థితిని దృఢపరుస్తున్న ఆధారాలు – ఈ గ్రంథానికి సంబంధించి పురావస్తుశాస్త్రము కనుగొన్నదేమిటంటే, పాదరక్షలును ఇవ్వడం చట్టపరంగా ఒక వారసత్వపు హక్కులను ఇవ్వడం అనే విషయం. ఇదే ఆచారము నూజి రాతి పలకలలో కూడ కనుగొనబడింది. ఇవి క్రీ. పూ. రెండవ సహస్రాబ్ది నుండి వచ్చిన అకాడియన్ శరాకార లిపి పలకలు, ఈ కాలము పిత్రుల కాలముగా పిలువబడింది.

## VII. సాహిత్యయ భాగాలు (ప్రకరణం)

A. నయోమి కుటుంబము దేవుని యొక్క తీర్పునుండి మోయబుకు పారిపోయాయి, అక్కడ కుటుంబంలోని మరవారందరూ చనిపోయారు, 1:1-5

B. నయోమి తరిగి తన మోయబురాలైన తన కోడలితో తిరిగి బేత్లెహేముకు వచ్చింది, 1:6-22

C. రూతు బోయజును యవలు పంటకోత దగ్గర కలిసింది. ఆయన ఆమెపట్ల జాలి పడెను, 2:1-23

D. నయోమి మరియు రూతు బోయజును మభ్యపెట్ట ప్రయత్నించి, వారు అనుకొన్నది చేయగలిగారు, 3:1-18

E. నయోమికి ప్రత్యామ్నాయముగా *go'el* కావడానికి బోయజు మొదటి అడుగులు వేశాడు

## VIII. ప్రధాన సత్యాలు

A. అన్య విశ్వాసిలో దేవుడు స్వభావలక్షణాలు, 1:16-17;

B. యూదా మరియు అన్యలు ఇద్దరి స్త్రీలలోను దేవుని స్వభావ లక్షణాలు;

C. రాజైన దావీదు మరియు మెస్సయ వంశానుక్రమంలో పరదేశీ స్త్రీలు చేర్చబడుట, మత్తయి 1:5, లూకా 3:32, మరియు ఇది దేవుని ప్రణాళిక కావడం.

## IX. క్లుప్తముగా నిర్వచింపతగిన పదములు మరియు/లేక వచనాల మరియు వ్యక్తులు

A. పదములు మరియు వచనములు

1. ఎఫ్రాతీయులు, 1:2; 4:11 (NASB & NIV)
2. మారా, 1:20 (NASB & NIV)
3. సర్వశక్తిమంతుడు (*El Shaddai*), 1:20 (NASB & NIV)
4. "ఎవరి రెక్కల క్రింద నీవు సురక్షితముగా ఉండునట్లు వచ్చితివి," 2:12 (NASB & NIV)
5. తూముడు, 2:17 (NASB & NIV)
6. సమీప బంధువు (*go'el*), 2:20; 3:9; 4:14, (NIV, "దగ్గరిబంధువు")
7. (లేవీయ వివాహము), ద్వితీ. 25:5-10
8. "ఆయన కాళ్ళమీదనున్న బట్టను తీసివేయవలెను," 3:4,7-8,14 (NASB & NIV)
9. "ఒకడు తన చెప్పుతీసి పొరుగువానికి ఇచ్చుటయే," 4:7 (NASB & NIV)

B. క్లుప్తముగా గుర్తించతగ్గ వ్యక్తులు:


1. ఎలీమెలెకు, 1:2
2. యెష్షయి, 4:22


## X. దేశపటముల ప్రదేశాలు (సంఖ్యను బట్టి)

1. మోయబు, 1:1
2. బేత్లెహేము, 1:2

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. హెబ్రీ గురుశాస్త్రములో ఈ గ్రంథము యొక్క ఉద్దేశ్యము ఏమిటి?
2. ఈ కుటుంబము ఇశ్రాయేలు నుండి ఎందుకు పారిపోయింది?
3. లేవీ వివాహ ఆచారాలకు *go'el* అనే పదము ఎలా సంబంధము కలిగి ఉంది, వివరించండి?
4. ఈ గ్రంథము ఎందుకు దావీదుకు ఇబ్బందికరంగా ఉంది?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు



పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# 1 & 2 సమూయేలు గ్రంథాలకు పరిచయము

## I. గ్రంథము యొక్క పేరు

A. ఈ గ్రంథానికి దీని మొదటి ప్రధాన పాత్రధారి, సమూయేలు పేరు పెట్టబడింది. ఈయన పేరుకు అర్థము:

1. "ఆయన పేరు యేలు," షేముకు తిరిగి వెళ్లుట,
2. "యేలు కొరకు అడిగెను," (చూ. 1 సమూ. 1:20)

B. ఆయన ఈ క్రిందివానిగా ఉండెను:

1. ఒక న్యాయాధిపతి – 1 సమూ. 7:6, 15-17
2. ఒక ప్రవక్త – 1 సమూ. 3:20 (ప్రవక్తలు ఆదిమంగా "పై విచారణ చేయువారు" అని పలువబడ్డారు, 1 సమూ. 9:9; 1 దిన. 29:29
3. ఒక యాజకుడు – 1 సమూ 10:8; 16:5

## II. కననైజేషను

A. ఇది ప్రవక్తలు అని పిలువబడే హెబ్రీ గురుశాస్త్రమందలి రెండువ విభజనలో ఒక భాగమై ఉంది. ఈ విభాగము రెండు భాగాలుగా విభజింపబడింది:

a. పూర్వపు ప్రవక్తలు, ఇందులో యెహోషువా – రాజులు (రూతు తప్ప) చేరిక కలిగి ఉన్నాయి
b. తరువాత ప్రవక్తలు, ఇందులో యెషయా – మలాకీ (దానియేలు మరియు విలాపవాక్యాలు తప్ప) చేరికై ఉన్నాయి

B. ఆదిమంగా హెబ్రీ గురుశాస్త్రాలలో 1 & 2 సమూయేలు గ్రంథాలు ఒక గ్రంథముగా ఉండేది:

1. Baba Bathra 14b (MT యొక్క ముగింపు మాట కేవలం 2 సమూయేలు ముగింపులో మాత్రమే ఉన్నది)
2. Eusebius యొక్క *Ecclesiastical History* (ఎక్లేసియస్టికల్ హిస్టరీ). VII:25:2

C. సప్తూజింటు (LXX) గ్రంథాన్ని రెండు భాగాలుగా విభజించింది, బహుశా దీని పొడవాటి నిడివిని బట్టి ఇలా విభజింపబడి ఉండచ్చు. ఇది చారిత్రిక గ్రంథాలకు ఈ క్రింది పేర్లను కూడా పెట్టింది:

1. 1 సమూయేలు – రాజ్యాల యొక్క 1వ. గ్రంథము (వల్గేటు నందు, 1 రాజులు)
2. 2 సమూయేలు – రాజ్యాల 2 వ. గ్రంథము (వల్గేట్ నందు, 2 రాజులు)
3. 1 రాజులు – రాజ్యముల 3వ. గ్రంథము (వల్గేట్ నందు, 3 రాజులు)
4. 2 రాజులు – రాజ్యముల 4వ. గ్రంథము (వల్గేట్ నందు, 4 రాజులు)

## III. సాహిత్య ప్రక్రియ

A. ఇది ప్రాధమికంగా జీవితచరిత్ర మీద గురి ఉంచిన, చారిత్రాత్మక వృత్తాంతము.

B. విశ్వాసులందరికి సూచించ అవసరం లేని చారిత్రాత్మిక ఆచారాలు మరియు సంఘటనలను ఇది నమోదు చేసిందని దీని అర్ధము!

C. ఇది ఒక ఆధునిక ప్రాశ్చాత్య చరిత్ర కాదు కాని ఇది ఒక ప్రాచీన తూర్పు సమీప ప్రాంతాల చరిత్రగా ఉన్నది. ఇది సిద్ధాంతపరమైన సత్యాలను తెలియజెప్పడానికి ప్రత్యేక సంఘటనల మీద గురి ఉంచింది. కాబట్టి, ఇది క్రొ.ని. లోని సువార్తలు మరియు అపోస్తులుల కార్యాల వంటిదే. దీనిని వీటి కోణంలో విశ్లేషించాలి: (1) ఎన్నుకొనుట; (2) స్వీకారము; (3) సిద్ధపాటు మరియు (4) దైవప్రేరితము వలన.

ఏదిఏమైనా, హెబ్రీయులు మరియు హిత్తీయుల చాలా నిఖచ్చితమైన చారిత్రకారులని చెప్పక తప్పదు. మిగిలిన ప్రాచీన ప్రజలు విజయాలను మాత్రమే పెద్దవిగా చేసి, అపజయాలను వదిలివేసినారు.

D. తూర్పు సమీప ప్రాంతాల భాగ్యము ఇప్పుడు ఆధునిక పురావస్తుశాస్త్రము ద్వారా పండితులకు ఇవ్వబడింది, దీనిని బట్టి సమూయేలు, ప్రత్యేకించి 1 సమూ. 15 – 2 సమూ. 8 యొక్క సాహిత్య ప్రక్రియను పరిజ్ఞానాన్ని పొందడానికి వీలైంది. ప్రత్యేకించి క్రీ. పూ. 1200 ప్రాంతములోని “Apology of Hallusitis” అని పిలువబడే హిత్తీయ దస్తావేజుకు సమూయేలు గ్రంధముతో అనేక పోలికలు ఉన్నాయి. ప్రధానంగా ఇది ఒక క్రొత్త సాంమ్రాజ్యాన్ని ఓడించడం, దీని వలన క్రొత్తపాలకునికి మరొక శాస్త్రసంబంధ పాలనను ఆక్రమించుకొన్నాడనే నెపము మోపకుండ చేయడమే, (*Zondervan Pictorial Encyclopedia* (జోండర్వాన్ పిక్టోరియల్ ఎన్సైక్లోపీడియా), వా. 5 పే. 259-260):

1. సంఘటనలను క్రొత్త రాజుకు విస్తరించపజేసి నడిపించడం
2. తరచూ ఖచ్చితమైన కాలక్రమాలకు బదులు సంఘటనల సంక్షిప్తాలు కలిగి ఉండడం
3. స్పష్టంగా మునుపటి పాలకుల అయోగ్యతను చూపించడం
4. క్రొత్త పాలకుని యొక్క సైనిక విజయాలను చూపించడం
5. క్రొత్త పాలకుని యొక్క పెరుగుతున్న పలుకుబడిని బయలుపరచడం
6. క్రొత్త పాలకుని యొక్క ముఖ్యమైన రాజకీయ వివాహాలను పొందుపరచుట
7. క్రొత్త పాలకుని యొక్క మత ఔత్సుక్యము మరియు జాతిపైనున్న శ్రద్ధను విస్తరింపజేయడం
8. క్రొత్త పాలకుని యొక్క పరిపాలనను, దాని దైవిక ఆశీర్వాదాలు మరియు కార్యనిర్వాహక విజయాల యొక్క సంగ్రహము

## IV. గ్రంధకర్తృత్వము

A. యూదా పరంపరలు ఎప్పుడూ సమూయేలు గ్రంధకర్త అని చెపుతున్నాయి:

1. Baba Bathra 14b తన పేరుకలిగి ఉన్న సమూయేలు గ్రంధాన్ని మరియు ఇంకా న్యాయాధిపతులు మరియు రూతు గ్రంధాలను వ్రాశాడని చెపుతున్నది.

2. ఈ గ్రంథమే స్వయాన సమూయేలు దీనిని వ్రాశాడని చెపుతున్నది (చూ. 1 సమూ. 10:25 [సహజంగా ఇది మొదటి 12 నుండి 15 అధ్యాయాల వరకు అనే భావాన్నిస్తున్నది]).
3. ఆ తరువాత యూదా పండితులు కూడా ద్వితీయోపదేశ కాండము మరియు యెహోషువా దీనిని కూడా గుర్తించారు, ఈ గ్రంథము దీని ప్రధాన ప్రాత్రధారి యొక్క మరణాన్ని నమోదు చేసింది, 1 సమూ. 25:1; 28:3, మరియు ఇంకా తన మరణము తరువాత చాలా కాలానికి జరిగిన సంఘటనలను కూడా వ్రాసింది. కాబట్టి ఇవి మనకు ఈ విషయాలను తెలియజేస్తున్నది:
   a. బహశా లేఖకుడు అయిన సెరూయా, 2 సమూ. 8:17, ఈ గ్రంథాన్ని పూర్తి చేసి ఉండచ్చు
   b. బహుశా యాజకుడైన అబ్యాతారు దీనిని పూర్తిచేసి ఉండే అవకాశముంది
   c. ప్రవక్త నాతాను కుమారుడు జాబూదు (NIV), దీనిని సవరించి ఉండచ్చు (చూ. 1 రాజులు 4:5)

B. ఆధునిక పాండిత్యము
1. ఈ గ్రంథములోని అంశాలు ప్రత్యక్షసాక్షుల సంఘటనలుగా గుర్తించబడింది (Bright).
2. అలాగే దీని వ్రాయడానికి కొన్ని ఆధారాలను కూడా ఉపయోగించికొన్నట్లు గుర్తించబడింది:
   a. "యాషారు గ్రంథము," 2 సమూ. 1:18
   b. సమూయేలు యొక్క కాలక్రమాలు, 1 సమూ. 10:25; 1 దిన. 29:29
   c. ప్రవక్తలైన నాతాను మరియు గాదు యొక్క కాలక్రమవృత్తాంతాలు, 1 దిన. 29:29
   d. ఇతర కాలక్రామాల వృత్తాంతాలు, 1 దిన. 27:24
   e. చాలామంది ఆధునిక పండితులు సమూయేలు, నాతాను, గాదు (1 దిన. 29:29) దీని మూడు వృత్తాంతాలకు గ్రంధకర్తలని, ఈ మూడు వృత్తాంతాలను నాతాను కుమారుడు జాబూదు ఒకటిగా కలిపాడని భావిస్తున్నారు (1 రాజులు 4:5) అలాగే ఈయనే న్యాయస్థాన దస్తావేజులను కూడా కలిగి ఉండినాడు.
3. "ఈ దినము వరకు" అనే పదము యొక్క ఉదహారణను బట్టి సమూయేలు కాలము తరువాత దీనికి చేర్పులు కూర్పులు చేయబడ్డాయనే ఆధారాలు కూడా ఉన్నాయి (1 సమూ. 5:5; 6:18; 27:6; 30:25; 2 సమూ. 4:3; 6:8; 18:18).
4. ఈ సంపాదకుడు లేక సంపాదకులు క్రీ. పూ. 922 (Bright) లేక క్రీ. పూ. 930 (Harrison & NIV) లేక క్రీ. పూ. 933 (Young) లో విభజింపబడిన ఐక్య ఏకరాజ్యాధిపత్యములో జీవించి, పనిచేసి ఉండిరనే ఆధారము కూడా ఉంది. ఈ విభజనలు ఇశ్రాయేలు అని పిలువబడే పది గోత్రాలు, ఎఫ్రాయిము లేక సమరియా మరియు యూదా అని పిలువబడే దక్షణ మూడు జాతులు (చూ. 1 సమూ. 11:8; 17:52; 18:16; 27:6; 2 సమూ. 5:5; 24:1).
5. ఆధునిక పండితులులకు గుర్తుగా ఉంటుంన్న మిశ్రమ సాహిత్యానికి సమూయేలు గ్రంథము ఒక మంచి ఉదాహారణ:
   a. యాజకుల వలె యేలీ యొక్క కుటుంబ ముగింపు:
      (1) 1 సమూయేలు 2:31 సగం
      (2) 1 సమూయేలు 3:1సగం
   b. సౌలు అభిషేకించబడుట:
      (1) రహస్యము, 1 సమూ. 9:26-10:1
      (2) బాహాటము (రెండుసార్లు), 1 సమూ. 13:14; 15:23

c. దావీదు సౌలుకు పరచయము చేయబడుట:

(1) 1 సమూయేలు 16:21

(2) 1 సమూయేలు 17:58

d. దావీదు సౌలు ఆవరణములో నుండి పారిపోవుట:

(1) 1 సమూయేలు 24:3

(2) 1 సమూయేలు 26:5

e. దావీదు మరియు యోనాతాను యొక్క నిబంధనలు:

(1) 1 సమూయేలు 18:3

(2) 1 సమూయేలు 20:16, 42

(3) 1 సమూయేలు 23:18

f. దావీదు గాతుకు వెళ్ళుట:

(1) 1 సమూయేలు 21:10

(2) 1 సమూయేలు 27:1

g. గొల్యాతు యొక్క సంహారకుడు:

(1) దావీదు – 1 సమూయేలు 17:51

(2) ఎల్హానాను – 2 సమూయేలు 21:19

(3) 1 దిన. 20:5 వచనము గొల్యాతు మరియు తన సహోదరుడు (లహ్మీ) ఒకరి తరువాత ఒకరు సూచింపబడి ఉన్నారు

h. సౌలును విడిచిపెట్టట:

(1) 1 సమూయేలు 24:3సగం

(2) 1 సమూయేలు 26:5సగం

i. ఊహాజనిత సమాంతరాలు మరియు/లేక సందేహాలను ఉద్దేశించి R.K. Harrison ఇలా అంటున్నాడు, "బైబిలపరమైన వృత్తాంతాలలోని అనేక ఆరోపిత వ్యత్యాసాలు మళ్ళీ గుర్తించబడాలి, అవి కేవలం నిర్లక్ష్యముతో చడవడం లేక కొన్నిసార్లు హెబ్రీ పాఠ్యము యొక్క అనాలోచిత తప్పుడు ప్రదర్శనాల యొక ఫలితాలు...నిజానికి ఇవి కేవలం విమర్శనాత్మక ఊహాభావాలలో బయలుదేరుతాయి," *Introduction to the Old Testament* (ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), పే.703.

6. గ్రంథకర్తృత్వమును గురించి మనకు తెలియదనే విషయాన్ని మనం ఒప్పుకోవాలి (E.J. Young) అలాగే పా.ని. గ్రంథాల యొక్క కూర్పు విధానాలు కూడా మనకు తెలియదు. అయినప్పటికి మనం ఈ క్రింది వాటిని గురించి నొక్కిచెప్పగలం:

a. చేసిన విధానం దేవునిచే నడిపింపబడింది;

b. సంఘటనలు యధార్థ చారిత్రాత్మకాలు, ఊహాజనితాలు కావు;

c. సంఘటనలకు మతసిద్ధాంతాల పీడనం ఉంది.

## V. కాలము

A. సంఘటనలు ఎప్పుడు జరిగాయి

1. 1 సమూయేలు సమూయేలు జన్మము, క్రీ. పూ. 1105 (NIV) నుండి సౌలు మరణము యొక్క మధ్యకాలాన్ని పూరిస్తున్నది(1011/10 Harrison & NIV; 1013 Young; 1000 Bright).
2. 2 సమూయేలు క్రీ. పూ. 1011 ప్రాంతంలోని సౌలు మరణం నుండి దావీదు పరిపాలన వరకు ఉన్న కాలాన్ని పూరిస్తున్నది (971/70 Harrison; 973 Young; 961 Bright). సొలోమోను దాదాపు క్రీ. పూ. 969 ప్రాంతంలో పరిపాలించడం ప్రారంభించాడు.

B. ఈ గ్రంధము ఎప్పుడు వ్రాయబడింది

1. 1 సమూయేలు 11:8; 27:6 కనీసం గ్రంధములోని కొంత భాగమైనా దాన్ని ప్రస్తుత రూపకంలో క్రీ. పూ. 922 లేక క్రీ. పూ. 930 లలో ఐక్య ఏకఛత్రాధిపత్యము చెదిరిపోయిన తరువాత వ్రాయబడిందని తెలియజేస్తున్నది.
2. మళ్ళీ చెప్పబడిన “ఈ దినము వరకు” అనే వచనము ఈ క్రింది వాటిని తెలియజేస్తున్నది:
   a. గ్రంధములోని కొంతభాగము సంఘటనలు జరిగిని చాలా కాలము తరువాత వ్రాయబడింది: 1 సమూ. 5:5; 6:18; 27:6; 30:25; 2 సమూ. 4:3; 6:8; 18:18.
   b. ఉపయోగింపబడిన ఆధారాలు ఈ వచనములో చేర్చబడి ఉన్నాయి.
3. ఈ కాలమును నిర్ణయించడానికి ఉన్న సమస్యలలో ఒక సమస్య 1 సమూ. 13:1 పాఠ్యము, ఇది సౌలు పరిపాలనా కాలాన్ని ఇస్తున్నది కాని ఒకచోటు నుండి మరొక చోటుకి పంపే ప్రక్రియలో ఇది పాడైపోయింది. సంఖ్య కనిపించడం లేదు.

## VI. చారిత్రాత్మక పరిస్థితి

A. 1 సమూయేలు న్యాయాధిపతుల కాలము యొక్క అరాజకత్వము మరియు అవినీతుల యొక్క చరిత్రను కొనసాగిస్తున్నది:

1. పాపము, ఆక్రమణ, క్షమాపణ కొరకు ప్రార్ధన, మరియు దేవుని యొక్క విమోచనము న్యాయాధిపతుల 1-17 వచనాల స్వభావలక్షణమై ఉంది.
2. న్యాయాధిపతులు 18-21 లలో అవినీతి దుర్మార్గతలకు మూడు ఉదాహరణలు ఇవ్వబడ్డాయి

B. ఇది మెసొపొటేమియా మరియు ఐగుప్తు ప్రధాన సాంమ్రాజ్యాలు ఇంకా విస్తరించని కాలమై ఉండినది:

1. ఐగుప్తు:
   a. XX రాజవంశములోని చివరి ఐగుప్తీయ జాతికి చెందిన రాజు రమాసేసు XI
   b. “Tanite” అని పిలువబడే XXI రాజవంశము (ఐగుప్తీయులు కాని) దాదాపు క్రీ. పూ. 1065 – 935 లో ఉండినది (Bright)
2. తిగ్లప్తిలేసెరు I తరువాత అష్షూరు పతనమైపోయింది (క్రీ. పూ. 1118 – 1078., Bright)

C. ఫిలిష్తీయులు అధిక సంఖ్యలో (అగాను సముద్ర ప్రజలు) దాదాపు క్రీ. పూ. 1300 లో ఐగుప్తును ముట్టడించడానికి ప్రయత్నించి, ఓడిపోయారు. దాదాపు క్రీ. పూ. 1250 ప్రాంతంలో వారు పాలస్తీనా యొక్క నైరుతిమూల స్థిరపడ్డారు. వారు హిత్తీయుల నుండి ఉక్కుయుగ సాంకేతికతను అభివృద్ధి చేసికొని ఐదు పట్టణాల కూడలిలలో తమ్మును తాము నిలదొక్కుకొన్నారు: అష్కెలోను, అష్డోదాదు, ఎక్రాను, గాతు మరియు గాజ. గ్రీకు పట్టణ-రాజ్యాల వలె వారు ప్రతి ప్రాంతానికి ఒక రాజును నియమించుకొన్నారు. ఆది రాజ్యకాలములో వారు ఇశ్రాయేలీయులకు ప్రధాన శత్రువుగా ఉండినారు.

## VII. సాహిత్య భాగాలు (ప్రకరణలు)

A. ప్రధాన పాత్రల క్లుప్త బాహ్యరేఖ

1. యేలు మరియు సమూయేలు, 1 సమూ. 1-7
2. సమూయేలు మరియు సౌలు, 1 సమూ. 8-15
3. సౌలు మరియు దావీదు, 1 సమూ.16 – 2 సమూ. 1
4. దావీదు పరిపాలన, 2 సమూ. 2:12
5. దావీదు మరియు ఆయన వంశము, 2 సమూ. 13-20
6. దావీదు మరియు ఆయన పరిపాలనలోని ఉప కార్యాలు, 2 సమూ. 21-24

B. చూడడానికి 1 & 2 సమూయేలు గ్రంధకర్త/సంపాదకుని ద్వారా సంగ్రహ వాఖ్యలు ద్వారా సంక్షిప్తము చేయబడినట్లుంది:

1. 1 సమూయేలు 7:15-17
2. 1 సమూయేలు 14:49-51
3. 2 సమూయేలు 8:15-18
4. 2 సమూయేలు 20:23-26

C. వివరణాత్మక బాహ్యరేఖ:

1. R.K. Harrison, *Introduction to the Old Testament* (ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), పే. 695-696 చూడుము
2. E.J. Young, *An Introduction to the Old Testament* (యాన్ ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), పే. 180-187 చూడుము
3. NIV Study Bible, పే. 373 మరియు 422 చూడుము

## VIII. ప్రధాన సత్యాలు

A. మోషే ఒక జాతి ప్రజలకు పేదిక పేసినట్లు, సమూయేలు ఏకచత్రాధిపత్యానికి ఒక పేదికను సిద్ధపరచాడు:

1. మోషే ద్వితీ. 17:14-20లో ఇశ్రాయేలీయులకు ఒక రాజు ఉండబోతాడని ముందుగా చెప్పాడు, అక్కడ ఆయన నీతిగల రాజు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు అనే విషయాలను వివరించాడు.
2. 1 సమూయేలు యందు రాజును గురించిన ఉద్రిక్తత నెలకొని ఉంది:
   a. వ్యతిరేక ధోరణులు:
      (1) వారు *YHWH* ను ఒక రాజువలె అంగీకరించలేదు, 1 సమూ. 8:7; 10:19
      (2) వారు ఒక రాజు కొరకు అడగారు "చుట్టుప్రక్కలున్న రాజ్యాల వలె," 1 సమూ. 8:5; 12:19-20
      (3) ఇది సమూయేలును విచారానికి లోనుచేసింది; ఆయన తనను వ్యక్తిగంగా తృణీకరించినట్లు భావించాడు, 1 సమూ. 8:6
   b. సానుకూల ధోరణులు
      (1) వారికి ఒక రాజులను ఏర్పాటుచేయడాన్ని బట్టి యెహోవా ద్వితీయోపదేశ కాండము యొక్క వాగ్దానాన్ని నెరవేర్చాడు, 1 సమూ. 8:7,9,22, "ప్రజల యొక్క మాటల ప్రకారం జరిగింపుము"
      (2) వారికి కాబోవు రాజు ఎట్టివాడగునో వివరింపుము, 1 సమూ. 8:9 (ద్వితీ. 17:14-20)
      (3) రాజు జనులను విడిపించును, 1 సమూ. 9:16 (ప్రజల ప్రార్థనలకు న్యాయాధిపతులు స్పందించినట్లు, చూ. 1 సమూ. 12:13)

B. సమూయేలు ప్రధానయాజకుడు మరియు గుడారమందిరము నుండి ప్రవచనమును చెప్పే వానికి పరిశుద్ధాత్మ శక్తి యొక్క పరివర్తనన్ని నమోదు చేశాడు. ఇది బహుశా ఆ క్రింది వాటికి సమాధానము కావచ్చు:
1. ఏలీ మరియు ఆయన కుటుంబము మీదకి దేవుని యొక్క తీర్పు, 1 సమూ. 2:22-3:18
2. యాజకుల యొక్క ఆకృతి మరియు ఆచారాలు మరియు ప్రవక్తల వ్యక్తిగత హృదయవిధారక విశ్వాసము గురికి మధ్యన ఉన్న గురి యొక్క ఆవశ్యకత
3. మొత్తము మీద యాజకులు మరియు ప్రవక్తలు ఇద్దరూ కూడా ప్రజలకు నిబంధన మధ్యవర్తులు
4. దేవుని యొక్క చిత్తాన్ని తెలుసుకోడానికి దావీతు నాతాను మరియు గాదు కొరకు చూడగా, సౌలు సమూయేలు కొరకు చూశాడు

C. 2 సమూయేలు ఈ క్రింది వాటిని నమోదు చేసింది:
1. దావీదుకు దేవుని యొక్క కృప
2. దావీదు యొక్క బలాలు మరియు బలహీనతలు
3. దావీదు పాపమునకు ఆయన మీద దేవుని యొక్క తీర్పు, మరియు ఈ క్రింది వాటి మీద దాని ప్రభావము:
   a. దేశము
   b. ఉరియా యొక్క కుటుంబము
   c. బత్షెబా యొక్క కుమారుడు
   d. దావీదు యొక్క పిల్లలు

D. ఆదికాండములో ప్రారంభించబడిన దేవుని యొక్క పిల్లల చరిత్ర 1 & 2 సమూయేలు గ్రంధాలలో కొనసాగింపబడింది.

## IX. క్లుప్తముగా నిర్వచించతగ్గ పదములు, వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు వచనాలు:

1. 1 సమూయేలు:

a. నారతో చేయబడిన ఏఫోదు, 2:18,28 (NASB & NIV)
b. "నాకు మహా బలము కలిగెను," 2:1, 10 (NASB & NIV)
c. "దాను మొదలుకొని బెయేర్షెబా వరకు," 3:20 (NASB & NIV)
d. "కెరూ బులమధ్య ఆసీనుడైయుండు సైన్యముల కధిపతియగు యెహోవా" 4:4, (NIV, "కెరూబులు మధ్య ఆశీనుడై ఉన్న సర్వశక్తిమంతుడైన యెహోవా")
e. "అందరూ తమ డేరాలకు," 4:10 (NASB & NIV)
f. బంగారపు గడ్డల రూపములు, 6:4 (NIV, "బంగారు గడ్డలు")
g. ఎబెనెజరు, 7:12 (NASB & NIV)
h. "తన చిత్తానుసారమైన మనసుగల ఒకడు," 13:14 (NASB & NIV)
i. "ఇశ్రాయేలీయుల దేశమందంతట కమ్మరవాండ్రు లేకుండచేసియుండిరి" 13:19 (NASB & NIV)
j. "అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము" 15:22 (NASB & NIV)
k. "...యెహోవా పశ్చాత్తాప పడెను" 15:35 (NIV, ...దుఃఖించెను")
l. "యెహోవా యొద్దనుండి దురాత్మయొకటి వచ్చి అతని వెరపింపగా," 16:14 (NIV, "వేధింపగా")
m. "ఉమ్మి తన గడ్డమ మీదికి కారనిచ్చుచుండెను," 21:13 (NASB & NIV)

2. 2 సమూయేలు:

a. యాషాలు గ్రంథము, 1:18 (NASB & NIV)
b. మిల్లో, 5:9 (NIV, "పైకప్పు ఆధారాల నుండి")
c. చీలమండనరములు, 8:4 (NASB & NIV)

B. క్లుప్తముగా గుర్తించడానికి వ్యక్తులు

1. 1 సమూయేలు:

a. హన్నా, 1:1
b. హొఫ్నీ & ఫీనెహాసు, 1:3
c. ఈకాబోదు, 4:21
d. కీషు, 9:1
e. యోనాతాను, 14:1; 19:1
f. మీకాలు, 14:49
g. అబ్నేరు, 14:50
h. గొల్యాతు, 17:4

i. దోయేగు, 21:7

j. అబ్యాతారు, 22:20

k. ఏన్దోరు కర్ణపిశాచము, 28:7 (NIV, "ఏన్దోరు నందు ఉన్న కర్ణపిచాచము")

l. అబీగయీలు, 30:5

2. 2 సమూయేలు:

a. ఇష్బోషెతు, 2G8

b. యోవాబు, 2:13

c. అమ్నోను, 3:2

d. అబ్షాలోము, 3:3

e. అదోనీయా, 3:4

f. మెఫీబోషెతు, 4:4

g. ఉజ్జాయి, 6:3

h. ఊరియా, 11:3

i. తామారు, 13:5

j. సాదోకు, 15:24

k. షిమీ, 16:5

## X. దేశపటము ప్రదేశాలు (సంఖ్యను బట్టి)

A. 1 సమూయేలు:

1. కిర్యత్యారీము, 6:21
2. రామా, 7:17
3. బెయేర్షబా, 8:2
4. యాబేష్గిలాదు, 11:1
5. అదులాము గుహ, 22:1
6. నోబు, 21:1
7. ఏన్గెదీ, 23:29
8. సిక్లగు, 30:1
9. గిల్బోవ పర్వతము, 31:8

B. 2 సమూయేలు:

1. అష్కెలోను, 1:20
2. హెబ్రోను, 2:3

3. యెజ్రెయేలు, 2:9
4. గెజెరు, 5:25
5. దమస్కు, 8:5
6. రబ్బా, 12:27
7. తెకోవ, 14:2
8. యెబూసీయుడైన అరౌన యొక్క నూర్పిడి నేల, 24:16 (యెరూషలేము)


## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు


### A. 1 సమూయేలు:

1. ఎందుకని సౌలు మరియు దావీదు పుట్టుకలను కాక సమూయేలు పుట్టుక మాత్రమే నమోదుచేయబడింది?
2. ఎందుకని దేవుడు ఏలీ మరియు ఆయన కుటుంబాన్ని తృణీకరించాడు?
3. ఎందుకని ఫీనెహాసు మరియు హొఫ్నీ మందసాన్ని యుద్ధములోనికి తీసికొని వెళ్ళారు?
4. ప్రజలు రాజు కొరకు అడిగినప్పుడు సమూయేలు ఎందుకు కోపగించుకొన్నాడు?
5. రాజుగా ఉండడానికి సౌలు ఎందుకు ఒప్పుకొనలేదు?
6. "యెహోవా నుండి దురాత్మ" ను గురించి వివరించుము.
7. ఎందుకు సౌలు దావీదును చంప ప్రయత్నించాడు?
8. ఎందుకని సౌలు ఏన్దోరు కర్ణపిశాచమును దర్శించాడు?
9. సౌలు ఎలా మరణించాడు?

### B. 2 సమూయేలు:

1. ఎందుకని దావీదు ఇష్బోషెతు మరణమును గురించి కోపపడ్డాడు?
2. ఎందుకని దావీతు అబ్నేరు మరణమును గురించి కోపబడ్డాడు?
3. ఎందుకని దావీదు మెఫీబోషెతుకు సహాయము చేశాడు?
4. దేవుని ఎందుకని ఉజ్జయిని చంపాడు?
5. ఎందుకని 7వ. అధ్యాయంలో దేవుడు దావీదుకు ఇచ్చిన వాగ్దానాలు ప్రాముఖ్యమై ఉన్నాయి?
6. ఎలా దావీదు బెయెర్షెబాతో చేసిన పాపము తన కుటుంబాన్ని తగిలింది?
7. సాదోకు మరియు అబ్యాతారుల మధ్య ఉన్న తేడాను వివరించండి?
8. ప్రజలను లెక్కించినందులకు దేవుడు దావీదును ఎందుకు కోపగించుకొన్నాడు?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# 1 & 2 రాజుల గ్రంధాలకు పరిచయం

## I. గ్రంధము యొక్క పేరు

A. 1 & 2 సమూయేలు మరియు 1 & 2 దినవృత్తాంతాల వలె, 1 & 2 రాజులు కూడా ఆదిలో హెబ్రీలో ఒకే గ్రంధముగా ఉండినది. ఇది "*Melakim*" లేక రాజులు గ్రంధముగా పిలువబడింది. నిజానికి దీనికి ఈ పేరు ఎందుక వచ్చిందంటే ఇది యూదా మరియు ఇశ్రాయేలు రాజుల చరిత్రలను కలిగి ఉంది.

B. 1 & 2 సమూయేలు మరియు 1 & 2 దినవృత్తాంతాల వలె, 1 & 2 రాజులు కూడా, LXX ద్వారా మొదట్లో రెండు పుస్తకాలుగా విభజింపబడింది. స్పష్టంగా ఇలా విభజించడానికి కారణం దీని యొక్క నిడివి కారణం. అవి కేవలం ఒక తోలుకాగితానికి సరిపోలేదు, ఎందుకంటే దీన్ని బరువు మరియు ఎక్కువ చర్మము దీనికి ఉండినది. మొదటి హెబ్రీ పాఠ్యము ఈ గ్రంధము యొక్క విభజన క్రీ. శ. 1448 వరకు కనిపించలేదు.

C. ఈ రెండు గ్రంధాల పేర్లకు ఈ క్రింది పేర్లు ఉండినవి:

1. హెబ్రీలో – "రాజులు"
2. LXX నందు – 3 & 4 సాంమ్రాజ్యాలు
3. వల్గేట్ నందు – 3 & 4 రాజులు (1 & 2 సమూయేలులో 1 & 2 సాంమ్రాజ్యాలు మరియు రాజులు ఉన్నాయి)

## II. కననైజేషను

A. ఈ గ్రంధాలు "ప్రవక్తలు" అని పిలువబడే హెబ్రీ గురుశాస్త్రములోని రెండవ విభజనలోని భాగము.

B. ఈ విభాగము రెండు భాగాలుగా విభజింపబడింది:

1. పూర్వపు ప్రవక్తలు, ఇందులో యెహోషువా – రాజులు, రూతు మినహా చేరిక కలిగి ఉన్నాయి
2. తరువాత ప్రవక్తలు, ఇందులో యెషయా – మలాకీ, దానియేలు మరియు విలాపవాక్యాలు మినహా చేరికై ఉన్నాయి

C. హెబ్రీలోని పా.ని. గ్రంధాల పట్టిక హెబ్రీ అనుభూతివాదము చేత ప్రభావితము చేయబడ్డాయి. హెబ్రీ అక్షరమాలలో 22 అక్షరాలు ఉన్నాయి. వివిధ పుస్తకాలను సేకరించి చూస్తే మొత్తము 22 గ్రంధాలు ఉన్నాయి:

1. న్యాయాధిపతులు మరియు రూతు
2. సమూయేలు
3. రాజులు
4. దినవృత్తాంతాలు
5. ఎజ్రా – నెహెమ్యా

6. యిర్మీయా మరియు విలాపవాక్యాలు
7. పండ్రెండు మంది చిన్న ప్రవక్తలు

## III. సాహిత్య ప్రక్రియ

A. ఈ గ్రంథాలు ప్రధానంగా తరచూ ఈ క్రింది వాటి నుండి సూచనలను తీసికొని ఉన్న చారిత్రాత్మక వృత్తాంతాలు:
   1. న్యాయస్థాన దస్తావేజులు
   2. ప్రవక్తలు

B. సమూయేలు, రాజులు మరియు దినవృత్తాంతముల మూడు గ్రంథాలను పోల్చిచూసినట్లైతే, వివిధ రకాల చారిత్రిక వృత్తాంతాలు ఇందులో ఉండడం గమనించవచ్చు:
   1. సమూయేలు ప్రధానంగా వ్యక్తి జీవన చరిత్ర. ఇది ఈ క్రింది ప్రధాన పాత్రల మీద గురి ఉంచింది:
      a. సమూయేలు
      b. సౌలు
      c. దావీదు

   2. రాజులు ప్రధానంగా ఈ క్రింది వాటి యొక్క కూర్పు:
      a. చక్రవర్తి న్యాయస్థాన దస్తావేజులు
         (1) "సొలొమోను కార్యములను గూర్చిన గ్రంథము," 1 రాజులు 11:41
         (2) "యూదారాజులయొక్క వృత్తాంతముల గ్రంథము," 1 రాజులు 14:29; 15:7,23
         (3) "ఇశ్రాయేలు రాజుల యొక్క వృత్తాంతముల గ్రంథము," 1 రాజులు 14:19; 15:31.
      b. ప్రవచనాలకు సంబంధించిన సాధనాలు:
         (1) ఏలియా
         (2) ఎలీషా
         (3) యెషయా (36-39 అధ్యాయాలు)
         (4) దినవృత్తాంతాలలో ప్రవచన మరియు చారిత్రిక దస్తావేజుల కొరకు ఉన్న ఆధారాలన స్పష్టంగా చూడగలము:
            a) 1 దినవృత్తాంతములు 29:29
            b) 2 దినవృత్తాంతములు 9:29
            c) 2 దినవృత్తాంతములు 12:15
            d) 2 దినవృత్తాంతములు 13:22
            e) 2 దినవృత్తాంతములు 26:22
   3. దినవృత్తాంతాల ప్రధానంగా ఈ క్రింది రాజుల యొక్క ప్రత్యేక సిద్ధాంతపరమైన సానుకూల ప్రదర్శనాలు:
      a. ఐక్య ఏకచత్రాధిపత్యము

b. యూదా రాజులు

IV. గ్రంధకర్తృత్వము

A. అనేక పూర్వ ప్రవక్తల గ్రంధాల వలె 1 & 2 రాజులు గ్రంధకర్తృత్వము విషయములో కూడా బైబిలు మౌనం వహించింది.

B. Baba Bathra 15a యిర్మియా తన గ్రంధాన్ని మరియు రాజులు, విలాపవాక్యముల గ్రంధాలను వ్రాశాడు అని చెపుతున్నది:

1. ఇది అలా జరగడానికి వీలుంది, ఎందుకంటే హెబ్రీలో 2 రాజులు 24:18-25:30 వచనాలు యిర్మియా 52కు దగ్గర పోలికలు కలిగి ఉన్నాయి.
2. గ్రంధకర్త యెరూషలేము యొక్క పతనానికి ప్రత్యక్షసాక్షిగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది.

C. నిజానికి చెప్పాలంటే ఈ గ్రంధాలు ఒక గ్రంధకర్త ద్వారా చేయబడినవి కావు, ఇవి కేవలం సంగ్రాహకాలు.

D. సంగ్రాహకుడు అనేక ఆధారాలను కూడా ఉపయోగించుకొని ఉన్నడనే విషయాన్ని కూడా గమనించాలి:

1. మొదటి ఆధారం దేవుని వాక్యము. ఆయన తరుచూ ద్వితీయోపదేశకాండము మరియు కొన్న ప్రవక్తల ఉదాహరణలను లేక సూచనలను ఉపయోగించాడు.
2. అనేక వ్రాతపూర్వక ఆధారాలు ఉపయోగింపబడినట్లు ప్రత్యేకంగా పేర్లతో చెప్పబడ్డాయి:
   a. "సొలొమోను కార్యములను గూర్చిన గ్రంథము," 1 రాజులు 11:41
   b. "యూదారాజులయొక్క వృత్తాంతముల గ్రంథము," 1 రాజులు 14:29; 15:7,23
   c. "ఇశ్రాయేలు రాజుల యొక్క వృత్తాంతముల గ్రంధము," 1 రాజులు 14:19; 15:31.
   d. ఇక్కడ 1 దిన. 29:29 యొక్క ప్రవక్తల వ్రాతపూర్వక వృత్తాంతాలు కూడా ప్రస్తావించబడింది: సమూయేలు, నాతాను మరియు గాదు. ఇది నోటి పరంపరలు వ్రాతపూర్వకంగా వ్రాయబడ్డీయని తెలియజేస్తున్నది.

E. ఇక్కడ 1 & రాజులలలో కొన్ని సంపాదకీయ చేర్పులు ఉన్నాయి లేక సంగ్రాహకుడు "ఈ దినము" అనే వచనాన్ని తన ఆధారాలను బట్టి సూచించాడు:

1. 1 రాజులు 8:8
2. 1 రాజులు 9:21
3. 1 రాజులు 12:19
4. 2 రాజులు 8:22

V. కాలము

A. గ్రంథములోని సంఘటనలు ఈ క్రింది కాలాన్ని పూరిస్తున్నది:

1. దావీదు మరణము నుండి సొలొమోను పరిపాలన ప్రారంభము వరకు:

    a. Bright - క్రీ. పూ. 961

    b. Harrison - క్రీ. పూ. 971/970

    c. Young - క్రీ. పూ. 973

    d. NIV - క్రీ. పూ. 970

2. దుష్ట బబులోను రాజైన మెరోదకు పరిపాలన వరకు, క్రీ.పూ. 562-560, ఈయన ఎవీల్మెరోదకు అని కూడా పిలువబడ్డాడు (Bright)

3. అయితే 2 రాజుల గ్రంథము క్రీ. పూ. 539 లో బబులోను పట్టణాన్ని ఎవరి సైన్యము నాశనము చేసిందో ఆ మాదో-పర్షియా రాజు కోరేషు "మహాచక్రవర్తి" ని ప్రస్తావించలేదు.

B. గ్రంథము బబులోనీయుల నిర్గమము కాలములో గాని లేక ముగింపబడిన వెంటనే గాని వ్రాయబడి లేక సంగ్రహించబడి ఉంటుంది.

C. రాజుల యొక్క పరిపాలనకాలాల నిడివి సంవత్సరాలు అన్ని ఒకటి చేస్తే ఈ గ్రంథము యొక్క కాలమునకు మించి ఉన్నాయి. దీనికి అనేక ప్రతిపాదిత పరిష్కారాలు ఉన్నాయి:

1. సహ పరిపాలకుల యొక్క పాలనలను లెక్కలోనికి తీసికొనలేదు.

2. ఇక్కడ రెండు కాలండర్లు ఉపయోగింపబడ్డాయి:

    a. ఆకురాలు కాలములోని ప్రారంభమైన పవిత్ర కాలండరు

    b. వసంత కాలములో ప్రారంభమైన మతసంబంధిత కాలండరు.

3. రాజులు మరియు వృత్తాంతాల యొక్క సంఖ్యలను పోల్చిచూసినప్పుడు, కొన్ని వ్రాత తప్పులు జరిగినట్లు స్పష్టమవుతున్నది.

## VI. చారిత్రిక పరిస్థితిని నిర్ధారించడానికి ఉన్న ఆధారాలు

A. పురావస్తుశాస్త్ర ఆధారాలు:

1. Moabite Stone గా కూడా తెలియబడిన The Mesha Stele మోయాబు రాజైన మేషా రాజైన ఒమ్రీ తరువాత ఇశ్రాయేలీయుల మీద చేసిన తిరుగుబాటును నమోదు చేసింది (క్రీ. పూ. 876-869, Bright; క్రీ. పూ. 874/3, Harrison [చూ. 2 రాజులు 3:4]).

2. The Black Obelisk యొక్క అష్షూరు రాజు, షల్మనేసెరు III (క్రీ. పూ. 859-824, Bright & Harrison):

    a. క్రీ. పూ. 853 లో Qarqar యుద్ధము Orontes నది ఒడ్డున జరిగింది. Black Obelisk యొక్క షల్మనేసెరు III ఇశ్రాయేలీయుడైన ఆహాబును ఎన్నుకొని, ఆయనకు బలమైన మిలటరీ శక్తులను (సిరియాతో పాటు, చూ. 1 రాజులు 22:1) ఆయనకు ఆపాదించినట్లు సమాచారముంది. పా. ని. ఈ యుద్ధము వ్రాయబడలేదు.

b. ఇది తరువాత వచ్చని ఇశ్రాయేలీయుల రాజు, యెహూ (క్రీ. పూ. 842-815, Bright [చూ. 2 రాజులు 9-10]), అష్షూరుతో పొత్తు కలిపి మరియు కప్పము చెల్లించేవాడని తెలియజేస్తున్నది. ఇది కూడా పా. ని. లో వ్రాయబడలేదు.

3. యెరోబాము II కాలములోని యెరోబాము పేరుగల ఒక పచ్చరాయి ముద్ర మెగిద్దోలో కనుగొనబడింది (క్రీ. పూ. 786-746, Bright; 782-క్రీ. పూ. 753, Harrison).

4. The Khorsabad Annals సర్గోను II (క్రీ. పూ. 722-705) కు సమరియా యొక్క పరిపాలన మరియు పతనమును గురించి వివరించింది (చూ. 2 రాజులు 17).

5. హిజ్కియా పరిపాలన కాలములో క్రీ. పూ. 701 లోని యెరూషలేము యొక్క ముట్టిడి యొక్క సెన్హేరేబు యొక్క వృత్తాంతము (క్రీ. పూ. 715-687, Bright [చూ. 2 రాజులు 18:13-19:37, యెషయా 36-39]).

6. ఈ ఆధార పూరిత కాలాలను (అష్షూరీయుల దస్తావేజులు మరియు పా.ని) ఉపయోగించడాన్ని బట్టి రాజుల గ్రంధాలలోని సంఘటనల కాలాలను నిర్ధారించుకొనగలము: (1) Qarqar యుద్ధము (ఇశ్రాయేలీయులు మరియు సిరిగాకు విరోధంగా షల్మనేసెరు III) క్రీ. పూ. 853, మరియు (2) సూర్యగ్రహణము (అష్షూరీయుల Eponym పట్టిక Ishdi-Sagale క్రీ. పూ. 763); (3) యెహూ షల్మనేసెరుకు III కప్పము చెల్లించడం (క్రీ. పూ. 841).

B. మెసొపొటమియా యొక్క శక్తుల మీద ఒక క్లుప్త చారిత్రిక సర్వే (ప్రధానంగా John Bright యొక్క *A History of Israel*, పే. 462సగం. యొక్క కాలాలను ఆధారం చేసికొని):

1. అష్షూరీయుల సాంమ్రాజ్యము (ఆది. 10:11):

a. సమరియా/బబులోనీయుల సాంమ్రాజ్యాల మత మరియు సాంప్రదాయాల ప్రభావము ఎక్కువుగా ఉండినది.

b. పాలకుల ప్రయోగాత్మక జాబితో మరియు వారి రమారమి కాలాలు:

(1) 1354 -1318 Asshur-Uballit I:

a) Carchemish యొక్క హిత్తీయ పట్టణ స్వాధీనము

b) హిత్తీయుల ప్రభావాన్ని తొలిగించి, అష్షూరీయులు అభివృద్ధిచెందడానికి సమ్మతి

(2) 1297-1266 Adad-Nirari I (బలమైన రాజు)

(3) 1265-1235 షల్మనేసెరు I (బలమైన రాజు)

(4) 1234-1197 Tukulti-Ninurta I

- దక్షణదిశగా బబులోనీయుల మొదటి ఆక్రమణ

(5) 1118-1078 తిగ్లేతు-పిలేసెరు I

- మెసొపొటమియాలో అష్షూరు ప్రధానబలంగా మారింది

(6) 1012- 972 Ashur-Rabi II

(7) 972- 967 Ashur-Resh-Isui II

(8) 966- 934 తిగ్లాతు-ఫిలేసెరు II

(9) 934- 912 Ashur-Dan II

(10) 912- 890 Adad-Nirari II

(11) 890- 884 Tukulti-Ninurta II

(12) 883- 859 Asshur-Nasir-Apal II

(13) 859- 824 షల్మనేసెరు III

853 లోని Qarqar యుద్ధము

(14) 824-811 Shamashi-Adad V

(15) 811-783 Adad-Nirari III

(16) 781-772 షల్మనేసెరు IV

(17) 772-754 Ashur-Dan III

(18) 754-745 Ashur-Nirari V

(19) 745-727 తిగ్లాతు-పిలేసెరు III:

a) తన బబులోనీయుల సింహాసన పేరుతో పిలువబడ్డాడు, 2 రాజులు 15:19 లోని పూలు

b) అధిక శక్తిమంతుడైన రాజు

c) జయించిన ప్రజలను దేశము నుండి పంపివేసే పద్ధతిని ప్రారంభించాడు

d) క్రీ. పూ. 735 లో "Syro-Ephramatic League" అనే ఒక స్థాపనము ఉండేది, ఇది యొర్దాను సరిహద్దు దేశాల యుఫ్రాటీసు యొక్క జలపాతాల నుండి ఐగుప్తు వరకు ఉండే లభ్యమయ్యే సైనిక శక్తులను ఏకం చేయడానికి ఇది ఒక ప్రయత్నము, దీనికి కారణం పైకి లేస్తున్న అష్షూరు సైనిక బలాన్ని బలహీన పరచడమే. యూదా రాజైన ఆహాజు యెషయా సలహా మేరకు ఇందులో కలవడానికి విముఖత చూపాడు (చూ. 2 రాజులు 16; యెషయా 7-12).

e) 732లో తిగ్లాతు-ఫిలేసెరు III సిరియా మరియు ఇశ్రాయేలుల మీద దాడి చేసి జయించి, ఇశ్రాయేలు సింహాసనము మీద సామంత రాజు, హోషియాను నియమించాడు (732-722). ఉత్తర రాజ్యం నుండి వేలాది యూదులు మిద్యానుకు బహిష్కరించబడ్డారు (చూ. 2 రాజులు 15).

(20) 727-722 షల్మనేసెరు V

a) హోషియా ఐగుప్తుతో ఒప్పందం చేసికొని అష్షూరుపై దాడిచేశాడు (చూ. 2 రాజులు 17)

b) క్రీ. పూ. 724 లో సమరియాను ముట్టడి చేశాడు.

(21) 722-705 సర్గోను II:

a) షల్మనేసెరు V ముట్టిడి తరువాత మూడేండ్లకు తన వారసుడు సర్గోను II ఇశ్రాయేలు ముఖ్యపట్టణమైన సమరియాను జయించాడు. దాదాపు 27,000 మందికి పైగా మిద్యానుకు పంపబడ్డారు.

b) హిత్తీయుల సాంమ్రాజ్యము కూడా జయింపబడింది.

c) 714-711 లో మరొక యొర్దాను సరిహద్దు దేశాలు మరియు ఐగుప్తు మేళనము జరిగి, అష్షూరుకు విరోధంగా తిరుగుబాటు జరిగింది. ఈ సమ్మేళము “"the Ashdad Rebellion."గా పిలువబడింది. చివరికి యూదా యొక్క హిజ్కియా కూడా ఇందులో వాస్తవానికి కలిసాడు. అష్షూరు అనేక పాలస్తీనా పట్టణాల మీద దాడి చేసి నాశనము చేసింది.

(22) 705- 681 సన్హేరీబు:

a) 705లో యొర్దాను తీర దేశాలు మరియు ఐగుప్తు సంధిచేసికొని తన తండ్రి సర్గోను II తరువాత తిరుగుబాటు చేశాయి. ఈ తరుగుబాటుకు హిజ్కియా పూర్తి మద్దతు ఇచ్చాడు. 701 లో సన్హేరీబు

దాడికి గురైయ్యాడు. తిరుగుబాటు అణచివేయబడింది కాని దేవుని కార్యాన్ని బట్టి యెరూషలేము తప్పించబడింది (చూ. యెషయా 36:39 మరియు 2 రాజులు 18-19).

b) ఆలాము మరియు బబులోనులో సన్హేరీబు కూడా తిరుగుబాట్లను అణచివేశాడు.

(23) 681- 669 ఎస్సార్హదోన్:

a) ఐగుప్తు మీద దాడిచేసి, జయించిన మొదటి అష్షూరీయుల రాజు

b) ఆయన బబులోను మీద ఎంతో జాలికలిగి, దాని ముఖ్యపట్టణాన్ని మళ్ళీ కట్టించాడు.

(24) 669- 663 అష్షూర్బానిపాల్:

a) ఆయన ఎజ్రా 4:10లో ఆస్నప్పరు అని కూడా పిలువబడ్డాడు

b) ఆయన సహోదరుడు షామేష్-షమ్-ఉకిన్ బబులోను రాజుగా నియపించబడ్డాడు. ఈయన అష్షూరు మరియు బబులోను మధ్య చాలాకాలము సమాధానాన్ని ఉంచాడు కాని దాని క్రింద సాగిన స్వతంత్ర్యత తన సహోదరుని ద్వారా 652లో పెల్లుబికి బయటికి వచ్చింది.

c) తెబేసు యొక్క పతనము, క్రీ. పూ. 663

d) ఏలాము ఓటమి, క్రీ. పూ. 653, 645

(25) 633-629 అష్షూర్-ఎటిల్-ల్లాని.

(26) 629- 612 సిన్-షార్-ఇష్కున్.

(27) 612- 609 అష్షూర్-ఉబాలిత్ II:

- క్రీ. పూ. 614 లో అష్షూరు మరియ క్రీ. పూ. 612 లోనెనెవే పతనమైన తరువాత హారానులో బహిష్కృతుడై ఉన్న రాజు సింహాసనమును అధిష్టించుట

2. క్రొత్త బబులోను యొక్క సామ్రాజ్యము:

a. 703- ? మెరోదొక్-బాలాదన్:

- అష్షూరు శాసనాలకు విరోధంగా అనేక తిరుగుబాట్లను ప్రారంభించాడు.

b. 652 షమాష్-షమ్-ఉకిన్:

(1) ఎస్సార్హదాన్ యొక్క కుమారుడు మరియు అష్షూర్బనిపాల్ యొక్క సహోదరుడు.

(2) ఆయన అష్షూరుకు విరోధంగా తిరుగుబాటును లేవనెత్తాడు గాని ఓడిపోయాడు.

c. 626- 605 నబోపొలాసర్:

(1) క్రొత్త బబులోనీయుల సామ్రాజ్యానికి ఈయనే మొదటి చక్రవర్తి.

(2) ఈయన అష్షూరును దక్షణ దిశగా దాడి చేయగా, మిద్యాను యొక్క సైయాక్సరస్ ఈశాన్యదిశనుండి దాడి చేశాడు.

(3) 614 లో అష్షూరీయుల పాత ముఖ్య పట్టణము పతనముకాగా, 612 లో బలమైన క్రొత్త ముఖ్యపట్టణము నెనెవే పతనమైంది

(4) మిగిలిన శేష అష్షూరు సైన్యము హారానుకు తిరోగమనం. ఒక రాజును కూడా స్థాపించుకొన్నారు.

(5) 608లో ఫరో నెకో II (చూ. 2 రాజులు 23-29) మిగిలి శేషంగా ఉన్న అష్షూరు సైన్యానికి సహాయం చేయడానికి కావాతుగా వెళ్ళాడు ఎందుకంటే పెరుగుతున్న బబులోను బలానికి విరోధంగా ఒక తటస్థ ప్రాంతం నిర్మించుకొనే ఉద్దేశంతో యోషీయా, దైవభక్తిగల యూదా రాజు (చూ. 2 రాజులు 23), పాలస్తీనా ద్వారా ఐగుప్తు సైన్యము వెళ్ళడానికి అభ్యంతరపరచాడు. అక్కడ ఒక మెగిదోలో ఒక చిన్న దొమ్మిలాంటి పోరాటం జరిగింది.

యోషీయాకు దెబ్బతగిలి, మరిణించాడు (2 రాజులు 23:29-30). ఆయన కుమారుడు, యెహోహాజు రాజు అయ్యాడు. ఫరో నెకో II హారానులో అష్షూరు బలగాల నాశనాన్ని ఆపడానికి అక్కడకు ఆలస్యంగా వచ్చాడు. ఆయన పట్టాభిషక్తుడైన నెబుకద్నెజరు II ఆదేశము మేరకు బబులోనీయుల బలగాలను నిర్వహిస్తూ ఉండినాడు. అలాగే ఆయర 605లో యూఫ్రటీసు మీద ఉన్న కార్చేమిష్ లో ఘోరంగా ఓడింపబడ్డాడు.

ఆయన ఐగుప్తుకు తిరిగి వెళ్ళుతున్నప్పుడు యెరూషలేములో ఆగి పట్టణాన్ని కొల్లగొట్టికొని వెళ్ళాడు. ఆయన యెహోహాజును కేవలం మూడు నెలల తరువాత మార్చి, బహిష్కరించాడు. ఆయన యోషీయా మరొక కుమారుడు, యెహూయాకీను సింహాసనమెక్కించాడు (చూ. 2 రాజులు 23:31-35).

(6) నెబుకద్నెజరు II ఐగుప్తీయుల సైన్యాన్ని దక్షణాన పాలస్తీన వరకు తరిమాడు అయితే ఆయన తన తండ్రి మారణ వార్త విని, బబులోనుకు తిరిగి వెళ్ళాడు.

ఆ తరువాత అదే సంవత్సరము ఆయన పాలస్తీనాకు తిరిగి వచ్చాడు. ఆయన యెహూయాకీనును యూదా సింహాసము కూర్చోండబెట్టాడు కాని అనేకమంది నాయకులైన పౌరులను మరియు అనేకమంది రాజకుటుంబ సభ్యులను బహిష్కరించాడు. దానియేలు మరియు తన స్నేహితులు ఈ బహిష్కరణలోని భాగమే.

d. 605-562 నెబుకద్నెజరు II:

(1) 597-538 లో బబులోను పూర్తిగా పాలస్తీన ఆధీనంలో ఉండినది.

(2) 597లో యెహూయాకీను యొక్క ఐగుప్తు పొత్తు వలన యెరూషలేము నుండి మరో దేశబహిష్కరణ జరిగింది (2 రాజులు 24). నెబుకద్నెజరు II యొక్క రాకడకు ముందే ఆయన మరణించాడు. ఆయన కుమారుడు యెహూయాకీను, తాను బబులోనుకు బహిష్కారణ అయ్యేంతవరకు మూడు నెలలు మాత్రమే రాజుగా ఉండినాడు. యెహెజ్కేలుతో పాటు పదివేలమంది పౌరులు Canal Kebar చేత బబులోనుకు సమీపములో పునర్నివాసులైనారు.

(3) 586లో, ఐగుప్తుతో ఎత్తిపోతల కొనసాగింపు తరువాత, యెరూషలేము పట్టణము పూర్తిగా నాశనం చేయబడింది (2 రాజులు 25) అలాగే ఒక సామాన్యప్రజల సామూహిక బహిష్కరణ కూడా జరిగింది. యెహూకీను స్థానంలో వచ్చిన జెదేకియా బహిష్కరించబడి, గెదల్యాను గవర్నరుగా నియమించబడ్డాడు.

(4) గెదల్యాను యూదావారి విద్రోహ సైనికబలగాలచేత చంపబడ్డాడు. ఈ బలగాలు ఐగుప్తుకు పారిపోయి, యిర్మియాను తమతో రమ్మని బలవంతము చేశారు. నెబుకద్నెజరు నాల్గవసారి దండెత్తి (605, 596, 586, 582) మిగిలి, కనబడిన ప్రతి యూదుని బహిష్కరించాడు.

e. 562-560 ఎవిల్-మెరోదాక్, ఇంకా ఎవీల్మెరోదకు అని కూడా పిలువబడ్డాడు

– ఆయన యెహూకీను చెరశాల నుండి విడుదల చేశాడు కాని అయితే అయన బబులోనులోనే ఉండిపోవలసి వచ్చింది (చూ. 2 రాజులు 25:27-30; యిర్మియా 52:31).

f. 560-556 నెరిగ్లిసార్.

– ఈయన యెరూషలేమును ధ్వంశం చేసిన నెబుకద్నెజరు యొక్క సైన్యాధిపతి

g. 556- లబాస్కి-మార్డూ

– ఈయన Neriglissa యొక్క కుమారుడు కాని కేవలం తొమ్మిది నెలలలోనే హత్యచేయబడ్డాడు

h. 556-539నబోనిదస్:

(1) నబోనిదస్ ఒక రాజకుటుంబానికి సంబంధించిన వాడు కాడు కాబట్టి ఈయన నెబుకద్నెజరు II యొక్క కుమార్తెను వివాహమాడాడు.

(2) అతని కాలంలో ఎక్కవ భాగం తేమా లోని చంద్ర దేవుడు Sin నకు దేవాలయము కట్టించడానికే ఖర్చుచేశాడు. ఆయన ఈ దేవత యొక్క ప్రధాన యాజకురాలు యొక్క కుమారుడు. ఇదే ఆయనను బబులోను ప్రధాన దేవుడు, మార్డక్ యొక్క యాజకులకు శత్రువుగా చేసింది.

(3) ఎక్కువకాలం ఆయన తిరుగుబాట్లను అణచివేయడానికి మరియు రాజ్యాన్ని సుస్థిరంచేయడానికే ఖర్చుచేశాడు

(4) ఆయన తేమాకు కదలి వెళ్ళి, ముఖ్యపట్టణము బబులోనులో తన కుమారుడు బెల్షాజరుకు రాజ్యభారాన్ని అప్పజెప్పాడు (చూ.దాని. 5)

i. ? – బెల్షెజరు (సహ-పరిపాలకుడు)

- బబులోను పట్టణము గుటియమ్ యొక్క గిబ్రియాస్ ఆధ్వర్యంలో మెదో-పర్షియా సైన్యానానికి అతి సుళువుగా చేజిక్కింది. ఆయన యూఫ్రటీసు జలాలను దారి మార్చి, పట్టణాన్ని నిరభ్యంతరముగా చేజిక్కించుకొన్నాడు. పట్టణము యొక్క యాజకులు మరియు ప్రజలు పర్షియన్లను మర్దూకు యొక్క విమోచకులు మరియు పునరుద్ధారకుల వలె భావించారు. గోబ్రియాస్ కోరెషు II చేత బబులోను యొక్క గవర్నరుగా నియమించబడ్డాడు. లేక దాని. 5:31 మరియు 6:1 లోని ''దర్యావేషు'' ఈ గోబ్రియాస్ కావచ్చు. దర్యావేషు అనగా ''రాజసంబంధికుడు'' అని అర్థము.

3. మిద్యా-పర్షియా సామ్రాజ్యము: కోరెషు II ఉదయించిన తీరు యొక్క అవలోకనము (యెషయా 44:28; 45:1-7):

a. 625-585 సైయాక్సరస్ మెదియాకు రాజుగా ఉండినాడు, బబులోనును ఓడించడానికి అష్షూరుకు సహాయం చేసింది ఈయనే.

b. 585-550 అష్టియాజస్ మెదియాకు రాజుగా ఉండినాడు. కోరషు మాన్దేనా చేత ఆయన మనుమడు.

c. 550-530 అన్షామ్ యొక్క కోరషు II తిరుగుబాటు చేసిన సామంతరాజు.

(1) నబానిదస్, బబులోనీయుల రాజు, కోరషుకు మద్దతునిచ్చాడు.

(2) కోరేషు II అష్టియాజస్ ను సింహాసనమును దింపాడు

(3) నిబోనిదస్, బాలాన్ని పుంజుకోవడం కొరకు ఈ క్రిందివారితో పొత్తు పెట్టుకొన్నాడు:

a) ఐగుప్తు

b) క్రొయెసస్, లిదియా యొక్క రాజు (చిన్న ఆసియా).

(4) 547-కోరేషు II సార్దీసు మీద దండెత్తాడు (లిదియా ముఖ్యపట్టణము)

(5) 539- నవంబరు 2, గుటియమ్ యొక్క గోబ్రియాస్, కోరేషు సైన్యముతో కలిసి, నిరభ్యంతరంగా బబులోనును చేపట్టాడు. గోబ్రియాస్ బబులోనుకు గవర్నరు అయ్యాడు.

(6) 539- అక్టోబరులో, కోరేషు II "చక్రవర్తి" వ్యక్తిగతంగా ఒక విమోచకుడుగా ప్రవేశించాడు. జాతి సమూహాల పట్ల తన దయగత విధానం ఒక జాతి పద్ధతిగా ఉండిన బహిష్కరణను తల్లక్రిందుల చేసింది.

(7) 538- యూదులు మరియు ఇతరులు తిరిగి స్వస్థాలానికి రావడానికి అనుమతింపబడ్డారు మరియు వారి సొంత దేవాలయాలను మళ్ళీ కట్టుకొన్నారు.

(8) 530-కోరేషు కుమారుడు, కాంబిసస్ II, ఆయన వారసుడైయ్యాడు.

d. 530-522 కాంబిసస్ II యొక్క పరిపాలన.

(1) ఐగుప్తీయుల సామ్రాజ్యము 525 లో మెదో-పర్షియనుల సామ్రాజ్యానికి కలపబడింది.

(2) ఆయనకు బహుకొద్దికాల పరిపాలన ఉండినది:

a) కొంతమంది ఆయన ఆత్మహత్య చేసికొన్నాడు అంటారు
b) Heroditus ఆయన గుర్రాన్ని అధిరోహించే సమయంలో తన ఖడ్గముతో తెగిందని, దాని క్రిమిదోషంచేత మరణించాడని అంటున్నాడు.

(3) pseudo-smerdis – 522 యొక్క స్వల్పకాలికి పరిపాలన

e. 522-486 డేరియస్ I (Hystapis) పరిపాలించడానికి ప్రారంభించాడు
(1) ఈయన రాజవంశస్థుడు కాడు, కానీ ఒక సైనికాధికారి.
(2) ఈయన పర్షియా సామ్రాజ్యాన్ని సత్రాప్స్ కొరకు ఉండిన కోరేషు యొక్క ప్రణాళికలను ఉపయోగించి నిర్వహించాడు (చూ. ఎజ్రా 1-6; హగ్గయి; జెకర్యా).
(3) ఈయన లిదియా వలె నాణ్యములను ముద్రించాడు

f. 486-465 జెర్క్సెస్ I యొక్క పరిపాలన:
(1) ఐగుప్తీయుల తిరుగుబాటును అణచివేశాడు
(2) గ్రీసును ముట్టడించి పర్షియా కలను నెరవేర్చాలనుకొన్నాడు అయితే 480లో థెర్మోపోలీతో మరియు 479 లో సలామిస్ యుద్ధాలలో ఓడింపబడ్డాడు.
(3) బైబిలులో ఆహాషురస్ అని పిలువబడిన ఎస్తేరు యొక్క భర్త 465లో హత్యచేయబడెను.

g. 465-424 అర్తహషస్త I పరిపాలించెను (చూ. ఎజ్రా 7-10; నెహెమ్యా; మలాకీ):
(1) గ్రీకులు పోలోపయుసియను పౌర యుద్ధాలు ఎదుర్కొనేవరకు ముందుకు సాగారు.
(2) గ్రీసు విభజింపబడింది (అతేనియన్లు – పోలోపనీసియనులు).
(3) దాదాపు 20 సంవత్సరములు గ్రీకు పౌరయుద్ధాలు కొనసాగాయి.
(4) ఈ కాలములో యూదా సమాజము బలం పుంజుకొంది.
(5) హసస్త II మరియు సెకిదియోనసుల క్లుప్త పరిపాలన – 423

h. 423-404 దర్యేషు II పరిపాలించెను.
i. 404-358 హర్తహషస్త II పరిపాలించెను
j. 358-338 హర్తహషస్త III పరిపాలించెను.
k. 338-336 ఆర్సెస్ పరిపాలించెను
l. 336-331 దర్యేషు III (కండోమనసు) పరిపాలించెను.

4. ఐగుప్తు యొక్క అవలోకనము:
a. హిక్సోసస్ (కాపరుల రాజులు – సెమెటికు పరిపాలకులు)- క్రీ. పూ. 1720/10-1550
b. 18వ. రాజవంశము (క్రీ. పూ. 1570-1310)
(1) 1570-1546 ఆమోసిస్
a) తెబిసును ముఖ్యపట్టణము చేశాడు
b) దక్షణ కనానును ఆక్రమించాడు
(2) 1546-1525 అమోనిఫిస్ I (అమెన్హోటెప్ I).
(3) 1525-1494 తుత్మోసిస్ I

(4) 1494 – 1490 తుత్మోసిస్ II - తుత్మోసిస్ I కుమార్తె, హాట్షెప్సుట్ ను వివాహం చేసికొన్నాడు

(5) 1490 - 1435 తుత్మోసిస్ III (హాట్షెప్సుట్ యొక్క మేనల్లుడు)

(6) 1435-1414 అమోనిఫిస్ II (అమెన్హోటెప్ II)

(7) 1414-1406 తుత్మోసిస్ IV

(8) 1406-1370 అమోనిఫిస్ III (అమెన్హోటెప్ II)

(9) 1370-1353 అమోనిఫిస్ IV (అకేనాటెన్)

a) సూర్యును పూజించాడు, అటెన్

b) ఉన్నత దేవుని పూజించే విధానాన్ని నిర్మించాడు (ఏకదేవతారధన)

c) ఈ కాలములోని టెల్-ఎల్-అమర్నా ఉత్తరాలు ఉండినవి

(10) ? స్మెన్కారే

(11) ? తుతాన్కమన్

(12) ? అయి

(13) 1340-1310 హరేమ్హాబ్

c. 19వ. రాజవంశము (క్రీ.పూ. 1310-1200)

(1) ? రమేసేస్ I

(2) 1309-1290 సేతి I

(3) 1290-1224 రమేసేస్ (రమేసెస్ II)

a) చాలా వరకు నిర్గమములోని ఫరో వలె పురావస్తుశాస్త్ర ఆధారాల నుండి

b) హబారు బానిసల ద్వారా (సెమిటిస్ లేక హెబ్రీ బానిసలు కావచ్చు) అవారిసు, పితోము మరియు రమేసేస్ పట్టణాలను కట్టాడు

(4) 1224-1216 మర్నిప్తా (మరేన్పా)

(5) ? అమేన్మెసస్

(6) ? సేతి II

(7) ? సిప్తా

(8) ? టవోస్రెట్

d. 20వ. రాజవంశము (క్రీ. పూ. 1180-1065):

(1) 1175-1144 రమేసస్ III

(2) 1144-1065 రమేసస్ VI –XI

e. 21వ. రాజవంశము (క్రీ. పూ. 1065-935):

(1) ? స్మెన్డెస్

(2) ? హెరిహోర్

f. 22వ. రాజవంశము (క్రీ.పూ. 935-725 – లిబ్యాన్):

(1) 935-914 షిషాక్ (షూసెన్క్ I లేక షెషాంగ్ I)

a) సొలేమోను మరణము వరకు యెరోబాము I ను కాపాడాడు

b) దాదాపు 925 ప్రాంతంలో పాలస్తీనాను జయించాడు (చూ. 1 రాజులు 14:25; 2 దిన. 12)

(2) 914-874 ఒసోర్కొన్ I

(3) ? ఒసోర్కొన్ II

(4) ? షోష్నెక్ II

g. 23వ. రాజవంశము (క్రీ. పూ. 759-715 – లిబ్యాన్)

h. 24వ. రాజవంశము (క్రీ. పూ. 725-709)

i. 25వ. రాజవంశము (క్రీ. పూ. 716/15-663 – ఇథియోపీయుడు/నుబీయనుడు):

(1) 710/09-685/84షెబాకో (షబాకు)

(2) 696/95-685/84 షెబ్టెకో (షెబిట్కూ)

(3) 690/89, 685/84 -664 తిర్హాకా (తహర్కా)

(4) ? తంతామన్

j. 26వ. రాజవంశము (క్రీ. పూ. 663-525 – సైటిక్):

(1) 663-609 సమెంటకస్ I (సమ్టిక్)

(2) 609-593 నెకో II (నెఖో)

(3) 593-588 సమెంటికస్ II (సమ్టిక్)

(4) 588-569 అప్రీస్ (హోఫ్రా)

(5) 569-525 అమాసిస్

(6) ? సెమింటికస్ III (సమ్టిక్)

k. 27వ. రాజవంశము (క్రీ. పూ. 525-401 – పెర్షియను):

(1) 530-522 కాంబిసస్ II (కోరేషు II యొక్క కుమారుడు)

(2) 522-486 దర్వేషు I

(3) 486-465 జెర్జెస్ I

(4) 465-424 హర్తహషస్త I

(5) 423^404 దర్వేషు II

*వివిధ వంశక్రామాల కొరకు Zondervan's Pictorial Bible Encyclopedia (జోన్డర్వాన్ యొక్క పిక్టోరియల్ బైబిల్ ఎన్సైక్లోపీడియా), వా. 2 పే. 231.

5. గ్రీసు యొక్క అవలోకనము:

a. 359-336 మెసెదోను యొక్కర ఫిలిప్పు II

(1) గ్రీసును నిర్మించాడు.

(2) 336లో హత్యచేయబడ్డాడు.

b. 336-323 అలెగ్జాండరు II "చక్రవర్తి" (ఫిలిప్పు యొక్క కుమారుడు):

(1) ఇసూస్ యుద్ధములో పర్షియా రాజు, దర్వేషు II తరిమికొట్టబడ్డాడు.

(2) 33/34 సంవత్సరముల వయస్సులో జ్వరముతో 323లో మరణించాడు.

(3) ఆయన మరణంతో ఆయన సైనికాధికారులు సామ్రాజ్యాన్ని పంచుకొన్నారు:

a) కాసెండర్ – మాసిదోనియా మరియు గ్రీసు

b) లిసిమకస్ – త్రాస్

c) సెలికస్ I – సిరియా మరియు పాలస్తీన

d) టొలేమీ – ఐగుప్తు మరియు పాలస్తీన

e) ఆంటిగోనస్ – చిన్న ఆసియా (ఆయన ఎంతో కాలము లేడు)

c. పాలస్తీనాను అధుపులో ఉంచుకోడానికి సెలిసిడ్స్ వర్సెస్ ప్టోలిమిస్

(1) సిరియా (సెలిసిడ్ పరిపాలకులు):

| | |
|---|---|
| a) 312-280 | సెలికస్ I |
| b) 280-261 | అంథియోకస్ I సోస్టర్ |
| c) 261-246 | అంథియోకస్ II తియోస్ |
| d) 246-226 | సెలికస్ II కలినకస్ |
| e) 226-223 | సెలికస్ III సెరానస్ |
| f) 223-187 | అంథియోకస్ III చక్రవర్తి |
| g) 187-175 | సెలికస్ IV ఫిలోపటర్ |
| h) 175-163 | అంథియోకస్ IV ఎపిఫేనస్ |
| i) 163-162 | అంథియోకస్ V |
| j) 162-150 | దెమెత్రియస్ I |

(2) ఐగుప్తీయ (టొలేమాయిక్) పరిపాలకులు:

| | |
|---|---|
| a) 327-285 | టొలేమీ I సోటర్ |
| b) 285-246 | టొలేమీ II ఫిలదెల్ఫస్ |
| c) 246-221 | టొలేమీ III ఎవెగేటస్ |
| d) 221-203 | టొలేమీ IV ఫిలోపటర్ |
| e) 203-181 | టొలేమీ V ఎఫిఫేనస్ |
| f) 181-146 | టొలేమీ VI ఫిలోమెటార్ |

(3) క్లుప్త అవలోకనము:

a) 301 – టొలేమీ పరిపాలన క్రింద పాలస్తీన సంవత్సరాల కొద్దీ పరిపాలింపబడింది

b) 175-163 అంథికస్ IV ఎఫిపేనస్, 8వ. సెలేసిడ్ పరిపాలకుడు, హెలెనైస్ యూదులను బలవంతముతో కోరుకొన్నాడు, అవసరమైతే:

   i. వ్యాయామశాల కట్టించాడు.

   ii. దేవాలయములో జియస్ ఒలింపస్ యొక్క అన్య పీఠాన్ని కట్టించాడు

c) 168 - డిసెంబరు 13 – అంయోకసు IV ఎఫిపనేసు ద్వారా యెరూషలేము బలిపీఠము మీద పందిని సంహరించుట. కొంతమంది దీనిని దానియేలు 8 లోని “దిక్కుమాలిన స్థితి యొక్క హేయత”గా పరిగణించారు.

d) 167 - మోదిను లోని యాజకుడైన మత్తతియాసు, మరియు ఆయన కుమారులు తిరుగబాటు చేశారు. తన కుమారులు యూదా మెక్కబియాసు “సమ్మెట అయిన యూదా.”

e) 165 - డిసెంబరు 25- దేవాలయము పునరంకితము. ఇది *Hanukkah* లేక “వెలుగుల పండుగ.”

6. కాలముల యొక్క సమస్యలు, పద్ధతులు మరియు పూర్వోపాల కొరకు మీద ఉన్న మంచి తర్కణ కొరకు *The Expositors Bible Commentary* (ది ఎక్స్పోజిటార్స్ బైబిలు కామెంటరీ), వా. 4 పే. 10-17 చూడుము.

## VII. సాహిత్యభాగాలు (ప్రకరణలు)

A. ఉత్తర మరియు దక్షణ రాజుల మీద గ్రందకర్త స్పష్టమైన సమాచార విధానము ఇక్కడ ఉంది. సహజంగా యూదా రాజుల మీద ఇవ్వబడిన సమాచారము నిండుగా ఉంది (Dr. Huey యొక్క SWBTS తరగతి యొక్క నోట్స్):

1. రాజుల యొక్క పరిపాలన కాలము తన ఉత్తర లేక దక్షణ వ్యతిరేక జంటలతో నిరూపితమైంది;
2. రాజు యొక్క పేరు;
3. తన తండ్రి యొక్క పేరు;
4. పదవి ఆరోహించినప్పుడు ఆయన వయస్సు
5. తన పరిపాలన యొక్క కాలము;
6. నివాస స్థలము యొక్క ప్రదేశము;
7. తన తల్లి యొక్క పేరు;
8. తన పరిపాలనను గురించిన కొంత సమాచారము;
9. తన జీవితాన్ని గురించిన సంక్షిప్త వ్యాఖ్య;
10. తన మరణము మరియు సమాది యొక్క వృత్తాంతము;
11. ఇశ్రాయేలీయుల రాజులకు తరచూ #4 & #5 వదిపేయబడ్డాయి

B. ఈ పొడవాటి చారిత్రిక అంశాలను సంగ్రము చేయడానికి అనేక విధానాలు ఉన్నాయి:

1. ప్రాధాన పాత్రల ద్వారా:
   a. దావీదు/సొలొమోను
   b. రెహబాము/యెరోబాము !
   c. ఆహాబు (యెజెబేలు)/ఏలియా
   d. ఏలియా/ఎలీషా
   e. హిజ్కియా/యెషయా
   f. యోషీయా/ఫరో నెకో
   g. యెహూయాకీము/యెహూయాకీను/నెబుకద్నెజరు
2. కలిసి ఉన్న జనులను బట్టి:
   a. ఐక్య ఏకచత్రాధిపత్యము
   b. ఇశ్రాయేలు/యూదా
   c. సిరియా
   d. అష్షూరు
   e. బబులోను

C. వివరణాత్మక బాహ్యరేఖ కొరకు ఈ క్రిందివాటిని చూడుము:

1. E.J. Young, *An Introduction to the Old Testament* (యాన్ ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), 190-200 పేజీలు
2. R.K. Harrison, Introduction to the Old Testament (ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్) 720-721 పేజీలు
3. NIV Study Bible, 468-469 పేజీలు

## VIII. ప్రధాన సత్యాలు

A. ఇది ఒక ప్రాశ్చాత్య దేశ చరిత్ర కాదు కాని ప్రాచీన తూర్పు ప్రాంతీయ మతపరమైన చరిత్రగా ఉంది:

1. *YHWH* కు సూచనగా యెరోబాము బంగారు దూడలను ఉండాన్ని బట్టి ఉత్తరదిక్కు రాజులందరూ నాశనము చేయబడ్డారు.
2. ఉత్తర దిశలోని బలమైన ఇద్దరు నాయకులు, ఒమ్రి మరియు యెరోబాము II కొద్దిగా చెప్పబడ్డారు కాని వారి రాజకీయ మరియు సైనిక విజయాల దేని గురించి ప్రస్తావించబడలేదు.
3. ఎక్కవ విస్తృతముగా ఇద్దరు దక్షణ రాజులు, హెజ్కియా మరియు యోషీయా. మోషే నిబంధన పట్ల వారికున్న భక్తిశ్రద్ధలు మరియు ఆత్మసంబంధ సంస్కరణ పట్ల వారి ప్రయత్నాలను బట్టి వారు ఎక్కువ చేసి చెప్పబడ్డారు.
4. బాగా చెప్పబడిన మరొక రాజు హిజ్కియా కుమారుడైన మనేష్ష. అయితే ఈయన సరిగ్గా తన తండ్రికి భిన్నంగా దేశాన్ని గొప్ప పాపములోని తీసికొని పోవుటన బట్టి చెప్పబడ్డారు.

B. రాజులు సమూయేలు యొక్క సూత్రాలను కొనసాగించారు. వారు ఆ కాలము యొక్క ఏకైన చరిత్రను సృష్టించారు. యాజకత్వము మీద లేచిన ప్రవచనవాదము అలాగే కొనసాగింపబడింది. వ్రాయబడిన ప్రవక్తలు ఎలీషా మరియు ఏలీయా 1 & 2 రాజుల గ్రంధాలలో మూడు వంతుల భాగాన్ని ఆక్రమించారు!

C. రాజులు మోషే నిబంధన నుండి దేవుని ప్రజలును క్రమేపీ వేరుచేశారు, ఇది చివరికి సమరియా పతనము (క్రీ. పూ. 722) మరియు యెరూషలేము యొక్క పతనము (క్రీ. పూ. 586)కు దారి తీసింది. ఇలా జరగడానికి కారణం *YHWH* యెహోవా బలహీనమైన దేవుడని కాదు కాని ప్రజలు మరియు వారి నాయకుల యొక్క పాపము దీనికి కారణము! నిబంధన పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండడం ప్రాధానమైన విషయం. సొలొమోను, యూదా, ఇశ్రాయేలీయుల కాదు కాని, *YHWH* నమ్మదగిన దేవుడు!

## IX. క్లుప్తముగా చెప్పవలసి ఉన్న పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. 1 రాజులు:

1. పదములు మరియు వచనాలు:
   a. "యెహోవా జీవము తోడు," 1:29 (NASB & NIV)
   b. "నా కంచెరగాడిద మీద ఎక్కించది," 1:33 (NASB & NIV)
   c. "బలిపీఠపు కొమ్ములను పట్టుకొనెను," 1:50; 2:28 (NASB & NIV)
   d. యాకీను మరియు బోయజు, 7:21 (NASB & NIV)

e. "చేతులెత్తి," 8:22 (NASB & NIV)

f. తండ్రి నడుముకంటె నా చిటికెన వ్రేలు పెద్దదిగా ఉండును" 12:10 (NIV, "నాత్రండి నడుముకంటె పెద్దది...")

g. బంగారు దూడలు, 12:28 (NASB & NIV)

h. బలిపీఠమునొద్దగంతులువేయ మొదలుపెట్టిరి...కోసుకొనుచుండిరి" 18:26,28 (NIV, "నాట్యమాడిరి...మరియు ఛేదించుకొనిరి...")

i. "అస్తమయ నైవేద్యము అర్పించు సమయము," 18:36 (NIV, "బలియర్పించు సమయమందు")

j. "నిమ్మళంగా మాట్లాడు ఒక స్వరము" 19:12 (NIV, "ఒక నెమ్మది గుసగుస")

2. క్లుప్తముగా చెప్పబడు వ్యక్తులు:

a. అబీషగు, 1:3

b. షిమీ, 2:8

c. హీరాము, 5:1, 7:13

d. షేబ దేశపు రాణి, 10:10

e. అష్తారోతు, 11:5

f. మొలెకు, 11:7

g. షీషకు, 11:40

h. ఒమ్రీ, 16:16

i. నాబోతు, 21:1

j. మీకాయా, 22:24

B. 2 రాజులు

1. పదములు మరియు వచనములు:

a. "అగ్ని రథము మరియు అగ్ని గుఱ్ఱములు," 2:11; 6:17 (NASB & NIV)

b. "యెహోవా దృష్టికి చెడుతనము చేసెను," NIV, "...కళ్ళకు...")

c. "నీ నడుము బిగించుకొని" 4:29 (NIV, "నీ వస్త్రము నడుముకు బిగించుకొని")

d. "అరపావు పావురపు రెట్ట," (NIV, "అరపావు విత్తనపు కాయలు")

e. "మోషే చేసిన ఇత్తడి సర్పము," (*nehshtan*) 18:4 (NASB & NIV)

f. "అతడు కొలను త్రవ్వించి కాలువ వేయించి" 20:20 (NIV, "...ఒక సొరంగం")

g. "యెహోవా మందిరము" 21:3 (NIV, "నక్షత్రసమూహాలు")

h. "ధర్మశాస్త్ర గ్రంథము," 22:8 (NASB & NIV)

i. తోపెతు, 23:10 (NASB & NIV)

j. "ఇత్తడి సముద్రము," (NASB & NIV)

2. క్లుప్తముగా చెప్పతగ్గ వ్యక్తులు:

a. గేహజీ, 4:11
b. నయమాను, 5:1
c. అతల్యా, 11:1, 3
d. పూలు, 15:19
e. సన్హేరీబు, 18:13
f. మనష్షే, 21:1
g. హుల్దా, 22:14
h. నెకో, 23:29
i. యెహోయాకీను, 24:8
j. శెరాయాను, 25:18
k. గెదల్యా, 25:22

## X. దేశపటముల ప్రదేశాలు (సంఖ్యను బట్టి)

A. 1 రాజులు:

1. ఏన్ రోగేలు, 1:9 (యెరూషలేము)
2. గిహోను, 1:33 (యెరూషలేము)
3. అనాతోతు, 2:26
4. ఐగుప్తునది, 8:65 (NIV, "ఐగుప్తు ఎండిపోయిన నది")
5. మెగిదో, 9:15
6. ఎసోన్గెబెరు, 9:26
7. షెకెము, 12:1
8. పెనూయేలు, 12:25
9. కిషోను వాగు, 15:13 (NIV, "కిద్రోను వాగు")
10. కిన్నెరెతు, 15:20 (NIV, "కిన్నెరెతు")
11. షెమెరు, 16:24
12. కర్మెలు పర్వతము, 18:24
13. కీషోపే నదు, 18:40 (NIV, "కీషోను వాగు")
14. యెజ్రెయేలు, 18:45

B. 2 రాజులు:

1. ఎక్రోను, 1:2

2. అబానాయు మరియు ఫర్పరు నదులు, 5:12
3. దోతాను, 6:13
4. సెల, 14:7
5. ఏలతు, 14:22
6. లాకీషు, 18:14
7. హిన్నోము అను లోయ, 23:10 (NIV, "...బెన్ హన్నోము యొక్క")
8. మెగిద్దో, 23:10
9. రిబ్లా, 25:6


## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు


### A. 1 రాజులు:

1. దావీదు కుటుంబములో ఎందుకింత గందరగోళం వచ్చిందో కారణాలను పట్టిక చేయండి.
2. సొలొమోను రాజుకు ఎందుకు ఇంతమంది భార్యలు ఉన్నారు? తన ముసలి తనములో వారు ఎందుకు తనను పట్టించుకోలేదు?
3. దేవాలయమును గురించి చెప్పడానికి ఎందుకు గ్రంథములో ఇంత స్థలము మరియు వివరాలు ఇవ్వబడ్డాయి?
4. ఎందుకు ఐక్య ఏకచత్రాధిపత్యము కొనసాగలేదు?
5. బేలు/అషెర ఆరాధనను గురించి వివరించండి.
6. 22:18-23 యొక్క సిద్ధాంతపరమైన సూచనలు ఏమిటి?

### B. 2 రాజులు

1. 5:15-18 యొక్క సూచనలను వివరించండి.
2. 19:19 యొక్క సూచనలను వివరించండి.
3. హిజ్కియా బలాలు మరియు మనష్షే యొక్క పాపములను పట్టిక చేయండి.
4. "నేను ధర్మశాస్త్ర గ్రంథమును కనుగొంటిని" అనే వచనము (22:8) దేనిని సూచిస్తున్నది?
5. *YHWH* యొక్క నిబంధన షరతులను కలిగి ఉన్నదా లేక షరతులు లేని నిబంధనై ఉందా?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# విభజింపబడ్డ రాజ్యంలోని రాజులు


| యూదా రాజులు (I దిన. 3:1-16; మత్తయి 1:6-11) | | | | | ఇశ్రాయేలు రాజులు | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పేర్లు & కాలాలు | BRIGHT (బ్రైట్) | YOUNG (యంగ్) | HARRISON (హరిసన్) | బైబిలు వాక్యాలు | పేర్లు & కాలాలు | BRIGHT (బ్రైట్) | YOUNG (యంగ్) | HARRISON (హరిసన్) | బైబిలు వాక్యాలు |
| **రెహబాము** | 922-915 | 933-917 | 931/30-913 | 1 రా. 11:43-12:27; 14:21-31<br>2 దిన. 9:31-12:16 | **యెరొబాము I** | 922-901 | 933-912 | 931/30-910/09 | 1 రా. 11:26-40; 12:12-14:20 |
| **అబిజా (అబియాము)** | 915-914 | 916-914 | 913-911/10 | 1 రా. 14:31-15:8<br>2 దిన. 11:20,22 | | | | | |
| **ఆసా** | 913-873 | 913-873 | 911/10-870/69 | 1 రా. 15:8-30; 16:8,10, 23,29; 22:41,43,46<br>యిర్మియా. 41:9 | **నాదాబు** | 901-900 | 912-911 | 910/09-909/08 | 1 రా. 14:20; 15:25-31 |
| | | | | | **బయెషా** | 900-877 | 911-888 | 909/08-886/85 | 1 రా.15:16-16:7; 2 రా 9:9<br>2 దిన. 16:1-6<br>యిర్మియా. 41:9 |
| **యెహోషాపాతు** | 873-849 | 873-849 | 870/69-848 | 1 రా. 15:24; 22:1-51<br>2 రా. 3:1-12; 8:16-19<br>1 దిన. 3:10<br>2 దిన. 17:1-21:1 | **ఏలా** | 877-876 | 888-887 | 886/85-885/84 | 1 రా. 16:8-14 |
| **(యెహోరాము రాజప్రతినిధి)** | ------------ | ----------- | 853-848 | 1 రా. 22:50<br>2 రా. 1:17; 8:16; 12:18 | **జిమ్రీ (సైన్యాధిపతి)** | 876 | 887 | 885/84 | 1 రా. 16:9-20<br>2 రా. 9:31 |
| | | | | | **ఒమ్రీ (సైన్యాధిపతి)** | 876-869 | 887-877 | 885/84-874/73 | 1 రా. 16:15-28<br>2 రా. 8:26<br>మీకా 6:16 |
| **యోహోరాము (యోరాము)** | 849-842 | 849-842 | 848-841 | 1 దిన. 221:1-20<br>మత్తయి 1:8 | | | | | |
| **అహజ్యా** | 842 | 842 | ------------- | 2 రా. 8:24-9:29<br>2 దిన. 22:1-9 | **ఆహాబు** | 869-850 | 876-854 | 874/73-853 | 1 రా. 16:29-22:40 |
| | | | | | **అహజ్యా** | 850-849 | 854-853 | 853-852 | 1 రా. 22:40,41,49,51-53<br>2 దిన. 18:1-3,19 |


| యూదా రాజులు (I దిన. 3:1-16; మత్తయి 1:6-11) [కొనసాగింపు] | | | | | ఇశ్రాయేలు రాజులు [కొనసాగింపు] | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హారిసన్)** | **బైబిలు వాక్యాలు** | **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హారిసన్)** | **బైబిలు వాక్యాలు** |
| **అతల్యా (రాణి)** | 842-337 | 842-836 | 841-835 | 2 రా. 8:26; 11:20<br>2 దిన. 22:2-23:21 | **యెహోరాము (యెరాము)** | 849-842 | 853-842 | 852-841 | 2 రా. 1:17; 3:1-27; 8:16- 9:29 |
| **యెషబ (యెహోషెబ)** | 837-800 | 836-797 | 835-796 | 2 రా. 11:2-3; 12:1-21<br>2 దిన. 22:11-12; 24:1-27 | **యెహూ (సైన్యాధిపతి)** | 842-815 | 842-815 | 841-814/13 | 1 రా. 19:16-17<br>2 రా. 9:1-10:36; 15:12<br>2 దిన. 22:7-9<br>హోషియా 1:4 |
| **అహజ్యా** | 800-783 | 797-779 | 796-767 | 2 రా. 12:21; 14:1-22<br>2 దిన. 25:1-28 | | | | | |
| **(ఉజ్జియా సహ-ప్రతినిధి)** | ----------- | ---------- | 791/90-767 | 2 రా. 14:21; 15:1-7 | **యెహోయాహాజ** | 815-801 | 814-798 | 814/13-798 | 2 రా. 10:35; 13:1-9 |
| **ఉజ్జియా (అజారియా)** | 783-742 | 779-740 | 767-740/39 | 2 దిన. 26:1-23<br>హోషియా 1:1;<br>ఆమోసు 1:1<br>జెకర్యా 14:5 | **యోవాషు** | 801-786 | 798-783 | 798-782/81 | 2 రా. 13:9-13,25<br>2 దిన. 25:17-25<br>హోషయా 1:1; ఆమోసు 1:1 |
| **(యోతాము సహ-ప్రతినిది)** | 750-742 | ---------- | 750-740/39 | 2 రా.15:7,32-38 | **(యెరొబాముII సహ- ప్రతినిధి)** | --------- | ----------- | 793/92-782/81 | 2 రా. 13:13; 14:16,23-29<br>హోషియా 1:1 |
| **యోతాము** | 742-735 | 740-736 | 740/39-732/31 | 1 దిన. 5:17<br>2 దిన. 26:23-27:9<br>యెషయా. 1:1; 7:1<br>హోషియా 1:1; మీకా 1:1 | **యెరొబాముII** | 786-746 | 783-743 | 782/81-753 | ఆమోసు 1:1; 7:9-11 |
| | | | | | **జెకర్యా** | 746-745 | 743 | 753-752 | 2 రా. 15:8-12 |
| **(ఆహాజు సహ-ప్రతినిధి)** | ----------- | ---------- | 744/43-732/31 | 2 రా. 15:30-16:20<br>2 దిన. 27:9-28:27 | **షల్లూము** | 745 | 743 | 752 | 2 రా. 15:10,13-15 |
| **ఆహాజు** | 735-715 | 736-728 | 732/31-716/15 | యెషయా. 1:1; 7:1ff; 14:28; 38:8<br>హోషయా 1:1; మీకా 1:1 | **మెనహేము** | 745-738 | 743-737 | 752-742/41 | 2 రా. 15:14,16-22 |
| **(హిజ్కియా సహ-ప్రతినిధి)** | ----------- | ---------- | 729-716/15 | 2 రా. 16:20; 18:1-20,21<br>2 దిన. 28:27-32:33 | **పెకహ్యా** | 738-737 | 737-736 | 742/41-740/39 | 2 రా. 15:23-26 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | సామె. 25:1 | | | | | |
| **యూదా రాజులు [కొనసాగింపు]** | | | | | **ఇశ్రాయేలు రాజులు [కొనసాగింపు]** | | | | |
| **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హారిసన్)** | **బైబిలు వాక్యాలు** | **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హారిసన్)** | **బైబిలు వాక్యాలు** |
| **హిజ్కియా** | 715-687 | 727-699 | 716/15-687/86 | యెషయా. 1:1; 36:1-39:8 హోషియా 1:1; మీకా 1:1 మత్తయి. 1:9-10 | **పెకహు** | 737-732 | 736-730 | 740/39-732/31 | 2 రా. 15:27-31; 16:5 2 దిన. 28:6; యెషయా 7:1 |
| **(మనష్షే సహ-ప్రతినిధి)** | ----------- | ---------- | 696/95-687/86 | 2 రా. 20:21-21:18; 23:12,26; 24:2 | **హోషియా** | 732-724 | 730-722 | 732/31-723/22 | 2 రా. 17:1-18 |
| **మనష్షే** | 687/86-642 | 698-643 | 687/86-642/41 | 2 దిన. 32:33-33:20 యిర్మియా. 15:4ff; II రా. 21:18-26 | **సమరయ నుండు అష్షూరు వరకు పతనము** | క్రీ.పూ. 724 | క్రీ.పూ. 722 | క్రీ.పూ.722 | |
| **ఆమోను** | 642-640 | 643-641 | 642/41-640/39 | 2 దిన. 33:20-25 యిర్మియా. 1:2; జఫన్యా 1:1 1 రా. 13:2-3 | | | | | |
| **యోషీయా** | 610-609 | 640-609 | 640/39-609 | 2 రా. 21:24; 22:1-23:30 2 దిన. 33:25-35:27 యిర్మియా 1:2; జఫన్యా 1:1 మత్తయి 1:10-11 | | | | | |
| **యెహోయాహాజ** | 609 (3 నెలలు) | 609 | 609 | 2 రా. 23:30-34 2 దిన. 36:1-4 | | | | | |
| **ఎల్యాకీము** | 609-598 | 609-598 | 609-597 | 2 రా. 23:34-24:6,19 2 దిన. 36:4-8 యిర్మియా 1:3; 22:18-23; 25:1సగం; 26:1సగం; 27:1సగం; 35:1సగం; 36:1సగం దాని. 1:1-2 | | | | | |

| యూదా రాజులు [కొనసాగింపు] | | | | | ఇశ్రాయేలు రాజులు [కొనసాగింపు] | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హరిసన్)** | **బైబిలు వాక్యాలు** | **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హరిసన్)** | **బైబిలు వాక్యాలు** |
| **ఎల్యాకీము** | 598/97 (3 నెలలు) | 598 | 597 | 2 రా. 24:6,8-17; 25:27-30 2 దిన. 36:8-9 యిర్మియా. 52:31; యెహె. 1:2 | | | | | |
| **సిద్కియా** | 597-586 | 598-587 | 597-587 | 2 రా. 24:17-25:7 2 దిన. 36:10-11 యిర్మియా. 1:3; 21:1-7; 24:8-10; 27:1సగం; 32:4-5; 34:1-22; 37:1-39:7; 52:1-11 | | | | | |
| **యెరూషలేము నుండి బబులోను వరకు పతనము** | క్రీ.పూ. 586 | క్రీ.పూ. 587 | క్రీ.పూ. 587 | విలాపవాక్యములు | | | | | |

కాలముల మీద ఉన్న సమస్యల మీద మంచి తర్కణ కొరకు E. R. Thiele, *The Mysterious Numbers of the Hebrew Kings* (ది మిస్టీరియస్ నంబర్స్ ఆఫ్ ది హెబ్రూస్ కింగ్స్) చూడుము.


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# 1 & 2 దినవృత్తాంతములకు పరిచయము

## I. గ్రంథము యొక్క పేరు

A. హెబ్రీలో ఈ గ్రంథము యొక్క పేరు "దినముల (సంవత్సరముల) యొక్క పదములు (సంఘటనలు)." చూడడానికి ఇది సంవత్సరముల యొక్క వృత్తాంతములు అనే భావముతో ఉపయోగింపబడినట్లుంది. ఇదే పదాలు దీనిని వ్రాయడానికి ఆధారాలుగా 1 రాజులు 14:19,29; 15:7,23,31; 16:5,14,20,27; 22:46 లలో చెప్పబడుతున్న అనేక గ్రంథాలలో ఉన్నాయి. ఇదే పదము 1 & 2 రాజుల గ్రంథాలలో ముప్పది సార్లకు పైగా ఉపయోగించబడి, సహజంగా "వృత్తాంతాలు" అని తర్జుమా చేయబడింది.

B. Jerome, తన లాటిను తర్జుమా, వల్గేటు, దీనికి "Chronicle of the whole sacred history" అని నామకరణం చేసింది ఎందుకంటే దీని వంశావళి తిరగి వెనుకకు ఆధాము వరకు వెళ్ళుతున్నది, దీని సహవాస గ్రంథాలు ఎజ్రా/నెహెమ్యా గ్రంథాలు పూర్వ నిర్గమ కాలానికి సంబంధించినవి.

C. మొదట్లో 1 & 2 దినవృత్తాంతాలు హెబ్రీలో ఒక గ్రంథముగా ఉండినది, అయితే సమూయేలు మరియు రాజుల వలె LXX దీనిని రెండు గ్రంథాలుగా విభజించింది.

## II. కననైజేషను

A. ఇది హెబ్రీ గురుశాస్త్రము యొక్క "రచనలు" విభాగంలో ఇది చివరి గ్రంథము. అంటే హెబ్రీ బైబిలులో ఇది చివరి గ్రంథము అన్నమాట.

B. హెబ్రీ గురుశాస్త్రములో దీనికి ఇచ్చిన స్థానము ఈ క్రింది వాటిని తెలియజేస్తున్నది:

1. దీన్ని ఆ తరువాత జరిగిన సంగ్రహము;
2. దీన్ని సంగ్రహ లక్షణము;
3. ఇది ఒక అనుబంధమువలె పరిగణింపబడింది;
4. ఇది గురుశాస్త్రములో ఆ తరువాత కొంతకాలానికి అంగీకరింపబడింది.

C. LXX దీనిని రాజులు గ్రంథాల తరువాత, ఎజ్రా గ్రంథానికి ముందు ఉంచింది. దిన వృత్తాంతాలు ఎజ్రా/నెహెమ్యా గ్రంథాలు దినవృత్తాంతాలకు ముందు ఉంచడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది, ఇలా ఉంచడానికి కారణం బహుశా దినవృత్తాంతముల సంగ్రహ లక్షణము కాని లేక ఇది ఒక సానుకూల మాటతో ముగింపబడడం గాని కావచ్చు.

## III. సాహిత్యప్రక్రియ

A. ఈ గ్రంథము ఒక చారిత్రిక వృత్తాంతము అయితే ప్రత్యేకంగా ఎన్నుకోబడిన మతసిద్ధాంత భావంతో ఉంది.

B. ఇది ఈ క్రిందివారి పరిపాలనలలోని బలహీనత అంశాలను చాలావరకు తొలగించింది.

1. దావీదు
2. సొలొమోను
3. యూదా “దైవభక్తి”గల రాజులు:
    a. ఆసా
    b. యెహోషాపాతు
    c. ఉజ్జియా
    d. హిజ్కియా
    e. యోషియా

## IV. గ్రంధకర్తృత్వము

A. దీని గ్రంధకర్తృత్వమును గురించి బైబిలు మౌనంగా ఉంది.

B. Baba Bathra 15a ఎజ్రా స్వయాన దినవృత్తాంతాల వంశావళి వ్రాశాడు అని చెపుతున్నది. ఇది రెండు విధాలుగా విశ్లేషింపబడింది:
1. ఎజ్రా దినవృత్తాంతాలను వ్రాశాడు
2. దినవృత్తాంతాలలో ప్రారంభించబడిన చరిత్రను తన కాలము వరకు వ్రాసి ముగించాడు

C. హెబ్రీలో ఎజ్రా 1:1-4 మరియు 2 దినవృత్తాంతాలు 36:22-23 చాలా వరకు ఒకటిగానే ఉన్నాయి. Young మరియు Harrison ఇద్దరు కూడా దినవృత్తాంతాలు మొదట వ్రాయబడింది అని చెపుతున్నారు. ఇది బబులోనీయ “"catch-line" లేక ముద్రను ఉంచడం ద్వారా రెండు పనులను జతచేసే లేఖకుల సాంకేతికము ద్వారా కొంతవరకు నిర్ధారించబడింది. ఈ సాంకేతికము రబ్బీయుల రచనలలో కనిపించదు. ఇది ఎజ్రా తన సొంత పనికి ఒక చారిత్రిక పరిచయము వలె దినవృత్తాంతములను ఉపయోగించుకొన్నాడని తెలుపుతున్నది, ఇలాగ యూదా ప్రజల చరిత్ర కొనసాగింపబడింది.

D. దినవృత్తాంతాల గ్రంధకర్త (లు) మరియు ఎజ్రా/నెహెమ్యాలకు ఒకేలాంటి సిద్ధాంతపరమైన ఆశ మరియు దృష్టికోణాలు ఉన్నాయి:
1. దేవాలయము మరియు యాజకత్వము మీద గురి (ముఖ్యముగా లేవీయుల పట్టికలు)
2. గణాంక నమోదులు మరియు వంశావళిలను మరింత ఎక్కువుగా ఉపయోగించుట
3. పదజాలముల మరియు సాహిత్య శైలిలు ఒకే విధంగా ఉండడం
4. అలాగే అవి కొంత భిన్నముగా ఉన్నాయని కూడా చెప్పాలి:
    a. పేర్లు పిలిచే విధానం పేరు
    b. దినవృత్తాంతాలు దావీదు సింహాస క్రమాలను దృష్టించగా ఎజ్రా/నెహెమ్యా మోషే నిబంధన మీద దృష్టి ఉంచింది

E. William Albright గ్రంధకర్తృత్వాన్ని క్రీ. పూ. 428 మరియు 397 మధ్యలోని ఎజ్రాకు ఆపాదించాడు. క్రీ . పూ. 458-457 లోని ఎజ్రా యొక్క సంస్కరణ ఎజ్రా 7:10లో ఉంది, ఇది హర్తహషస్త I పరిపాలనలో జరిగింది.

F. దినవృత్తాంత గ్రంధము అనేక ఆధారాలను ఉపయోగించుకొన్నది:
1. దీనికి ముందు వ్రాయబడిన లేఖనాలు:

a. ఇది సమూయేలు మరియు రాజుల గ్రంధాలలో సగం లేక కనీసం వాటి ఆధారాలను ఉపయోగించుకొంది

b. 1 దినవృత్తాంతాలకు కొంత పా.ని. వాక్యాలు తెలిసి ఉన్నట్లు కనిపిస్తున్నది, ముఖ్యంగా:

(1) ఆది. 35:22 -- 5:1

(2) ఆది. 38:7 -- 2:3

(3) ఆది. 38:30 -- 2:4,6

(4) ఆది. 46:10 -- 4:24

(5) ఆది. 46:11 -- 6:16

(6) ఆది. 46:13 -- 7:1

(7) ఆది. 46:21 -- 7:6,12

(8) ఆది. 46:24 -- 7:13

(9) రూతు 4:18-21 -- 2:11-13

(10) I సమూ. 27:10 -- 2:9, 25-26

(11) I సమూ. 31:1-6 -- 10:1-12

c. NIV Study Bible యొక్క పరిచయము దిన వృత్తాంతములకు ఈ క్రింది ఆధారాలను చేరికచేసింది:

(1) పెంటాటచ్

(2) న్యాయాధిపతులు

(3) రూతు

(4) 1 సమూయేలు

(5) రాజులు

(6) కీర్తనలు

(7) యెషయా

(8) యిర్మీయా

(9) విలాపవాక్యములు

(10) జెకర్యా

2. విభజింపబడ్డ సాంమ్రాజ్యము నుండి వ్రాయబడిన చారిత్రాత్మక వృత్తాంతము.

a. ఒక అధికారిక న్యాయస్థాన దస్తావేజు కాగల వీలుంది.

(1) దావీదు రాజు యొక్క వృత్తాంతాలు, 1 దిన. 27:24

(2) యూదా మరియు ఇశ్రాయేలీయుల గ్రంధము, 2 దిన. 16:11; 25:26; 28:26; 32:32

(3) ఇశ్రాయేలీయులు మరియు యూదా గ్రంధము, 2 దిన. 27:7; 35:27; 36:8

(4) ఇశ్రాయేలీయుల రాజుల యొక్క గ్రంధము, 1 దిన. 9:1; 2 దిన. 20:34

(5) ఇశ్రాయలీయుల రాజుల యొక్క వాక్యాలు, 2 దిన. 24:27; 33:18

b. ప్రవక్తలు:

(1) దావీదు రాజు కార్యాలు, 1 దిన. 29:29:

a) దీర్ఘదర్శియైన సమూయేలు యొక్క వృత్తాంతాలు

b) ప్రవక్తయైన నాతాను యొక్క వృత్తాంతాలు

c) యోగి గాదు యొక్క వృత్తాంతాలు.

(2) సొలొమోను యొక్క కార్యాలు, 2 దిన. 9:29:

a) ప్రవక్తయైన నాతాను యొక్క నమోదులు

b) షిలోనీయుడు ప్రవక్తైన అహియా

(3) దీర్ఘదర్శియైన ఇద్దోకు దర్శనమునందు యరొబాము I యొక్క కార్యాలు, 2 దిన. 9:29

(4) దిన. 12:15 నందు యెరొబాము II యొక్క కార్యాలు

a) ప్రవక్తయైన షెమయా యొక్క నమోదులు

b) దీర్ఘదర్శి ఇద్దోకు

(5) 2 దిన. 13:22 లో ప్రవక్తయైన ఇద్దోకు ద్వారా అబీయా యొక్క కార్యాలు

(6) 2 దిన. 20:34 లో హనానీ కుమారుని ద్వారా యెహూ యొక్క కార్యాలు

(7) 2 దిన. 33:19 లో హోసయి ద్వారా మనష్షే యొక్క కార్యాలు (LXX "దీర్ఘదర్శులు")

c. తెగల వంశావళి నమోదులు:

(1) షిమ్యోను, 1 దిన. 4:33

(2) గాదు, 1 దిన. 5:17

(3) బెన్యామీను, 7:9

(4) ఆషేరు, 7:40

(5) ఇశ్రాయేలీయులందరు, 9:1

(6) లేవీయ గమ్మముల యొద్ద ద్వారపాలకులు, 9:22 (ప్రతి లేవీ భాగానికి కూడా రికార్డులు ఉన్నట్లు తెలుపుతున్నది [చూ. 1 దిన. 23:1సగం; 28:13; 2 దిన. 35:4]).

d. ఇతర ఆధారాలు:

(1) సన్హెరీబు యొక్క ఉత్తరాలు, 2 దిన. 32:17:70

(2) కోరేషు యొక్క శాసనము, 2 దిన. 36:22-23

G. ఎజ్రా-నెహెమ్యాల వలె, అనేక ప్రజల వంశావళులను దినవృత్తాంతాలు జాబితా చేసింది. వీటిలో కొన్ని నాలుగు నుండి ఆరు తరాల భౌష్యత్తు వరకు విస్తరించబడ్డాయి. దీనితో రెండు విధాలుగా వ్యవహరించవచ్చు:

1. ఇవి సవరణ కూర్పులు

2. ఇవి సమకాలీన కుటుంబాలు, వంశాలు కావు.

## V. కాలము

A. దినవృత్తాంతాలలో రెండు పాఠ్యభాగాలు ఉన్నాయి, ఇవి దినవృత్తాంతాలను వ్రాయడానికి నిర్గమము తరువాత కాలాన్ని తెలియజేస్తున్నాయి:

1. 1 దినవృత్తాంతాలు 3:19-21. ఇది జెరుబ్బాబెలు యొక్క సంతాన జాబితా:

a. కొంతమంది ఆరవ తరము వరకు అంటున్నారు

b. మరికొందరు రెండు తరాలు వరకే అంటున్నారు, ఇది నాలుగు దావీదు కుటుంబాలను అనుసరించింది, వీరు జెరుబ్బాబెలు యొక్క రెండు తరాలకు సమకాలీకులు – పెలతియా మరియు యోషీయా (Young & Harrison)

c. LXX జెరుబ్బాబెలు యొక్క తరాల జాబితాను పదకొండవ తరం వరకు విస్తృతం చేసింది (ఇది సంపాదకీయ సవరణను తెలియజేస్తున్నది)

2. 1 దినవృత్తాంతాలు 3:22-24 – ఇది 21వ. వచనంలో చెప్పబడిన షెకన్యా యొక్క వంశావళి:

a. కొంతమంది ఈ జాబితాలో నాలుగు తరాలు ఉన్నాయి అంటున్నారు (NIV Study Bible)

b. ఇది ఒకవేళ వాస్తవమైతే గ్రంధకర్త (సంపాదకీయుడు) యొక్క కాలము 3:19-21 లోని జెరుబ్బాబేలు యొక్క తరానికి విస్తరించబడుతుంది

3. 2 దిన. 36:22-23:

a. ఇది కోరేషు II మరియు తన శాసనాన్ని ప్రస్తావిస్తున్నది, ఈ శాసనం గెలుచుకొన్న ప్రజలందరిని, యూదులతో సహా వారి స్వస్థలాలకు పంపివేస్తుంది

b. కోరేషు II తన శాసనాన్ని క్రీ. పూ. 538లో జారీచేశాడు. మొదటి తిరుగుముఖం యూదా రాజు వెంటనే పూనుకొనబడింది, ఈయన గవర్నరు షెష్బాసరును నియమించాడు. ఆయన దేవాలయాన్ని కట్టడానికి ప్రారంభించాడు కాని పూర్తిచేయలేకపోయాడు. ఆ తరువాత, పర్షియా రాజు, దర్యేషు I క్రింద, ఇతరులు దావీదు వంశవరుస యొక్క జెరుబ్బాబెలు క్రింద తరిగిరావడానికి ప్రారంభించారు, యెహోషువా ప్రధానయాజకుని యొక్క తరము. వారు క్రీ. పూ. 516 లో దేవాలయాన్ని తరిగి కట్టడాన్ని పూర్తిచేశారు. దీనికి హగ్గయి మరియు జెకర్యా ప్రోత్సహించారు.

B. గ్రంధము యొక్క వంశావళిని బట్టి సవరింపబడిన కాలము చూడడానికి క్రీ. పూ. 500-423 మధ్య జరిగి ఉండచ్చు. ఈ ముగింపు కాలము కూడా చేర్చబడింది ఎందుకంటే, చూడడానికి ఇది పాత నిబంధనలో చాలా దగ్గర చారిత్రాత్మ సూచనగా ఉంది. దర్యేషు II దాదాపు క్రీ. పూ. 428 ప్రాంతంలో సింహాసము అధిరోహించాడు. ఈయన నెహెమ్యా 12:22 లో ప్రస్తావించబడ్డాడు. అలాగే, పరంపరలు పాత నిబంధన గురుశాస్త్రము దాదాపు ఈ కాలంలోనే తుది నిర్ణయం చేయబడ్డాయి.

C. 1 దినవృత్తాంతాలు దాదాపు 1 & 2 సమూయేలు పూరించిన కాలాన్నే పూరించింది, ఏదిఏమైనా, దీని వంశావళి అధాము వరకు వెళ్ళింది. 2 దినవృత్తాంతాలు కూడా 1 & 2 రాజుల యొక్క కాలాన్ని పూరించింది కాని కొంత విస్తృతం పరచి, దాదాపు కోరేషు II వరకు సాగింది.

## VI. చారిత్రిక పరిస్థితికి ధృవీకరణము

A. ఇక్కడ సమూయేలు మరియు రాజులు ప్రదర్శించిన చారిత్రాత్మకు మరియు దినవృత్తాంతాల చరిత్రకు వాస్తవిక తేడా ఉంది:

1. దినవృత్తాంతాలలోని సంఖ్యలు ఎక్కువ (Young, పే. 394-400)

a. 1 దిన. 21:5 ను 2 సమూ. 24:9తో పోల్చిచేస్తే ఇది సహజంగా వాస్తవమే

b. తరచూ దినవృత్తాంతాలకు, 1 రాజులు 4:26 ను 2 దిన. 9:29తో పోల్చిచూస్తే చిన్న సంఖ్యలు ఉన్నాయి

c. ఎక్కువ సమస్యల సంఖ్యలు కూడా LXX తర్జుమాలలో కనుగొనవచ్చు, అంటే దీని అర్థము అవి క్రీ. పూ. 250 ముందు కాలాన్ని వేశాయి.

d. E. R. Thiele, తన గ్రంధము, *The Mysterious Numbers of the Hebrew Kings* (ది మిస్టేరియస్ నంబర్స్ ఆఫ్ ది హెబ్రూ కింగ్స్), 1954, 1965 లో ఈ క్రిందివాటిని బట్టి తేడాలను వివరించాడు:

(1) పరిపాలన కాలాన్ని నిర్ణయించడానికి విధానాలు:

a) పదారోహణ కాలము;

b) పదారోహణము కాని కాలము.

(2) సహ రాజప్రతినిధులు

2. దినవృత్తాంతాలు దావీదు వంశములోని యూదా రాజుల గొప్ప అంశాలను నొక్కి చెపుతున్నాయి

3. దినవృత్తాంతాలు దావీదు మరియు సొలొమోనుల బలహీనతకు సంబంధించిన అంశాలను వదిలివేసింది. ఏది ఏమైనా, Young చెప్పినట్లు (పే. 395-398) ఇది దాదాపు వారి వ్యక్తిజీవితాలను పూర్తిగా వదిలివేసింది, కేవలం బలహీనతలను మాత్రమే కాదు కొన్ని బలాలకు సంబంధించిన అంశాలను కూడా వదిలేసింది.

4. దినవృత్తాంతాలు ఉత్తర రాజ్యాల సమాచారాన్నంతా కూడా వదిలేసింది. ఎందుకో దీనికి కారణం తెలియదు. చాలా మంది దీనికి కారణం దాను మరియు బేతేలలో బంగారు దూడను ఉంచడాన్ని బట్టి ఉత్తర రాజులందరూ నాశనము చేయబడ్డారు అని అంటారు. దక్షిణము మాత్రమే, దావీదు (మెస్సయ) వంశము యథార్థమని పరిగణింపబడింది.

B. దినవృత్తాంతాల యొక్క చారిత్రిక ప్రమాణత్వం ఈ క్రిందివాటిని బలపరచడానికి ఉద్దేశింపబడింది:

1. వంశావళి యొక్క అంశాలలలో ఈ కింది వాటిచేత సమాంతరించబడింది:

a. సమూయేలు

b. మృతసముద్ర చుట్టలు

c. LXX

2. ఎప్పుడైతే దినవృత్తాంతాల వంశావళి అంశాలు మెసోరిటిక్ పాఠ్యాలలో మరియు సమరీయుల పెంటాటచ్ లలోని ఆదికాండము మరియు సంఖ్యాకాండములలో సమాంతరించబడిందో, దీని చారిత్రిక ప్రమాణకత్వం బలపరచబడింది.

## VII. సాహిత్యప్రక్రియ (ప్రకరణము)

A. క్లుప్త బాహ్యరేఖ

1. ఆదాము నుండి సౌలు వరకు వంశావళి అంశాలు, 1 దిన. 1:1-9:44

2. దావీదు యొక్క పరిపాలన, 1 దిన. 10:1-29:30

3. సొలొమోను యొక్క పరిపాలన, 2 దిన. 1:1-9:31

4. నిర్గమమునకు మరియు కోరేషు వరకు ఉన్న ఇతర యూదా రాజులు పరిపాలన, 2 దిన. 10:1-36:23

B. వివరణాత్మక బాహ్యరేఖ కొరకు ఈ కింది వాటిని చూడండి:

1. E.J. Young, *An Introduction to the Old Testament* (యాన్ ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), 401-402 పేజీలు

2. R.K. Harrison, Introduction to the Old Testament (ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), 1152-1153 పేజీలు

3. NIV Study Bible, 581-582 పేజీలు

## VIII. ప్రధాన సత్యాలు

A. ఇది యూదా యొక్క ప్రత్యేకంగా ఎన్నుకోబడిన మతసిద్ధాంత చరిత్ర అయితే 1 & 2 సమూయేలు మరియు 1 & 2 రాజులలో సమాంతర వృత్తాంతాలు విస్తృతము చేయబడ్డాయి.

B. ఇది పూర్వ నిర్గమ సమాజానికి వ్రాయబడింది, ఎందుకంటే వారికి నిబంధ దేవుడు ఇప్పటికీ వారికి దేవుడై ఉన్నాడనే విషయం తెలుసుకోవలసిన అవశ్యము ఎంతైనా ఉంది. నిబంధన ఇప్పటికి దేవుని యొక్క మోషే ఒప్పందాలకు లోబడవలసిని షరతును కలిగి ఉంది.

C. ప్రాధమింకంగా ఇది 2 సమూయేలు 7 లోని దావీదు మరియు తన కుమారుడు(లు) కు దేవుని వాగ్దానాల మీద దృష్టిని ఉంచింది:

1. ప్రత్యేకించి దావీదు కుమారులు మరియు తద్వారా మెస్సయ రాజుతో వ్యవహరించింది
2. దావీదు, సొలొమోను మరియు యూదా యొక్క "దైవభక్తి"గల రాజులును గురించి సానుకూల వృత్తాంతాలను ఇచ్చింది
3. కోరేషు II ద్వారా హెబ్రీయులు యెరూషలేముకు పునర్నించబడడాన్ని నమోదు చేసింది, 36:22-23
4. భొష్యత్తు దావీదు వంశ రాజు (మెస్సయ) ను గురించి ఒత్తిచెప్పింది. ఒక విధంగా ఇది "దైవభక్తిపరులు" దావీదు, సొలొమోను మరియు దైవ యూదా రాజులును నమోదు చేయడము ద్వారా ఇది పూర్తి చేయబడింది. ఈ మెస్సయ యొక్క ఆశాభావం జెకర్యా మరియు మలాకీ గ్రంధాలలో కూడా తెలియపరచబడింది.

D. ఇక్కడ దేవుని ప్రజలందరూ ఏకముగా ఉండాలని కూడా నొక్కి చెప్పబడింది. దీనిని మనము సమూహిత పదము "ఇవ్రాయేలీయులందరూ" అనే పద ప్రయోగమును బట్టి చూడగలం (చూ. 1 దిన. 9:1; 11:1-3,4; 12:38; 16:3; 18:14; 21:1-5; 28:1-8;29:21,23,25; 2 దిన. 1:2; 2:8; 9:30; 10:1,16; 12:1; 18:16; 28:23; 29:24; 30:1,6,25-26; 34:7,9,33).

E. వంశావళులు ఇలా ఉపయోగింపబడ్డాయి:

1. ఎజ్రా మరియు నెహెమ్యాలో ఉన్నవాటి వలె, పునరుద్ధించబడిన ఇశ్రాయేలీయులు శాస్త్రసమ్మతంగా పాత ఇశ్రాయేలీయులే అని చూపడానికి
2. హెబ్రీయుల నుండి ఆదాము వరకు ఉన్న చరిత్రను సంగ్రహించడానికి

*1 & 2 దినవృత్తాంతాలు ప్రధానంగా 1 & 2 సమూయేలు మరియు 1 & 2 సమూయేలు మరియు 1 & 2 రాజులులోని సంఘటనల లాంటివే గనుక ఇక్కడ పదముల పటాలు లేక రెండు గ్రంధాల కొరకు ప్రశ్నలు ఇవ్వబడలేదు!

# ఎజ్రా గ్రంధానికి పరిచయము

## I. గ్రంథము యొక్క పేరు

A. హెబ్రీ గురుశాస్త్రము (MT) లో ఎజ్రా మరియు నెహెమ్యా రెండూ ఒకే గ్రంధముగా ఉన్నాయి. Baba Bathra 15a. దీనిని ఎజ్రా అని పిలిచింది.

1. ఇది అసాధారణమైనది ఎందుకంటే ఈ రెండు గ్రంధాలు ఒకే వంశావళి జాబితాలు ఉన్నాయి: ఎజ్రా 2:1 సగం మరియు నెహెమ్యా 7:6-20.
2. కొంత తేడాగా ఉన్నా, ఈ జాబితాలు ప్రాధమికంగా ఒకటిగా ఉన్నదాన్ని బట్టి, ఇవి రెండు ప్రారంభంలోరెండు గ్రంధాలు అని తెలుస్తున్నది.
3. ఇది ఎజ్రా 7-10 మరియు నెహెమ్యా రెండు గ్రంధాలలో "నేను" అనే భాగాల ఉపయోగాల చేత నిర్ధారించబడుతున్నది.

B. వాటిని కలపడానికి కారణం బహుశా ఎజ్రా పరిచర్య (ఎజ్రా 7-10) నెహెమ్యా 8-10లో కూడా కొనసాగుతున్నదాని బట్టి కావచ్చు.

C. ప్రాచీన భాషాంతరాలలో మధ్యన ఎజ్రా మరియు నెహెమ్యా పేర్ల తేడాలు:

| LXX | Vulgate | Wycliffe & Coverdale Enlgish | ఆధునిక ఇంగ్లీషు |
|---|---|---|---|
| ఎస్ద్రా B (బీటా) | ఎస్ద్రాస్ I | I ఎజ్రా | ఎజ్రా |
| ఎస్ద్రా C (గామా) | ఎస్ద్రాస్ II | II ఎజ్రా | నెహెమ్యా |
| ఎస్ద్రా A (ఆల్ఫా) | ఎస్ద్రాస్ III | ---- | I ఎస్ద్రాస్ (గురుశాస్త్రమునకు సంబంధించినది కాదు) |
| ---- | ఎస్ద్రాస్ IV | ---- | II ఎస్ద్రాస్ (గురుశాస్త్రమునకు సంబంధించినది కాదు) |

D. హెబ్రీ పాఠ్యము మొదట ఈ గ్రంధాలను విభజించింది క్రీ. శ. 1448 MT యొక్క ముద్రణ.

## II. కననైజేషను

A. ఎజ్రా గ్రంథము "రచనలు" అని పిలువబడే హెబ్రీ గురుశ్రాస్త్ర గ్రంథములోని మూడవ విభజనలోని ఒక భాగమై ఉంది.

B. ఇది MT లో దినవృత్తాంతాల గ్రంధము మునుపు ఉంచబడింది. ఇది ఒక అసాధారణ ఏర్పాటు. వృత్తాంతాల క్రమము మొదట దినవృత్తాంతాలు తరువాత ఎజ్రా/నెహెమ్యా గ్రంధాలు ఉండాలి. ఇక్కడ చాలా సిద్ధాంతాలు ఉన్నాయి (చూ. నెహెమ్మయా, II, B).

## III. సాహిత్య ప్రక్రియ

A. చారిత్రిక వృత్తాంతము ముక్కుసూటి గద్యభాగంలో ఉంది

B. ఇందులో ఇతర పుస్తకాలనుండి తీసికొనబడిన అనేక ఉదాహరణలు ఉన్నాయి:

1. పారసీకులకు సంబంధించినవి
2. యూదులకు సంబంధించినవి

## IV. గ్రంధకర్తృత్వము

A. Baba Bathra 15a ఎజ్రా తన గ్రంధాన్ని వ్రాశాడు అంటే దీని అర్థము నెహెమ్యాను కూడా ఈయనే వ్రాశాడని అర్థము కాదు అని చెపుతున్నది. వాస్తవానికి ఇతర యూదా ఆధారాలు (గమేరా) నెహెమ్యా దీనిని పూర్తిచేశాడు అని చెపుతున్నాయి (ఎజ్రా – నెహెమ్యా). MT యొక్క ముగింపు వాక్యాలు కేవలం నెహెమ్యా యొక్క ముగింపులోనే కనుగొనగలం.

B. Josephus తన *Contra Apion*, 1:8, మరియు సార్థిస్ యొక్క Melito, Eusebius ద్వారా *Ecclesiastical History* IV:26, రెండుకూడా ఎజ్రా గ్రంధకర్తృత్వాన్ని బలపరచాయి.

C. లేఖకుడైన ఎజ్రా జీవితంతో వ్యవహరిస్తున్న ఎజ్రాలోని ఒక భాగము (7-10 అధ్యాయాలు) ఉత్తమ పురుషములో వ్రాయబడింది, 7:27-28; 8:1-34; 9:1సగం. జడోకు వంశానుక్రమం నుండి వచ్చిన యాజకుడు మరియు అర్తహషస్త I యొక్క పర్షియా ఆవరణంలో ఒక లేఖకుడిగా ఉండినాడు (క్రీ. పూ. 465-424).

D. ఎజ్రా/నెహెమ్యా మరియు దినవృత్తాంతాల గ్రంధాలకు మధ్య చాలా దగ్గర సంబంధము ఉంది:

1. 2 దిన. 36:22-23 యొక్క ముగింపు చాలావరకు హెబ్రీలో 1:1-4 వలె ఉంది
2. రెండింటికి కూడా ఒకే సిద్ధాంతపరమైన దృష్టికోణాలు ఉన్నాయి:
   a. దేవాలయము మరియు యాజకత్వము మీద గురి ఉంచింది (ప్రత్యేకించి లేవీయుల జాబితా)
   b. గణాంక నమోదులు మరియు వంశావళి మీద విస్తృతమైన గురి ఉంచింది
3. వాటి పదప్రయోగము మరియు సాహిత్య శైలి ఒకేలాగున్నాయి
4. ఈ రెండు కూడా తాజా హెబ్రీని ఉపయోగించాయి
5. అయినా, వీటి మధ్యలో గమనించతగ్గ తేడాలు కూడా ఉన్నాయిని చెప్పకతప్పదు:
   a. రాజుల యొక్క పేర్ల ఉచ్చారణ
   b. ఎజ్రా మరియు నెహెమ్యా మోషే నిబంధనల మీద గురి ఉంచగా, 1 & 2 దినవృత్తాంతాలు దేవునితో ఒడంబడిక మీద గురి ఉంచాయి.

E. Origen (AD 185-253), అలెగ్జాండ్రియాలోని క్రైస్తవ పండితుడు గ్రంధాన్ని ఎజ్రా మరియు నెహెమ్యాగా విభజించిన మొదటి వ్యక్తి. Jerome సరిగ్గా ఇలాగే లాటిను వల్గేటులో చేశాడు.

F. మొదటి హెబ్రీ చేతివ్రాత క్రీ. శ. 1448 లో విభజింపబడింది. ఇదే కాలానికి పా.ని. 22 గ్రంథాలు మాత్రమే ఉండాలనుకొంటున్నారు ఎందుకంటే హెబ్రీ అక్షరమాలలో 22 అక్షరాలే ఉండడానికి నిర్ణయింపబడింది.

G. గ్రంథకర్త/సంగ్రాహకుడు అనేక ఆధారాలను ఉపయోగించుకొన్నాడు:

1. పర్షియా దస్తావేజులు
2. యూదా నమోదులు:
   a. బబులోనులో *YHWH* యెహోవా దేవాలయము నుండి పాత్రల జాబితా, 1:9-11; 7:19-20
   b. తిరిగివస్తున్న నిర్గమము యొక్క జాబితా, 2:1-70; 8:1-20
   c. ఎజ్రా యొక్క వంశావళి, 7:1-5
   d. మిశ్రమ వివాహాలలో పాల్గొనిన వారి జాబితా, 10:18-43

## V. కాలము

A. సాదోకు వంశక్రమము నుండి యాజకుడైన ఎజ్రా వచ్చాడు (7:2) మరియు అర్తహషస్త I యొక్క పరిపాలనతో ఒక లేఖకుడు (క్రీ. పూ. 465-424):

1. ఎజ్రా యెరూషలేమునకు అర్తహషస్త I యొక్క ఏడవ సంత్సరము, క్రీ. పూ. 458, యూదా మూడవ కంతు నిర్గమములో వచ్చాడు.
2. నెహెమ్యా యెరూషలేమునకు అర్తహషస్త I యొక్క ఇరువది సంవత్సరము, క్రీ. పూ. 445, ఒక పర్షియా గవర్నరుగా వచ్చాడు.

B. చూడడానికి గ్రంథకర్త లేక సంగ్రాహకుడు ఎజ్రా/నెహెమ్యాల వంశావళిని క్రీ. పూ. 5వ. శతాబ్దపు ముగింపులో ఉంచినట్లుంది:

1. ఇది 1 దిన. 3:15-24 జెరుబాబ్బెలు తరువాత నాలుగు తరాలనే జాబితా పరిచింది, ఆరు కాదు కాదు అని ఊహించబడుతున్నది;
2. ఇది నెహెమ్యా 12:10-11 లోని యేషూవను ఇలా ఊహిస్తున్నది:
   a. అలెగ్జాండరు చక్రవర్తి కాలములో Josephus ఉంచిన యేషూవా ఇతను కాదు (క్రీ. పూ. 336-323);
   b. లేక ఈ వంశావళి ఒక సంపాదకుని ద్వారా అసలు గ్రందము వ్రాసిన తరువాత, సమాచారాన్ని సవరించడానికి చేర్చి ఉండచ్చు;
   c. లేక ఆయన నెహెమ్యా కాలములో చాలా పిన్నవయస్కుడుగా ఉండి, అలెగ్జాండరు కాలము వరకు చాలా సంవత్సరాలు జీవించి ఉండచ్చు.

C. ఇది ఈ సంబంధిత చరిత్రల యొక్క గ్రంథకర్తృత్వాన్ని ఈ క్రింది కాలాలకు ఉంచి ఉంటుంది:

1. ఎజ్రా కొరకు క్రీ. పూ. 440
2. నెహెమ్యా కొరకు క్రీ. పూ. 430
3. దినవృత్తాంతముల కొరకు క్రీ. పూ. 400

## VI. చారిత్రిక పరిస్థితిని ధృవీకరించడానికి ఉన్న ఆధారాలు

A. ఎజ్రాలోని దస్తావేజుల నిర్మాణము పర్షియా కాలములోని అధికారిక దస్తావేజుల క్రమము మరియు శైలిని అనుసరిస్తున్నాయి:

1. కోరేషు యొక్క శాసనము (హెబ్రీ భాషాంతరము), 1:2-4. (యెరూషలేముకు మరియు దేవాలయమునకు తిరగి వచ్చుటను గురించి)
2. అర్తహషస్త I కు రెహూము ద్వారా చట్టపరమైన అభియోగపత్రము, 4:7-16. (యెరూలేము యొక్క గోడలను గురించి)
3. అర్తహషస్త I యొక్క సమాధాన స్పంధన, 4:17-22
4. తత్తెనె ద్వారా దర్యావేషు I కు చట్టపరమైన అభియోగపత్రాలు, 5:6-17
5. దర్యావేషు I యొక్క సమాధానం (దేవాలయమును గురించి):
   a. కోరేషు యొక్క శాసనము యొక్క సూచన, 6:2-5
   b. తత్తెనెకు దర్యావేషు యొక్క వ్యక్తిగత సమాధానం, 6:6-12,13
6. ఎజ్రాయు అర్తహషస్త I యొక్క శాసనము, 7:12-26

B. Elephantine papyri (క్రీ. పూ. 408) ఎజ్రా/నెహెమ్యాల యొక్క చారిత్రాత్మకతను సన్బల్లటు (బబులోనీయులలో సిన్-ఉబాలిటు) ప్రస్తావించడాన్ని బట్టి స్థిరపరచింది, నెహెమ్యా 2:10,19; 4:1. ఇంకా ఇది రాచరిక అరామియ యొక్క శైలును కూడా ప్రదర్శించింది.

C. అనేక వెండి పాత్రలు సుక్కోతు నందు కనుగొనబడ్డాయి, వాటి మీద "గెషెము యొక్క కుమారుడు క్వైనుకు" అని చెక్కబడి ఉంది, ఇది కేదారు రాజ్యాన్ని పాలించిన ఎజ్రా/నెహెమ్యా అరబ్బు గెషెము యొక్క చరిత్రను తెలియజేస్తున్నది (చూ. నెహె. 2:19; 6:1,6).

## VII. సాహిత్య ప్రక్రియ (ప్రకరణము)

A. మొదట యెరూషలేమునకు తరిగి వచ్చుట, 1:1-2: 70

1. కోరేషు పరిపాలన కాలంలో (క్రీ. పూ. 550-530) షేష్బజ్జరు గవర్నరుగా నియమించబడ్డాడు, 5:14. ఆయన యూదాకు రాజుగా ఉండెను, 1:8, బహుశా ఈయన యెహూయాకీము కుమారుడు కావచ్చు. ఈయన దేవాలయ ఖజానాతో యెరూషలేముకు తిరిగి వచ్చాడు, 1:1-11. ఈయన దేవాలయానికి పునాదులు వేశాడు కాని పూర్తిచేయలేక పోయాడు, 5:13-17.
2. కోరేషు మరియు దర్యావేషు I పరిపాలనలో (క్రీ. పూ. 522-486) దావీదు వంశములోని జెరుబబ్బేలు గవర్నరుగా నియమించబడ్డాడు. ఈయన చివరి ప్రధానయాజక వంశపువాడైన యెహోషువా (యెహోషా) తో పాటు యెరూషలేముకు వచ్చాడు, 2:1-70.

B. యెరూషలేములో జెరుబబ్బేలు మరియు యెహోషువాల ద్వారా *YHWH*కు మోషే ఆరాధనను పునర్నిర్మించుట, 3:1-6:22

1. పర్ణశాలల విందులు మరియు క్రమము తప్పని బలియర్పణలు ప్రారంభమైనాయి, 3:1-13
2. కట్టడ ప్రాజెక్టులను పూర్తిచేయడానికి రాజకీయ సమస్యలు, 4:1-24;
   a. దేవాలయము, 1-5, 24
   b. యెరూషలేము యొక్క గోడలు, 6-23

3. తిరిగి కట్టడానికి ప్రవక్తలు ప్రోత్సహించారు కాని పర్షయా అధికారుల నుండి ధృవీకరణ కొరకు ఎదురుచూడవలసి వచ్చింది, 5:1-17
4. కోరేషు శాసనము కనుగొనబడింది మరియు దేవాలయాన్ని తిరిగి కట్టడానికి అధికారికి అనుమతి ఇవ్వబడింది, 6:1-22

C. లేఖకుడైన ఎజ్రా ఆధ్వర్యములో మూడవసారి తిరుగు వచ్చుట, 7:1-10:44
1. ఎజ్రా యొక్క వంశావళి మరియు యెరూలేముకు తిరిగి వచ్చుట, 7:1-10
2. ఎజ్రాకు అర్తహషస్త I ఉత్తరము, 7:11-26, మరియు తన కృతజతాప్రార్థన, 7:27-28
3. తిరిగి వచ్చుట, 8:1-36
4. సర్వజాతి మేళన వివాహాల యొక్క సమస్యలు, 9:1-10:44

## VIII. ప్రధాన సత్యాలు

A. ఎజ్రా/నెహెమ్యా, 2 దినవృత్తాంతాలు ముగించబడ్డ పర్షియాకాలము యొక్క పూర్వ-నిర్గమ చరిత్రను కొనసాగించారు

B. వీటి ద్వారా ఇది నిర్గమము నుండి తిరగి వచ్చినవారి జాతిపరమైన ప్రమాణికమును తెలియజేస్తున్నది:
1. తెగల వంశావళి విస్తృతము
2. లేవీయుల విభజనల విస్తృతము
3. పొరుగు జాతి ప్రజలకు సంబంధించి తిరిగి వచ్చిన వారి యొక్క మత ప్రత్యేకత.

C. దేవుడు యాకోబు వంశాలతో నిబంధనను పునర్నిర్మించాడు

D. ఇది క్రొత్త విధనమైన ఆరాధన యొక్క పెంపుదలను తెలియజేస్తున్నది, ఈ ఆరాధన స్థానిక సమాజమందిరాల మీద మరియు లేఖకుల మీద గురి ఉంచింది. ఇది, ఏదిఏమైనా, యెరూషలేములోని దేవాలయ ఆరాధనకు మించినది కాదు.

## IX. క్లుప్తముగా చెప్పడానికి పదములు మరియు/లేక వచనములు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు:
1. "యిర్మీయాద్వారా పలుకబడిన తన వాక్య మును నెరవేర్చుటకై," 1:1 (NIV, మాట్లాడెను...")
2. "ఆకాశమందలి దేవుడు," 1:2 (NASB & NIV)
3. "ఎవరెవరి మనస్సును దేవుడు ప్రేరేపించెనో వారందరు," 1:5 (NIV, "...దేవుడు కదిలించిన మనస్సులు")
4. "యెహోవా మందిరపు ఉప కరణములను," 1:7 (NIV, "...దేవాలయమునకు సంబంధించిన...")
5. ఊరీమును తుమ్మీమును, 2:63 (NASB & NIV)
6. "నది యివతల ఉన్న ప్రదేశాలు," 4:16 (NIV, "యుఫ్రాటీసు సరిహద్దు ప్రాంతాలు")
7. అరువది మూరలు, 6:3 (NIV, "అడుగు")
8. మోషే గ్రంధము, 6:18 (NASB & NIV)
9. శాస్త్రి, 7:6 (NIV, "ఉపదేశకుడు")
10. నెతినీయులు, 7:24 (NIV, "దేవాలయ సేవకులు")

B. క్లుప్తముగా చెప్పబడ్డ వ్యక్తులు:

1. కోరేషు, 1:1
2. మిత్రిదాతు, 1:8; 4:17
3. షేష్బజ్జరు, 1:8, 11; 5:14
4. జెరబ్బాబెలు, 2:2
5. యేషూవ, 2:2
6. అహష్వేరోషు, 4:6 (NIV, హషస్త)
7. ఆస్నప్పరు, 4:10 (NIV, అష్షూర్బనిపాల్)

## X. దేశపటాల ప్రదేశాలు (సంఖ్యను బట్టి)

1. యుఫ్రాటీసు నది
2. యెరూషలేము
3. సమరియా
4. ఎగ్బతానా, 6:2

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. షేష్బజ్జరు మరియు జెరుబ్బాబెలు ఒకరి కొకరు ఎలా సంబంధం కలిగి ఉన్నారు?

2. 3:6 వచనము 5:16 వచనాన్ని ఖండిస్తున్నదా?


3. ఎందుకని ఎజ్రా 2 లోని జాబితా తిరిగి నెహెమ్యా 7లో వ్రాయబడింది?


4. *YHWH* కొరకు పూర్వ నిర్గమ గ్రంథాలలో తరచుగా దేవునికి ఉపయోగించబడిన పారసీక పేరు యొక్క లక్షణము ఏమిటి?

5. చేయడానికి ప్రజలను ప్రోత్సహించడానికి ప్రవక్తలైన హగ్గయి మరియు జెకర్యా ఏమి చేశారు?

6. కోరేషు శాసనము యూదులకు ఎందుకు ప్రాముఖ్యమైనది?

7. "సమ్మేళన వివాహాలు" ఏవి? ఎజ్రా మరియు నెహెమ్యాలకు అవి ఎందుకు ప్రాముఖ్యమైనది?


N
W E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు



పాలస్తీన
0 10 20 30 40
కొలత మైళ్ళలో

# నెహెమ్యా గ్రంధానికి పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

A. ఎజ్రా – నెహెమ్యా రెండు కూడా MT లో ఒకే గ్రంధముగా ఉండేవి, దానికి ఎజ్రా అని పేరు పెట్టబడింది. MT యొక్క ముగింపు మాటలు కేవలం నెహెమ్యా ముగింపులో మాత్రమే కనిపిస్తాయి.

B. LXX మరియు Vulgate లలో పిలువబడిని ఈ గ్రంధము యొక్క వివిధ పేర్ల వివిరణ కొరకు (చూ. ఎజ్రా పరిచయము I.)

C. నెహెమ్యా అనే పేరుకు అర్ధము "యెహోవా ఆధరించెను."

## II. కననైజేషను

A. ఎజ్రా - నెహెమ్యా గ్రంధము ''రచనలు'' అని పిలువబడే హెబ్రీ గురుశ్రాస్త్ర గ్రంధములోని మూడవ విభజనలోని ఒక భాగమై ఉంది.

B. ఇది "దినవృత్తాంతాల" కు ముందు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది ఎందుకంటే చారిత్రాత్మకంగా/వృత్తాంతక్రమానుసారంగా ఇది దినవృత్తాంతాల చారిత్రిక వృత్తాంతాలకు అటుపిమ్మట జరిగింది. కొంతమంది దీనిని ఈ క్రింది వాటిద్వారా వివరించడానికి ప్రయత్నించారు:

1. దిన వృత్తాంతాలు ఆదాము నుండి కోరేషు వరకు ఉన్న ఒక సంగ్రహము.
2. ఎజ్రా-నెహెమ్యా మొదట్లో ఒక గురుశాస్త్రగ్రంధము వలె అంగీకరించబడింది.
3. దినవృత్తాంతాలు చివరలో ఉంచబడింది ఎందుకంటే యూదులకు గురుశాస్త్రము ఒక సానుకూల వచనముతో ముగించబడాలని ఇష్టపడ్డారు (కోరేషు యొక్క శాసనము).
4. ఎవరికి కాని హెబ్రీ గురుశాస్త్రములోని భాగమైన "రచనలు" యొక్క రూపకము యొక్క అభిలక్షణము లేక హేతుబద్ధత తెలియదు.

C. MT యొక్క హెబ్రీ మొదటి ముద్రణ వీటిని క్రీ. శ. 1448 లో విభజించింది.

D. ఏది ఏమైనా, అంతర్గత ఆధారాల నుండి అవి ప్రధమంలో రెండు గ్రంధాలుగా ఉండేవని స్పష్టంగా తెలుస్తున్నది:

1. ఎజ్రా 2 యొక్క విస్తృత వంశావళి జాబితా నెహె. 7:6-70లో తిరిగి చెప్పబడ్డాయి. పేర్లు కొంచెము తేడాగా వ్రాయబడ్డాయి:
2. ఇక్కడ ఎజ్రా 7:27-28; 8:1-34; 9:1సగం లో "నేను" భాగాలు ఉన్నాయి మరియు నెహెమ్యా "నేను" భాగాలు ఉన్నాయి.

E. అవి ఎందుకు ఒకటి చేయబడ్డాయి?

1. అవి ఒకే చరిత్రను నిర్మిస్తున్నాయి.

2. హెబ్రీ గురుశాస్త్ర గ్రంధములో ఎజ్రా-నెహెమ్యా ఒకటి చేయబడడానికి కారణం పా.ని. లోని పుస్తకాల సంఖ్య హెబ్రీ అక్షరమాలలోని అక్షరాల సంఖ్యను నిర్ధారించడానికి ఉంచబడ్డాయని అని నొక్కిచెప్పబడుతున్నది. ఈ క్రింది గ్రంధాలు ఒకటిగా కలపబడ్డాయని దీని అర్థము:

a. న్యాయాధిపతులు మరియు రూతు
b. సమూయేలు
c. రాజులు
d. దినవృత్తాంతాలు
e. ఎజ్రా – నెహెమ్యా
f. యిర్మియా – విలాపవాక్యాలు
g. పండ్రెండుగురి చిన్న ప్రవక్తలు

3. ఎజ్రా 7-10లో ప్రారంభమైన ఎజ్రా యొక్క పరిచర్య నెహెమ్యా 8-10 వరకు కొనసాగింది.

F. MT యొక్క మొదటి హెబ్రీ ముద్రణ వాటిని క్రీ. శ. 1448లో విభజించింది.

G. ఆది సిరియనుల గురుశాస్త్రము మరియు Mopsuestia యొక్క Theodore (అంతియోకయ వాఖ్యాన పాఠశాల యొక్క నాయకుడు) వాటి దైవప్రేరిత గ్రంధాల జాబితా నుండి దినవృత్తాంతాలు, ఎజ్రా మరియు నెహెమ్యాలను తీసివేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

## III. సాహిత్యప్రక్రియ

A. ఎజ్రా IV, D చూడుము (ఎజ్రా, నెహెమ్యా మరియు దినవృత్తాంతాల మధ్య పోలికలు)

B. ఎజ్రా VI, G చూడుము (డాక్యుమెంట్లు యొక్క ఉపయోగము)

## IV. గ్రంధకర్తృత్వము

A. Baba Bathra 15a ఎజ్రా-నెహెమ్యా ఎజ్రా చేత వ్రాయబడిన ఒకే గ్రంధము అని చెపుతున్నాడు.

B. Gemara ఈ గ్రంధము వ్రాయడానికి నెహెమ్యా సహాయపడ్డాడు అని చెపుతున్నది (ఎజ్రా/నెహెమ్యా).

## V. **కాలము**

A. క్రీ. శ. 19 మరియు తొలి 20వ. శతాబ్దపు పండితులు ఎజ్రా-నెహెమ్యా మరియు దినవృత్తాంతాల గ్రంధాలు క్రీ. పూ. నాల్గవ శతాబ్దములో వ్రాయబడ్డాయి అని విశ్వసించారు ఎందుకంటే:

1. ప్రధానయాజకుడైన యెహోషువా వంశములోనుండి జెరుబ్బాబేలును రెండవ రాకడలో (కోరేషు పరిపాలనలో) కలిసి ఉన్నవాడు యద్దూవ, ఈయన నెహెమ్యా 12:10-11,22 లోని జాబితాలో ఉన్నాడు.

2. ఈ యద్దూవ క్రీ. పూ. 333-332 లో పాలస్తీనాను అలెగ్జాండరు చక్రవర్తి ఆక్రమించినప్పుడు ఒక ప్రధానయాజకుని వలె ఉండేవాడని (క్రీ. పూ. 351-331) Josephus చేత ప్రస్తావించబడ్డాడు అని అవి నొక్కి చెపుతున్నాయి (Antiquities, XI:302-7);

3. ఇది 1 దిని. 3:19-24 లో జెరూబ్బాబేలు యొక్క ఆరు వంశాలకు సంబంధాన్ని కలుపుతున్నది;

4. వీరిలో అనేక మంది పండితులు కూడా ఎజ్రా అర్తహషస్త II పరిపాలన కాలంలో తిరగి వచ్చాడని (క్రీ. పూ. 404-358), నెహెమ్యా అర్తహషస్త I పరిపాలనా కాలంలో తిరిగి వచ్చాడనే (క్రీ. పూ. 465-424) అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు;

5. నెహెమ్యా 12:26, 47 ఆ తరువాతి సంపాదకుడు/సంగ్రహకుని తెలియజేస్తున్నాయి.

B. ఆ తరువాత వచ్చిన 20వ. శతాబ్దపు సంరక్ష పండితులు ఈ మూడు గ్రంధాలకు క్రీ. పూ. ఐదవ శతాబ్దను ఒక కాలముగా నొక్కి చెపుతున్నారు, ఎందుకంటే:

1. నెహెమ్యా 12:10-11,22 లోని యద్దూవ బహుశా ఈ క్రింది వాడై ఉండచ్చు:
   a. ప్రస్తావించే సమయానికి యౌవ్వనస్తుడై ఉండి, చాలా కాలము బ్రతికి ఉండచ్చు. నెహెహ్యాలో ఆయన ఒక ప్రధానయాజకుడుగా చెప్పబడలేదు;
   b. ఇదే యద్దూవ కాదు కాని ఇదే పేరు కలిగిన మనవుడు (చూ. *Expositor's Bible Commentary* [ఎక్స్పోజిటార్స్ బైబిల్ కామెంటరీ], వా. 4 పే. 596-586);
   c. Josephus పర్షియా కాలాన్ని తప్పుగా కుదించాడు ఎందుకంటే పారసీక పరిపాలకుల పేర్లు క్రీ. పూ. ఐదు మరియు నాల్గవ శతాబ్దంలో తిరగి చెప్పబడ్డాయి;
      (1) అర్తహషస్త
      (2) దర్యావేషు
2. 1 దిన. 3:19-24 లోని జెరుబ్బాబెలు యొక్క వంశము కేవలం ఈ క్రింది వరకు సాగాయి:
   a. రెండు తరాలు (Young & Harrison)
   b. నాలుగు తరాలు
3. క్రీ. పూ. నాల్గవ శతాబ్దంలో పాలస్తీనాను ప్రభావితము చేసిన ప్రధాన సంఘటనలకు చారిత్రిక ఉదాహరణలు ఇక్కడ లేవు:
   a. అలెగ్జాండరు యొక్క దండయాత్ర (క్రీ. పూ. 333-332)
   b. అర్తహషస్త III చేత అణచివేయబడిన తిరుగుబాటు (క్రీ. పూ. 358-338)

4. ఒకవేళ యద్దూవ అలెగ్జాండరు చక్రవర్త యొక్క సమకాలీయుడై ఉన్నప్పటికి, ఈ లేవీ జాబిత అ తరువాత సంపాదకీయుడు జతచేసి, ఆధునికీరించడానికి ప్రయత్నించి ఉంటాడు (Young). ఈ కూర్పుకు "నెహెమ్యా కాలమందు," నెహెమ్యా 12:26,47 అనే వచనము ఒక ఋజువు కావచ్చు.
5. యెరూషలేములో ఎజ్రా మరియు నెహెమ్యా ఒకటిగా ఉన్నట్లు ప్రదర్శించబడ్డారు; వేర్వేరు ఏకచత్రాధిపతులుగా కాదు:
   a. ధర్మశాస్త్రమును చదువుతూ, నెహె. 8:9;
   b. యెరూషలేము గోడలను సమర్పణ చేస్తూ, నెహె. 12:26,36.

## VI. చరిత్రపరమైన పరిస్థితిని నిర్ధారించడానికి ఆధారాలు

A. Elephantine papyri (క్రీ. పూ. 408) ఎజ్రా/నెహెమ్యాలో చెప్పబడిన అనేక మంది ప్రజల యొక్క పేర్లు జాబితా చేయబడ్డాయి:

1. షోమ్రోను గవర్నలు అయిన సన్బల్లటు, నెహె. 2:10,19; 4:1;
2. యోహానాను, ప్రధానయాజకుడైన ఎల్యాషీదు మనుమడు, నెహెమ్యా 12:10-11, 22, 23;
3. ప్రత్యేకించి ఈ ప్రజలను గురించి చెప్పడం ఎజ్రా మరియు నెహెమ్యా ఇద్దరూ అర్తహషస్త I పరిపాలన కాలంలో (క్రీ. పూ. 464-424) జీవించి, పనిచేశారని ఋజువుచేస్తున్నాయి.

B. షోమ్రోను పేపైరీ షోమ్రోను యొక్క గవర్నర్లు హారోవిట్ట్ సన్బల్లటు నుండి క్రీ. పూ. 332 లో అలెగ్జాండరు చక్రవర్తి ద్వారా పట్టణము నాశనము చేయబడేంతవరకు ఉండిన గవర్నర్ల జాబితాను ఇచ్చింది. అది నెహెమ్యా 13:28 లోని సంఘటనలు మరియు సన్బాల్లటు III కాలంలో యోసెఫసు ద్వారా నమోదుచేయబడిన సంఘటనలు ఒకటి కాదని కూడా చెపుతున్నది.

## VII. సాహిత్య భాగాలు (ప్రకరణలు)

A. నెహెమ్యా యెరూషలేము గోడలను తిరిగి కట్టించాడు (పట్టణాన్ని చిన్నది చేసింది), 1:1-7:73:
1. ఉత్తమపురుషలో పరిచయము, 1:1-2:20
2. 52 దినములలో గోడ తిరిగి కట్టబడింది, 3:1-6:19
3. నెహెమ్య సహోదరుడు, హనానీకు పట్టణానికి అధిపతిగా ఉంచబడ్డాడు, 7:1-73

B. ఎజ్రా యొక్క ఆత్మసంబంధిత సంస్కరణలు (ఎజ్రా 7-10 యొక్క కొనసాగింపు), 8:1-10:39:
1. ఎజ్రా ధర్మశాస్త్రాన్ని చదవగా ప్రజలు సమాధానమిస్తారు, 8:1-9:4;
2. యూదుల తరుపున యెహోవా యొక్క కార్యాల పునచ్చరణ, 9:5-31
3. ప్రజలు వారంతట వారు యెహోవాకు మ్రొక్కుబడి ద్వారా కట్టుబడి ఉండడము మరియు ఆయన దేవాలయమును బలపరచడము, (నిబంధన పునరుజ్జీవము) 9:32-10:39.

C. నెహెమ్యా యొక్క పరిపాలన సంస్కరణలు, 11-13:
1. యెరూషలేముకు నెహెమ్యా యొక్క మొదటి తిరుగ ప్రయాణం, 11-12:
   a. యెరూషలేము యొక్క ప్రజలను స్థిరపరచుట, 11:1-36;
   b. యాజకులు మరియు లేవీయుల జాబితాలు, 12:1-26, 44-47;
   c. యెరూషలేము యొక్క గోడలను సమర్పించడం, 12:27-43.
2. యెరూషలేముకు నెహెమ్యా యొక్క రెండవ తిరుగుప్రయాణం, 13:1-31
   a. నిబంధన ఉల్లంఘునలు, 13:1-5
   b. సంస్కరణలు, 13:6-31:
      (1) టోబీయా దేవాలయ గదుల నుండి తీసివేయబడుట, 13:4-5, 8-9;
      (2) దేవాలయ కానుకలు, 13:10-14;
      (3) మిశ్రమ వివాహాలు, 13:1-3, 23-29,
      (4) దేవాయము కొరకు సరుకులు, 13:30-31.

## VIII. ప్రధాన సత్యాలు

A. ఈ గ్రంథము ఎజ్రాలో ప్రారంభించబడిన చరిత్రను కొనసాగిస్తున్నది. ఈ రెండు గ్రంథాలు కూడా వాగ్దాన దేశములో నిబంధన సమాజాన్ని పునర్నిర్మిస్తున్నాయి.

B. ఎజ్రా ఆత్మపరమైన, క్రొత్త సమాజము యొక్క నిబంధనపరమైన జీవితమును గురించి శ్రద్ధ కలిగి ఉండగా, నెహెమ్యా ఈ క్రింది వాటి విషయంలో శ్రద్ధకలిగి ఉండినాడు:

1. పట్టణము చూట్టూర ఉన్న రక్షణ గోడ;
2. పట్టణము యొక్క పరిపాలక అంశము.

C. ఎజ్రా మరియు నెహెమ్యా ఇద్దరూ కూడా నిబంధన యొక్క ప్రమాణిత్వాన్ని గురించి పట్టింపు కలిగి ఉండినారు. ఒక వ్యభిచారము తప్ప దేవుని ప్రజల యొక్క పాపములు పూర్వ-నిర్గమ సమాజంలో కొనసాగుతూనే ఉండినాయి.

## IX. క్లుప్తమగా చెప్పవలసిన పదములు మరియు/లేక వచనములు మరియు వ్యక్తులు

A. పదములు మరియు వచనమలు

1. రాజునకు గిన్నె అందించువాడు, 1:11 (NASB & NIV)
2. నీసాను, 2:1
3. "ఒక నక్క యెగిరినట్టయిన వారి రాతిగోడ పడిపోవును" 4:3 (NIV, కేవలం దాని మీదికి నక్క ఎక్కితే, అది వారి గోడల రాళ్ళను పడద్రోయును")
4. "మా కుమార్తెలను దాసు లగుటకై అప్పగింపవలసి వచ్చెను," 5:5 (NIV, "...ఇప్పటికీ బానిసత్వములోనే ఉన్నారు")
5. "నేను నా ఒడిన దులిపి," 5:13 (NIV, "...నా అంగీ యొక్క మడతలు")
6. మేఘు స్థంభము, 9:12 (NASB & NIV)
7. సవరింపబడిన రొట్టె, 10:33 (NIV, "బల్లమీద ఏర్పాటు చేసిన రొట్టె")
8. నిత్యము చేసే...., 10:33 (NIV, "క్రమంగా")
9. ప్రధమ ఫలము, 10:35 (NIV, "ప్రధమఫలాలు")
10. యెరూష లేమునందు పదిమందిలో ఒకడు నివసించునట్లును చీట్లు వేసిరి, 11:1 (మిగిలిన తొమ్మండుగురు వేరు పట్టణములలో నివసించునట్లును చీట్లు వేసిరి (NASB & NIV)
11. "మోషేగ్రంథము," 13:1 (NASB & NIV)

B. క్లుప్తముగా గుర్తించవలసిన వ్యక్తులు:


1. హనానీయ, 1:2
2. అమ్మోనీయుడైన టోబీయా, 2:10,19
3. హోరోనీయుడైన సన్బల్లటు, 2g10,19
4. అరబీయుడైన గెషెము, 2:19
5. ఆసాపు, 11:17
6. యెదూతూను, 11:17
7. అర్తహషస్త I, 13:6


## X. దేశపటాల ప్రదేశాలు

1. షూషు 1:1
2. అష్డోదు, 4:7
3. "ఓనో మైదానమందున్న కెఫిరిము," 6:2 (NIV, "ఓనో మైదానమందున్న గ్రామము")

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. నెహెమ్యా ఎందుకు చాలా విచారముగా ఉండినాడు?
2. తన విచారాన్ని ఎలా తెలియజేశాడు?
3. నెహెమ్యా ఎందుకు పారసీక సైన్యాన్ని తీసికొని వెళ్ళాడు (2:9) అయితే ఎజ్రా అలా తీసికొని వెళ్ళలేదు?
4. నెహెమ్యా యొక్క ప్రధమ కర్తవ్యము ఏమిటి?
5. ఎందుకు పేద యూదులు సంపన్న యూదులను చూసి అసూయపడ్డారు (5వ. అధ్యాయం)?
6. యూదా ప్రజల పట్ల దేవుని కార్యాల వలె 9వ. అధ్యాయాన్ని సంగ్రహించు.
7. 9:17 లోని దేవుని స్వభావలక్షణాలను పట్టిక చేయి మరియు వాటిని క్లుప్తంగా వివరించు.
8. ఎందుకని ఎవరునూ యెరూషలేము నందు నివసించలేదు (11వ. అధ్యాయం)?
9. మిశ్రమ వివాహాల విషయంలో నెహెమ్యా ఎందుకంత కలవరపడ్డాడు?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# ఎస్తేరు గ్రంథానికి పరిచయము

## I. గ్రంథము యొక్క పేరు

A. దీనికి ఒక పారసీక రాణి యొక్క పేరు పెట్టబడింది.

B. హెబ్రీ ఆమె పేరు హదస్సా, దీనికి అర్థము పరిమళము గల వృక్షము (2:7). యూదులలో ఈ పదము ఆనందానికి ఒక సాదృశ్యముగా వాడబడుతున్నది (జెకర్యా 1:8).

C. పారసీకములో ఈ పేరుకు అర్థము "నక్షత్రము."

## II. కననైజేషను

A. ఈ గ్రంథాన్ని హెబ్రీ గురుశాస్త్రాలలో చేర్చడానికి కొంత సమస్య ఏర్పడింది:

1. బహుశా ఈ క్రిందివి ఇందులో లేకపోవడం దీనికి కారణం కావచ్చు:
    a. దేవుని పేరు ఏది లేదు;
    b. దేవాలయము
    c. మోషే ధర్మశాస్త్రము;
    d. బలియర్పణలు;
    e. యెరూషలేము;
    f. ప్రార్థన (సూచనలు ఉన్నప్పటికిని).
2. 1947లో దొరికగిన Dead Sea Scrolls లలో ఒక ఎస్తేరు గ్రంథము తప్ప పా.ని. లోని ప్రతి యొక్క నకలు ఉన్నాయి
3. రూతు లాగే క్రొ. ని. లో ఎస్తేరు కూడా ఎక్కడా ఉదహరింపబడలేదు
4. దీనికి వ్యాఖ్యానకుల నుండి కలగలపు సమీక్షలు ఉన్నాయి:
    a. యెరూషలేము తల్మాడు (Megilla 7a) హెబ్రీ గురుశాస్త్ర విభాగంలోని "ప్రవక్తల" భాగము మరియు "రచనలు" ముగింపుకు వచ్చినా రావచ్చు కాని తొరా మరియు ఎస్తేరు ఎన్నటికీ ముగింపుకు రావు. అవి ఎన్నటికిని నాశనము కావు ((E. J. Young నుండి తీసికొనబడింది);
    b. మధ్యయుగము (క్రీ. శ. 1204) యొక్క యూదా వ్యాఖ్యానకుడు, Maimonides ప్రాముఖ్యతలో ఇది మోషే ధర్మశాస్త్రము తరువాత స్థానము కలది అని చెపుతున్నాడు;
    c. ప్రొటెస్టంట్ సంస్కరణకర్త మార్టిన్ లూథర్ ఇది గురుశాస్త్రమునుండి తొలిగించవలసినది ఎందుకంటే ఇది చాలా వరకు యూదాతత్వము కలిగి ఉంది అని అన్నాడు (ఆయన అలాగే యాకోబు మరియు ప్రకటన గ్రంథాలను కూడా మినహాయించాలి అని కూడా అన్నాడు).
5. క్రీ. శ. 70 తరువాత పరిసయ్యులు చేత జమ్నియాలో ఎక్కువ తర్కణకు గురియైన గ్రంథాలలో ఇది ఒకటి.
6. దాదాపు క్రీ. పూ. 180 లో "the Wisdom of Ben Sirah" అని కూడా పిలువబడిన "ప్రసంగి," యొక్క గ్రంథకర్త ఎస్తేరును గురించి అసలు ఏమి చెప్పలేదు.

7. పూరీము మోషేతర విందు యొక్క మూలమును గురించి వివరించడానికి దీనిని యూదా గురుశాస్త్రములో చేర్చినట్లు కనిపిస్తున్నది (9:28-31). II మెకాబీసు 15:36 పూరీములో ఇది "the Day of Mordecai." అని పిలువబడింది.

B. ఎస్తేరు గ్రంథము *Megilloth* అని పిలువబడే ఐదు చుట్టలు/గ్రంథపుచుట్టలు యొక్క ప్రత్యేక జాబితాలో ఒక భాగమై ఉంది. ఈ ఐదు చిన్న గ్రంథాలు: రూతు, ప్రసంగి, పరమగీతాలు, విలాపవాక్యాలు మరియు ఎస్తేరు, ఇది హెబ్రీ గురుశాస్త్రము యొక్క "రచనలు" విభాగములోని భాగమై ఉన్నాయి. అవి ప్రతి ఒక్కటి సంవత్సర విందు దినాలలో చదువబడుతాయి. ఎస్తేరు పూరీములో చదవబడేది.

C. MT మరియు LXX లలో ఎస్తేరు పాఠ్యభాగము చాలా తేడాలుతో ఉన్నాయి. LXX లో ఇది చాలా నిడివిగా ఉంది మరియు ఇందులో మొర్దికయి మరియు ఎస్తేరు ప్రార్థనలు కూడా చేర్చబడి ఉంది. ఇవి యూదా గురుశాస్త్రములో సమ్మతింపబడడానికి ఇవి ఇందులో కలిపి ఉండచ్చు.

D. సంఘ కూటమిలైన Hippo (AD 393) మరియు Carthage (AD 397) క్రైస్తవ బైబిలులో ఎస్తేరు స్థానమును నొక్కిపలికింది.

## III. సాహిత్యప్రక్రియ

A. ఇది ఒక చారిత్రిక వృత్తాంతము (10:2వ. వచనములో పాఠకుడు పారసీక రాజ్య గ్రంథములోని మొర్దెకై వృత్తాంతాలను తనకు తానుగా చదవాలని ప్రోత్సహించబడింది).

B. కొంతమంది చారిత్రిక కల్పనాకథ (నవలు) ఆత్మ సత్యాన్ని బయలుపరచడానికి ఉంచబడిందని అంటారు

1. వక్రోక్తిని ఉపయోగించడం
2. జాగ్రత్తగా పన్నిన పన్నాగం
3. చరిత్రలో ప్రముఖ పాత్రలు తెలియబడలేదు

## IV. గ్రంథకర్తృత్వము

A. గ్రంథకర్త ఎవరో తెలియని ఈ గ్రంథాన్ని గురించి అనేక సిద్ధాంతాలు ఉన్నాయి:

1. Rabbi Azarias దర్యేషు I పరిపాలనకాలంలో క్రీ. పూ. చివరి ఆరవ శతాబ్దంలో ప్రవక్తైన యాయోకీము ఈ గ్రంథాన్ని వ్రాసాడని చెపుతున్నాడు.
2. తల్మాడు, Baba Bathra 15a, మహా సమాజమందిరములోని పురుషుల ఇందులోని ఎస్తేరు పాత్రను వ్రాశాడని చెపుతున్నాడు. వీరు యెరూషలేములో మొదట ఎజ్రా ప్రారంభించిన నాయక సమూహము, ఆ తరువాత ఇది మహాసభగా మారింది. "వ్రాసెను" అనే పదము ఉపయోగించబడినప్పటికిని, దీన అర్థము: "సవరించుట," "సంగ్రహించుట," లేక "సేకరించుట, అనే అర్థాలను కలిగి ఉన్నట్లుండి;
3. అలెగ్జాండ్రియా మరియు జోసెఫసు యొక్క క్లెమెంటు, Iben Esra (*Antiquities*, 11:6:1) మొర్దెకై దీనిని వ్రాశాడు అంటున్నాడు కాని ఎస్తేరు 10:3 దీనికి వైరుధ్యముగా ఉంది (ఆ తరువాత వచ్చిన సంపాదకీయుచే ఇది చేర్చబడి ఉంటే తప్ప);

4. Isidore మరియు Augustine దీనిని ఎజ్రా వ్రాశాడు అని అంటున్నారు.

B. అయితే దీని గురించి ఎవరికీ తెలియదు అనే విషయం స్పష్టము. అయితే చూడడానికి షర్షియా రాజ్యాంగముతో బాగా పరిచయమున్న పర్షియాలో బహిష్కరణలో ఉన్నయూదా ఒకడు దీనిని వ్రాసి ఉండవచ్చు.

C. ఈ తెలియని గ్రంధకర్త ఈ వాటిని ఆధారాలుగా ఉపయోగించుకొన్నాడు:

1. మొర్దెకై యొక్క జ్ఞాపకాలు, 9:20;
2. పారసీకుల చారిత్రాత్మక గ్రంధాలు, 2:23; 3:14; 4:8; 6:1; 8:13; 10:2;
3. నోటి పరంపరలను కూడా తీసికొని ఉండచ్చు, ముఖ్యంగా ఆ రాజ్యములో జరిగిన విషయాలు;
4. 9:32 యొక్క "గ్రంధము" సూచిస్తున్నదేమిటో తెలియదు.

## V. కాలము

A. ఈ గ్రంధము అహష్వేరోషు అనే పారసీక రాజు యొక్క పేరును ప్రస్తావిస్తున్నది, దీనికి పారసీక అర్థము "బలశాలి." ఈయన గ్రీకు చరిత్రలో పేరుగల హషస్త 1 (క్రీ. పూ. 486-465) అనే రాజు అని అనేకమంది పండితులు ఏకీభవిస్తున్నారు.

B. LXX మరియు జోసెఫెసు ఈయనను "అర్తహషస్త" అని చెపుతున్నారు, ఇది హషస్త యొక్క రాజ వంశమైన అర్తహషస్న I (క్రీ. పూ. 465-424)

C. ఎస్తేరు, 1వ. అధ్యాయం గ్రీసును ఆక్రమించడానికి పారసీకుల ప్రణాళికను ప్రతిబింబించవచ్చు. చరిత్రకారుడైన హెరోదతసు ద్వారా (2:8) పర్షియా గ్రీసును ఆక్రమించిందిదని మరియు క్రీ. పూ. 480లో తిరిగి పారగొట్టబడిందని మనము తెలిసికొన్నాము. ఆయన పారసీకపు రాజు స్వస్థలానికి తిరగి వచ్చి ఎక్కువ కాలం తన అతఃపురములోనే గడిపాడని కూడా తెలియజేశాడు (9:108).

D. బైబిలుపరమైన వృత్తాంతాల ప్రకారం ఈ గ్రంధాన్ని ఎజ్రా 6 మరియు 7 అధ్యాయాల మధ్యలో ఉంచి ఉండాలి. ఈ సమయానికి ఇక్కడ ఎజ్రా వృత్తాంతములో 57 సంవత్సరాల నిడివి ఉంది. ఎజ్రా అనే వ్యక్తి 7వ. అధ్యాయం వరకు పరిచయం కాబడలేదు.

E. హషస్త 1 యొక్క మరణం తరువాత కాలాన్ని ఎస్తేరు 10:1-3 తెలియజేస్తున్నది. ఈయన క్రీ. పూ. 465లో హత్యచేయబడ్డాడు.

F. క్రీ. పూ. ఐదవ శతాబ్ధము చివరి కాలం దీనికి సరిపోతున్నది ఎందుకంటే:

1. హెబ్రీలో ఎస్తేరు యొక్క నిర్మాణము దినవృత్తాంతాలు, ఎజ్రా మరియు నెహెమ్యా గ్రంధాల వలె ఉంది;
2. పారసీకము నుండి తీసికోబడ్డ పదాలు ఉన్నాయి;
3. గ్రంధకర్తకు పారసీక సంప్రాదాయాలు మరియు రాజ్యానికి సంబంధించిన జీవితమును గురించిన జ్ఞానముంది. ఉదాహరణ 1:6-8,10.

## VI. చారిత్రిక పరిస్థితులను నిర్ధారించడానికి ఆధారాలు

A. అర్తహషస్త I (క్రీ. పూ. 465-424) పరిపాలన కాలంలో వ్రాయబడిన నిప్పూరు శరాకార పలకలు క్రీ. పూ. 538 లో కోరేషు తిరగి రావడానికి అనుమతించిన తరువాత పెద్ద సంఖ్యలో ఉండిన యూదా ప్రజలు దీనిని నిర్ధారిస్తున్నారు.

B. Heroditus యొక్క చరిత్ర

1. ఎస్తేరు కధాసరళికి హాషస్త I గురించిన Heroditus యొక్క చరిత్ర సరిపోతున్నది:
   a. గ్రీసు మీద దండెత్తడానికి ప్రణాళికల కొరకు సభను పిలిపించడం;
   b. ఆయన ఓడింపబడిన తరువాత ఆయన తన అంతఃపురములోని ఎక్కవ కాలం గడపడం;
   c. హాషస్తను ఒక చపలచిత్తుడు, నిరంకుశుడు, ఆవేశపూరితమైన వ్యక్తిగా చిత్రీకరించడం.
2. ఇది, ఎలాగైనా, రెండు విధానాలను కలిగి ఉంది. Heroditus హాషస్త I యొక్క భార్య పేరును మరియు ఆమెను గురించి కూడా వివరించాడు. ఆమె పేరు Amestris, ఆమె "ఏడుగురు కుటుంబము" నుండి వచ్చింది. పారసీక రాజుకు ఏడుగురు దగ్గర మంత్రులు ఉండేవారు (1:14). Amestris హాషస్త I యొక్క గ్రీకు దండయాత్రలో పాల్గొనినదని Heroditus ప్రస్తావించాడు.

C. Persepolis యొక్క Elamite శిలాఫలకలు (దర్వేషు I మరియు హాషస్త I పరిపాలన కాలంలోనివి) మొర్దెకైని ఒక ద్వారపాలక అధికారిగా జాబితాలో ఉంచింది.

## VII. సాహిత్యభాగాలు (ప్రకరణలు)

A. NIV Study Bible యొక్క రూపురేఖ చాలా సహాయపడుతున్నది. ఎస్తేరులోని మూడు విందులను కధాసరళి అనుసరించడానికి ఒక నిర్మాణము వలె ఉపయోగించుకొంది:

1. రాజుయొక్క విందు, 1:1-2:18;
2. ఎస్తేరు విందు, 2:19-7:10;
3. పూరీము విందు, 8:10.

B. పూర్తి వివరణ బాహ్యరేఖ కొరకు ఈ క్రింది వాటిని చూడుము:

1. NIV Study Bible, పే. 719
2. *Expositor's Bible Commentary*(ఎక్స్పోజిటార్స్ బైబిల్ కామెంటరీ) , వా. 4, పే. 796

## VIII. ప్రధాన సత్యాలు

A. స్పష్టంగా ఈ గ్రంధము పూరీము యొక్క మోషేతర వార్షిక విందు యొక్క పూర్వోత్తాన్ని తెలియజేస్తున్నది (9:28-32). ఇంకో ఇతర మోషేతర యూదా విందు కేవలం హనూక మాత్రమే. NIV Study Bible పే. 176 లో మంచి చార్టు ఉంది.

B. హింసల కాలంలో దేవుని మీద విశ్వాసంగా ఉండడానికి ఇది ఒక ప్రేరణ (ముఖ్యంగా ఎవరైతే బహిష్కరణలో ఉన్నారో).

C. ఇది స్పష్టంగా చరిత్రలో దేవుని యొక్క నడిపించే హస్తాన్ని, కేవలం ఇశ్రాయేలుకు మాత్రమే కాకుండా పర్షియాకు కూడా తెలియజేస్తున్నది. ఏ దేవుని పేరు మరియు యూదుల సహజ ఆత్మపరమైన సాంప్రదాయాలను గురించి చెప్పకపోవడం (ఒక ఉపవాసము మినహా) మానవ చరిత్ర యంతటిలో దేవుని యొక్క అద్భుత ప్రభావము మరియు నడిపింపును గట్టిగా చెప్పడానికి ఒక సాహిత్య అపజయమై ఉంది (4:14).

D. కొంతమంది అయితే ఈ గ్రంధాన్ని నిబంధన సమాజాన్ని తద్వారా మెస్సయాను నాశనము చేయడానికి సాతాన చేసిన మరొక ప్రయత్నముగా చూస్తున్నారు!:

1. ఆదాము యొక్క పతనము;
2. దూతలు మానవులతో కలిసిపోవడం (ఆదికాండము 6)
3. అబ్రహాము మరియు ఇస్సాకు వారి వారి భార్యలను ఇచ్చివేయడానికి సిద్ధపడడం,
4. ఎస్తేరులో యూదా ప్రజల యొక్క నాశనము.

## IX. క్లుప్తముగా చెప్పవలసిన పదములు మరియు/లేక వచనములు మరియు వ్యక్తులు

A. పదములు మరియు వచనములు:

1. "ఏడుగురు నపుంసకులు," 1:10 (NASB & NIV)
2. "పారసీకులయొక్కయు మాదీయుల యొక్కయు ఏడుగురు ప్రధానులు" 1:14 (NIV, "ఏడుగురు ప్రముఖులు...")
3. "అది తప్పకుండునట్లు పారసీకులయొక్కయు మాదీయుల యొక్కయు న్యాయముచొప్పున నియమింపవలెను," 1:19 (NASB & NIV)
4. ఉపపతులు, 2:14 (NASB & NIV)
5. అగాగీయుడు, 3:1, 10; 8:5 (NASB & NIV)
6. పూరు, 3:7; 9:24 (NASB & NIV)
7. రాజముద్ర ఉంగరము, 3:10; 8:2 (NASB & NIV)
8. సంస్థానాధిపతి, 3:12 (NASB & NIV)
9. "బంగారపు దండము," 4:11; 5:2 (NASB & NIV)
10. "ఏబది మూరల ఎత్తుగల యొక ఉరికొయ్య," 5:14; 7:9-10 (NIV, "డెబ్బది ఐదు అడుగుల ఎత్తు")
11. "పూరీము అను ఈ దినములను," 9:28-32 (NASB & NIV)

B. క్లుప్తముగా చెప్పబడ్డ వ్యక్తులు:


1. అహష్వేరోషు, 1:1 (NIV, "హషస్త")
2. వష్తి, 1:9
3. మొర్దెకై, 2:5
4. అగాగీయుడునగు హమాను, 3:1


## X. దేశపటముల ప్రదేశములు – పటములు లేవు

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. వష్తి యొక్క నిరాకరణకు రాజాధిపతులు ఎందుకు తల్లక్రిందులైనారు (1:16-22)?
2. హనానుకు ఎందు మొర్దెకై సాగిలపడలేదు?
3. ఒక యూదుడు సాగిలపడని కారణాన్నిబట్టి యూదులందరిని హనాను నాశనము చేయాలనుకొన్నాడు?

4. యూదులను నాశనము చేయడానికి హనాను రాజుకు ఎలాంటి కారణాలు చెప్పాడు?
5. 4:1-3 లో యుదుల దుఃఖప్రదర్శన ఆచారాలను పట్టిక చేయండి.
6. ఎలా మతసిద్ధాంతపరమైన విధి 4:14కు సంబంధము కలిగి ఉంది?
7. ఎలా 8:17 వచనము ఈ గ్రంధము యొక్క ఉద్దేశ్యానికి సరిపోతుంది?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# జ్ఞానసాహిత్యానికి పరిచయము

## I. సాహిత్యప్రక్రియ

A. ప్రాచీన సమీప తూర్పుప్రాంతములోని సహజ సాహిత్యము

1. మెసొపొటేమియా (1 రాజులు 4:30; యెషయా 47:10; దాని. 2:2)
    a. సుమేరియా సామెతలపరంగాను మరియు పురాణపరంగాను జ్ఞాన పరంపరలను పెంపొందించింది (NIPPUR).
    b. బబులోను యొక్క సామెతలపరమైన జ్ఞానము యాజకుడు/మాంత్రికుడులతో సంబంధింపబడింది. ఇది నీతివైపుగా గురి ఉంచలేదు. ఇశ్రాయేలీయులలో పెంపొందింపబడినట్లు సాహిత్రప్రక్రియ కాదు.
    c. అష్షూరుకు కూడా అహిక్వారు యొక్క బోధలు అనే జ్ఞాన సాంప్రదాయము ఉంది. ఈయన సన్హేరీబుకు సలహాదారుడు (క్రీ. పూ. 704-681).
2. ఐగుప్తు (1 రాజులు 4:30)
    a. దాదాపు క్రీ. పూ. 2450లో వ్రాయబడిన “"The Teaching for Vizier Ptah-hotep". ఆయన బోధలు పేరాగ్రాఫులుగా ఉన్నాయి, సామెతల రూపంలో కాదు. అవి ఒక తండ్రి తన కుమారునికి వలె ఉన్నది, అలాగే దాదాపు క్రీ. పూ. 2200 లో వ్రాయబడిన "The Teachings for King Meri-ka-re," కూడా అలాగే ఉంది.
    b. దాదాపు క్రీ. పూ. 1200 వ్రాయబడిన Amen-em-opet యొక్క జ్ఞానము, ఇది సామె. 22:17-24:22 లాగానే ఉంది.
3. ఫోనేషియా
    a. యుగారిటు యొక్క పరిశోధనలు ఫోనేఫియా మరియు హెబ్రీ జ్ఞానమునకు, ప్రత్యేకించి భౌతికానికి చాలా దగ్గర సంబంధము ఉన్నట్లు కనుగొన్నాయి. బైబిలుసంబంధిత జ్ఞాన సాహిత్యములోని అనేక అసహజ రూపకాలు మరియు అరుదైన పదాలు ఇప్పుడు Ras Shamra (Ugarit) లోని పురావస్తుశాస్త్ర పరిశోధనల వలన అర్థమవుతున్నాయి.
    b. పరమగీతాలు చాలా వరకు దాదాపు క్రీ. పూ. 600 ప్రాంతంలో వ్రాయబడిన *wasps* అని పిలువబడే ఫోనేషీయుల వివాహ గీతికలు వలె ఉన్నాయి.
4. కనాను (యిర్మీయా 49:7; ఓబద్యా 8) – Albright హెబ్రీ మరియు కనానీయుల జ్ఞాన సాహిత్యము ప్రత్యేకంగా క్రీ. పూ. 15వ. శతాబ్దములో వ్రాయబడిన యుగారిటు నుండి Ras Shamra పాఠ్యభాగాలకు చాలా పోలికలు ఉన్నట్లు బయలుపరచాడు.
    a. తరచూ అవే పదాలు జతపదాలుగా కనిపిస్తాయి
    b. వెనుకనుండి ముందుకు చదివే పదాలు ఉన్నాయి
    c. అతిలేఖనాలు కలిగి ఉన్నాయి
    d. సంగీతానికి సంబంధించిన స్వరలిపి ఉంది
5. బైబిలుసంబంధిత జ్ఞాన సాహిత్యములో అనేక ఇశ్రాయేలేతర రచనలు ఉన్నాయి:
    a. ఏదోము నుండి యోబు
    b. మాసా నుండి అగరు (సౌదిఅరేబియాలోని ఒక ఇశ్రాయేలీ రాజ్యాము (చూ. ఆదికాండము 25:14 మరియు 1 దిన. 1:30)

c. మూసా నుండి లెమూయేలు

B. సాహిత్య లక్షణాలు

1. ప్రధమంగా రెండు వివిధ రకాలు

a. సామెతలపరమైనవి (మొదట్లో మౌళిఖమైనవి)

(1) చిన్నివి

(2) ఆచారపరంగా సులువుగా అర్ధంచేసికోబడగలవు (సహజానుభవము)

(3) మెదడకు మేత – సత్యవ్యాఖ్యలను దాచిపెట్టడం

(4) సహజంగా వ్యతిరేకపదాలు ఉపయోగించడం

(5) సహజంగా వాస్తవాలు కాని ప్రతిసారి ప్రత్యేకించి ఆచరణములో లేనివి

b. యోబు, ప్రసంగి మరియు యోనా వంటి అభివృద్ధి చెందిన నిడివిగల ప్రత్యేక అంశాలు, సాహిత్యకృత్యాలు (సహజ వ్రాతలు)..

(1) ఏకభాషణలు

(2) సంభాషణలు

(3) వ్యాసాలు

(4) ఇవి ఎక్కువుగా జీవితానికి సంబంధించిన ప్రధాన ప్రశ్నలు మరియు మర్మములతో వ్యవహరిస్తాయి

(5) సాధువులు మతసిద్ధాంతపరమైన యధాస్థితిని సవాలు చేయడానికి ఇష్టపడ్డారు!

c. జ్ఞానము యొక్క మానవీకరణము (ఎప్పుడూ స్త్రీ మానవీకరణము). జ్ఞానపదము స్త్రీలింగము.

(1) సామెతల జ్ఞానము తరచూ ఒక స్త్రీవలె చెప్పబడింది

a) నిశ్చయంగా:

1) 1:20-33

2) 8:1-36

3) 9:1-6

b) వ్యతిరేకంగా:

1) 7:6-27

2) 9:13-18

(2) సామెతలు 8:22-31 లోని జ్ఞానము దేవుడు సమస్తాన్ని సృష్టించుట ద్వారా సృష్టి యొక్క మొదటి సంతానము వలె మానవీకరణము చేయబడింది (3:19-20). చూడడానికి ఇదే యోహాను 1:1 లో మెస్సయ అయిన యేసును సూచించడానికి యోహాను యొక్క "లోగోస్" అనే పద ప్రయోజనానికి పూర్వపరము అయినట్లుంది.

(3) దీనిని ప్రసంగి 24 లో కూడా చూడగలం.

2. ఈ సాహిత్యం ధర్మశాస్త్రము మరియు ప్రవక్తలకు ప్రత్యేకించబడింది, ఇందులో ఇది వ్యక్తిని సంబోధించింది, ప్రజలను కాదు. ఇక్కడ చారిత్రాత్మక లేక ఆచార సంబంధ సూచనలు లేవు. ప్రధమంగా ఇది అనుదిన, విజయవంతమైన, ఆనందభరిత, నీతి జీవితం మీద గురి ఉంచింది.

3. నిర్మాణంలో బైబిలుకు సంబంధించిన జ్ఞాన సాహిత్యము దీని ఇరుగుపొరుగు సాహిత్యాల వలె ఉంది కాని దీనిలోని అంశాలు వేరుగా ఉన్నాయి. బైబిలు సంబంధిత జ్ఞానమంతా ఒకే ఒక సత్యదేవుని పునాది మీద ఆధారపడి ఉంది (చూ.

యోబు 12:13; 28:28; Prov. 1:7; 9:10; Ps.111:10). (బబులోనులో ఇది అప్సు, ఈయ లేక మర్దుకు. ఐగుప్తులో ఇది తోతుగా ఉండేది.)

4. హెబ్రీ జ్ఞానము చాలా ఆచరణీయము. ఇది అనుభవము మీద ఆధారపడింది, ప్రత్యేక బయలుపాటు మీద కాదు. ఇది వ్యక్తిగత జీవితాలు విజయవంతము కావడం మీద గురి ఉంచింది (జీవితానికి సంబంధించినది అంతా: దేవునికి సంబంధించినది మరియు లౌకికమునకు సంబంధించినిది). ఇది దైవిక "లోకజ్ఞానము."
5. జ్ఞాన సాహిత్యము మానవ కారణాలు, అనుభవం మరియు గమనింపులను ఉపయోగించుకొనుట వలన ఇది విశ్వజనీనము, సంస్కృతుల ప్రవాహితము. ఇది ఏకదేవత్వ మత ప్రాపంచిక కోణము, తరచూ ఇది చెప్పబడలేదు, ఇది ఇశ్రాయేలీయుల జ్ఞాన బయలుపాటును రూపొందించింది.

## II. వీలకాగల మూలాలు

A. ఇశ్రాయేలీయులలో జ్ఞానసాహిత్యము ఒక ఇతర బయలుపాటు నిర్మాణాలకు ప్రత్యామ్నాయంగా లేక సమతౌల్యముగా అభివృద్ధి చెందినది. (యిర్మియా 18:18; యెహె. 7:26)

1. యాజకుడు – ధర్మశాస్త్రము – నిర్మాణము (సామూహికము)
2. ప్రవక్త – మౌలిఖము – ప్రేరణ (సమూహికము)
3. యోగి – జ్ఞానము – అభ్యాసము, అనుదిన జీవిత విజయము (వ్యక్తిగతము)
4. ఇశ్రాయేలీయులలో స్త్రీ ప్రవక్తలుండినట్లు, ఇక్కడ స్త్రీ సన్యాసులు కూడా ఉండినారు (చూ. 2 సమూ. 14:1-21; 20:14-22).

B. ఈ రకమైన సాహిత్యము చూడడానికి ఈ క్రింది వాటినుండి అభవృద్ధి చెంది ఉండచ్చు:

1. చలిమంటల చుట్టూర చెప్పుకొనే జానపద కథలు
2. కుటుంబ పరంపరాలు మగ పిల్లలకు అందించడం
3. రాజ అంతఃపురాలలో వ్రాయబడిట, బలపరచబడుట:
   a. దావీదు కీర్తనలకు జతచేయబడ్డాడు
   b. సొలొమోను సామెతలకు జతచేయబడ్డాడు
   c. హిజ్కియా జ్ఞాన సాహిత్యాన్ని సంగ్రహించడానికి జతచేయబడ్డాడు.

## III. ఉద్దేశ్యము

A. ఇది ప్రధానంగా ఆనందము మరియు గెలుపుల మీద "ఎలా" గురి ఉంచాలనే అంశము. దీని గురిలో ప్రధానమైనది వ్యక్తిగతము. ఇది వీటి మీద ఆధారపడి ఉంది:

1. మునుపటి తరాల యొక్క అనుభవము,
2. జీవితంలో కార్యకారణ సంబంధము.

B. సత్యాన్ని అందించి మరియు తదుపరి తరాల యొక్క నాయకులు మరియు పౌరులకు శిక్షణ ఇవ్వడమనేది సమాజము యొక్క విధానమై ఉంది.

C. ప్రతిసారి తెలియజర్చబడనప్పటికి, పా.ని. యొక్క జ్ఞానము మొత్తము జీవితము వెనుక నిబంధన దేవునిని చూస్తున్నది.

D. సాంప్రదాయక మత సిద్ధాంతాన్ని సవాలు మరియు సమతౌల్యము చేయుటకు ఇది ఒక విధానము. సన్యాసులు పాఠ్య గ్రంధాల సత్యాలుకు కట్టుబడక స్వతంత్రముగా ఆలోచించేవారు. వారు "ఎందుకు," ఎట్ల," "అయితే ఏంటి?" అనే అడగగల ధైర్యమున్న వారు.

IV. వ్యాఖ్యానించడానికి కీలకములు

A. సంక్షిప్తి సామెత వ్యాఖ్యలు

1. సత్యాన్ని తెలియజేయడానికి ఉపయోగింపబడిన సహజ జీవిత అంశాల కొరకు చూడండి.
2. ప్రధాన సత్యాన్ని సమాన్య నిర్ధారక వాక్యములో తెలియజేయండి.
3. సందర్భము సహాయపడదు కనుక ఇదే అంశము మీద ఇవ్వబడిన సమాంతర వాక్యభాగాల కొరకు చూడండి.

B. పొడవైన సాహిత్య భాగాలు

1. రూఢిగా పూర్తి కేంద్రీయక సత్యాన్ని తెలియజేయాలి.
2. సందర్భము నుండి వచనాలను వేరు చేయకండి.
3. వ్రాయడానికి చారిత్రాత్మక సందర్భము లేక కారణము కొరకు వెతకండి.

C. కొన్ని సమాన్య వ్యాఖ్యాన తప్పులు (Fee & Stuart, *How to Read the Bible for All It Is Worth* (హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్ ఈజ్ వోర్త్), పే. 207)

1. ప్రజలు జ్ఞాన గ్రంధాన్ని పూర్తిగా చదవరు (యోబు మరియు ప్రసంగి వలె), దాని కేంద్రీయ సత్యమును పరిశీలించరు కాని దాని సందర్భము నుండి గ్రంధభాగాన్ని వేరుచేసి, ఆధునిక జీవితానికి దానిని ఉన్నది ఉన్నట్లు అన్వయించుకొంటారు.
2. ప్రజలు దీని సాహిత్య ప్రక్రియ యొక్క ప్రత్యేకతను అర్థం చేసికోరు. ఇది ప్రాచీన సమీప తూర్పు సాహిత్యము యొక్క గొప్ప సంఘటితము మరియు సాదృశ్యమై ఉంది.
3. సామెతలు సర్వజనీన సత్యవాక్యాలు. అవి అన్ని విషయాలలో, అన్ని కాలాలలో

V. బైబిలుకు సంబంధించిన ఉదాహరణలు

A. పాతనిబంధన

1. యోబు
2. కీర్తనలు 1, 19, 32, 34, 37, 49, 73, 104, 107, 110, 112, 127-128, 133, 147, 148
3. సామెతలు
4. ప్రసంగి
5. పరమగీతాలు
6. విలాపవాక్యాలు
7. యోనా

B. అదనపు గురుశాస్త్రమునకు సంబంధించనవి

1. Tobit (తొబితు)
2. Wisdom of Ben Sirah (ప్రసంగి)
3. సొలొమోను యొక్క జ్ఞానము (జ్ఞానగ్రంధము)
4. IV Maccabees (మెకాబీసు)

C. క్రొత్త నిబంధన

1. యేసు యొక్క సామెతలు మరియు ఉపమానాలు
2. యాకోబు గ్రంధము

# హెబ్రీ పద్యకావ్యము

## I. పరిచయము

A. పాతనిబంధనలో 1/3 వ వంతు ఈ సాహిత్యమే ఉంటుంది. ప్రాముఖ్యముగా ''ప్రవచనాలు'' (అన్నీ అయితే హగ్గయి మరియు మలాకీలు పద్యాలను కలిగి ఉంటాయి) మరియు ''రచనలు'' బాగాలు సహజముగా హీబ్రూ వాక్యాలు కలిగి ఉంటాయి.

B. ఇంగ్లీషు పద్యకావ్యానికి ఇది భిన్నముగా ఉంటుంది. ఇంగ్లీషు పద్యాలు గ్రీకు మరియు లాటిన్ నుండి పెంపొందాయి, ఇవి ప్రధానంగా శబ్ద ఆధారితాలు. హీబ్రూ పద్యకావ్యాలు ఎక్కువ కనానీయుల పద్యకావ్యాలతో పోలిక కలిగి ఉంటాయి. తూర్పు సమీప ప్రాంతాలలో ఉచ్ఛారణ వరుసలు లేక ప్రాసలు ఉండవు (అయితే తాళము ఉంటుంది).

C. యుగారితులో పురావస్తు శాస్త్రముచే కనుగొనబడిన ఉత్తర ఇశ్రాయేలు (Ras Shamra) పా.ని. పద్యకావ్యాన్ని అర్థము చేసికొనుటకు చాలా సహాయము చేసింది. క్రీ.పూ. 15వ. శతాబ్దములో నుండి ఉన్న ఈ పద్యకావ్యముకు బైబిలు పద్యకావ్యమునకు స్పష్టమైన సాహిత్య సంబంధము కలిగి ఉంది.

## II. పద్యకావ్యము యొక్క సహజలక్షణాలు

A. ఇది సంఘటితము

B. ఇది సత్యాన్ని, భావాలను లేక అనుభవాలను ఊహారూపంలో వివరిస్తుంది

C. ఇది ప్రాథమికంగా వ్రాయబడింది, చెప్పబడింది కాదు. ఇది ఉన్నతముగా నిర్మించబడింది. దీని నిర్మాణము క్రింది విధంగా తెలియపరచబడింది.

1. సమతౌల్యము కలిగిన వరుసలు (సంవాదిత్వము)
2. శబ్దవిన్యాసము

## III. నిర్మాణము

A. Bishop Robert Lowth తన పుస్తకము, *Lectures on the Sacred Poetry of the Hebrew* (లెక్చర్స్ ఆన్ ది సేక్రెడ్ పొయెట్రీ ఆఫ్ ది హీబ్రూస్) (1753) లో ఆలోచనలను సమతౌల్య వరుసలలో ఉంచిన మొదటి బైబిలు పద్యకావ్యము వ్రాసాడు. అనేక ఆధునికి ఇంగ్లీషు తర్జుమాలు చూపించడానికి వరుస పద్యకావ్యాలను రూపనిరూపణ చేశాయి.

1. పర్యాయపదాలు – వివిధ రకాల పదాలను ప్రయోగించి ఒకే భావాన్ని తెలియజేసిన వరుసలు
   a. కీర్తనలు 3:1; 49:1; 83:14; 103:3
   b. సామెతలు 20:1
   c. యెషయా 1:3
   d. ఆమోసు 5:24
2. విరుద్ధమైనవి – వ్యత్యాసము లేక సానుకూల లేక ప్రతికూల ధోఋణుల ద్వారా వ్యతిరేక భావాలను తెలియజేసే వరుసలు:
   a. కీర్తనలు 1:6; 90:6

b. సామెతలు 1:6, 29; 10:1,12; 15:1; 19:4

3. సంయోగిత – తదుపరి రటోయే వరుసలు భావాన్ని పెంపొందిస్తాయి – కీర్త. 1:1-2; 19:7-9; 29:1-2

B. A. Briggs in his book, *General Introduction to the Study of Holy Scripture* (జనరల్ ఇంట్రొడక్షన్ టు ది స్టడీ ఆఫ్ హోలీ స్క్రిప్చర్) (1899) హీబ్రూ పద్యకావ్యము పరిశీలలో మరొక స్థాయికి వెళ్ళింది:

1. చిహ్నమైన – ఒక ప్రకరణము అక్షరాక్షరము, రెండవది సాదృశ్యము, కీర్త. 42:1; 103:3.
2. విశేషదశ లేక మెట్ల-లాగా-వాక్యాలు ఆరోహణ తీరులో చెప్పబడ్డాయి, కీర్త. 19:7-14; 29:1-2; 103:20-22.
3. అంతర్ముఖమైన – వరుస వాక్యాలు, సహజముగా కనీసము నాలుగు, 1 కి 4 మరియు 2 కి 3 తో అంతర్మిణాల ద్వారా సంబంధము కలిగి ఉంటాయి, కీర్త. 30:8-10a

C. G. B. Gray తన పుస్తకము, *The Forms of Hebrew Poetry* (ది ఫార్మ్స్ ఆఫ్ హీబ్రూ పొయిట్రీ) (1915) సమతౌల్య వాక్యాల విధానము క్రింది వాటి ద్వారా మరింది పెంపొందించింది.

1. పూర్తి సమతౌల్యత – మొదటి వరుసలో వచ్చిన ప్రతి పదము రెండవ వరుసలో ఒక పదము ద్వారా మళ్ళీ లేక సమతౌల్యముగా చెప్పబడడము – కీర్త. 83:14 మరియు యెషయా 1:3
2. వాక్యము ఒకే పొడవు లేనప్పుడు అసంపూర్తి సమతౌల్యత, కీర్త. 59:16; 75:6

D. సహజముగా శబ్ద నమూనా రకాలు ఉంటాయి, అయితే తూర్పు పద్యకావ్యములో ఇవి ఎక్కువగా కనిపించవు

1. అక్షరమాల పైన విన్యాసాలు (బంధకావ్యము)
2. హల్లుల మీద విన్యాసము (అనుప్రాస)
3. అచ్చుల మీద విన్యాసము (స్వారవృత్తి)
4. పదాలను తిరిగి ప్రయోగించుట మీద విన్యాసము (వాక్యశ్లేష)
5. ఒకే విధంగా వినిపించే పదాల మీద విన్యాసము (శ్లేషార్థక శబ్దము)
6. ప్రత్యేక ప్రారంభము మరియు ముగింపు (సంఘటితము)

E. పాతనిబంధనలో అనేక రకాల పద్యకావ్యాలు ఉన్నాయి. కొన్ని అంశ సంబంధితాలు, కొన్ని నిర్మాణ సంబంధతాలు:

1. సమర్పణ గీతాలు – సంఖ్యా. 21:17-18
2. పనికి సంబంధించిన గీతాలు – (న్యాయా. 9:27లో సూచించబడింది కానీ వ్రాయబడలేదు); యెషయా 16:10; యిర్మియా 25:30; 48:33
3. వీరగాధలు – సంఖ్యా. 21:27-30; యెషయా 23:16
4. తాగుడు పాటలు – వ్యతిరేకార్థక, యెషయా 5:11-13; ఆమోసు 6:4-7 మరియు సానుకూలార్థక, యెషయా 22:13
5. ప్రేమ పద్యాలు – పరమగీతాలు, వివాహ రహస్యాలు – న్యాయా. 14:10-18, వివాహ గీతాలు – కీర్తనలు 45
6. విలాపాలు/విషాదగీతికలు - (2 సమూ. 1:17; మరియు 2 దిన. 35:25; 2 సమూ. 3:33; కీర్త. 27:28; యిర్మియా 9:17-22; విలాపవాక్యాలు; యెహెజ్కేలు 19:1-14; 26:17-18; నెహెమ్యా 3:15-19 లలో సూచించబడింది, వ్రాయబడలేదు)
7. యుద్ధగీతాలు – ఆ.కా. 4:23-24; నిర్గ. 15:1-18,20; సంఖ్యా 10:35-36; 21:14-15; యెహోషువా 10:13; న్యాయా. 5:1-31; 11:34; 1 సమూ. 18:6; 2 సమూ. 1:18; యెషయా 47:1-15; 37:21
8. నాయకుల ప్రత్యేక ఆశీర్వాదాలు లేక దీవెనలు – ఆదికాండము 49; సంఖ్యా. 6:24-26; ద్వితీయోపదేశకాండము 32; 2 సమూ. 23:1-7

9. దివ్యజ్ఞాన పాఠ్యాలు – బిలాము, సంఖ్యా. 24:3-9
10. పవిత్ర పద్యాలు – కీర్తనలు
11. బంధకావ్య పద్యాలు – కీర్తనలు 9; 34; 37; 119; సామె. 31:10 సగం మరియు విలాపవాక్యాలు 1-4
12. శాపాలు – సంఖ్యా. 21:22-30
13. ఎత్తిపొడుపు పద్యాలు – యెషయా 14:1-22; 47:1-15; యెహెజ్కేలు 28:1-23

## IV. హీబ్రూ పద్యకావ్యాన్ని విశ్లేషించడానికి మార్గదర్శకాలు

A. చరణము లేక శ్లోకము యొక్క కేంద్ర సత్యము కొరకు చూడుము (గద్యభాగములో ఇది ఒక పేరాగ్రాఫ్ లాంటిది). పద్యాలను చరణాలగా మొదట గుర్తించింది RSV. ఇది మొదటి ఆధునికి తర్జుమా. అంతర్దృష్టి తోడ్పాటుకు ఆధునిక తర్జుమాలను పోల్చిచూడండి.

B. అలంకారికి భాషను గుర్తించి, గద్యములో దీనిని తెలియజేయండి. ఈ రకమైన సాహిత్యము చాలా వరకు సంఘటితము, ఎక్కువ భాగము పాఠకుని పూరింపుకు వదిలివేయబడ్డాయని గుర్తించుకోండి.

C. నిడివైన అంశ-ఆధారిత పద్యాలను వాటి సహిత్య సందర్భాలతో (తరచూ మొత్తము గ్రంథము) మరియు చారిత్రాత్మక పరిస్థితులతో సంబంధింపజేయడానికి మరచిపోకండి.

D. న్యాయాధిపతులు 4 మరియు 5 అధ్యాయాలు పద్యకావ్యము ఎలా చరిత్రను తెలియజేస్తున్నదో తెలుసుకొనుటకు చాలా సహాయపడుతాయి. ఒక సంఘటనను గురించి న్యాయాధిపతులు 4వ. అధ్యాయం గద్యభాగముగాను 5వ. అధ్యాయం పద్యకావ్యముగాను ఉంది (అలాగే నిర్గమకాండము 14 & 15 పోల్చిచూడుము).

E. అంతర్లీనమైన సంవాదిత్వము యొక్క రకాన్ని, అవి పర్యాయపదాలైనా, విరుద్ధమైనవైనా లేక సంధితమైనవైనా గుర్తించడానికి ప్రయత్నించండి. ఇది చాలా ముఖ్యము.

# యోబు గ్రంధానికి పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

A. గ్రంధానికి దీని ప్రధాన ప్రాత్ర యొక్క పేరు పెట్టబడింది. యోబు అనేది ఒక సర్వసాధారణమైన పేరు. దీని అర్ధము ఈ క్రింది విధంగా విశ్లేషించబడింది.

1. "త్రండి ఎక్కడ ఉన్నాడు"
2. "ఒక శత్రువు"
3. "పశ్చాత్తాపపడిన వ్యక్తి"

B. ఇది ఒక బలమైన, కళాత్మక, అర్థవంతమైన గ్రంధము:

1. లూధర్ "ఏ గ్రంధము లేనంత అద్భుతమైన మరియు మహత్తైనది" అని అన్నాడు.
2. టెన్నిసన్ "ప్రాచీనులకైనా లేక ఆధునికులకైనా ఉన్నతమైన పద్యము" అని అన్నాడు.
3. కార్నిలే "దీనికి సమానమైన యోగ్యత గలది బైబిలు నందుకాని బయటగాని మరొకటి లేదు" అని అన్నాడు.

## II. కననైజేషను

A. ఇది హెబ్రీ గురుశాస్త్రగ్రంధములో రచనల విభాగంలో ఉంది.

B. ద్వితీయోపదేశకాండము గ్రంధము తరువాత కొన్ని హెబ్రీ MSS లలో కనిపిస్తున్నది ఎందుకంటే యోబు మరియు అబ్రహాము రెండూ ఒకే చరిత్రాత్మక వాతావరణానికి సరిపోతాయి.

C. బైబిలు యందలి పద్యకావ్య గ్రందాలలో యోబు ప్రస్తుతము ఉంచబడిన స్థలము వల్గేటు చేత ప్రారంభించబడి, Council of Trent చేత స్థిరపరచబడింది.

## III. సాహిత్యప్రక్రియ

A. ప్రాచీన సమీప తూర్పు ప్రాంతాలలో "జ్ఞాన సాహిత్యము" అని సర్వసాధారణంగా పిలువబడే సాహిత్య ప్రక్రియలో ఒక భాగమై ఉంది.

B. గద్యకావ్య ప్రారంభముతో (1-2) మరియు ముగింపుతో (42) ఉండి, ప్రధానంగా ఈ గ్రంధము పద్యకావ్యమైనందున దీని సాహిత్య ప్రక్రియను గురించి పండితులలో అనేక తర్కణలు ఉన్నాయి:

1. చారిత్రాత్మకమైన వృత్తాంతము
2. తాత్విక/మత సిద్ధాంతాల యొక్క నాటకీయ ప్రదర్శన
3. ఒక ఉపమానము

C. యోబుకు ఈ క్రింది వాటితో కొంత కొంత సాహిత్య పోలికలు ఉన్నాయి (కాని సిద్ధాంతపరంగా కాదు):

1. దాదాపు క్రీ. పూ. 2000 కాలము నుండి ""Sumerian Job" అని పిలువబడే సుమేరియ రచనలు

a. ఉత్తమపురష పిర్యాదు

b. అన్యాయంగా పడే శ్రమలను గురించి

c. దేవుని చేత త్రోసివేయబడడం

d. న్యాయస్థాన తీర్పు కొరకు విన్నపము

e. పాపము బయలుపరచబడుట

2. "I Will Praise the Lord of Wisdom" అని పిలువబడే బబులోనీయుల రచన. కొన్నిసార్లు ఇది "Babylonian Job" అని కూడా పిలువబడింది, ఇది దాదాపు క్రీ. పూ. 1300-1100 ప్రాంతంలో వ్రాయబడింది.

a. ఉత్తమపురుష ఏకభాషణ

b. దేవునిచే విడిచిపెట్టబడి మరియు స్నేహితులచే తృణీకరించబడి

c. ఆరోగ్యము మరియు సంపద యొక్క చివరి పునరుద్ధణ

3. "Dialogue About Human Misery" అని పిలువబడే బబులోనీయుల రచన. కొన్నిసార్లు ఇది "Babylonian Theodicy" అని కూడా పిలువబడింది, ఇది దాదాపు క్రీ. పూ. 1000 ప్రాంతంలో వ్రాయబడింది.

a. శ్రమలను గురించిన పది ఆజ్ఞల బంధకావ్యము

b. శ్రమనొందువాడు మరియు స్నేహితుని మధ్యలో

c. స్నేహితులు సాంప్రదాయ దృష్టికోణాలతో ప్రతివాదము చేయుచున్నారు, శ్రమపడేవారు ఇలాంటి సమస్యలనే, దుర్మార్గులు సంపన్నులు కావడం లాంటి వాటినే చూపిస్తున్నారు

d. ఒకప్పటికి అన్ని సమస్యలు కూడా మానవ విఫలతవలననే వస్తాయి

4. "Protests of the eloquent Peasant" అని పిలువబడే ఐగుప్తీయ రచన.

5. "Dispute with His Soul of One Who is Tired of Life." అని పిలువబడే ఐగుప్తీయ రచన. ఇది "Dispute Over Suicide" అని కూడా పిలువబడింది.

D. ఈ గ్రంథములో అనేక రకాల సాహిత్రప్రక్రియలు ఉన్నాయి. ఇది ఏ ఒక రకములోకి కూడా ఇమడదు.

1. ఏకభాషణ/ఆత్మగతభాషణ

2. సంభాషణ

a. స్నేహితులు

b. యెహోవా

3. ప్రారంభ మరియు ముగింపు గద్యకావ్యము

## IV. గ్రంధకర్తృత్వము

A. ఈ గ్రంధము యొక్క గ్రంధకర్త ఎవరో తెలియదు.

B. Baba Bathra 14b ఈ గ్రంధాన్ని మోషే వ్రాశాడు అని అంటున్నది. కొన్ని హెబ్రీ చేతిప్రతులు మరియు సిరియాక్ తర్జుమా, పెషిట దీనిని ద్వితీయోపదేశ కాండము తరువాత ఉంచింది.

C. ఒక యూదా తత్వవేత్త యోబు యొక్క జీవిత చారిత్రను తీసికొని, దానిని సవరించి, అందులో నుండి తత్వమును మరియు సిద్ధాంతపరమైన సత్యాన్ని బోధించి కూడా ఉండే అవకాశముంది.

D. కొంతమంది పండితులు ఈ పద్యము, 3-41 అధ్యాయాలు ఒక ప్రాచీన గ్రంధకర్త వ్రాయగా, గద్యభాగము (1-2) మరియు ఉపసంహారం (42) ఆ తరువాత కొంతకాలానికి మరొక గ్రంధకర్త చేత జతచేయబడి ఉండవచ్చునని నొక్కిచెపుతున్నారు.

ఏది ఏమైనా, ఆధునికులమైన మనము ప్రాచీన సమీప తూర్పు ప్రాంత రచనా విధానాన్ని మరియు సాంకేతికతను ప్రాశ్చాత్య సంస్కృతి అర్ధంచేసికోలేదని గుర్తుపెట్టుకోవలసిన అవసరము ఉంది. Code of Hammurabi మధ్యలో గద్యకావ్యముతో ప్రారంభము మరియు ముగింపు పద్యకావ్యము కలిగి ఉంది.

E. ఒక వ్యక్తిగా యోబు

1. యోబు ఒక తొలి చారిత్రిక వ్యక్తి ఎందుకంటే:

a. ఈయన యెహెజ్కేలు 14:14, 20 మరియు యాకోబు 5:1 లో చెప్పబడ్డాడు

b. ఇదే వ్యక్తి కాకపోయినా, ఆయన పేరు Armarna పాఠ్యభాగాలు; the Egyptian Execration పాఠ్యభాగాలు; Mari పాఠ్యభాగాలు, and Ugaritic పాఠ్యభాగాలలో కనిపిస్తున్నది.

c. 42:11 లోని కనిపించే ఏకభాషణం, *kesitah* ఇంకా కేవలం ఆది. 33:19 & యెహో. 24:32 లో మాత్రమే కనిపిస్తున్నది

2. యోబు స్పష్టంగా యూదుడు కాదు

a. యోబు మరియు తన స్నేహితులు వారి సంభాషణలలో దేవునికి సహజ పేర్లను ఉపయోగించారు

(1) *Elohim* (దేవుడు) 1-2 అధ్యాయాలు మరియు 20, 28, 32, 34, 38

(2) *El* (దేవుడు) అనేక సార్లు

(3) *Shaddai* (సర్వశక్తిమంతుడు) అనేక సార్లు

b. ఏదోము నుండి వచ్చిన జ్ఞానమంతుడైన వాని వలె కనిపిస్తున్నాడు

(1) ఊజు (ఆది. 36:28; యిర్మియా 25:20; విలా. 4:21)

(2) తేమాను (ఆది. 36:11)

(3) "తూర్పుదిక్కు మనిషి" తో పోల్చబడుట (యోబు 1:3; యూదా 6:3,33; యోషయా 11:14; యెహి. 25:4,10)

## V. కాలము

A. ఈ గ్రంధము యొక్క చారిత్రిక వాతావరణం క్రీ. పూ. రెండవ సహస్రాబ్ది యొక్క పితృపారంపర కాలానికి సరిపోతున్నది. దీనికి కొన్ని ఉదాహరణలు:

1. యోబు తన కుటుంబానికి ఒక యాజకునివలె ప్రవర్తించాడు (1:5)
2. యోబు యొక్క దీర్ఘాయుషు – 140+ సంవత్సరాలు (42:16)
3. సాధుజంతువలన మేపు అర్ధ దేశ సంచారి జీవితం.
4. సెబాయీయ మరియు కల్దీయుల యొక్క దేశ సంచారము చేసే బందిపోటు తెగలు (1:15,17)
5. యోబు సంవత్సరములో కొంత భాగము పట్టణములో మరి కొంత భాగము తన పశువులను మేపుతూ ఉండినాడు.

B. దీని సాహిత్యప్రక్రియ గ్రంథము యొక్క కాలాన్ని జ్ఞాన సాహిత్యము పెంపొందింపబడుతున్న కాలములో వ్రాయబడినట్లు తెలియజేస్తున్నది. ఇది బహుశా దావీదు కాలమునుండి యూదా రాజులు, ప్రత్యేకించి హిజ్కియా కాలములో కావచ్చు.

C. R.K. Harrison ఈ గ్రంథము వ్రాయబడిన కాలము క్రీ. పూ. ఐదవ శతాబ్దము తరువాత అయి ఉండదని విశ్వసిస్తున్నాడు, ఇది ఆధారాలకు సరిగ్గా సరిపోతున్నది.

VI. చారిత్రాత్మక వాతావరణం

A. ఊజు అనేది ఎక్కడున్నదో మనకు తెలియదు. దీనికి రెండు ప్రధాన సిద్ధాంతాలు ఉన్నాయి:

1. ఏదోము దేశమందు

a. ఇది దీని జ్ఞానులకు ప్రసిద్ధి, యిర్మీయా 49:7

b. ముగ్గురు స్నేహితులలలో ఒకరు ఏదోములోని తమాను పట్టణమునకు సంబంధించిన వాడు. దీనికి వంశములోని ఏశావు పేరు పెట్టబడింది, ఆది. 36:15

c. ఊజు హోరీయుడూప శేయీరు వంశము వలె చెప్పబడింది, చూ. ఆది. 36:20-30. ఈ ప్రజలు ఏదోము ప్రదేశానికి సంబంధించిన వారు.

d. విలా. 4:21 లో ఊజు ఏదోమువలె గుర్తింపబడింది.

2. ఆరాము ప్రదేశములో

a. యోబులో అరామికు సాహిత్య శైలి మరియు పదములు ప్రబలమై ఉన్నాయి

b. కల్దీయ దోపిడీదారులు ఉన్నారు 1:17.

c. ఆది. 10:23 ఊజును ఆరాముతో కలిపింది, చూ. ఆది. 22:20-22.

3. ఊజు అనే పేరు పాలస్తీన తూర్పున ఉన్న అనేక తెగలు ఉత్తరమున ఆరాము నుండి దక్షణమున ఎదోము వరకు ఆవరించుకొని ఉంది.

## VII. సాహిత్య భాగాలు

A. గద్యకావ్య ప్రారంభము (పరలోక సమూహాలు), 1-2

B. యోబు యొక్క స్నేహితులు, 3:37

1. యోబు యొక్క విచారము, 3

2. సంభాషణ యొక్క మూడు వృత్తాలు, 4-31

a. మొదటి వృత్తము, 4-14

| | |
|---|---|
| (1) ఎలీఫజు, 4-5 | (4) యోబు, 9-10 |
| (2) యోబు, 6-7 | (5) జోఫరు, 11 |
| (3) బిల్దదు, 8 | (6) యోబు 12-14 |

b. రెండవ వృత్తము, 15-21

| | |
|---|---|
| (1) ఎలీఫజు, 15 | (5) జోఫరు |

(2) యోబు, 16-17 (6) యోబు, 21

(3) బిల్దాదు, 18

(4) యోబు 19

c. మూడవ వృత్తము, 22-31

(1) ఎలీఫజు, 22

(2) యోబు, 23-24

(3) బిల్దాదు, 25

(4) యోబు, 26

(5) యోబు యొక్క ముగింపు, 27

(6) గ్రంధకర్త యొక్క విశ్లేషణ (జ్ఞానము యొక్క స్తుతి మరియు మర్మము), 28

(7) యోబు యొక్క ఏకభాషణము, 29-31

3. ఎలీహు యొక్క వ్యాఖ్యలు, 32-37

a. గద్యకావ్యము, 32:1-5

b. పద్యకావ్యము, 32:6-37:24

C. యోబుకు దేవుడు ప్రత్యుత్తరమిచ్చుట, 38:1-42:6

1. దేవుడు ఒక సృష్టికర్తగా సమాధానమిచ్చుట, 38-39

2. దేవుడు ఒక న్యాయాధిపతిగా సమాధానమిచ్చుట, 40:1-2,6-41:34

3. యోబు పశ్చాత్తాపమొందుట, 40:3-5 మరియు 42:1-6

D. గద్యకావ్య ఉపసంహారం, 42:7-17

## VIII. ప్రధాన సత్యాలు

A. ఈ గ్రంధము నీతిమంతులు ఈ లోకజీవితంలో ఆశీర్వదించబడుతారు, దుష్టులు శిక్షింపబడుతారు అనే ప్రాచీనోక్తమైన నిబంధన సిద్ధాంతము (ద్వితీ. 27-29)ను సమతౌల్యము చేయడానికి వ్రాయబడింది. ఈ ప్రాచీనోక్తమైన యూదుల సిద్ధాంతము యోబు ముగ్గురు స్నేహితులు మాటల్లో తెలియజపర్చబడింది. ప్రాచీనోక్తములకు ఒక ప్రత్యేక సవాలు ఎలీహూ వంటి యౌవ్వనస్తుని నుండి రావడం ఆసక్తిదాయకంగా కూడా ఉంది, ఈయన యోబు మరియు తన ముగ్గరి పాత స్నేహితులను బాహాటంగా ఖండించి సవరించాడు.

B. దేవుడు న్యాయవంతుడు, ఆయన చివరికి ఈ లోక జీవితంలో కాని (యోబు యొక్క పునరుద్ధరణ, 42:10-17) లేక రాబోయు జీవితంలో కాని (14:7-17; 19:23-27) అన్ని విషయాలను చక్కచేస్తాడు అని ఈ గ్రంధము నొక్కి చెపుతున్నది.

C. అనుభవిస్తున్న శ్రమలన్ని కేవలం వ్యక్తిగత పాపము యొక్క ఫలితము కాదు. ఇదే ఈ ముగ్గురు స్నేహితులు గట్టిగా చెపుతున్నది (చూ. 4:7-11; 8:3-7; 11:13-15; 15:12-16; 22:21-30). ఇది అన్యాయమైన పతన లోకము. కొన్నిసార్లు చెడ్డవారు అభివృద్ధి

చెందతారు (కీర్త. 73).  తరచూ నీతిమంతులు శ్రమలనుభవిస్తారు.  సాతాను యోబు అనుగ్రహానికి తన విశ్వాసమును దుయ్యబడుతున్నది.

D. ఈ గ్రంధము మనకు ఆత్మసంబంధిత లోక అంతర్దృష్టిని ఇస్తున్నది.  మానవునికి పేరుమోసిన వ్యతిరకముగా ఉన్న నిందారోపకుడు ఒకడు ఉన్నాడు.  సాతాను పా.ని. లో నిందారోపక దేవదూత, దేవుని యొక్క సేవకుడు (చూ. A.B. Davidson, An Old Testament Theology [యాన్ ఓల్డ్ టెస్టమెంట్ థియాలొజీ], T & T Clark చే ముద్రింపబడింది, 300-306 పేజీలు.)  సాతాను అనే పేరుకు నిర్దిష్టోపపదం ఎందుకు ఇవ్వబడిందో తెలుసుకోవడం కష్టం.  ఇది పేరుకంటె ఎక్కువగా దీని పనిని తెలియజేస్తున్నది. అనేకమంది ప్రతినిధులు “విరోధులు” గా చెప్పబడ్డారు.

1. మానవుడు
   a. 1 సమూ. 29:4
   b. 2 సమూ. 19:22
   c. 1 రాజులు 5:4
   d. 1 రాజులు 11:14-22, 23-25
   e. కీర్త. 71:13
   f. కీర్త. 109:6, 20, 29
2. దూతల సమూహాలు
   a. యెహోవా దూత – సంఖ్యా. 22:21
   b. సాతాను – యోబు 1-2, 1 దిన. 21:13; జెకర్యా 3:1-2

E. దేవుడు ఎన్నటికి యోబు శ్రమల వెనుకనున్న కారణాలను ఆయనకు తెలియజేయలేదు.  జీవితం ఒక మర్మము. విషయసమాచారముల కంటె దేవుని యందు నమ్మిక ఉంచడమే ప్రధానమైనది!

## IX. క్లుప్తముగా చెప్పబడిన పదములు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు (NASB)

A. పదములు మరియు/లేక వచనాలు

1. నిందారహితము, 1:1; 2:3 (NASB & NIV)
2. దేవుని కుమారులు, 1:6; 2:1 (NIV, "దూతలు")
3. చిల్లపెంకు, 2:8 (NIV, "పగిలిపోయిన కుండ ముక్క")
4. పాతాళము, 7:9; 11:8 (NIV, "సమాధి")
5. జమ్ము, 8:11 (NASB & NIV)
6. రాహాబు, 9:13; 26:12-13 (NASB & NIV)
7. నాశనకూపము, 26:6; 28:22; 31:12 (NIV, "నాశనము")
8. ప్రాయశ్చిత్తము, 33:24; 36:18 (NASB & NIV)
9. భుజంగము, 3:8; 41:1 (NASB & NIV)
10. నీటిగుర్రము, 40:15 (NASB & NIV)

11. నిర్దోషత్వవాదము

B. వ్యక్తులు


1. "తూర్పుదిక్కువాడు," NASB, (NIV, "తూర్పుదిక్కు ప్రజలందరు")1:3
2. సాతాను, 1:6
3. షెబాయీయులు, 1:15
4. కల్దీయులు, 1:17
5. సర్వశక్తిమంతుడు (*Shaddai*), 6:4,14; 13:3; 22:3,26
6. ఎలీహు, 32:2


## X. దేశపటముల ప్రదేశాలు

1. ఊజు, 1:1
2. తేమాను, 4:1
3. ఏదోము

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. దేవునికి భయపడడం అంటే అర్థమేమిటి? 1:1,9; 28:28
2. యోబు పాపరహితుడా (నిందారహితుడా)? 1:1,8,22
3. "తూర్పుదిక్కువాడు" ఎవరు? 1:1
4. యోబు తన కుటుంబానికి ఒక యాజకుని వలె ఉండెను అను అంశము ఈ గ్రంథము యొక్క కాలాన్ని ఎలా తెలియజేస్తుంది? 1:5
5. పరలోకంలో సాతాను దేవుని యెదుట ఉండడము దేనిని తెలియజేస్తున్నది? 1:6-12
6. ఏ విధంగా సాతాను దేవుని యెదుట యోబు మీద నిందను మోపింది? 1:6-12; 2:1-6
7. 14:7-17 మరియు 19:23-23 వచనాలు శరీర పునరుత్థానమును ఉపదేశిస్తున్నాయి, ఎందుకు లేక ఎందుకు కాదు?
8. దేవుడు యోబు ప్రశ్నలకు జవాబు ఇచ్చాడా?
9. తాను పాపము చేశానని యోబు ఒప్పుకొన్నాడా? 40:3-5; 42:1-6
10. యోబు స్నేహితులు ఏమి చేయాలని దేవుడు చెప్పాడు? (42)
11. యోబు ఎలా తన నిర్దోషత్వము దేవుని లక్షణాన్ని ప్రభావితము చేసిందని చెపుతున్నాడు? 40:8


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# కీర్తనల గ్రంధానికి పరిచయము

## I. ఈ గ్రంధము యొక్క పేరు

A. హెబ్రీలో దీని పేరు ''స్తుతి లేక స్తుతుల గీతాలు'' (*Tehillim*). ఇది చాలా ఆశ్చర్యముగా ఉంటుంది ఎందుకంటే కీర్తనలలో చాలా వరకు విలాపాలు లేక ఫిర్యాదులు.

B. LXX లో దీనికి "*psalmos*" అనే పేరుంది, అర్థము ''పీకుటకు.'' కీర్తనలకు గ్రీకులో వాడబడిన ఈ పదము లూకా 20:42; 24:44 ఇంకా అ.కా. 1:20లో ఉంది. అన్నీ కీర్తనలు వాయిద్యాలతో పాడడానికి ఉద్దేశింపబడినవి కావు కానీ LXXలో పుస్తక మొత్తానికి ఈ పేరు పెట్టబడింది.

## II. కననైజేషను

A. కీర్తనలు హీబ్రూ సిద్ధాంతములో ''రచనలు'' అని పిలువబడుతున్న దానిలో మూడవ శ్రేణిలో ఒక భాగము. హీబ్రూ సిద్ధాంతములోని ఈ భాగము ఈ క్రింది వాటితో చేయబడ్డాయి:

1.జ్ఞానసాహిత్యము

a. యోబు

b. కీర్తనలు

c. సామెతలు

2. ఉత్సవ గ్రంధాలు (*Megilloth*)

a.రూతు

b. ప్రసంగి

c.పరమ గీతాలు

d. విలాపవాక్యాలు

e.ఎస్తేరు

3. చారిత్రిక గ్రంధాలు

a. దానియేలు

b. ఎజ్రా

c. నెహెమ్యా

d. దినవృత్తాంతాలు

B. కీర్తనలు ఒక సేకరణ వలె LXX మరియు Dead Sea Scrolls లలో కనుగొనబడింది.

C. పా.ని.లోని మరే ఇతర పుస్తకాలకంటే, కీర్తనల గ్రంధము క్రొ.ని. లో అనేకసార్లు సూచించబడింది.

## III. సాహిత్యప్రక్రియ

A. పురాతన తూర్పు సమీప ప్రాంతాలలో ఈ సాహిత్య నిర్మాణము సర్వసాధారణము. బైబిలు పరమైన కీర్తనలు బబులోను, ఐగుప్తు, కనాను నిర్మాణ గీతాలను సంతరించుకొన్నాయి. పండితులు దీనికి ఈ క్రింది వాటితో దగ్గర సంబంధము ఉన్నట్లు చూశారు:

1. కీర్తనలు 104:20-30 మరియు అటోన్ కు ఐగుప్తీయ గీతము (క్రీ. పూ. 14వ. శతాబ్దము)
2. దైవము పేరు ఒక్కటి మినహాయించి, కీర్తనలు 29 దాదాపు యుగారిటిక్ పద్యము బా'ల్ తో గుర్తింపబడింది.

B. యుగారిట్ పట్టణ నుండి రాస్ షమ్రా యొక్క పురావస్తుశాస్త్ర ఆవిష్కరాలు కనానీ పద్యకావ్యానికి మరియు కీర్తనలకు మధ్య పోలికలు ఉన్నట్లు చూపింది.

C. సాహిత్య నిర్మాణము ఇశ్రాయేలీయులలో ఉండిన పురాతన సాహిత్య ప్రక్రియ:

1. మోషే కీర్తన, నిర్గ. 15:1-17
2. మిర్యాము కీర్తన, నిర్గ. 15:21
3. ఒక ఇశ్రాయేలు కీర్తన, సంఖ్యా. 21:17-18
4. దెబోరా యొక్క కీర్తన, న్యాయాధిపతులు 5
5. హన్నా యొక్క కీర్తన, 1 సమూ. 2:1-10
6. జషారు గ్రంధము నుండి విల్లు యొక్క కీర్తన, 2 సమూ. 1:17-27

D. మూడు సిద్ధాంత నిర్మాణాలు:

1. స్తుతి కీర్తనలు – ''ప్రభువుకు స్తోత్రము'', ''ప్రభువుకు కీర్తన పాడుము'' మొ. వాటివలె ఒక ఇంపరేటివ్ తో ప్రారంభము ద్వారా సూచిస్తుంది.
2. విషాద కీర్తనలు – ఒక ఫిర్యాదు లేక అభ్యర్తనకు ముందు ''ఓ ప్రభువా'' వలె ఒక వొకేటివ్ ప్రారంభముతో సూచించబడుతుంది
3. జ్ఞాన కీర్తనలు – జ్ఞాన సాహిత్య వర్గాలకు సమానము

## IV. గ్రంధకర్తృత్వము

A. అనేక కీర్తనల సాంప్రదాయక గ్రంధకర్తృత్వము పేర్లు లేక పై విలాసము ఇవ్వబడ్డాయి, ఇవ్వబడిన అన్నిటిలో ముప్పై నాలుగు కీర్తనలకు ఇలా ఇవ్వబడ్డాయి. ఈ పేర్లను రెండు విధాలుగా దృష్టించవచ్చు:

1. అవి మెసోరిటిక్ హీబ్రూ పాఠ్యములోని భాగాలు, అవి సప్ట్యూజింట్ లో కనిపిస్తాయి (తరచూ తేడాగా కనిపించినా), కాబట్టి అవి ధర్మశాస్త్ర సంబంధితము. ఏది ఏమైనా, మృత సముద్రములో దొరికి కీర్తనలకు ఈ పేర్లు లేక పై విలాసాలు లేవు.
2. అవి దైవావేశ గ్రంధకర్తలచే వ్రాయబడిన అసలు ప్రతులు కావు, కాబట్టి వాటిని ఒక పురాతన పరంపరలుగా చూడాలే తప్ప దేవావేశిత సత్యాలుగా తీసికొనకూడదు.
   a. కీర్తనలు 34 యొక్క పేరు వర్సస్ 1 సమూ. 21:10 సగం
   b. కీర్తనలు 56 యొక్క పేరు వర్సస్ 1 సమూ. 21:10
3. ఇంకొక సమస్య ఏమిటంటే హీబ్రూ ఉపసర్గము "యొక్క" అనేక విధాల అర్థాలను ఇవ్వడము:
   a. "ద్వారా వ్రాయబడినది"

b. "కొరకు వ్రాయబడినది"

c. "కు వ్రాయబడినది"

d. "కాలమునకు సంబంధించినది"

e. "నడిపింపు క్రింద"

B. MT చే చెప్పబడిన గ్రంథకర్తల పేర్ల యొక్క బిరుదులు:

1. దావీదు, (1 సమూయేలు 16:16-18), (MT) 73 కీర్తనలకు గ్రంథకర్త; (LXX) 84 కీర్తనలకు గ్రంథకర్త; (వల్గేట్) 53 కీర్తనలకు గ్రంథకర్త
2. పేరులేని అనామధేయమైన – 50 కీర్తనలు: 1,2,10,33,43,71,91,93-97,104-107,118-119,135,137,146-150
3. ఆసాపు, దావీదు గానబృంద నాయకుడు (1 దిన. 15:16-17; 16:5) 12 కీర్తనలు: 50, 73-83
4. కోరహు కీర్తనలు, ఒక లేవీయ వాద్యగాండ్ల కుటుంబము (1 దిన. 9:19; 15:17) 11 కీర్తనలు: 42-49, 43 తప్ప; 84-88, 86 తప్ప
5. యెదూతూను, లేవీయ బృందగాన నాయకుడు, (1 దిన. 16:41-42; 25:1-3; 2 దిన. 5:12) 3 కీర్తనలు: 39; 62; 77
6. సొలొమోను, 2 కీర్తనలు: 72; 127; "ద్వారా వ్రాయబడిన," "కొరకు వ్రాయబడిన," "కు వ్రాయబడిన", "కు సంబంధించిన", "సమయములో", లేక "నడిపింపులో"
7. మోషే, 1 కీర్తన: 90
8. ఎజ్రాహీయులు (1 దిన. 6:33; 15:17)
   a. ఏతాను, 89వ. కీర్తన (కొంతమంది దీనిని అబ్రాహాము వ్రాసాడనుకొంటారు) 1 దిన. 15:17,19
   b. హమాను, 88వ. కీర్తన (అలాగే కొరహు కుమారుడు కూడా) 1 రా. 4:31; 1 దిన. 4:31; 15:19

C. యూదాతత్వ రచనల నుండి పరంపరల గ్రంథకర్తృత్వము

1. బాబ బత్రా 14బి – "దావీదు కీర్తనల గ్రంథాన్ని పదిమంది పెద్దల సహాయముతో వ్రాశాడు, మొదట ఆదాము సహాయముతో, తరువాత మెల్కీసెదకు, అబ్రాహాము, మోషే, హేమాను, యెదూతూను, ఆసాపు, కోరహు ముగ్గురు కుమారులు"
2. సాన్హెడ్రిన్ 38బి (తల్మాడు) 139వ కీర్తన ఆదాముకు, 110వ. కీర్తన మెల్కీసెదకుకు ఆపాదించింది

D. LXX కీర్తనలను యిర్మియా, యెహెజ్కేలు, హగ్గయి, జెకర్యాకు ఆపాదించింది (112; 126; 127; 137; 146-149)

## V. కాలము

A. కీర్తనలు వ్రాసిన కాలాన్ని నిర్ణయించడము అనేక కారణాలను బట్టి నిర్ధారించము కష్టము:

1. ప్రతి కీర్తనకు వాటిని వ్రాయడానికి ఒక ప్రత్యేకమైన సందర్భము కారణమగా ఉన్నది
2. కీర్తనలు కూర్పు విధానములో ఐదు పుస్తకాలుగా సేకరించబడ్డాయి

B. కీర్తనలు ఇశ్రాయేలీ జీవితాలలోని అన్ని సమయాలను సంకీర్ణము చేసికొని ఉన్నాయి:

1. యూదాతత్వ పరంపరలు ఇలా అంటున్నాయి:
    a. ఆదాము 110 కీర్తన వ్రాసాడు
    b. మెల్కీసెదకు 110వ. కీర్తన వ్రాసాడు
    c. అబ్రాహాము 89వ. కీర్తన వ్రాసాడు
    d. మోషే 90వ. కీర్తన వ్రాసాడు
2. ఆధునిక పాండిత్యము కీర్తనలను మూడు ప్రధాన కాలాలకు విభజించింది:
    a. పూర్వ-బహిష్కరణ (I, II, & IV పుస్తకాలు)
    b. బహిష్కరణ (III పుస్తకము)
    c. బహిష్కరణాంతర (V పుస్తకము)

C. కీర్తనలలో ఎక్కువ భాగము దావీదుకు ఆపాదించబడడము స్పష్టము:
1. దావీదు సంగీత దర్శకుడు, వాద్యకాడు, గాయకుడు, 1 సమూ. 16:16-18
2. ఆయన లేవీయ సంగీత బృందాలను లేక దేవాలయ గాయకులను ప్రారంభించి, నిర్వహించాడు, 1 దిన. 15:1-16:43, 25:1-31; 2 దిన. 29:25-30
3. కీర్తనలలోని మొదటి రెండు పుస్తకాలు ఆయనకు ఆపాదింపబడ్డాయి, కీర్త. 72:20
4. కీర్తన గ్రంథములో ఉన్న ఐదు పుస్తకాలలో కూడా ఆయన కీర్తనలు కనిపిస్తాయి

## VI. కీర్తన గ్రంధము యొక్క రూపకల్పన

A. ఒకే విధమైన సిద్ధాంతము లేక విధానము లేదు. ఇక్కడ:
1. ఒక సార్వజనిక పరిచయము (ఒక నీతిమంతుని గుణగణాలు) – 1వ. కీర్తన
2. ఐదు పుస్తకాలలోని ప్రతికీర్తన దైవస్తోత్రముతో ముగింపబడుతుంది, 41:13; 73:18-19; 89:52; 106:48
3. ఒక సర్వసాధారణ ముగింపు (దైవస్తుతి) – కీర్తనలు 150

B. ఐదు పుస్తకాల లక్షణాలు
1. పుస్తకము 1 – కీర్తనలు 1-41
    a. అన్నీ అయితే 4 దావీదుకు ఆపాదింపబడ్డాయి (1; 2; 10; 33)
    b. దేవుడు ప్రధానుడు అనే విధముగా యెహోవా పేరు, యెహోవా – 273 నుండి ఎలోహిమ్ – 15
    c. సౌలుకు విరోధముగా ఉన్న దావీదు చారిత్రాత్మక పరిస్థితి కావచ్చు
2. పుస్తకము 2 – కీర్తనలు 42-72 (72:20 కూర్పరిని తెలుపుతుంది)
    a. కోరహు యొక్క కుమారులు కీర్తనలు 42-49 (43 కీర్తన తప్ప)
    b. దేవుడు ప్రాముఖ్యుడు అనే విధముగా ఎలోహిమ్ పేరు, ఎలోహిమ్ 164 నుండి YHWH 30 వరకు
    c. ఒక రాజుగా దావీదు యొక్క కాలము కావచ్చు
3. పుస్తకము 3 – కీర్తనలు 73-89
    a. కీర్తనలు 73-83, ఆసాపు

b. కీర్తనలు 84-88; కోరహు కుమారులు (86 మినహా)

c. 26వ. కీర్తన దావీదుకు ఆపాదింపబడింది

d. దేవునికి యెహోవా పేరుతో 44 సార్లు; ఎలోహిమ్ తో 43 సార్లు

e. బహుశా చారిత్రాత్మక చిత్రీకరణ అష్షూరీయుల విషమ పరిస్థితి కావచ్చు

4. పుస్తకము 4 – కీర్తనలు 90-106

a. కీర్తనలు 101; 103 దావీదుకు

b. కీర్తనలు 90 మోషేకు

c. మిగిలినవన్నీ తెలియబడలేదు

d. యెహోవా 104 సార్లు ఉపయోగింపబడింది; ఎలోహిమ్ 7 సార్లు

e. బహుశా చారిత్రాత్మక చిత్రీకరణ బబులోనీయుల విషమ పరిస్థితి కావచ్చు

5. పుస్తకము 5 – కీర్తనలు 107-150

a. కీర్తనలు 119 దేవుని వాక్యము పైన వ్యాప్తిచెందిన బంధకావ్యము

b. యెహోవా 236 సార్లు ఉపయోగింపబడింది; ఎలోహిమ్ 7 సార్లు

c. కీర్తనలు 146-150 స్తుతి కీర్తనలు, ఇవన్ని "ప్రభువుకు స్తోత్రములు" అని ప్రారంభమవుతాయి.

d. బహుశా దేవుని భౌష్యత్తు ఆశీర్వాదాలపై ఉన్న నిరీక్షణయై ఉండచ్చు

C. కీర్తనల సంఖ్యలలో తేడాలు

1. MT MSS

a. బెరాచోత్ 9బి – కీర్తనలు 1 మరియు 2, 1 గా పరిగణింపబడింది.

b. షాబ్బాత్ 16 – యాకోబు ఆయుఃకాల సంవత్సరములకు సరిపోవునట్లు కీర్తనల మొత్తము సంఖ్య 147

2. LXX

a. కీర్తనలు 9 మరియు 10 రెండు కలపి, ఒక బంధకావ్యము కీర్తనగా తయారైంది

b. కీర్తనలు 114 మరియు 115 రెండు కలపి, రెండుకూడా హల్లేలు కీర్తనలు అయ్యాయి

c. కీర్తనలు 116 మరియు 147 ఒక్కొక్కటి రెండుగా విభజింపబడింది

3. కీర్తనల సమూహాలన్ని ఆది సమాజమందిరాలలో వార్షిక లేఖనాల పాఠక వలయానికి సంబంధించి ఉండచ్చు

D. కీర్తనలను విభజించడానికి నమూనా విధానాలు:

1. సిద్ధాంతము లేక అంశమును బట్టి

a. స్తుతి గీతాలు

(1) సృష్టికర్తగా దేవుడు, 8:19; 104; 139; 148

(2) సార్వజనీకముగా దేవుడు, 33:103; 113; 117; 134-136; 145-147

b. కృతజ్ఞతార్పణ గీతాలు, 9:10; 11; 11; 16; 30; 32; 34; 92; 116; 138

c. విషాదాలు/ప్రలాపాలు/ఫిర్యాదులు

(1) సామూహికము, 12; 14; 44; 53; 53; 58; 60; 74; 79; 80; 83; 89; 90; 94; 106; 123; 126; 137

(2) వ్యక్తిగతమైనది, 3-7; 3; 17; 22; 25-28; 31; 35; 38-43; 69-71; 86; 88; 102; 109; 120; 130; 139-143

d. రాచరికపు గీతాలు

(1) దేవుడు ఒక రాజువలె, 47, 93, 96-99

(2) ఇశ్రాయేలీయుల రాజు లేక మెస్సయ, 2, 18, 20, 21, 45, 72, 89, 101, 110

e. సీయోనును గురించిన గీతాలు, 46; 48; 76; 84; 87; 122

f. ఆరాధన క్రమము యొక్క గీతాలు

(1) ఒడంబడిక పునరుద్ధరణ, 50; 81

(2) యాజకత్వ ఆశీర్వాదాలు, 134

(3) దేవాలయమును గురించి, 15; 24; 68

g. జ్ఞానమును గురించిన గీతాలు, 36; 37; 49; 73; 111; 112; 127; 128; 133

h. యెహోవా యొక్క విశ్వాస్యతలో ఉన్న విశ్వాసమును గురించిన గీతాలు, 11; 16; 23; 62; 63; 91; 121; 131

i. అబద్ధ దేవుళ్ళు మరియు విగ్రహారాధన యొక్క ఖండింపు, 82; 115

2. గ్రంధకర్త లేక వక్త ద్వారా

a. ఎక్కువగా దైవత్వానికి యెహోవా పేరును ఉపయోగించిన దావీదు గీతాలు, కీర్తనలు 1-41

b. ఎక్కువగా దైవత్వానికి ఎలోహిమ్ పేరును ఉపయోగించిన దావీదు గీతాలు, కీర్తనలు 51-72

c. దావీదు యొక్క లేవీయుల సంగీతబృందము లేక గాయకులచే గీతాలు

(1) కోరహు మరియు కుమారులు, కీర్తనలు 42-49; 84-88

(2) ఆసాపు మరియు కుమారులు, కీర్తనలు 73-83

d. స్తుతించువారి ద్వారా గీతాలు, కీర్తనలు 111-118; 140-150

e. విందు రోజున యెరూషలేముకు వచ్చే తీర్థయాత్రికుల ద్వారా గీతాలు, కీర్తనలు 120-134

3. పై చిరునామా లేక అంశాన్ని ఆధారము చేసికొని ఇశ్రాయేలీ చరిత్రలోని చారిత్రాత్మక సంఘటనల ద్వారా, కీర్తనలు 14; 44; 46-48; 43; 66; 68; 74; 76; 79; 80; 83; 85; 87; 108; 124-126 మరియు 129

E. సంబంధిత కీర్తనలు

1. దేవుని పేరు తప్ప 14 మరియు 53 కీర్తనలు ఒకటే

a. 14 వ. కీర్తనలలో యెహోవా

b. 104 వ. కీర్తనలో ఎలోహిమ్

2. కీర్తనలు 103 మరియు 104 ఒకదానితో ఒకదానికి సంబంధము కలిగి ఉన్నాయి:

a. ఒకే ప్రారంభము మరియు ముగింపు

b. 103 వ. కీర్తనలో యెహోవా ఒక రక్షకుడు, విమోచకునిగా ఉన్నాడు

c. 104 వ. కీర్తనలో ఎలోహిమ్ ఒక రక్షకుడు, విమోచకునిగా ఉన్నాడు

3. కీర్తనలు 32 మరియు 51 రెండూ దావీదు బెత్షెబాతో చేసిన పాపమునకు సంబంధించి ఉండే అవకాశముంది

4. కీర్తనలు 57:7-11 మరియు 60:5-12 రెండూ కలిపి 108 కీర్తన అయింది

5. 2 సమూ. 21:1-51 నుండి 18 వ. కీర్తన తిరిగి వ్రాయబడింది

F. 150 కీర్తనలు 5 పుస్తకాలుగా ఎందుకు ఉన్నాయి.

1. బహుశా 150 కీర్తనలు సబ్బాతు రోజుల్లో ధర్మశాస్త్రాన్ని జనసామాన్యము కొరకు చదవాడినికి వీలుగా 150 సమాజమందిరాల విభజలకు ఇది సమానమై ఉన్నట్లుంది.
2. బహుశా ఐదు పుస్తకాలు ఐదు మోషే పుస్తకాలకు సమానముగా ఉండచ్చు

## VII. కీర్తన గ్రంధములోని సంగీత పదజాలము

A. పై విలాసములోని సంగీత పదజాలము వివిధ రాకాల కీర్తనలను వివరించడానికి ఉపయోగించబడ్డాయి

1. *MIZMOR* అనగా "పీకుటకు" అని అర్ధము. సంగీత వాయిధ్యాలతో కలిసి పాడడానికి ఈ కీర్తనలు ఉద్దేశింపబడి ఉన్నాయి. ఇలాంటివి 57 ఉన్నాయి.
2. SHIR అన్ని రకాల పాటలను సూచిస్తున్నది. ఇవి 30 ఉన్నాయి.
3. *MASCHIL* లేక *MASKIL* – ఇవి ప్రత్యేక సామర్ధ్యపు కీర్తనలు లేక ఉపదేశాల కీర్తనలను తెలుపుతున్నాయి. ఇలాంటి 30 ఉన్నాయి.
4. *MITCHTAM or MITKHTAM* - హీబ్రూ మూలపదమును బట్టి దీని అర్ధము "సువర్ణమైన" లేక "విలువైన" అకాడిన్ మూలము నుండి దీని అర్ధము "దాచిపెట్టబడిన" లేక "బయటకు పెట్టని" అరాబిక్ మూలము నుండి ఇది "ప్రాయశ్చితము" లేక "క్షమాపణ" అర్ధాన్ని ఇవ్వచ్చు, ఇలాంటివి ఆరు ఉన్నాయి.
5. *PALAL* అంటే అర్ధము ప్రార్ధన. ఇది I & II పుస్తకాలలోని దావీదు కీర్తనలను వివరించడానికి ఉపయోగించబడ్డాయి (చూ. కీర్తనలు 72:20). ఇది ఇంకా కీర్తనలు 17; 86; 90; 102; 142; ఇంకా బహుశా 122 యొక్క పై విలాసములలో కనుగొనబడింది.

B. కీర్తనలను వాయించడానికి లేక పాడడానికి వివరించడానికి సంగీత పదజాలము

1. *SELAH* 39 కీర్తనలలో మరియు హబకక్కూ 3:3,9,13లో 71 సార్లు ఉపయోగించబడింది. దీని అర్ధము సరిగా తెలియదు. దీని పైన అనేక సిద్ధాంతాలు ఉన్నాయి:
   a. LXX నుండి "విష్కంభము" ధ్యానము లేక నాటకీయ ప్రభావము కొరకు
   b. హీబ్రూ మూలము నుండి "పైకెత్తుటకు", కాబట్టి ఒక ఔన్నత్యము లేక ప్రవీణత
   c. రబ్బీలు ఇది "నిరంతరము" అనే అర్ధాన్నిచ్చే "ఆమెన్" లాంటి ధ్రువీకరణ అని అంటారు
2. *SHIGGAION* లేక *SHIGIONOTH* కీర్తనలు *7* మరియు హబకకూ 3లో ఉపయోగించబడింది. దుఃఖాన్ని వ్యక్తము చేసే ఒక విషాదము లేక విచారము. దీనికి ఎంతో ఉద్రేకభరితమైన పద్యకావ్య రూపకల్పన ఉంది.
3. *NEGINOTH* కీర్తనలు మరియు హబ. 3:19లో 6 సార్లు ఉపయోగించబడింది. దీని అర్ధము "తంతి వాయిధ్యాల మీద".
4. *SHEMINITH* రెండు సార్లు ఉపయోగించబడింది. దీనికి బహుశా "అష్టస్వర" లేక "ఎనిమిది మీద" అనే అర్ధము ఉండచ్చు. ఇది అలామోతుకు భిన్నమై ఉంది కాబట్టి బహుశా ఇది పురుష స్వరాలు (చూ. 1 దిన. 15:21).
5. *ALAMOTH* 4 సార్లు ఉపయోగించబడింది. ఇది మూడంతల స్త్రీ స్వరాలు (చూ. 1 దిన. 15:20).
6. *MECHILOTH* ఒకసారి ఉపయోగించబడింది. దీని అర్ధము "వాయు వాయుద్యాల మీద" అని.
7. GITTITH 3సార్లు ఉపయోగించబడింది. దీని అర్ధము "వీణె మీద" అని.

8. ప్రత్యేకించి స్వరాల పేర్లను సూచించేవి అనేకము ఉన్నాయి, కీర్తనలు 9; 22; 45; 53; 56; 57-59; 60; 62; 69; 75; 77; 80 & 88

## VIII. కీర్తనల ఉద్దేశ్యము

A. ఇశ్రాయేలీయులు ఒప్పందాల ద్వారా జీవితమంతా దేవునికి సంబంధించినదే అని నమ్ముతారు. కీర్తనలు మానవులు దేవునికి విడుదల చేసిన లోతైన జీవితపు భావోద్వేగాలు.

B. ఇశ్రాయేలీయుల ఒకే ఒక వ్యక్తిగత, శ్రద్ధాశక్తులను చూపే దేవుడ్ని మాత్రమే విశ్వసిస్తారు, అలాగే వారు తన ప్రేమ యొక్క ప్రత్యేక ఉద్దేశమై ఉన్నామని కూడా నమ్ముతారు. విశ్వాసము అనేది జపము లేక మతసంబంధితము కాదు, ఇది వ్యక్తిగతము, దైనందికము. పద్యకావ్యరూపకంలో ఉన్న కీర్తనలు మన మతాన్ని దేవునికి తెలుపడానికి సహాయపడుతాయి. పా.ని.లోని ప్రముఖ పాత్ర దేవుడే!

C. కీర్తనలన్ని కూడా ప్రతివ్యక్తి యొక్క వ్యక్తిగత విశ్వాసాన్ని తెలియజేస్తూ ప్రారంభించబడాలి, ఆ తరువాత వాటిని సమాజము యొక్క విశ్వాస్యతకు ఉపయోగించాలి (చూ. కీర్తనలు 23; 139; మొ).

## IX. క్లుప్తముగా నిర్వచించబడ్డ పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు

1. "ఏర్పరచుకొను" (*kadosh*) 4:3 (NASB & NIV)
2. "నమ్ముకొను" (*emeth* 4:5 (NASB & NIV)
3. "మార్గమును నాకు స్పష్టముగా కనుపరచుము" 5:8 (NASB & NIV)
4. "కృప" (*hesed*) 6:4 (NIV, "ఓడిపోని ప్రేమ")
5. "పశ్చాత్తాపము" 7:12 (NIV, "మళ్ళని")
6. "మనుష్యకుమారుడు," 8:4 (NASB & NIV)
7. "రక్షణ," 9:14 (NASB & NIV)
8. "గుంత," 9:15 (NASB & NIV)
9. "పాత్ర," 11:6; 75:8 (NIV, "భాగ్యము")
10. "నీతిమంతము," 15:2 (NIV, "నీతిమంతులు")
11. "కెరూబు," 18:10 (NIV, "*cherubim*")
12. "లేడికాళ్ళవలె," 18:33 (NIV, "జింక కాళ్ళవలె")
13. "విమోచకుడు," 19:14 (NASB & NIV)
14. "చీట్లు," 22:18 (NASB & NIV)
15. "మరణచ్ఛాయలు," 23:4 (NASB & NIV)
16. "రెక్కల నీడన," 57:1; 91:4 (NASB & NIV)

17. "గోనెపట్ట," 69:11 (NASB & NIV)
18. "జీవగ్రంథము," 69:28; 139:16 (NASB & NIV)
19. "కాలుజారు చోటు," 73:18 (NIV, "కాలుజారు నేల")
20. "భక్తిహీనుల కొమ్ములు," 75:10 (NASB & NIV)
21. "ఉన్నత స్థలములు," 78:58 (NASB & NIV)
22. "రాహాబు," 89:10 (NASB & NIV)
23. "వారిని నిర్మూలము చేసెదను," 118:10,11,12 (NASB & NIV)
24. "మూలకు తలరాయి," 118:22 (NIV, "మూలరాయి")
25. "బలిపీఠపు కొమ్ములు," 118:27 (NASB & NIV)

B. వ్యక్తులు

1. సైన్యములకధిపతియగు యెహోవా (YHWH సబ్బోతు) NASB, 24:10 (NIV, "సర్వశక్తిమంతుడగు యెహోవా")
2. ఎడూతూను, 62 పరిచయము (NASB & NIV)
3. ఇష్మాయేలీయులు, 83:6 (NASB & NIV)
4. మెల్కీసెదకు, 110:4 (NASB & NIV)


## X. దేశపటముల ప్రదేశములు


1. సీయోను, కీర్త. 2:6
2. బాషాను, 22:12
3. కాదేషు బర్నియా, 29:8 (NIV, "కాదేష్")
4. హెర్మోను పర్వతము, 42:6 (NIV, "హెర్మోను ఎత్తులు")
5. షిలో, 78:60
6. తాబోరు కొండ, 89:12
7. బయల్పెయోరు, 106:28 (NIV, "పయోరు యొక్క బయలు")

## XI. విద్యార్థి తర్కణ తర్కణ ప్రశ్నలు

1. ఎందుకని కీర్త. 2 ఒక విశ్వజనీన, మరియు మెస్సయకు సంబంధించిన కీర్తనగా పరిగణించబడింది?
2. కీర్త. 18:1-2 లో దేవుని వివరించి చెప్పడానికి ఉపయోగించి వివిధ సాదృశ్యాలను వివరించండి?
3. కీర్త. 19 లోని రెండు రకాల బయలుపాట్లను వ్రాసి, వివరించండి.
4. ప్రవక్త భావంలో కీర్త. 22 ఏమని తెలుపుతున్నది?
5. కీర్త. 32 & 51 యొక్క చారిత్రిక పూర్వపరాలను వివరించండి.
6. కీర్త. 38 దేనిని గురించి మాట్లాడుతున్నది (నీ సొంత మాటలలో)
7. కీర్త. 42:1 యొక్క సాదృశ్యాన్ని వివరించండి.

8. 51:11-12 దేనిని గురించి మాట్లాడుతున్నది వివరించండి.
9. దేవునికి భయపడడం అంటే ఏమిటి? 67:7
10. జీవితంలోని ఏ అంశమును గురించి కీర్త. 73 పోరాడుతున్నది?
11. కీర్త. 119 యొక్క నిర్మాణము గురించి అసహజ విషయమేది? దాని సహజ అంశము ఏమిటి?
12. జీవితంలోని ఏ అంశముతో కీర్త. 139 వ్యవహరిస్తున్నది?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# సామెతల గ్రంధానికి పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

A. హెబ్రీలో మొదటి ఏడు వచనాలు దీని పేరు మరియు 7వ. వచనము దీని సారాంశముగా ఉంది.

B. LXX లో ఇది "సొలొమోను యొక్క సామెతలు" అని పిలువబడింది.

C. Vulgate లో ఇది "సామెతల గ్రంధము" అని పిలువబడింది.

D. దీని ఇంగ్లీషు పేరు *mashal* అనే హెబ్రీ పదము నుండి వచ్చింది, అర్థము "రచనలు".

## II. కననైజేషను

A. ఇది "రచనలు" అని పిలువబడే హెబ్రీ గురుశాస్త్రము లోని మూడవ విభజనలోని ఒక భాగమై ఉంది.

B. తల్మాడు, Baba Bathra 14b జ్ఞాన గ్రంధాల వరుస క్రమము కీర్తనలు, యోబు, సామెతలు అని చెపుతున్నది. ఇది ఈ క్రింది వాటి యొక్క గ్రంధకర్తృత్వాన్ని సూచించింది:

1. యోబు గ్రంధాన్ని మోషేకు
2. కీర్తనల గ్రంధాన్ని దావీదుకు
3. సామెతల గ్రంధాన్ని హిజ్కియాకు

C. Rabbis జ్ఞానమునకు పేరొందిన సొలొమోను మూడు గ్రంధాలను వ్రాశాడని చెపుతున్నది:

1. ఆయన యువకుడుగా ఉన్నప్పుడు పరమగీతాలు
2. ఆయన మధ్యవయస్కుడుగా ఉన్నప్పుడు సామెతలు
3. ఆయన ముసలివాడు మరియు చెడుగా మారినప్పుడు ప్రసంగి. LXX లో ఈ మూడు గ్రంధాలను ఒక గుంపు చేయుటద్వారా ఈ పరంపరానుగతాన్ని తెలియజేసింది.

## III. సాహిత్యప్రక్రియ

A. సామెతలు జ్ఞానసాహిత్యములో ఒక ప్రత్యేకమైన రకమునకు సంబంధించినది.

B. అనేక రకాల సామెతలకు సంబంధించిన సూక్తులు ఉన్నాయి (చూ. Clyde Francisco, *Introducing the Old Testament* [ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్] , పే. 265).

1. చారిత్రిక సామెతలు – ఇవి గతములోని ప్రసిద్ధికెక్కి, వ్యాప్తిలో ఉండి, ప్రస్తుతము సర్వసమ్మతముగా ఉన్న లోకోక్తులు.
2. సాదృశ్యపరమైన సామెతలు – ఇవి రెండు వరుసల సూక్తులుగా ఉంది, రెండు విషయాలను పోల్చిచెపుతాయి:
   a. "మాదిరిగా" లేక "వలె" అనే వాటిని ఉపయోగించి
   b. వ్యతిరేకపదాలను ఉపయోగించి

3. గూఢప్రశ్నలు – ఇవి పొడుపు కథలు లేక మెదడుకు మేత ప్రశ్నలు.
4. ఉపమానాల సామెతలు – ఇవి పొడవైన, బాగా పెంపొందింపబడిన పోలికలు లేక వ్యతిరేకపదాలు.
5. నీతికి సంబంధించిన సామెతలు – ఇవి ప్రభుత్వ ఉద్యోగాలకు లేక నాయకత్వము కొరకు యౌవ్వనస్థుల శిక్షణ కొరకు ఉపయోగించే సత్యాలు.

C. కీర్తనల వలె సామెతలలో కూడా సమాంతరత్వము కలిగి ఉంది:
1. పర్యాయపదాల సమాంతరము – సామె. 8:1
2. విరుద్ధ సమాంతరము – సామె. 28:1
3. సంయోగ సమాంతరము – సామె. 26:1

IV. గ్రంధకర్తృత్వము

A. దావీదు కీర్తనలకు అయినట్లు, సామెతలు సొలొమోనుకు ఐతిహ్యముగా జతచేయబడ్డాయి. సొలొమోను జ్ఞానమునకు పేరుగాంచినవాడగుటే దీనికి కారణం (చూ. 1 రాజులు 3:12; 4:29-34; 10:1), ఇంకా సామె. 1:1; 10:1 మరియు 25:1 వచనాలలో సొలొమోను పేరు చెప్పబడడం కూడా ఇందుకు కారణమై ఉంది.

B. కీర్తనల వలె సామెతలు కూడా కూర్పుల సముదాయమై ఉంది. ఇక్కడ అనేక గ్రంధకర్తలు చెప్పబడ్డారు:
1. సొలొమోను – 1:1; 10:1; 25:1
2. జ్ఞానులు (యోగులు) – 22:17; 24:23
3. ఆగూరు – 30:1
4. లెమూయేలు – 31:1

C. సామెతలలో సంగ్రహ పద్ధతి ఎలా జరిగిందో మనము 25:1 లో చూడగలము, ఇక్కడ ఇది హిజ్కియా యొక్క సభాపతులు సొలొమోను యొక్క సామెతలను సమకూర్చారని చెప్పబడింది. బహుశా వీటిలో చాలా సామెతలు అప్పటికే నానుడులో ఉండి ఉండచ్చు.

D. 30 & 31 అధ్యాయాలు మాసాలోని వ్యక్తులు ద్వారా వ్రాయబడ్డాయి. ఈ పదమును గురించి అనువాదకులలో కొంత భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అనేక ఆధునిక ఇంగ్లీషు భాషాంతాలు ఈ పదాన్ని "oracle" లేక "burden" అని తర్జుమా చేశాయి. Jewish Publication Society of America (జూయిష్ పబ్లికేషన్ సొసైటీ ఆఫ్ అమెరికా) దీనిని ఒక ప్రదేశము యొక్క పేరుగా తర్జుమా చేసింది. *MASSA* అనే ఈ పదము సౌదీ అరేబియాలోని ఇష్మాయేలీయ రాజ్యానికి ఒక సూచకము (చూ. ఆది. 25:14 మరియు 1 దిన. 1:30).

E. 22:17-24:22 "జ్ఞానుల ఉపదేశము" మరియు క్రీ. పూ. 1200 ప్రాంతంలోని ఐగుప్తుల కాలములోని "the Instruction of Amenemope" లకు మధ్య పోలికలు ఉన్నాయి. దీని మీద పూర్తి వివరణ కొరకు John H. Walton, *Ancient Israelite Literature in Its Cultural Context* (ఏంషియన్ట్ ఇశ్రాలైట్ లిటరేచర్ ఇన్ ఇట్స్ కల్చురల్ కాంటెక్ట్), Grand Rapids: Zondervan, 1990, 192-197 పేజీలు చూడుము.

V. కాలము

A. ఈ గ్రంథము వ్రాయబడిన కాలము విషయంలో కీర్తనలకు ఉన్న సమస్యే ఉంది. పరిగణలోనికి తీసికోడానికి రెండు కాలాలు ఉన్నాయి:

1. ఒక్కొక్క సామెతలకు ఉన్న వేర్వేరు కాలాలు,
2. మన గురుశాస్త్ర గ్రంథములోనికి వాటిని సేకరించిన కాలము.

B. వీటిలోని అనేక సామెతలు, ప్రత్యేకించి 10:1-22:16 మరియు 25:1-29:27 సామెతలు పూర్వపు సొలొమోను కాలమునకు వెళ్లుతున్నాయి.

C. 30 అధ్యాయంలోని ఆగూరు పదాలకు మరియు యుగారిటు నుండి వచ్చిన Ras Shamra పాఠ్యాంశాల మధ్య అనేక పోలికలు ఉన్నాయి. ఈ పాఠ్యాంశాలు క్రీ. పూ. 15వ. శతాబ్దము కాలములోనివి.

D. సామెతలు యొక్క గురుశాస్త్ర గ్రంథము, 1-29 అధ్యాయాలు, హిజ్కియా కాలములో కూర్చబడ్డాయి (క్రీ. పూ. 710-687). చివరి రెండు అధ్యాయాలు ఆ తరువాత చేర్చబడ్డాయి.

VI. చారిత్రాత్మక పరిస్థితి

VII. సాహిత్య భాగాలు

A. గ్రంథము యొక్క పేరు, 1:1-6

B. సారాంశ వ్యాఖ్య, 1:7

C. జ్ఞానోపదేశము (మానవీకరణము), 1:8-9:18

D. సొలొమోను యొక్క సామెతలు (ద్విపద వ్యతిరేక పదాలు), 10:1-22:16

E. జ్ఞానుల ఉపదేశము (ఐగుప్తీయుల జ్ఞానమునకు సమానము), 22:17-24:22

F. జ్ఞానులు చెప్పిన సామెతలు, 24:23-34

G. సొలొమోను యొక్క సామెతలు (ప్రాతిపదికాపూర్వక), 25:1-29:27

H. ఆగూరు పలికిన మాటలు (అజ్ఞతావాదం), 25:1-29:27

I. లెమూయేలు పలికిన మాటలు (తన తల్లి నుండి), 31:1-9

J. గుణవతియైన భార్యను గురించిన ఉపదేశము (బంధకావ్యము), 31:10-31

VIII. ప్రధాన సత్యాలు

A. తరచుగా చెప్పబడనప్పటికి, సామెతలు ఇటు సృష్టి అటు విశ్వాసుల యొక్క వ్యక్తిగత జీవితాలలోని ఏకదేవుని వ్యక్తిగత దేవుని కార్యాలను ఆధారము చేసికొని చెప్పబడ్డాయి (చూ. 1:7; 3:5-6; 9:10; 14:26-27; 19:23).

B. ఈ రకమైన సాహిత్యము ఈ కింది వాటిని సమతౌల్యము చేస్తున్నది (చూ. యిర్మియా 18:18; యెహె. 7:26):

1. "ధర్మశాస్త్రము" (యాజకులు)
2. "ప్రవక్తలు" (ప్రవక్తలు)

ఇది చరిత్రను కాని లేక ఇశ్రాయేలీయుల సాంప్రదాయలను పెంపొందించక, ఆనందము, నీతి మరియు ఇశ్రాయేలీ వ్యక్తిగత జయప్రదమైన జీవితాల అభివృద్ధికొరకు వ్రాయబడ్డాయి.

C. ప్రధమంగా ఇది ప్రభుత్వ సేవకు లేక సమాజిక నాయకుల కొరకు సంసన్న యౌవ్వనస్థుల శిక్షణకు రూపొందించబడ్డాయి (చూ. 1:8-9).

D. ఇది అనుదిన, అనుభవ, దైవభక్తిగల జీవిత పరిజ్ఞాన ప్రేరణకు ఉద్దేశింపబడ్డాయి. ఇది "దైవిక లోకజ్ఞాన భావం" వలె సూచించబడింది.

E. సామెతలు సత్యము యొక్క సహజ వ్యాఖ్యలు అనే విషయాన్ని గుర్తించుకోవాలి. అవి ఎప్పుడూ వ్యక్తిగత సమస్యలు లేక పరిస్థితులను గురించి ఎప్పుడూ చెపుతూ ఉండవు.

## IX. క్లుప్తముగా చెప్పడానికి పదములు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు:

A. పదములు మరియు/లేక వచనాలు

1. సామెతలు (*mashal*), 1:1 (NASB & NIV)
2. జ్ఞానము (*hokmah*), 1:2 (NASB & NIV)
3. యెహోవాయందు భయభక్తులు, 1:7 (NASB & NIV)
4. "జ్ఞానము వీధులలో కేకలు వేయుచున్నది", 1:20 (NIV, "జ్ఞానము వీధులలో నుండి పిలుస్తున్నది")
5. "అజ్ఞానులు...అసహసకులు...బుద్ధిహీనులు," 1:22 (NIV, "సామాన్యులు...అపహాసకులు...బుద్ధిహీనులు")
6. పరస్త్రీ, 2:16 (NIV, "జారస్త్రీ")
7. "ఆమె జీవవృక్షము వంటిది," 3:18 (NASB & NIV)
8. "యెహోవాకు అసహ్యుడు," 3:32; 17:15 (NIV, "యెహోవా అసహ్యించుకొనును")
9. "నీ సొంత కుండలోని నీళ్ళు త్రాగుము," 5:15 (NASB & NIV)
10. "ప్రమాణము," 6:1 (NIV, "భద్రత")
11. పనికిమాలిన వాడు (*belial*), 6:12 (NIV, "ద్రోహి")
12. "తన సృష్ట్యారంభమున తన కార్యములలో ప్రథమమైనదానిగ," 8:22 (NIV, "తన మొదటికార్యములలో యెహోవా తన్ను ముందుకు నడిపించెను")
13. "పాతాళమును అగాధకూపమును యెహోవాకు కన బడుచున్నవి," 15:11; 27:20 (NIV, "మరణము మరియు నాశనము యెహోవా యెదుట తెరవబడి ఉన్నాయి")
14. విమోచకుడు (*Go'el*), 23:11 (NIV, "ప్రతివాది")

15. అన్యాయవడ్డీ, 28:8 (NIV, "అధికవడ్డీ")

16. దేవోక్తి (massa), 30:1; 31:1 (NASB & NIV)

B. వ్యక్తులు

1. హిజ్కియా సేవకులు, 25:1

2. ఆగూరు, 30:1

3. ఈతియేలు, ఈతియేలు మరియు ఉక్కాలు, 30:1

4. లెమూయేలు, 31:1

## X. దేశపటముల ప్రదేశాలు – లేవు

## XI. విద్యార్థి తర్కణ తర్కణ ప్రశ్నలు

1. "వివేకము" మరియు "జ్ఞానము" అనే హెబ్రీపదాల మధ్యనున్న తేడా ఏమిటి?

2. 1:7 ఎందుకంత ప్రాముఖ్యమై ఉంది?


3. జ్ఞానము ఎందుకు ఒక స్త్రీవలె మానవీకరణ చేయబడింది?


4. సృష్టిలో జ్ఞానము యొక్క పాత్ర ఏమిటి? (చూ. 3:19; 8:27)

5. "రెండు మార్గాలు" ను గురించి వివరింపుము (4:10-19).

6. 30:7-9 లోని ప్రార్థనను వివరింపుము.

7. 31:10-31 లోని దైవభక్తిగల భార్య యొక్క లక్షణాలను పట్టిక చేయండి.


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# ప్రసంగి గ్రంథానికి పరిచయము

I. గ్రంథము యొక్క పేరు

A. హెబ్రీ పేరు 1:1 వచనములోని "దావీదు కుమారుడు, యెరూషలేము రాజైన *Qoheleth* పలికిన మాటలు" అనే వచనాలు. 1 రాజులు 8:1 లోని సొలొమోనుకు ఉపయోగించిన *Qoheleth* అనేది దీనికి పెట్టబడిన పొట్టి పేరు. ఇది హెబ్రీ *Qahal* యొక్క స్త్రీలింగ అసమాపక క్రియ, "కాంగ్రిగేషన్" లేక "అసెంబ్లీ."

B. ఈ గ్రంథము "ప్రసంగి" అని పిలువబడింది, ఇది LXX నుండి వచ్చిన లాటిను రూపకము. ఇది "బయటికి పిలిచిన" అనే మూలపదము నుండి వచ్చిన "సమకూర్చినవాడు" అనే గ్రీకు పదము.

C. *Qoheleth* అనే పదము ఈ క్రింది అర్థాలను ఇవ్వగలదు:

1. ప్రేక్షకులను సమకూర్చువాడు కనుక, ఒక ఉపదేశకుడు, బోధకుడు, వాదించువాడు మొ.,
2. బహుశా సత్యాన్ని అన్వేషించువానికి సాదృశ్యము, ఒక తార్కికుడు లేక యోగి కావచ్చు.

II. కననైజేషను

A. జ్ఞానసాహిత్య రకానికి ప్రసంగి గ్రంథము ఒక ఉదాహరణ. ఇది యోబు వలె ఇందులో అంశాన్ని విస్తృతంగా చూపించబడింది.

B. "రచనలు" అని పిలువబడే హెబ్రీ గురుశాస్త్ర గ్రందములోని మూడవ విభాగంలో ఇది ఒక భాగమై ఉంది.

C. మెగిలోతు లేక "ఐదు గ్రంథాలు" అని పిలువబడే ఐదు చిన్న గ్రంథాల యొక్క ప్రత్యేక గుంపులో ఒక భాగమై ఉంది కూడా. వీటిలో ప్రతిది వార్షిక విందు రోజు చదువబడుతాయి. ప్రసంగి గుడారాలు లేక పర్ణశాలల విందులలో చదవబడేది.

D. ఈ గ్రంథము యొక్క విప్లవాత్మక లక్షణాన్ని బట్టి ఇది షమ్మాయి యొక్క సాంప్రదాయకవాద రబ్బీల పాఠశాలలో ఇది తృణీకరించబడింది కాని హిల్లేలు యొక్క సాహిత్య రబ్బీల పాఠశాలలో సమర్థించబడింది. ఈ వాదము యెరూషలేము పతనమైన తరువాత Jamnia కాలము వరకు కొనసాగించబడింది (క్రీ. శ. 70-90).

E. పా.ని. లోని అనేక గురుశాస్త్ర గ్రంథాలు ఆమోదింపబడడానికి కష్టమైనాయి:

1. ప్రసంగి – కటువైనది, వ్యతిరేకమైనది, సాంప్రదాయేతర ప్రేరణ కలిగి ఉంది
2. పరమగీతాలు – భౌతిక ప్రేమను ఎక్కువుగా చెప్పింది
3. ఎస్తేరు – దేవుని లేక యూదా దేవాలయాన్ని లేక ప్రదేశాలను గురించి చెప్పలేదు
4. యెహెజ్కేలు – మోషే దేవాలయమునకు ఈయన దేవాలయము భిన్నంగా ఉంది
5. కొంత వరకు దానియేలు కూడా – 7-12 అధ్యాయాల యొక్క అంత్యకాల ప్రవచనాలు

F. ప్రసంగి ఈ క్రింది కారణాలను బట్టి చివరికి స్వీకరించబడింది:

1. ఇది సొలొమోనుకు ఆరోపింపబడింది,

2. దీనికి సాంప్రదాయక ముగింపు ఉంది,
3. ఇది మానవ అనుభవాలకు సత్యముగా ఉండి, యూదా సమాజ పూర్వ నిర్గమము యొక్క గజబిజిని బయలుపరిచింది.

## III. సాహిత్యప్రక్రియ

A. యోబు లాగానే ప్రసంగి కూడా ఒకమొత్తంగా విశ్లేషించాలి. ఇది 12వ. అధ్యాయం నుండి ఒక ధృఢమైన వ్యంగ్యార్థముతో కొనసాగుతుంది.

B. ఇది దేవుడు లేని జీవితాన్ని హాస్యాస్పద వ్యంగ్యముగా చూసింది. "సూర్యుని క్రింద" అనేది కీలక పదము, 1:3, 9, 14; 2:11, 17, 18, 19, 20, 22; 3:16; 4:1, 3, 7, 15; 5:13, 18; 6:1, 5, 12; 7:11; 8:9, 15, 17; 9:3, 6, 9, 11, 13; 10:5; 11:7; 12:2 (31 సార్లు).

## IV. గ్రంధకర్తృత్వము

A. ఇది అనామధేయ గ్రంధము.

B. యూదా పరంపరలు ఇది సొలొమోను వ్రాసిన మూడు గ్రంధాలలో ఇది ఒకటి అని అంటున్నాయి (Midrash Shir hasherem Rabbah I, 1, విభాగము. 10)
1. ఆయన యువకుడుగా ఉన్నప్పుడు పరమగీతాలు,
2. ఆయన మధ్యవయస్కుడుగా ఉన్నప్పుడు సామెతలు,
3. ఈయన ముసలివాడై, చెడుగా ఉన్నప్పుడు ప్రసంగి.

C. తన జ్ఞానము, సంపద మరియు హోదాలను బట్టి సొలొమోను 1-2 అధ్యాయాల సాహిత్య సాధర్యాన్నిచ్చాడు. అయితే వాటి వాస్తవ గ్రంధకర్త ఆయన కాడనే సూచనలు ఉన్నాయి:
1. 1:12 లో, "నేను యెరూషలేమునందు ఇశ్రాయేలీయులమీద రాజునై యుంటిని" (NIV) – భూతకాలము
2. 1:16లో, "యెరూషలేమునందు నాకు ముందున్న వారందరి కంటెను..." (NASB) – సొలొమోను కంటె ముందు దావీదు ఒకడే రాజుగా ఉండినాడు
3. 4:1-3, 5:8 మరియు 8:9 వచనాలలో ప్రభుత్వపు దుర్మార్గము చెప్పబడింది, అయితే నిష్ప్రయోజనముగా చెప్పబడింది.
4. ఈ గ్రంధములో సొలొమోను పేరు ఎక్కడ రాలేదు.

D. సొలొమోను యొక్క గ్రంధకర్తృత్వమును గురించిన పాండిత్య తర్కణకొరకు (చూ. C. F. Keil చేత వ్రాయబడిన *Introduction to the Old Testament* [ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్] వా. 1, 516-529 పేజీలు).

E. Baba Bathra 15a సామెతలు, ప్రసంగి, పరమగీతాలను హిజ్కియా వ్యక్తులు వ్రాశారని చెపుతున్నది కాని నిజానికి స్పష్టంగా వారు జ్ఞానగ్రంధాలను సంగ్రహించారు లేక సేకరించారని దీని ఉద్దేశ్యమై ఉంది.

F. *Qoheleth* అనేది ఒక నామవాచకము లేక ఒక బిరుదు కాగలదు. ఇది ఒక బిరుదుగా ఉన్నట్లుంది ఎందుకంటే:
1. దీనికి 7:27 మరియు 12:8 లో నిర్దిష్టోపపదం ఉంది,

2. ఇది కార్యాలయంను తెలియజేసే ఒక స్త్రీలింగము అయితే పులింగ క్రియాపదాలను ఉపయోగించుకొని ఉంది,
3. ఇది ఏడుసార్లు ఉపయోగింపబడిన ఒక అరుదైన పదము, ఈ గ్రంథములోనే కనుగొనగలం.

G. ఈ గ్రంథములోని 12:9-14 వచనాలు మాత్రమే గ్రంథకర్తను లేక ఆ తరువాత సంగ్రహకుని గాని బయలుపరచుతున్నాయి. దీనిని జ్ఞాన ఉపదేశకుడైన ఒక జ్ఞాని అని స్పష్టంగా తెలుస్తున్నది.

H. స్పష్టంగా కనబడుతున్న వైరుధ్యాలు లేక వ్యతిరేకాలు ఈ కింది విధంగా వివరించబడ్డాయి:
1. అపహాస్యం, దేవుని లేని జీవితం ("సూర్యుని కింద")
2. వంశానుగత యూదా జ్ఞానము మరియు దానికి ఉన్న సవాళ్ళు (ఖండించబడునట్లు సూచించబడడం)
3. ఒక జ్ఞనోపదేశకుడు మరియు తన అసక్తిగల యువకుడైన విద్యార్థి మరియు ఒక కథకడు (సంభాషణ)
4. పతనమైన మానవులలో వైరుధ్యాలు (జీవితము యొక్క దినచర్య)
5. తరువాతి సంగ్రహాలు, ఉదాహరణ, 12:9-12 (Qoheleth పట్ల సానుకూలత) మరియు 12:13-14 (*Qoheleth* పట్ల అననుకూలత).

## V. కాలము

A. ప్రసంగి గ్రంథము యొక్క కాలానికి సంబంధించి రెండు అంశాలు ఉన్నాయి:
1. ఈ గ్రంథము ఎప్పుడు కూర్చబడింది,
2. ఈ గ్రంథము ఎప్పుడు దీని ముగింపు గురుశాస్త్ర రూపము ధరించింది.

B. దీని చారిత్రాత్మక పరిస్థితి సొలొమోను యొక్క కాలము తరువాత కాలముగా ఉంది. 1-2 అధ్యాయాలలో ఆయన ఒక సాహిత్య అడ్డంకునిగా ఉపయోగింపబడ్డాడు.

C. గ్రంథము యొక్క ముగింపు నిర్మాణము అటుపిమ్మటి కాలాన్ని సూచిస్తున్నది:
1. హెబ్రీ యొక్క శైలీశాస్త్ర నిర్మాణము నిర్గమ పూర్వకమై ఉంది కాని క్రీ. పూ. 400-300 కంటె మునుపటిది.
   a. అరామికు పదాలు మరియు భావాలు
   b. హెబ్రీ యొక్క నిర్మాణము

2. దాదాపు క్రీ. పూ. 600-400 కాలములోని ఫొనేషియా జ్ఞాన సాహిత్యములోని సాహిత్య సమాంతరాలు ఉన్నాయి.
3. Ben Sirah యొక్క Ecclesiasticus రచనలలో ప్రసంగి యొక్క జాడలు కనిపిస్తాయి, ఇవి క్రీ. పూ. 180లో వ్రాయబడ్డాయి.
4. Dead Sea Scrolls (4Q) లలో ప్రసంగి యొక్క అనేక చిన్న చిన్న భాగాలు కనుగొనబడ్డాయి. ఇవి క్రీ. పూ. రెండవ శతాబ్దములోని చెప్పబడ్డాయి.

## VI. సాహిత్యభాగాలు

A. ఈ గ్రంథాన్ని సంగ్రహించి చెప్పడం చాలా కష్టము. ఇది ఒక సాహిత్య క్రియ కంటె ఎక్కువుగా జీవితము యొక్క దినచర్య వలె ఉంటుంది. ఇది "pearls on a string" అని పిలువబడే రబ్బీల బోధలకు సమానముగా ఉంది. ఏదిఏమైనా, ఇది ఒక ఐక్య సూత్రము కాకపోయినా ఇది ఐక్య ఉద్దేశాలను కలిగి ఉంది.

B. ఇందులో చేర్పుకూర్పులు ఉండే అవకాశము ఉండే వీలుంది:

1. ప్రారంభము, 1:1
2. 1:2 మరియు 12:8ల యొక్క చేరికలు 1:1 మరియు 12:9-14 వచనాలు జతచేయబడ్డాయని తెలియజేస్తున్నాయి
3. రెండు చేర్చబడిన ఉపసంహారాలు:
   a. 12:9-12 (ప్రథమ పురుషములో)
   b. 12:13-14 (పరంపరల సిద్ధాంతము)

C. 1-2 అధ్యాయాలు సొలొమోనును ఒక సాహిత్య భంగపాటుగా ఉపయోగించుకొన్నాయి.

D. 3వ. అధ్యాయం మానవ జీవిత సామాన్య అనుభవాలను గురించిన ఒక అద్భుతమైన పద్యకావ్యము.

E. అవశేషాన్ని సుళువుగా సంగ్రహించి చెప్పలేము!

## VII. సిద్ధాంతపరమైన అంశాలు

A. ఈ గ్రంథము గురుశాస్త్రములో ఉంచబడడం దేవుడు హృదయపూర్వకంగా, సందేహకంగా వెంబడించువానిని నిరాకరించడు అనే విషయాన్ని తెలియజేస్తున్నది.

B. అంతిమంగా అడగబడిన ప్రశ్నలు నిరుత్సాహపరచబడలేదు.

C. ప్రసంగి దేవుని యొక్క ఉనికిని భావిస్తున్నది మరియు ఇది పా.ని. విశ్వాసము యొక్క వ్యాపక ప్రవాహంలో వ్రాయబడింది.

D. చెడు మానవు ఫలితమే కాని, దేవుని నుండి వచ్చింది కాదు (చూ. 7:29; 9:3).

E. దేవుని విధానాలు తెలియబడవు అయితే మానవుడు జీవితము యొక్క పరమార్థము కొరకు పోరాడాలి!

F. పూర్వాచారపరాయణం యొక్క సందేహం మరణాంతర జీవితాన్ని దృష్టించి, దేవుని గురించి పూర్తిగా తెలుసుకొనే సామర్థ్యాన్ని గురించి సందేహాస్పదంగా ఉంది అయితే దేవుడు ఎప్పటికి కృపాకనికరాలు కలవాడుగా ఉన్నాడు.

G. లోకము, ఎప్పటిలాగే, అన్యాయము మరియు దయారహితమై ఉంది, ఇక్కడ ఉండవలసింది ఏదో ఇంకా ఉంది!

H. జీవితం దేవునిచే ఇవ్వబడింది కనుక ఉన్న జీవితంలో సంతృప్తిపడాలి. వీలైనప్పుడు, వీలైన చోట జీవితాన్ని అనుభవించాలి. (2:24)

I. జీవిత అనుభవానికి సరిపోని సామాన్య సమాధానాలు “లేదు” సమాధానాలుగా ఉన్నాయి. ఒకవేళ దేవుడు లేకపోతే అర్థరహితమైన జీవితపు వాస్తవాలను మనము ఎదుర్కొనవలసి ఉంటుంది.

## VIII. ప్రధాన సత్యాలు

A. దేవునికి వేరుగా మానవ ఉనికి ఒక నిరర్థకము అని చూపడమే ఈ గ్రంథము యొక్క ప్రధాన ఉద్దేశ్యమై ఉంది. స్వయం సంమృద్ధి ఐహికవాదులు లేక మేధావలను మార్చడానికి ఇది ఒక మార్గము. B. H. Carroll తన అవిశ్వాస దినములలో ప్రసంగి మరియు యోబు తనలో ఒక భూరహిత శక్తిని ఇచ్చి మరియు జీవితము యొక్క నిష్ఫలతను తెలిపి, దేవుని వైపుగా నడిపించాయి అని చెప్పాడు.

B. ఆనందము మరియు సంతృప్తి ఈ కింది వాటిలో కనుగొనబడుతాయి (2:24; 3:12-13,22; 5:18-20; 8:15; 9:7-9; 12:13-14):

1. దేవుని పట్ల విశ్వాసము మరియు విధేయత
2. ఇల్లు మరియు కుటుంబము యొక్క సంతోషాలు
3. ఒకని పనితనము

C. ఈ గ్రంథము దేవుని మరియు మరణాంతర జీవితమును గురించి ఒక అజ్ఞేయతావాది. చరమాంత వాస్తవిక ప్రశ్నలకు ఇది సమాధానం చెప్పుటలేదు కాని ఈ ప్రస్తుత జీవితానికి సంబంధించిన ప్రశ్నలను మాత్రము ఇది అడగుతున్నది:

1. యూదులకైతే ఇది, సాంప్రదాయక సిద్ధాంతికుల ద్వారా చెప్పబడుతున్న సామాన్య అత్యుక్తి వాఖ్యల పొరపాట్లను ఇది చూపుతున్నది ("రెండు మార్గాలు").
2. అన్యులకు, ఇది దేవుడు లేని జీవితము యొక్క దివాలకోరుతనాన్ని తెలియజేస్తున్నది.
3. జీవితాన్ని గురించిన సులువు సమాధానాలు సహజంగా తప్పుగా ఉన్నాయి. చివరికి విశ్వాసం కూడా ఒక మర్మమే! బయలుపాటు అన్నిటిని బయలుపరచడం లేదు!

D. జీవితాన్ని పరీక్షించడానికి గ్రంథకర్త ఒక ప్రత్యేక బయలుపాటును గాక, ఒక సహజసిద్ధమైన బయలుపాటును ఉపయోగించుచున్నాడు. నిబంధన పేరు అయిన YHWH ఈ గ్రంథములో కనిపించడం లేదు. అన్ని జ్ఞాన సాహిత్యాలలో వలె ఈ గ్రంథములో దేవుని సహజపేరు అయిన *Elohim* ఉపయోగింపబడింది.

E. ఈ గ్రంథము ఫలభరితమైన జీవితాన్ని ప్రతిపాదిస్తున్న సామెతల యొక్క శభ్రమైన నీతివాక్యాలను సమతౌల్యము చేస్తున్నది. ఇక్కడ జీవితములో, ప్రకృతిలో, మానవునిలో, దేవునిలో మర్మాలు ఉన్నాయి. విశ్వాసములో కీలకము కనుగొనబడింది, జ్ఞానములో కాదు; కుటుంబములో కీలకము ఉంది, సంపదలో కాదు; దేవునిలో కీలకము ఉంది మానవునిలో కాదు. జీవితము యొక్క సాధారణ ఆనందము: కుటుంబము, పని, స్నేహితులు, ఆహారం జీవితానికి సంతోషాన్ని కలిగిస్తాయి. తదుపరి జీవితానికి ముసుగు వేయబడింది, అయితే అక్కడ దేవుడు ఉన్నాడు!

## IX. క్లుప్తముగా చెప్పడానికి పదాలు/వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు/వచనములు

1. "వ్యర్థము, వ్యర్థము" 1:2 (NIV, "అర్థరహితము! అర్థరహితము!")
2. "సూర్యుని క్రింద" 1:3 (NASB & NIV)
3. "విస్తార మైన జ్ఞానాభ్యాసముచేత విస్తారమైన దుఃఖము కలుగును" 1:18 (NIV, "ఎక్కువ వివేకముతో పాటు ఎక్కువ దుఃఖము కలుగుతుంది")
4. "అయినను అందరికిని ఒక్కటే గతి సంభవించునని నేను గ్రహించితిని" 2:14 (NASB & NIV)
5. "ఆయన శాశ్వతకాల జ్ఞానమును నరుల హృదయమందుంచి యున్నాడు" 3:11 (NASB & NIV)

6. “దేవుడు వారిని విమర్శించునట్లు…” 3:18 (NASB & NIV)

7. “…హేతువుచేత ఈ ఉభయులకంటెను వారే ధన్యులనుకొంటిని” 4:2-3 (NIV, “ఆ ఇద్దరికంటె ఇంకా పుట్టనివాళ్ళే ధన్యులు”)

8. “దేవునియందు భయభక్తులు” 5:7 (NIV, “దేవుని భయము క్రింద ఉండుట”)

9. “ద్రవ్యము నపేక్షించువాడు ద్రవ్యముచేత తృప్తి నొందడు” 5:10 (NASB & NIV)

10. “అధికముగా నీతిమంతుడవై యుండకుము; అధికముగా జ్ఞానివికాకుము” 7:16 (NASB & NIV)

11. “గొయ్యి త్రవ్వువాడు దానిలో పడును” 10:8 (NASB & NIV)

12. “నీ ఆహారమును నీళ్లమీద వేయుము,చాలా దినము… లైన తరువాత అది నీకు కనబడును” 11:1 (NASB & NIV)

B. వ్యక్తులు

1. Qoheleth 1:1
2. కావలివారు 12:3-4 (NIV, “ఇంటి కావలివారు”)
3. ఒక్క కాపరి 12:11
4. నా కుమారుడా 12:12

## X. దేశపటముల ప్రధేశములు – లేవు

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఈ గ్రంధము యొక్క సాధారణ ఉద్దేశ్యము ఏమిటి?


2. ఎందుకని 1-2 అధ్యాయాలకు సొలొమోను సాహిత్య అభ్యంతరముగా ఉన్నాడు?


3. మానవుడు ఎలాగు జంతువుల వలె మరియు వ్యత్యాసంగా ఉన్నాడు? 3:12-22

4. మనము దేవుని తెలిసుకోగలమా?

5. ఆనందాన్ని ఎక్కడ కనుగొనగలము?

6. ఈ గ్రంధము ఎవరి కొరకు వ్రాయబడింది మరియు ఎందుకు?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు



పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# పరమగీతము గ్రంధానికి పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

A. ఈ గ్రంధము, పా.ని. లోని మిగిలిన అన్ని గ్రంధాల వలె మొదట గ్రంధములోని తొలి మొదటి కొన్ని పదముల పేరు పెట్టబడింది. హెబ్రీలో తొలిపదాలు “సొలొమోను యొక్క పరమగీతము,” అని ఉంది, ఇది హెబ్రీలో సూపర్లేటివ్ రూపకము. రాజుల ప్రేమగీతాలలో ఇది చాలా శ్రేష్టమైనదిగా ఎంచబడింది.

B. ఈ గ్రంధము వల్గేటులో “Canticles” గా కూడా పిలువబడింది (*canticum canticorum*)

## II. కననైజేషను

A. ఈ గ్రంధములోని అసహజ అంశాలను బట్టి ఇది గురుశాస్త్ర గ్రంధము యొక్క స్థాయిని పొందడానికి సమస్యలను ఎదుర్కొంది:

1. రబ్బీల షమ్మయి పాఠశాల (సాంప్రదాయకవాది) ఈ గ్రంధాన్ని వ్యతిరేకించింది
2. రబ్బీల హిల్లేల్ పాఠశాల (ఉదారశీలతగల) ఈ గ్రంధాన్ని దృఢపరచింది.
3. రబ్బీల కౌన్సిల్స్ జమ్నియా (క్రీ. శ. 90) లో ఈ గ్రంధము ఇప్పటికి గురుశాస్త్రములో ఉంచడానికి చర్చలో ఉండి, ప్రశ్నార్థముగా ఉంది.
4. Rabbi Akiba (Aqiba) నాయకత్వములో చివరికి ఇది గురుశాస్త్రము వలె అంగీకరించబడింది. ఆయన ఈ గ్రంధాన్ని గురించి, “పరమగీతము ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన కాలము వలె లోకమంతా అర్హమైనది కాదు, అన్ని రచనలు పరిశుద్ధమైనవి, అయితే పరమగీతము అతి పరిశుద్ధమైనది.” అని అన్నాడు

B. ఇది *Megilloth* (ఐదు చుట్టలు) అని పిలువబడే హెబ్రీ గురుశాస్త్రములోని రచనల విభాగంలోని ప్రత్యేక గ్రంధాల పట్టికలో మొదటిది. ఇందులో ప్రతిది వార్షిక దినమున చదవబడుతుంది. పరమగీతము పస్కా విందులో చదవబడేది:

1. పరమగీతాలు – పస్కాపండుగ
2. రూతు – పెంతుకోస్తు
3. ప్రసంగి – పర్ణశాలలు లేక గుడార పండుగలు
4. ఎస్తేరు – పూరీము
5. విలాపవాక్యాలు – యెరూషలేము పతనము మరియు సొలొమోను దేవాలయము నాశనముచేయబడిన దినములు

C. హెబ్రీ గురుశాస్త్ర రచనల విభాగము పరమగీతాల గ్రంధాన్ని కీర్తనలు, సామెతలు మరియు యోబు తరువాత రూతు, విలాపవాక్యములు, ప్రసంగి మరియు ఎస్తేరుకు ముందు ఉంచింది. ఇంగ్లీషు బైబిలు LXX క్రమాన్ని అనుసరించింది.

## III. సాహిత్యప్రక్రియ

A. గ్రంధాన్ని విశ్లేషించడానికి సాహిత్య ప్రక్రియ ప్రధానమైన అంశము. సాహిత్యప్రక్రియ అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశ్యాన్ని గ్రహించడానికి కీలకమై ఉంది. ఈ గ్రంధమంతా పూర్తిగా పద్యకావ్యములో వ్రాయబడింది.

B. సిద్ధాంతాలు ఇవి:

1. యూదా దుష్టాంతాలు – మిష్నా, తల్మాడు మరియు తర్గమ్స్ అన్నీ ఇశ్రాయేలీయుల పట్ల దేవుని యొక్క ప్రేమ కోణములో యూదుల చరిత్రను ఈ గ్రంధము చెపుతున్నదని చెపుతున్నాయి. ఇశ్రాయేలీయులు యెహోవా యొక్క పెండ్లి కుమార్తె (చూ. నిర్గ. 34:15-16; లేవీ. 17:7; 20:5-6 మరియు సంఖ్యా. 14:33).
2. క్రైస్తవ దుష్టాంతాలు – ఓరిజన్, జెరోము, అస్తానాసియస్, అగస్టీను, థామస్ యాక్వినాస్ మరియు లూథర్ క్రీస్తు యొక్క ప్రేమ కోణంలో సంఘమును గురించి చెపుతున్నది అని అంటున్నారు. తరచు ఎఫెసీ. 5:21-31 ఒక సమాంతరము వలె ఇవ్వబడింది.
3. వివాహ సాంప్రదాయక పాటలు – ఈ గ్రంధము మరియు క్రీ. పూ. 600 ప్రాంతంలోని *wasfs* అని పిలువబడిన సిరియా ప్రేమ పద్యాలకు చెప్పుకోతగిన పోలికలు ఉన్నాయి. పెండ్లి కుమారుడు మరియు పెండ్లికుమార్తె ఒకరి నొకరు "రాజు" మరియు "రాణి" అని పిలుచుకొంటూ ఒకరికొకరు ప్రియోక్తులు పలుకుకొంటారు. ప్రేమికు "సహోదరి" అని పిలుచుకొనే ఐగుప్తీయుల ప్రేమ పద్యాలకు కూడా దీనికి కొంత పోలిక ఉంది (4:9-10,12; 5:1-2). ఈ రకమైన స్తుతివిశ్వాస సాహిత్యము, సమయోచిత మానవ ప్రేమ ప్రాచీన సమీప తూర్పు ప్రాంతాలలో బాగా ప్రసిద్ధిచెంది ఉన్నాయి.
4. నాటకము
   a. ఈ గ్రంధము అనేకమంది నటులచే నటించబడు ఒక నాటకమై ఉంది:
      (1) ఒక రాజు
      (2) ఒక ఉత్తర దేశ అమ్మాయి
      (3) ఒక ఉత్తరదిక్కు స్థానికి ప్రేమికుడు
      (4) ఒక గానబృందము లేక అతఃపుర స్త్రీలు ("యెరూషలేము కుమార్తెలు").
   b. 1వ. అధ్యాయం నుండి ఈ నాటకీయాన్ని ఉదహరించబవచ్చు:
      (1) 2-4b వచనాలు, పెండ్లికుమార్తె
      (2) 4c-e, గానబృందము (చూ. 2:7; 3:6-11; 5:9; 6:1,13; 8:5,8)
      (3) 5-7 వచనాలు, పెండ్లికుమార్తె
      (4) 8వ. వచనము, గానబృందము
      (5) 9-10 వచనాలు, పెండ్లికుమారుడు
      (6) 11వ. వచనము, గానబృందము
      (7) 12-14 వచనాలు, పెండ్లికుమార్తె
      (8) 15వ. వచనము, పెండ్లికుమారుడు
      (9) 16-17 వచనాలు, పెండ్లికుమార్తె
   c. ఉత్తరప్రాంతీయ ప్రేమికుని యొక్క సిద్ధాంతము ఈ క్రిందివాటిని ఆధారము చేసికొని ఉంది:
      (1) ప్రేమికుడు ఒక గొఱ్ఱెలకాపరి, గొఱ్ఱెలు ఆయనను అనుసరిస్తాయి
      (2) ఈ గ్రంధము ఉత్తరములో ముగిస్తున్నది, యెరూషలేములో కాదు.
      (3) అంతఃపుర స్త్రీలు విమర్శింపబడ్డారు, 6:8-9.
   d. గ్రీకు చేతివ్రాతప్రతులు *Sinaiticus* ప్రతి భాగంలో పెండ్లికుమార్తె మరియు కుమారునికి సంబంధించిన శీర్షికలు ఉన్నాయి.

5. ఉపమానము – ఈ సిద్ధాంతము అక్షరాక్షర మరియు సాదృశ్యాలను కలపడానికి ప్రయత్నించింది. ఇది మానవ లైంగిక సుఖము మరియు ఏకపత్నీవ్రతాన్ని తీవ్రంగా పరిగణించింది. అయినప్పటికి, ఇశ్రాయేలీయులకు సంబంధించిన టైపొలాజికలు ఉద్దేశ్యాన్ని చూసింది.
6. అక్షరాక్షరము – ఈ సిద్ధాంతము దేవునిచే ఇవ్వబడిన మానవ లైంగికాన్ని నొక్కిచెపుతున్నది. ఇది ఈ గ్రంథము యొక్క ముఖమూల్యాన్ని ఇచ్చింది. ఈ కోణము Mosuestia యొక్క Theodore చేత స్వాయత్తం చేసికొంది, ఇది అంతియోక విశ్లేషణ పాఠశాల యొక్క ప్రకాశిత వెలుగుగా ఉంది.

C. ఇది జ్ఞానసాహిత్యము యొక్క ఆనవాల గ్రంథము కాదు, అయినప్పటికి ఇది యౌవ్వనస్తులకు శిక్షణ ఇచ్చునట్లు అదే విధంగా పనిచేస్తున్నది. దీనికి ఏకపత్నీవ్రతం సంబంధించిన నీతిన్యాయ కోణమున్నట్లుంది మరియు ఇందులో సమయోచిన కాలంలో, తగిన వ్యక్తితో ఉన్న మానవ లైంగికములోని స్వచ్ఛత మరియు అందాన్ని కలిగి ఉంది.

## IV. గ్రంథకర్తృత్వము

A. Baba Bathra 15a హిజ్కియా మరియు ఆయన పరివారము ఈ గ్రంథాన్ని వ్రాశారని చెపుతున్నాడు. స్పష్టంగా "వ్రాయడం" అనేదానికి అర్థం: గ్రంథకర్తృత్వము కాద కాని, సేకరణ లేక కూర్పు అని అర్థము (చూ. సామె. 25:1).

B. యూదుల పరంపరలు ఎప్పుడూ ఈ గ్రంథాన్ని సొలొమోను వ్రాశాడు అంటున్నాయి:
1. తన పేరు 1:1,5; 3:7, 9, 11; 8:11, 12 వచనాలలో ఉంది.
2. "రాజు" అనే పదము 1:4, 12; 7:5 వచనాలలో ఉంది.
3. ఐగుప్తీయుల గుఱ్ఱాలు 1:9 లో చెప్పబడ్డాయి, ఇది సొలొమోను రాజు పరిపాలనకు సరిపోతున్నది (చూ. 1 రాజులు 10:28).
4. గ్రంథకర్త పాలస్తీన, సిరియా మరియు యోర్దాను ప్రాంతాలన్నిటిని, చివరికి అరబ్బా ప్రాంత భౌగోళిక ప్రాంతాలన్నిటిని వ్రాశాడు. ఇది సొలొమోను యొక్క రాజ్య భౌగోళిక సరిహద్దులను ప్రతిబింబిస్తున్నాయి.
5. రబ్బీలు సొలొమోను యువకుడుగా ఉన్నప్పుడు ప్రేక గీతాలు (పరమగీతము), ఆయన పెద్దవాడుగా ఉన్నప్పుడు సామెతలు (సామెతల గ్రంథము) ఆయన ముసలివాడైనప్పుడు అన్ని వ్యర్థము (ప్రసంగి గ్రంథము) అని వ్రాశాడు అని అంటున్నారు.

C. సొలొమోను వ్రాయలేదు అని చెప్పడానికి కొన్ని కారణాలు:
1. హెబ్రీలో ఉన్న పేరు ''సొలొమోను యొక్క పరమగీతము'' నకు అర్థము:
   a. సొలొమోను చేత,
   b. సొలొమోను కొరకు,
   c. సొలొమోను గురించి,
   d. సొలొమోను కాలంలో,
   e. సొలొమోను లాగా.
2. గ్రంథము ఉత్తర ఇశ్రాయేలుతో ముగిస్తున్నది (7:10-13), యెరూషలేములోని అంతఃపుర స్త్రీలతో కాదు.
3. చూడడానికి గ్రంథము శ్రేష్ఠత్వము, పరిపూర్ణత మరియు ఏకపత్నీవ్రత లైంగిక ఆనందాన్ని గురించి చెపుతున్నది. ఇది సొలొమోను జీవితానికి సరిగా అన్వయించడం లేదు.

4. సొలొమోను ప్రసంగి 1-2 అధ్యాయాలకు ఉన్నట్లు పరమగీతానికి కూడా సాహిత్య మెరుగు దిద్దినవాడు కావచ్చు (E. J. Young, An Introduction to the Old Testament [యాన్ ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్], పే. 268).

## V. కాలము

A. పా. ని. లోని అనేక గ్రంధాలకు ఉన్నదాని వలె దీనికి కూడా కాలమునకు సంబంధించిన రెండు అంశాలు ఉన్నాయి:

1. అసలు చారిత్రిక పరిస్థితి,
2. గురుశాస్త్రములో కనిపిస్తున్నదాని వలె గ్రంథము యొక్క కాలము మరియు నిర్మాణము.

B. చారిత్రాత్మక పరిస్థితి:

1. సొలొమోను కాలము:
   a. అనేకమంది భార్యలను కలిగి ఉండడానికి రాజు యొక్క అధికారం,
   b. గానబృందమువలె అంతఃపుర స్త్రీలు
   c. వివిధ భౌగోళిక ప్రాంతాలను గురించిన విస్తృత జ్ఞానము (అలాగే జంతువులు మరియు వృక్షములను గురించి).
   d. తిర్సాపట్టణమునకు యెరూషలేము సమాంతరము, ఇది సమరియా (ఒమ్రి)కి ముందు ఇశ్రాయేలు ముఖ్యపట్టణము, 6:4.
2. గ్రంథము యొక్క చివరి రూపకము:
   a. స్త్రీలింగ సంబంధిత రేణువు యొక్క నిర్మాణము ఇటీవలి హెబ్రీ (చూ. 1:12; 2:7)
   b. అరామిక మరియు గ్రీకు దత్తత పదాల ప్రయోగము
      (1) స్వర్గము
      (2) పళ్ళతోట
      (3) శయ్య
      (4) పానుపు

C. ఆధునిక పాండిత్య అనంగీకారాలు:

1. E. J. Young—సొలొమోను యొక్క కాలము
2. W. F. Albright—క్రీ. పూ. ఐదు-నాలుగు శతాబ్దాలు.
3. R. K. Harrison—చివరి నిర్మాణము నిర్గమమునకు జరగడానికి ముందే

## VI. సాహిత్యభాగాలు

A. ఈ గ్రంధానికి కొన్ని కష్టతరమైన అంశాలు ఉన్నాయి. దీనికి ఐక్య సిద్ధాంతము లేక ఉద్దేశ్యము లేక కేవలం ప్రేమ పద్యకావ్యాలు ఉన్నాయని సందేహము కలగవచ్చు.

B. ఈ క్రింది వచనాలు ఒక ఐక్య సిద్ధాంతపు వెలుగులో విశ్లేషించడానికి కష్టతరంగా ఉంది:

1. 2:15　3. 8:5b-e
2. 5:7　4. 8:8-9

C. ఈ గ్రంధాన్ని ఒక ఐక్య సిద్ధాంతతముగా విశ్లేషించడానికి ఉన్న ఒకే విధానం దీనిని ఒక ముగ్గరు వ్యక్తుల మరియు ఒక గానబృందము యొక్క ఒక నాటకీయంగా ప్రతిపాదించడమే:

1. ఒక రాజు
2. ఒక ఉత్తరప్రాంత గ్రామ బాలిక
3. ఒక ఉత్తరప్రాంత గ్రామ ప్రేమికుడు
4. బృదగానము వలె అంతఃపుర స్త్రీలు

D. ఎస్తేరు వలె ఈ గ్రంధములో ఎక్కడ దేవుని పేరు లేదు (8:6 వచనము జుయిష్ పబ్లికేషన్స్ ఆఫ్ అమెరికన్స్ ట్రాన్స్లేషన్ లో "అగ్నిజ్వాల" వలె తర్జుమా చేయబడింది).

## VII. ప్రధాన సత్యాలు

A. ఇది స్పష్టంగా మానవ లైంగిక స్వచ్చత మరియు అందము యొక్క నుడివి, 8:6-7. ఇది చూడడానికి ఒక స్పష్టమైన దృవీకరణము అయితే ఇది ఈ క్రిందివాటి వెలుగులో ఉంది: (1) దావీదు యొక్క లైంగిక పాపము మరియు దాని తన కుటుంబములో దీని ప్రతిఫలము, మరియు (2) ముసలితనంలో తన పరదేశీ భార్యలు మరియు వారి మతాల కారణాన సొలొమోను యొక్క వ్యభిచారము, ఇది చెప్పవలసిన మాట.

గ్రీకు మత ద్వంద్వవాదము వెలుగులో ఈ సత్యము ఖచ్చితంగా ఈ కాలానికి అవసరమై ఉంది. ఆత్మసంబంధముగా ఇది వైరాగ్యము మీద నిబద్ధత చేయబడలేదు! భౌతికము చెడుకాదు అనేది సారాంశము.

B. చాలామంది ఈ గ్రంధాన్ని పా. ని. లోని సాదృశ్యమైన దేవుడు ఒక భర్త, ఇశ్రాయేలీయులు భార్యవలె అనే వెలుగులో చూస్తారు (అది., నిర్గమకాండము మరియు హోషియా 1-3 యొక్క రబ్బీల బైబిలుపరమైన విశ్లేషణము).

C. ఇటు సాహిత్యప్రక్రియను అటు ముఖ్య ఉద్దేశ్యమను రెంటింని కనుగొనడానికి ఉన్న సమస్య ఏమిటంటే, ఒకడు ఈ విషయంలో పిడివాద విశ్లేషణలోనికి దిగకుండా జాగ్రత్త పడడమే.

D. ఈ గ్రంధములో మతపరమైన లేక జాతిపరమైన సిద్ధాంతాల సూచనలు ఏవీ లేవు. ఇది గురుశాస్త్ర గ్రంధములో ఒక అసహజమైన గ్రంధముగా ఉంది.

## VIII. క్లుప్తముగా చెప్పడానికి పదములు/వ్యక్తులు

A. పదములు/వచనములు

1. గోపరసము 1:13; 3:6; 4:6,14; 5:1,5,13 (NASB & NIV)
2. "గుంటనక్కలు," 2:15 (NASB & NIV)
3. "రాత్రిభయము," 3:8 (NASB & NIV)
4. "రాణులు...ఉపపత్నులు," 6:8,9 (NASB & NIV)
5. పుత్రదాతవృక్షము, 7:13 (NASB & NIV)

6. ముద్ర, 8:6 (NASB & NIV)
7. ఆమె ప్రాకారము వంటిది, 8:9 (4:12) (NASB & NIV)

B. వ్యక్తులు


1. "రాజు", 1:4b, 12
2. "నేను నల్లనిదాననైనను సౌందర్యవంతురాలను," 1:5 (NIV, "నల్లనిదానను నేను, అయినా ప్రియమైనదానను")
3. "నీ మందను నీవెచ్చట మేపుదువో...," 1:7 (NIV, "...మేపుట...")
4. "నేను షారోను పొలములో పూయు పుష్పము వంటి  దానను", 2:1
5. "నేను షారోను పొలములో పూయు పుష్పము వంటి  దానను", 2:7
6. కావలివారు, 3:3; 5:7
7. "షూలమ్మీతీ," 6:13

## IX. దేశపటముల ప్రదేశాలు

1. ఏన్గెదీ, 1:14
2. షారోను, 2:1
3. లెబానోను, 4:8
4. హెర్మోను కొండ, 4:8
5. తిర్సా, 6:4
6. గిలాదు, 6:5 (గిలాదు కొండ, 4:1)
7. దమస్కు, 7:4
8. కర్మెలు పర్వతము, 7:5

## X. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఈ గ్రంథము గురుశాస్త్రములో ఎందుకు ఉంది?
2. యూదులు వారంతటవారి ద్వారా ఈ గ్రంథము ప్రధానంగా ఏమని విశ్లేషింపబడింది? మరియు ఎందుకు?
3. ఈ సాహిత్యము ఏ రకమునకు సంబంధించినది? ఇది ఎలా వ్యత్యాసముగా ఉంది?
4. ఈ గ్రంథములో దేవుని పేరు లేక ఇశ్రాయేలీయుల చరిత్ర ఎందుకు సూచించబడలేదు?
5. ఈ గ్రంథానికి ఒక ఐక్య సిద్ధాంతము కలదా?
6. "యెరూషలేము కుమార్తెలు" ఎవరు?
7. ఈ కథ జరిగిన వివిధ ప్రదేశాలను పట్టిక చేయండి.


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు



పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# పాతనిబంధన ప్రవచనమునకు పరిచయము

## I. పరిచయము

A. ప్రారంభవాఖ్యలు

1. ప్రవచనములను ఎలా విశ్లేషించాలి అనే విషయంలో విశ్వాసుల సమాజము ఒక ఏకాభిప్రాయానికి రాలేదు. యుగాల తరబడి ఒక శాస్త్రసమ్మతముగా ఇతిర సత్యాలను రూపొందించారు, కాని దీనిని మాత్రము నిర్మించలేదు.
2. ఇక్కడ అనేక పా.ని. ప్రవచనాల యొక్క బాగా నిర్వచింపబడిన స్థాయిలు ఉన్నాయి
   a. పూర్వాచారపరాయణము (సౌలు రాజుకు ముందు)
      (1) వ్యక్తులు ప్రవక్తలుగా పిలువబడడం
         a) అబ్రహాము – ఆది. 20:7
         b) మోషే - 12:6-8; ద్వితీ. 18:15; 34:10
         c) అహరోను – నిర్గ. 7:1 (మోషే యొక్క ప్రతినిధి)
         d) మిర్యాము – నిర్గ. 15:20
         e) మేదాదు మరియు ఎల్దాదు – సంఖ్యా. 11:24-30
         f) దెబోరా – న్యాయా. 4:4
         g) పేరు తెలియదు – న్యాయా. 6:7-10
         h) సమూయేలు – 1 సమూ. 3:20
      (2) ఒక సమూహకంగా ప్రవక్తలకు సూచనగా – ద్వితీ. 13:1-5; 18:20-22
      (3) ప్రవక్తల గుంపులు లేక శ్రేణి - 1 సమూ. 10:5-13; 19:20; 1 రాజులు 20:35,41; 22:6,1013; 2 రాజులు 2:3,7; 4:1,38; 5:22; 6:1, మొ.
      (4) మెస్సయ ఒక ప్రవక్తగా పిలువబడ్డాడు – ద్వితీ. 18:15-18
   b. వ్రాయబడని చక్రవర్తుల ప్రవక్తలు (వారు రాజుల వలె చెప్పబడ్డారు)
      (1) గాదు – 1 సమూ. 7:2; 12:25; 2 సమూ. 24:11; 1 దిన. 29:29
      (2) నాతాను – 2 సమూ. 7:2; 12:25; I రాజులు 1:22
      (3) అహీయా – 1 రాజులు 11:29
      (4) హనాను – 1 రాజులు 16:1,7,12
      (5) పేరు తెలుపబడలేదు – 1 రా. 18:4,13; 20:13,22
      (6) ఏలీయా – 1 రా. 18 – 2 రా. 2
      (7) మీకాయా – 1 రా. 22
      (8) ఎలీషా – 2 రా. 2:8,13
   c. సాంప్రదాయక వ్రాతల ప్రవక్తలు (వారు రాజులుగాను, దేశముగాను ప్రస్తావించబడ్డారు): యెషయా-మలాకీ (దానియేలు తప్ప)

B. బైబిలు సంబంధిత పదాలు

1. *ro'eh* = దూరదర్శి,1 సమూ. 9:9. ఈ సూచిన దానంతట అదే *Nabi* అనే పదానికి పరివర్తన చెందుచున్నది. *Ro'eh* అనే పదము ''చూచూటకు'' అనే మామూలు పదము నుండి వచ్చింది. ఈ వ్యక్తి దేవుని మార్గాలను, ప్రణాళికలను అర్థము చేసికొని, దేహములో దేవుని చితాన్ని స్థిరపరచుటకు సంప్రదింపులు చేస్తాడు.
2. *hozeh* = దూరదర్శి 2 సమూ. 24:11. ఇది ప్రాథమికంగా *ro'eh* పదానికి సమాంతర పదము. ఇది ''చూచుటకు'' అనే అరుదైన పదము నుండి వచ్చింది. తరచూ ప్రవక్తలను సూచించుటకు అసమాపక క్రియ ను వాడబడింది.
3. *nabi'* = ప్రవక్త, అకాడియన్ క్రియ *nabu* కు సంబంధించినది = ''పిలుచుటకు'' మరియు అరాబిక్ *naba'a* = ''ప్రకటించుటకు''. పాతనిబంధనలో ఒక ప్రవక్త హోదాను సూచించుటకు చాలా ఎక్కువగా వాడే పదమిది. ఇది 300 పర్యాయాలకు మించి వాడబడినది. ఖచ్చితమైన శబ్దలక్షణము ఎంటో చెప్పలేము కాని ''పిలుచుటకు'' అన్నది ప్రస్తుతానికి సరిపోయిన అర్థము. బహుశా దీనిని బాగా అర్థము చేసికోవాలంటే అహరోను ద్వారా ఫరోతో మోషేకున్న సంబంధాన్ని తెలియజేయడానికి యెహోవా వివరణ దీనికి సరిపోతుంది (చూ. నిర్గ. 4:10-16; 7:1; ద్వితీ. 5:5. ఎవరైతే దేవుని కొరకు దేవుని ప్రజలతో మాట్లాడుతాడో ఆయన ఒక ప్రవక్త (ఆమోసు 3:8; యిర్మియా 1:7,17; యెహెజ్కేలు 3:4)
4. 1 దిన. 29:29లో ప్రవక్త యొక్క అఫీసుకు సంబంధించిన మూడు పదాలు వాడబడ్డాయి; సమూయేలు – *Ro'eh*; నాతాను – *Nabi'* మరియు గాదు – *Hozeh*.
5. దేవుని తరుపున మాట్లాడే వానికి *'ish ha – elohim*, ''దేవుని మనిషి'' అనేవి విస్తృత హోదా. పా.ని.లో 76 పర్యాయాలు ''ప్రవక్త'' అనే భావముతో ఇది వాడబడింది.
6. ''ప్రవక్త'' అనే పదము గ్రీకు నుండి పుట్టింది. ఇది (1) *pro* = ''ముందు'' లేక ''కొరకు'' (2) *phemi* = ''మాట్లాడుట'' నుండి వచ్చింది.

## II. ప్రవచనము యొక్క నిర్వచనము

A. ''ప్రవచనము'' అనే పదానికి ఇంగ్లీషులో కంటే హీబ్రూలో విస్తృతమైన అర్థసంబంధము ఉంది. యెహోషువా నుండి రాజులు వరకు ఉన్న చారిత్రక పుస్తకాలు (రూతు తప్ప) అన్ని యూదుల ద్వారా ''మునుపటి ప్రవక్తలు'' అని ముద్రవేయబడినాయి. అబ్రహాము (ఆ.కా. 20:7; కీర్త. 105:5) మరియు మోషే (ద్వితీ. 18:18) రెండూ కూడా ప్రవక్తలు అని చెప్పబడ్డాయి (మిరియాము కూడా, నిర్గ. 15:20). కాబట్టి ఇంగ్లీషులో ఇవ్వబడిన ఉహాజనిత నిర్వచన విషయములో జాగ్రత్త పడుడి!

B. ''ప్రవచనాతత్వాన్ని ఒక శాస్త్రబద్ధముగా నిర్వచించాలంటే దేవుని అక్కర, దేవుని ఉద్దేశము, దేవుని భాగస్వామము విధానముల ద్వారా చరిత్రను అర్థముచేసికొనుటగా చెప్పుకొనవచ్చును'' (*Interpreter's Dictionary of the Bible* [ఇంటర్ప్రెటర్స్ డిక్షనరీ ఆఫ్ ది బైబిల్], వా.3, పే. 896.

C. ''ప్రవక్త ఇటు ఒక తత్వవేత్తకాని అటు ఒక నిర్దేశికమైన మత వేదాంతి కాని కాడు కానీ ఒక ఒడంబడిక ఉన్న మద్యవర్తి. ఆయన దేవుని ప్రజలను వారి భౌష్యత్తు సరిగా ఉంచుటకు వారి వర్తమానమును సంస్కరించుటకు దేవుని వాక్యమును అందించేవాడు'', (''ప్రవక్తలు మరియు ప్రవచనాలు'' *Encyclopedia Judaica* [ఎన్సైక్లోపీడియా జొడాయిక] వా. 13 పే. 1152.

## III. ప్రవచనాల ఉద్దేశము

A. దేవుడు తన ప్రజలతో మాట్లాడడానికి ప్రవచనాలు ఆయనకు ఉన్న ఒక మార్గము. వారున్న ప్రస్తుత పరిస్థితులలో వారికి మార్గదర్శకాలు ఇవ్వడానికి, వారి జీవితాలలో మరియు సంఘటనలలో తన వశమై ఉన్న నిరీక్షణ ఇవ్వడానికి ఇది మార్గము. వారి సందేశము ప్రధానముగా సామూహికము. ఇది హెచ్చరించుటకు, ప్రోత్సహించుటకు, విశ్వాసము, పశ్చాత్తాపము

కలిగించుటకు అలాగే దేవుని ప్రజలకు తనను గురించి తన ప్రణాళికలను గురించి తెలియజేయడానికి ఉద్దేశింపబడింది. వారు దేవుని ప్రజలను ధేవుని ఒడంబడికల పట్ల భక్తిశ్రద్ధలలో పట్టి ఉంచుతారు. ఇది తరచూ దేవుని పక్షాన మాట్లాడేవానిని దేవుడు ఎన్నుకొనుటకు కూడా ఇది ఉపయోగించబడుతుందని కూడా దీనికి జతచేయాలి (ద్వితీ. 13:1-3; 18:20-22). ఇది చివరికి మెస్సయను చూచించునట్లు తీసికోబడింది.

B. తరచూ. ప్రవక్తలు అప్పటి చారిత్రక, మతతత్వ సంక్షోభాలను తీసికొని, దీనిని అంత్యకాలానికి యుక్తిపరుస్తారు. ఈ అంత్యకాల చారిత్రక దృష్టి మరియు దైవ ఎన్నిక, ఒడంబడిక వాగ్ధానాలు యూదులలో అసమానమై ఉన్నాయి.

C. ఈ ప్రవక్తల కార్యాలు దేవుని చిత్తాన్ని తెలిసికొనుటకు ఒక మార్గము వలె ప్రధాన యాజకుల విధులను సమతౌల్యపరచి (యిర్మీయా 18:18) అపహరిస్తుంది. ఈ యురిమ్ తుమిమ్ (భవష్యత్తును తెలిపే ఒక విశేష అభరణము) దేవుని తరుపున మాట్లాడే వాని సందేశాన్ని అతిశయింపజేస్తుంది. మలాకీ తరువాత ఇశ్రాయేలీయుల నుండి ప్రవక్తల విధులు కూడా వెళ్ళిపోయాయి. 400 వందల సంవత్సరాల వరకు బాప్తిస్మమిచ్చు యోహానుతో వరకు ఇది మళ్ళీ కనిపించలేదు. పా.ని. ''ప్రవచన'' తలాంతులు క్రొ.ని.కు ఎలా సంబంధించి ఉన్నయో చెప్పడము కష్టము. క్రొత్తనిబంధన ప్రవక్తలు (అ.కా. 11:27-29; 13:1; 15:32; 1 కొరింథీ. 12:10,28-29; 14:29,32,37; ఎఫెసీ. 4:11) క్రొత్త బయలుపాటును లేక లేఖనాలను బయలుపరచే వారు కాదు కానీ రాబోయే విషయాలను తెలిపేవారు, ఒడంబడిక పరిస్థితులలో దేవుని చిత్తాన్ని ముందుమాటగా చెప్పేవారు.

D. ప్రవచనము యొక్క లక్షణము ప్రత్యేకించి లేక ప్రధానముగా భౌష్యత్తును గురించి తెలియజేయడము కాదు. తన కార్యాన్ని, తన సందేశాన్ని దృడపరచుకోడానికి భౌష్యత్తును గురించి చెప్పడము అనేది ఒక్ మార్గము, అయితే ''మెస్సయ గురించిన పా.ని. ప్రవచనాలు 2% కంటే తక్కువ ఉండటము. ప్రత్యేకించి క్రొత్త నింబంధన యుగమును గురించి 5% కంటే తక్కువ ఉండటము, రాబోవు సంఘటనలను గురించి 1% కంటే తక్కువ ఉండటము గమనించి తీరాలి''. (Fee & Stuart, *How to Read the Bible For All Its Worth* [హౌటు రీడ్ ది బైబిల్ ఫర్ ఇట్స్ వొర్థ్], పే. 166).

E. ప్రవక్తలు ప్రజలకు దేవుడిని తెలియజేస్తుండగా, యాజకులు ప్రజలను దేవునికి తెలియజేస్తారు. ఇది ఒక సాధారణ వ్యాఖ్య. హబకక్కూ వలె ఇక్కడ కొన్ని మినహాయింపులు ఉన్నాయి. ఆయన దేవుడ్ని ప్రశ్నలు అడిగాడు.

F. ప్రవక్తలను అర్థము చేసికొనుటకు కష్టము. ధీనికి ఒక కారణము ఏమిటంటే వారి పుస్తకాలు ఎలా నిర్మించబడ్డాయో మనకు తెలియదు. అవి క్రమముగా పొందుపరచలేదు. అవి ప్రాతి పదికగా ఉన్నట్లు కనిపించినా, అవి ఒకడు అనుకొన్నట్లు ఉండము. తరచూ అక్కడ విశదమైన చారిత్రిక పరిస్థితి, కాల పరిధి లేక దైవవాక్యాల మద్య స్పష్టమైన విభజనలు ఉండవు. ఈ పుస్తకాలు (1) ఒక్కసారే చదవడానికి పూర్తి చేయలేము; (2) అంశమువారి చదవుటకు; మరియు (3) ముఖ్యమైన సత్యాన్ని నిర్థారించుటకు లేక ప్రతి దైవ వాక్యములో గ్రంధకర్త యొక్క ఉద్దేశము చెప్పడానికి కష్టము.

## IV. ప్రవచనాల యొక్క లక్షణాలు

A. పాతనిబంధనలో ''ప్రవక్త'' మరియు ''ప్రవచనాలు'' విషయాలు అభివృద్ధి చెందినట్లు అనిపిస్తున్నది. ఇశ్రాయేలీ ప్రారంభములో ప్రవక్తల సహవాసము అభివృద్ధి చెందింది. వీరిని ఏలియా లేక ఎలీషా వంటి బలమైన ప్రజాకర్షణ కలిగిన నాయకులు నడిపించారు. కొన్నిసార్లు ఈ గుంపులను పిలవడానికి ''ప్రవక్తల కుమారులు'' అని చెప్పబడ్డారు (2 రాజులు 2). ఈ ప్రవక్తలు తన్మయత్వ రూపకాలను బట్టి లక్షింపబడ్డారు (1 సమూయేలు 10:10-13; 19:18-24).

B. ఏది ఎట్లున్నా, ఈ కాలము త్వర త్వరగా గతించి వ్యక్తిగత ప్రవక్తల కాలానికి వెళ్ళిపోయింది. రాజులచే గుర్తింపబడి, అంతఃపురాలలో నివసించే ప్రవక్తలు (యధార్థ ప్రవక్తలు, అబద్ధ ప్రవక్తలు ఇద్దరు) ఉండేవారు (గాదు, నాతాను). కొంతమంది స్వతంత్ర్య ప్రవక్తలు కూడా ఉండేవారు, కొన్నిసార్లు వీరు పూర్తిగా ఇశ్రాయేలు సమజముతో సంబంధము లేకుండా ఉండేవారు (ఆమోసు). వారిలో స్త్రీలు, పురుషులు ఇద్దరూ ఉండేవారు (2 రా. 22:14).

C. ప్రవక్త తరచూ భొష్యత్తును గురించి బయలుపరచే వాడిగా ఉండేవాడు. తెలుపబడిన దానికి వెంటనే మనుష్యులు ప్రతిస్పంధించ వలసి ఉండేది. ఈ విశ్వవ్యాప్త అంత్యకాల ప్రణాళికలు పురాతన సమీప తూర్పు ప్రాంతాలలో ఎదురులేనివిగా ఉండేవి. ప్రవచన సందేశాలకు భావికతనము, ఒప్పంద భక్తిశ్రద్ధలకు జంట నాభులు (చూ. ఫీ మరియు స్టువర్ట్. 150 పే.). ప్రవక్తలు ప్రాధమికంగా సామూహికము అని ఇది సూచిస్తున్నది. వారు సహజముగా రాజ్యాన్ని ఉద్దేశించారు గాని ప్రత్యేకించి కాదు.

D. ఎక్కువ ప్రవచనాలు మాట ద్వారా చెప్పబడ్డాయి. ఆ తరువాత ఇది ఇతివృత్తము, కాలక్రమము లేక మనము పోగొట్టుకొనిన సమీప తూర్పు సాహిత్య ఇతర నిర్మాణక్రమాలకు ఉద్దేశాలకు కలపబడ్డాయి. ఇది చెప్పబడడాన్ని బట్టి ఇది వ్రాత వృత్తాంతముగా నిర్మించబడలేదు. అందుచేత ఒక ప్రత్యేక చారిత్రిక రూపకము లేకుండా దీనిని చదవడానికి, అర్థము చేపికొనడానికి కష్టమైంది.

E. వారి సందేశాలను అందించడానికి ప్రవక్తలు అనేక అనేక విధానాలను ఉపయోగించారు.

1. న్యాయస్థాన దృశ్యము – దేవుడు తన ప్రజలను న్యాయస్థానమునకు తీసికొని వెళ్ళుట, తరచూ ఇది విడాకుల కొరకు. యెహోవ తన భార్య (ఇశ్రాయేలీయులు) అవిశ్వాస్యత వలన ఆమెను విసర్జించాడు (హోషియా 4; మీకా 6).
2. అంత్యక్రియల విషాదగీతిక – ప్రత్యేక కొలమానమైన ఈ రకమైన సందేశము, దాని లక్షణము ''విపత్తు'' దీనిని ఒక ప్రత్యేక నిర్మానముగా ఉంచింది (యెషయా 5: హబకక్కూ 2).
3. ఒడంబడిక ఆశీర్వాద ప్రవచన ప్రకటన – ఒడంబడిక యొక్కనిబద్ధత లక్షణము విశేషించబడింది, పరిస్థితుల ప్రభావము ఇలు సానుకూలముగా గాని లేక వ్యతిరేకముగా గాని, భొష్యత్తును గురించి తెలియజేయడానికి చెప్పబడ్డాయి (ద్వితీయోపదేశకాండము. 27-29).

## V. ఒక నిజమైన ప్రవచనాన్ని పరిశోధించడానికి బైబిలుకు సంబంధించిన అర్హతలు

A. ద్వితీయోపదేశకాండము 13:1-5 (ప్రవచనాలు/సూచనలు ఏకదేవత్వ పవిత్రతకు జతచేయబడ్డాయి)

B. ద్వితీయోపదేశకాండము 18:9-22 (అబద్ధ ప్రవక్తలు/యధార్థప్రవక్తలు)

C. మత్తయి 7 (జీవనశైలి)

D. 1 యోహాను 4:1-6 (సిద్ధాంతపరమైన గురి)

E. పురుషులు మరియు స్త్రీలు ఇద్దరు కూడా ప్రవక్తలు లేక ప్రవక్తనీలుగా పిలువబడ్డారు

1. మిర్యాము – నిర్గమకాండము 15
2. దెబోరా – న్యాయాధిపతులు 4:4-6
3. హెల్దా – 2 రాజులు 22:14-20; 2 దినవృత్తాంతములు 34:22-28

F. చుట్టుప్రక్కల సంస్కృతులలో ప్రవక్తలు దైవావేశతాన్ని బట్టి పరీక్షింపబడేవారు. ఇశ్రాయేలీయులలో వార వీటి ద్వారా పరీక్షింపబడేవారు

1. ఒక మతసిద్ధాంతపరమైన పరీక్ష – యెహోవా నామాన్ని ఉపయోగించడమును బట్టి
2. ఒక చారిత్రాత్మక పరీక్ష – ఉన్నది ఉన్నట్లు చెప్పే ప్రవచనాలు

## VI. ప్రవచనాలను వ్యాఖ్యానించుటకు సహాయపడే మార్గదర్శకాలు

A. ప్రతి ప్రవచనము యొక్క చారిత్రిక పరిస్థితులు, సాహిత్య సందర్భాలను గమనించి అసలు ప్రవక్త (ఎడిటర్) యొక్క ఉద్దేశాన్ని కనుగొనండి. సహజంగా ఇది ఏదో ఒక విధముగా మెస్సయా ఒడంబడికను ఇశ్రాయేలీయులు పాటించకుండా చేసింది.

B. పూర్తి ప్రవచనాన్ని చదివి, వ్యాఖ్యానించు, కేవలము ఒక భాగాన్ని మాత్రమే కాదు, మొత్తాన్ని ఒక్క అంశానికి సంగ్రహించు. ప్రక్కన ఉన్న ప్రవచనాలకు ఇది ఎలా సంబంధించి ఉందో చూడు. మొత్తము గ్రంధాన్ని సంగ్రహించు.

C. తనంతట తాను వాస్తవ ప్రయోగాన్ని చూపేంతవరకు వాస్తవ వ్యాఖ్యానమును ఊహించు; తరువాత వాస్తవ గద్య భాషలోనికి తీసికొని వచ్చుటకు ప్రయత్నించు.

D. చారిత్రిక దృశ్య, సమాంతర పార్శ్యభాగ వెలుగులోనికి సాంకేతిక క్రియగా విభజించు. ఇది పురాతన సమీప తూర్పు ప్రాంత సాహిత్యము, ప్రాశ్చాత్య లేక ఆదునికి సాహిత్యము కాదని గుర్తుంచుకో.

E. ప్రవచనాలను జాగ్రత్తతో పరిగణించు.

1. అవి ప్రత్యేకించి గ్రంధకర్త రోజులకు సంబంధించినవా?
2. ఇవి ఇశ్రాయేలీయుల యొక్క చరిత్రను క్రమంగా నెరవేర్చాయా?
3. అవి ఇంకా భౌష్యత్తులో జరగబోవు సంఘటనలగా ఉన్నాయా?
4. వాటికి సమకాలీక నెరవేర్పులు ఉన్నాయా, అయినా అవి భౌష్యత్తు నెరవేర్పులా?
5. సమాధానముల కొరకు బైబిలు గ్రంధకర్తలను తీసికోండి, ఆధునిక గ్రంధకర్తలను కాదు.

F. ప్రత్యేక అక్కరలు

1. ప్రతి స్పందన నిబద్ధతలను బట్టి ప్రవచనము అర్ధమై ఉంటుందా?
2. ఒక ప్రవచనము ఎవరికి ఉద్దేశించి చెప్పబడినది అనే ఖచ్చితత్వము ఉంటుందా (మరియు ఎందుకు)?
3. ఇక్కడ బహువిధ నెరవేర్పుల కొరకు బైబిలుపరంగా మరియు/లేక చారిత్రపరంగా ఇవి ఉండే వీలుందా?
4. క్రొ.ని. గ్రంధకర్తలు దైవావేశముతో పా.ని. లోని అనేక మెస్సయను గురించిన మనము చూడలేని ప్రవచనాలను చూడగలిగారు.

## VII. సహాయపడే పుస్తకాలు

A. Carl E. Armerding and W. Ward Gasque యొక్క *A Guide to Biblical Prophecy* (ఎ గైడ్ టు బిబ్లికల్ ప్రొఫెసీ)

B. Gordon Fee and Douglas Stuart వ్రాసిన *How to Read the Bible for All Its Worth* (హౌటు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వొర్థ్)

C. Edward J. Young వ్రాసిన *My Servants the Prophets* (మై సర్వెంట్స్ ది ప్రాఫెట్స్)

D. *The Expositor's Bible Commentary* (ది ఎక్స్పొజిటార్స్ బైబిల్ కామెంటరీ), వా. 6 "Isaiah - Ezekiel," Zondervan

E. J. A. Alexander ద్వారా వ్రాయబడిన *The Prophecies of Isaiah* (ది ప్రాఫెసీస్ ఆఫ్ ఐజియా), 1976, Zondervan

F. H. C. Leupold చేత వ్రాయబడిన *Exposition of Isaiah* (ఎక్స్పొజిషన్ ఆఫ్ ఐజియా), 1971, Baker

G. D. David Garland ద్వారా వ్రాయబడిన *A Study Guide Commentary* (ఎ స్టడీ గైడ్ కామెంటరీ), "Isaiah", 1978, Zondervan

# యెషయా గ్రంథమునకు పరిచయము

## I. ప్రారంభ వ్యాఖ్యలు

A. క్రొ.ని. లో మిగిలిన పా.ని. ప్రవక్తల అన్నిటికంటె కంటె యెషయా గ్రంథము ఎక్కువ సార్లు (411 సార్లు కంటె ఎక్కువ) ఉదహరించబడింది. తన సందేశాలు వీటిలో ఒకటి:

1. ఒక దేవుడు
2. ఒక లోకము
3. ఒక విశ్వాసము

B. యెషయా అద్భుతమైన మెస్సయపరమై విషయాలు చెప్పాడు.

1. ప్రత్యేకమైన పిల్లలు, 7-14 అధ్యాయాలు
2. సేవక కీర్తనలు, 41:1-4; 42:1-9; 49:1-7; 50:4-11; 52:13-53: 12
3. రాబోవు మెస్సయకు సంబంధించిన రాజ్యము (క్రొత్త యుగము), 56-66 అధ్యాయాలు.

C. E. J. Young, తన *An Introduction to the OT* (యన్ ఇంట్రోడక్షన్ టు ది ఒటి) లో ఇలా అన్నాడు:

1. "యెషయా గ్రంథము పా.ని. ప్రవచనాలలో అన్నిటికంటె గొప్పదని భేషరతుగా చెప్పబడింది," పే. 168.
2. "ఇశ్రాయేలీ ప్రవచనాలన్నిటిలో కన్నా, దేవుని మనస్సును మరియు యుగాల కొరకు తన ప్రణాళికలను యెషయా గ్రంథములోలో పూర్తిగా అర్థం చేసికోగలము", పే. 171.
3. "ఆత్మ సంబంధిత అంతృష్టిలలో ఆయన పా.ని. మొత్తాన్ని అసమానమైనదిగా చేశాడు," పే. 172.

## II. గ్రంథము యొక్క పేరు

A. ఈ గ్రంథము దీని ప్రవచన ప్రతినిధి పేరుతో ప్రసిద్ధమై ఉంది.

B. దీని పేరుకు అర్థము "యెహోవా యొక్క రక్షణ" లేక "యెహోవా కాపాడును". హెబ్రీ పేరులు ఏవైతే "iah" తో ముగించబడతాయో, అవి యెహోవాకు ప్రాస్వపేర్లు, ఇంగ్లీషులో కూడా చాలా పేర్లు "j" మరియు ఒక అచ్చులతో ప్రారంభమైతే, అది యెహోషువా మరియు యావేలుకు ఉదాహరణలుగా ఉన్నాయి.

## III. కానసైజేషన్

A. వెనుకటి ప్రవక్తల యొక్క నాలుగు గ్రంథపు చుట్టలలో ఇది మొదటిది.

1. యెషయా
2. యిర్మియా
3. యెహెజ్కేలు
4. పండ్రెండుగురు (చిన్న ప్రవక్తలు)

B. ఇది ఇశ్రాయేలీయుల పవిత్ర రచనలన్నిటిలో మొదటిగా మరియు పూర్తిగా ఆమోదింపబడింది.

## IV. సాహిత్య ప్రక్రియ

A. యెషయా యొక్క సాహిత్య నైపుణ్యాలు పా.ని. ప్రవక్తలందరిని మించిపోయాయి. ఆయన పదవిన్యాసాలు మరియు పద్యకావ్యాలు మహనీయము. ఈ గ్రంధమంతా ఎక్కువుగా హెబ్రీ సాహిత్యములో ఉంది.

B. ఒక్కసారిగా యెషయా గ్రంధానంతా చదవడం కష్టం. గ్రంధానంతటిని సంగ్రహించడం కూడా కష్టమే. దీనికి కారణం యెషయా కేవలం గ్రంధకర్త లేక సంపాదకుడు మాత్రమే కాదు, ఆయన ఒక బోధకుడు కూడా. ఈ గ్రంధములో ఆయన చాలా కాలంగా చెప్తున్న సందేశాలు కూడా నమోదు చేయబడ్డాయి. ఇవన్ని కలగలిపి వ్రాయబడ్డాయి, కొన్నిసార్లు:

1. సిద్ధాంతాల ద్వారా
2. కాలవృత్తాంతాల ద్వారా
3. మన సంస్కృతికి చాలా భిన్నంగా ఉన్న ప్రాచీన తూర్పు సమీప సంస్కృతి విధానాల ద్వారా

## V. గ్రంధకర్తృత్వము

A. గ్రంధకర్తృత్వమును గురించిన యూదుల దృక్పధాలు

1. తల్మాడు యొక్క *Baba Bathra* 15a యెషయా, సామెతలు, ప్రసంగి, పరమగీతాలును హెజ్కియా మరియు ఆయన పరివారము వ్రాసినారు (అది., సవరింపు లేక కూర్పు) అని చెపుతున్నది.
2. దాదాపు క్రీ. పూ. 185 లో Ben Sirah ద్వారా వ్రాయబడిన *Ecclesiasticus* 48:17-25 "ఆమోజు కుమారుడైన యెషయా" ఈ గ్రంధాన్ని వ్రాసాడు అని చెపున్నది (యెషయా 1:1; 12:1; 13:1).
3. రాజులకు వచ్చిన విధంగానే 2 దిన. 32:32 (2 రాజులు 18:19-20:19 ఈ వ్యక్తిని గురించి చెపుతున్నది) దీనిని యెషయా యొక్క దర్శనానికి జతచేసింది.
   a. ఈయన యెరూషలేములోని ఒక సంపన్న గౌరవప్రదమైన కుటుంబము నుండి వచ్చాడు, ఒకవేళ ఈయన ఉజ్జియా రాజుకు దాయాదు అయ్యే అవకాశము కూడా ఉంది.
      (1) కొంతమంది "iah" (పేర్లకు చివరిగా) దీనికి ఒక ఆధారంగా చెపుతున్నారు, ఇది యెహోవాకు ఒక హ్రస్వనామము, ప్రత్యేకించి యూదా రాజవంశములో దాదాపు అందరికి దీనిని ఉపయోగించేవారు
      (2) రాజైన ఉజ్జియాతో యెషయాకు ఉన్న ప్రవేశసౌలభ్యం కూడా తనతో ఆయనకున్న కుటుంబ సంబంధాన్ని బలపరుస్తున్నది
      (3) తల్మాడు, "Meg." 10b చూడుము
   b. ఈయన ఒక ప్రవక్త్రిని వివాహము చేసికొన్నాడు (యెషయా 8:3).
      (1) మొదటి కుమారుడు, "షీర్ జాషుబ్," అర్థము "శేషించినవారు తిరిగి వచ్చెదరు"
      (2) రెండవ కుమారుడు, "మహేరు షాలాల్ హాష్ బజ్" (యెషయా 8:3), అర్థము "నాశనము చేయుటకు త్వరపడుము, కొల్లగొట్టుటకు వేగిరపడుము".
   c. పా.ని. లోని మిగిలిన పెద్ద ప్రవచన పరిచర్యల కంటె యెషయాలో ఎక్కవ ప్రవచన పరిచర్య ఉంది. ఆయన యూదాలో యోనాతాను (క్రీ. శ. 742-735) నుండి హెజ్కియా (క్రీ. పూ. 715-687) పరిపాలన నుండి వచ్చిన దేవుని ప్రతినిధిగా ఉండినాడు, ఇంకా బహుశా మనేష్షె (క్రీ. పూ. 687-642) పరిపాలన వరకు కూడా ఉండిన అవకాశముంది; బహుశా మనష్షే క్రీ. పూ. 696 నుండి సహ రాజప్రతినిధిగా ఉండి ఉండచ్చు.

d. ఒకవేళ 2 దిన.26:22 యెషయాను సూచిస్తున్నట్లైతే, అప్పుడు ఆయన ఒక అధికారిక లేఖకుడుగా మరియు రాజు యొక్క రాచరిక వృత్తాంతాల సంరక్షకుడుగా ఉండేవాడు.

e. పరంపరలు మనెష్షే పరిపాలనలో (చూ. హెబ్రీ. 11:37) ఆయన ఒక దూలము లోపల రెండుగా కోయబడ్డాడు (చూ. *Assumption of Isaiah* (అజమ్షన్ ఆఫ్ ఐజియా) అని చెపుతున్నాయి.

4. దాదాపు క్రీ. శ. 110 లో Moses ben Samuel Ibn Gekatilla, యెషయా 1-39 యెషయాదే కాని యెషయా 40-66 అధ్యాయాలు రెండవ దేవాలయ కాలములో వ్రాయబడింది (పర్షియా కాలము, క్రీ. పూ. 538-430) అని చెపుతున్నాడు.

5. Gekatilla నాయకత్వాన్ని అనుసరించి మరియు నిరాకరించిన, లేక కనీసం ప్రశ్నించిన Ibn Ezra (క్రీ.శ. 1092-1167) 40-66 అధ్యాయాలు ఎనిమిదవ శతాబ్దపు యెషయాకుసంబంధించినవి అంటున్నాడు.

B. ఆధునిక పాండిత్య గ్రంథకర్తృత్వము యొక్క దృక్పధాలు

1. ఒక మంచి చారిత్రాత్మక సంగ్రహము R. K. Harrison యొక్క *Introduction to the OT* (ఇంట్రోడక్షన్ టు ది ఒ. టి), Eerdmans, 1969 లో చూడగలము.

2. ఇద్దరు గ్రంథకర్తలను ఉద్ఘాటించడానికి గల సాంకేతిక కారణాలు . R. Driver యొక్క *Introduction to the Literature of the OT* (ఇంట్రోడక్షన్ టు ది లిటరేచర్ ఆఫ్ ది ఒ. టి), పునర్ముద్రణ 1972 లో చూడగలము.

3. ఏ గ్రీకు లేక హెబ్రీ (LXX) చేతిప్రతులు ఎప్పుడు గాని యెషయా 1-39 మరియు 40-66 ల మధ్య విభజన చూపుతున్నట్లు కనుగొనబడలేదు.

a. Dead Sea Scrolls (డెడ్ సీ స్క్రోల్స్) లో యెషయా 33 చివరిలో రెండు వరుసల ఖాళీ ఉంది. ఇది ఇక్కడ విభజన ఉన్నట్లు తెలిపింది కాని యెషయా 39 లో ఉన్నట్లు తెలుపలేదు.

b. యెషయా 1-33 మరియు 34-66 చూడడానికి సమాంతర నిర్మాణాలుగా ఉన్నాయి. హెబ్రీ ప్రవక్తలలో గ్రంథకర్త యొక్క కాలము మరియు తరువాత రాబోవు కాలాలను ఆధారము చేసికొని ఈ ద్వంద్వ నిర్మాణము ఉండడము సర్వసహజము (చూ. యెహెజ్కేలు, దానియేలు, మరియు జెకర్యా).

4. ఆధునిక పాండిత్యానికి దీనికి ఎంతమంది గ్రంథకర్తలు లేక ఈ గ్రంధాన్ని ఎక్కడ విభజించాలి అన్న విషయంలో ఏకాభిప్రాయం లేదు.

C. యెషయా యొక్క ఏకత్వానికిగల కొన్ని కారణాలు

1. పా.ని. లో ఎక్కడ కనిపించని ఇరవై ఐదు పదాలు యెషయా రెండు భాగాలలో కనుగొనగలము (NIV, యెషయాకు పరిచయము, పే. 1014).

2. "ఇశ్రాయేలీయుల పరిశుద్ధుడు" అనే బిరుదు యెషయా 1-39 లో 13 సార్లు, యెషయా 40:66 లో 14 సార్లు మరియు ఇతర పా.ని. గ్రంధాలలో కేవలము ఆరు సార్లు మాత్రమే ఉంది.

3. యేసు, యెహాను 12:38,40 లో యెషయా 53:1 మరియు 6:10 నుండి సూచించి, ఈ రెండు యెషయాకు ఆపాదించాడు.

4. యెషయా 40-66 లోని వాక్యభాగాలు మత్తయి 3:3; 8:17; 12:17; లూకా 3:4; 4:17; యోహాను 1:23; అ.కా. 8:28; మరియు రోమా 10:16-20 లు యెషయాకు అపాదింపబడ్డాయి.

5. గ్రంథములోని 39వ. అధ్యాయం దగ్గర విభజన ఉన్నట్లు చేతివ్రాత ప్రతుల ఆధారాలు లేవు (MT, DSS, లేక LXX).

6. క్రీ. పూ. 6వ. శతాబ్ధంలో చారిత్రాత్మకంగా ఏ గొప్ప ప్రవక్తగాని (ద్వితీ-యెషయా) ప్రస్తావించబడలేదు

*Introduction to the OT* (ఇంట్రోడక్షన్ టు ది ఒ.టి) లో R. K. Harrison ఈ విషయం మీద ఇలా వ్యాఖ్యానించాడు:

"పంతొమ్మిదవ శతాబ్ద ఆఖరులో సాహిత్యశైలులు నుండి అనేక వాగ్వివాదాలు విరివిగా వాడుకలో ఉండేవి, అయితే ప్రాచీన తూర్పుసమీప భాషల అధిక విస్తృత జ్ఞాన వెలుగులో ఇప్పుడు తక్కువ ప్రాముఖ్యతను సంతరించుకొన్నట్లు భావింపబడుతున్నది. ఇదే విషయాత్మకము యొక్క శైలుల పరిగణలు Graf-Wellhausen సాహిత్య పరిశీలక సిద్ధాంత అనుచరులకు గొప్ప అపీలు అయింది, ఈయన బైబిలుపరమైన గ్రంధకర్తను ఆరోపించుటకు ఏదైతే చెప్పబడిందో అదంతా కూడా అసంబధితాలుగా ఉన్నట్లు చూశాడు మరియు సరిగ్గా ఆ రచనాసామగ్రి యొక్క భాగాలు నిరాకరించాయి ఎందుకంటే ప్రతి అధ్యాయంలోని సాహిత్య భాగాలు మరియు భాషాపదజాలము పోలికలు కలిగి లేవు. చూడడానికి ఆది పరిశోధకులకు ఇలా జరగలేదు, ఆయనకు ఆరోపించిన విషయాలన్నిటిని జాగ్రత్తగా అధ్యయనం యొక్క ఫలితంగా పురాతన గ్రంధకర్తల శైలి యొక్క కొన్ని అంశాలకు రావడానికి మాత్రమే వీలుకలిగింది, మరియు ఆ తరువాత నిరాకరింపబడిన భాగము లేక రచనా సామగ్రి అంతా కేవలము కొంత నిర్ధుష్ట బాహ్య నియంత్రణ ఆధారంగా సక్రమమైనవని ప్రకటింపబడ్డాయి" (పే. 776).

D. యెషయా గ్రంధానికి అనేకమంది గ్రంధకర్తలున్నారని చెప్పడానికి కొన్ని కారణాలు

1. యెషయా 40-66లో "యెషయా" పేరు ప్రస్తావించబడలేదు.
2. యెషయా 40-66, యెషయా యొక్క చారిత్రాత్మక పరిస్థితికి సరైన అమరిక లేదు
3. యెషయా ఉదాహరణలు ఈ కింది వాటి యొక్క మిశ్రమాలుగా ఉన్నట్లున్నాయి:
   a. అష్షూరు యొక్క దాడి, బహిర్కరణ మరియు తీర్పు
   b. బబులోను యొక్క దాడి, బహిష్కరణ మరియు తీర్పు
4. వివిధ గ్రందకర్తృత్వాలను సిద్ధాంతీకరణ చేయడానికి గల కొన్ని కారణాలు.
   a. చారిత్రాత్మక పరిస్థితి యొక్క మార్పు
      (1) యూదా పూర్వ దాడి, యెషయా 1-39
      (2) ప్రవాసితము, యెషయా 40-55
      (3) యూదా అనంతర ప్రవాసితము, యెషయా 56-66
      (4) యెషయా 1-39 లో దేవాలయము ఎన్నడూ పడద్రోయబడలేదు అయితే యెషయా 40-66లో ఇది అప్పటికే పడద్రోయబడినట్లు కనిపిస్తుంది. గ్రంధకర్త ప్రవాసితుడూ ఉన్నట్లనిపిస్తున్నది.
   b. దేవుని యొక్క ఎన్నికను తెలియజేయడానికి మారిన పదములు
      (1) మెస్సయకు సంబంధించిన శిశువు
      (2) శ్రమనొందే సేవకుడు
      (3) ఇశ్రాయేలీయులు ఈ కింది వలె చెప్పబడ్డారు
         i. భార్య, యెషయా 50:1
         ii. యెహోవా పరిచారకులు, యెషయా 54:17

5. ఆధునిక సాంప్రదాయక పండితులు

a. యెషయా 56-66 ను గురించిన E. J. Young యొక్క వ్యాఖ్య సహాయపడుతుంది, "మరొక అవకాశము ఏమిటంటే, ఈ భాగమునకు సంబంధించిన ప్రధాన సిద్ధాంతాలు యెషయా శిష్యబృందము నుండి వివిధ ప్రవక్తల ఆత్మనడిపింపు, సవరణ-సేకరణ ప్రవచనాలు" (పే. 188).

b. R. K. Harrison యొక్క వ్యాఖ్య, "ప్రస్తుతం దృష్టికరించబడిన గ్రంథకర్త యెషయా, ఇప్పటికీ ఉన్న ఇతర ప్రధాన ప్రవచనల రచనల వలె, అప్పుడప్పుడు చెప్పబడిన నీతికావ్య సంకలనాలను ప్రదర్శిస్తున్నాయి, మరియు ఇలాంటి కార్యము పా.ని. ఇతర ప్రధాన ప్రవచనాల నుండి వేరైన ఆధరణ యోగ్యతను పొందవు. ఇలా చూచినప్పుడు, వివిధ శైలిలు లేక సాహిత్య వ్యక్తీకరణలు ఈ సమీకరణల ద్వారా వెంటనే నిష్పలము చేయబడుతాయి, ఎందుకంటే నీతిసంకలనలు గ్రంథకర్త యొక్క వివిధ కాలాలలో తన సృజనాత్మక క్రియల మొత్తము ప్రదర్శనలను బేషరతుగా తీసికొనబడ్డాయి. ఈ పనిని ఈ పదము యొక్క మంచి భావము ఒక నీతిసంకలనము వలె విమోచనను వివరించుటకు ప్రవచనము యొక్క ప్రారంభ వచనము ద్వారా అమర్చినబడింది. ఇది పని కొరకు సిద్ధం చేస్తున్నది, మరియు ప్రత్యేకించి ఆమోజు కుమారుడైన యెషయా ఉజ్జియా, యోనాతాను, ఆహాజు, యెహిజ్కియా కాలములోని యూదా మరియు యెరూషలేమును గురించిన దర్శనాలు పొందిన బలయుపాటు విషయాలను గురించి మాట్లాడుతున్నాయి. అన్ని నీతిసంకలనాల వలె గ్రంథము కేవలము లభ్యమై ఉన్న చెప్పబడిన ప్రవచనాలు మరియు ప్రసంగాలు కలిగి ఉందని తేటగా రూఢి అవుతున్నది, మరియు ఈ గ్రంథములో ఉన్న దానికంటె ఎక్కువ విషయం యెషయా ఇచ్చి ఉండే అవకాశముంది. ఒక నీతిసంకలనము వలె ఉన్న ప్రవచన లక్షణాలు యెషయా 2:1 మరియు 13:1 లో పైవిలాసముల ద్వారా చూపించబడ్డాయి, ఇవి పూర్వము చెప్పబడి, సేకరించబడ్డ ప్రవచనాల ప్రదర్శనద్వారా ప్రదర్శించబడ్డాయి లేక చూపించబడ్డాయి," (పే. 780).

6. యెషయా 40:66 యొక్క సాహిత్యశైలి యెషయా 1-39 కంటె భిన్నముగా ఉంది.

E. గ్రంధకర్తృత్వమును గురించిన ముగింపు వ్యాఖ్యలు

1. పా.ని. గ్రంథమైన యెషయా ఎలా ప్రస్తుత నిర్మాణము (చూ. DSS మరియు MT) రూపుదాల్చుకొందో అన్న దాని మీద దైవ పండితులలో ఇప్పటికీ అభిప్రాయభేదాలు ఉన్నాయి. దీని ముఖ్య ఉద్ఘాటన యెహోవా యొక్క లక్షణాలు మరియు ఉద్దేశ్యాల బయలుపాట్లలో ఆత్మప్రేరణ మరియు విశ్వసనీయతల మీద ఉంచాలి.
2. యెషయా ద్వారా దేవుని యొక్క విశ్వసనీయ బయలుపాట్లను నిరాకరించే ఏలాంటి పూర్వ ఊహలు ఉన్నా వాటిని మనము త్రోసిపుచ్చాలి. ఇందులో ముందుగానే తెలియజెప్పే ప్రవచనము యొక్క పూర్వఊహాజనిత నిరాకరణ మరియు పా.ని.నను ప్రత్యేకించి మానవుల, సమకాలీనాల, చారిత్రిక సంఘటనలకు తగ్గించము అనే విషయాలు కూడా కలసి ఉన్నాయి.

## VI. కాలము

A. యెషయా ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తలలో ఒక భాగమై ఉన్నాడు

1. జరోబాము II పరిపాలనా కాలములో (క్రీ. పూ. 786-640) ఉత్తర రాజ్యము (ఇశ్రాయేలు) లో ఉండిన యోనా, ఆమోసు, హోషియా.
2. దక్షిణ రాజ్యము (యూదా) లో ఉండిన యెషయా మరియు మీకా

B. ఆయన క్రీ. పూ. 760 లలో జన్మించాడు, మరియు ఉజ్జియి మరణించిన (6:1) క్రీ. పూ. 742 ప్రాంతంలో ఆయన ప్రవచనకార్యాలయానికి పిలువబడ్డాడు. అజారియా అని కూడా ఉజ్జియా పిలువబడ్డాడు (క్రీ. పూ. 783-742).

C. ఉజ్జియా పరిపాలన ముగింపు కాలము (క్రీ. పూ. 783-742) నుండి యోతాను (క్రీ. పూ. 742-735), ఆహాజు (735-715), యెహెజ్కియా (క్రీ. పూ. 715-687) పరిపాలన కాలాలలో మరియు మనేష్షా (క్రీ. పూ. 687-642) పరిపాలన కాలములో యెషయాకు దీర్ఘకాల పరిచర్య ఉండేది ఎందుకంటే ఆయన యెషయా 37:38 లోని సన్హెరీబు యొక్క మరణాన్ని ప్రవచించాడు/నమోదుచేశాడు (అది., క్రీ. పూ. 681)

D. R. K. Harrison అనేక యూదా రాజులు పరిపాలన కాలాలలో అనేక సంవత్సరాలుగా చేసిన ప్రవక్త యొక్క నీతిసంకలనల యొక్క రచనలు మరియు ప్రసంగాల కలయికు ఈ గ్రంధము అని చెప్పాడు. ఇది చివరికి ప్రవక్త మరణించిన తరువాత దాదాపు క్రీ. పూ. 630 లో కూర్చబడి, సవరించబడింది అని చెప్పాడు.

## VII. చారిత్రాత్మక పరిస్థితులు

A. ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తల

1. బైబిలుకు సంబంధించిన విషయాలు ఈ క్రింది వాటిలో కనుగొనగలము

   a. 2 రాజులు 14:3-17:6
   b. 2 దిన. 25-28
   c. ఆమోసు
   d. యోనా
   e. హోషియా
   f. యెషయా
   g. మీకా

2. హోషియాలో దేవుని ప్రజల మధ్య ఉండిన విగ్రహారాధన పరిస్థితి యొక్క సామాన్య సంక్షిప్తము కనుగొలగము.

   a. 2:16, "ఇక ఏమాత్రము నన్ను బాలి అని పిలువరు"
   b. 4:12-16, ". . .కుమార్తెలు వేశ్యతో ఆడుకొందురు"
   c. 4:17, "ఎఫ్రాయీము విగ్రహాలతో కలిశాడు; ఆయనను ఒంటరిగా ఉంచండి"
   d. 13:2 "మానవుడు ఈనడాన్ని ముద్దుపెట్టుకొన్నాడు!" (ఆచార సంస్కరణ)

3. సాంఘిక పరిస్థితి

   a. ఇది ఇశ్రాయేలు మరియు యూదా రెండింటి ఆర్థికాభివృద్ధి మరియు సైనిక విస్తరణ కాలము. ఏది ఏమైనా, ఈ ఈ అభివృద్ధి కేవలము సంపన్న వర్గాలకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండినది. పేదలు నిరాకరింపబడి, అవమానింపబడ్డారు. ఇది దాదాపు చూడడానికి కేవలము "ధనము మరియు అధికారము" మాత్రమే వారి దేవుళ్ళుగా మారాయి!

   b. ఇశ్రాయేలీయుల మరియు యూదా ఇద్దరి సాంఘిక స్థిరత్వము మరియు సంపన్నత అనేక కారణాలకు సంబంధించి ఉన్నాయి.

      (1) ఉత్తరాన యెరొబాము II (క్రీ. పూ. 783-742) మరియు దక్షణాన ఉజ్జియా (క్రీ. పూ. 783-742) దీర్ఘకాల మరియు సంమృద్ధియైన పరిపాలనలు

      (2) క్రీ. పూ. 802 లో అదాద్ నిరారి III చేత సిరియా యొక్క అష్షూరుల అపజయము.

(3) ఇశ్రాయేలీయులు మరియు యూదాల మధ్య ఘర్షణలు లేకపోవడం

(4) పాలస్తీన యొక్క ఉత్తరము నుండి దక్షణాన్ని కలుపు భూభాగము మీద ఉన్న వాణిజ్య రహదారి మీద వేసిన పన్ను మరియు స్వలాభార్జనలు, సంపన్న వర్గాల దుబార వ్యయాలు ఉన్నప్పటికి, శీఘ్ర ఆర్థికాభివృద్ధికి కారణమైంది

c. యెరొబాము II పరిపాలనాకాలములోని "Ostraca of Samaria," సొలేమోను వలె ఒక కార్యనిర్వాహక సంస్థవలె గుర్తించబడింది. ఇది "కలిగి ఉండడము" మరియు "కలిగి ఉండకపోవడం" మధ్య ఉన్న నిడివిలను నిర్ధారించినట్లు అనిపిస్తున్నది.

d. "సాంఘిక న్యాయము యొక్క ప్రవక్త" అని పిలువబడిన ఆమోసు నందు సంపన్న అవినీతి స్పష్టంగా వర్ణింపబడింది. ధర్మాసనానికి లంచము మరియు వాణిజ్య అబద్ధ తూకాలు రెండూ ఇశ్రాయేలు మరియు యూదా ఇద్దరిలో దుర్వినియోగానికి కనిపించే సర్వసాధారణ ఉదాహరణలు.

4. మతపరమైన పరిస్థితులు

a. ఈ కాలములో బయటికి కనిపించే మత కార్యకాలాపాలు ఎక్కువుగా ఉండి, నిజమైన అసలైన విశ్వాసం తక్కువగా ఉండేది. కనానీయుల సంతాన సాఫల్య సంస్కృతులు ఇశ్రాయేలీయులు మతములోనికి చొచ్చుకొనిపోయి ఉండేది. ప్రజలు విగ్రహారాధికులగా ఉండి దానిని వారు యెహోవావాదం అని పిలిచేవారు. దేవుని ప్రజల రాజకీయ మైత్రి వారిని అన్యమత ఆరాధన మరియు కార్యాలలో పాల్గొనేటట్టు చేసింది.

b. ఇశ్రాయేలీయులు విగ్రహారాధన 2 రాజులు 17:7-18 లో చెప్పబడింది.

(1) 8వ. వచనంలో వారు కనానీయుల ఆరాధన కార్యాలను పాటించారు.

a) సంతానసాఫల్య ఆరాధన (చూ. లేవీ. 18:22-23)

I. ఉన్నత స్థానాలు, 2 రాజులు 17:9,10,11

II. పవిత్ర స్థంభాలు (బాల్), 2 రాజులు 17:10,16

III. Asherim, 2 రాజులు 17:16, ఇవి బాల్ యొక్క స్త్రీ సహవాసికి ఒక కొయ్య చిహ్నాలు. అవి చెక్కినవి అయినా లేక బ్రతికున్న చెట్లుగాని కావచ్చు.

b) సోదె చెప్పుట, 2 రాజులు 17:17. ఇది లేవీకాండము మరియు ద్వితీయోపదేశ కాండము 18 లలో ఖండింపబడింది.

(2) 2 రాజులు 17:16 లో వారు యెహోవాకు గుర్తుగా రెండు బంగారు దూడలను ఆరాధిస్తూనే ఉన్నారు, ఇది యెరొబాము I చేత దాను మరియు బేతేలు నందు పెట్టించాడు (1 రాజులు 12:28-29).

(3) 2 రాజులు 17:16 లో వారు బబులోను యొక్క నక్షత్రసంబంధ దేవతలు: సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు మరియు తోకచుక్కలను ఆరాధించారు.

(4) 2 రాజులు 17:18 లో వారు ఫోనేషియా సాఫల్య అగ్ని దేవుడు, *Molech* ను వారి పిల్లలను బలి ఇచ్చి ఆరాధించారు (చూ. లేవీ. 18:21; 20:2-5). ఈ ఆచరణ *molech* అని పిలువబడింది; ఇది దేవుని పేరు కాదు.

c. బా'ల్ వాదము (చూ. W. F. Albright యొక్క *Archaeology and the Religion of Israel* [ఆర్కియాలజీ అండ్ ది రెలిజియన్ ఆఫ్ ఇశ్రాయేల్], పే. 82సగం)

(1) మనకున్న మంచి పురావస్తుశాస్త్ర సంబంధిత ఆధారము "Ba'al Epic from Ugarit."

a) ఇది బా'ల్ ఒక సమాయానుగుణ మరణించే మరియు లేచే దేవతగా వర్ణించింది. ఆయన *Mot* చేత ఓడింపబడి, పాతాళములోనికి మాత్రమే పరిమితము చేయబడ్డాడు. భూమిమీది జీవితము ఆపివేయబడింది. అయితే స్త్రీ దేవత (*Anat*) చేత సహాయము చేయబడి, ఆయన లేచి ప్రతి వసంతములో ఓడించాడు. ఆయన సంతానసాఫల్య దేవుడు, ఇంద్రజాల అనుకరణ ద్వారా ఆరాధింపబడేవాడు.

b) ఆయన హదాదు అని కూడా తెలియబడ్డాడు.

(2) కనానీయుల దేవతాగణాలలో *El* ఒక ప్రధాన దేవత, అయితే బా'ల్ యొక్క ప్రసిద్ధిత వాని స్థానాన్ని కైవశం చేసికొంది.

(3) ఇశ్రాయేలీయులు తైరు యొక్క కుమార్తె యొక్క రాజు అయిన జెజెబేలు ద్వారా తైరియనుల బా'ల్ వాదము చేత ఎక్కువగా ప్రభావితము చేయబడ్డారు. ఆమె ఆయన కుమారుడు, ఆహాబు కొరకు ఓమ్రి ద్వారా ఎన్నుకొనబడింది.

(4) ఇశ్రాయేలు బా'ల్ దేవత స్థానిక ఉన్నత స్థలాలలో ఆరాధింపబడేవాడు. ఆయన ఒక ఎత్తబడిన రాయి ద్వారా గుర్తింపబడ్డాడు. ఆయన సహవాసి, అషేరా ఒక చెక్కబడిన కొయ్యద్వారా గుర్తింపబడింది, అది ఒక చెట్టు జీవితానికి చిహ్నము.

d. విగ్రహారాధనకు అనేక ఆధారాలు మరియు రకాలు ప్రస్తావించబడ్డాయి.

(1) దాను మరియు బేతేలు లోని బంగారు దూడలు యెహోవాను ఆరాధించడానికి యెరొబాము I ద్వారా పెట్టబడ్డాయి.

(2) స్థానిక ఉన్నత స్థలాలలో ఉన్న తైరియను సాఫల్య దేవుడు మరియు దేవత ఆరాధింపబడ్డాయి

(3) ఆ రోజులలో రాజకీయ మైత్రిలో విగ్రహారాధన మిళితమై ఉండవలసిన అవసరము ఉండేది.

5. పాలస్తీనాను ప్రభావితము చేసిన ఎనిమిదవ శతాబ్ద కాలములోని అష్షూరు మరియ బబులోను దాడుల యొక్క సంక్షిప్త సంగ్రహము.

a. అష్షూరు యొక్క టిగ్రీస్-యూఫ్రాటీస్ స్రాంమ్రాజ్య ఆరంభ సమయంలో ఐదుగురు ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తలు చురుకుగా ఉండినారు. దేవుడు ఈ కౄరమైన రాజ్యాన్ని తన ప్రజలకు, ప్రత్యేకించి ఇశ్రాయేలీయులకు తీర్పు తీర్చడానికి ఉపయోగించుకొన్నాడు.

(1) ఈ ప్రత్యేక సంఘటన "Syro-Ephramatic League" (క్రీ. పూ. 735) వలె తెలియబడిన యోర్దాను రాజకీయ మరియు మిలటరీ పొత్తు నిర్మాణము యొక్క ఒక సంధి. అష్షూరుకు విరోధంగా తమతో చేరమని యూదాను సిరియా మరియు ఇశ్రాయేలు బలవంతము చేశాయి. బదులుగా ఆహాజు అష్షూరు సహాయము కొరకు ఒక ఉత్తరము పంపాడు. మొదటి సాంమ్రాజ్య తలంపు ఉన్న అష్షూరు రాజు, Tiglath-Pileser III (క్రీ. పూ. 745-727) మిలటరీ సవాలుకు స్పంధించి, సిరియాను ఆక్రమించాడు.

(2) ఆ తరువాత, అష్షూరు యొక్క కీలుబొమ్మ రాజు, హోషయా (క్రీ.పూ. 732-722), ఐగుప్తుకు సానుభూతితో ఇశ్రాయేలులో కూడా తిరుగుబాటు చేశారు. షాల్మానేజరు V (క్రీ. పూ. 727-72) ఇశ్రాయేలు మీద మళ్ళీ దాడి చేశాడు. ఆయన ఇశ్రాయేలు జయించబడక పూర్వమే మరణించాడు కాని ఆయన వారసుడు, సర్గోను II (క్రీ.పూ. 722-705) ఇశ్రాయేలు ముఖ్యపట్టణము సమారియాను క్రీ.పూ. 722 లో లోబరచుకొన్నాడు. అష్షూరు 27,000 మందికి పైగా ఇశ్రాయేలీయులను ఈ సందర్భములో, మునుసు క్రీ.పూ. 732 లో Tiglath-Pileser వెళ్ళగొట్టినట్లు, వెళ్ళగొట్టింది.

b. ఆహాజు మరిణము (క్రీ. పూ. 735-715) తరువాత యోర్దాను దేశాలు మరియు ఐగుప్తు అష్షూరుకు విరోధంగా సంధికలిపాయి (క్రీ.పూ. 714-711). ఇది "Ashdod Rebellion." గా పిలువబడింది. అష్షూరు మళ్ళీ దాడి చేసినప్పుడు అనేక యోర్దాను పట్టణాలు నాశనము చేయబడ్డాయి. ఈ పొత్తులను ప్రారంభంలో యెహిజ్కియా బలపరచినాడు కాని తరువాత తన మద్దతును ఉపసంహరించుకొన్నాడు.

c. ఏదిఏమైనా, అష్షూరు శక్తివంతమైన రాజు, సర్గోను II క్రీ. పూ. 705 లో మరణాన్ని అనుకూలపరచుకొని, అష్షూరు సాంమ్రాజ్యమంతటా ఉన్న అనేక తిరుగుబాటుదారులంతా కలసి మరొక పొత్తు చేసికొన్నారు.

(1) ఈ తిరుగుబాటులో హిజ్కియా పూర్తిగా పాల్గొన్నాడు. ఈ సవాలు వెలుగులో సన్హెరీబు (క్రీ.పూ. 705-681) పాలస్తీనాను ఆక్రమించి (క్రీ. పూ. 701) యెరూషలేము పట్టణము సమీపంలో బస ఏర్పాటు చేసుకొన్నాడు (2 రాజులు 18-19; యెషయా 36-39), అయితే తన సైన్యము ఆశ్చర్యరీతిగా దేవుని చేత నాశనము చేయబడింది.

(2) పాలస్తీనాను సన్హెరీబు ఎన్ని సార్లు ముట్టడి చేశాడు అనే దాని మీద పండిత వర్గాలలో కొన్ని ప్రశ్నలు మిగిలిపోయి ఉన్నాయి (ఉదా. క్రీ.శ. 701 లో ఒక దాడి అనేది John Bright యొక్క అభిప్రాయము కాగా, మరొక దాడి క్రీ. శ. 688లో జరిగి ఉండచ్చు, చూ. *The History of Israel*, పే. 270).

(3) అష్షూరు స్వాధీనములో హిజ్కియా తప్పింపబడ్డాడు అయితే బబులోను ప్రాతినిధ్యానికి తన యూదా యొక్క నిధుల ప్రతిష్ఠకరమైన ప్రదర్శన కారణాన, యెషయా బబులోనుకు యూదా పతనాన్ని ప్రవచించాడు (యెషయా 39:1-8). క్రీ. పూ. 587-586 లో నెబుకద్నేజరుకు లోపడిపోయింది.

d. యెషయా ప్రత్యేకంగా మెదో-పెర్షియన్ పరిపాలకుడు, Cyrus II క్రింద దేవుని ప్రజలు పునర్నిర్మింపబడుతారని ప్రవచించాడు (యెషయా 41:2-4; 44:28; 45:1; 56:11). నెనెవే (అష్షూరు ముఖ్యపట్టణము) బబులోనుకు క్రీ. పూ. 612లో లోపడిపోయింది కాని క్రీ.పూ. 539 లో బబులోను పట్టణము కైసరు సైన్యానికి లోబడిపోయింది. కైసరు బహిష్కరణలో ఉన్న ప్రజలంతా, యూదులతో సహా, వారి స్వస్థలానికి తిరిగా రావాలని ఆదేశాన్ని జారీ చేశారు. ఆయన ఇంకా చివరికి తన ఖజానా నుండి జాతుల దేవాలయాలను పునర్నిర్మించుకోడానికి నిధులను కూడా ఇచ్చాడు. ఆయన ఒక మూఢనమ్మకాలు గల వ్యక్తి మరియు అన్ని దేవుళ్ళు తనకు మేలు చేయాలని ఆశించేవాడు.

B. మెసొపొటేమియా యొక్క అధికారము యొక్క చారిత్రాత్మక క్లుప్త అవలోకనము (ప్రాధమికంగా John Bright యొక్క *A History of Israel* [ఎ హిస్టరీ ఆఫ్ ఇశ్రాయేల్], పే. 462సగం లోని కాలాలను ఉపయోగించుకొని)

1. అష్షూరీయుల సాంమ్రాజ్యము (ఆది. 10-11):

a. సమేరీయులు/బబులోనీయుల సాంమ్రాజ్యము ద్వారా మతము మరియు సంస్కృతులు తీవ్రంగా ప్రభావితము చేయబడ్డాయి.

b. పరిపాలకుల మౌలిక జాబితా మరియు రమారమి కాలాలు:

(1) 1354-1318 అష్షూర్-ఉబాలిత్ I:

a) హిత్తీయుల పట్టణము కర్చేమిష్ ను జయించుట

b) హిత్తీయుల ప్రభావాన్ని తగ్గించి, అష్షూరు ప్రభావము పెరగడం ప్రారంభమైంది

(2) 1297-1266 అదార్ నిరారి I (బలమైన రాజు)

(3) 1265-1235 షల్మానెజర్ I (బలమైన రాజు)

(4) 1234-1197 తుకిల్తీ-నినుర్టా I

– దక్షిణదిశగా బబులోనీయుల మొదటి విజయం

(5) 1118-1078 తిగ్లాగ్-ఫిలేదార్ I

– మెసొపొటేమియాలో అష్షూరు గొప్ప బలమైనదిగా మారింది.

(6) 1012- 972 అష్షూర్-రాబి II

(7) 972- 967 అష్షూర్-రేష్-ఇస్సాయ్ II.

(8) 966- 934 తిగ్లాత్-ఫిలేసర్ II.

(9) 934- 912 అష్షూర్-డాన్ II.

(10) 912- 890 అదాద-నిరారీ II.

(11) 890- 884 తెకిల్టీ-నిరుర్టా II.

(12) 890- 859 అష్షూర్-నాసిర్-అపాల్ II.

(13) 859- 824 షల్మానెసెర్ III.

– 853 లోని క్వార్కార్ యుద్ధము

(14) 824- 811 షమాషి-అదాద్ V.

(15) 811- 783 అదాద్-నిరారీ III.

(16) 781- 772 షాల్మానెసర్ IV.

(17) 772- 754 అష్షూర్-డాన్ III.

(18) 754- 745 అష్షూర్-నిరారీ V.

(19) 745- 727 తిగ్లాత్-ఫిలేసర్ III:

a) 2 రాజులు 15:19 లో దాని బబులోను సింహాసనము పేరుతో పిలువబడింది

b) బహుబలమైన రాజు

c) జయింపబడిన ప్రజలను వెళ్ళగొట్టే పద్ధతిని ప్రారంభించాడు

d) క్రీ. పూ. 735లో “Syro-Ephramatic League” అనే అవతరణ ఉండేది, ఇది యోర్దాను గుండా యూఫ్రటీస్ నుండి ఐగుప్తు వరకు ఉన్న అందుబాటులోని మిలటరీనంతా ఒక్కటి చేయడానికి ప్రయత్నము చేస్తుంది, ఇలా చేయడంలో అభివృద్ధి చెందుతున్న అష్షూరు సైనిక బలాన్ని సమతౌల్యము చేయడమే ఇందులోని ఉద్దేశము. యూదా రాజైన ఆహాజు ఇందులో చేరడానికి విముఖత చూపించి, ఇశ్రాయేలు మరియు సిరియా చేత ఓడింపబడ్డాడు. ఆయన యెషయా సలహాకు విరోదంగా తిగ్లాత్-ఫిలేసర్ III కు సహాయం కొరకు ఉత్తరం వ్రాసాడు (చూ. యెషయా 7-12).

e) 732లో తిగ్లాత్-ఫిలేసర్ III సిరియా మరియ ఇశ్రాయేలు మీద దండెత్తి, గెలిచి, ఇశ్రాయేలు సింహాసనము మీద సామంతరాజు హోషయాను నియమించాడు (క్రీ. పూ. 732-722). వేలాది మంది యూదులు మిద్యానును బహిష్కరించబడ్డారు (చూ. 2 రాజులు 15-16).

(20) 727- 722 షాల్మేనేజర్ V.

– హోషియా ఐగుప్తుతో సంధి చేసికొని, అష్షూరు చేత దాడికి గురియైయ్యాడు (చూ. 2 రాజులు 17).

(21) 722- 705 సర్గోను II:

a) షాల్మేనేజర్ V ద్వారా ముట్టడి చేయబడిన మూడు సంవత్సరముల తరువాత, తన సైన్యాధిపతి మరియు తన వారసుడు సర్గోను II ఇశ్రాయేలు ముఖ్యపట్టణము సమరియాను జయించాడు. దాదాపు 27,000 మంది మిద్యానుకు బహిష్కరింపబడ్డారు.

b) హిత్తీయుల సామ్రాజ్యము కూడా ఓడింపబడింది.

c) 714-711 లో అష్షూరుకు మీదికి మరొక యోర్దాను దేశాలు మరియు ఐగుప్తు సమైఖ్యమైనాయి. ఈ సమైఖ్యత ""the Ashdod Rebellion" అని పిలువబడింది. ఇందులో యూదా యొక్క హిజ్కియా ప్రత్యక్షంగా పాలుగొన్నాడు. అష్షూరు అనేక పాలస్తీనా పట్టణాలను ముట్టడించి, ఓడించింది.

(22) 705- 681 సన్హేరీబు:

a) 705లో యొర్దాను తీర దేశాలు మరియు ఐగుప్తు సంధిచేసికొని తన తండ్రి సర్గోను II తరువాత తిరుగుబాటు చేశాయి. ఈ తరుగుబాటుకు హిజ్కియా పూర్తి మద్దతు ఇచ్చాడు. 701 లో సన్హేరీబు దాడికి గురైయ్యాడు. తిరుగుబాటు అణచివేయబడింది కాని దేవుని కార్యాన్ని బట్టి యెరూషలేము తప్పించబడింది (చూ. యెషయా 36:39 మరియు 2 రాజులు 18-19).

b) ఆలాము మరియు బబులోనులో సన్హేరీబు కూడా తిరుగుబాట్లను అణచివేశాడు.

(23) 681- 669 ఎస్సార్హదోన్:

a) ఐగుప్తు మీద దాడిచేసి, జయించిన మొదటి అష్షూరీయుల రాజు

b) ఆయన బబులోను మీద ఎంతో జాలికలిగి, దాని ముఖ్యపట్టణాన్ని మళ్ళీ కట్టించాడు.

(24) 669- 663 అష్షూర్బానిపాల్:

a) ఆయన ఎజ్రా 4:10లో ఆస్నప్పరు అని కూడా పిలువబడ్డాడు

b) ఆయన సహోదరుడు షామేష్-షమ్-ఉకిన్ బబులోను రాజుగా నియపించబడ్డాడు. ఈయన అష్షూరు మరియు బబులోను మధ్య చాలాకాలము సమాధానాన్ని ఉంచాడు కాని దాని క్రింద సాగిన స్వతంత్ర్యత తన సహోదరుని ద్వారా 652లో పెల్లుబికి బయటికి వచ్చింది.

c) తెబేసు యొక్క పతనము, 663

d) ఏలాము ఓటమి, 653, 645

(25) 633-629 అష్షూర్-ఎటిల్-ల్లాని.

(26) 629- 612 సిన్-షార్-ఇష్కున్.

(27) 612- 609 అష్షూర్-ఉబాలిత్ II:

– 614 లో అష్షూరు మరియ 612 లోనెనేవే పతనమైన తరువాత హారానులో బహిష్కృతుడై ఉన్న రాజు సింహాసనమును అధిష్టించుట

2. క్రొత్త బబులోను యొక్క సామ్రాజ్యము:

a. 703- ? మెరోదొక్-బాలాదన్:

అష్షూరు శాసనాలకు విరోధంగా అనేక తిరుగుబాట్లను ప్రారంభించాడు.

b. 652 షమాష్-షమ్-ఉకిన్:

(1) ఎస్సార్హదాన్ యొక్క కుమారుడు మరియు అష్షూర్బనిపాల్ యొక్క సహోదరుడు.

(2) ఆయన అష్షూరుకు విరోధంగా తిరుగుబాటును లేవనెత్తాడు గాని ఓడిపోయాడు.

c. 626- 605 నబోపొలాసర్:

(1) క్రొత్త బబులోనీయుల సామ్రాజ్యానికి ఈయనే మొదటి చక్రవర్తి.

(2) ఈయన అష్షూరును దక్షణ దిశగా దాడి చేయగా, మిద్యాను యొక్క సైయాక్సరస్ ఈశాన్యదిశనుండి దాడి చేశాడు.

(3) 614 లో అష్షూరీయుల పాత ముఖ్య పట్టణము పతనముకాగా, 612 లో బలమైన క్రొత్త ముఖ్యపట్టణము నెనెవే పతనమైంది

(4) మిగిలిన శేష అష్షూరు సైన్యము హారానుకు తిరోగమనం. ఒక రాజును కూడా స్థాపించుకొన్నారు.

(5) 608లో ఫరో నెకో II (చూ. 2 రాజులు 23-29) మిగిలి శేషంగా ఉన్న అష్షూరు సైన్యానికి సహాయం చేయడానికి కావాతుగా వెళ్ళాడు ఎందుకంటే పెరుగుతున్న బబులోను బలానికి విరోధంగా ఒక తటస్థ ప్రాంతం నిర్మించుకొనే ఉద్దేశంతో యోషీయా, దైవభక్తిగల యూదా రాజు (చూ. 2 రాజులు 23), పాలస్తీనా ద్వారా ఐగుప్తు సైన్యము వెళ్ళడానికి అభ్యంతరపరచాడు. అక్కడ ఒక మెగిదోలో ఒక చిన్న దొమ్మిలాంటి పోరాటం జరిగింది. యోషీయాకు దెబ్బతగిలి, మరిణించాడు (2 రాజులు 23:29-30). ఆయన కుమారుడు, యెహోహాజు రాజు అయ్యాడు. ఫరో నెకో II హారానులో అష్షూరు బలగాల నాశనాన్ని ఆపడానికి అక్కడకు ఆలస్యంగా వచ్చాడు. ఆయన పట్టాభిషక్తుడైన నెబుకద్నెజరు II ఆదేశము మేరకు బబులోనీయుల బలగాలను నిర్వహిస్తూ ఉండినాడు. అలాగే ఆయర 605లో యూఫ్రటీసు మీద ఉన్న కార్చేమిష్ లో ఘోరంగా ఓడింపబడ్డాడు.

ఆయన ఐగుప్తుకు తిరిగి వెళ్ళుతున్నప్పుడు యెరూషలేములో ఆగి పట్టణాన్ని కొల్లగొట్టికొని వెళ్ళాడు. ఆయన యెహోహాజును కేవలం మూడు నెలల తరువాత మార్చి, బహిష్కరించాడు. ఆయన యోషీయా మరొక కుమారుడు, యెహూయాకీను సింహాసనమెక్కించాడు (చూ. 2 రాజులు 23:31-35).

(6) నెబుకద్నెజరు II ఐగుప్తీయుల సైన్యాన్ని దక్షణాన పాలస్తీన వరకు తరిమాడు అయితే ఆయన తన తండ్రి మారణ వార్త విని, బబులోనుకు తిరిగి వెళ్ళాడు.

ఆ తరువాత అదే సంవత్సరము ఆయన పాలస్తీనాకు తిరిగి వచ్చాడు. ఆయన యెహూయాకీనును యూదా సింహాసము కూర్చోండబెట్టాడు కాని అనేకమంది నాయకులైన పౌరులను మరియు అనేకమంది రాజకుటుంబ సభ్యులను బహిష్కరించాడు. దానియేలు మరియు తన స్నేహితులు ఈ బహిష్కరణలోని భాగమే.

d. 605-562 నెబుకద్నెజరు II:

(1) 597-538 లో బబులోను పూర్తిగా పాలస్తీన ఆధీనంలో ఉండినది.

(2) 597లో యెహూయాకీను యొక్క ఐగుప్తు పొత్తు వలన యెరూషలేము నుండి మరో దేశభహిష్కరణ జరిగింది (2 రాజులు 24). నెబుకద్నెజరు II యొక్క రాకడకు ముందే ఆయన మరణించాడు. ఆయన కుమారుడు యెహూయాకీను, తాను బబులోనుకు బహిష్కారణ అయ్యేంతవరకు మూడు నెలలు మాత్రమే రాజుగా ఉండినాడు. యెహిజ్కేలుతో పాటు పదివేలమంది పౌరులు Canal Kebar చేత బబులోనుకు సమీపములో పునర్నివాసులైనారు.

(3) 586లో, ఐగుప్తుతో ఎత్తిపోతల కొనసాగింపు తరువాత, యెరూషలేము పట్టణము పూర్తిగా నాశనం చేయబడింది (2 రాజులు 25) అలాగే ఒక సామాన్యప్రజల సామూహిక బహిష్కరణ కూడా జరిగింది. యెహూకీను స్థానంలో వచ్చిన జెదేకియా బహిష్కరించబడి, గెదల్యాను గవర్నరుగా నియమించబడ్డాడు.

(4) గెదల్యాను యూదావారి విద్రోహ సైనికబలగాలచేత చంపబడ్డాడు. ఈ బలగాలు ఐగుప్తుకు పారిపోయి, యిర్మీయాను తమతో రమ్మని బలవంతము చేశారు. నెబుకద్నేజరు నాల్గవసారి దండెత్తి (605, 596, 586, 582) మిగిలి, కనబడిన ప్రతి యూదుని బహిష్కరించాడు.

e. 562-560 ఎవిల్-మెరోదాక్, ఇంకా ఎవీల్మెరోదకు అని కూడా పిలువబడ్డాడు

– ఆయన యెహూకీను చెరశాల నుండి విడుదల చేశాడు కాని అయితే అయన బబులోనులోనే ఉండిపోవలసి వచ్చింది (చూ. 2 రాజులు 25:27-30; యిర్మీయా 52:31).

f. 560-556 నెరిగ్లిసార్.

– ఈయన యెరూషలేమును ధ్వంశం చేసిన నెబుకద్నేజరు యొక్క సైన్యాధిపతి

g. 556- లబాస్కీ-మార్దూ

– ఈయన Neriglissa యొక్క కుమారుడు కాని కేవలం తొమ్మిది నెలలలోనే హత్యచేయబడ్డాడు

h. 556-539 నబోనిదస్:

(1) నబోనిదస్ ఒక రాజకుటుంబానికి సంబంధించిన వాడు కాడు కాబట్టి ఈయన నెబుకద్నేజరు II యొక్క కుమార్తెను వివాహమాడాడు.

(2) అతని కాలంలో ఎక్కువ భాగం తేమా లోని చంద్ర దేవుడు Sin నకు దేవాలయము కట్టించడానికే ఖర్చుచేశాడు. ఆయన ఈ దేవత యొక్క ప్రధాన యాజకురాలు యొక్క కుమారుడు. ఇదే ఆయనను బబులోను ప్రధాన దేవుడు, మార్దక్ యొక్క యాజకులకు శత్రువుగా చేసింది.

(3) ఎక్కువకాలం ఆయన తిరుగుబాట్లను అణచివేయడానికి మరియు రాజ్యాన్ని సుస్థిరంచేయడానికే ఖర్చుచేశాడు

(4) ఆయన తేమాకు కదలి వెళ్ళి, ముఖ్యపట్టణము బబులోనులో తన కుమారుడు బెల్షాజరుకు రాజ్యభారాన్ని అప్పజెప్పాడు (చూ.దాని. 5)

i. ? -539 బెల్షేజరు (సహ-పరిపాలకుడు)

- బబులోను పట్టణము గుటియమ్ యొక్క గిబ్రియాస్ ఆధ్వర్యంలో మెదో-పర్షియా సైన్యానానికి అతి సుళువుగా చేజిక్కింది. ఆయన యూఫ్రటీసు జలాలను దారి మార్చి, పట్టణాన్ని నిరభ్యంతరముగా చేజిక్కించుకొన్నాడు. పట్టణము యొక్క యాజకులు మరియు ప్రజలు పర్షియన్లను మర్దూకు యొక్క విమోచకులు మరియు పునరుద్ధారకుల వలె భావించారు. గోబ్రియాస్ కోరెషు II చేత బబులోను యొక్క గవర్నరుగా నియమించబడ్డాడు. లేక దాని. 5:31 మరియు 6:1 లోని "దర్యావేషు" ఈ గోబ్రియాస్ కావచ్చు. దర్యావేషు అనగా "రాజసంబంధికుడు" అని అర్థము.

3. మిద్యా-పర్షియా సామ్రాజ్యము: కోరెషు II ఉదయించిన తీరు యొక్క అవలోకనము (యెషయా 44:28; 45:1-7):

a. 625-585 సైయాక్సరస్ మెదియాకు రాజుగా ఉండినాడు, బబులోనును ఓడించడానికి అష్షూరుకు సహాయం చేసింది ఈయనే.

b. 585-550 అష్టియాజస్ మెదియాకు రాజుగా ఉండినాడు. కోరషు మాన్దేనా చేత ఆయన మనుమడు.

c. 550-530 అన్షామ్ యొక్క కోరషు II తిరుగుబాటు చేసిన సామంతరాజు.

(1) నబానిదస్, బబులోనీయుల రాజు, కోరషుకు మద్దతునిచ్చాడు.

(2) కోరేషు II అష్టియాజస్ ను సింహాసనమును దింపాడు

(3) నిబోనిదస్, బాలాన్ని పుంజుకోవడం కొరకు ఈ క్రిందివారితో పొత్తు పెట్టుకొన్నాడు:

a) ఐగుప్తు

b) క్రొయెసస్, లిదియా యొక్క రాజు (చిన్న ఆసియా).

d. 547- కోరేషు II సార్దీసు మీద దండెత్తాడు (లిదియా ముఖ్యపట్టణము)

e. నవంబరు 2, 539, గుటియమ్ యొక్క గోబ్రియాస్, కోరేషు సైన్యముతో కలిసి, నిరభ్యంతరంగా బబులోనును చేపట్టాడు. గోబ్రియాస్ బబులోనుకు గవర్నరు అయ్యాడు.

f. 539- అక్టోబరులో, కోరేషు II "చక్రవర్తి" వ్యక్తిగతంగా ఒక విమోచకుడుగా ప్రవేశించాడు. జాతి సమూహాల పట్ల తన దయగత విధానం ఒక జాతి పద్ధతిగా ఉండిన బహిష్కరణను తల్లక్రిందుల చేసింది.

g. 538- యూదులు మరియు ఇతరులు తిరిగి స్వస్థాలానికి రావడానికి అనుమతింపబడ్డారు మరియు వారి సొంత దేవాలయాలను మళ్ళీ కట్టుకొన్నారు.

h. 530- కోరేషు కుమారుడు, కాంబిసస్ II, ఆయన వారసుడైయ్యాడు.

i. 530-522 కాంబిసస్ II యొక్క పరిపాలన.

– ఐగుప్తీయుల సామ్రాజ్యము 525 లో మెదో-పర్షియనుల సామ్రాజ్యానికి కలపబడింది.

– బహుశా ఆత్మహత్య చేసికొని ఉండచ్చు.

j. 522-486 డేరియస్ I పరిపాలించడానికి ప్రారంభించాడు

(1) ఈయన రాజవంశస్థుడు కాడు, కానీ ఒక సైనికాధికారి.

(2) ఈయన పర్షియా సామ్రాజ్యాన్ని సత్రాప్స్ కొరకు ఉండిన కోరేషు యొక్క ప్రణాళికలను ఉపయోగించి నిర్వహించాడు (చూ. ఎజ్రా 1-6; హగ్గయి; జకర్యా).

(3) ఈయన లిదియా వలె నాణ్యములను ముద్రించాడు

k. 486-465 జెర్జెక్స్ I:

(1) ఐగుప్తీయుల తిరుగుబాటును అణచివేశాడు

(2) గ్రీసును ముట్టడించి పర్షియా కలను నెరవేర్చాలనుకొన్నాడు అయితే 480లో థెర్మోపోలీతో మరియు 479 లో సలామిస్ యుద్ధాలలో ఓడింపబడ్డాడు.

(3) బైబిలులో ఆహాషురస్ అని పిలువబడిన ఎస్తేరు యొక్క భర్త 465లో హత్యచేయబడెను.

l. 465-424 అర్తహషస్త I పరిపాలించెను (చూ. ఎజ్రా 7-10; నెహెమ్యా; మలాకీ):

(1) గ్రీకులు పోలోపయుసియను పౌర యుద్ధాలు ఎదుర్కొనేవరకు ముందుకు సాగారు.

(2) గ్రీసు విభజింపబడింది (అతేనియన్లు – పోలోపనీసియనులు).

(3) దాదాపు 20 సంవత్సరములు గ్రీకు పౌరయుద్ధాలు కొనసాగాయి.

(4) ఈ కాలములో యూదా సమాజము బలం పుంజుకొంది.

m. 423-404 దర్యేషు II పరిపాలించెను.

n. 404-358 హర్తహషస్త II పరిపాలించెను

o. 358-338 హర్తహషస్త III పరిపాలించెను.

p. 338-336 ఆర్సెస్ పరిపాలించెను

q. 336-331 దర్యేషు III పరిపాలించెను.

4. ఐగుప్తు యొక్క అవలోకనము:

a. హిక్సోసస్ (కాపరుల రాజులు – సెమెటికు పరిపాలకులు)- క్రీ. పూ. 1720/10-1550

b. 18వ. రాజవంశము (క్రీ. పూ. 1570-1310)

(1) 1570-1546 ఆమోసిస్

(2) 1546-1525 అమోనిఫిస్ I (అమెన్హోటెప్ I).

(3) 1525-1494 తుత్మోసిస్ I

(4) ? తుత్మోసిస్ II

(5) ? హాట్షెప్సట్

(6) 1490-1435 తుత్మోసిస్ III

(7) 1435-1414 అమోనిఫిస్ II

(8) 1414-1406 తుత్మోసిస్ IV

(9) 1406-1370 అమోనిఫిస్ III

(10) 1370-1353 అమోనిఫిస్ IV (అకేనాటెన్)

(11) ? స్మెన్కారే

(12) ? తుతాన్కమన్

(13) ? అయి

(14) 1340-1310 హరేమ్హబ్

c. 19వ. రాజవంశము(క్రీ.పూ. 1310-1200)

(1) ? రమేసేస్ I

(2) 1309-1290 సేతి I

(3) 1290-1224 రమేసేస్ (రమేసెస్ II)

(4) 1224-1216 మర్నిప్తా (మరేన్ప్తా)

(5) ? అమేన్మెసస్

(6) ? సేతి II

(7) ? సిప్తా

(8) ? టెవోస్రెట్

d. 20వ. రాజవంశము (క్రీ. పూ. 1180-1065):

(1) 1175-1144 రమేసస్ III

(2) 1144-1065 రమేసస్ VI –XI

e. 21వ. రాజవంశము(క్రీ. పూ. 1065-935):

(1) ? స్మెన్డెస్

(2) ? హెరిహోర్

f. 22వ. రాజవంశము (క్రీ.పూ. 935-725 – లిబ్యాన్):

(1)935-914 షిషాక్ (షూసెన్క్ I లేక షెషాంగ్ I)

(2) 914-874 ఒసోర్కొన్ I

(3) ? ఒసోర్కొన్ II

(4) ? షోషెంక్ II

g. 23వ. రాజవంశము (క్రీ. పూ. 759-715 – లిబ్యాన్)

h. 24వ. రాజవంశము (క్రీ. పూ. 725-709)

i. 25వ. రాజవంశము (క్రీ. పూ. 716/15-663 – ఇథియోపీయుడు/నుబీయనుడు):

(1) 710/09-685/84షెబాకో (షబాకు)

(2) 696/95-685/84 షెబ్టికో (షెబిట్కూ)

(3) 690/89, 685/84 -664 తిర్హాకా (తహర్కా)

(4) ? తంతామన్

j. 26వ. రాజవంశము (క్రీ. పూ. 663-525 – సైటిక్):

(1) 663-609 సమెంటకస్ I (సమ్టిక్)

(2) 609-593 నెకో II (నెఖో)

(3) 593-588 సమెంటికస్ II (సమ్టిక్)

(4) 588-569 అప్రీస్ (హోఫ్రా)

(5) 569-525 అమాసిస్

(6) ? సెమింటికస్ III (సమ్టిక్)

k. 27వ. రాజవంశము (క్రీ. పూ. 525-401 – పెర్షియను):

(1)530-522 కాంబిసస్ II (కోరేషు II యొక్క కుమారుడు)

(2) 522-486 దర్యేషు I

(3) 486-465 జెర్జెస్ I

(4) 465-424 ఆర్టేజెర్జెస్ I

(5) 423-404 దర్యేషు II

*వివిద వంశక్రామాల కొరకు Zondervan's Pictorial Bible Encyclopedia (జోన్డర్వాన్ యొక్క పిక్టోరియల్ బైబిల్ ఎన్సైక్లోపీడియా), వా. 2 పే. 231.

5. గ్రీసు యొక్క అవలోకనము:

a. 359-336 మెసెదోను యొక్కర ఫిలిప్పు II

(1) గ్రీసును నిర్మించాడు.

(2) 336లో హత్యచేయబడ్డాడు.

b. 336-323 అలెగ్జాండరు II "చక్రవర్తి" (ఫిలిప్పు యొక్క కుమారుడు):

(1) ఇసూస్ యుద్ధములో పర్షియా రాజు, దర్యేషు II తరిమికొట్టబడ్డాడు.

(2) 33/32 సంవత్సరముల వయస్సులో జ్వరముతో 323లో బబులోనులో మరణించాడు.

(3) ఆయన మరణంతో ఆయన సైనికాధికారులు సామ్రాజ్యాన్ని పంచుకొన్నారు:

a) కసెండర్ – మాసిదోనియా మరియు గ్రీసు

b) లసిమీకస్ – త్రాసే

c) సిలీకస్ I – సిరియా మరియు బబులోను

d) టోలెమీ – ఐగుప్తు మరియు పాలస్తీన

e) యాంటీగోనస్ – చిన్న ఆసియా (ఆయన ఎక్కువ కాలం ఉండేలేదు)

c. పాలస్తీనాను అధుపులో ఉంచుకోడానికి సెలిసిడ్స్ వర్సెస్ ప్టోలిమిస్

(1) సిరియా (సెలిసిడ్ పరిపాలకులు):

a) 312-280 సెలికస్ I

b) 280-261 అంథియోకస్ I సోస్టర్

c) 261-246 అంథియోకస్ II తియోస్

d) 246-226 సెలికస్ II కలినకస్

e) 226-223 సెలికస్ III సెరానస్

f) 223-187 అంథియోకస్ III చక్రవర్తి

g) 187-175 సెలికస్ IV ఫిలోపటర్

h) 175-163 అంథియోకస్ IV ఎపిఫేనస్

i) 163-162 అంథియోకస్ V

j) 162-150 దెమెత్రియస్ I

(2) ఐగుప్తీయ (టొలేమాయిక్) పరిపాలకులు:

a) 327-285 టొలేమీ I సోటర్

b) 285-246 టొలేమీ II ఫిలదెల్ఫస్

c) 246-221 టొలేమీ III ఎవెగేటస్

d) 221-203 టొలేమీ IV ఫిలోపటర్

e) 203-181 టొలేమీ V ఎఫిఫేనస్

f) 181-146 టొలేమీ VI ఫిలోమెటార్

(3) క్లుప్త అవలోకనము:

a) 301 – టొలేమీ పరిపాలన క్రింద పాలస్తీన సంవత్సరాల కొద్దీ పరిపాలింపబడింది

b) 175-163 అంథికస్ IV ఎఫిఫేనస్, 8వ. సెలేసిడ్ పరిపాలకుడు, హెలెనైస్ యూదులను బలవంతముతో కోరుకొన్నాడు, అవసరమైతే:

i. వ్యాయామశాల కట్టించాడు.

ii. దేవాలయములో జియస్ ఒలింపస్ యొక్క అన్య పీఠాన్ని కట్టించాడు

## VIII. సాహిత్య భాగాలు

A. క్లుప్త రూపురేఖ

1. యెషయా 1-39 అధ్యాయాలు, ప్రవక్త మరియు ఆయన కాలము

2. యెషయా 40-66 అధ్యాయాలు, (లేక బహుశా యెషయా 40-55 మరియు యెషయా 56-66 కావచ్చు), క్రొత్త యుగము

B. యెషయా 1-39 అధ్యాయాలు, యెషయా కాలములోని చారిత్రాత్మక పరిస్థితి (పూర్వ-సంచారము)

1. యెషయా 1-6 అధ్యాయాలు, ఉజ్జియా మరియు యోతాము క్రింద

2. యెషయా 7-14 అధ్యాయాలు, ఆహాజు రాజు క్రింద

3. యెషయా 15:39 అధ్యాయాలు, హిజ్కియా రాజు క్రింద (యెషయా 36-39 అధ్యాయాలు 2 రాజులు 18:13-20:19 కి సమాంతరాలు)

C. యెషయా 40-66, ప్రవాసిత మరియు పూర్వ-ప్రవాసిత కాలము రాబోవు రాజ్యము యొక్క రకాలుగా ఉన్నాయి

1. యెషయా 1-39 అధ్యాయాల వలె, యెషయా యొక్క బోధలు మరియు స్పష్టంగా మౌఖిక వివరణలు కాగా, యెషయా 40-55 ఒక క్రొత్త పరిస్థితిని ప్రతిబింబిస్తున్నది. దేవుని తీర్పు వచ్చింది మరియు పునరుద్దీకరణ ఇక్కడ ప్రధాన సిద్ధాంతము. ఇక్కడ ఈ అధ్యాయాలు వ్రాసిన దానికంటె చెప్పబడింది తక్కువే అనే శైలీశాస్త్ర సంజ్ఞ కూడా ఉంది.

2. యెషయా 1-39 అధ్యాయలు స్పష్టంగా ఒక రకంగా అష్షూరు బెదిరింపు మరియు బబులోను బెదిరింపులను, ప్రత్యేకించి యెషయా 13:14,21 మరియు 39 తెలుపుతున్నాయి. యెషయా 40-55 పారసీకుల కాలము మరియు వాగ్దానభూమికి దేవుని ప్రజల పునరుద్ధరణలతో వ్యవహరిస్తున్నది.

3. ఆ తరువాత వస్తున్న, యెషయా 56:66, అంత్యకాల అధ్యాయాలు, యెహోవా యొక్క విశ్వజనీనత ఏకదేవాతారాధన ప్రాపంచిక ఆరాధనకు ఛాయగా ప్రాచీన తూర్పు సమీపాల చారిత్రిక సాదృశ్యాలుగా ఇవి ఉపయోగించబడ్డాయి.

D. యెషయాను సంగ్రహించి చెప్పడానికి ఉన్న సమస్య

1. ఆధునిక పండితులు చాలామంది ఈ గ్రంధాన్ని కనీసం రెండు భాగాలుగా విభజించారు: యెషయా 1-39 అధ్యాయాలు మరియు 40:66 అధ్యాయాలు. DDS పాఠ్యభాగంలో ఉన్న మధ్య నిడివిని బట్టి Harrison: 1-33 మరియు 34-66 గా విభజించాడు. యెషయా 33 మరియు 34 అధ్యాయాల మధ్య ఉన్న DDS స్పష్టమైన విభజన యెషయా తన అనుచరులను బట్టి రెండు పుస్తకాలుగా విభజింపబడిందనే ప్రతిపాదనకు బలాన్ని చేకూర్చింది. W. H. Brownlee ఈ రెండు పుస్తక భాగాలు నిర్మాణములో ఒకదానికి ఒకటి అద్దంవలె ఉన్నాయని ప్రతిపాదిస్తున్నాడు:

| | **సంపుటము 1** | **సంపుటము 2** |
|---|---|---|
| యెషయా 1-5 | నాశనము మరియు పునరుద్ధరణ | 34-35 అధ్యాయాలు |
| యెషయా 6-8 | భౌగోళిక విషయాలు | 36-40 అధ్యాయాలు |
| యెషయా 9-12 | దైవ ప్రతినిధుల ఆశీర్వాదము మరియు తీర్పు | 41-45 అధ్యాయాలు |
| యెషయా 13-23 | అన్య శక్తులకు విరోధంగా దైవవాణి | 46-48 అధ్యాయాలు |
| యెషయా 24-27 | విశ్వవ్యాప్త విమోచన మరియు ఇశ్రాయేలీయుల విడుదల | 49-55 అధ్యాయాలు |
| యెషయా 28-31 | నీతితో కూడిన ప్రసంగాలు | 56-59 అధ్యాయాలు |
| యెషయా 32-33 | జాతి యొక్క పునరుద్ధరణ | 60-66 అధ్యాయాలు |

2. కొన్ని రూపరేఖలు చారిత్రిక పరిస్థితుల మీద గురి ఉంచాయి, మిగిలినవి మెస్సయకు సంబంధించిన విషయాల మీద గురి ఉంచాయి

| | NIV | Leupold |
|---|---|---|
| యెషయా 7-12 | యూదాకు విరోధంగా అరేమియను మరియు ఇశ్రాయేలీ ద్వారా సందర్భ ప్రవచనాలు | "ఇమ్మానుయేలు గ్రంధము" "Immanuel Book" |
| యెషయా 28-33 | "ఆరు విపత్తులు: ఐదు ఇశ్రాయేలీయుల అవిశ్వాసము మీద; ఒకటి అష్షూరు మీద" | "సీయోను యొక్క గ్రంధము" "The Book of Zion" (మూలరాయి) |

3. సాహిత్య భాగాల అనిశ్చిత యొక్క కొన్ని ఉదాహరణలు (యెషయా 1-12)
   a. E. Y. Young, పేజీలు. 211-214 ద్వారా యెషయా 1-12 యొక్క రూపురేఖ
      (1) యెషయా 1:1-12:6 యూదా మరియు యెరూషలేమును గురించిన ప్రవచనాలు
         a) యెషయా 1:1-31 గొప్ప నిందారోపణ
         b) యెషయా 2:1-4:6 ప్రజల మీద మెష్షయ యొక్క పరిపాలన మరియు తీర్పు
         c) యెషయా 5:1-30 యూదా యొక్క దోషాల ప్రాభల్యత
         d) యెషయా 6:1-13 యెషయా యొక్క ప్రభువు దర్శనము
         e) యెషయా 7:1-12:6 ఆహాజు పరిపాలనలో చెప్పబడిన ప్రవచనాలు
   b. R. K. Harrison, పే. 764 ద్వారా చేయబడిన రూపురేఖ
      (1) యూదా నాశనము మరియు పునరుద్ధరణను గురించిన ప్రవచనాలు, యెషయా 1-5
      (2) యెషయా పిలుపు; భౌగోళికానికి సంబంధించిన విషయాలు, యెషయా 6-8
      (3) ప్రస్తుత లోక సాంమ్రాజ్యాలు మరియు వారి పాత్రలు, యెషయా 9-12
   c. NIV Study Bible, పే. 1016 చే చేయబడిన 1-12 అధ్యాయాల యొక్క రూపురేఖ
      (1) యెషయా 1-6
         a) పరిచయము: నిబంధనను త్రోసిపుచ్చినందుకు యూదాకు విరోధంగా ఆరోపణలు, యెషయా 1
         b) యూదా మరియు యెరూషలేము యొక్క భౌష్యత్తు శిక్షణ మరియు మహిమ, యెషయా 2-4
            i. యెరూషలేము యొక్క భౌష్యత్తు ఆశీర్వాదము (యెషయా 2:1-5)
            ii. ప్రభువు యొక్క యూదా శిక్షణ (యెషయా 2:6-4:1)
            iii. సీయోను యొక్క పునరుద్ధరణ (యెషయా 4:2-6)
         c) జాతి యొక్క తీర్పు మరియు ప్రవాసము (యెషయా 5)
         d) యెషయా యొక్క ప్రత్యేక కార్యావర్గము (యెషయా 6)
      (2) యెషయా 7-12 అధ్యాయాలు
         a) అరేమియనుల మరియు ఇశ్రాయేలీయుల పొత్తు విషయమై బయపడకుడి అని ఆహాజు హెచ్చరిక (యెషయా 7)
         b) యెషయా కుమారుడు మరియు దావీదు కుమారుడు (యెషయా 8:1-9:7)
         c) ఇశ్రాయేలీయులకు విరోధంగా తీర్పు (యెషయా 9:8-10:4)
         d) అష్షూరు సాంమ్రాజ్యము మరియు దావీదు సంబంధిత రాజ్యము (యెషయా 10:5-12:6)
            i. అష్షూరు నాశనము (యెషయా 10:5-34)

ii. దావీదుసంబంధిత రాజు మరియు ఆయన రాజ్యము యొక్క నిర్మాణము (యెషయా 11)

iii. విడుదల కొరకు ఆనంద గీతాలు (యెషయా 12)

d. H.C. Leupold ద్వారా 1-12 అధ్యాయాలు యొక్క బాహ్యరేఖ, పే. 38-40:

(1) యూదా మరియు యెరూషలేముకు సంబంధించిన ప్రవచనాలు (1-12 అధ్యాయాలు)

a) పరిచయము: యెషయాకు ప్రత్యేకమైన సందేశము (1వ. అధ్యాయం)

i. ప్రధాన శీర్షిక, 1వ. వచనము

ii. దేవుని మీద దోషారోపణము, 2-4 వచనాలు

iii. దేశము యొక్క బాహ్య నాశనకరమైన స్థితి, 5-9 వచనాలు

iv. పరిష్కారముగా ప్రస్తుతము ఉన్న ఆరాధన యొక్క నిష్ఫలత, 10-15

v. పశ్చాత్తాపము కొరకు పిలుపు, 16-20 వచనాలు

vi. యెరూషలేములో జరగబోయే మోసాలకు సూచనలు, 21-33 వచనాలు

vii. తీర్పు ద్వారా ఇశ్రాయాలీయులు విమోచింపబడుట, 24-31 వచనాలు

b) దేవుని యొక్క దయగల వాగ్ధానాలు తీర్పు చేత నెరవేర్చబడుట, 2-6 అధ్యాయాలు

i. మెస్సయ యుగములో సీయోను యొక్క మహిమాన్విత భౌష్యత్తు, 2:2-5

ii. సీయోను యొక్క ప్రస్తుత అప్రసిద్ధమైన స్థితి, 2:6-4:1

a) ప్రస్తుతమున్న అప్రమాణిక విలువల యొక్క వివరణ, 6-9 వచనాలు

b) రాబోవు ఘోరమైన తీర్పు యొక్క సూచనన, 10-11 వచనాలు

c) అప్రమాణికమైన విలువలకు యెహోవా దినము ఏమి చేయబోతున్నది, 12-17 వచనాలు

d) విగ్రహాల యొక్క దుస్థితి, 18-21 వచనాలు

e) బాధ్యత లేని నాయకుల మీదికి యెహోవా యొక్క నేరారోపణ, 2:22-3:15

i. యెహోవా తన ఆధారాన్ని వెనుకకు తీసికొన్నప్పుడు అరాజకత్వము యొక్క పరిణామము, 3:1-12

ii. ఈ విపత్తులోనికి గురియైన నాయకుల యొక్క అపరాధభావం

f) నిష్ప్రయోజ మరియు తుచ్చమైన యెరూషలేము స్త్రీల యెడల ప్రభువు యొక్క దోషారోపణ, 3:16-4:1

g) సీయోను ప్రవిత్రపరచబడెను, 4:2-6

h) దేవుని యొక్క అపరాధ ప్రజల మీదికి ఆయన శిక్షవిధి, 5వ. అధ్యాయం

i. ద్రాక్షాతోట యొక్క ఉపమానము, 1-7 వచనాలు

ii. ఇశ్రాయేలీయుల చేత పండిన పుల్లటి ద్రాక్షాపండ్లు, 8-23 వచనాలు

iii. అష్షూరీయుల ద్వారా విధించబడిన ఘోరమైన తీర్పు, 24-30 వచనాలు

i) ప్రవక్త యొక్క ప్రధమ పిలుపులో చేరికైన ఇశ్రాయేలీయుల యొక్క తీర్పు, 6వ. అధ్యాయం

i. ప్రవక్త దర్శనము, 1-3 వచనాలు

ii. దర్శనానికి ప్రవక్త యొక్క ప్రతిస్పందన, 4-5 వచనాలు

iii. ఆయన విమోచనము, 6-7 వచనాలు

iv. ఆయన ఆరంభము, 8-9a వచనాలు

v. ఆయన సందేశము, 9b-13 వచనాలు

c) ఇమ్మానుయేలు గ్రంథము (7-12 అధ్యాయాలు)

i. ఇమ్మానుయేలు గుర్తు, 7వ. అధ్యాయం

a) పై కోనేరులో జరిగిన సంఘటన, 1-9 వచనాలు

b) ఆ సంఘటనకు తరువాతి అంశము, ఇమ్మానుయేలును గురించిన వాక్యము, 10-17 వచనాలు

c) ఆ తరువాత జరిగిన విషయం, ముందుగానే చెప్పబడిన దేశము యొక్క నాశనము, 18-25 వచనాలు

ii. కలతచెందే కాలము (క్రీ. పూ. 734-732) మరియు వారిని ఎలా కలవాలి, 8వ. అధ్యాయం

a) దమస్సు మరియు యూదా యొక్క దోపిడి,1-4 వచనాలు

b) యూదా మీద అష్షూరు యొక్క దాడి, 5-8 వచనాలు

c) ఇమ్మానుయేలు ఇవ్వగల క్షేమము, 9-10 వచనాలు

d) ఎవరికి మరియు దేనికి భయపడాలి, 11-15 వచవనాలు

e) విశ్వాసముతో నిలకడగా ఎదురుచూడడం, 16-18 వచనాలు

f) దినము కొరకు సరైన నినాదము, 19-22 వచనాలు

iii. నాలుగు పేర్లతో ఉన్న బిడ్డ, 9:1-7

a) ఒక సంక్షిప్త వాక్యము, 1వ. వచనము

b) గొప్ప ఆనందము, 2-3 వచనాలు

c) ఏమి తీసికొని వెళ్ళబడింది? 4-5 వచనాలు

d) గొప్ప ఆనందముతో ఉన్న గ్రంథకర్త, 6-9 వచనాలు

iv. “ఆయన చేయి ఇప్పటికి చాచబడి ఉంది,” 9:8-10:4

a) అపవిత్ర గర్వమును బట్టి శత్రువుల చేత ఓటమి ఉంటుంది, 8-12 వచనాలు

b) నిరంతర అసహనమును బట్టి నాయకత్వము తీసివేయబడుతుంది, 13-17 వచనాలు

c) దుష్టత్వము అలాగే ఉన్నందున పౌర యుద్ధము జరుగుతుంది, 18-21 వచనాలు

d) సాంఘిక అన్యాయము వలన లెక్క అడిగే దినము ఉండబోతుంది, 10:1-4

v. అష్షూరుకు విపత్తు, 10:5-34

a) దేవుని చేత ఇవ్వబడిన ప్రత్యేక కార్యభారాన్ని అహంకారముతో నిండిన అష్షూరు తప్పుగా నిర్మించుకొంది, 5:11 వచనాలు

b) గర్వముతో నిండిన ఈ విజేతను ఆలస్య తీర్పు దెబ్బకొడుగుంది, 12-14 వచనాలు

c) అడవిలో మండే అగ్ని వలె అష్షూరు దాని గర్వము వలన మండిపోతుంది, 15-19

d) దేవుని తీర్పు యొక్క నాశనము తరువాత మిగిలిన ఇశ్రాయేలీయులు తన వైపుకు తిరుగుతారు, 20-23

e) అష్షూరు పతనమైనప్పుడు సీయోను విమోచింపబడుతుంది, 24-27 వచనాలు

f) సీయోనును దాదాపుగా చుట్టిముట్టిన అష్షూరు యొక్క ఎత్తులు మొదటి పేజీలో వార్తకెక్కినట్లైంది, 28-32

g) యెహోవా అహంకార అష్షూరీయుల అడవిని నరికి వేస్తాడు, 33-34

h) దావీదు వంశస్థుడైన మెస్సయ మరియు ఆయన గొప్ప రక్షణ కార్యము, 11వ. అధ్యాయం

   i. మెస్సయ యొక్క సన్నాహము, 1-3a వచనాలు

   ii. తన పనిని జరించే విధానము, 3b-5 వచనాలు

   iii. ప్రకృతి మండలముల పరిణామములలో సయితము అల్లకల్లోలము, 6-9 అధ్యాయం

   iv. ఆయన ఇశ్రాయేలీయులకు ఏమి చేయబోతున్నాడు అనే దాని మీద తన పని యొక్క వివరణ, 10-16 వచనాలు

i) రాబోవు గొప్ప దినము కొరకు స్తుతి, 12వ. అధ్యాయం

   i. ఇలాంటి స్తుతిని అర్పించడానికి ఇశ్రాయేలీయుల నిశ్చయత, 1-2 వచనాలు

   ii. ఆ దినము యొక్క ఆశీర్వాదము యొక్క వివరణ సంగ్రహము, 3వ. వచనము

   iii. ఇలాంటి స్తుతిని అర్పించడానికి ఒక ప్రేరణము, 4-6 వచనాలు

## IX. ప్రధాన సత్యాలు

A. యెషయా దావీదుసంబంధ నిబంధనకు యూదాను ప్రవాహితము చేశాడు (2 సమూయేలు 7), అయితే ఆయన అబ్రహాము నిబంధన యొక్క అసలు ఉద్దేశ్య వైపుకు కూడా తిరిగి వెళ్ళాడు (ఆది. 12:1-3), ఇది దేవుడు లోకాన్ని ఎన్నుకొనుటకు ఇశ్రాయేలీయులను ఎన్నుకోవడం (అది., నిర్గ. 19:5-6). యెహోవా యొక్క విశ్వజనీన పరిపాల ఉండే విధానము చూస్తే ఎంత ఆశ్చర్యము. దేవుడు కేవలము ఇశ్రాయేలీయులను మాత్రమే పునరుద్ధరించలేదు కాని లోకమంతటికీ దేవుడు తన విమోచన ప్రణాళికను విస్తరింపజేస్తాడు!

B. యెషయా ప్రత్యేకించి తన కాలములోని మరియు భౌష్యత్తు కాలములోని సంఘటనల కదలికలను ప్రత్యేకించాడు, ఇవి దేవుని యొక్క మెస్సయ ద్వారా (అలాగే మీకా ద్వారా) దావీదు యొక్క రాజ్య పునరుద్ధరణకు దారి తీసే అంశాలను ప్రవచించాడు. ఈ రాజ్యము పరశుద్ధమైనది మరియు విశ్వవ్యాస్తమైనది (మీకా ద్వారా కూడా). ఇవి రెండు యెషయా యొక్క ఏకదేవత్వము, పరిశుద్ధము, విమోచన దేవుని అంశాలు.

C. యెషయా స్పష్టంగా దేవుని ప్రజలు లోకసంబంధ, పతన, మానవ సాధనముల నిరుపయోగాన్ని స్పష్టంగా చూపాడు. విడుదల కేవలము యెహోవానుండి మాత్రమే కలుగుతుంది!

D. యెషయా దేవుని విమోచన ప్రణాళిక యొక్క మూడు శక్తివంతమైన లక్షణాలను బయలుపరచాడు.

1. రాబోవు మెస్సయ
2. శ్రమనొందే సేవకుడుగా ఉన్న మెస్సయ
3. మెస్సయ యొక్క విశ్వవ్యాప్త పరిపాలన

## X. క్లుప్తముగా చెప్పతగ్గ పదాలు/వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు వచనాలు

1. “ఆకాశమా, ఆలకించుము; భూమీ, చెవియొగ్గుము” 1:2 (NASB & NIV)
2. “కావలివాని దోసపాదులలోని పాకవలెను...”, (NIV, " దోసపాదులలోని పాకవలెను")
3. “విస్తారమైన మీ బలులు నాకేల?. . .”, 1:10-15 (NIV, “విస్తారమైన మీ బలులు”)
4. “రండి, మన వివాదము తీర్చుకొందుము. . .”, 1:18 (NASB & NIV)
5. “అంత్యదినములలో. . .,” 2:2 (NASB & NIV)
6. “జనములు గుంపులు గుంపులుగా వచ్చి. . .”, 2:2-4 (NASB & NIV)
7. "ముక్కుకమ్ములు", 3:21 (NASB & NIV)
8. “ఒక మేఘము”, 4:5 (NASB & NIV)
9. "మా నిమిత్తము ఎవడు పోవును?", 6:8 (NASB & NIV)
10. "ఒక కన్యక", 7:14 (NIV, “ఈ కన్యక”)
11. " కీడును విసర్జించుటకును మేలును కోరు కొనుటకును అతనికి తెలివి వచ్చునప్పుడు", 7:15,16 (NASB & NIV)
12. "తగులు రాయిగాను అభ్యంతరము కలిగించు బండగాను ఉండును", 8:14 (28:16) (NASB & NIV)
13. "కర్ణపిశాచిగలవారియొద్దకును కిచకిచలాడి గొణుగు మంత్రజ్ఞులు", 8:19 (NASB & NIV)
14. "అష్షూరీయులు...నా కోపమునకు సాధనము", 10:5 (NASB & NIV)
15. "దానిలో శేషమే తిరుగును. . .", 10:22 (NASB & NIV)
16. "యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును", 11:1,10 (NIV, "...మొద్దు నుండి")
17. "కొండమేకలు", 13:21; 34:14 (NIV, "ఎడారి జీవులు")
18. "ఉత్తరదిక్కుననున్న సభాపర్వతము మీద", 14:13 (NIV, "సభాపర్వతము, పవిత్ర పర్వతాల ఎత్తైన స్థలముల మీద")
19. "ఐగుప్తుదేశము మధ్యను యెహోవాకు ఒక  బలిపీఠము", 19:19 (NIV, "...ఐగుప్తు నడిబొడ్డున")
20. అరీయేలు, 29:1-2,7 (NASB & NIV)
21. "ఆయన వారిని సమూలంగా నాశనమే చేయును", 34:2 (NIV, "వారిని పూర్తిగా నాశనము చేయును")
22. "గాలము నీ ముక్కునకు", 37:29 (NASB & NIV)
23. "నీ వీపు వెనుకతట్టు నా పాపములన్నియు నీవు పార వేసితివి. ", 38:17 (NASB & NIV)
24. "దేవుని వాక్యము నిత్యము నిలుచును", 40:8 (NASB & NIV)
25. "ఆయన భూమండలముమీద కూర్చొని ఉన్నవాడు", 40:22 (NIV, "భూమండలము మీద ఆశీనుడై ఉన్నవాడు)
26. " యెహోవానగు నేనే నేను మొదటివాడను కడవరివారితోను ఉండువాడను", 41:4; 44:6 (NASB & NIV)
27. "నేను నీ పాపములను జ్ఞాపకము చేసికొనను", 43:25 (NASB & NIV)
28. "నేను తప్ప వేరొక దేవు డున్నాడా? నేను తప్ప ఆశ్రయ దుర్గమేదియు లేదు ", 44:8;45:5(NIV, " నేను తప్ప వేరొక దేవు డున్నాడా? నేను తప్ప ఆశ్రయ దుర్గమేదియు లేదు, ఉన్నట్లు నేనెరుగను")
29. " నేను వెలుగును సృజించువాడను అంధకారమును కలుగజేయువాడను సమాధానకర్తను కీడును కలుగజేయువాడను నేనే" 45:7 (NIV, "నేను వెలుగును నిర్మించి, అంధకారమును సృజించితి, భాగ్యమును తెచ్చువాడను, నాశనము కలుగజేయువాడను నేను ")
30. " భూదిగంతముల నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి . . .", 45:22 (NASB & NIV)

31. "నా యెదుట ప్రతి మోకాలు వంగుననియు ప్రతి నాలుకయు నాతోడని ప్రమాణము చేయుననియు", 45:23 (NASB & NIV)
32. "నా నిమిత్తము నా నిమిత్తమే ఆలాగు చేసెదను. . .", 48:11 (NASB & NIV)
33. "స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన  చంటిపిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను", 49:15 (NASB & NIV)
34. "తన కోపపాత్ర", 51:17 (NIV, "తన ఉగ్రపాత్ర")
35. "దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను. . .", 53:4 (NASB & NIV)
36. ". . . అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను ఆయన అతనికి వేదన కలుగజేసెను ", 53:10 (NIV, "అయినప్పటికి, అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను ఆయన అతనికి శ్రమ కలుగజేసెను ")
37. "యెహోవాయే నీకు నిత్యమైన వెలుగుగా ఉండును", 60:19-20 (NASB & NIV)

B. వ్యక్తులు

1. "ఇశ్రాయేలీయుల యొక్క పరిశుద్ధ దేవుడు" 1:4; 41:8-9; 42:1,19; 43:10
2. "సీయోను కుమార్తె" 1:8
3. "సైన్యములకధిపతియగు యెహోవా" 1:9 (NIV, "సర్వశక్తిమంతుడగు యెహోవా")
4. "యెహోవా చిగురు" 4:2
5. సెరాపు 6:2 (NIV, "సెరాపులు")
6. షెయార్యాషూబు 7:3
7. ఇమ్మానుయేలు 7:14
8. మహేరు షాలాల్ హాష్ బజ్ 8:3
9. "సర్వశక్తుడు" (El Shaddai) 13:6
10. "తేజోనక్షత్రమా, వేకువచుక్క" 14:12
11. "తూర్పు నుండి రేపి పిలిచినవాడెవడు" 41:2,25 (44:28; 45:1)
12. "నా సేవకుడు" 41:8,9; 42:1,19; 43:10; 52:13
13. బేలు...నెబో 46:1
14. కావలివారు 52:8
15. షండుడు 56:3

## XI. దేశపటముల ప్రదేశాలు

1. "తర్షీషు 2:16 (NIV, "వాణిజ్య నౌకలు")
2. ఎఫ్రాయిమీయులు 7:2
3. సీయోను పర్వతము 8:18
4. జెబూలూను దేశము 9:1

5. గలిలయ 9:1
6. కల్నో కర్కెమీష 10:9
7. సెల 16:1; 42:11
8. నోయను 19:13
9. నోపు అధిపతులు 19:13
10. నెగెవ్ 21:1 (NIV, “నెగెవ్”)
11. తేమాదేశము 21:14
12. తూరు 23:1
13. సీదోను 23:2
14. అచాబా 35:1 (NIV, “అరణ్యము”)
15. కర్మేలు పర్వతము 35:2
16. షారోను 35:2
17. అరారాతు 37:38
18. తుబాలు 66:19
19. యవాను 66:19 (NIV, గ్రీసు)

## XII. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. దేవుడు తన ప్రజలను ఎందుకు న్యాయస్థానమునకు రమ్మంటున్నాడు? వారు ఏమి చేశారు? (1వ. అధ్యాయం)
2. దేవుడు బలులకు వ్యతిరేకిగా ఉన్నాడా? (1:10-15)
3. 5:1-7 వచనాలు ఎందుకు బలమైనవో మరియు కదిలిస్తున్నాయో వివరించండి?
4. 6వ. అధ్యాయం వరకు ఇశ్రాయేలీయుల యొక్క పిలుపు ఎందుకు నమోదు చేయబడలేదు?
5. 7:14 లో ఎందుకు యెషయా హెబ్రీ పదము “కన్యక” అనే పదాన్ని ఉపయోగించలేదు?
6. 7-12 అధ్యాయాలలో క్రొత్తయుగాన్ని గురించి చెప్పడానికి బాలుడ్ని ఉపయోగించిన స్థలాలను పట్టిక చేయండి.
7. 9:8-9 లో ఉత్తర జాతుల కొరకు ఇవ్వబడిన మూడు పేర్లను వివరించండి.
8. 10వ. అధ్యాయంలో యెషయా అష్షూరును గురించి తర్కించగా, 13వ. అధ్యాయంలో బబులోను పతనము ఎందుకు ప్రస్తావించబడింది?

9. యెషయా 14 మరియు యెహెజ్కేలు 28 ఎలా సాతానుకు సంబంధించినవిగా ఉన్నాయి?


10. 36-39 అధ్యాయాల యొక్క చారిత్రాత్మక వాతావరణాన్ని వివరించండి.


11. దేవుని ప్రజలు బహిష్కరణలో ఉన్నారని 40:1-2 చెపుతున్నదా? ఒకవేళ అదే అయితే, ఇది ఎలా గ్రంధకర్తృత్వానికి సంబంధించి ఉన్నది?

12. 19వ. వచనమునకు కాకుండా 42:1 లోని సేవకుడు ఎలా యేసుకు సంబంధించినదిగా ఉంది?

13. 52:13-53:12 వచనాలు ఎలా యేసుకు సంబంధించనవి? ఎలా ఇశ్రాయేలుకు సంబంధించినవి?

14. 56-66 అధ్యాయాల యొక్క భౌగోళిక పరిస్థితి ఏది?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# యిర్మీయా గ్రంధానికి పరిచయం

## I. గ్రంధము యొక్క పేరు

A. దీనికి ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది…

B. ఆయన పేరుకు అర్థము:

1. "యెహోవా రువ్వును"
2. "యెహోవా నిర్మించును"

## II. కననైజేషను

A. హెబ్రీ గురుశాస్త్ర గ్రంధములోని (హెబ్రీ కానన్) "ప్రవక్త" విభాగంలో ఇది ఒక భాగమై ఉంది.

B. రబ్బీయుల సాహిత్యములో ఈయన తరుచుగా ప్రవక్తలలో మొదటి ప్రవక్తగా పరిగణింపబడ్డాడు (చూ. మత్తయి 27:9).

## III. సాహిత్యప్రక్రియ

A. ఈ గ్రంధము అనేక సాహిత్య ప్రక్రియలతో వ్రాయబడింది:

1. సాంప్రదాయక హెబ్రీ పద్యకావ్యము (యిర్మీయా యొక్క దైవోక్తులు)
2. హెబ్రీ గద్యభాగము (Baruch ద్వారా ప్రథమ పురుషములో వ్రాయబడింది)
3. యిర్మీయా యొక్క ప్రసంగాల సంగ్రహాలు తరచూ గద్యకావ్యములో ఉన్నాయి (అలాగే Baruch నుండి)
4. దేవునికి పిర్యాదు చేయబడిన స్వీయచరిత్రలు పద్యకావ్యములో ఉన్నాయి (యిర్మీయా యొక్క ఒప్పుకోలు)

B. యిర్మీయా గ్రంధములో నోటితో చెప్పబడిన మరియు వ్రాత రూపములో వ్రాయబడిన రెండుకూడా కలిసి ఉన్నాయనేది స్పష్టము. అలాగే 36వ. అధ్యాయం నుండి కూడా మనం ఎవరో తిరిగి దీనిని ఆదేశించడం/తిరగి ఎత్తివ్రాయడం చేసి ఉంటారని మనం తెలుసుకొన్నాము కూడా.

## IV. గ్రంధకర్తృత్వము

A. యిర్మీయా 52వ. అధ్యాయాన్ని వ్రాయలేదనేది స్పష్టమై ఉంది ఎందుకంటే 31-34 వచనాలలో బబులోనులో సంభవించిన సంఘటనలను ఉన్నాయి. యిర్మీయా బబులోనీయుల గవర్నరు గెదెలియా మరణం తరువాత బలవంతంగా స్వపక్షద్రోహులైన యూదా సైనిక భాగాలు చేత కొనిపోబడ్డాడు.

B. సంభావిత గ్రంధకర్తలు/సంపాదకీయులు:

1. యిర్మీయా
2. బరూకు – ఆయన విలేఖి

3. తరువాత వచ్చిన సంపాదకీయుడు (ఎజ్రా లేక మహా సమాజమందిరపు సభ్యులు)

C. మిగిలిన ప్రవక్తల కంటె యిర్మీయాను గురించి మనకు ఎక్కువ విషయాలు తెలుసు:

1. అబ్యాతారు యాజక (బహిష్కరింపబడిన) వంశము నుండి, 1 రాజులు 2:26-27.
2. అనాతోతు లోని యెరూషలేముకు చాలా దగ్గరగా పెరిగాడు.
3. యువకుడుగా ఉన్నప్పుడు దేవునిచేత పిలువబడ్డాడు, 1:2; 25:3 (క్రీ. పూ. 627).
4. హోషియా మరియు ద్వితీయోపదేశకాండము యొక్క క్రియలను బట్టి ప్రభావితుడైనాడు.
5. ఈ క్రిందివారితో సమకాలికము:
   a. దానియేలు
   b. యెహెజ్కేలు
   c. హబక్కూకు
   d. జఫన్యా
   e. నహూము

6. తనకు పిలుపువచ్చిన ఐదు సంత్సరాల తరువాత యోషీయా యొక్క సంస్కరణ కాలములో దేవాలయములో "ధర్మశాస్త్ర గ్రంధము కనుగొనబడింది. వాక్యములో వారి సంబంధాన్ని గురించి ఎక్కడ చెప్పబడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ధర్మశాస్త్ర గ్రంధము కనుగొనబడిన తరువాత రాజు ప్రవక్త్రియగు హుల్దాను సంప్రదించాడు (2 రాజులు 22:14-20) కానీ యిర్మీయాను కాదు.
7. ఆయన భావోద్వేగాన్ని స్పష్టంగా తన ఒప్పుకోలు లేక పిర్యాదులలో చూడగలం:
   a. 11:18-12:6
   b. 15:10-21
   c. 17:14-18
   d. 18:18-23
   e. 20:7-18
8. ఆయన బలవంతంగా ఐగుప్తుకు కొనపోబడి, యూదుల శరణార్ధులచేత చంపబడ్డాడు, 43:6.

## V. కాలము

A. యిర్మీయా దాదాపు క్రీ. పూ. 640 ప్రాంతంలో అనాతోతులో జన్మించాడు.

B. యిర్మీయా గ్రంధము వ్రాయబడిన కాలము 1:2లో చెప్పబడింది మరియు ఇది యోషీయా నుండి గెదల్యాను కాలము వరకు పదమూడు సంవత్సరాలు, క్రీ. పూ. 627 – క్రీ. పూ. 582, కాల నిడివిని కలిగి ఉంది. యిర్మీయా ఐగుప్తులో శరణార్ధులతో ఎంతకాలం కలిసి జీవించాడో మనకు తెలియదు.

C. క్రీ. పూ. 587 లో Lachnish లో కనుగొనబడిన ఓస్ట్రిక దీని ముట్టడిని గురించి వివరించింది. దీని హెబ్రీ పాఠ్య నిర్మాణము యిర్మీయాతో పోల్చతగినది.

D. యిర్మీయా యొక్క సందేశాలు సమేరియా (క్రీ. పూ. 722) పతనము నుండి యెరూషలేము పతనము (క్రీ. పూ. 586) వరకు ఉన్న సంఘటనల మీద గురి ఉంచాయి.

VI. చారిత్రిక వాతావరణము

A. క్రీ. పూ. 686 – మనష్షే (క్రీ. పూ. 686-641) యూదాకు రాజుగా మారాడు. ఆయన యూదా యొక్క అత్యంత దుర్మార్గపు రాజు.

B. క్రీ. పూ. 664 – సమ్మేటిసస్ ఆధీనంలో ఐగుప్తీయుల సాంమ్రాజ్యము బలాన్ని పుంజుకొంది (క్రీ. పూ. 664-610).

C. క్రీ. పూ. 648 – యోషీయా జననము

D. క్రీ. పూ. 642 – యూదా రాజైన ఆమోను తన సేవకుల చేత చంపబడ్డాడు (2 రాజులు 21:19-26).

E. క్రీ. పూ. 640 – అష్షూరు చివరి ప్రభావితమైన రాజు అష్షూర్బనిపాల్ మరణించాడు.

F. క్రీ. పూ. 640 – 8 సంవత్సరాల వయస్సులో యోషీయా రాజు అయ్యాడు (2 రాజులు 22:1).

G. క్రీ. పూ. 628 – యోషీయా సంస్కరణలు ప్రారంభించాడు (2 దిన. 34:3సగం; 2 రాజులు 23).

H. క్రీ. పూ. 626 – యిర్మీయా యొక్క పిలుపు (యిర్మీయా 1:2).

I. క్రీ. పూ. 626 – నెబోపాలజరు (క్రీ. పూ. 626-605) క్రొత్త బబులోనుకు రాజైనాడు.

J. క్రీ. పూ. 621 – దేవాలయమును పునరాకృతిని చేస్తున్న పనివారిచే ధర్మశాస్త్ర గ్రంధము కనుగొనబడుట (2 దిన. 34:8సగం; 2 రాజులు 22).

K. క్రీ. పూ. 614 – అష్షూరీయుల ప్రాంతీయ ముఖ్యపట్టణము, అష్షూరు క్రొత్త బబులోను వశమైంది.

L. క్రీ. పూ. 612 – అష్షూరీయుల ప్రాధమిక ముఖ్యపట్టణము నెనెవే క్రొత్త బబులోను మరియు మాదీయులచే పతనమైంది.

M. క్రీ. పూ. 609 – మిగిలిన అష్షూరు సైన్యము పారిపోవడానికి సహాయపడిన సఫరో నెకో II ను ఎదురించుట చేత యోషీయా మెగిద్దోనందు చంపబడ్డాడు (క్రీ. పూ. 610-594).

- యోషీయా కుమారుడు యెహూయాహాజు తన తండ్రి స్థానంలో రాజు చేయబడ్డాడు అయితే ఆయన కేవలం రెండు మాసాలు మాత్రమే రాజుగా ఉండినాడు. ఫరో నెకో ఆయనను ఐగుప్తుకు వెళ్ళగొట్టబడ్డాడు.
- యెహోయాకీము (క్రీ. పూ. 609-598) ఫరో నెకో ద్వారా యూదా యొక్క సింహాసనము మీద ఉంచబడెను. ఆయన యూదా సింహాసనమును నెబుకద్నేజరు II ద్వారా క్రీ. పూ. 605 విడిచిపెట్టబడెను. ఆ తరువాత ఆయన ఐగుప్తు పొత్తు చేసికొని తిరుగుబాటు చేశాడు. తన కుమారుడు, యెహోయాకీము కేవలం మూడు మాసాలు మాత్రమే తన వారసుడుగా ఉండి, క్రీ. పూ. 597 లో సిద్కియా నెబుకద్నేజరు చేత తన స్థానమును ఆక్రమించెను.

N. క్రీ. పూ. 605 – క్రొత్త బబులోను ఐగుప్తీయులను ఓడించి, కర్కెమీషులో అష్షూరీయుల సైన్యమునకు శేషముగా ఉండినది.

O. క్రీ. పూ. 605 – నబుకద్నేజరు II పాలస్తీన ద్వారా కదులుతూ కప్పమును వసూలుకు ఆదేశించాడు (దానియేలు తీసికొని వెళ్ళుతూ మరియు మొదటి దేశబహిష్కరణ). యూదా మరియు యెరూషలేము నాలుగు దాడులకు గురైనది, క్రీ. పూ. 605, 597, 586 మరియు 582.

P. క్రీ. పూ. 601 - ఐగుప్తును ఆదీనంచేసికోవడంలో నెబుకద్నేజరు II యుద్ధంలో ఓడిపోయాడు (ఒక ప్రతిష్టంభన).

VII. సాహిత్యభాగాలు

A. గ్రంథము యొక్క నిర్మాణము స్థానికము లేక ప్రాతిపదికపూర్వకము, కాలక్రమానుసారమైనది కాదు. ఇది బహుశా యిర్మీయి చేత సేకరించబడిన వివిధ వ్రాతచుట్టలు/సందేశాలు కావచ్చు, 1-25, 30-33 మరియు 46-51.

B. LXX మరియు MTలు ఒకదానికొకటి చాలా వ్యత్యాసంగా ఉన్నాయి. LXX లో దాదాపు MT లోని 3000 పదాలు తప్పిపోయాయి. ఇంకా 46-51 అధ్యాయాలలోని జాతులు చెప్పబడిన క్రమము మరియు 25వ. అధ్యాయం తరువాత గ్రంథములో వాటి స్థలాలు కూడా వేర్వేరు చోట్ల చెప్పబడ్డాయి. MSS పరంపరలు రెండూ Dead Sea Scrolls లలో కనుగొనబడ్డాయి.

C. ప్రయోగిత బాహ్యరేఖ (ప్రధానంగా Harrison మరియు Young లను అనుసరించింది):

1. 1వ. అధ్యాయం – యిర్మీయా యొక్క పిలుపు మరియు సిద్ధపాటు.
2. 2-25 అధ్యాయాలు – యిర్మీయా యొక్క ప్రారంభ పరిచర్య కాలంలో యూదా యొక్క పాపము.
3. 26-29; 34-35 – ప్రవక్త యొక్క వ్యక్తిగత జీవితము
    a. సిద్కియా మరియు హనన్య యొక్క ప్రతిస్పంధనకు యెహోవా యొక్క సందేశము, 26-29.
    b. రేకాబీయులు, 34-35
    c. యెహోయాకీము – సిద్కియా పరిపాలనలోని మరియు గిదల్యా మరియు ఐగుప్తు చారిత్రాత్మక సంఘటనలు, 36-45
4. 30-33 అధ్యాయాలు – దేవుని ప్రజల పునరుద్ధరణను గురించిన వాగ్ధానము:
    a. భౌతికంగా
    b. ఆత్మీయంగా
5. 46-51 అధ్యాయాలు – పొరుగు జాతులకు విరోధంగా చెప్పబడిన ప్రవచనాలు (25:12-38 అధ్యాయాలు కూడా):
    a. ఐగుప్తు – 46 (యెషయా 19; యెహేజ్కేలు 29-32)
    b. ఫిలిష్తియా – 47 (ఆమోసు 1:6-8; యెషయా 14:29-32; యెహే. 25:15-17)
    c. మోయాబు – 48 (ఆమోసు 2:1-3; యెషయా 15-16; యెహే. 25:8-11)
    d. అమ్మోనీయులు – 49:1-6 (ఆమోసు 1:13-15; యెహే. 25:1-7)
    e. ఏదోము – 49:7-22 (ఆమోసు 1:11-12; యెషయా. 21:11-12; యెహే. 25:12-14; ఓబద్యా)
    f. సిరియా - 49:23-27 (ఆమోసు 1:3-5; యెషయా. 17:1-3)
    g. అరబీ - 49:28-33
    h. ఏలాము - 49:34-38
    i. బబులోను - 50-51 (యెషయా 13:1-14; హబ. 2:6-17)
6. 52వ. అధ్యాయం – యెరూషలేము పతనము (చూ. 2 రాజులు 24:18-25:30)

D. 1-25 అధ్యాయాలలో యిర్మీయా సందేశాలు "యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై" అనే వచనముతో ప్రారంభమవుచుండగా, 26-51 అధ్యాయాలు "యెహోవా వాక్కు యిర్మీయాకు ప్రత్యక్షమై" అనే వచనముతో ప్రారంభము కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

E. పరిపాలిస్తున్న రాజు ద్వారా యిర్మీయా యొక్క ప్రవచనాల జాబితా:

| E. J. Young: | R. K. Harrison: |
|---|---|

| | |
|---|---|
| 1. యోషీయా పరిలపాలనలో (క్రీ. పూ. 640 - )<br>1:1-19; 2:1-3:5; 3:6-6:30; 7:1-10:25; 11:1-13:27; 14:1-15:21; 16:1-17:27; 18:1-20:18 | 1:1-19; 2:1-3:5; 3:6-6:30; 7:1-10:25; 18:1-20:18 |
| 2. యెహోయాహాజు పరిపాలనలో (క్రీ. పూ. 609) | 31:15-27 |
| 3. యెహోయాహాజు పరిపాలనలో (క్రీ. పూ. 609)<br>25; 26; 27; 35; 36; 45; 46-49 | 11:1-13:14; 14:1-15:21; 16:1-17:27; 22; 23; 25; 26; 35; 36; 45; 46-48 |
| 4. యెహోయాకీము పరిపాలనలో (క్రీ. పూ. 598 – 596) | 31:15-27 |
| 5. సిద్కియా (క్రీ. పూ. 597)<br>21:1-22:30; 23; 24; 27-28; 29; 30-31; 32; 34; 37; 38; 39 | 21:1-22:30; 24:1-10; 27; 28; 29; 30-31; 32; 33; 34; 37; 38; 39; 49; 50:1-51:64 |
| 6. గిదల్యా పరిపాలనలో<br>40; 41; 42; 43-44:30; 50-52 | 40:1-42:22; 43:1-44:30 |
| 7. | చారిత్రాత్మక అనుబంధం<br>52:1-34 |

## VIII. ముఖ్య సారాంశము

A. యూదా పశ్చాత్తాపపడలేదు కనుక తీర్పు కాలము ఇప్పుడే ఆసన్నమైనది! యిర్మీయా మొదట పాపము, తీర్పు తరువాత పునరుద్ధరణలను గురించి ఉద్ఘాటించి చెపుతున్నాడు; 1:4-10.

B. దేవునితో వ్యక్తిగత జీవనశైలి విశ్వాస్యత లేకుండా అర్చనాక్రమాలు లేక ఆచారపరమైన మతపద్ధతులు కలిగి ఉండడం ఒక విపత్తు! (7వ. అధ్యాయం; యెషయా 29:13).

C. యూదా తన ఆచారసంస్కరణలు, విగ్రహారాధన, పాపము వలన దాన్ని విధానాన్ని పూర్తిగా పోగొట్టుకొంది! వివాహ ఒప్పంద సాదృశ్యము వలె ఉన్న దేవుని యొక్క ఒడంబడికను అది ఉల్లంఘించింది (చూ. 2:1-3:5).

D. దేవుని క్రొత్త నిబంధనకు వ్యక్తిగత పశ్చాత్తాపము మరియు విశ్వాసము పునాదులు (31:31-34) కుటుంబపరమైన విశ్వాసము కాదు (31:29; యెహె. 18).

E. క్రొత్త నిబంధన శాశ్వతమైనది (31:35-37) ఎందుకంటే ఇది మానవ కార్యాలమీద కాక దేవుని కృప మరియు శక్తి మీద ఆధారపడి ఉంది (యెహె. 36:26-27).

## IX. క్లుప్తముగా చెప్పతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు (NASB)

A. పదములు మరియు/లేక వచనములు

1. ప్రవక్త, 1:5 (NASB & NIV)
2. బాదము చెట్టు, 1:11 (NASB & NIV)
3. ఉత్తర దిక్కు, 1:13 (NASB & NIV)

4. నీ నడుము కట్టుకొని, 1:17 (NIV, "సిద్ధంగా ఉండుము!")
5. పరిత్యాగపత్రిక, 3:8 (NIV, "విడాకుల ధృవీకరణపత్రము")
6. “రాళ్లతోను మొద్దులతోను వ్యభిచారము చేసెను” 3:9 (NASB & NIV)
7. “మీ హృదయాల యొక్క మందోలు,” 4:4 (NIV, "మీ హృదయాల సున్నతి")
8. “గిలాదులో గుగ్గిలము,” 8:22 (NASB & NIV)
9. “గడ్డపు ప్రక్క లను కత్తిరించుకొను” 9:26 (NIV, "దూరపు స్థలాలలో")
10. “యెహోవా జీవముతోడు,” 12:16 (NASB & NIV)
11. మధ్యాహ్నకాలములో నాశనము చేయువాడు,” 15:8 (NIV, "మధ్యాహ్నకాలములో నేను నాశనము చేయుదును")
12. “ఆకాశ సమూహాలు”, 19:13 (NIV, "నక్షత్రసమూహాలు")
13. తుదమట్టకు నాశనము, 25:9 (NIV, "సర్వనాశనము")
14. “యెహోవా మందిరపు ఉపకరణములు,” 27:16 (NIV, "వస్తువులు...")
15. “యాకోబు సంతతివారికి ఆపద,” 30:7 (NIV, "యాకోబుకు ఆపదకాలము")
16. క్రొత్త నిబంధన, 31:31 (NASB & NIV)
17. “తాము రెండు భాగములుగా కోసి వాటిమధ్య నడిచిన దూడతో”, 34:18 ("వారు దూడను రెండుగా కోసి ఆ రెండు భాగాల మధ్య నడిచిరి")

B. వ్యక్తులు


1. యోషీయా, 1:2,3
2. యెహోయాకీము, 1:3
3. బయలు, 2:8
4. మనష్షే, 15:4
6. నెబుకద్నెజరు, 21:2,7
7. హనన్యా, 28:1
8. బరూకు, 32:35
9. మోలెకు, 32:35
9. రెకాబీయులు, 35:1 (NIV, “రెకాబీయ సంతానము”)
10. ఎబెద్మెలెకను, 38:7
11. గిల్యాదు, 39:14 & 40-41
12. ఫరోనెకో, 46:2 (NIV, “నెకో”)
13. కెమోషు, 48:7,13,46
14. బెన్హదదు, 49:27
15. బేలు, 50:2; 51:44
16. మెరోదకు, 50:2


## X. దేశపటముల ప్రదేశములు

1. అనాతోతు, 1:1
2. కిత్తీము
3. నోపు
4. షిలోహు, 7:12
5. హిన్నోము కుమారుల లోయ, 23:14
6. సొదొమ మరియు గొమొఱ్ఱా, 23:14
7. తూరు, 25:22
8. లాకీషు, 34:7
9. మిస్పా, 40:6
10. గిబియోను, 41:12
11. బేత్లెహేము, 41:17
12. కర్కెమీషు, 46:2
13. బేతేలు, 48:13
14. హాసోరు, 49:28
15. ఏలాము, 49:34

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. యిర్మీయా సంగ్రహించడం ఎందుకు కష్టము?
2. యిర్మీయా ఎంతకాలం బోధించాడు?
3. 1:11-16 లోని దర్శనాలను వివరించండి.
4. 2వ. అధ్యాయం ఎలా ఒక న్యాయస్థాన అంశముగా ఎందుకు ప్రదర్శించబడింది? (చూ. 4-8, 9, 29)
5. ఎందుకు అధ్యాయం ఒక పరిత్యాగ అంశముగా చెప్పబడింది?
6. 4:1-2 లో పశ్చాత్తాపమును తెలియజేయడానికి దేవుడు కోరుతున్న నాలుగు షరతులను పట్టిక చేయండి.
7. ఎలా 7 మరియు 26 అధ్యాయాలు ఒకదానికొకటి సంబంధింపబడి ఉన్నాయి?
8. 7వ. అధ్యాయంలో యిర్మీయా బలియర్పణలను ఖండించుచున్నాడా?
9. యిర్మీయా స్వస్థలములోని మనుష్యులు ఆయనను ఎందుకు చంపడానికి ప్రయత్నించారు? (11-12 అధ్యాయాలు)
10. ఎందుకు 12:14-17 మరియు 16:19-21 ఎంతో ప్రాముఖ్యమై ఉన్నాయి?
11. ఎలా 16:10-13 లో సామూహిక మరియు వ్యక్తిగత పాపములు ఒకదానికొకటి సంబంధించి ఉన్నాయి
12. 17:10వ. వచనము ఎలా గలతీ. 6:7 వచనానికి సంబంధించినది?
13. 18 మరియు 19 అధ్యాయాలలో యిర్మీయా కుమ్మరి సాదృశ్యాన్ని ఉపయోగించిన వివిధ విధానాలను వివరించండి.


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# విలాపవాక్యములకు పరిచయము

## I. గ్రంథము యొక్క పేరు

A. హెబ్రీలో ఈ గ్రంథానికి దీని మొదటి పదము "ఆహా ఎంత" [*'echah*] (చూ. 1:1, 2:1, 4:1) అనే పేరు పెట్టబడింది. ఇది అంత్యక్రియలలో ఉపయోగించే ఒక వాడుక పదము.

B. సప్త్యూజింటు (LXX) లో ఇది "రోదనలు" అనే పేరుపెట్టబడింది, ఇది గ్రీకు "గట్టిగా ఏడ్వడం" అనే మూలపదము నుండి వచ్చింది.

C. తల్మాడు దీనిని "విలాపవాక్యములు" అని పిలిచింది.

D. వల్గేటు దీనికి "ఇది ప్రవక్తైన యిర్మీయా యొక్క విలాపములను కలిగి ఉన్నది" అనే నామకరణను ఇచ్చింది.

## II. కననైజేషను

A. ఇది హెబ్రీ గురుశాస్త్రగ్రంథములో *Megilloth* (ఐదు వ్రాతచుట్టలు) అని పిలువబడే రచనల విభాగములోని ప్రత్యేక గ్రంథముల జాబితాలోనిది. దీనిలోని ప్రతి గ్రంథము వార్షిక విందు దినాలలో చదివేవారు:

1. పరమగీతాలు – పస్కాపండుగ
2. రూతు – పెంతుకోస్తు
3. ప్రసంగి – మందస పర్ణశాలలు
4. ఎస్తేరు – పూరీము
5. విలాపవాక్యాలు – యెరూషలేము పతనము మరియు సొలొమోను దేవాలయము యొక్క నాశనము

B. హెబ్రీ గురుశాస్త్ర గ్రంథము యొక్క రచన విభాగము కీర్తనలు, సామెతలు మరియు యోబు తరువాత మరియు రూతు, విలాపవాక్యాలు, ప్రసంగి మరియు ఎస్తేరులకు ముందు పరమ గీతాలును ఉంచింది. ఇంగ్లీషు బైబిలు LXX వరుస క్రమాన్ని అనుసరించింది.

C. విలాపవాక్యాలు Ab 9న (జూలై మధ్యలో) చదువుతారు, ఇది క్రీ. పూ. 586లో నెబుకద్నేజరు II యొక్క సైన్యము సొలొమోను దేవాలయమును నాశనము చేసిన స్మారక దినము. ఆ తరువాత యూదాతత్వము కూడా క్రీ. శ. 70 లో రోమా సైన్యాకాధికారి తీతు యెరూషలేము దేవాలయమును పతనము చేసిన దినమును స్మారక దినముగా పాటించారు.

## III. సాహిత్యప్రక్రియ

A. ఐదు అధ్యాయాలలోని ప్రతి ఒక్కటి ఒక ప్రత్యేక విలాపము/అంత్యక్రియల విషాతగీతికగా ఉంది. ఈ రకమైన పద్యాలు ప్రాచీన సమీప తూర్పు ప్రాంతాలలో సర్వసాధారణము, సుమేరకు తిరిగి వెళుతున్నాయి. ఇశ్రాయేలీయులైతే ప్రస్తుత పరిస్థితులను గురించి విలాపిస్తున్నారు కాని భౌష్యత్తు మీద నిరీక్షణ కలిగి ఉన్నారు.

B. మొదటి నాలుగు పద్యాలు బంధకావ్యాలుగా ఉన్నాయి. ప్రతి వరుస ఆ తదుపరి వచ్చే హెబ్రీ అక్షరముతో ప్రారంభమవుతుంది. ఇది పూర్తి విచారాన్ని వ్యక్తం చేయడానికి ఒక సాదృశ్య విధానమై ఉండచ్చు.

C. హెబ్రీ పద్యకావ్యము ఆలోచన సమాంతరత్వాన్ని ఆధారం చేసికొని ఉంటుంది, ప్రాసను కాదు.

1. పదములు కాదు, వరుస అనేది సాహిత్యానికి కీలకము.
2. సమాంతరత్వము సహజంగా రెండు లేక మూడు వరుసలు ఉంటాయి.
   a) పర్యాయపదముల సమాంతరత్వము – వరుసలు ఒకే భావాన్ని వివిధ పదములతో తెలియజేస్తాయి
      (1) కీర్త. 3:1; 8:40; 83:14; 103:3
      (2) సామె. 20:1
      (3) విలా. 1:2, 3
      (4) యెషయా 1:3
      (5) ఆమోసు 5:24
   b) విరుద్ధమైన సమాంతరత్వము – వ్యతిరేక పదాలను లేక విషయాలను సానుకూల మరియు వ్యతిరేక భావాలను ఉపయోగించి వరుసలు విరుద్ధ భావాలను వ్యక్తం చేస్తాయి.
      (1) కీర్త. 1:6; 90:6
      (2) సామె. 1:29; 10:1, 12; 15:1; 19:4
   c) సంయోగ సమాంతరత్వము – వరుసలు భావాన్ని అభివృద్ధి చేస్తాయి
      (1) కీర్త. 1:1-2; 19:7-9
      (2) విలా. 1:4

## IV. గ్రంథకర్తృత్వము

A. ఈ గ్రంథము తనకు తానే గ్రంథకర్త ఎవరో చెప్పడం లేదు. క్రీ. పూ. 586లో జరిగిన దాడి మరియు యెరూషలేము యొక్క పతనాన్ని కళ్ళారా చూసిన వ్యక్తి దీనిని వ్రాసి ఉంటాడన్నది స్పష్టంగా తెలుస్తున్నది.

B. Baba Bathra 15a మరియు యిర్మీయా 1:1 యొక్క Targums గ్రంథకర్తృత్వాన్ని యిర్మీయాకు ఆపాదిస్తున్నాయి.

C. ప్రాచీన భాషాంతరము (సప్త్యూజింటు) ఈ గ్రంథానికి "ఇశ్రాయేలీయులు చెరపట్టబడ్డారు, మరియు యెరూషలేము నిరర్థకమైంది, యిర్మీయా ఏడుస్తూ కూర్చొన్నాడు మరియు యెరూషలేమును గురించి విచారిస్తు దీనిని రచించాడు మరియు ఆయన అన్నాడు…" అని ముందుమాటగా వ్రాసింది. యిర్మీయా తరువాత ఈ గ్రంథము ఉంచబడింది.

D. వల్గేటు "ఇది ప్రవక్తైన యిర్మియా యొక్క విలాపములను కలిగి ఉంది" అని ముందుమాటగా చెప్పింది.

E. పెషిట (క్రీ. శ. 5వ. శతాబ్ద సిరియాక్ తర్జుమా) ఈ గ్రంథానికి "ప్రవక్తైన యిర్మీయా యొక్క విలాపముల గ్రంథము" అని నామకరణ చేసింది.

F. గ్రంథకర్తృత్వము యొక్క ఆధారాలు:

1. యిర్మీయా యొక్క గ్రంధకర్తృత్వము:

   a) 2 దిన. 35:25 ను బట్టి యిర్మీయా గ్రంధకర్తయై ఉండచ్చు అని భావము ఉంది. అయితే ఇది యోషీయా కొరకు విలాపమును సూచిస్తున్నది, యెరూషలేమును గురించి కాదు.
   b) యిర్మీయాలోని అనేక వాక్యభాగాలు తన కాలములోని పరిస్థితులను బట్టి విలాపించుతున్నట్లు తెలుసుతున్నాయి, 7:29; 8:21; 9:1, 10,20 (చూ. విలా. 3:48-51).
   c) పదావళిలో పోలికలు ఉన్నాయి.
   d) 3:1 లోని "నేను" బహుశా యిర్మీయాను సూచించవచ్చు.
   e) గ్రంధకర్త రూఢిగా యెరూషలేము పతనము యొక్క ప్రత్యక్ష సాక్షియై ఉంటాడు.

2. యిర్మీయా గ్రంధకర్త కాడు అని చెప్పడానికి:

   a) యిర్మీయా బబులోనుకు దేవుడు తీర్పుతీర్చుతాడు అని చెప్పాడు అయితే 3:59-66 చూడడానికి వేరుగా ఉంది.
   b) ప్రవచ సందేశాలు ఆపివేయబడుతాయని యిర్మీయా చెప్పి ఉండడు, 2:9c.
   c) ఐగుప్తునుండి సహాయము కొరకు యిర్మీయా మాట్లాడి ఉండడు, 4:17.
   d) జద్కియా మీద యిర్మీయా ఆధారపడి ఉండడు, 4:20
   e) ఈ బంధకావ్య పద్యాలు చాలా గొప్పగా నిర్మితమై ఉన్నాయి, ఇవి యిర్మీయా యధేచ్ఛ శైలికి చాలా భిన్నంగా ఉన్నాయి.
   f) 5 పద్యాలలో ప్రతి ఒక్కదాని నిర్మాణము కూడా చాలా తేడాగా ఉన్నాయి. కొన్నింటికి పొడవాటి లైనులు ఉన్నాయి, కొన్నిటికి పొట్టి లైనులు ఉన్నాయి. ఒకే అక్షరంతో ప్రారంభమైన వరుసల సంఖ్యలో కూడా తేడా ఉంది. ఒక పద్యానికి మరొక పద్యానికి సాదృశ్యాలలో తేడా ఉంది. ఇవన్ని కూడా ఒక గ్రంధకర్త కాదు అనేక మంది గ్రంధకర్తలున్నారనే దిశగా ఉన్నాయి.

## V./VI. కాలము/చరిత్ర వాతావరణము

A. క్రీ. పూ. 586లో బబులోను సైన్యానికి యెరూషలేము లోబడిపోవుట చరిత్రిక వాతావరణము.

B. చారిత్రిక వాతావరణము కొరకు 2 రాజులు 25:8-12 మరియు యిర్మీయా 52 చదవండి.

C. కొంతమంది ఈ గ్రంధాన్ని యెరూషలేము యొక్క పతనాన్ని ప్రతి ఏడాది స్మరించుకొంటున్న యూదాలో శేషించిన యూదులకు సంబంధించినది అని అంటున్నారు.

## VII.సాహిత్యభాగాలు

A. యెరూషలేము భార్య నుండి బానిసకు వలె మానవీకరించబడింది, 1వ. అధ్యాయం

B. ఆధిక్యత బాధ్యతను ఇస్తుంది, యెహోవా యొక్క నిబంధన ఉగ్రత, 2వ. అధ్యాయం.

C. విచారము వ్యక్తిగతంగా చెప్పబడింది, 3వ. అధ్యాయం.

D. ఆధిక్యము బాధ్యతను ఇస్తుంది, నిబంధన ప్రజల యొక్క పాపము, 4వ. అధ్యాయం

E. నిబంధన దేవుని యందు నమ్మిక మరియు నిరీక్షణ, 5వ. అధ్యాయం.

## VIII.ప్రధాన సత్యాలు

A. ఈ పద్యాలు దేవుని యొక్క ప్రజలు పొందుచున్న దుఃఖము మరియు పోగొట్టుకొన్న అనుభూతిని తెలియజేస్తున్నాయి:

1. యెరూషలేమును పోగొట్టుకొనుట
2. దేవాలయము యొక్క నాశనము
3. యెహోవా మోషే ధర్మశాస్త్రాన్ని రద్దుచేయుట. ఇవి చాలా బాధిస్తున్నాయి ఎందుకంటే దేవుడు ఈ క్రింది వాక్యాలలో వాగ్ధానము చేసి ఉన్నాడు:
   a) 2 సమూ. 7:10-16
   b) యెషయా 37:30-35

B. ఈ పద్యాలు ఈ క్రింది వాటిని నొక్కి చెపుతున్నాయి:

1. దేవుని యొక్క సార్వభౌమత్వము,
2. దేవుని యొక్క న్యాయయు,
3. దేవుని యొక్క తీర్పు,
4. పునరుద్ధణ యొక్క దేవుని వాగ్ధానము.

C. మోషే ధర్మశాస్త్రాన్ని ఉల్లంఘించుటచేత యూదా నాశనము చేయబడింది (ద్వితీ. 27:28). బబులోను ఒక్క ఓటమి యెహోవా యొక్క బలహీనత కాదు కాని ఇది తన ప్రజల పాపమును బట్టి జరిగింది. యెహోవా భౌష్యత్తు కాలంలో తన శక్తిని బట్టి విజయాన్ని చేకూర్చుతాడు (3:22-23, 25).

D. దేవుని వాగ్ధానాలు షరతులు కలిగినవి, షరుతులు లేనవి, రెండూను. నిబంధనాంశము సరైన విధంగా స్పదించుటను కోరుకొంటున్నది.

## IX.క్లుప్తముగా వివరించతగ్గ పదాలు/వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు

1. “దాని విటకాండ్రందరు” 1:2, 19 (NASB & NIV)
2. “కన్యకయైన యూదా కుమారి” 1:15 (NASB & NIV)
3. “తన పాదపీఠము” 2:1 (NASB & NIV)
4. “ప్రభువు శత్రువాయెను” 2:5 (NIV, "ప్రభువు శత్రవువు వలె ఉన్నాడు")
5. “వారు చప్పట్లు కొట్టెదరు...ముద్దు...వారి చేతులు ఊపెదరు” 2:15 (NIV, "చప్పట్లు...పరిహాసము...ఊపుట")
6. “నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము” 2:19; 3:41 (NASB & NIV)
7. “గర్భఫలములను స్త్రీలు భక్షించుట తగునా” 2:20; 4:10 (NASB & NIV)

B. వ్యక్తులు


1. నేను ఆయన...నరుడను" 3:1


## X.దేశపటముల ప్రదేశములు

1. యూదా, 1:3
2. సీయోను, 1:4
3. యెరూషలేము
4. ఊజు, 4:21

## XI.విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. విలాపవాక్యాల సాహిత్యనిర్మాణమును వివరించుము.
2. బైబిలులోని ఈ గ్రంథము ఎలా శ్రమలలో మరియు సందిగ్ధములో ఉన్న మనకు సహాయపడగలదు?
3. నిర్గమమునకు ఈ గ్రంథము ఏ కారణాన్ని ఆరోపిస్తున్నది? (1:5, 18)
4. 2:17 వచనాలు ఎలా ద్వితీ. 27-28కి సంబంధించినవి?
5. ఎందుకు 3:19-28 వచనాలు ప్రాముఖ్యమై ఉన్నాయి?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# యెహెజ్కేలు గ్రంధానికి పరిచయము

I. గ్రంధము యొక్క పేరు

A. ఈ గ్రంధానికి దీని ముఖ్య ప్రతినిధి, ప్రవక్తయైన యెహెజ్కేలు పేరు పెట్టబడింది.

B. ఈయన పేరుకు అర్ధము "దేవుడు బలపరచును," లేక "దేవుడు బలపరచును గాక."

II. కననైజేషను

A. ఈ గ్రంధము హెబ్రీ గురుశాస్త్రములోనికి స్వీకరించడానికి కొంత కష్టమైంది:

1. యెహెజ్కేలు యొక్క దేవాలయము మరియు దాని పద్ధతులు మోషే దేవాలయము మరియు పద్ధతలుకు భిన్నంగా ఉన్నాయి.
2. స్పష్టమైన కల్పిత భాష, ప్రత్యేకించి 1, 8 & 10 అధ్యాయాలు

B. షమ్మయి రబ్బీల పాఠశాల యొక్క Rabbi Hananiah ben Hezekiah యెహెజ్కేలు మోషేతో సమన్వయం చేయడానికి బహుశా 300 జాడీల నూనె ఉపయోగించాలి అని అంటున్నాడు (చూ. Shabb. 14b; Menahuth 45a; Hagigah 13a).

C. యూదా పరంపరలు మెస్సయ కంటె ముందుగా ఏలీయా వచ్చినప్పుడు యెహెజ్కేలు మరియు మోషే మధ్యనున్న సమస్యకు పరిష్కారం తీసికొని వస్తాడు అని చెపుతున్నాయి.

III. సాహిత్యప్రక్రియ

A. ఈ గ్రంధానికి అనేక సాహిత్యప్రక్రియలున్నాయి:

1. ప్రవచనాలు (37వ. అధ్యాయం)
2. అంత్యకాలము (1, 8-10, 38-39, 40-48)
3. పద్యకావ్యము
4. గద్యకావ్యము
5. నాటక ఉపమానాలు (4-7, 12 అధ్యాయాలు)
6. జాతిశాస్త్రీయత (16వ. అధ్యాయం)

B. ఎలా 40-48 అధ్యాయాలను విశ్లేషించుట

1. ప్రారంభ విశేషాలు
   a. 40-48 అధ్యాయాల యొక్క సాహిత్య అంశాలు 33-39 అధ్యాయాలలో నమోదుచేయబడినట్లు వాగ్దాన పునర్నిర్మాణాలుగా ఉన్నాయి.

b. ఈ భాగము నిర్గ. 25-27 లోని మందసగుడారము వలె అంత్యకాలపు దేవాలయము యొక్క వాస్తుశాస్త్ర విధానాలకు సంబంధించిన వివరాలు.

c. క్లుప్త సంగ్రహము:

1) 40-43 అధ్యాయాలు —దేవాలయము పునరుద్ధరింపబడెను

2) 44-46 అధ్యాయాలు —ఆచారసంస్కరణలు పునరుద్ధరింపబడెను

3) 47-48 అధ్యాయాలు —భూభాగాలు తిరిగి ఇవ్వబడెను

d. ఈ ప్రవచనము దేవుని ప్రజల యొక్క అంత్యకాల పూర్వస్థితీకరణమును చిత్రించడానికి దేవునికి మరియు అబ్రహాము మరియు ఆయన సంతానంకు మధ్య ఉన్న ప్రాచీన నిబంధనను ఉపయోగిస్తున్నది.

e. చారిత్రాత్మకంగా ఈ అధ్యాయాలు నిర్గమమునుండి తిరుగురాకడకు సంబంధించినవిగా ఉండాలి (43:2). అయినా, ఇది స్పష్టంగా కొన్ని విధాలుగా అంత్యకాలము సంబంధము ఎందుకంటే, ఇది నిర్గమ తరువాతి కాలానికి సరిగా సరిపోదు.

2. సాధ్యమగు మరికొన్ని విశ్లేషణలు:

a. ఉన్నది ఉన్నట్లు ఇది నెరవేర్చబడుతుందని ఎప్పుడూ చెప్పబడలేదు;

b. ఇది ఒక షరతుతోకూడిన ప్రవచనము, దీనికి యూదులు సరిగా ప్రతిస్పందించలేదు;

c. నిర్గమము నుండి తిరిగి వచ్చినప్పుడు జెరుబ్బాబెలు మరియు యెహోషువా పరిపాలనలో కొంతభాగము నెరవేర్చబడింది;

d. ఇది హేరోదు యొక్క దేవాలయములో నెరవేర్చబడింది;

e. ఎప్పుడు గాని ఇది సాదృశ్యముగా ఉంచడానికి ఉద్దేశింపబడింది (చూ. John Milton యొక్క Prophecy Interpreted [ప్రొఫెసీ ఇంటరెప్టెడ్];

f. ఇది అంత్యకాలములోని దేవాలయములో నెరవేర్చబడుతుంది.

3. ఈ పాఠ్యమును విశ్లేషించడానికి ఉన్న సమస్యలు:

a. 38వ. అధ్యాయానికి మరియు 39 లేక 40-48 అధ్యాయాలకు కాని ఒక ప్రత్యేక చారిత్రిక పరిస్థితి లేదు. పాఠ్యములో కాని లేక చరిత్రలో కాని చారిత్రాత్మక వాతావరణము చెప్పబడలేదు కనుక చాలా మంది విశ్లేషకులు దీనిని అంత్యకాల వాతావరణముగా విశ్లేషించారు;

b. క్రొత్త నిబంధన:

1) హెబ్రీ 9 మరియు 10 లోని అంత్యకాల బలియర్పణ విధానము మినహాయింపబడినట్లుంది;

2) యెహేజ్కేలు 40-48 చాలా జాతిపరమైనదిగా ఉండగా ఇది అన్యులను కలుపుకొన్నట్లుంది.

c. దేవుని యొక్క విమోచన పరికరాలుగా యూదులను యేసు దుర్మార్గపు గుత్తదారుల ఉపమానములో తృణీకరించినట్లు కనిపిస్తున్నది (చూ. మత్తయి 21:33-46; మార్కు 12:1-12; లూకా 20:9-19)

d. అంత్యకాల పరిస్థితులలో దేవుడు ఇశ్రాయేలు జనాంగమును ఉపయోగించుకొంటాడు అని నేను విశ్వసించినప్పటికి (చూ. రోమా 9-11), నేను సంఘము ఆత్మసంబంధమైన ఇశ్రాయేలీయులని నమ్ముతున్నాను (చూ. రోమా 2:28-29; గలతీ. 3:1సగం; 6:16; ఎఫెసీ. 2-3).

C. యెహేజ్కేలు చాలావరకు తన సందేశాలను వ్రాతరూపంలో ఉంచాడు. యెషయా మరియు యిర్మియాల వలె అవి నోటిమాటలతో ఇవ్వబడలేదు. ఇది చాలా నిర్మాణత్మకమై ఉంది.

## IV. గ్రంధకర్తృత్వము

A. ఈ గ్రంధము యొక్క గ్రంధకర్తృత్వము మీద ఎలాంటి సందేహము లేదు. ఒక 1:2-3 తప్ప, మొత్తము గ్రంధమంతా ఉత్తమ పురుషము, ఏకవచనములో (స్వీయచరితము) వ్రాయబడింది.

B. యూదా పరంపరలు, Baba Bathra 15a, ''మహా సమాజమందిరము యొక్క పరివారము యెహెజ్కేలు మరియు పండ్రెండు'' వ్రాశారని చెపుతున్నది. ఇంతకుపూర్వము మనము చూసినట్లు ''వ్రాసెను'' అనే దానికి అర్థము కూర్పుచేయడం లేక సేకరించండం.

C. Josephus యొక్క The Antiquities of the Jews(ది యాంటిక్విటీస్ ఆఫ్ ది జూస్), 10:5:1, యెహెజ్కేలు రెండు గ్రంధాలను వ్రాశాడని చెపుతున్నది. ఇది బహుశా అనేకమంది హెబ్రీ ప్రవక్తల లక్షణనిర్మాణాన్ని సూచించవచ్చు ఎందుకంటే వారి గ్రంధాలను సులువుగా రెండు సగములు చేయవచ్చు. మొదటి భాగం తన సొంతకాలములోని చారిత్రిక పరిస్థితి. రెండువ భాగం భౌష్యత్తుకు సంబంధించిన వాతావరణం (చూ. యెషయా 1-39 & 40-66; దాని. 1-6 & 7-12; జెకర్యా 1-8 & 9-14 మరియు యెహె. 1-32 & 33-48).

D. మనకు ప్రవక్త యెహెజ్కేలును గురించి తెలిసినదంతా తన గ్రంధము నుండే తెలిసింది. పా.ని. ఆయన ఎక్కడా ప్రస్తావించబడలేదు:
1. ఆయన సాదోకు వంశములోని యాజకుడు, 1:3,
2. ఆయనకు వివాహమైంది కాని సంతానము లేదు, 24:16-18,
3. ఆయన తన ఇరువది ఐదు వయస్సులో నెబుకద్నెజరు II చేత యెహోయాకీము రాజుతో పాటు క్రీ. పూ. 597లో బందీగా చెరపట్టబడ్డాడు, 1:1; 1 రాజులు 24:14-16,
4. బబులోనుకు దగ్గరలో ఉన్న మానవ త్రవ్వకమైన వ్యవసాయ కాలువ, సెబారు, 1:1,3, Tel-Abib అని పిలువబడింది, 3:15,
5. ఈయన కనీసం ఇరువది రెండు సార్లు ఉపదేశించి ఉంటాడు, 1:1-2; 29:17,
6. ఈయన చాలా దృఢమైన వాడు కానీ దయాళుడైన ప్రవక్త, 9:8; 11:13.

## V. కాలము

A. ఈయన దాదాపు క్రీ. పూ. 623 ప్రాంతంలో యెరూషలేములో జన్మించాడు.

B. ఏడవ శతాబ్ద ప్రవక్తలలో యెషయా ఒకడు: యిర్మీయా, దానియేలు, నహూము, హబక్కూక మరియు జఫన్యా.

C. నెబోపోలాజరు మరియు అభిషక్తుడైన రాజు నెబుకద్నెజరు II పరిపాలనలో క్రొత్త బబులోను బలం పుంజుకొంటున్న కాలంలో దేవుడు ఈ ప్రవక్తల ద్వారా వివిధ ప్రాంతాలలో మాట్లాడాడు:
1. క్రీ. పూ. 605లో నెబుకద్నెజరు చేత దానియేలు చెరపట్టబడ్డాడు. ఈయన బబలోను లోని అంతఃపురానికి కొనిపోబడ్డాడు, దాని. 1:1.
2. క్రీ. పూ. 597లో నెబుకద్నెజరు చేత యెహెజ్కేలు మరియు ఆయనతోపాటు 10,000 మంది శిల్పకారులు మరియు యెహోయాకీము రాజు చెరకొనిపోబడ్డారు, 2 రాజులు 24:14-16.
3. యిర్మీయా యెరూషలేములోనే గెదల్యా మరణించు వరకు ఉండిపోయాడు.

D. యెహెజ్కేలు తన ప్రవచనాలకు తారీఖులను తెలియజేశాడు. ఈ తారీఖులు ఈ గ్రంథము కాలక్రమానుసారంగా లేదని తెలియజేస్తున్నాయి:

| | | దినము | మాసము | యెహోయాకీము చెరపట్టబడిన సంవత్సరం |
|---|---|---|---|---|
| 1, | ఒక దర్శనము, 1:1 | 5 | 4 | 13 |
| 2. | ఒక దర్శనము, 1:2 | 5 | 4 | 5 |
| 3. | ఒక దర్శనము, 8:1 | 5 | 6 | 6 |
| 4. | పెద్దల ప్రశ్నలు, 20:1 | 10 | 5 | 7 |
| 5. | యెరూషలేము మీద దాడి ప్రారంభం, 24:1 | 10 | 10 | 9 |
| 6. | తూరుకు విరోధంగా దైవోక్తి, 26:1 | 1 | ? | 11 |
| 7. | ఐగుప్తుకు విరోధంగా దైవోక్తి, 29:1 | 12 | 10 | 10 |
| 8. | ఐగుప్తుకు విరోధంగా దైవోక్తి, 29:17 | 1 | 1 | 27 |
| 9. | ఐగుప్తుకు విరోధంగా దైవోక్తి, 30:20 | 7 | 1 | 11 |
| 10. | ఐగుప్తుకు విరోధంగా దైవోక్తి, 31:1 | 1 | 3 | 11 |
| 11. | ఐగుప్తుకు విరోధంగా దైవోక్తి, 32:1 | 1 | 12 | 12 |
| 12. | ఐగుప్తుకు విరోధంగా దైవోక్తి, 32:17 | 15 | (12) | 12 |
| 13. | యెరూషలేము పడగొట్టబడుట, 33:21 | 5 | 10 | 12 |
| 14. | క్రొత్త యెరూషలేమును గురించిన దర్శనము, 40:1 | 10 | 1 | 25 |

E. కాబట్టి యెహెజ్కేలు యొక్క పరచర్య దాదాపు 592లో ప్రారంభమై, కనీసం క్రీ. పూ. 570, వీలైతే మరికొంత కాలం కొనసాగింది.

## VI. చారిత్రిక వాతావరణము

## VII. సాహిత్య భాగాలు

A. యెహెజ్కేలు యొక్క ప్రవచనాలు రెండు వేర్వేరు విప్లవాత్మక సందేశాలుగు విభజింపవచ్చు.

1. క్రీ. పూ. యెరూషలేము పడగొట్టక మునుపు దేవుని తీర్పు రాబోతున్నందున పశ్చాత్తాపము కొరకు పిలుపు వలె చిత్రింపబడినవి. (1-32)
2. యెరూషలేము పడగొట్టబడిన తరువాత తన సందేశాలు నిరీక్షణ, పునురుద్ధరణ, క్షమాపణల వైపు తిరిగినవి. (33-48)

B. క్లుప్త బాహ్యరేఖ

1. పరిచర్య కొరకు తన పిలుపు, 1-3
2. నిబంధన ప్రజల యొక్క పాపపు స్వభావము మరియు యెరూషలేము యొక్క పతనము, 4-24
3. పొరుగు దేశాల మీద దేవుని యొక్క తీర్పు, 25-32
4. తన ప్రజలు, పట్టణము మరియు దేవాలయముల పునర్నిర్మాణము కొరకు దేవుని యొక్క వాగ్ధానం, 33-37.
5. ఉత్తరదిక్కు నుండి దండయాత్ర, 38-39.

6. పునర్నిర్మింపబడిన దేవాలయము యొక్క దర్శనము, 40:48.

## VIII. ప్రధాన సత్యాలు

A. యెహోవా యొక్క బలహీనతను బట్టి కాదు, యూదులు వారి సొంత పాపమును బట్టి బాధపడుతున్నారు.

B. నిబంధన విశ్వాసమునకు సామూహిత మరియు వ్యక్తిగత కోణాలు రెండూ ఉన్నాయి. 18 & 33 అధ్యాయాల వలె యిర్మీయా 31:31-34లో ప్రస్తావించబడిన క్రొత్త నిబంధన ప్రధానంగా వ్యక్తిగతము. ఇది దేవుని యొక్క కార్యము చేత బరోసా ఇవ్వబడింది కూడా (చూ. 36-37 అధ్యాయాలు). ఇది క్రొత్త నిబంధనలో ఉన్నట్లు దేవుని సారభౌమత్వము మరియు మానవుని యొక్క నిబంధన బాధ్యతల మధ్య సమతౌల్యత వంటిదే.

C. అబ్రహాము మరియు దావీదు సంతానాలకు దేవుడు విశ్వసనీయుడు. నిబంధన పునర్నిర్మింపబడుతుంది, 37, 40-48 అధ్యాయాలు. నిర్గమము ఒక ప్రేమ కార్యము!

D. యూదుల సమస్య ముగింపబడలేదు, 38-39 అధ్యాయాలు (చూ. దాని. 7-12). దేవుని ప్రజలు మరియు పతనమైన, ఆత్మసంబంధిత, శోధింపబడిన మానవాళికి మధ్య కొనసాగుతున్న పోరాటము ఉంది.

## IX. క్లుప్తముగా చెప్పతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు

1. తులములు, 4:10
2. రక్తవర్ణపు రాయి, 10:9 (NIV, "చంద్రకాంతమణి")
3. "గోడకు కన్నముపేసి నీ సామగ్రిని తీసికొని దాని ద్వారా బయలుదేరుము," 12:5
4. మంత్ర కట్టులు, 13:18 (NIV, "మంత్రతాయతలు")
5. "నూతన హృదయమును నూతన బుద్ధియు తెచ్చుకొనుడి" 18:31 (NIV, "నూతన హృదయము నూతన ఆత్మ తెచ్చుకొనుడి")
6. "అగ్ని గుండము దాటించి," 20:26 మరియు 31
7. *Bamah*, 20:29
8. చేతి కఱ్ఱక్రింద మిమ్మును దాటించి," 20:37
9. ఇంటి విగ్రహాలు, 21:21 (NIV "విగ్రహాలు")
10. "నీ చెవులను నీ ముక్కును వారు తెగగోయుదురు," 23:25
11. దేవుని తోటయగు ఏదోనులో నీవుంటివి," 28:13
12. బెత్తెడు,
13. నిరంతరము, 46:15 (NIV, "అనుదినము ఉదయమునసే నిత్యదహన బలి")

B. వ్యక్తులు

1. "నాలుగు జీవులు," 1:5 (NIV, "నాలుగు ప్రాణులు")


2. మనుష్యకుమారుడు, 2:1
3. తమ్మూజు, 8:14
4. కెరూబు, 10:6
5. దానియేలు, 14:14, 20
6. ఒహొలా మరియు ఒహొలీబా, 23:4
7. సాదోకు సంతతి, 40:46


## X. దేశపటముల ప్రదేశాలు

1. కెబారు నది, 1:1 (NIV, "కెబారు నది")
2. కల్దీయుల దేశము, 1:3 (NIV, "బబులోనీయుల దేశము")
3. తూరు, 26:2
4. యవాను, 27:13 (NIV, "గ్రీసు")
5. తుమాలు, 27:13
6. మెషెకు, 27:13
7. నోయను, 30:14

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. 1వ. అధ్యాయంలో యెహెజ్కేలు ఏమి చూశాడు? ఇది ఎందుకు బబులోనులో అసాధారణము?
2. 2వ. అధ్యాయం యొక్క వ్రాతచుట్ట దేనిని తెలియజేస్తున్నది?
3. 4 & 5 అధ్యాయాలు యొక్క సాదృశ్య కార్యాలు దేనిని తెలియజేస్తున్నాయి?
4. ఎందుకు 8వ. అధ్యాయం భయానకముగా ఉంది? ఇది నిజమా లేక సాదృశ్యమా?
5. 1 & 11 అధ్యాయాలు ఎందుకు ఒకదానికి మరొకటి సంబంధమ కలిగి ఉన్నాయి?
6. ఎందుకు 18వ. అధ్యాయం పా.ని.లో చాలా అసహజంగా ఉంది?
7. ఎలా సాతాను తూరు రాజుకు సంబంధము కలిగి ఉంది (28)? ఎందుకు 28వ. అధ్యాయం సాతాను యొక్క వర్ణనగా ఉంది?
8. ఎలా 36-39 అధ్యాయాలు యెహెజ్కేలు కాలానికి సంబంధించి ఉన్నాయి?
9. ఎలా 18:30-32 వచనాలు 36:26-27కు సంబంధించినవిగా ఉన్నాయి?
10. యెహెజ్కేలు యొక్క దేవాలయము ఒక సాదృశ్యమా లేక వాస్తవము?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# దానియేలు గ్రంధమునకు పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

A. దీనికి దీని ముఖ్య ప్రతినిధి మరియు ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. ఈయన పేరుకు అర్ధము “దేవుడు నా న్యాయాధిపతి.”

## II. కననైజేషను

A. హెబ్రీ గురుశాస్త్ర గ్రంధము, “రచనలు” లలో దానియేలు గ్రంధము మూడు మరియు చివరి విభజనలో భాగము.

B. ఎందుకు ఇలా ఉంచబడింది అంటే:

1. యూదుల చేత ఈయన ప్రవక్తగా కాక, ఒక రాజనీతిజ్ఞుడుగా పరిగణించబడ్డాడు.
2. ఇది అటుపిమ్మటి కాలము యొక్క రచన (కూర్పు) గా ప్రతిబింబించినది.
3. ఇందులో అరామికు భాగాలు (2:4b-7:28), ఎజ్రాలో వలె ఉన్నాయి.

## III. సాహిత్య ప్రక్రియ

A. అనేక హెబ్రీ ప్రవక్తల వలె ఇది ఒక మిశ్రమ సాహిత్య రకము:

1. 1-6 అధ్యాయాలు ప్రధమపురుషములో వ్రాయబడిన చారిత్రిక వృత్తాంతాలు. అవి దానియేలు యొక్క జీవితము మరియు కాలాన్ని ప్రతిబింబిస్తున్నాయి.
2. 7-12 అధ్యాయాలు భౌష్యత్తు సంఘటనలు, ఇవి తరచుగా ప్రధమపురుషములో అంత్యకాల ఊహాభావాలలో చెప్పబడ్డాయి (చూ. 7:1,9; 8:1; 9:2).

B. చారిత్రాత్మము యొక్క ఈ ప్రత్యేక విధానం తరువాత భౌష్యత్తు విధానం ఈ క్రింది వాటిలో కూడా కనుగొనగలం:

1. యెషయా, 1-39 మరియు 40:66
2. యెహేజ్కేలు 1-32; 33-48
3. జెకర్యా 1-8 & 9-14.

C. అంత్యకాల సాహత్యము యూదాతత్వ ప్రక్రియకు ప్రత్యేకమై ఉంది. ఇది గొప్ప ఒత్తిడి కాలలలో విశ్వసనీయుడైన దేవుని ఆధీనంలో కాలము మరియు భౌష్యత్తు విమోచన మరియు ఆశీర్వాదాలు ఉన్నాయని ఉపయోగింపబడింది.

D. ఇది ఉన్నతమైన సాదృశ్యసంబంధ భాష యొక్క ఉపయోగము ద్వారా చిత్రించబడింది:

1. రంగులు,
2. జంతువులు,

3. సంఖ్యలు,
4. దర్శనాలు/స్వప్నాలు,
5. దూతల సమూహాల మధ్యవర్తిత్వము
6. రహస్య సంకేత పదాలు,
7. చురుకైన ద్వంద్వవాదము-మంచి చెడుల మధ్యన

## IV. గ్రంధకర్తృత్వము

A. గ్రంధము దీని గ్రంధకర్త ఎవరో చెప్పలేదు. 1-6 అధ్యాయాలు ప్రధమపురుషములో వ్రాయబడగా 7-12 ఉత్తమపురుషములో వ్రాయబడింది, 7:1,9; 8:1; 9:1.

B. యూదాపరంపరలు, Baba Bathra 15a "మహా సమాజమందిర సభ్యులు దానియేలు గ్రంధమును వ్రాశారు" అని చెపుతున్నది. దీని అర్థము వారు ఈ గ్రంధాన్ని సంకలనం చేశారు లేక ఎత్తి వ్రాశారు అని. దీనికి అధునిక హెబ్రీ లక్షణాలు ఉండడానికి కారణం ఇదే కావచ్చు.

C. ముందరి తారీఖు లేక ఆలస్య తారీఖుగాని బలపరచడానికి క్రింద ఆధారాలు ఇవ్వబడ్డాయి:

1. ముందు తారీఖు (క్రీ. పూ. 7-6వ. శతాబ్ధము):
   a. ఈ గ్రంధము దానియేలు యొక్క దర్శనముగా ఆరోపించబడింది, 7:2, 4, 6ff, 28; 8:1, 15; 9:1-2; 10:2ff; 12:4-8.
   b. యేసు ఈ గ్రంధాన్ని దానియేలు యొక్క గ్రంధకర్తృత్వానికి సూచించాడు, మత్తయి 24:15.
   c. పారసీక మరియు గ్రీకు పదాలు ఉండడం ఆలస్య తారీఖులను చూపించడం లేదు ఎందుకంటే దానియేలు కాలములో ఈ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు ఉండేవి.
   d. మరణాంతర జీవితము యొక్క సిద్దాంతము యోబు మరియు కొన్ని కీర్తనలలో చూడచ్చు. జెకర్యాలో అభివృద్ధి చెందిన దూతల సిద్ధాంతాన్ని చూడగలం.
   e. బబులోనీయుల మరియు పారసీకుల యొక్క రాజ ఆస్థానాలను గురించిన మన ప్రస్తుత వాస్తుశాస్త్ర అవగాహన దానియేలుకు సరిగ్గా సరిపోతుంది.
2. ఈ మధ్యకాలము (క్రీ. పూ. 2వ. శతాబ్ధము)
   a. హెబ్రీ గురుశాస్త్ర గ్రంధములో దీని స్థానము.
   b. పారసీక మరియు గ్రీకు పదాలు ఉండడం
   c. మరణాంతర జీవితం మరియు దూతల యొక్క సిద్ధాంతాలు పెంపొందింపబడడం
   d. పాలస్తీనాను ఆధీనంలో ఉంచుకోడానికి సెలూసిడ్ మరియు టోలోమీసుల పోరాటానికి సంబంధించిన ప్రవచనాల ముఖ్యంగా 11వ. అధ్యాయం యొక్క ప్రవచనముల ప్రత్యేకత.
   e. దానియేలు మరియు మెకాబీను కాలములోని ఇతర అంత్యకాల గ్రంధాల మధ్య ఉన్న పోలికలు
   f. ఈ గ్రంధములో ఊహించతగ్గ అనేక "పొరపాట్లు":
      (1) "కల్దీయులు" అనే పదము యొక్క ప్రయోగము.
      (2) దానియేలు ఒక కల్దీయుడు వలె (మేధావి)
      (3) బెల్షాజరు "బబులోను రాజు" అని పిలువబడుట.

(4) నెబుకద్నేజరు బెల్షాజరు యొక్క తండ్రి వలె పిలువబడుట.

(5) "మాదీయుడగు దర్యావేషు" అని ప్రస్తావించబడుట.

(6) పారసీక కార్యనిర్వాహన పదము "*satrap*" ను ఉపయోగించుట.

D. దానియేలు యొక్క గ్రంథము యొక్క ఏకత్వాన్ని ఈ క్రింది వాటిలో చూడగలము:

1. 2, 7 & 8 అధ్యాయాల మధ్య సంబంధము.

| 2వ. అధ్యాయం | 7వ. అధ్యాయం | 8వ. అధ్యాయం |
|---|---|---|
| బంగారు (బబులోను) | సింహము | |
| వెండి | ఎలుకబంటు | పొట్టేలు (పర్షియా) |
| ఇత్తడి | చిరుత | మేక (గ్రీసు) |

2. అరామియ భాగము 2:4b-7:28 వరకు సాగతున్నది.

E. బైబిలు క్రింది సామ్రాజ్యాలను ఇలా గుర్తించుచున్నది:

1. 2వ. అధ్యాయంలోని బంగారు బబులోను వలె, 2:38.
2. 8వ. అధ్యాయంలోని పొట్టేలు పర్షియా వలె, 8:20.
3. 8వ. అధ్యాయంలోని మేక గ్రీసు వలె, 8:21.
4. కాబట్టి, నాల్గవ రాజ్యము నిస్సందేహంగా రోము కాగలదు. మెస్సయ రాబోతున్నది ఈ రాజ్యము నుండే (2:34-35,44; 8:35.)

F. దానియేలును గురించి మనకేమి తెలుసు:

1. క్రీ. పూ. 605లో చెరపట్టబడి కొనిపోబడడం, 1:1.
2. యెరూషలేములోని ఒక ముఖ్యమైన సంపన్న కుటుంబము నుండి వచ్చాడు, 1:3.
3. తత్వజ్ఞానము కలవాడు, 1:4.
4. కలలకు అర్థము మరియు మర్మములను తెలియజేయగల ప్రత్యేకమైన జ్ఞానముగలవాడు, 5:12, 14.
5. ఈ ఇద్దరికి నమ్మకమైన దాసుడు:
   a. దేవునికి, 6:5.
   b. రాజుకు, 6:4.

G. పా.ని. యొక్క దానియేలు గ్రంథములోని దానియేలు యెహె. 14:14, 20 మరియు 28:3 లోని దానియేలు ఒకటి కాదు. హెబ్రీలో పేర్లు పిలువబడడంలో తేడా ఉంది.

## V. కాలము

A. దానియేలు క్రీ. పూ. 605లో నెబుకద్నేజరు II చేత చెరపట్టపడి కొనిపోబడ్డాడు (చూ. 1:1).

B. దానియేలు బబులోను మరియు పారసీక రాజులకు కలలకు అర్థము చెప్పువాడిగా మరియు సలహాదారుడుగా “చక్రవర్తి” కోరేషు II కాలము వరకు ఉండినాడు (చూ. 1:21; 6:28; 10:1).

C. ముందుగా చెప్పే ప్రవచనాలను తృణీకరించే కొంతమంది పండితులు 11వ. అధ్యాయంలోని దానియేలు యొక్క చారిత్రాత్మక వివరాల ఖచ్చితత్వానికి ఇబ్బందిపడ్డారు. వారు ఈ గ్రంథము యొక్క కాలాన్ని దీని చివరి ప్రత్యేక ప్రవచనమునకు కొంత మునుపుగా చెప్పుతున్నారు, ఇది దాదాపు అంతియోకసు VI ఎపిఫేనసు కాలము (క్రీ. పూ. 175-164).

D. ఈ గ్రంథములో ఉత్తమపురుష ఏకవచన సర్వనామము తరచూ ఉపయోగింపబడంది కనుక (చూ. 7:1,9; 8:1; 9:1), ఈ గ్రంథానికి పేరుగా ఉన్న దానియేలు దీని గ్రంథకర్త అని ఇది తెలియజేస్తున్నది, ఈ గ్రంథము ఆయన జీవితకాలంలో వ్రాయబడి ఉండచ్చు.

## VI. సాహిత్యభాగాలు

A. క్లుప్త బాహ్యరేఖ

1. దానియేలు యొక్క జీవితం, 1-6.
2. దానియేలు యొక్క దర్శనాలు, 7-12.

B. అంశమును బట్టి బాహ్యరేఖ

1. నెబుకద్నేజరు యొక్క అస్థానంలో దానియేలు, 1వ. అధ్యాయం.
2. నెబుకద్నేజరు యొక్క స్వప్నము మరియు అర్థాలు, 2వ. అధ్యాయం.
3. నెబుకద్నేజరు యొక్క బంగారు ప్రతిమ మరియు దానియేలు యొక్క ముగ్గురు స్నేహితులు, 3వ. అధ్యాయం.
4. నెబుకద్నేజరు యొక్క రెండవ స్వప్నము మరియు దీని అర్థము, 4వ. అధ్యాయం.
5. బెల్షజరు యొక్క విందు మరియు బబులోను పట్టణము యొక్క పతనము, 5వ. అధ్యాయం.
6. మాదీయుడగు దర్యావేషు మరియు సింహపుబోనులో దానియేలు, 6వ. అధ్యాయం.
7. నాలుగు మృగాల దర్శనము, 7వ. అధ్యాయం.
8. 7వ. అధ్యాయంలోని దర్శనము వివరించబడుట మరియు విస్తరించబడుట, 8వ. అధ్యాయం.
9. యెరూషలేము పునరుద్ధరణ కొరకు దానియేలు యొక్క జాగురత, అయితే భౌష్యత్తులో యూదుల సమస్యలు చూపబడ్డాయి, 9వ. అధ్యాయం.
10. 11-12 అధ్యాయాల సందేశాలకు పరిచయము, 10వ. అధ్యాయం
11. పాలస్తీన మీద Seleucids మరియు Ptolomiesల మధ్య భౌష్యత్తు పోరాటము, 11-12 అధ్యాయాలు.

## VII. ప్రధాన సత్యాలు

A. దేవుడు కాలాన్ని తన ఆధీనంలో ఉంచుకొన్నాడు/ఉంచుకొంటాడు; ఆయన యందు నమ్మిక ఉంచి, కష్టకాలలో విశ్వాసముగా ఉండుడి.

B. దేవుని ప్రజల (యూదులు) యొక్క శ్రమలు పూర్తికాబడలేదు/కాబడుట లేదు.

C. తన మెస్సయ ద్వారా దేవుడు నిత్యరాజ్యాన్ని స్థిరపరచబోతున్నాడు.

D. నీతిమంతులు మరియు దుష్టుల ఇద్దరి పునరుత్థానము ఉంటుంది.

## VIII. క్లుప్తముగా చెప్పతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనములు

1. "కల్దీయుల భాష" (శరాకార లిపి), 1:4 (NIV, బబులోనీయుల యొక్క భాష మరియు సాహిత్యము")
2. "నాల్గవ వాని రూపము దూతల యొక్క రూపమును బోలినది," 3:25 (NASB & NIV)
3. *Mene, Mene, Tekel Upharsin,* 5:25 (NIV, *"...parsin")*
4. "ఆకాశము యొక్క నాలుగు గాలులు," 7:2 (NASB & NIV)
5. "నాలుగు మిక్కిలి గొప్ప జంతువులు మహా సముద్రములోనుండి పై కెక్కెను," 7:3 (NASB & NIV)
6. "గ్రంధములు తెరవబడెను," 7:10 (NASB & NIV)
7. "ఒక కాలము కాలములు అర్థకాలము," 7:25 (NASB & NIV)
8. డెబ్బదివారములు, 9:24 (NIV, "డెబ్బది ఏడులు")
9. "రాజు యొక్క ప్రజలు," 9:26 (NIV, "పరిపాలకుని యొక్క ప్రజలు")
10. "హేయమైన భాగము," 9:27 (NIV, "దేవాలయము యొక్క భాగము ఆయన హేయతను పరిష్కరించబోతాడు")
11. "నాశనము యొక్క హేయత," 11:31 (NIV, "నాశనమునకు నడిపించు హేయము")

B. వ్యక్తులు


1. యెహోయాకీము, 1:1
2. కల్దీయులు, 2:2 (NIV, జోతిష్కులు")
3. బెల్తెషాజరు, 2:26
4. జాగరూకుడు, 4:13 (NIV, "సందేశకుడు")
5. బెల్షస్సరు, 5:1
6. మాదీయుడైన దర్యావేషు, 5:31-6:1
7. ఒక చిన్న కొమ్ము, 7:8
8. మహా వృద్ధుడు, 7:9
9. మనుష్యకుమారుడు, 7:13
10. చిన్న కొమ్ము, 8:9
11. గాబ్రియేలు, 8:16
12. మిఖాయేలు, 10:13
13. "దక్షణదేశపు రాకుమారుడు," 11:5 (NIV, "దక్షణదేశపు రాజు")
14. "ఉత్తర దేశపు రాజు," 11:6 (NIV, ఉత్తర దేశపు రాజు)

## IX. దేశపటములోని ప్రదేశములు

1. షీనారు, 1:2 (NIV, "బబులోను")
2. మాదీయ, 8:20
3. షూషు, 8:2
4. ఏలాము, 8:2
5. గ్రీసు, 8:21

## X. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. కల్దీయులు అనే పదము ఉపయోగించే మూడు విధానాలు ఏవి?
2. ఎలా 2, 7 & 8 అధ్యాయాల దర్శనాలు సంబంధించి ఉన్నాయి?
3. 7:10 మరియు 12:1 లో చెప్పబడిన గ్రంధాలు ఏవి?
4. ఎందుకు 9:24-27 వచనాలు విశ్లేషించడానికి కష్టముగా ఉన్నాయి?
5. 11వ. అధ్యాయం ఏ రెండు జాతులను గురించినదిగా ఉంది?
6. దానియేలులో రెండు చిన్న కొమ్ములు ఉన్నాయి (7:8 మరియు 8:9), అవి ఎవరిని సూచిస్తున్నాయి?
7. గ్రంధములో మరణించిన వారి సహజ పునరుత్థానమును గురించి ఎక్కడ చెప్పబడింది?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు

# హోషేయ గ్రంథమునకు పరిచయము

## I. గ్రంథము యొక్క పేరు

A. దీనికి ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. ఆయన పేరుకు "రక్షణ" అని అర్థము. వాస్తవానికి ఇది యెహోషువా యొక్క పేరు, సంఖ్యా. 13:16. ఇది హోషేయా వంటి పేరే (2 రాజులు 17:1).

C. ఈ వ్యక్తి:

1. బెయేరి కుమారుడు (1:1),
2. ఇశ్రాయేలు పౌరుడు (7:5) అయితే ఏ పట్టణము తెలియదు,
3. ఆమోసు సాంఘిక న్యాయము యొక్క అవశ్యకత కొరకు మాట్లాడగా, హోషేయా నిబంధన భక్తిశ్రద్ధల యొక్క ఆవశ్యకత కొరకు మాట్లాడాడు.
4. ఆయన ఈ క్రింది పేర్లతో పిలువబడ్డాడు:
   a) "ఇశ్రాయేలీయుల యిర్మీయా"
   b) "పా.ని. లోని అపోస్తులుడైన యోహాను"
   c) "ఇశ్రాయేలీయుల యొక్క మొదటి సువార్త పరిచారకుడు"

## II. కననైజేషను

A. ఈ గ్రంథము "అటుపిమ్మటి ప్రవక్తలు" లోని ఒక భాగమై ఉంది (ప్రసంగి 49:10)

B. చిన్న ప్రవక్తల సమూహంలోని పండ్రెండులో ఇది మొదటిది (Baba Bathra 14b)

1. యెషయా లాగా, యిర్మీయా మరియు యెహేజ్కేలు ఒక వ్రాతచుట్టలో సరిపోతాయి.
2. పండ్రెండు తెగలు లేక సంస్థ యొక్క సాదృశ్యా సంఖ్యలకు ప్రతినిధ్యాన్ని వహిస్తున్నది.
3. గ్రంథము యొక్క కాలక్రమము యొక్క పరంపరల కోణాన్ని ప్రతిబింబిస్తున్నది.

C. "పండ్రెండు" లేక చిన్న ప్రవక్తల యొక్క క్రమము ఒక కాలవృత్తాంతపరమైన వరుసకు అనేక పండితుల ద్వారా కలపబడింది. ఏది ఏమైన ఈ కోణదృశ్యములో సమస్యలు ఉన్నాయి:

1. MT మరియు LXX ల మధ్య మొదటి ఆరు గ్రంథాలు తేడాగా ఉన్నాయి.

| MT | LXX |
|---|---|
| హోషేయా | హోషేయా |
| యోవేలు | ఆమోసు |
| ఆమోసు | మీకా |
| ఓబద్యా | యోవేలు |
| యోనా | ఓబద్యా |

మీకా యోనా

2. అంతర్గత ఆధారాలు క్రమానుగుణంగా హోషేయాకు ముందు ఉంచాయి.
3. యావేలు యొక్క కాలము పెద్ద తర్కణలో ఉంది. నేను ఆయనను ఓబద్యాతో పాటు ఆది పూర్వ నిర్గమమ జాబితాలో ఉంచాను.

D. బహుశా హోషేయా యొక్క పాఠ్యాభాగము పా.ని. గ్రంధములోని ఏ ఇతర పుస్తకాల కంటె అత్యంత కష్టమైనదిగా ఉండచ్చు.
1. ఈ గ్రంధము యొక్క భావోద్వేగ లక్షణం దీనికి ఒక కారణం
2. లేఖకులు ఎత్తి వ్రాయండ ఒక కారణం. MT మరియు LXX కష్టముగా ఉన్నాయి.
3. ఇశ్రాయేలు మరియు యూదాలు మాట్లాడే హెబ్రీ భాషలో తేడాలు ఉండడం మరొక కారణం.

## III. సాహిత్యప్రక్రియ

A. ఇది ఎనిమిదవ శతాబ్ద ఇశ్రాయేలీ ప్రవక్తల యొక్క జీవితము మరియు కాలముల చారిత్రాత్మక వృత్తాంతము (ప్రత్యేకించి 1-3 అధ్యాయాలు).

B. ఈయన జీవితం దేవుని యొక్క ప్రేమను తెలియజేయుటకు ఒక సదృశ్య విధానంలో ఉపయోగింపబడింది:
1. దేవుడు ఒక విశ్వసనీయమైన యువ ప్రేమికుడు (1-3)
2. దేవుడు ఒక ప్రేమించే తల్లిదండ్రి (11)
3. ఈ సాదృశ్యాలు ఇశ్రాయేలీ భ్రమయైన బయలు దేవత ఒక “భర్త” మరియు “ప్రభువు” వలె చేసికొన్న దానిని ఆధారము చేసికొని ఉన్నాయి.

C. అందంగా, శక్తివంతంగా, భావోద్వేగ పద్యకావ్యముగా వ్రాయబడింది, కాని ఒకదానికొకటి సంబంధము లేని భాగాలుగా ఉంది (4-14 అధ్యాయాలు)

## IV. గ్రంధకర్తృత్వము

A. ఆయనను గురించి మనకు కొంత మాత్రమే తెలిసినప్పటికి బహుజన ఆమోదం ఎప్పుడూ హోషేయా మీదే ఉంది.

B. Baba Bathra 15a మహా సమాజమందిరపు సభ్యులు “పంద్రెడు” ను రచించారని చెపుతున్నది. ఇది కూర్చడం లేక సవరించడం అనే భావంతో ఉపయోగింపబడింది.

C. కొంతమంది వీటిని గురించి ప్రశ్నించారు:
1. యూదాకు ఉన్న సూచనలు, 1:1; 4:15; 5:5,10,12-14; 6:4,11; 8:14; 11:12,
2. భౌష్యత్తు యొక్క సౌభాగ్యము మరియు విమోచన యొక్క వాక్యభాగాలు,
3. 1-2 అధ్యాయాలలో హోషేయా యొక్క వివాహము ప్రధమపురుషములో వివరించబడింది కాని ఇది 3వ. అధ్యాయంలో మధ్యమపురుషములో చెప్పబడింది.

D. అభ్యంతరాలకు సమాధానాలు:

1. ప్రవక్తలందరూ కూడా ఇశ్రాయేలు మరియు యూదాల మధ్య ఎడబాటును ఒక తప్పువలె దృష్టించారు. ఎప్పుడుగాని యూదా అబ్రహాము మరియు దావీదులకు ఇచ్చిన నిబంధల వాగ్దానాలకు ఒక చట్టపరమైన వారసులుగా చూడబడింది.
2. ఒక ప్రవచనము తీర్పు మరియు వాగ్ధాన దైవోక్తుల మిశ్రమమై ఉంటుంది. అవి రెండూ ఒకటిగా ఒక దేవుని సందేశముగా ఒకటై నడుస్తాయి.
3. బహుశా హోషేయ గ్రంధము తన ప్రసగాల సేకరణగా ఉండచ్చు.

## V. కాలము

A. హోషేయ క్రీ. పూ. ఎనిమిదవ శతాబ్ధపు ప్రవక్త

1. యూదా యందు యెషయా మరియు మీకా
2. ఇశ్రాయేలులో యోనా, ఆమోసు, హోషేయ

B. ఆమోసు యొక్క పరిచర్యను హోషేయ అనుసరించి, వ్యాపింపచేశాడు

C. ఆయన బోధించిన కాలము 1:1 చెప్పబడిన రాజుల కాలమై ఉండచ్చు:

1. (యూదావాడగు) ఉజ్జయి
2. (యూదావాడగు) యోతాము
3. (యూదావాడగు) ఆహజు
4. (యూదావాడగు) హెజ్కియా
5. (ఇశ్రాయేలు యొక్క) యరొబాము II

D. అనేమంది పండితుల ప్రతిపాదనలు:

1. Keil, క్రీ. పూ. 790-725
   a. 1:4, యెహూ రాజవంశం అంతం కాకపూర్వము
   b. 10:14, షల్మనేసరు V దండెత్తినప్పుడు సమర్పించబడింది
2. Francisco, క్రీ. పూ. 750-735
   a. ఆమోసు కంటె కొంత తరువాత
   b. యెరొబాము II యొక్క చివరి దినాలు
   c. క్రీ. పూ. 735 కంటె ముందు మాత్రము కాదు ఎందుకంటే గిలాదు యొక్క ప్రాంతాన్ని అష్షూరు వశము చేసికొంది
3. Harrison, క్రీ. పూ. 722 కంటె ముందు
   a. యెరొబాము II క్రీ. పూ. 753 లో మరణించాడు
   b. దాదాపు క్రీ. పూ. 739 ప్రాంతంలో తిగ్లప్తిలేసరు III నకు మెనహేము చేత కప్పము చెల్లించబడేది.
   c. క్రీ. పూ. 735-734 లోని సిరియా-ఎఫ్రాయీముల యుద్ధము యొక్క సంఘటనలు 5:8-6:6 (ఇంకా యెషయా 7-14లో కూడా) సూచించబడ్డాయి.
   d. హోషేయ యొక్క కాలము 7:11; 9:6 మరియు 12:2 వచనాలలో ఐగుప్తును సూచిస్తున్నాయి.

4. La Sor, Hubbard మరియు Bush, 753 – క్రీ. పూ. 722 తరువాత వరకు.

a) యెరొబాము II మరణానికి పూర్వమే ప్రారంభించబడింది, క్రీ. పూ. 753.

b) యెజ్కియా యొక్క పరిపాలన వరకు కొనసాగింది

(1) క్రీ. పూ. 728 నుండి రాజప్రతినిధి

(2) క్రీ. పూ. 715 నుండి రాజు

c) తిగ్లప్తిలేసరు III పరపాలనలో బోధించాడు, క్రీ. పూ. 745-727

## VI. చారిత్రిక వాతావరణము

చూ. యెషయా గ్రంథము ప్రారంభంలో ఇవ్వబడిన “ఎనిమిదవ శతాబ్దపు ప్రవక్తల యొక్క చారిత్రిక పూర్వపరము”

## VII. సాహిత్యభాగాలు

A. (Clyde Francisco చేత వ్రాయబడిన *Introduction to the Old Testament* (ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), 150-163 పేజీల నుండి తీసికొనబడింది)

1. పరిచయము, 1:1
2. హోషేయ యొక్క కుటుంబ విపత్తు, 1:2-3:5
3. ఇశ్రాయేలీయులతో దేవుని వ్యాజ్యము, 4:1-10:15
4. తండ్రి మరియు తన అవిధేయుడైన కుమారుడు, 11:1-12
5. పేరు ఏమి (యాకోబు వర్సెస్ ఇశ్రాయేలు) 12:1-15
6. జనుల మరణము, 13:1-16
7. తీర్పుకు ప్రత్యామ్నాయము 14:1-9

B. (E. J. Young చేత వ్రాయబడిన *Introduction to the Old Testament* (ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్), 252-254 పేజీల నుండి తీసికొనబడింది)

1. తన ప్రజలతో దేవుని యొక్క బయలుపాటు, 1:1-3:5
2. ప్రవక్త యొక్క వివిధ ప్రసంగాలు, 4:1-14:9
   a. ఉత్తర తెగల యొక్క దోషారోపణము, 4-8
   b. ఉత్తర తెగల యొక్క శిక్ష, 9:1-11:11
   c. పశ్చాత్తాప పడిన ప్రజల కొరకు భౌష్యత్తు ఆశీర్వాదాలు, 11:12614:9

## VIII. ప్రధాన సత్యాలు

A. యెహోవా ఒక వ్యక్తిగతమైన దేవుడు. ప్రేమగల దేవునికి పాపము విరోధమై ఉంది, కేవలం నిబంధన నియమాలను అతిక్రమించడం మాత్రమే కాదు (ఆమోసు)

B. వ్యక్తిగతమైన కుటుంబ సాదృశ్యాలలో బైబిలు పరమైన విశ్వాసమును చిత్రించుట ఉన్నతమైనది:

1. భర్త (దేవుడు) – భార్య (ఇశ్రాయేలు)

2. తల్లిదండ్రులు (దేవుడు) – బిడ్డ (ఇశ్రాయేలు)

C. యెహోవా పతనమైన మానవాళితో వాగ్దానము, బలియర్పణ మరియు నిబంధనలలో వ్యవహరించడానికి ఇష్టపడ్డాడు. దీనికి వ్యక్తిగత నమ్మకము మరియు నిబంధన విధేయత అవశ్యకమై ఉంది.

D. నిబంధ అవిధేయత యొక్క ప్రతిఫలము శిక్ష. ఎప్పుడుగాని శిక్ష పునరుద్ధరణ ఉద్దేశ్యముతోనే ఇవ్వబడుతుంది. క్రమశిక్షణ ఒక తల్లిదండ్రుల ప్రేమ కార్యము (హెబ్రీ. 12:5సగం). ఇశ్రాయేలీయులు భౌష్యత్తు ఆశీర్వాదాలు దాని ప్రస్తుత విధేయత స్థితి మీద ఆధారపడి ఉంది.

## IX. క్లుప్తముగా నిర్వచించతగ్గ పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనములు

1. వ్యభిచారి, 1:2 (NIV, "వ్యభిచరించు ఒక భార్య")
2. వాదించుట, 2:2 (NIV, "గద్దించుట")
3. ద్రాక్షపండ్ల అడలు, 3:1 (NIV, "పవిత్రమైన...")
4. తూమెడు, 3:2 (NASB & NIV)
5. దేవతా స్థంభము, 3:4 (NIV, "పవిత్ర రాళ్ళు")
6. *teraphim*, 3:4 (NIV, "ప్రతిమ")
7. "ప్రభువును యెరుగక ఉండిరి," 5:4, (NIV, "యెహోవాను వారు గర్తించలేదు")
8. "సరిహద్దు రాళ్ళను తీసిపేయు వారి వలె," 5:10 (NIV, "సరిహద్దు రాళ్ళు")
9. "ఎఫ్రాయిము అన్యుజనులతో కలిసిపోయెను," 7:8 (NASB & NIV)
10. "షోమ్రోనూ, నీ దూడ," 8:5 (NIV, "షోమ్రోనూ, నీ దూడ విగ్రహము")
11. "గాలిని విత్తియున్నారు గనుక ప్రళయవాయువు వారికి కోతయగును," 8:7 (NASB & NIV)
12. "ప్రలాపము చేయువారి ఆహారము," 9:4 (NASB & NIV)
13. "ఎఫ్రాయిముకు నడక నేర్పుట" 11:3 (NASB & NIV)
14. కనికరము [*hesed*] 4:1; 6:6; 10:12; 12:6 (NIV, "విశ్వసనీయత లేకపోవడం")

B. వ్యక్తులు

1. ఉజ్జియా, 1:1
2. ఆహాజు, 1:1
3. హిజ్కియా, 1:1
4. యెహూయాషు (II) కుమారడైన యెరొబాము, 1:1
5. గోమెరు, 1:3
6. యెజ్రెయేలు, 1:4
7. లోరూహామా, 1:6
8. లోఅమ్మీ, 1:9


9. బయలు, 2:16 (NIV, "నా భర్త")
10. రాజైన యారేబు, 5:13; 10:6 (NIV, "గొప్ప రాజు")

## X. దేశపటములోని ప్రదేశములు

1. అకోరు లోయ, 2:15 (యెహో. 7:26)
2. గిల్గాలు, 4:15
3. బేతావెను, 4:15 (బేతేలు)
4. మిస్పా, 5:1
5. తాబోరు పర్వతము, 5:1
6. గిబియా, 5:8
7. రామా, 5:8
8. ఆదాము, 6:7
9. గిలాదు, 6:8
10. బయల్పెయోరు, 9:10
11. లెబానోను, 14:6-7

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. హోషేయ ఒక వ్యభిచారిని వివాహమాడాడా?
2. ఇశ్రాయేలీయులతో దేవుని యొక్క నిబంధన షరతులను కలిగినదా లేక షరతులు లేనిదా?
3. ఎలా బయలు మరియు గోమెరు ఎలా యెహోవా మరియు ఇశ్రాయేలుకు సంబంధించినవి?
4. ఎందుకని 6:1-3 వచనాలు కేవలం పైపై పశ్చాతాపము మాత్రమేనని భావించబడింది?
5. 7:4-6 మరియు 8:4 లోని “వారు” అనే సర్వనామము ఎవరిని సూచిస్తున్నది?
6. 8:13వ. వచనము 11:5 కు వ్యతిరేకంగా ఉందా?
7. ఇశ్రాయేలీయులు ఐగుప్తుకు వెలివేయబడ్డారా లేక అష్షూరుకు వెలివేయబడ్డారా? 11:5 వచనాన్ని 7:10, 8:13 మరియు 9:3 వచనాలతో పోల్చుతూ వివరించండి?
8. ఎందుకని రాజకీయ పొత్తులు పా.ని. ప్రవక్తలందరి చేత ఖండింపబడ్డాయి?


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# యోవేలు గ్రంధమునకు పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

A. గ్రంధము యొక్క పేరు

B. ఈయన పేరు దేవుని రెండు పేర్ల మిశ్రమమై ఉంది:

1. యెహోవా – దేవుని యొక్క నిబంధన పేరు
   a. "J" మరియు ఒక హల్లుతో ప్రారంభమైయ్యే ఏ హెబ్రీ పేరైనా సాధారణంగా యెహోవా పేరుకు ఒక సంక్షిప్త పేరుగా ఉంటుంది.
   b. "iah" తో ముగింపబడే ఏ హెబ్రీ పేరైనా కూడా యెహోవాకు ఒక సంక్షప్త పేరుగా ఉంటుంది (Elijah).
2. ఏల్ – దేవుని ఒక సహజ పేరు.
3. ఈ రెండు హెబ్రీ పేర్ల మధ్య ఒక క్రియాపదం యెహోవా ఏల్ గా (ఉన్నాడని) భావించబడుతుంది.

C. ఇది హెబ్రీ భాషలో సర్వసాధారణమైన పేరు. చారిత్రాత్మక గ్రంధాలలో ముపైకి పైగా ఇవి చెప్పబడ్డాయి.

## II. కననైజేషను

A. ఈ గ్రంధము హెబ్రీ గురుశాస్త్ర గ్రంధంలో "ప్రవక్త"లు అని పిలువబడే విభాగంలో ఒక భాగమై ఉంది.

B. ఇది "పంద్రెడు" అని పిలువబడే వ్రాతచుట్టలో ఒక భాగము. ఇవి వీటి రచనా నిడివిని బట్టి చిన్న ప్రవక్తలుగా ప్రసిద్ధమైనాయి.

## III. సాహిత్య ప్రక్రియ

A. ఇది అర్ధం గద్యకావ్యం, అర్ధం శాస్త్రీయ హెబ్రీ పద్యకావ్యమై ఉంది.

B. యోవేలు చూడడానికి అనేక ఇతర ప్రవక్తల వలె ఉల్లేఖింపబడుతున్నాడు:

1. యోవేలు 1:12c - ఆమోసు 4:9; యెషయా 13:6
2. యోవేలు 2:3 - యెషయా 51:3 లేక హిజ్కి. 36:35
3. యోవేలు 2:10 - యెషయా 13:10
4. యోవేలు 3:10 - యెషయా 2:4; మీకా 4:3
5. యోవేలు 3:16 - ఆమోసు 1:2
6. యోవేలు 3:18 - ఆమోసు 9:13

C. యోవేలు యొక్క ముగింపుకాల ఊహాభావం "ప్రభువు దినము" అనే అంత్యకాల పదంతో చెప్పబడింది.

D. మిడతల తెగులును ఎలా విశ్లేషించాలి అనే దానిమీదున్న సిద్ధాంతాలు, 1:4; 2:25.

1. సాంకేతికము/సాదృశ్యపరంగా
   a. 2:25లోని యూదా తర్గము
   b. LXX లోని 6వ. శతాబ్ద MSS మార్జినల్ నోట్
   c. క్రైస్తవ విశ్లేషకులు (18వ. శతాబ్ద)

| | | |
|---|---|---|
| 1) ప్రజలు | 1) ఐగుప్తీయులు | 1) అష్షూరీయులు |
| 2) భాషలు | 2) బబులోనీయులు | 2) కల్దీయులు |
| 3) పాలకులు | 3) అష్షూరీయులు | 3) మాసిదోనీయ |
| 4) రాజ్యాలు | 4) గ్రీసు | 4) రోము |
| | 5) రోమీయులు | |

2. గడచిన చారిత్రాత్మకము
   a. ప్రవక్త హెబ్రీ క్రియ యొక్క గతకాలమానాన్ని ఉపయోగించాడు
   b. ప్రవక్త యొక్క జీవితకాలంలో జరిగిన సంఘటనలు తీసికొనుటకు వాటిని భౌష్యత్తు వాతావరణానికి ప్రదర్శించుటకు ప్రవచనపరమైన సాంకేతిక లక్షణమై ఉంది.
3. భౌష్యత్తు చారిత్రాత్మకము
   a. ఇశ్రాయేలీయుల పాపములను బట్టి ఇక్కడ రాబోతున్న శాబ్దిక దాడి ఉంది
   b. వారిని గురించి చెప్పడానికి మిలటరీ సాదృశ్యాలు ఉపయోగింపబడినందున మిడుతలు ఉపయోగింపబడ్డాయి:
      1) గఱ్ఱముల వలె ఉన్నాయి
      2) రథముల వలె శబ్దం చేస్తున్నాయి
      3) కవాతు క్రమంలో ఉన్నాయి
   c. యోవేలు ప్రకటన 9:3-11 వచనాలకు సంబంధం కలిగి ఉండే వీలుంది
4. అంత్యకాలపరంగా
   a. "ప్రభువు దినము" యొక్క ప్రస్తాపన ఈ రకమైన సాహిత్యప్రక్రియకు సంకేతించుచున్నది
   b. రంగులు మరియు జంతువుల యొక్క ఉపయోగము ఈ ప్రక్రియకు లక్షణముగా ఉంది

## IV. గ్రంధకర్తృత్వము

A. ఏమిచెప్పబడలేదు కాని ప్రవక్త పేరు పెతూయే కుమారుడూన యోవేలు అని మాత్రము చెప్పబడింది, 1:1.

B. ప్రవక్తను గురించిన రెండు పరంపరలు ఉన్నాయి:
   1. రూబేను తెగ నుండి (సూడో-ఎపిఫానియస్)
   2. యూదా తెగనుండి ఎందుకంటే ఈయనకు దేవాలయము యొక్క దినచర్యను గురించిన క్రమము తెలిసి ఉన్నది

## V. కాలము

A. ఆ గ్రంథము వ్రాయబడిన సరైన కాలాన్ని చెప్పడానికి ఏ మార్గము లేదు (G. Campbell Morgan ఇది మునుముందటి వాటిలో ఒకటి లేక అధునాతన ప్రవక్తలలో ఒకటి అని చెపుతున్నాడు):
   1. అంతర్గిత ఆధారాలను బట్టి నుండు తారీఖులు ప్రతిపాదించబడ్డాయి:
      a. నిర్గమమునకు ముందు కాలము:
         1) ఇది ఒక మిడతల తెగుల యొక్క సాదృశ్యముతో బెదిరింపబడిన దాడికి సంబంధించి ఉన్నది.

2) ఇశ్రాయేలీయులు ఇప్పటికే బహిష్కరింపబడి ఉన్నారని 3:2 వచనము తెలియజేస్తున్నది. "ఇశ్రాయేలు" పేరు ఇప్పుడు యూదాకు ఉపయోగింపబడింది, 2:27; 3:1-2,16.

3) 3:6 వచనము గ్రీకు బానిస వ్యాపారాన్ని గురించి మాట్లాడుతున్నది అంటే ఇది పూర్వ నిర్గమమును తెలియజెప్పుతున్నది.

4) యూదా ఇప్పటికే దేశభ్రష్టమైనదని, మళ్ళీ పాపము చేయడానికి పూనుకొంటే మళ్ళీ దాడికి గురైయ్యే ప్రమాదంలో ఉందని 3:1, 17 వచనాలు చెపుతున్నాయి.

5) ఇక్కడ రాజును గురించి ప్రస్తావించబడలేదు, ఇది తరువాతి-దేశభ్రష్టత వాతావరణాన్ని తెలియజేస్తున్నది. యోవేలు తన సందేశాన్ని పెద్దలకు, యాజకులకు ఉద్దేశించి చెప్పాడు.

6) దండెత్తుచున్న వారు "ఉత్తరదిక్కువారు" అని పిలువబడ్డారు, అంటే ఇది మెసొపొటేమియా (అష్షూరియా, బబులోను, పర్షియా) యొక్క దండయాత్రను తెలుపుతున్నది, 2:20.

7) పూర్వ-దేశభ్రష్టత కాలము యొక్క లక్షణమై ఉన్న బయలు ఆరాధన చెప్పబడలేదు.

b. పూర్వ-దేశభ్రష్టత కాలము:

1) ఇక్కడ దేవాలయమును సూచించినట్లు తెలుస్తున్నది, 1:9, 13-14; 2:17.

2) 3:4,6,8 వచనాలలో చెప్పబడిన శత్రువులు (, ఫొనేషియా, ఫిలిష్తియా, ఏదోము, షెబాయీయులు) పూర్వ-దేశభ్రష్టతకు సంబంధించినవారు, దేశభ్రష్టతలోని వారు కారు.

2. బాహ్య ఆధారాల నుండి:

a. హెబ్రీ గురుశాస్త్ర గ్రంధములో ఇది పూర్వ-దేశభ్రష్టత కాలము నందు ఉంచబడింది.

b. ఏది ఏమైనా ఇది ఆమోసు తరువాత ఉంచ వలసి ఉంది ఎందుకంటే ఈ రెండు కూడా "యెహోవా యొక్క దినము"ను మరియు తీర్పుకు చిహ్నంగా మిడుతల దాడిని గురించి మాట్లాడుతున్నాయి. ఇంకా, ఇది శిక్ష కాకుండా, ఆశీర్వాదకర సానుకూల పరామర్శగా ఉంది. ఇది పూర్వ-దేశభ్రష్టత వాతావరణమునకు సరిపోతున్నది.

3. గ్రంధకర్త ఆధారాలు పూర్వ-దేశభ్రష్టతకు బాగా సరిపోతున్నట్లు భావిస్తున్నాడు.

B. పాలస్తీన యొక్క దాడి మీద ఆధారపడిన కాలము యొక్క సిద్ధాంతాలు:

1. యోవాషు యొక్క పరిపాలన కాలమందు (క్రీ. పూ. 837-800)
2. ఉజ్జియా పరిపాలన కాలమందు (క్రీ. పూ. 783-742 )
3. జిద్కియా పరిపాలన కాలమందు (క్రీ. పూ. 598-586)
4. జరుబ్బాబెలు కాలమందు (క్రీ. పూ. 598)
5. మలాకీ కాలమందు (క్రీ. పూ. 430)
6. దేవుని ప్రజల యొక్క భౌష్యత్తు అంత్యకాల దండయాత్ర

C. ఇక్కడ ఈ క్రింది వాటి మధ్య సాహిత్య సంబంధముంది:

1. యోవేలు 2:32 మరియు ఓబద్యా. ఈ రెండు కూడా పూర్వ-దేశభ్రష్టతము
2. యోవేలు 3:16 మరియు ఆమోసు 1:2. యోవేలు అనేక ప్రవక్తల ఉదాహరణలను వాడాడు, బహుశా యోవేలు ఆమోసు ఉదాహరణలు ఉపయోగించి ఉండచ్చు.

D. యోవేలు గ్రంథము యొక్క కాలాన్ని గురించి John Calvin ఒక మంచి విషయాన్ని చెప్పాడు, "దీని మీద ఒక నిశ్చయత లేదు కనుక కాలాన్ని ఆయన చెప్పిన చెప్పలేము అనే ఆలోచనకే వదిలివేయాలి; మనము తెలిసినట్లు ఇదేమీ ప్రాముఖ్యమైన విషయం కాదు. కాలమును గురించి తెలియక పోవడం పాఠకులకు గొప్ప నష్టము ఎందుకంటే చరిత్ర తెలియకుండా ఇందులోని అనేక భాగాలను వివరించలేము; అయితే యోవేలు విషయానికొస్తే, దీని అవసరత అంత ఎక్కువుగా లేదు, ఈయన కాలము అస్పష్టము మరియు అనిశ్చయమైనప్పటికి, తన సిద్ధాంత తాత్పర్యము సుస్పష్టము."

VI. చారిత్రిక పరిస్థితి – డిసంబరు, 1915 The National Geographic Magazine (ది నేషనల్ జియోగ్రాఫిక్ మాగ్జిన్) ((XXVIII, No. 6) పాలస్తీన యందు సంబంభవించిన మిడతల తెగులును నమోదు చేసింది.

VII. సాహిత్య భాగాలు

A. దండెత్తుతున్న సైన్యానికి సాంకేతిక ప్రాతినిధ్యంగా నాశనము చేస్తున్న మిడతల తెగులు ఒక దర్శనముగా ఉంది, 1:1-2:27

B. పశ్చాత్తాపము నొందిన దేవుని ప్రజలకు యెహోవా దినము ఒక ఆశీర్వాదముగా ఉండబోతుంది, శాపముగా కాదు, 2:28-3:21 (జెఫన్యా దీనికి కేవలం వ్యతిరేకముగా ఉంది)

VIII. ప్రధాన సత్యాలు

A. ప్రవక్త తన కాలములో జరిగిన సంఘటనలను భొష్యత్తులో జరగబోతున్న సంఘటల వలె ఉల్లేఖిస్తున్నాడు.

B. యోవేలు ఒక పశ్చాత్తాప జాతి దినము కొరకు పిలుపునిస్తున్నాడు, 1:13-14; 2:12-17.

C. ఒకవేళ దేవుని ప్రజలు పశ్చాత్తాప పడితే, దేవుడు శారీరకంగా, ఆత్మపరంగా రెండింటికీ ఒక నూతన దిన శ్రేయస్సును కలుగజేస్తాడు (ద్వితీ. 27-28).

D. దేవుడు ఇరుగుపొరుగు జాతులకు తీర్పుచెప్పబోతున్నాడు! 3:1-17

E. ఈ ఆత్మపరమైన నూతన దిన పునర్నవీకరణము (చూ. 2:28-29) ఈ క్రింది వారికి ప్రభావిస్తుంది:

1. పురుషులకు, స్త్రీలకు,
2. వృద్ధులకు, యౌవ్వనస్తులకు,
3. బానిసలకు, స్వతంత్రులకు. (చూ. అ. కా. 2; గలతీ. 3:28)

F. "యెహోవా దినము" అనే వచనము ఆమోసు, యోవేలు, జెఫన్యా గ్రంధాలకు ప్రత్యేకము. ఇప్పుడు దేవునికి మనం ఎలా స్పందిస్తున్నామనేది ఆ దినము మనకు ఆశీర్వాదకరముగా ఉండబోతుందో లేక శిక్షా తీర్పుకాలముగా ఉండబోతుందో నిర్ణయిస్తుంది.

G. దేవుని యొక్క స్వభావ లక్షణాలు 2:13లో చెప్పబడ్డాయి (చూ. నిర్గ. 34:6; కీర్త. 103:8-13 నెహెమ్యా. 9:17).

H. 2:28-32 లోని ఆత్మ కుమ్మరింపబడడం క్రొత్త నిబంధన యుగమును ప్రతిబింబిస్తున్నది (చూ. యిర్మీయా 31:31-34 మరియు యెహెజ్కేలు 36:26-27).

## IX. నిర్వచించతగ్గ పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/వచనములు

1. "వాటి చెట్ల కొమ్మలు తెలుపాయెను" 1:7 (NASB & NIV)
2. "యెహోవా దినము సమీపమందున్నది", 1:15 (NASB & NIV)
3. "సీయోను కొండమీద బాకా ఊదుడి," 2:1,15 (NASB & NIV)
4. "మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని," 2:13 (NASB & NIV)
5. "కనికరము (*hesed*), 2:13 (NIV, "అధికమైన ప్రేమ")
6. "నేను సర్వమానవాళి మీద నా ఆత్మను కుమ్మరింతును," 2:28 (అ. కా. 2:16సగం.) (NIV "ప్రజలందరి మీద...")
7. "యెహోవా నామమునుబట్టి ఆయనకు ప్రార్థనచేయు వారందరును విమోచింపబడుదురు," 2:32 (అ.కా. 2:21; రోమా 10:13.) (NIV, "యెహోవా నామమునుబట్టి ఆయనకు ప్రార్థనచేయు ప్రతి ఒక్కరు రక్షింపబడుదురు")
8. "వారు నా జనుల మీద చీట్లు వేసి," 3:3 (NASB & NIV)
9. "మీ కఱ్ఱులు చెడగొట్టి ఖడ్గ ములు చేయుడి..." 3:10 (NASB & NIV)

B. వ్యక్తులు

1. సర్వశక్తుడు (*El Shaddai*), 1:15
2. షెబాయీయులు, 3:8

## X. దేశపటములోని ప్రదేశములు

1. తూరు, 3:4
2. సీదోను, 3:4
3. ఫిలిష్తియా
4. యవానీయులు (గ్రీసు)
5. ఏదోము, 3:19
6. సీయోను, 2:1
7. షిత్తీము లోయ, 3:18 (NIV "అకాసియాసు యొక్క...")

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు


1. 1:4 లోని మిడుతలు అనేవి వేరే రకమైన మిడుతలా లేక మిడుతల జీవన క్రమంలో ఒక దశా?

2. యాజకులు దుఃఖించమని ఎందుకు చెప్పబడ్డారు?

3. 1:15లో ఉపయోగింపబడిన దేవుని పేరును నిర్వచించండి.

4. 2వ. అధ్యాయంలోని ఏ రెండు వచనాలు క్రొ.ని. లో ఉపయోగింపబడ్డాయి? ఎవరి ద్వారా ఉపయోగింపబడ్డాయి?

5. 3:15 వచనము అక్షరాక్షరమా లేక సాదృశ్యమా, ఎందుకు?




6.


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# ఆమోసు గ్రంధానికి పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

A. దీనికి ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. ఆమోసు అనే పేరుకు అర్ధము:

1. "భారముగా ఉండడానికి."
2. "బరువు మోయడానికి."
3. "నిలదొక్కుకోడానికి."
4. ఒక రబ్బీయ పరంపర ఈ పేరు ఎవరైతే తన సందేశాలను ఖండించారో వారిచే ఇవ్వబడింది అని అంటున్నారు, అంటే ఈ పేరు ఈయన స్పష్టంగా మాట్లాడలేడు లేక ఉచ్చరించలేడు అని తెలుపుతున్నది.

C. పా. ని. లో మొత్తంలో ఈ పేరు ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది

## II. కననైజేషను

A. ఈ గ్రంధము "తరువాతి ప్రవక్తలు" లోని ఒక భాగమై ఉంది.

B. ఇది చిన్న ప్రవక్తల జాబితా అయిన "పండ్రెండు"లో ఒకటై ఉంది.

C. LXX దీనిని చిన్న ప్రవక్తలలో రెండవదిగా పెట్టినప్పటికి, MT దీనిని మూడవదిగా పట్టిక చేసింది.

## III. సాహిత్యప్రక్రియ

A. వ్రాసిన ప్రవక్తలలో ఇది ఇది మొదటిది.

B. ఇది శాస్త్రీయ హెబ్రీ ప్రవచనవాదము. అద్భుతమైన హెబ్రీ పద్యకావ్యానికి మరియు ఊహాభావానికి ఇది ఒక ఉదాహరణ.

## IV. గ్రంధకర్తృత్వము

A. యూదా పరంపరలు ఎప్పుడూ దీని గ్రంధకర్త తెకోవా వాడైన ఆమోసు అని నొక్కిచెపుతున్నాయి.

B. వ్యక్తిపరంగా:

1. ఈయన తెకోవా వాడైన యూదుడు, ఇది బేత్లెహేముకు ఆగ్నేయదిశలో దాదాపు ఐదు మైళ్ళ దూరంలో ఉంది.
2. ఈయన ప్రవక్త కాదు, ప్రవక్తల కుంటుంబము లేక సమాజం నుండి వచ్చిన వాడైనా కాదు (చూ. 7:14). ప్రధమంగా ప్రవక్తలు ఒక సమాజంలో ఒకటిగా నివసించేవారు. ఆ తరువాత కొంతమంది అత్యఃపుర ఆస్థానంలో ఉండిపోయారు.

3. ఈయన చూడడానికి ఒక "చిన్న గొఱ్ఱె" మేపువాడు (చూ. 1:1). ఆయనను గురించి చెప్పడానికి ఉపయోగించిన ఈ పదము ఒక అరుదైన పదము అయితే గొఱ్ఱెల సొంతదారుని కొరకు ఉపయోగింపబడింది (చూ. 2 రాజులు 3:4).
4. ఆయన చెప్పబడిన వానిగా ఉండినాడు: (1) పండ్ల చెట్లకు యాజమాని; లేక (2) పిప్పిలి చెట్ల కాపరి (చూ. 7:14). అంటే ఆయన సంవత్సరమునకు ఒకసారి ఇతర ప్రాంతాలకు వెళ్ళేవాడు. ఈ చెట్లు "అత్తి పట్టు" అని పిలువబడేవి. ఈ పండు చాలా వరకు మేడిపండు వలె ఉండేది. వీటిని సరిగా మాగపెట్టలంటే ప్రతిదానిని గుచ్చాలి. తూర్పు సమీప ప్రాంతాల ప్రజలకు ఈ పంట చాలా ప్రాముఖ్యమైనది. దావీదు దీని కొరకు ఒక పర్యవేక్షకుని సహితము నియమించాడు (చూ. 1 దిన. 27:28).
5. యూదా పరంపరలు ఈయన మంచి వ్యాపావేత్త అని చెపుతున్నాయి. ఈ రోజులలో వీరిపై మనకున్న దృష్టి కోణానికి ఇది చాలా భిన్నంగా ఉంది, ఈయన ఒక పేద సాధారణ గ్రామస్తుడు. ఈయనకున్న పద్యకావ్య మరియు సాహిత్య సామర్థాన్ని బట్టి యూదా పరంపరలు చెప్పింది సరైనదే! 2 సమూ. 14:2సగం ను బట్టి చూస్తే, తెకోవా దీని మేధావి పౌరులకు ప్రసిద్ధమై ఉంది. ఈయన ప్రవచన సందేశాలను వ్రాత రూపంలో ఉంచిన ప్రవక్తలలో మొదటి ప్రవక్త. 5:1; 7:1-9; 8:1; 9:1 వచనాలు ఉత్తమపురుషము, ఏకవచన సర్వనామాలుగా ఉండడాన్ని గమనించండి.
6. ఈయన ఇశ్రాయేలీయుల ఉత్తర రాజ్యానికి బోధించాడు. మనకు రూఢిగా బేతేలు ఇతని బోధన స్థలము అని తెలుసు అయితే ఇలాంటివే ఇశ్రాయేలు భౌగోళి ప్రాంతాలలో వేరేవి ఉండచ్చు.

C. గ్రంథకర్తృత్వాన్ని నిర్ణయించడంలో సమస్య ఉంది, ఎందుకంటే:
1. ఈయన ఒక పేద వ్యవసాయ పనివాడు అని గ్రంథము తెలుపుతున్నది.
2. తన శైలి, పద్యకావ్యాలు చాలా శ్రేష్టముగా ఉండి, ఈయన ఒక మంచి విధ్యావేత్త అని తెలియజేస్తున్నాయి.
3. ఈయన ప్రసంగాలు నోటితో చెప్పబడిన మౌలికాలు అని చెప్పబడ్డాయి అయితే అవి చాలా చక్కగా అమర్చబడి, సమతౌల్యత కలిగి ఉండి, లిఖితి పూర్వక సాహిత్యం వలె ఉన్నాయి.
4. చాలామంది ఆమోసుకు సంపాదకీయ లేక లేఖకుని సహాయము ఉండేది అని భావిస్తున్నారు.

## V. కాలము

A. ఈ ప్రవచనాన్ని దాదాపు క్రీ. పూ. 750, 10 సంవత్సరాలు అటు ఇటుగా చెప్పడం సుళువుగా ఉంది.

B. ఆమోసులోని మొదటి వచనము చాలా పొడపైన వచనము మరియు పా.ని. లోని ఏ ఇతర గ్రంథము కంటె తారీఖును సుళువుగా గ్రహించడానికి వీలుగా ఉంది:
1. ఉజ్జియా దాదాపు క్రీ. పూ. 783-742 ప్రాంతంలో పరిపాలించాడు (Bright)
2. జెరోబాము II దాదాపు క్రీ. పూ. 786-746 ప్రాంతంలో పరిపాలించాడు (Bright)
3. భూకంపము కూడా ఈ గ్రంథము యొక్క కాలాన్ని తెలసుకొనుటకు వీలుకలిగిస్తున్నది (చూ. 1:1; 8:8; 9:1,5). Josephus దీనిని ఉజ్జియా బలిని అర్పించినట్లు ఉన్న 2 దిన. 26:21 కి సంబంధింపజేశాడు. హాసోరులో పురావస్తుశాస్త్ర పరిశోధనలు ఇది క్రీ. పూ. 760 ప్రాంతంలో వ్రాయబడినట్లు ప్రతిపాదిస్తున్నాయి (Yadin, 1964).

C. 5:8 మరియు 8:9 వచనాలలో ఒక గ్రహణము ప్రస్తావించబడింది. బహుశా ఇది క్రీ. పూ. జూన్ 15, 763 జరగబడినట్లు అష్షూరీయుల దస్తావేజులలో చెప్పబడిన గ్రహణము ఒకటిలాగే ఉంది, అయినా ఇక్కడ క్రీ. పూ. ఫిబ్రవరి 9, 784 లో మరొక సంపూర్ణ గ్రహము ఒకటి.

D. యరొబాము II అధికారము క్రింద బేతులులో పాలక యాజకుడైన అమజ్యాతో ఆమోసు యొక్క భేటీ కూడా ఈ గ్రంధానికి కాలాన్ని తెలుపుతున్నది (చూ. 7:10-17).

## VI. చారిత్రిక వాతావరణము

A. దీనికి సమానమైన బైబిలు వాక్యాలు ఇక్కడ కనుగొనగలము:

1. 2 రాజులు 14:3-17:6
2. 2 దినవృత్తాంతము 25-28
3. హోషీయా
4. యెషయా
5. మీకా

B. దేవుని యొక్క ప్రజలలోని విగ్రహారాధాన కనీస సంగ్రహాన్ని హోషీయాలో చూడగలము:

1. 2:16, "నీవు బయలు అని పిలువకనా"
2. 4:12-13, "...మీ కుమారులు వేశ్యలగుటనుబట్టి..."
3. 4:17, "ఎఫ్రాయిము విగ్రహములతో కలసికొనెను, వానిని ఆలాగుననే యుండనిమ్ము"
4. 13:2, "వారు దూడలను ముద్దుపెట్టుకొనుడని!" (సాంప్రదాయం)

C. సాంఘిక వాతావరణం

1. ఇది ఇశ్రాయేలు మరియు యూదా ఇద్దరికీ ఆర్థికంగా మరియు సైన్యపరంగా అభివృద్ధి చెందుతున్న కాలము. ఏది ఏమైనా, ఈ సాఫల్యత కేవలం సంపన్న వర్గానికి మాత్రమే లాభదాయకమైంది. పేదలు అణగద్రొక్కబడ్డారు, దోచుకోబడ్డారు. ఇది దాదాపుగా "తుపాకి పెట్టి దోచుకోవడం" మరో విగ్రహారాధ వలె మారింది!
2. ఇశ్రాయేలు మరియు యూదా రెండింటి యొక్క సాంఘిక స్థిరత్వము మరియు సౌభాగ్య సాఫల్యత అనేక కారణాలకు సంబంధించి ఉంది:
   a. ఉత్తరములో జెరొబాము II (క్రీ. పూ. 786-746) మరియు దక్షణాన ఉజ్జియ (క్రీ. పూ. 783-742) యొక్క సుదీర్ఘ మరియు సుభిక్షమైన పరిపాలనలు.
   b. ఐగుప్తు మరియు మెసొపొటేమియాల యొక్క తాత్కాలిక క్షీణ పరస్థితి.
   c. క్రీ. పూ. 802 లో ఆదాబు నిరారి చేత సిరియా యొక్క అష్షూరీయుల యొక్క ఓటమి.
   d. ఇశ్రాయేలు మరియు యూదాల మధ్య ఘర్షణలు లేకపోవడం.
   e. వాణిజ్య రహదారిలో ఉత్తరము నుండి దక్షణమునకు పాలస్తీన రహదారి వంతెన మీద పన్ను మరియు కొల్లుగొట్టుకోవడం, సంపన్నుల దుబార వ్యయం మీద కూడా పన్ను.
3. యరొబాము II పరిపాలన కాలములోని "Ostraca of Samaria" సొలొమోను యొక్క యొక్క పరిపాలన సంస్థ వలె ఇది ఉండినదని తెలుపుతున్నట్లు కనిపిస్తున్నది. ఇది "కలిగి ఉండడం" మరియు "కలిగి ఉండకపోవడం" మధ్య పెద్ద నిడివిని నిర్ధారిస్తున్నట్లుంది.
4. "సాంఘిక న్యాయము యొక్క ప్రవక్త" అని పిలువబడిన ఆమోసు సంపన్నుల యొక్క అవినీతిని స్పష్టంగా చిత్రీకరించాడు. ఇశ్రాయేలు మరియు యూదాలలో సర్వసహజంగా కనిపిస్తున్న న్యాయస్థాన లంచాలు మరియు వాణిజ్య తప్పుడు తూకాలు దుర్వినియోగానికి చక్కటి ఉదాహరణలు.

D. మతముల వాతావరణం

1. ఈ కాలంలో ఎక్కువగా బాహాట మతపరమైన జరుగుతూ, చాలా తక్కువ నిజమైన విశ్వాసముండేది. కనాను యొక్క సాఫల్యత ఆచారాలు ఇశ్రాయేలు మతంలోనికి చొచ్చుకొని వచ్చాయి. ప్రజలు విగ్రహారాధకులగా ఉండి యెహోవా ప్రజలు అని పిలువబడేవారు. దేవుని ప్రజలు రాజకీయ పొత్తులతో కలిసిపోయి అన్యదేవతారాధన మరియు ఆచారాలలో పాల్గొనేవారు.
2. 2 రాజులు 17:7-18 లో ఇశ్రాయేలీయుల విగ్రహారాధన చెప్పబడింది.
    a) 8వ. వచనము, వారు కనానీయుల పూజా ఆచారాలను అనుచరించేవారు.
        1) సంతాన సాఫల్యతా పూజలు
            a) ఉన్నత స్థలములు, 9, 10, 11 వచనాలు
            b) దేవతాస్థంభాలు (బయలు), 10, 16 వచనాలు
            c) పోత విగ్రహాలు, 16వ. వచనము, ఇవి బయలు దేవత యొక్క స్త్రీ సహవాసికి చెక్క చిహ్నాలు. అవి బహుశా చెక్కినవి కావచ్చు లేక ప్రాణమున్న చెట్లు కావచ్చు.
        2) భవిష్యధనం, 17వ. వచనము. ఇది లేవీ. 19-20 మరియు ద్వితీ. 18లలో వివరింగా చెప్పబడింది.
    b) 16వ. వచనము, వారు యెహోవాకు చిహ్నంగా రెండు బంగారు దూడలను పూజిస్తూనే ఉండినారు, దీనిని యరొబాము I దాను మరియు బేతేలులో ప్రతిష్టించాడు (చూ. 1 రాజులు 12:28-29).
    c) 16వ. వచనము, వారు బబులోనీయుల నక్షత్రమండల దేవతలును పూజించేవారు: సూర్యుడు, చంద్రుడు, తోకచుక్కలు.
    d) 18వ. వచనము, వారు ఫొనేషియా సంతాన సాఫల్య అగ్ని దేవుడైన మొలెకును పూజించేవారు (చూ. లేవీ. 18:21; 20:2-5).
3. బయలువాదం (చూ. W. F. Albright యొక్క *Archaeology and the Religion of Israel*, పేజీ 82సగం).
    a) దీనికి మనకున్న మంచి ఆధారం “"Baal Epic of Ugarit."
        1) బయలు కాలాలను బట్టి చచ్చిపోయి మరలా బ్రతికే దేవుడు. ఈయన మోతు చేత ఓడింపబడి, పాతాళలోకానికి పరిమితంచేయబడ్డాడు. భూమి మీద జీవితమంతా బంధింపబడింది. అయితే, స్త్రీ దేవతల ద్వారా సహాయం పొంది, ప్రతి వసంత ఋతువు కాలంలో పైకి వచ్చి మోతును ఓడిస్తాడు. ఈయన అనుకరణ తంత్రము చేత పూజింపబడే ఒక సంతాన సాఫల్యత దేవుడు.
        2) ఈయన హదాదు వలె కూడా ప్రసిద్ధిచెందాడు.
    b) ఏల్ కనాను దేవతాగళంలో ముఖ్య దేవుడు కాని బయలు యొక్క ప్రసిద్ధత ఈయన స్థలాన్ని ఆక్రమించింది.
    c) ఇశ్రాయేలు తూరు రాజు యొక్క కుమార్తెయైన యెజెబెలు ద్వారా తూరీయుల బయలవాదానికి ప్రభావితులైనారు. ఈమె ఓమ్రి చేత తన కుమారుడు ఆహాబు కొరకు ఎన్నుకోబడంది.
    d) ఇశ్రాయేలు బయలు స్థానికి ఉన్నత స్థలాలలో పూజింపబడేవాడు. ఈయన నిటబెట్టబడిన రాయి చేత సూచించబడేవాడు. ఆయన సహవాసి ఆసా, ఈమె మలచిన గుంజద్వారా సూచించబడేది, ఇది ఒక బ్రతికిన చెట్టు ద్వారా సూచించబడేది.
4. అనేక విధాలు మరియు రకాల విగ్రహారాధనలు చెప్పబడ్డాయి.
    a. యెరొబాము I చేత యెహోవాను ఆరాధించడానికి బేతేలు మరియు దానులో ప్రతిష్టింపబడిన బంగారు దూడలు.
    b. స్థానిక ఉన్నత స్థలాలలో తూరీయుల సంతానసాఫల్య దేవుడు మరియు దేవతల పూజలు
    c. ఆ కాలంలో రాజకీయ పొత్తులకు అవసరతకు అవసరమైన విగ్రహారాధన.

E. ఉత్తర రాజకీయ వాతావరణము

1. ఇశ్రాయేలీయులలో యరొబాము II బలమైన కడపటి రాజు. యాహూ వంశములో ఈయన నాల్గవ వాడు, ఇది ప్రవచింపబడిన చివరి పరిపాలన (చూ. 2 రాజులు 10:30). ఈయనకు సుధీర్ఘమైన మరియు రాజకీయంగా మంచి విజయవంతమైన పరిపాలన ఉండేది (క్రీ. పూ. 786-746).

2. యరొబాము II మరణం తరువాత కేవలం ఇరువది ఐదు సంవత్సరాల కాలంలోనే ఆరుమంది రాజులు పరిపాలించారు.
   a) జెకర్యా (2 రాజులు 15:8-12). ఈయన కేవలం సింహాసనమెక్కిన ఆరు నెలలకే హత్యచేయబడ్డాడు.
   b) షల్లూము (2 రాజులు 15:13-15). ఈయనే కేవలం ఒక నెలకే హత్యచేయబడ్డాడు.
   c) మెనహేము (2 రాజులు 15:16-22). ఈయన పది సంవత్సరాలు పరిపాలించాడు కానీ తిగ్లత్పిలేసరు III కు అధిక కప్పం చెల్లించాడు.
   d) పెకహ్యా (2 రాజులు 15:23-26). ఈయన రెండు సంవత్సరాలు పరిపాలించి, హత్యచేయబడ్డాడు.
   e) పెకహు (2 రాజులు 15:27-21). ఈయన ఐదు సంత్సారలు పరిపాలించిన తరవాత హత్యచేయబడ్డాడు. ఈయన పట్టణాలు చాలా అష్షూరు చేజిక్కాయి.
   f) హోషేయా (2 రాజులు 15:30, 17:1-6). ఈయన తొమ్మిది సంవత్సరాలు పరిపాలించి 722 లో షోమ్రోను పతనమైనప్పుడు చెరకొనిపోబడ్డాడు.

3. పాలస్తీనాను ప్రభావితం చేసిన ఎనిమిదవ శతాబ్ద కాలములోని అష్షూరు మరియు బబులోను దాడుల సంక్షప్తము:
   a) ఎనిమిదవ శతాబ్దపు ప్రవక్తలు నలుగురు అష్షూరు తిగ్రీ-యుఫ్రాటీసు సాంమ్రాజ్య విస్తరణకాలంలో చాలా చురుకుగా ఉండేవారు. దేవుడు ఈ క్యూరమైన దేశాన్ని తన ప్రజలను, ప్రత్యేకించి ఇశ్రాయేలీయలను శిక్షించడానికి ఉపయోగించుకొన్నాడు. ప్రత్యేక సంఘటన ఏమిటంటే, "Syro-Ephramatic League" (క్రీ. పూ. 735) అని పిలువబడే యొర్దాను సరిహద్దు రాజకీయ, సైన్య పొత్తులు రూపుదిద్దుకోవడమే. అష్షూరుపై దండెత్తడానికి యూదాను సిరియా మరియు ఇశ్రాయేలు బలవంతంచేయడానికి ప్రయత్నించాయి. దీనికి బదులుగా సహాయము కొరకు ఆహాజు అష్షూరుకు ఉత్తరం పంపాడు. మొదటి శక్తివంతమైన సాంమ్రాజ్య విస్తరణ మనసుగల తిగ్లత్పేసరు III (క్రీ. పూ. 745-727) ఈ సైనిక సవాలకు స్పందించి సిరయాపై దండెత్తినాడు. అటుపిమ్మట, ఇశ్రాయేలులో అష్షూరు కీలుబొమ్మ రాజు హోషేయా (క్రీ. పూ. 732-722) కూడా తిరుగుబాటు చేసి ఐగుప్తు సానుభూతిని కోరుకొన్నాడు. షల్మనేసరు V (క్రీ. పూ. 722-722) ఇశ్రాయేలును మళ్ళీ ముట్టడి చేశాడు. అయితే ఇశ్రాయేలును జయించక ముందే ఈయన మరణించాడు కాని తన తరువాత వచ్చిన వాడు సర్గోను II (క్రీ. పూ. 722-705) ఇశ్రాయేలు ముఖ్యపట్టణము షోమ్రోనును క్రీ. పూ. 722 లో వశపరచుకొన్నాడు. ఈ సందర్భములో అష్షూరు దాదాపు 27,000 మంది ఇశ్రాయేలీయులను అంతకు మునుపు క్రీ. పూ. 732 లో తిగ్లాత్పలేసరు వేలాది మందిని బహిష్కరించనట్లు దేశబహిష్కరణ చేసింది.
   b) ఆహాజు మరణాంతరము (క్రీ. పూ. 735-715) యొర్దాను సరిహద్దు ప్రాంతాలు మరియు ఐగుప్తు మరొక సైనిక ఒప్పందాన్ని అష్షూరుకు (క్రీ. పూ. 714-711) విరోధంగా చేసికొన్నాయి. ఇది “"Ashdod Rebellion" వలె పిలువబడింది. అష్షూరు దాడికి గురైనప్పుడు అనేక యూదా పట్టణాలు మళ్ళీ నాశనము చేయబడ్డాయి. ప్రారంభంలో హిజ్కియా ఈ ఒప్పందానికి బలపరచినప్పటికి, ఆ తరువాత తన మద్దతును ఉపసంహరించుకొన్నాడు.
   c) ఏది ఏమైనా, మళ్ళీ అష్షూరు యొక్క బలమైన రాజు, సర్గోను II మరణాన్ని అనుకూలపరచుకొని క్రీ. పూ. 705లో అనేకమంది తిరుగుబాటుదారులతో మరొక ఒప్పందానికి ప్రయత్నం జరిగింది, ఇది అష్షూరు సాంమ్రాజ్యమంతటా జరిగింది. ఈ సవాలు వెలుగులో సెన్హేరిబు (క్రీ. పూ. 705-681) పాలస్తీనాను ముట్టడించి (క్రీ. పూ. 701)

యెరూషలేము పట్టణ సమీపంలో బస ఏర్పాటుచేసికొన్నాడు (2 రాజులు 18-19; యెషయా 36-39) అయితే తన సైన్యము అద్భుతరీతిగా దేవుని చేత నాశనము చేయబడింది. పాలస్తీనా మీద సన్హెరీబు ఎన్నిసార్లు దాడి చేశాడు అనే అంశము మీద పండితుల మధ్య కొన్ని సందేహాలు ఉన్నాయి (ఉదాహరణ: John Bright క్రీ. పూ. 701లో ఒక దాడి, మరొక దాడి క్రీ. పూ. 688 లో జరిగి ఉండే అవకావముందంటున్నది, చూ. 270 పే). హిజ్కియా అష్షూరును కైవసం చేసికోక వదిలేశాడు కాని బబులోనీ ప్రతినిధులకు యూదా ఖజానాను గర్వంగా ప్రదర్శించినందులకు, బబులోనుకు యూదా పతనాన్ని ప్రవచించాడు (39:1-8). క్రీ. పూ. 587-586లో యెరూషలేము నెబుకద్నేజరుకు పట్టుబడింది.

d) యెషయా కూడా మెదో-పారసీక పాలకుడైన కోరేషు II పాలనలో దేవుని ప్రజలు పునరుద్ధరింపబడుతారని ప్రవచించాడు (41:2-4; 44:28; 45:1; 56:11). క్రీ. పూ. 612 లో బబులోనుకు నెనెవే లోబడిపోయింది అయితే బబులోను పట్టణము క్రీ. పూ. 539లో కోరేషు సైన్యానికి చేజిక్కింది. క్రీ. పూ. 538లో దేశభ్రష్టులైన ప్రజలందరూ, యూదులతో సహా వారి స్వస్థలాలకు వెళ్ళవచ్చనే శాసనాన్ని చేశాడు. దీనితోపాటు ఇంకా ఆయన తన ఖజానా నుండి వారి వారి జాతి దేవాలయాలను పునర్నించుకోవడానికి అర్థిక సహాయం కూడా అందించాడు.

## VII. సాహిత్యభాగాలు

A. దాడి జరగబడిన దేశాలు 1:1-2:3 (2:16 కూడా కావచ్చు)

1. సిరియా (దమస్కు), 1:3-5
2. పిలిష్తియా (గాజు), 1:6-8
3. ఫొనేషియా (తూరు), 1:9-10
4. ఏదోము, 1:11-12
5. అమ్మోయ, 1:13-15
6. మోయాబు, 2:1-3

B. దేవుని ప్రజలు మీద జరిగిన ప్రత్యేక దాడులు, 2:4-6:14

1. యూదా, 2:4-5
2. ఇశ్రాయేలు, 2:6-6:14 (6:14 ద్వారా ఇశ్రాయేలు మీద తీర్పు సందర్భము)

C. శిక్షకు సంబంధించిన దర్శనాలు, 7:1-9:10

1. మిడుతలు, 7:1-3
2. అగ్ని, 7:4-6
3. మట్టపు గుండు, 7:7-17
4. వేసవికాలపు పండ్లు, 8:1-14
5. దేవాలయము యొక్క నాశనము, 9:1-10

D. మెస్సయ మీద నిరీక్షణ, 9:11-15

## VIII. ప్రధాన సత్యాలు

A. దేవుని యొక్క ఉగ్రతకు మోషే నిబంధనను ఇశ్రాయేలీయు ఉల్లఘించుట వలన అని ఆమోసు జోడిస్తున్నాడు. పాతనిబంధన సమూహిక బాధ్యత మరియు వ్యక్తిగత విశ్వాసముల మధ్య ఉన్న సంబంధాన్ని మనము తెలుసుకోవాలి. ఇశ్రాయేలీయులకు ఉన్నట్లు మనకు సాంఘిక పాప సమస్య ఉంది, ఏది ఏమైనా, మన తలంపులలో తరచూ రెండు ప్రమాణాలు ఉంటాయి:

1. మన వ్యక్తిగత ప్రైవేటు జీవితాలు మరియు విశ్వాసము;
2. మన సాంఘిక, సమాజ జీవితాలు.

B. భూమియందంతట దేవుని యొక్క సర్వశక్తిమంతము ఇశ్రాయేలీ నిబంధనకు ఆవలివైపు వైపున్న దేశాల మీదికి శిక్షను రప్పించుటకు పూర్వపరమై ఉంది. ఇశ్రాయేలీయులు ఏకదేవత్వాన్ని అర్థం చేసికోడానికి ఇదే ఆధారం.

C. 2:9-12 అధ్యాయాలు, ఇశ్రాయేలీయుల మీదికి దేవుని యొక్క శిక్షను చరిత్రలోని తన కృపాకనికర కార్యాల వెలుగులో చూడాలి. ఇశ్రాయేలీయులతో దేవుని యొక్క ఎన్నిక మరియు నిబంధన తన తీవ్ర శిక్షకు వేదికను అమర్చుతున్నది. “ఎవరైకైతే ఎక్కువ ఇవ్వబడుతుందో, అక్కడ నుండే ఎక్కువ ఆశింపబడుతుంది” అనే విషయాన్ని గుర్తించుకోవాలి (చూ. లూకా 12:48)

D. 5వ. అధ్యాయం విశ్వాసం మరియు జీవితాన్ని విడదీయరానిదిగా జతచేస్తున్నది! ఆమోసు పేదలను సంపన్నవంతులు అణగద్రొక్కడాన్ని దూషిస్తున్నాడు.

E. ఇశ్రాయేలీయులు ఈ క్రిందివాటి యందు నిష్ఫలమైన నమ్మికను ఉంచారు:

1. దాని మతము (చూ. 4:4-5; 5:21-23).
2. దాని ఆర్థిక సంపద (చూ. 6:1 సగం)
3. దాని సైనిక బలగం, (చూ. 2:14-16; 6:1b, 13).

F. ఇశ్రాయేలీయుల అవిశ్వాస్యత మధ్యలో సయితము దేవుని యొక్క నిబంధన, దేవుని మెస్సయ మీద నిరీక్షణ ఉండినది, 9:8b-15.

## IX. నిర్వచింపతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు

1. “ఒక భూకంపము,” 1:1 (NASB & NIV)
2. దుర్గములు, 1:7 (NIV, “కోట”)
3. రాజదండము, 1:8 (NASB & NIV)
4. “ఏదోము రాజు ఎముకలను కాల్చి…,” 2:1 (NASB & NIV)
5. “పాదరక్షల కొరకై బీదలను,” 2:6; 8:6 (NASB & NIV)
6. “బలిపీఠపు కొమ్ములు,” 3:14 (NASB & NIV)
7. “దంతపునగరులు,” 3:15 (NIV, “దంతముముతో అలంకరింపబడిన నగరులు”)
8. “మీ పండుగ దినములను నేను అసహ్యించుకొనుచున్నాను,” 5:21 (NASB & NIV)
9. కొవ్విన పశువులు, 5:22 (NIV, “సహవాస అర్పణల ఎన్నికలు”)
10. మట్టపు గుండు, 7:7 (NASB & NIV)

11. “షోమ్రోను యొక్క దోషము,” 8:14 (NIV, “షోమ్రోను యొక్క అవమానము”)

B. వ్యక్తులు

1. నాజీరులు, 2:12
2. బాషాను ఆవులు, 4:1
3. అంగలార్చుటకు నేర్పుగలవారు, 5:16 (NIV, “అంగాలార్చువారు”)
4. *Sikkuth*, 5:26 (NIV, "గర్భగుడి")
5. *Kiyyun*, 5:26 (NIV, "పీఠము")
6. అమజ్యా, 7:10
7. యరొబాము II, 7:10
8. దీర్ఘదర్శి, 7:12

## X. దేశపటములోని ప్రదేశాలు

1. తెకోవ, 1:1
2. కర్మెలు, 1:2
3. గిలాదు, 1:3
4. గాజా, 1:6
5. అష్డోదు, 1g8
6. అష్కెలోను, 1:8
7. ఎక్రోను, 1:8
8. తేమాను, 1:12
9. బొస్రా, 1:12
10. రబ్బా, 1:14
11. బేతేలు, 4:4
12. గాల్గాలు, 4:4
13. సొదొమ, 4:11
14. బయేర్షబా, 5:5
15. హమాతు, 6:14
16. దానూ, 8:14

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఆమోసు ఒక పేద పల్లె వాసుడా లేక సంపన్న వ్యాపారా?

2. మనము వ్యక్తగత పాపమునకా లేక సామూహిక సంఘ పాపములకు బాధ్యత వహించాలా?

3. 3:2-8లో నొక్కి చెప్పిన విషయమేమిటి?

4. బేతేలు మరియు గిల్గాలు ఎందుకు ఖండింపబడ్డాయి? 4:4-5 లోని మతపరమైన కార్యము ఎందుకు ఖండింపబడింది?

5. ఇశ్రాయేలీయులు బలియర్పణలను దేవుడు ఎందుకు తృణీకరించాడు?


6. ఎందుకు 5:25-26 వ్యాఖ్యానించడానికి కష్టముగా ఉంది?

7. ఆమోసు బలియర్పణల విధానాన్ని ఖండించాడా?


8. దేవుడు తన మనస్సును మార్చుకొన్నాడా?

9. పశ్చాత్తాపము ఎలా క్షమాపణకు సంబంధించినది? (7వ. అధ్యాయం)

10. దేవుని యొక్క తీర్పు అంత్యకాలమనకు సంబంధించినదా లేక ఇహలోకపరమైనదా?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S

# పాలస్తీన



# ఓబద్యా గ్రంథానికి పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

A. ప్రవక్త పేరు పెట్టపడినది

B. ఈ పేరుకు "యెహోవా యొక్క సేవకుడు" అనే అర్థము ఉంది

C. ఇది హెబ్రీలో అతి సహజమైన పేరు (చూ. 1 రాజులు 18:3; 1 దిన. 3:12; 7:3; 8:38; 9:16,44; 12:9; 27:19; 2 దిన. 17:7; 34:12; ఎజ్రా 8:9; నెహె. 10:5; 12:25).

## II. కననైజేషను

A. ఈ గ్రంధము "అటుపిమ్మటి ప్రవక్తలు" లలో ఒక భాగమై ఉన్నది (ప్రసంగి 49:10)

B. ఇది చిన్న ప్రవక్తల "పంద్రెడుగురు" లో ఉన్నది (Baba Bathra 14b)

1. యెషయా, యిర్మీయా మరియు యెహెజ్కేలుల వలె ఇవి ఒక వ్రాతచుట్టలో సరిపోతాయి.
2. ప్రంద్రెండు తెగలకు ప్రాతినిధ్యం లేక సంస్థ యొక్క సాంకేతిక సంఖ్య.
3. గ్రంధము యొక్క కాలక్రమము యొక్క పరంపరల కోణాన్ని ప్రతిబింబిస్తున్నది

C. "పంద్రెండుగరు" లేక చిన్న ప్రవక్తల యొక్క క్రమము అనేక పండితుల ద్వారా కాలక్రమానుకరణకు జతచేయబడింది. ఏది ఏమైనా, ఈ కోణములో సమస్య ఉంది:

1. MT మరియు LXXల మధ్య మొదటి రెండు గ్రంధాలు వేర్వేరుగా ఉన్నాయి:

| MT | LXX |
|---|---|
| హోషేయా | హోషేయా |
| యోవేలు | ఆమోసు |
| ఆమోసు | మీకా |
| ఓబద్యా | యోవేలు |
| యోనా | ఓబద్యా |
| మీకా | యోనా |

2. అంతర్గిత ఆధారాలు ఆమోసును కాలక్రమంలో హోషేయా కంటె ముందు ఉంచాయి
3. యోవేలు యొక్క రచనాకాలం చాలా తర్కణకు గురియై ఉన్నది. నేనైతే ఆయనను ఓబద్యాతో పాటు ఆది పూర్వ-నిర్గమమంలో ఉంచుతాను.

## III. సాహిత్యప్రక్రియ – శాస్త్రీయ హెబ్రీ ప్రవచనా పద్యకావ్యము

## IV. గ్రంధకర్తృత్వము

A. ప్రవక్తను గురించి ఏమీ తెలియబడలేదు

B. అనేక సిద్ధాంతాలు:

1. మహాసభ 39b (తల్మాడు) 1 రాజులు 18:3-18 లో ఈయన రాజైన ఆహాబు యొక్క సేవకుడు అని చెపుతున్నది
2. సూడో-ఎపీఫానసు (ఆది సంఘము) తన “"Lives of the Prophets" లో 2 రాజులు 1:12సగం లో ఈయన రాజైన అహజ్యా (క్రీ. పూ. 842) యొక్క ఉన్నత మిలటరీ అధికారి అని చెపుతున్నాడు.
3. John Calvin యెరూషలేము నాశనమునకు ఈయన ఒక ప్రత్యక్ష సాక్షియై ఉన్నాడు అని చెపుతున్నాడు (క్రీ. పూ. 586 లో నెబుకద్నేజరు II లేక బబులోను చేత)

C. బహుశా ఈ పేరు ఒక బిరుదు అయి ఉండచ్చు.

## V. కాలము

A. ఈ గ్రంధము భాషాపరంగా యిర్మీయా 49:7-12కు సంబంధించి ఉన్నది (ఓబద్యా 1-9 వచనాలు) మరియు యోవేలు 2:32 (ఓబద్యా 10వ. వచనము)

1. E. J. Young వీటిని ఈ క్రమంలో ఉంచాడు: ఓబద్యా, యిర్మీయా
2. R. K Harrison వీటిని ఈ క్రమంలో ఉంచాడు: యిర్మీయా, ఓబద్యా (క్రీ. పూ. 450) మరియు యోవేలు (క్రీ. పూ. 400). ఇది ఈ గ్రంధము పూర్వ-నిర్గమ గ్రంధముగా చేసింది.
3. Keil వీటిని ఈ క్రమంలో ఉంచాడు: ఓబద్యా, యోవేలు, యిర్మీయా

B. ఈ గ్రంధము ఏదోము చేత యూదా దాడి మరియు యెరూషలేము యొక్క ఛేధింపుకు సంబంధించినది అని స్పష్టంటా తెలుస్తున్నది. ఇది వ్రాయబడిన కాలానికి సంబంధించి కొన్ని వీలున్న తారీఖులు:

1. రెహబాము యొక్క ఐదవ సంవత్సరములో ఐగుప్తు ఫరో అయిన షీషకు చేత యెరూషలేము ముట్టడింపబడింది, క్రీ. పూ. 922-915 (చూ. 1 రాజులు 14:25-28; 2 దిన. 12:2-10).
2. యెహూరాము పరిపాలనలో యెరూషలేము అరాబు కూటమి మరియు ఫిలిష్తీయుల చేత ముట్టడింపబడింది, క్రీ. పూ. 849-842 (చూ. 2 రాజులు 8:20సగం; 2 దిన. 21:16-17; 22:1.
3. యోవాషు పరిపాలనలో యెరూషలేము సిరియనుల చేత ముట్టడించబడింది, క్రీ. పూ. 837-800 (చూ. 2 దిన. 24:23-24).
4. అమజ్యా పరిపాలనలో ఏదోము యొక్క ఓటమి తరువాత యెరూషలేము ఇశ్రాయేలు (యోవాషు) చేత ముట్టడించబడింది (చూ. 2 రాజులు 14:7-14 (క్రీ. పూ. 842)
5. యూదా ఎదోమీయుల చేత ముట్టడించబడింది (చూ. 2 దిన. 28:17; 19:8-9; 2 రాజులు 16:1-20).
6. యెరూషలేము నెబుకద్నేజరు చేత అనేక సార్లు ముట్టడింపబడింది, క్రీ. పూ. 605, 597, 586, 582.
   a. క్రీ. పూ. 605, యెహూయాకీము పాలన (చూ. దాని. 1:1-2)
   b. క్రీ. పూ. 597, యెహూయాకీను పాలన (చూ. 2 రాజులు 24:8-17; 2 దిన. 36:9-10; యెహీజ్కేలు

c. క్రీ.పూ. 586, జిద్కియా యొక్క పాలన (చూ. 2 రాజులు 24:18-25:21; 2 దిన. 36:11-21, విలాపవాక్యము కీర్త. 137:7

d. క్రీ. పూ. 582, గెదల్యా బబులోను గవర్నరు (చూ. 2 రాజులు 25:22-26)

C. పండితుల ద్వారా ప్రతిపాదింపబడిన రెండు తారీఖులు ఉన్నాయి:

1. యెహూరాము పాలనలోని ప్రారంభకాలం (క్రీ. పూ. 849-842) ఎందుకంటే:

a. "పండ్రెండుగురు" లలో ఈ గ్రంథము యొక్క స్థానము

(1) 8వ. శతాబ్దపు సంఘీకరణము: ఆమోసు, హోషీయా, మీకా, (యోవేలు?) మరియు ఓబద్యా

(2) 7వ. శతాబ్దపు సంఘీకరణము: నహూము, హబక్కూకు మరియు జెఫన్యా

(3) పూర్వ-నిర్గమపు సంఘీకరణము: హగ్గయి, జెకర్యా మరియు మలాకీ

b. ఓబద్యా దేవాలయము యొక్క నాశనాన్ని గురించి ప్రస్తావించలేదు

c. ప్రస్తావింపబడిన దేశాలు పూర్వ-నిర్గమము, పిమ్మటి-నిర్గమమునకు సంబంధించినవి కావు

d. చెప్పబడిన పాపములు 8వ. శతాబ్ద ప్రవక్తల ద్వారా నమోదు చేయబడినవి లాగే ఉన్నాయి

e. అరామికు పదాలు, జాతీయపదాలు లేక వ్యక్తీకరణలు గాని లేవు

2. యెరూషలేము మీద నెబూకద్నేజరు II యొక్క దాడి యొక్క ఆధునిక తారఖుకు సంబంధించినవి

a. 11-14 వచనాలు క్రీ. పూ. 586 లో యెరూషలేము యొక్క పతనమునకు సరిపోతున్నట్లున్నాయి

b. ఈ దండయాత్రలో ఏదోము పాల్గొనినది

(1) యూదా పతనం పట్ల హర్షించింది

a) కీర్త. 137:7

b) విలా. 2:15:17; 4:21

c) యెహె. 36:2-6

d) 1 ఎజ్రాస్ 4:45,50

(2) యూదా పతనానికి సహాయపడింది

a) యెహె. 25:12-14

b) యెహె. 35:1-15

## VI. చారిత్రిక వాతావరణము

A. ఏదోము, ప్రవచనానికి ఉద్దేశ్యము, 1-9, 18, 21

1. ఏదోము మృతసముద్రనకు ఉన్న దేశము, ఇది యాకోబు సహోదరుడు ఏశావు నుండి వచ్చింది (చూ. ఆది. 25:29; 32-33). ఏదోముకు అర్థము "ఎరుపు" కాగా ఏశావుకు అర్థం "రోమములు గల" (చూ. ఆది. 25:25, 30).

2. ఇశ్రాయేలు ఏదోమును గౌరవించాలని ఆదేశింపబడింది (చూ. ద్వితీ. 23:7)

3. ఇశ్రాయేలు మరియు ఏదోముకు ఎప్పుడూ సమస్యలు ఉండేవి:

a. సంఖ్యా. 20:14-21

b. న్యాయా. 11:16-17

c. 1 సమూ. 14:47-48

d. 2 సమూ. 8:14

e. 1 రాజులు 11:14-25

f. 2 రాజులు 14:22; 16:5-6

g. 2 దిన.. 20:10-30; 21:8సగం

h. ఆమోసు 1:6, 9

4. ఏదోముకు విరోధంగా ఇతర ప్రవచనాలు:

a. యెషయా 34:5సగం; 63:1సగం

b. యిర్మీయా 49:7-22

c. విలా. 4:21-22

d. యెహె. 26:12సగం; 35:1సగం; 36:2-6

e. ఆమోసు 1:11-12

5. ఏదోము ఖండించబడింది, ఎందుకంటే:

a. దాని గర్వము, 3-4 వచనాలు

(1) భౌగోళిక పరమైన భద్రతలో

(2) రాజకీయ పొత్తులు మరియు మిలటరీ బలము నందు

(3) వాణిజ్య సంపదలో

(4) శాస్త్రీయ జ్ఞానము నందు

b. తన సమీప బంధువు యూదాను దూరపరచడంలో, 10-14 వచనాలు

(1) యెరూషలేము పతనము పట్ల ఆనందము (విలా. 2:15-17; 4:21)

(2) సహాయం చేయడానికి నిరాకరించడం (15వ. వచనము)

(3) శత్రువులకు చురుకుగ మద్దతు ఇవ్వడం (14వ, వచనము)

(4) యూదా సంపదను తీసికోవడం (యిర్మీయా 13:19)

c. యెహోవా యొక్క దాని తృణీకరణము మరియు ఉపేక్ష (16వ. వచనము)

B. దేవునికి మరియు ఆయన ప్రజలకు విరోధంగా తిరుగుబాటు చేసిన అన్ని జాతులకు ఏదోము ఒక చిహ్నము, 15-21 వచనాలు (చూ. కీర్త. 2).

C. చారిత్రాత్మకంగా నెరవేర్చబడిన సాధ్యమగు ప్రవచనాలు

1. యెరూషలేము పడగొట్టబడిన తరువాత దాదాపు 5 సంవత్సరాలకు క్రొత్త బబులోను ద్వారా ఏదోము నాశనముకాబడుట, క్రీ. పూ. 480.

2. పెట్రా నుండి ఏదోముకు బదులు దాదాపు క్రీ. పూ. 550-449లో నబాటీను అరాబ్బును ఉంచింది (చూ. మలాకీ. 1:2-5). పరిసరాల ప్రాంతాల శత్రవుల జాబితాలో ఏదోమును నెహెమ్యా ప్రస్తావించలేదు కాని దీనికి బదులు ఆరాబు తెగలను ప్రస్తావించింది. ఏదోము నెగేవ్ కు వెళ్ళింది.

3. క్రీ.పూ. 312 లో అలెగ్జాండరు యొక్క సైన్యాధిపతి, యాంటిగొనస్ చేత ఏదోము ఓడింపబడుట. (చూ. 1 మకాబీస్ సెకలస్)

4. క్రీ. పూ. 175 ప్రాంతంలో ఏదోము యూదా మకాబియస్ చేత నెగేవ్ లో ఓడింపబడుట (చూ. 1 మెకాబీస్ 5:3,15; 2 మెకాబీస్ 10:15; Josephus యొక్క *Antiquities of the Jews* (యాంటిక్విటీస్ ఆఫ్ ది జూస్) 12:8:1; 13:9:1
5. క్రీ. పూ. 125 లో John Hyrcanus ద్వారా ఏదోము యూదాతత్వాన్ని గైకొనమని బలవంతము చేయుట. ఇప్పుడు వీరు ఇదూమీయులు అని పిలువబడుతున్నారు.
6. రోమా సైనికాధికారైన తీతు క్రీ.శ. 70లో ఇదూమీయుల ప్రభావాన్ని పూర్తిగా నాశనము చేశాడు.

## VII. సాహిత్యభాగాలు

క్లుప్త బాహ్యారేఖ "యోవేలు, ఓబద్యా, యోనా, మీకా" శీర్షికల మీద Allen, పే. 142 ద్వారా వ్రాయబడిన *The New International Commentary* (ది న్యూ ఇంటర్నేషనల్ కామెంటరీ) నుండి తీసికొనబడింది.

A. ఏదోను యొక్క నాశనం (2-9)
   1. ఏదోము పతనము (2-4)
   2. ఏదోమును పూర్తిగా పడగొట్టడం (5,6)
   3. ఏదోము యొక్క పొత్తు మోసం (7)
   4. ఏదోము జ్ఞానము, యోధులను పోగొట్టుకొనడం (8,9)

B. ఏదోము యొక్క తప్పుడు పనులు (10-14, 15b)
   1. ఏదోము యొక్క సహోదర రాహిత్యము (10, 11)
   2. ఏదోము యొక్క అసహాసము (12)
   3. ఏదోము యొక్క అతిక్రమము (13)
   4. ఏదోము యొక్క సహకారం మరియు రాబోవు ప్రాయశ్చిత్తము (14, 15b)

C. యెహోవా దినమందు ఏదోము (15b, 16^21)
   1. యెహోవా దినము (15a, 16)
   2. సశేషించిన వారి యొక్క పాత్ర (17,21)
   3. యూదీయుల అగ్ని మరియు ఏదోమీయుల పరిగ దుబ్బు (8)
   4. భూమిని తిరిగి పొందుట (19, 20)

## VIII. ప్రధాన సత్యాలు

A. దేవుని శత్రువులు మరియు దేవుని ప్రజల యొక్క శత్రువులు శిక్షింపబడుతారు. ఏదోము ఒకరకమైన తిరుగుబాటు, అవిశ్వాసము కలిగిన దేశము (చూ. 15వ. వచనము)

B. దేవుడు తన ప్రజలను తన నిబంధన వాగ్ధానాల మేరకు మహిమపర్చుతాడు. తన ప్రజల ప్రజల పట్ల పరిశుద్ధత యెహోవా యొక్క గురిగా ఉంది.

C. చారిత్రిక వాతావరణము తల్లక్రిందులు కాబోతున్నది. ఏదోము నాశనము చేయబడుతుంది; దేవుని ప్రజలు ఆశీర్వదింపబడుతారు.

## IX. నిర్వచింపతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనములు

1. "పక్షిరాజు గూడంత ఎత్తున," 1:4 (NIV, "నీ గూడును నక్షత్రముల మధ్యన కట్టుకొనుము")
2. "నీ సహోదరులైన యాకోబుకు నీవు చేసిన బలత్కారము..." 1:10 (NASB & NIV)
3. "యెరూషలేము మీద చీట్లు వేసిన" 1:11 (NASB & NIV)
4. "యెహోవా దినము వచ్చుచున్నది" 1:15 (NASB & NIV)

B. వ్యక్తులు


1. ఏశావు, 1:8


## X. దేశపటముల ప్రదేశములు

1. ఏదోము, 1:1
2. తేమాను, 1:9
3. సీయోను పర్వతము, 1:17
4. నెగేవ్, 1:19, 20 (లేక "నేగెబ్")
5. షెఫేలా, 1:19 (NIV, "పర్వతపాదాలు")
6. గిల్లాదు, 1:19

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఓబద్యా గ్రంథము యొక్క ముఖ్య సిద్ధాంతము ఏది?
2. ఎందుకని ఏదోము చాలా తీవ్రంగా శిక్షింపబడింది?
3. జాతులకన్నిటికి ఎందుకు ఏదోము ఒక గుర్తుగా ఉంచబడింది?
4. క్రొ.ని. లో ఓబద్యా సూచించబడిందా లేక ఉదహరించబడిందా?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు



పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# యోనా గ్రంధానికి పరిచయం

## I. గ్రంధము యొక్క పేరు

A. ఈ గ్రంధమునకు ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది

B. ఈ పేరునకు "పావురము" అనే అర్థము కలదు. ఇది ఇశ్రాయేలు జాతి యొక్క చిహ్నము:

1. కీర్తనాకారుని ద్వారా నిశ్చితమైనదిగా ఉపయోగింపబడింది, కీర్త. 68:13; 74:19,
2. హోషీయా ద్వారా వ్యతిరేకంగా ఉపయోగింపబడింది, 7:11,
3. పరమగీతము ద్వారా ఒక వాత్సల్యమైన సాదృశ్యముగా ఉపయోగింపబడుట, 2:14; 5:2; 6:9.

## II. కననైజేషను

A. ఈ గ్రంధము "పిమ్మటి ప్రవక్తలు" లో ఒక భాగమై ఉంది (ప్రసంగి 49:10)

B. ఇది పండ్రెడుగురిలో మొదటిది, చిన్న ప్రవక్తల సమ్మేళనము (Baba Bathra 14b)

1. యెషయా, యిర్మీయా మరియు యెహెజ్కేలుల వలె ఇవి ఒక వ్రాతచుట్టలో సరిపోతాయి.
2. ప్రండ్రెండు తెగలకు ప్రాతినిధ్యం లేక సంస్థ యొక్క సాంకేతిక సంఖ్య.
3. గ్రంధము యొక్క కాలక్రమము యొక్క పరంపరల కోణాన్ని ప్రతిబింబిస్తున్నది.

C. ''పండ్రెండుగురు'' లేక చిన్న ప్రవక్తల యొక్క క్రమము అనేక పండితుల ద్వారా కాలక్రమానుకరణకు జతచేయబడింది. ఏది ఏమైనా, ఈ కోణములో సమస్య ఉంది:

1. MT మరియు LXXల మధ్య మొదటి రెండు గ్రంధాలు వేర్వేరుగా ఉన్నాయి:

| MT | | LXX |
|---|---|---|
| హోషీయా | | హోషీయా |
| యోవేలు | | ఆమోసు |
| ఆమోసు | | మీకా |
| ఓబద్యా | | యోవేలు |
| యోనా | | ఓబద్యా |
| మీకా | | యోనా |

2. అంతర్గిత ఆధారాలు ఆమోసును కాలక్రమంలో హోషీయా కంటె ముందు ఉంచాయి
3. యోవేలు యొక్క రచనాకాలం చాలా తర్కణకు గురియై ఉన్నది. నేనైతే ఆయనను ఓబద్యాతో పాటు ఆది పూర్వ-నిర్గమమంలో ఉంచుతాను.

## III. సాహిత్యప్రక్రియ

A. ఇది మిగిలిన ప్రవక్తల కంటె భిన్నంగా ఉంది. 2:2-9 వచనాలకు తప్ప ఇది ఒక గద్యకావ్యమై ఉంది.

B. యోనా ప్రక్రియ మీద చాలా తర్కణ ఉంది. చాలామంది పండితులు ఈ గ్రంథము యొక్క అద్భుత, ప్రవచనాత్మక మరియు సిద్ధాంతపరమైన అంశాలమీద సంతృప్తికరంగా లేరు. కొంతమంది దీనిని ఇలా చూస్తున్నారు:

1. రూపకాలంకారము
2. ఉపమానాలు (చమత్కారాలను ఉపయోగించి)
3. టైపోలజీ

C. తన తండ్రి పేరు లాగానే యోనా పేరు కూడా హెబ్రీలో అరుదైన పేరు. 2 రాజులు 14:25 లో ఒక వ్యక్తి మరియు తండ్రి ఈ పేర్లతో ప్రస్తావించబడ్డారు. ఈయన యరొబాము II కాలంలో నివసించాడు (క్రీ. పూ. 783-743). యేసు యోనాను ఒక చారిత్రాత్మక వ్యక్తి వలె సూచించాడు, మత్తయి 12:39-40; 16:4 మరియు లూకా 11:29.

D. ఒక యోగి తన సిద్ధాంతపరమైన సత్యాల కొరకు యోబు వలె యోనాను కూడా వ్రాసి మరియు/లేక విస్తరించి ఉండే అవకాశమున్నది. చాలా ప్రవచ గ్రంథాలలో ప్రవక్త యొక్క సందేశాలను వ్రాశారు కాని యోనాలో మాత్రము కేవలం 3:4 వచనములో ఐదు పదాల ప్రవచనాత్మక సందేశాన్ని మాత్రమే వ్రాశారు.

## IV. గ్రంథకర్తృత్వము

A. ప్రవక్తే గ్రంథకర్త. ఈయన 1:1 వచనములో ఇతర చిన్న ప్రవక్తల వలె ప్రస్తావించబడ్డాడు.

B. యోనా మరియు ఆయన తండ్రి అమిత్తయి, హెబ్రీలో అరుదైన పేర్లు; రెండూ 2 రాజులు 14:25 లో చెప్పబడ్డాయి. ఈయన నజరేతు దగ్గరలో ఉన్న గిత్తహెఫరు నుండి యరొబాము II కొరకు ఉండిన ప్రవక్త.

C. ఒక హెబ్రీ సన్యాసి యోబు వలె ఒక చారిత్రాత్మక వ్యక్తి యొక్క జీవితాన్ని తీసికొని ఒక సిద్ధాంతపరమైన సత్యాన్ని తెలియజేయుటకు దానిని వివరించి ఉండే అవకాశముంది. యోనా ఇశ్రాయేలు రాజు చేత పిలువబడి తనను తాను సంరక్షించుకొనుటను గురించి ఇశ్రాయేలు సైన్యానికి బోధింపమని అడిగి ఉండచ్చు. యోనా ఒక ఉత్తరదిశ రాజుకు సంబంధించిన లేఖకుడు/ప్రవక్త. ఇది ఆయన ఈ గ్రంథములో ఇంత వ్యతిరిక్తమైన వ్యక్తిగా కనిపించాడో తెలియజేస్తున్నది. ఒకవేళ ఒక సన్యాసి ఈ ప్రతిఘటనను విని, విశ్వజనీన సూచనలను చూసి, యోనా అనుభవాలను వ్రాసి ఉండచ్చు (John Harris, ETBU, 1998).

## V. కాలము

A. 2 రాజులు 14:25 ప్రకారం గ్రంథకర్త ఒకవేళ యోనా అయితే అప్పుడు ఇది వ్రాయబడిన కాలము క్రీ. పూ. 612 లొ నెనెవె పతనానికి ముందు కాగల వీలుంది, మరియు యరొబాము II పరిపాలన కాలం (క్రీ. పూ. 783-743) ప్రతిపాదించబడింది.

B. తరచూ యోనా చాలా ఆలస్యంగా వ్రాయబడిందిని చెప్పబడుతుంది, దీనికి సహజంగా ఈ క్రింది ఆధారాలు ఉన్నాయి:

1. భౌష్యత్తును గురించిన ప్రవచనాన్ని త్రోసిపుచ్చుట,

2. ఒక చరిత్రవలె ఈ గ్రంధములోని మానవాతీత అంశాలను త్రోసిపుచ్చుట,
3. ఇది పూర్వ-నిర్గమము యొక్క జాత్యహంకారాన్ని మరియు మినహాయింపువాదాన్ని చెప్పుతున్నదనే ఊహాభావం

VI. **చారిత్రిక వాతావరణము** – నెనెవె యొక్క పశ్చాత్తాపానికి అష్షూరు చరిత్రలో రెండు వీలగు తారీఖులు ఉన్నాయి.

1. అదాదు నిరారి III (క్రీ. పూ. 810-783) పరిపాలన కాలంలోని ఏకదేవత్వము పట్ల ఉన్న వైఖిరి
2. అషర్దాను III (క్రీ. పూ. 771-754) పరిపాలన కాలంలో అష్షూరులోని గొప్ప తెగులు

## VII. సాహిత్యభాగాలు

A. అధ్యాయాల విభజనలు సంఘటనల క్రమాభివృద్ధిని చూపుతున్నాయి

B. క్లుప్త బాహ్యరేఖ

1. 1వ. అధ్యాయం – దేవుని చిత్తాన్ని త్రోసిపుచ్చి దాని స్థానంలో యోనా చిత్తాన్ని ఉంచుట. దేవుడు గెలుచుట!
2. 2వ. అధ్యాయం – యోనా పశ్చాత్తపడుట (పద్యము భూతకాలంలో వ్రాయబడి, యెరూషలేములోని దేవాలయము యొక్క ఆరాధనను చిత్రిస్తున్నది)
3. 3వ. అధ్యాయం – దేవుని చిత్తము స్వీకరించబడుట. నెనెవె యొక్క పశ్చాత్తాపము
4. 4వ. అధ్యాయం – యోనా వైఖిలి మరియు కార్యానికి భిన్నంగా దేవుని యొక్క స్వభావం బయలుపరచబడుట.

## VIII. ప్రధాన సత్యాలు

A. ఈ గ్రంధములో అన్యులు మత భయభక్తులు ఉండగా ప్రవక్త తిరుగుబాటుదారుడుగా ఉన్నాడు

1. నావికులు
2. నెనెవె

B. 3:10 మరియు 4:11 వచనాలలో అన్యుల పట్ల దేవుని ప్రేమ స్పష్టంగా కనిపిస్తున్నది. దేవుడు కేవలం మానవులను మాత్రమే కాక జంతువులను కూడా ప్రేమిస్తున్నాడు, 4:11

C. హేయమైన, క్రూరమైన అష్షూరీయులు దేవుని యెడల వారి పశ్చాత్తాపము, విశ్వాస్యతలను బట్టి అంగీకరించబడ్డారు, 3:5-9. వారు యూదులుగా మారవలసిన అవసరము లేదు.

D. లోకానికి ఇశ్రాయేలీయులు యాజకరాజ్యంగా దేవుడు ఇశ్రాయేలీయులను పిలిచిన దానికి యోనా ఒక గుర్తుగా ఉన్నాడు (చూ. ఆది. 12:3; నిర్గ. 19:4-6. ఇశ్రాయేలీయుల సువార్త పరిచారకులు మరియు విమోచింపబడిన వారుగా ఉండడానికి బదులు జాతీయవాదులు, మినహాయింపు వాదులుగా మారిపోయారు.

## IX. నిర్వచించతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు

1. “గొప్ప మత్స్యము ఒకటి యెహోవా నియమించాడు” 1:17 (NIV, “...ఒక గొప్ప మత్స్యమును ఉంచాడు”)
2. షియోలు 2:2 (NIV, “సమాధి”)
3. కూపము 2:6 (NASB & NIV)
4. “దేవుడు చూచి పశ్చాత్తప్తుడై”, 3:10 (NIV, “ఆయన కనికరపడెను”)
5. “కృపాకనికరాలు” (*hesed*), 4:2 (NIV, “అధికమైన ప్రేమ”)
6. “యెహోవా సొరచెట్టునొకటి నేర్పరచి, 4:6 ...ఒక పురుగును, 4:7 ...ఒక గాలి, 4:8 (NIV, “సిద్ధంచేసి”)
7. “కుడియెడములు ఎరగని జనమును”, (NASB & NIV)
8. “బహు జంతువులును”, 4:11 (NIV, “అలాగే అనేక పశువులును”)

B. వ్యక్తులు


1. అమితియి 1:1
2. “ఆకాశమందుండు దేవుడు” 1:9

## X. దేశపటమందుండు ప్రదేశాలు

1. నెనెవె, 1:2
2. తర్షీషు, 1:3
3. యొప్పే, 1:3

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. యోనా చారిత్రాత్మకమైన వ్యక్తియై ఉన్నాడా?
2. యోనా ఎందుకు నెనెవే వెళ్ళడానికి ఇష్టపడలేదు?
3. గొప్ప మత్స్యము వ్యాఖ్యానించడానికి ఈ గ్రంథములోని ప్రధాన అంశమా? ఎందుకు లేక ఎందుకు కాకూడదు?
4. దేవుని స్వభావాన్ని వివరించండి. (1:9; 4:2)
5. ప్రధాన పాత్ర యోనానా లేక దేవుడా? ఎందుకు?
6. ఇశ్రాయేలీయులకు ఈ గ్రంథములో ఏ సందేశము కలదు? యోనా ఇశ్రాయేలీయుల వలె ఉన్నాడా?
7. ఈ గ్రంథాన్ని యేసు ఎలా ఉపయోగించుకొన్నాడు? (చూ. మత్తయి 12:38-45)


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# మీకా గ్రంథానికి పరిచయం

## I. గ్రంథము యొక్క పేరు

A. ఈ గ్రంథానికి దీని ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. ఈయన పేరు మీకాయ, దీని పొట్టి రూపకమే మీకా (న్యాయా. 17:1,4; 1 రాజులు 22:13) దీని అర్థము "యెహోవా వంటి వాడెవడు."

## II. కననైజేషను

A. ఈ గ్రంథము "పిమ్మటి ప్రవక్తలు" లో ఒక భాగమై ఉంది (ప్రసంగి 49:10)

B. ఇది పండ్రెడుగురిలో మొదటిది, చిన్న ప్రవక్తల సమ్మేళనము (Baba Bathra 14b)

1. యెషయా, యిర్మీయా మరియు యెహెజ్కేలుల వలె ఇవి ఒక వ్రాతచుట్టలో సరిపోతాయి.
2. ప్రండ్రెండు తెగలకు ప్రాతినిధ్యం లేక సంస్థ యొక్క సాంకేతిక సంఖ్య.
3. గ్రంథము యొక్క కాలక్రమము యొక్క పరంపరల కోణాన్ని ప్రతిబింబిస్తున్నది.

C. ''పండ్రెండుగరు'' లేక చిన్న ప్రవక్తల యొక్క క్రమము అనేక పండితుల ద్వారా కాలక్రమానుకరణకు జతచేయబడింది. ఏది ఏమైనా, ఈ కోణములో సమస్య ఉంది:

1. MT మరియు LXXల మధ్య మొదటి రెండు గ్రంథాలు వేర్వేరుగా ఉన్నాయి:

| MT | | LXX |
|---|---|---|
| హోషేయా | | హోషేయా |
| యోవేలు | | ఆమోసు |
| ఆమోసు | | మీకా |
| ఓబద్యా | | యోవేలు |
| యోనా | | ఓబద్యా |
| మీకా | | యోనా |

2. అంతర్గిత ఆధారాలు ఆమోసును కాలక్రమంలో హోషేయా కంటె ముందు ఉంచాయి
3. యోవేలు యొక్క రచనాకాలం చాలా తర్కణకు గురియై ఉన్నది. నేనైతే ఆయనను ఓబద్యాతో పాటు ఆది పూర్వ-నిర్గమమంలో ఉంచుతాను.

## III. సాహిత్య ప్రక్రియ

A. మత సిద్ధాంతాన్ని బట్టి ఇది ఆమోసు వలె ఉన్నప్పటికి, దీని శైలి అలా లేదు. ఇది ఆమోసు వంటి అందమైన పద్యకావ్యము కానప్పటికి, ఇందులో ఎంతో శక్తివంతమైన సత్య వ్యాఖ్యలు ఉన్నాయి.

B. ఇది తీర్పు సందేశాలకు పేరెన్నికలిగి, పరివర్తన కాకుండా పునరుద్ధణ ప్రక్క ప్రక్కనే ఉంచబడింది. సత్యము రెండు రంగులలో చిత్రించబడింది, నలుపు/తెలుపు!

C. ప్రవక్త నిబంధన దేవుని నుండి వచ్చిన బలమైన, ఆవేశపూరితమైన, లోతైన సందేశాలను అందించాడు!

D. మీకా ఒక భౌష్యత్తును గురించి తెలిపే ఒక ప్రవక్త:

1. అష్షూరు చేతిలో షోమ్రోను పరాజయం పొందడం, 1:5-7; 6:9-16
2. బబులోనుకు యెరూషలేము లొంగిపోవడం, 1:9-16; 3:12; 4:10-12; 6:9-16
3. దేశభ్రష్టులైన యూదా ప్రజలు తిరగి రావడం, 2:12-13; 5:5b-9; 7:7-20
4. మెస్సయ యొక్క జన్మస్థానము, 5:2 మరియు తన విశ్వవ్యాప్తక రాజ్యము, 5:4
5. అన్యజనులు విశ్వాసములోనికి రావడం, 4:1-5

## IV. గ్రంధకర్తృత్వము

A. శాస్త్రీయంగా మోరెషెత్గతు నుండి వచ్చిన ప్రవక్త అయిన మీకా ప్రవచనాలన్నిటికి గ్రంధకర్త వలె చూడబడుతున్నాడు.

B. ఆధునిక పండితులు మీకా గ్రంధాన్ని అనేక గ్రంధకర్తలకు విభజించడానికి ప్రయత్నించారు, మోషే రచనలను కూడా ఇలా చేశారు. ఏదిఏమైనప్పటికి, ఈ గ్రంధము ఏకీకరణము కలదని ఇందులో అంతర్గిత ఆధారాలు ఉన్నాయి:

1. చాలా అధ్యాయాలు "ఆలకించుడి" (*shema*, చూ. ద్వితీ. 6:4) అనే హెబ్రీ పదంతో ప్రారంభమవుతున్నాయి, 1:2; 3:1; 6:1.
2. "గొఱ్ఱెల కాపరులు"/"గొఱ్ఱెలు" అనే సాదృశ్యపదాలు 2:12, 3:2-3; 4:6; 5:1సగం; 7:14 వచనాలంతటా కనిపిస్తాయి.
3. గ్రంధమంతా ఎనిమిదవ శతాబ్దపు ప్రవక్తల పదాల సూచనలు ఇవ్వబడ్డాయి (చూ. యెషయా 1:2-4 తో 4:1-3 చూడుము).

C. మీకా, చాలా కోణాలలో, ఆమోసు యొక్క వ్యక్తిగత మరియు సందేశాలకు దగ్గరగా ఉంది. వారి స్వస్థలాలు ఒకదానికొకటి కేవలం ఇరవై మైళ్ళ దూరంలో మాత్రమే ఉండేవి. వారిద్దరూ కూడా యెషయా లాగా రాజుల యొక్క రాజకీయ మరియు బలపోరాటాలలో జోక్యచేసికొనలేదు.

## V. కాలము

A. 1వ. అధ్యాయం, 1వ. వచనము మీకా యొక్క పరిచర్య యొక్క విస్తృతి మరియు కాలాన్ని తెలుపుతున్నది: "యోతాము, ఆహాజు, హిజ్కియా అను యూదా రాజుల రోజులలో".

B. యిర్మీయా 26:18 ఆయన హిజ్కియా పరిపాలన కాలములో ప్రవచించినాడని తెలుపుతున్నది.

C. 1:1 వచనము షోమ్రోనును అలాగే యెరూషలేమునును ఉద్దేశించి ఉండగా, 6:1-16 ఇశ్రాయేలు యొక్క పతనాన్ని ప్రవచిస్తున్న న్యాయాస్థాన దృశ్యముగా ఉంది కనుక ఈయన క్రీ. పూ. 722 లో షోమ్రోను పతనానికి ముందే ప్రవచించి ఉండినాడు.

D. తన పరిచర్య షోమ్రోను పతనాన్ని దాటి కూడా పోయింది. ఈ గ్రంథము చూడడానికి తన పరిచర్య కాలములోని ప్రసంగాలన్ని సేకరణగా ఉంది.

## VI. చారిత్రిక వాతావరణము

A. మీకా 8వ. శతాబ్దపు ప్రవక్త, ఈయన తన సమకాలీన యెషయాతో కలసి దక్షణదిశ రాజ్యములో పరిచర్య చేశాడు.

B. ఇది సంపద మరియు సైనికాభివృద్ధి జరుగున్న కాలము. అక్కడ ఎక్కువుగా మతపరమైన కార్యాలు జరుగుతుండేవి కాని ఇవన్నీ యెహోవా పేరును ఉపయోగించుకొని కనానీయుల సంతానసాఫల్య ఆచారాలుగా ఉండేవి.

C. తిగ్లాత్పిలేసరు III యొక్క శక్తివంతమైన నాయకత్వము క్రింద అష్షూరు సామ్రాజ్యము విస్తరించుచున్నప్పుడు దెబ్బకొట్టబడింది.

D. పూర్తి వివరణాత్మక వివరాల కొరకు యెషయాలో ఇవ్వబడిన చారిత్రాత్మక సంగ్రమును చూడండి.

## VII. సాహిత్యభాగాలు

A. ఈ గ్రంథము ఆకస్మిక మార్పులకు ప్రత్యేకము: 2:5,12; 3:1; 6:6-8; 7:14-15. గ్రంథకర్త తీర్పు నుండి రక్షణ దేవోక్తులకు వచ్చేశాడు, 2:12-13 తో 2:10-11 ను పోల్చిచూడండి.

B. ప్రధాన బాహ్యరేఖ

1. దేవుని ప్రజల మీదికి రాబోతున్న న్యాయవిధి, 1:1-16
   - a. ఉత్తరము యొక్క దేశభ్రష్టత, 1:5-7
   - b. దక్షణము యొక్క దేశభ్రష్టత, 1:9-16 (3:12)
2. దేవుని ప్రజల యొక్క శిక్ష మరియు పునురుద్దరణ, 2:1-13
   - a. సంపన్నుల సాంఘిక పాపములు, 1:11
   - b. భౌష్యత్తు యొక్క నిరీక్షణ, 12-13
3. దేవుని యొక్క ప్రజల నాయకత్వాన్ని ఖండించుట, 3:1-12
   - a. పౌరసంబంధ నాయకులు, 1-4, 9, 11
   - b. ప్రవక్తలు, 5-7, (యధార్ధమైన ప్రవక్త, 8వ. వచనము), 11
   - c. యాజకుడు, 11
   - d. పర్యావసానాలు, 12 (4:10)
4. దేవుని ప్రజల పునరుద్ధరించబడిన భౌష్యత్తు మహిమ, 4-5
   - a. జాతులన్నిటికి సర్వజనీన ఆహ్వానము, 4:1-5
   - b. కుంటి, అణగద్రొక్కబడినవార, బలహీనులకు ఆహ్వానము, 4:6-8
   - c. విశ్వసించిన సమాజము దాడికి గురకాబడుట అయితే గెలుపొందుట, 4:9-13
   - d. మెస్సయ యొక్క రాకడ, 5:1-5a

e. అష్షూరు మీద భౌష్యత్తులో విజయము, 5:5b-9

f. దేవుని ప్రజల యొక్క ప్రస్తుత న్యాయవిధి, 5:1, 10-15

5. దేవుడు తన ప్రజలను న్యాయస్థానమునకు తీసికొని వచ్చుట, 6

a. దేవుని కొరకు ప్రవక్త మాట్లాడడం, 1-5

b. దేవుని ప్రజలు స్పందించుట, 6-7

c. దేవుని కొరకు ప్రవక్త సమాధానమియ్యుట, 8

d. దేవుని యొక్క న్యాయశిక్ష తన ప్రజల యొక్క పట్టణము మీదికి వచ్చుట: యెరూషలేము మరియు/లేక షోమ్రోను కానీ కావచ్చు, 9-16

6. దేవుని ప్రజలకు దేవుని యొక్క ఖండిపు మరియు వాగ్ధానము చేసిన ఆశీర్వాదాలు కొనసాగుతుండట, 7

a. దేవుని ప్రజలు సాంఘికపరమైన పాపములు చేస్తూనే ఉండుట, 1-6

b. దేవుని ప్రజల యొక్క భౌష్యత్తు నాయకుడు దేవుని వలె ఉండుట, 14-20

## VIII. ప్రధాన సత్యాలు

A. మీకా, ఆమోసు లాగానే, సంపన్నులు మరియు అధికారుల యొక్క సాంఘిక పాపములను ఖండించాడు.

B. మీకా, హోషీయా లాగానే, ప్రక్తలు మరియు యాజకుల మత భ్రష్టతను ఖండించాడు (3:11)

C. మీకా ఇశ్రాయేలీయుల మరియు యూదుల ఇద్దరి పతనము మరియు దేశబహిష్కరణలను గురించి ప్రవచించాడు, ఎందుకంటే వారిద్దరూ విగ్రహారాధన మరియు నిబంధన ఉల్లంఘున చేశారు.

D. దేవుని న్యాయవంతుడు, తన ప్రజలు శిక్షింపబడాలి. దేవుడు తన నిబంధన పట్ల విశ్వసనీయుడు కూడా, తన ప్రజలు (శేషించిన) విమోచింపబడి, పునరుద్ధరించబడుతారు.

E. దేవుడు తన ప్రజలు తన లక్షణాలను ప్రతిబింబించాలని ఆశిస్తున్నాడు, 6:8, అంతేకాని విశ్వాసరహితమైన సాంప్రదాయాలను కాదు (6:6-7).

F. బేత్లెహేము నందు జన్మించబోయే రాబోవు మెస్సయ ద్వారా ఇశ్రాయేలు, యూదులు మరియు విశ్వసించిన అన్యులు ఆశీర్వదించబడబోతున్నారు (5:2). ఈ క్రొత్త నాయకుడు యెహోవా వలె ఉండబోతాడు (7:18-20).

## IX. నిర్వచింపతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనములు

1. "పర్వతములు కరిగిపోవును" 1:4 (NASB & NIV)
2. "దానికి తగిలిన గాయములు మరణకరములు" 1:9 (NASB & NIV)
3. ఎగతాళి 2:4 (NASB & NIV)
4. "నా ప్రజల మాంసమును భుజించుచు" 3:3 (NASB & NIV)

5. దైవోక్తి 3:6 (NASB & NIV)
6. "చేను దున్నబడునట్లు సీయోను దున్నబడును" 3:12 (NASB & NIV)
7. "జనులు...అన్యజనులు వత్తురు..." 4:1-2 (NASB & NIV)
8. "వారు తమ ఖడ్గమలును నాగటి నక్కులుగాను" 4:3 (NASB & NIV)
9. "పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్ష మగుచుండెను" 5:2 (NIV, "పురాతన కాలము నుండి ఎవరిపైతే పాత మూలముగా ఉండినదో")
10. "నా పాపపరిహారమునకై నా గర్భ ఫలమును నేనిత్తునా" 6:7 (NASB & NIV)
11. తప్పు త్రాసు తప్పురాళ్ళు (6:11 (NIV, "అబద్ధ తూకాలు")
12. "వారి పాపములన్నిటిని సముద్రపు అగాధములలో నీవు పడవేతువు" 7:19 (NIV, "మన దోషములన్నిటిని సముద్ర అగాధములోనికి విసరివేయుదువు")

B. వ్యక్తులు


1. నిమ్రోదు, 5:6
2. బాలాకు, 6:5
3. బిలాము, 6:5
4. ఒమ్రీ, 6:16


## X. దేశపటముల ప్రదేశములు

షోమ్రోను, 1:5
యెరూషలేము, 1:5
లాకీషు, 1:13
మోరేషెత్గతు, 1:14
సీయోను పర్వతము, 4:7
6. బేత్లెహేము ఎఫ్రాతా, 6:2
7. నిమ్రోదు దేశము, 5:6
8. షిత్తీము, 6:5
9. గిల్గాదు, 6:5
10. బాషాను
11. గిల్లాదు

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. 1:8-16 లోని అంగల్పారు ఆచారాలను పట్టిక చేయుము.
2. ప్రవచన నిర్మాణాలు ఆరు కూడా (వాగ్దాన దేవోక్తులు, న్యాయస్థాన దృశ్యము, విచారము/దుఃఖము) మీకాలో ఇవ్వబడ్డాయి, ఉదాహరణలు ఇవ్వుము.
3. మీకా ఆమోసు లాగా ఎలా ఉంది?
4. మీకా ఎందుకు యిర్మీయా 26:18లో ఉదహరించబడింది?
5. ఎవరి కొరకు 5:10-15 వచనాలు చెప్పబడ్డాయి?
6. 7:18-20 లో దేవుని తన ప్రజల కొరకు చేయబోతున్న కార్యాలను పట్టిక చేయండి.


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# నహూము గ్రంధమునకు పరిచయం

## I. గ్రంధము యొక్క పేరు

A. ఈ గ్రంధానికి ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. ఆయన పేరుకు “ఓదార్పు” లేక “కనికరము” అని అర్ధము (చూ. యెషయా 57:18).

## II. కననైజేషను

A. ఈ గ్రంధము యొక్క రచనా నిడివిని బట్టి ఇది చిన్న ప్రవక్తలలో ఒక భాగమైనది.

B. అవి “పంద్రెండు” అని పిలువబడ్డాయి. అవన్ని ఒక చేతి చుట్టగ్రంధములో సరిపోయాయి కనుక బహుశా అవిన్ని ఒకటిగా ఉంచడ్డాయి.

C. అవి “ప్రవక్తలు” అని పిలువబడే హెబ్రీ గురుశాస్త్రంలో రెండువ విభాగంలో భాగాలుగా ఉన్నాయి.

D. యూదులకు వారి అక్షరమాలలోని అక్షరాల సంఖ్యకు సరిపోవునట్లు వారిక గురుశాస్త్రంలో గ్రంధాల అవరమైనాయి, దానికి తగట్టుగానే వారు అనేక గ్రంధాలను ఒకటి చేశారు.

## III. సాహిత్యప్రక్రియ

A. ఇది ప్రధానంగా హెబ్రీ శాస్త్రీయ ప్రవచనావాదముగా (పద్యకావ్యము) ఉంది. పా.ని. లోని పద్యకావ్యములో ఇది ఒక బలమైన పద్యకావ్యముగా ఉంది.

B. తన పద ఎన్నిక మరియు జాతీయాలలో నహూముది ఒక ప్రత్యేకమైన ఖళాఖండము. వాటిమధ్య సాహిత్య సంబంధాలు ఉన్నాయి:

1. నహూము :4 మరియు యెషయా 33:19.
2. నహూము 1:15 మరియు యెషయా 52:7

C. నహూము 1:2-8 ఒక పదబంధాల కీర్తనగా ఉంది. చిన్న ప్రవక్తలలో పరిచయ కీర్తన ఒకమాదిరాగ ఉంటుంది.

## IV. గ్రంధకర్తృత్వము

A. ప్రవక్తను గురించి ఎక్కువగా తెలియదు. పా.ని. ఆయన పేరు ఇక్కడ మాత్రమే వచ్చింది.

B. ఆయన ఎల్కోషైట్ అని పిలువబడ్డాడు, బహుశా ఇది ఒక ప్రదేశము యొక్క పేరై ఉండచ్చు. దీని మీద అనేక సిద్ధాంతాలు ఉన్నాయి:

1. యెరోము మరియు యూసేబియసు దీనిని ఎల్కోషు పట్టణమైన గలలీలో ఉంచారు.
2. మరి కొందరు కపెర్నాము "నహూము గృహము," ఇది వ్రాయబడిన స్థలం అంటారు కాని దీనికి సరైన ఆధారాలు లేవు.
3. సూడో-ఎపీఫానియసు దీనిని దక్షణ యూదాగా చెప్పాడు, *The Lives of the Prophets*, XVII, ఎల్కోషు యొక్క పట్టణము మీకా ఇంటికి దగ్గరగా ఉండేది.
4. క్రీ. శ. 16వ. శతాబ్దం యొక్క ఆరబు పరంపరము దీనికి ఇరాకుగా చెప్పింది (బహిష్కరింపబడిన తల్లిదండ్రులు). ఎల్కోషు యొక్క పట్టణము నెనెవేకు ఉత్తారాన 24 మైళ్ళ దూరంలో ఉండేది.

## V. కాలము

A. ఇది నెనెవే పతనము కంటె ముందు వ్రాయబడి ఉండాలి, క్రీ. పూ. 612.

B. ఇది క్రీ. పూ. 663లో అష్షూర్బనిపాలు చేత తెబేసు (నో అమోను) పతనము కావింప పూర్వము వ్రాయబడి ఉండాలి (చూ. 3:8సగం) ఎందుకంటే, బంధింపబడిన ఒక పట్టణము నీటి ద్వారా రక్షింపబడడానికి ఇది ఒక ఉదాహరణగా ఉపయోగింపబడింది.

C. ఇది బహుశా క్రీ. పూ. 627 లో అషూర్బానిపాలు యొక్క మరణము తరువాత వ్రాయబడి ఉండచ్చు. ఈయన అష్షూరు యొక్క చివరి బలమైన రాజు మరియు క్రీ. పూ. 626 లో క్రొత్త బబులోను నెబోపొలాసరు పరిపాలన క్రింద స్వాతంత్ర్యాన్ని పొందింది.

## VI. అష్షూరు మరియు పాలస్తీన చరిత్ర యొక్క క్లుప్త సంగ్రహము

A. నహూము నెనెవే పట్టణ రాజధానియైన అష్షూరు యొక్క పతనాన్ని గురించి చెప్పాడు. దేవుని ఈ దుష్ట దేశాన్ని తన ప్రజలను శిక్షించడానికి ఒక పరికరముగా ఉపయోగించుకొన్నాడు (చూ. యెషయా 10:5).

B. మొదట నమోదుచేయబడిన సంఘటన యెహూ పరిపాలనలో (క్రీ. పూ. 842-782) లో సంభవించింది. క్రీ. పూ. 841లో అష్షూరు రాజైన షాల్మనేసరు III (క్రీ. పూ. 858-824) కప్పం చెల్లించడానికి బలవంతపెట్టబడ్డాడు.

C. ఇది అదాద్నిరారి III (క్రీ. పూ. 810-782) వరకు కొనసాగుతూనే ఉండినది. దమస్కు పట్టుబట్టబడి, యోషూ కప్పం చెల్లించడానికి బలవంతపర్చబడ్డాడు.

D. మొదటి ప్రధాన దండయాత్ర మరియు దేశభ్రష్టత మెన్హేము (క్రీ. పూ. 752-732) యొక్క పరిపాలనలో తిగ్లత్పిలేసరు III (క్రీ. పూ. 745-727) చేత క్రీ. పూ. 732లో జరిగింది. చూడడానికి ఈయన స్థానంలో పెకహు (క్రీ. పూ. 740-732) హోషేయాతో (క్రీ. పూ. 732-722) పాటు వచ్చాడు (చూ. 2 రాజులు 15:29); 1 దిన. 5:6; 2 దిన. 30:6,10; యెషయా 9:1. ఈ పాలస్తీన యొక్క ఆధిక్యత యూదాను ప్రభావితం చేసింది ఎందుకంటే ఆహాజు (క్రీ. పూ. 735-715) కూడా కప్పం చెల్లించాడు.

E. హోషేయా ఐగుప్తుతో ఇశ్రాయేలును మిత్రబంధం చేయడానికి ప్రయత్నించాడు, షల్మానేసరు V (క్రీ.పూ. 727-722) చేత ముట్టడింపబడ్డాడు. ముఖ్యపట్టణమైన షోమ్రోను సర్గోను II (క్రీ. పూ. 721-705) కు 3 సంవత్సరముల తరువాత లోబడిపోయింది. ఇశ్రాయేలు మెదియాకు దేశబహిష్కరణ చేయబడింది (చూ. 2 రాజులు 17:3-20; 18:20-21; యెషయా 7:8; 8:4; 10:11; 36:20; హోషేయా 9:3; 10:6,14; 11:5). సర్గోను II క్రీ. పూ. 720 మరియు క్రీ. పూ. 712 లో యూదాను ఆక్రమించుకొని బలవంతంగా కప్పము కట్టించుకొంది.

F. యూదాలో హిజ్కియా (క్రీ. పూ. 728-687) ఆహాజు తరువాత రాజైయ్యాడు. ప్రారంభంలో ఈయన సర్గోను IIకు కప్పం చెల్లించాడు. ఆ తరువాత అష్షూరుకు కప్పం చెల్లించడానికి నిరాకరించాడు (చూ. 2 రాజులు 18). యూదా సన్హరీబు (క్రీ. పూ. 704-681) క్రీ. పూ. 701 లో ముట్టడించబడ్డింది, అయితే యెహోవా దూత చేత పంపబడిన తెగులు ద్వారా బలవంతంగా వెనుకకు తీసికొనబడింది, ఇందులో 185,000 అష్షూరు సైనికులు చంపబడ్డారు (చూ. యెషయా 10:16; 36:1-37:38; 2 రాజులు 18:13-19:37; 2 దిన. 32:1-31).

G. ఆ తరువాత మనష్షే ఎస్సార్హద్దోనుకు బలవంతంగా లోబడవలసి వచ్చింది (క్రీ. పూ. 681-669) (చూ. 2 దిన. 33:1-11).

H. ఎస్సార్హద్దోను కుమారుడు అష్షూర్బనిపాలు (క్రీ. పూ. 638-633) అష్షూరు యొక్క చివరి శక్తివంతమైన రాజు. ఆయన మరణానంతరము త్వరితగతిని పతనము ప్రారంభమైంది:
1. నెబోపొలాసరు (క్రీ. పూ. 625-605) క్రొత్త బబులోనును స్థాపించాడు.
2. సమేటిహసు I (క్రీ. పూ. 664-669) ఐగుప్తును స్వతంత్ర రాజ్యంగా చేసికొన్నాడు.
3. యోషీయా (క్రీ. పూ. 640-609) యూదాను స్వతంత్రరాజ్యంగా చేసికొన్నాడు.
4. స్యగ్జాసెసే (క్రీ. పూ. 625-585) మెదియాను స్వతంత్రరాజ్యంగా చేసికొన్నాడు.

I. అష్షూరు ముఖ్యపట్టణమైన నెనెవే క్రీ. పూ. 612 లో నెబోపొలాసరు మరియు స్యాగ్జాసెనుకు లోబడిపోయింది. పాత ముఖ్యపట్టణమైన అష్షూరు అప్పటికే క్రీ. పూ. 614 లో పతనమైపోయి ఉండినది.

J. నెనెవే 1,850 ఎకరాలు విస్తీర్ణత కలిగి, 8 మైళ్ళ దుర్భేజమైన ప్రాకార గోడలను కలిగి ఉండేది.

## VII. సాహిత్యభాగాలు

A. ప్రారంభం, 11

B. యెహోవా యొక్క తీవ్రమైన మరియు కనికరమైన క్రీర్తన, 1:2-8 (కొంతభాగము పదబంధ కావ్యము).

C. దేవుని యొక్క నిజ స్వరూపము, నెనెవేకు న్యాయశిక్ష, యూదా యొక్క విమోచన, 1:9-2:2.

D. గొప్ప పట్టణమైన నెనెవే యొక్క దాడి మరియు పతనము యొక్క పద్యకావ్య రేఖాపటము, 2:3-3:19.

## VIII. ప్రధాన సత్యాలు

A. ఈ గ్రంథము యొక్క ప్రధాన గురి దుష్ట అష్షూరీయుల సామ్రాజ్య ముఖ్యపట్టణమైన నెనెవే యొక్క నాశనము. ఇది సన్హేరీబు చేత దాదాపు క్రీ. పూ. 700 ముఖ్యపట్టణముగా చేయడింది. ఇది తిగ్రీసు నది ఒడ్డన తూర్పుదిశలో ఉండి, చాలా గట్టి కంచుగోడ కలిగి ఉండేది.

B. క్రీ. పూ. 612 లో బబులోనీయులు మరియు మాదీయుల చేత పూర్తిగా నాశనము చేయబడింది. అలాగే క్రీ. పూ. 612లో అష్షూరు కూడా నాశనము చేయబడింది. ప్రాకార గోడల చుట్టు ప్రవహించే నీటిని వారు వాడుకొనేవారు. వారు నదీ జలాలను ఆనకట్టలలో నిల్వఉంచుకొని, ఒక్కసారిగా వదులుకొని ఉపయోగించుకొనేవారు. నీటి ప్రవాహ ఒత్తిడిచేత ప్రాకారము యొక్క ఎక్కవ భాగం కూలిపోయింది, 2:6.

C. ప్రజలను శిక్షించడానికి దేవుడు దుష్ట అష్షూరీయులను ఉపయోగించుకొన్నాడు (యెషయా 10:5), కాని ఇప్పుడు అష్షూరీయులు శిక్షింపబడుతున్నారు. మనం ఏమి విత్తుదుమో దానినే కోసుకొంటాము, గలతీ. 6:7).

## IX. నిర్వచింపతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు

1. దేవోక్తులు, 1:1 (NASB & NIV)
2. దర్శనము, 1:1 (NASB & NIV)
3. "యెహోవా దీర్ఘశాంతుడు," 1:3 (NASB & NIV)
4. "బలమైన కోట," 1:7 (NIV, "ఆశ్రయదుర్గము")
5. "మ్రాను", 2:5 (NIV, "రక్షణ దుర్గము")
6. "నదులదగ్గరనున్న గుమ్మ ములు తెరువబడుచున్నవి, నగరుపడిపోవుచున్నది," 2:6 (NIV, "నది తలుపులు తెరవబడి ఉన్నవి, కోట కరిగిపోవుచున్నది")
7. "నీ చెంగులు నీ ముఖము మీదికి ఎత్తి," 3:5 (NASB & NIV)
8. "రాజమార్గముల మొగల యందు శత్రువులు దానిలోని చిన్న పిల్లలను బండలకు వేసి కొట్టి చంపిరి," 3:10 (NASB & NIV)

B. వ్యక్తులు


1. బెలియలు, 1:15 (NIV, "దుర్మార్గుడు")
2. సైన్యములకు అధిపతియగు యెహోవా, 2:13 (NIV, "సర్వశక్తిమంతుడగు యెహోవా")

## X. దేశపటముల ప్రదేశములు


1. బాషాను, 1:4
2. కర్మేలు, 1:4
3. లెబనాను, 1:4
4. నో అమోను (తేబిసు), 3:8
5. నెనెవే, 1:1

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఈ గ్రంథము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమిటి?
2. ఒకడు ఎలా 1:3 మరియు 7వ. వచనానికి సంబంధించి ఉంటాడు?
3. యోనా మరియు నహూముకు ఒకడు ఎలా సంబంధించి ఉండగలడు?
4. నహూము ఎందుచేత ఒక గొప్ప కవిగా పరిగణింపబడ్డాడు?
5. 2:6 వచనాలము ఎలా నెనెవే యొక్క చారిత్రిక పతనానికి సంబంధించినది?
6. 3:8-10 లో ఐగుప్తీయ పట్టణము ఎందుకు చెప్పబడింది?
7. 3:14-16 యొక్క వ్యంగ్యార్థ ప్రార్థనార్థకాలను పట్టిక చేయండి.


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు

# పాలస్తీన



# హబక్కూకు గ్రంథమునకు పరిచయము

I. గ్రంథము యొక్క పేరు

A. దీనికి ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. హబక్కూకు అనే పేరుకు అర్థం “బుజ్జగించుటకు” లేక “కౌగిలించుకొనుటకు”.

C. సప్త్యూజింటు (భాషాంతరము)లో ఈయన “Hambakoum" (హంబాకొయుమ్) అని పిలువబడ్డాడు, ఇది అష్షూరీయుల పదము, అర్థము “కాయగూర.”

II. కననైజేషను

A. ఈ గ్రంథము “పిమ్మటి ప్రవక్తలు” లో ఒక భాగము (ప్రసంగి 49:10)

B. ఇది చిన్న ప్రవక్తల సమ్మేళమైన “పంద్రెండుగురు” లోని ఒకటి (Baba Bathra 14b)

1. యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు వలె ఇవి ఒక గ్రంథమపు చుట్టలో సరిపోయాయి.
2. పంద్రెండు తెగలలను సూచిస్తున్నాయి లేక సంస్థ యొక్క ఒక సూచనప్రాయమైన సంఖ్యగా ఉంది.
3. గ్రంథముల యొక్క కాలక్రమము యొక్క పరంపరల దృష్టిని ప్రతిబింబిస్తున్నది.

C. “పంద్రెండుగురు” లేక చిన్న ప్రవక్తల క్రమము చాలామంది పండితుల ద్వారా ఒక కాలక్రమ వరుసకు కలపబడ్డాయి. నహూము, హబక్కూకు, జఫన్యా ఒక ఏకీకరణముగా ఉండడము స్పష్టంగా ఉంది.

III. సాహిత్యప్రక్రియ – ప్రజలు తరుపున ఒక ప్రవక్త దేవునితో మాట్లాడడం చాలా అసహజం. మొదటి అధ్యాయం ఒక దూషణము లేక ఒక సంభాషణ ద్వారా సత్యాన్ని చెప్పడానికి ఒక ఉద్దేశ్యముగా ఉంది.

IV. గ్రంథకర్త

A. ఈ ప్రవక్త యూదాను గురించి యెహోవాతో మాట్లాడుతున్నాడు. మిగిలిన ప్రవక్తలందరూ దేవుని తరుపున ప్రజలతో మాట్లాడారు.

B. ఈ ప్రవక్త దానియేలు, యిర్మీయా, యెహెజ్కేలు, నహూము, జెఫన్యాల యొక్క సాధారణ కాలానికి సరిపోతాడు. ఈ వ్యక్తులను మనం ఏడవ శతాబ్దపు ప్రవక్తలు అని అంటున్నాము.

C. ఈయన బహుశా దేవాలయ బృందగాయకులకు సంబంధించిన ఒక సంగీతకారుడై ఉండచ్చు, ఎందుకంటే:

1. 3:1 లో Shigionoth అనే పదము ఉంది. దీనిని NASB ఫుట్ నోట్ “తీవ్రమైన భావోద్వేగ పద్యాకావ్య నిర్మాణం” అని పిలిచింది. ఇది మనకు తెలియని సంగీతానికి సంబంధించిన పదం, బహుశా విశ్రాంతి లేక ఆరోపణము కావచ్చు.
2. మరొక వీలుకాగల సంగీత పదం, 3:3, 9, 13 లోని Selah

3. 3:19 లో ఉపయోగించిన వచనం, "ప్రధానగాయకునికి తంతివాద్యములతో పాడతగినది".

V. **కాలము** (ఇక్కడ మూడు ప్రధానమైన సిద్ధాంతాలు ఉన్నాయి)

A. మనేష్ష యొక్క పరిపాలన (క్రీ. పూ. 687-642). ఇది సహజంగా గురుశాస్త్ర గ్రంథములో హబక్కూకు యొక్క స్థలానికి మరియు క్రొత్త బబులోనీయుల సామ్రాజ్యము, కల్దీయులకు జతకలపబడి ఉంది. (చూ. హబక్కూకు 1:5).

B. యెహోయాకీము యొక్క పరిపాలన (క్రీ. పూ. 609-598). ఇది దీనిని ఫరో నెకో II పట్టణాన్ని కొల్లగొట్టి మరియు తరువాత క్రీ. పూ. 605 లో కర్కేమిసులో నెబుకద్నెజరు శేషించిన అష్షూరీయుల సైన్యాన్ని మరియు ఐగుప్తీయులను ఓడించిన తరువాత ఆప్రాంతానంతా స్వాధీనము చేసికొనిన కాలంలో ఉంచింది.

C. Lives of the Prophets లో Pseudo-Epiphanius ఈయన షిమ్యోను జాతికి సంబంధించిన వాడని చెప్పాడు. ఈయన క్రీ. పూ. 586 లో నెబుకద్నెజరు II యొక్క బయానాకు పారిపోయి, పట్టణము పతనమైన తరువాత తిరిగి వచ్చాడు, దేశభహిష్కరణకు రెండు సంవత్సరాలకు ముందు చనిపోయాడు. ఏది ఏమైనా, ఈ ఆధారము ఆధునికమైనది మరియు ఆధారపడతగినది కాదు.

VI. చారిత్రిక వాతావరణము

VII. సాహిత్యభాగాలు

A. ఈ గ్రంథము రెండు ప్రధాన భాగాలలో ఉన్నది:

1. 1 & 2 అధ్యాయాలు – ప్రవక్తకు మరియు దేవునికి మధ్య సంభాషణ
2. 3వ. అధ్యాయం – దేవుని కాల ఆధిపత్యాన్ని బట్టి ఒక స్తుతి పద్యము.

B. దేవునికి మరియు తన ప్రవక్తకు మధ్యలో సంభాషణ, 1:2-2:20

1. దేవుడు శిక్షించడానికి నిదానించుచున్న విషయమైన హబక్కూకు యొక్క పిర్యాదు, 1:2-4
2. దేవుని మొదటి సమాధానం, 1:5-11
3. దేవుని సమాధానంతో హబక్కూకు యొక్క నీతికి సంబంధించిన సమస్య, 1:12-2:1
4. దేవుని రెండవ సమాధానం, 2:2-5
   a. దేవుని ప్రణాళిక నెరవేరుతుంది, వ్రాసికోండి, 2:20
      1) విశ్వాసము వలన ఆశీర్వాదము, 2:4, 14, 20
      2) చెడుకు శిక్ష, 2:5, 6-20
   b. నిబంధన భక్తిశ్రద్ధలకు దేవుని ప్రజల యొక్క బాధ్యత, 2:4-5 (3:16-19)
   c. అన్యజనుల దురాక్రమణ మరియు భక్తిహీనతకు దేవుని శిక్ష, 2:6-20 (5 శత్రువులు)
      1) 2:6-8, ప్రచండమైన దురాక్రమణ
      2) 2:9-11, ప్రచండమైన దురాక్రమణ

3) 2:12-14, ప్రచండమైన దురాక్రమణ

4) 2:15-17, ప్రచండమైన దురాక్రమణ

5) 2:18-20, విగ్రహారాధన

C. దేవుడు గతంలో చేసిన విశ్వసనీయమైన కార్యాలకు మరియు భౌష్యత్తులో ఆయన చేయబోవు విమోచనకు స్తుతి అర్పించే కీర్తన, 3:1-19

1. దేవుడు గతంలో చేసిన విమోచనా కార్యాలు ఈ క్రింది సాదృశ్యాలను ఉపయోగించి, పద్యకావ్యరూపంలో అద్భుతంగా చెప్పబడ్డాయి (3:1-15):

   a. నిర్గమము

   b. సృష్టి

   c. యుద్ధవిజయాలు

2. బాహ్య చిహ్నాలు లేనప్పటికి, దేవుని యొక్క విమోచన యందు ప్రవక్త యొక్క విశ్వాసము మరియు సహనము, (2:4; 3:16-19)

## VIII. ప్రధానసత్యాలు

A. ఇది నీతిగల విశ్వము. పాపమునకు శిక్ష ఉంటుంది. దేవునిచే పిలువబడిన ప్రజలు సహితము వారి కార్యాలకు బాధ్యతవహించవలసి ఉంటుంది (గలతీ. 6:7).

B. ఈ పతనమైన లోకంలో సహితము దేవుడు సంఘటనలను తన ఆధీనంలో ఉంచుకొని ఉన్నాడు. తన ఉద్దేశాలకు దుష్టులను వాడుకొంటారు, కాని వారికి సహితము తీర్పు ఉంటుంది!

C. దేవుని ప్రశ్నించవచ్చు. ఏది ఏమైనా, తరచూ దేవుని ప్రత్యక్షత ఇచ్చినంత తృప్తి తార్కికమైన సమాధానాలు ఇవ్వవు.

D. ఈ గ్రంథము పౌలు యొక్క ప్రధాన సిద్ధాంతపరమైన సారాంశము "విశ్వాసము ద్వారా ప్రాయశ్చిత్తము" నకు ప్రధాన ఆధారము (చూ. 2:4). దుష్టత్వము తనను తాను నాశనము చేసికొంటుంది. చెడు దినములలోనే దేవునని ప్రజలు విశ్వాసాన్ని కాపాడుకోవాలి! ప్రస్తుత పరిస్థితులకు విశ్వాసాన్ని జోడించకూడదు, 3:17-19.

## IX. నిర్వచింపతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు

1. "వారు ప్రభుత్వ మును విధులను తమ యిచ్ఛవచ్చినట్లు ఏర్పరచుకొందురు," 1:7 (చూ. 1:11c) (NIV, "వారికి వారే న్యాయము, వారి సొంత గౌరవాన్ని వారే ప్రదర్శించుకొంటారు")
2. "యెహోవా నా దేవా, నా పరిశుద్ధ దేవా", 1:12 (NASB & NIV)
3. "ఆశ్రయదుర్గమా," 1:12 (NASB & NIV)

4. “వారు తమ వలకు బలులు అర్పించుచున్నారు,” 15-17 (NIV, “వాడు తన వలకు బలులనర్పిస్తాడు”)
5. “అయితే నీతిమంతుడు విశ్వాసము మూలముగా బ్రతుకును,” 2:4 (NASB & NIV)
6. షియోలు, 2:5 (NIV, “సమాధి”)
7. “అపహాస్యపు సామెత,” 2:6 (NIV, “సామెత”)
8. “యెహోవా కుడిచేతిలోని పాత్ర,” 2:16 (NASB & NIV)
9. “షగ్యానోతు,” 3:1 (NASB & NIV)
10. సెలా, 3:3,9,13 (NASB & NIV)
11. నీవు నియమించిన అభిషిక్తుని, 3:13 (NIV, “నీ అభిషిక్తుడు”)
12. “ఆయన నా కాళ్ళను లేడి కాళ్ళవలె చేయును,” 3:19 (NIV, “ఆయన నా కాళ్ళను జింక కాళ్ళవలె చేయును”)

B. వ్యక్తులు – లేరు

## X. దేశపట ప్రదేశములు

1. కల్దీయ, 1:6 (NIV, “బబులోనీయులు”)
2. తేమాను, 3:3
3. పారాను కొండ, 3:3
4. మిద్యాను, 3:7

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు


1. ఇతర చిన్న ప్రవక్తల కంటె ఈ గ్రంథము ఎలా భిన్నమై ఉంది?


2. 1-2 అధ్యాయాలలోని దేవునికి మరియు ప్రవక్తకు జరిగిన సంభాషణను సంగ్రహించుము.

3. హబక్కూకు ఒక సంగీతకారుడు అని ఇది ఎందుకు అనుకొంటున్నది?

4. 1:16-17 యొక్క ఊహాభావాన్ని వివరించుము.

5. పాఠ్యభాగంలో 2:4 యొక్క అర్థమేమిటి? రోమా 1:17 మరియు గలతీ. 3:11లో పౌలు ఎలా దీనిని ఉపయోగించాడు?


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# జెఫన్యా గ్రంధమునకు పరిచయము

## I.గ్రంధము యొక్క పేరు

A. దీనికి ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. ఈయన పేరుకు అర్ధం:

1. "యెహోవా దాగుకొనెను" లేక
2. "యెహోవా గమనిస్తున్నాడు"

## II.కననైజేషను

A. ఈ గ్రంధము "పిమ్మటి ప్రవక్తలు" లోని ఒక భాగము (ప్రసంగి 49:10).

B. ఇది చిన్న ప్రవక్తల సమ్మేళమైన ''పండ్రెండుగురు'' లోని ఒకటి (Baba Bathra 14b)

1. యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు వలె ఇవి ఒక గ్రంధమపు చుట్టలో సరిపోయాయి.
2. పండ్రెండు తెగలలను సూచిస్తున్నాయి లేక సంస్థ యొక్క ఒక సూచనప్రాయమైన సంఖ్యగా ఉంది.
3. గ్రంధముల యొక్క కాలక్రమము యొక్క పరంపరల దృష్టిని ప్రతిబింబిస్తున్నది.

C. ''పండ్రెండుగురు'' లేక చిన్న ప్రవక్తల క్రమము చాలామంది పండితుల ద్వారా ఒక కాలక్రమ వరుసకు కలపబడ్డాయి. నహూము, హబక్కూకు, జఫన్యా ఒక ఏకీకరణముగా ఉండడము స్పష్టంగా ఉంది.

## III.సాహిత్యప్రక్రియ

A. ఇది ఒక శాస్త్రీయ హెబ్రీ ప్రవచనము (పద్యకావ్యము), ఇది పాపము, తీర్పు, పునరుద్ధరణల సిద్ధాంతాలపై గురి ఉంచింది.

B. 3:14-20 బహుశా ఒక ప్రాచీన కీర్తనై ఉండచ్చు.

## IV.గ్రంధకర్తృత్వము

A. ఈ గ్రంధానికి ఒక అసహజమైన వంశావళి ఉంది. "హిజ్కియాకు పుట్టిన అమర్యా కుమారుడగు గెదల్యాకు జననమైన కూషీ కుమారుడగు జెఫన్యాకు…" 1:1.

1. ఈయన యూదా రాజవంశము నుండి వచ్చినవాడని ఇది తెలుపుతున్నది. ఒకవేళ హిజ్కియా యూదా రాజులలో జాబితాలో ఉన్నట్లైతే (క్రీ. పూ. 715-687) అప్పుడు ఇది పొడవాటి వంశాళి కొరకు వ్రాయబడినట్లు అనుకొనవచ్చు.
2. బహుశా ఈ పొడవాటి వంశావళి తన యూదాతత్వాన్ని నిరూపిస్తున్నది ఎందుకంటే ఈయన తండ్రి పేరు *Cushi* (ఇతియోపీయుడు).

B. చాలామంది ఈయన యోషీయాకు దాయాదు అని భావిస్తున్నారు, బహుశా ఇది ఉపాధ్యాయుడు ఒక దైవభక్తిగల రాజువలె శిక్షణ తీసికొని ఉండచ్చు.

C. పా. ని. లోని మరో ముగ్గరికి ఇదే పేర్లులున్నాయి: 1 దిన. 6:36-38; యిర్మీయా 21:1; 2 రాజులు 25:18-21; 29:25; 37:3; 52:24-27; జెకర్యా 6:10,14.

## V.కాలము

A. జెఫన్యా రాజైన యోషీయా కాలములో మాట్లాడాడు (క్రీ. పూ. 640-609).

B. గ్రంథములోని 1:4-6, 8-9, 12; 3:1-3 వచనాలలో యూదా చెప్పబడిన అంతర్గత ఒత్తుడులను బట్టి, దీని గ్రహీతలు యోషీయా సంస్కరణ జారీ చేయకముందు ఉండి యూదీయుల కావచ్చు (క్రీ. పూ. 621).

## VI.చారిత్రక వాతావరణము

A. కొంతమంది స్కైతియన్ అల్లరిమూక వలె దేవుని ఆయుదముగా దీనిని చూస్తున్నారు (NIV, ఫ్రాన్సికో దారి క్రీ. పూ. 626), ఇది మునుపు అష్షూరును దాడి చేసింది. హెరోదియసు (1:103-106) స్కైతేయులు వారు ఫరో సమిటికస్ తరిమివేయక మునుపు ప్రతీకారముగా పాలస్తీన నుండి ఐగుప్తు వరకు దాడి చేశారని చెప్పుతున్నాడు (క్రీ. పూ. 663-609).

B. స్కైతేనీయుల దాడి కాగల వీలున్నా, బహుశా ఇది బబులోనీయులు యూదా మీద చేసిన దాడి కావచ్చు. చాలామంది పండితులు బబులోనును దండెత్తువారుగా పరిగణించారు.

## VII.సాహిత్య భాగాలు (R.K. Harrison చేత వ్రాయబడిన *Introduction to the Old Testament* [ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్], పే. 939-940)

A. యెహోవా దినము, 1:1-2:3
1. బయెలు ఆరాధికులకు విరోధంగా పతనము యొక్క బెదిరింపు, 1:2-6.
2. యెహోవా దినము యొక్క సూచనలు, 1:7-13.
3. తప్పక రాబోవు న్యాయశిక్ష, 1:14-18.
4. శిక్షను తప్పించుకొనే దారి, 2:1-3.

B. అన్యదేశాల మీదికి శిక్ష, 2:4-15.
1. పిలిష్తియా, 2:4-7
2. మోయాబు మరియు అమోను, 2:8-11
3. ఐగుప్తు, 2:12
4. అష్షూరు, 2:13-15

C. వేదన మరియు ఆశీర్వాదము, 3:1-20

1. యెరూషలేముకు శిక్షను గురించిన బెదిరింపు, 3:1-7
2. శేషించిన విశ్వాసులకు ఆశీర్వాదము యొక్క భరోసా, 3:8-20

## VIII.ప్రధాన సత్యాలు

A. ఈ ప్రవక్త యూదా మీద దండ్రయాత్ర సమీప్యతను గురించి హెచ్చరిస్తున్నాడు. ఈ న్యాయశిక్షకు కారణము మనష్షే ద్వారా ప్రారంభింపబడిన యెరూషలేములోని శేషించినవారి విగ్రహారాధన. జెఫన్యా "యెహోవా దినము" అనే అంశాన్ని ఉపయోగించాడు. తరచూ ప్రవక్తలు వారి కాలములో వచ్చిన విపత్తులును భౌష్యత్తుకు మరియు అంత్యకాలానికి ఒక నీలినీడ వలె ఉపయోగించేవారు.

B. 2:3 లో పశ్చాత్తాపపడడానికి పిలుపు ఇవ్వబడింది. యూదాకున్న ఒకే ఒక నిరీక్షణ మెస్సయ యొక్క ప్రేమ (3:17) మరియు ఆయన ప్రత్యక్షత (3:15 & 17)!

C. దేవుడు అష్షూరును ఇశ్రాయేలీయులను మరియు ఈ సారవంతంమైన ద్వీప సామ్రాజ్యాన్ని శిక్షించడానికి ఉపయోగించుకొన్నాడు అనేది స్పష్టమే ఇప్పుడు ఇది శిక్షకు గురి అవుతున్నది, అలాగే యూదా కూడా!

## IX. నిర్వచింపతగిన పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనములు

1. "విగ్రహారాధక అర్చకులు", 1:4 (NASB & NIV)
2. "ఆకాశ సమూహములు," 1:5 (NIV, "నక్షత్ర సమూహాలు")
3. "ప్రభువైన యెహోవా దినము సమీపమాయెను," 1:7 (NASB & NIV)
4. "ఇండ్ల గడపలు దాటి వచ్చిన వారందరు", 1:9 (NIV, "ఎవరైతే ఇండ్ల గుమ్మములను దాటడాన్ని నిరాకరించారో")
5. "మక్తేషు", 1:11 (NIV, "వాణిజ్య జిల్లా")
6. "దానిలో పసుల మందలు పండుకొనును; సకలజాతి జంతువులును గంపులుగా కూడును", 2:14 (NASB & NIV)
7. "దాని మార్గ మున పోవువారందరు చెప్పుకొనుచు, ఈసడించుచు పోపొమ్మని చేసైగ చేయుదురు," 2:15 (NIV, "దాని ద్వారా పోవువారందరూ ఈసడించుకొని, వారి గప్పిళ్ళను కదిలించెదరు")
8. "నా పరిశుద్ధమైన పర్వతము", 3:11 (NIV, "నా పరిశుద్ధమైన కొండ")

B. వ్యక్తులు

1. కూషి, 1:1
2. మిల్కోము, 1:5 (NIV, "మోలేకు")
3. కరేతి, 2:5 (NIV, "కరేతీతు")

## X.దేశపట ప్రదేశాలు

1. గాజా, 2:4
2. అష్కెలోను
3. అష్దోదు, 2:4
4. ఎక్రోను, 2:4
5. సొదొమ మరియు గొమొఱ్ఱా, 2:9
6. ఇతియోపియా, 2:12 (NIV, "కూషీయులు")

## XI.విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. ఎందుచేత పా.ని. ప్రవక్తలలో ఎక్కడా లేని పొడవైన వంశావళి జెఫన్యాలో ఉంది?


2. ఎందుకని జెఫన్యా న్యాయశిక్ష యొక్క ప్రవచనము నోవాహు జలప్రళయము కంటె ఘోరంగా ఉంది?


3. "యెహోవా దినము" అనే అంశాన్ని నిర్వచించి వివరింపుము.

4. ఎందుకని యూదా ఇశ్రాయేలీయుల కంటె ఎక్కువ పాపము మరియు దోషారోపణను కలిగి ఉంది?

5. 3:9 వచనానికి అన్యులకు సంబంధించిన విశ్వవ్యాప్తక కోణము ఉందా? ఎందుకు?

6. ఎలా 3:17 వ. వచనము దేవుని హృదయాన్ని మనకు తెలియజేస్తున్నది?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# హగ్గయి గ్రంధానికి పరిచయం

## I. గ్రంధము యొక్క పేరు

A. దీనికి గ్రంధమునకు దీని బోధకుని పేరు పెట్టబడింది.

B. ఈయన పేరుకు "పండుగ" అని అర్ధము. చివరిలో యోదు లేక "ఐ" వస్తే అది బహుశా యెహోవాకు ఒక సంక్షిప్త పేరు కావచ్చు, అదే అయితే దీని అర్ధము "యెహోవా యొక్క పండుగ" కావచ్చు (చూ. 1 దిన. 6:30) లేక సర్వనామము "నా యొక్క" కూడా యెహోవాను సూచించవచ్చు.

## II. కననైజేషను

A. ఈ గ్రంధము ''పిమ్మటి ప్రవక్తలు'' లోని ఒక భాగము (ప్రసంగి 49:10).

B. ఇది చిన్న ప్రవక్తల సమ్మేళమైన ''ప్రండ్రెండుగురు'' లోని ఒకటి (Baba Bathra 14b)
1. యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు వలె ఇవి ఒక గ్రంధమపు చుట్టలో సరిపోయాయి.
2. ప్రండ్రెండు తెగలలను సూచిస్తున్నాయి లేక సంస్థ యొక్క ఒక సూచనప్రాయమైన సంఖ్యగా ఉంది.
3. గ్రంధముల యొక్క కాలక్రమము యొక్క పరంపరల దృష్టిని ప్రతిబింబిస్తున్నది.

C. ''పండ్రెండుగురు'' లేక చిన్న ప్రవక్తల క్రమము చాలామంది పండితుల ద్వారా ఒక కాలక్రమ వరుసకు కలపబడ్డాయి. నహూము, హబక్కూకు, జఫన్యా ఒక ఏకీకరణముగా ఉండడము స్పష్టంగా ఉంది.

## III. ప్రక్రియ

A. ఇది నాలుగు లేక ఐదు ప్రసంగాల శీర్షిక (1:13).

B. ఇది పద్యకావ్యము కాదు.

## IV. గ్రంధకర్తృత్వము

A. హగ్గయి ఎజ్రా 5:1; 6:14 మరియు జెకర్యా 8:9 వచనాలలో జెకర్యాతో జతచేయబడి చెప్పబడ్డాడు. ఈయన బహుశా దేశబహిష్కరణ నుండి తిరిగి వచ్చిన వాడై ఉండచ్చు.

B. ఆయన ఇంకా హగ్గయి 2:23 నుండి I ఎడ్రాస్ 6:1; 7:3; II ఎడ్రాస్ 1:40 మరియు ప్రసంగి 49:11 లలో తీసికొనబడి సూచించబడింది.

C. Jerome ఈయన ఒక యాజకుడు అని చెపుతున్నాడు కాని ఇది 2:10-19 వచనము నుండి వచ్చిన అపార్ధము.

D. Ewald మరియు Pusey 2:3 వ. వచనము ఈయన సొలొమోను దేవాలయమును చూశాడు గనుక ఇది ఆయనకు 70 లేక 80 సంవత్సరాలు ఉన్నట్లు చెపుతున్నది.

E. అలెగ్జాండ్రియా యొక్క Cyril తన కాలములోని ఒక వాడుక అభిప్రాయం ప్రకారం ఈయన ఒక దూత అని చెపుతున్నాడు. ఇది 1:13 వచనములో ఉన్న "దూత" అనే హెబ్రీ పదము యొక్క అపార్థమై ఉంది.

F. LXX అనేక కీర్తనలు హగ్గయి మరియు జెకర్యా వ్రాసినట్లు ఆరోపిస్తున్నది: 112, 126, 127, 137, 146-149.

G. హగ్గయి యొక్క ప్రసంగాలు 4 కూడా ప్రధమపురుషములో వ్రాయబడ్డాయి, ఇది ఈ కింది వాటిని తెలియజేస్తున్నది:
   1. ఒక సాధారణ సాహిత్య సాంకేతికము,
   2. ఒక లేఖకుడు లేక సంపాదకుడు.

## V. కాలము

A. హగ్గయి తన సమకాలీన జెకర్యాతో పాటు పూర్వ-నిర్గమము యొక్క ప్రవక్త.

B. ఈ గ్రంధము ఆరవ మాసము మొదటి దినము (1:1) నుండి దర్వేషు I హిస్టాస్పెసు (క్రీ. పూ. 521-486) రెండవ సంవత్సరమైన తొమ్మిదవ మాసము వరకు (2:10,20) ఉన్న కాలములో వ్రాయబడినట్లు ఉంది. కాబట్టి, తారఖు క్రీ. పూ. 520. ఇది క్రీ. పూ. 516 లో రెండవ దేవాలయము పూర్తికాక మునుసు నాలుగు సంవత్సరములు, మరియు క్రీ. పూ. 586లో ప్రారంభమైన డెబ్బై సంవత్సరాల యొక్క యిర్మీయా ప్రవచన నెరవేర్పుగా ఉంది.

## VI. కాలము యొక్క కాలవృత్తాంతము (Dr. Theo Laetsch చేత వ్రాయబడిన *The Minor Prophets* (ది మైనర్ ప్రాఫెట్స్) Concordia చేత ముద్రించబడి, 385 పే. నుండి తీసికొనబడింది)

| దర్యావేషు రాజ్య సంవత్సరం | క్రీ. పూ. సంవత్సరం | మాసము | దినము | వాక్యభాగము | విషయము |
|---|---|---|---|---|---|
| 2 | 520 | 6 సెప్టెంబరు/అక్టోబరు | 1 | హగ్గయి 1:1-11 | హగ్గయి ప్రజలను కార్యశీలతకు పురిగొల్పుట |
| | | | 24 | హగ్గయి 1:12-15 | ప్రజలు కట్టడానికి ప్రారంభించుట |
| | | 7 అక్టోబరు/నవంబరు | 1 | హగ్గయి 2:1-9 | దేవుని దేవాలయము యొక్క వెనుకటి మహిమ |
| | | 8 నవంబరు/డిసెంబరు | ? | జెకర్యా 1:1-6 | జెకర్యా ప్రవచించుటకు ప్రారంభించుట |
| | | 9 డిసెంబరు/జనవరి | 24 | హగ్గయి 2:20-23 | లోక శక్తులన్నిటిని పారత్రోలి మెస్సయ రాజ్యము స్థాపింపబడుట |
| | 519 | 11 ఫిబ్రవరి/మార్చి | 24 | జెకర్యా 1:7-6:8 | జెకర్యా రాత్రి దర్శనాలు |
| | | | | జెకర్యా 6:9-15 | మెస్సయ యొక్క యాజకత్వమునకు ముందు సూచనగా |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | యెహోషువా పట్టాభిషేకము |
| 4 | 518 | 9 డిసెంబర్/జనవరి | 4 | జెకర్యా 7, 8 | పశ్చాత్తాపము కోరుట; ఆశీర్వాదము ప్రమాణము చేయుట |
| 6 | 516 | 12 మార్చి/ఏప్రెల్ | 3 | ఎజ్రా 6:15 | దేవాలయమును ప్రతిష్టించుట |
| | | ? | | జెకర్యా 9-14 | దేవాలయమును ప్రతిష్టించిన తరువాత |

## VII. సాహిత్యభాగాలు – ఇది ప్రవక్త యొక్క ప్రసంగాలను బట్టి సంగ్రహించబడింది.

A. మొదటి ప్రసంగము, 1:1-11, దేవాలయము పునర్నించబడుట!

B. నాయకులు మరియు ప్రజల ప్రతిస్పందన, 1:12-15

C. రెండవ ప్రసంగము, 2:1-9, దేవాలయము యొక్క పరిమాణము ఒక పెద్ద విషయం కాదు!

D. మూడవ ప్రసంగము, 2:10-19, ఒకవేళ ప్రజలు విధేయించి దేవాలయమును తిరిగి కట్టితే వారికి దేవుని ఆశీర్వాదాలు ప్రవహించును

E. నాల్గవ ప్రసంగము, 2:20-23, జరూబబ్బేలు యందు సూచనగా మెస్సయ యొక్క సార్వత్రిక పరిపాలన.

## VIII. ప్రధాన సత్యాలు

A. ముందు అనేక సంవత్సరాలు పట్టించుకోని దేవాలయ పునర్నిర్మాణము మీద ఈ గ్రంధము గురి ఉంచింది:
   1. చూ. ఎజ్రా 5:16 (1 వ. సంవత్సరము – షేష్బజ్జరు పరిపాలన క్రింద)
   2. ఎజ్రా 3:8-13 (2వ. సంవత్సరం – జెరుబ్బాబేలు పరిపాలన క్రింద)

B. దేవుని యొక్క తక్షణ భౌతిక ఆశీర్వాదాలు మరియు రాబోవు మెస్సయకు సంబంధించిన ఆశీర్వాదాలు దేవాలయ పునర్నిర్మాణముతో జతచేయబడుట (మెస్సయ యొక్క నిబంధన పునర్నిర్మాణము)

C. దేవాలయము యొక్క మాహత్యము మరియు పరిమాణము అనేది ముఖ్యము కాదు కాని దాని ప్రత్యక్షత ముఖ్యము. దేవుని ప్రత్యక్షత ఒక నిజమైన మహిమకు సూచనగా ఉంది!

## IX. పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనాలు
   1. "సరంబీ వేసిన ఇళ్ళు," 1:4 (NASB & NIV)
   2. "మీ ప్రవర్తనను గూర్చి ఆలోచించుకొనుడి," 1:5, 7 (NIV, "... గురించి జాగ్రత్తగా ఆలోచించండి")

3. “నేను అన్యజనులందరిని కదిలించెదను,” 2:7 (NASB & NIV)

4. “ఈ కడవరి మందిరము యొక్క మహిమ మునుపటి మందిరముయొక్క మహిమను మించునని,” 2:9 (NASB & NIV)

5. “జెరుబ్బాబెలూ… నేను నిన్ను తీసికొని ముద్ర యుంగరముగా చేతును,” 2:23 (NASB & NIV)

B. వ్యక్తులు

1. దర్యావేషు I, 1:1

2. జెరుబ్బాబేలు, 1:1

3. యెహోషువా, 1:1

4. “సైన్యములకధిపతి యగు యెహోవా,” 1:2 (NIV, “సర్వశక్తిమంతుడగు యెహోవా”)

## X. దేశపటముల ప్రదేశాలు – లేవు!

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. గ్రంధము యొక్క ముఖ్య సారాంశము ఏమిటి?


2. ఎందుచేత యూదాలో తిరిగి వచ్చిన పూర్వ-నిర్గమ యూదులకు ఇంత కష్టకాలము ఉండినది?


3. 2వ. అధ్యాయంలోని ఏ భాగాలు మెస్సయకు సంబంధించి ఉన్నాయి? ఎందుకు?

4. 2:3 వచనాన్ని వివరింపుము.

5. 2:10-19 వివరింపుము.

6. తన నిర్వహణలను గురించి చరిత్ర చాలా కొద్దిగా ప్రస్తావించినప్పటికి జరుబ్బాబెలును గురించి ఎందుకింత గొప్ప విషయాలు చెప్పబడ్డాయి? (2:20-23)


N
W
E
S
ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# జెకర్యా గ్రంధానికి పరిచయం

## I. గ్రంధము యొక్క పేరు

A. దీనికి ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. ఈయన పేరుకు “యెహోవా జ్ఞాపకముంచుకొనును,” “యెహోవా చేత గుర్తుంచుకొనబడును,” లేక “యెహోవా గుర్తుపెట్టుకొన్నాడు” అని అర్థము. ఇది యెహోవా ఇప్పటికి యూదులతో పాటు ఉన్నాడని, నిబంధనను పునరుద్ధరించాడని తెలియజేస్తున్నది.

## II. కననైజేషను

A. ఈ గ్రంధము ‘‘పిమ్మటి ప్రవక్తలు’’ లోని ఒక భాగము (ప్రసంగి 49:10).

B. ఇది చిన్న ప్రవక్తల సమ్మేళమైన ‘‘ప్రండ్రెండుగురు’’ లోని ఒకటి (Baba Bathra 14b):

1. యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు వలె ఇవి ఒక గ్రంధమపు చుట్టలో సరిపోయాయి.
2. ప్రండ్రెండు తెగలలను సూచిస్తున్నాయి లేక సంస్థ యొక్క ఒక సూచనప్రాయమైన సంఖ్యగా ఉంది.
3. గ్రంధముల యొక్క కాలక్రమము యొక్క పరంపరల దృష్టిని ప్రతిబింబిస్తున్నది.

C. ‘‘పండ్రెండుగురు’’ లేక చిన్న ప్రవక్తల క్రమము చాలామంది పండితుల ద్వారా ఒక కాలక్రమ వరుసకు కలపబడ్డాయి. నహూము, హబక్కూకు, జఫన్యా ఒక ఏకీకరణముగా ఉండడము స్పష్టంగా ఉంది.

## III. ప్రక్రియ

A. ఈ గ్రంధము అంత్యకాల సాహిత్యానికి ఒక ఉదాహరణగా ఉంది:

1. 1-8 అధ్యాయాలు ప్రాధమికంగా గద్యకావ్యాలు.
2. 9-14 అధ్యాయాలు ప్రాధమికంగా పద్యకావ్యాలు.

B. ఈ సాహిత్య ప్రక్రియ యూదుల ప్రత్యేకము. తరచూ ఇది దేవుడు కాలమును తన ఆధీనంలో ఉంచుకొని ఉండి, తన ప్రజలకు విడుదల కలుగజేస్తాడు అనే నిశ్చయాన్ని ఉద్రిక్తాపూరిత కాలములలో తెలియజేయడానికి ఉపయోగింపబడింది.

C. ఇది క్రింది విధంగా సూచించబడింది:

1. దేవుని విశ్వవ్యాప్తక సర్వశక్తిమంతమును ఒక బలమైన భావము,
2. ఈ యుగములో మంచి చెడుల మధ్య ఉన్న ఘర్షణ,
3. రహస్య సాంకేతిక పదప్రయోగము,
4. రంగుల ప్రయోగము,
5. సంఖ్యల ప్రయోగము,

6. జంతువుల ప్రయోగము, కొన్ని సందర్భాలలో జంతువులు/మానవుల ప్రయోగము,
7. దేవుడు తన బయలుపాటును సహజంగా దూతగణాల మధ్యవర్తిత్వంతో స్వప్నాలు లేక దర్శనాల ద్వారా తెలియజేసేవాడు.
8. ముఖ్యంగా భౌష్యత్తు మీద గురి ఉంచబడింది.

D. మరికొన్ని ఉదాహరణలు ఏవంటే:
1. పాత నిబంధన
   a. దానియేలు 7-12
   b. యెహెజ్కేలు 37-48 (?)
2. క్రొత్త నిబంధన
   a. మత్తయి 24, మార్కు 13, లూకా 21, 2 థెస్స. 2
   b. ప్రకటన గ్రంధము
3. గురుశాస్త్రము కానిది
   a. 1 ఈనోకు
   b. VI ఎజ్రా (ఎజ్డ్రాస్)
   c. II బారంచ్

E. Jerome జెకర్యా గ్రంధాన్ని పా.ని. లోని అతి నిగూఢమైన గ్రంధముగా పిలిచాడు. అయినప్పటికిని ఇది క్రొ. ని. లో విరివిగా సూచించబడింది:
1. ప్రకటన గ్రంధములోని 1-8 అధ్యాయాలు.
2. సువార్తలలోని 9-14 అధ్యాయాలు.

F. ఈ దర్శనాలను విశ్లేషించడం కష్టము అయితే చారిత్రిక వాతావరణాన్ని మనము మనసులో ఉంచుకొనిన యెడల అవి పూర్వ-నిర్గమ యెరూషలేము దేవాలయము యొక్క పునర్నిర్మాణమునకు సంబంధిచినవిగా ఉన్నాయి. అవి ఒక క్రొత్త దినము మరియు రాబోవు మెస్సయ మీద గురి ఉంచి ఉన్నాయి.

## IV. గ్రంధకర్త

A. జెకర్యా హెబ్రీలో అతి సహజమైన పేరు. ఇది రెండు విధాలుగా పలుకబడుతుంది: జెకర్యా లేక జెకర్యా. పా.ని.లో 27 మంది "e" తో మరియు 2 "a" తో పలుకబడుతున్నారు.

B. 1:1 వచనాలు ఈయన ఒక యాజకుడు అని తెలుపుతున్నది (చూ. ఎజ్రా 5:1; 6:14; నెహెమ్యా 12:4, 16). 1:1 లో చెప్పబడిన బెరక్యా, ఎజ్రా 5:1 మరియు 6:14లో చెప్పబడక వదిలివేయబడ్డాడో సరిగా తెలియదు. ఇది హగ్గయి మరియు మలాకీ మరియు వీలైతే ఓబద్యా, యావేలుల వలె జెకర్యా ఒక పూర్వ-నిర్గమమ ప్రవక్తగా ఉన్నట్లు చెపుతున్నది.

C. చాలామంది ఆధునిక పండితులు జెకర్యా యొక్క ఏకీకరణను నిరాకరిస్తున్నారు. ఇలా ఎందుకంటే 1-8 అధ్యాయలు 9-14 అధ్యాయాలతో పోల్చిచూస్తే చాలా భిన్నంగా ఉన్నాయి. 1-8 అధ్యాయాలలో ప్రవక్త పేరు మరియు చారిత్రిక తారీఖులు ఇవ్వబడ్డాయి. వాతావరణము చూస్తే స్పష్టంగా పూర్వ-నిర్గమము వలె ఉంది. ఈ భాగము విస్తృతంగా ప్రకటన గ్రంధములో యోహాను చేత సూచించబడింది. అయితే, 9-14 అధ్యాయాల తారీఖులు ఇవ్వబడలేదు. ఇక్కడ ప్రవక్త పేరు ప్రస్తావించబడలేదు. చారిత్రాత్మక వాతావరణం అంత్యకాలము వలె ఉంది. ఈ భాగము ఎక్కువుగా సువార్తలలో సూచించబడింది.

మత్తయి 27:9 లో యేసు జెకర్యా 11:1-13 వచనాలను జెకర్యాకు ఆపాదించాడు. 9-14 వ. అధ్యాయాలు జెకర్యా వ్రాయలేదు అని చెప్పడానికి ఇదే ప్రారంభం. ఏదిఏమైనా, Dead Sea Scrolls లలో జెకర్యా గ్రంధమంతా ఒకటే లాగానే ఉన్నాయి. ఏకత్వాన్ని చూపించడానికి అంతర్గతంగా అనేక అంశాలు ఉన్నాయి:

1. "రెండు" సంఖ్య యొక్క ప్రయోగము - 4:3; 5:9; 6:1; 11:7; 13:8,
2. సంబోధన విభక్తి యొక్క ప్రయోగము - 2:7,10; 3:2,8; 4:7; 9:9,13; 11:1-2; 13:7,
3. జెకర్యాకు ప్రత్యేకమైన "విడిన తరువాత ఎవరును సంచరించకుండునట్లు" అనే వచన ప్రయోగము – 7:14; 9:8,
4. పలుమార్లు ప్రయోగింపబడిన పదము "యెహోవా సెలవియ్యగా" – 16 సార్లు ఉపయోగింపబడింది,
5. "నివసించుటకు" అనే పదానికి ఒక *qal* నిర్మాణము – 2:8; 7:7; 12:6; 14:10.

(ఇవి R.K. Harrison యొక్క *Introduction to the Old Testament* [ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్], పే.954 నుండి తీసికొనబడ్డాయి).

D. జెకర్యా చారిత్రిక మరియు భౌష్యత్తు భాగాలతో చేయబడింది అనే వాస్తవానికి ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు. ఈ విధానం మనకు ఇంతకు మునుపు కూడా వచ్చింది:

1. యెషయా 1-39 మరియు 40:66
2. యెహెజ్కేలు 1-29 మరియు 30-48
3. దానియేలు 1-6 మరియు 7-12

E. 421 పేజీలో Andrew Hill మరియు John Walton యొక్క ఒక క్రొత్త పా. ని. పరిచయం రెండు భాగాలు కూడా ఒక చియాస్మి యొక్క శీర్షికలో సంగ్రహించబడ్డాయి అని పేర్కొన్నారు.

## V. కాలము

A. జెకర్యా తన పరిచర్యను దర్యావేషు I (క్రీ. పూ. 522-486) పరిపాలనలో రెండువ సంవత్సరం 8వ. నెలలో ప్రారంభించాడని 1:1 వచనము తెలుపుతున్నది. చాలామంది పండితులు ఇది కాంబిసస్ II (530-522) తరువాత పారజీక రాజ్యాన్ని కోరేషు II కుమారుడు దర్యావేషు I హిట్రాపెస్ చేజికించుకొన్నాడని, క్రీ. పూ. 522 లో మరణించాడని నొక్కిచెపుతున్నారు. పారసీక సైన్యానికి దర్యావేషు సైన్యాధిపతిగా ఉండేవాడు.

B. ఇది ఈ గ్రంధము వ్రాయబడిన కాలాన్ని క్రీ. పూ. 519 లేక 520గా చేస్తున్నది (హగ్గయికి రెండు నెలల తరువాత). ఈయన దాదాపు రెండు సంవత్సరాలు బోధించాడు (చూ. 1:1, 7; 7:1).

VI. చారిత్రిక వాతావరణము

VII. సాహిత్యభాగాలు (R.K. Harrison యొక్క *Introduction to the Old Testament* [ఇంట్రోడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్], పే.950 నుండి తీసికొనబడ్డాయి).

A. ఇవ్వబడిన ప్రవచన కాలాలు, 1-8 అధ్యాయాలు

1. పరిచయము మరియు పశ్చాత్తాప పడడానికి పిలుపు, 1:1-6
2. యెరూషలేము దేవాలము యొక్క పునర్నిర్మాణమునకు సంబంధించిన ఎనిమిది దర్శనాలు, 1:7-6:15
    a. నలుగురు గుఱ్ఱపురౌతులు; దైవ పునరుద్ధరణకు వాగ్దానము, 1:7-17
    b. నాలుగు నాశనపు కొమ్ములు, నలుగురు కంసాలులు, 1:18-21 (2:1-4 హెబ్రీ)
    c. కొలవ వీలుకాని యెరూషలేము యొక్క గొప్పతనము, 2:1-13 (2:5-7 హెబ్రీ)
    d. యెహోషువా యొక్క శుద్ధీకరణము, తనకు ఒక దైవోక్తి, 3:1-10
    e. ఏడు దీపాలు గల దీపపుస్థంభము, 4:1-14
    f. పెద్ద, ఎగిరిపోతున్న పుస్తకము, 5:1-4
    g. కొలతూములోని స్త్రీ బబులోనుకు తీసిపేయబడుట, 5:5-11
    h. భూమి మీదికి నాలుగు గుఱ్ఱముల రథము ప్రయాణించుట, 6:1-8
3. చారిత్రిక భాగము: మెస్సయాకు యెహోషువా ఒక సూచన వలె, 6:9-15.
4. ఉపవాసమును గురించి జెకర్యా విచారించి తెలిసికొనుట, 7:1-8:23.

B. కాలము చెప్పబడని ప్రవచనాలు, 9-14

1. అన్య విరోధుల యొక్క శిక్షావిధి; రాబోవు సమాధానాధిపతైన రాజు, 9:1-17
2. దైవ నాయకుని ద్వారా పిలువబడిన గొఱ్ఱెలమందను పోగుచేయుట, 10:1-12
3. మంచి మరియు చెడు గొఱ్ఱెల కాపరులు; గొఱ్ఱెలమంద యొక్క శ్రమలు, 11:1-17
4. అంత్యకాల దేవోక్తులు, 12:1-13:6
5. దేవుని రాజ్యము యొక్క శుద్ధీకరణ తీర్పు, 13:7-14:21

VIII. ప్రధాన సత్యాలు

A. ఈ గ్రంథము యొక్క ప్రధాన ఉద్దేశ్యము తిరిగి వచ్చిన యూదులను తిరిగి దేవాలయమును నిర్మించుటకు ప్రోత్సాహమును ఇచ్చుట. ఇది షేష్బజ్జారుతో ప్రారంభించబడింది, ఎజ్రా 1:8; 5:16, అయితే జెరుబ్బాబెలు పరిపాలనలో ఇది కొనసాగింపబడలేదు. అనేక సంవత్సరాలు దేవాలయము నిర్లక్షింపబడింది. హగ్గయి దీనికి కారనం ప్రజల యొక్క ఉదాసీనత అని చెపుతుండగా, ఎజ్రా పొరుగు దేశాలు ప్రత్యేకించి సమరియా యొక్క రాజకీయ ఎత్తుగడలు దీనికి కారణం అని చెపుతున్నాడు.

B. ఈ గ్రంథము చాలా వరకు మెస్సకు సంబంధించినది. యేసు జీవితాన్ని గురించిన అనేక ప్రవచనాలు 9-14 అధ్యాయాల నుండి వచ్చినాయి:

1. దీనుడనై నీ రాజు గాడిద పిల్లను ఎక్కి వచ్చుచున్నాడు, 9:9
2. ఆ ముప్పది తులముల వెండిని తీసికొని యెహోవా మందిరములో కుమ్మరికి పారవేసితిని, 11:13,
3. దావీదు వంశము నుండి వచ్చునని ఉద్ఘాటించబడింది, 12:4-9
4. "వారు తాము పొడిచిన నామీద దృష్టియుంచి..." 12:10.

C. 2:11; 8:20-23; 14:9,16 వచనాలలో దేవుని యొక్క సార్వత్రిక ప్రేమ మరియు పరిపాలనను చూడగలం. అయితే 9-14 అధ్యాయాలలో ప్రజలందరి సార్వత్రిక తిరుగుబాటు నొక్కి చెప్పబడింది, 12:3 14:2 (కీర్త. 2).

## IX. క్లుప్తముగా నిర్వచింపతగ్గ పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనములు

1. తిరిగి వచ్చుట, 1:3 (NASB & NIV)
2. "నేను యెరూషలేము విషయములోను సీయోనువిషయములోను అధికాసక్తి కలిగియున్నాను," 1:14 (NASB & NIV)
3. "యెరూషలేముమీద శిల్పకారులు నూలు సాగ లాగుదురు", 1:16 (NASB & NIV)
4. నాలుగు కొమ్ములు, 1:18-21 (NASB & NIV)
5. "నేను దానిచుట్టు అగ్ని ప్రాకారముగా ఉందును," 2:5 (NIV, "నేనే స్వయాన్న దీని చుట్టు అగ్ని ప్రాకారముగా ఉందును")
6. "తన కనుగుడ్డు," 2:8 (NASB & NIV)
7. "యెహోషువ మలిన వస్త్రములు ధరించినవాడై," 3:3 (NASB & NIV)
8. ఎగిరే పుస్తకము, 5:1 (NASB & NIV)
9. గృహదేవతలు, 10:2 (NIV, "విగ్రహాలు")
10. రెండు కఱ్ఱలు: "సౌందర్యమనునట్టియు బంధకమనునట్టియు" 11:7, 14 (NASB & NIV)
11. యెరూషలేమును పాత్రగా...ఒక బలమైన రాయిగా చేతును," 12:2-3 (NIV, "కదిలింపబడని రాయి")
12. "జీవజలములు యెరూషలేములోనుండి పారి," 14:8 (NASB & NIV)

B. క్లుప్తముగా గుర్తింపతగ్గ వ్యక్తులు

1. బెరక్యా, 1:1,7
2. యెహోవా దూత, 1:11, 3:1
3. సాతాను, 3:1-2
4. చిగురు, 3:8; 6:12
5. "ఇద్దరు అభిషిక్తులు," 4:14
6. హదదిమ్మోను, 12:11 (NIV, "హదాదు రిమ్మోను")


## X. దేశపటముల ప్రదేశములు


1. సీయోను, 1:14

2. షీనారు, 5:11 (NIV, "బబులోను")
3. బేతేలు
4. హమాతు, 9:2
5. మెగిద్దో మైదానములు, 12:11
6. ఒలీవ కొండ, 14:4

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. జెకర్యా ఎలా హగ్గయికి సంబంధించినవాడై ఉన్నాడు?
2. 1:7-6:8 దర్శనాలు ఎలా ఒకదానికి మరొకటి సంబంధించి ఉన్నాయి?
3. గ్రంధములో మెస్సయకు ఇవ్వబడిన పేర్లను పట్టిక చేయండి.
4. 4వ. అధ్యాయంలోని రెండు ఒలీవ చెట్లు ఎవరు?
5. 7-8 అధ్యాయాలలో ఎన్ని ఉపవాసదినములు చెప్పబడ్డాయి?
6. 9-14 అధ్యాయాలలో క్రీస్తు జీవితానికి సంబంధించిన ప్రవచనాలను పట్టిక చేయండి.


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0 10 20 30 40
మైళ్ళ కొలత

# మలాకీ గ్రంధానికి పరిచయం

## I. గ్రంధము యొక్క పేరు

A. ఈ గ్రంధానికి ప్రవక్త యొక్క పేరు పెట్టబడింది.

B. ఈయన పేరుకు "వార్తావహుడు" అని అర్ధం.

1. ఇది "నా సందేశకుడు," అనే బిరుదు కావచ్చు, 3:1
2. ఇది "నా దూత" కావచ్చు.
3. ఇది ఒక సర్వనామము కావచ్చు.

## II. కననైజేషను

A. ఈ గ్రంధము ''పిమ్మటి ప్రవక్తలు'' లోని ఒక భాగము (ప్రసంగి 49:10).

B. ఇది చిన్న ప్రవక్తల సమ్మేళమైన ''ప్రండ్రెండుగురు'' లోని ఒకటి (Baba Bathra 14b):

1. యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు వలె ఇవి ఒక గ్రంధమపు చుట్టలో సరిపోయాయి.
2. ప్రండ్రెండు తెగలలను సూచిస్తున్నాయి లేక సంస్థ యొక్క ఒక సూచనప్రాయమైన సంఖ్యగా ఉంది.
3. గ్రంధముల యొక్క కాలక్రమము యొక్క పరంపరల దృష్టిని ప్రతిబింబిస్తున్నది.

C. ''పండ్రెండుగురు'' లేక చిన్న ప్రవక్తల క్రమము చాలామంది పండితుల ద్వారా ఒక కాలక్రమ వరుసకు కలపబడ్డాయి. మలాకీ గ్రంధము చివరి చిన్న ప్రవక్త గ్రంధమై ఉంది.

## III. సాహిత్యప్రక్రియ

A. ఇది సత్యాన్ని తెలియజేయుటకు నిందాస్తుతి పదజాలాన్ని ఉపయోగించింది. ఇది ఒక ప్రశ్నా జవాబు నిర్మాణములో ఉంది. ఒక సత్యము చెప్పబడుతుంది తరువాత ఒక ఆక్షేపికుడు ఒక ప్రశ్న అడుగుతాడు లేక ఒక విశ్లేషణ చేస్తాడు దానికి వక్త సమాధమిస్తాడు.

B. మలాకీ "హెబ్రీ సోక్రటీసు" గా పిలువబడ్డాడు.

C. సత్యాన్ని చెప్పడానికి పౌలు, యాకోబు ఇద్దరూ ఇదే పద్ధతిని అవలంభించారు.

D. ఈ నిర్మాణము, "...అని మీరందురు" లో మీరు చూడగలరు, 1:2, 6 (రెండుసార్లు), 12, 13; 2:14, 17 (రెండుసార్లు); 3:7, 8, 13, 14.

E. ఇది హెబ్రీ పద్యకావ్యము కాదు.

## IV. గ్రంధకర్తృత్వము

A. 1:1 వచనములో ఉపయోగింపబడిన హెబ్రీ పదం "*malachi*" కి అర్థం “దూత” లేక “సందేశకుడు.”

1. చాలా మంది దీనిని ఒక నామవాచకముగా తీసికొంటారు.
2. LXX దీనిని ఒక బిరుదుగా తీసికొంది (చూ. 3:1)
3. Origen ఇది ఒక దూతకు సూచించబడిందని భావించాడు.

B. తల్మాడు (Mecillah 15a) అయితే ఈ గ్రంధాన్ని మొర్దెకై వ్రాశాడని చెప్పింది.

C. యోనాతాను యొక్క అరామికు తర్గమ్ ఇది ఎజ్రాకు ఇవ్వబడిన బిరుదు అని తెలియజేసింది. వాఖ్యానం ఈ క్రింది వారిని అనుసరించింది: Jerome, Rashi మరియు Calvin.

D. *Antiquities of the Jews* లో Josephus, 11:4-5 పూర్వ్ర-నిర్గమములోని వ్యక్తులందరిని ప్రస్తావించింది కాని మలాకీని ప్రస్తావించలేదని అన్నాడు.

E. క్రొ. ని. లో ఈ గ్రంధము నుండి తీసికొనిన ఏ ఉదాహరణలో కాని ఈయన పేరు చెప్పబడలేదు.

F. II ఎజ్డ్రాస్ హగ్గయి, జకర్యా, మలాకీలను పూర్వ్ర-నిర్గమ ప్రవక్తలుగా పట్టిక చేసింది.

G. ఏ ఇతర ప్రవచన గ్రంధము కాని గ్రంధకర్తను చెప్పకుండా లేదు కనుక మలాకీ అనేది ఒక నామవాచకమై ఉంటుంది. గుర్తించుకోండి, గ్రంధకర్తృత్వము అనేది ఆత్మప్రేరణను ఏమాత్రము ప్రభావితము చెయ్యదు.

## V. కాలము

A. నెహెమ్యా మరియు మలాకీల యొక్క చారిత్రాత్మక వృత్తాంతాల మధ్య గొప్ప పోలిక ఉంది:

1. పదవవంతు కానుకల మీద ఉద్రిక్తిత, మలాకీ 3:8; నెహెమ్యా 10:32-39,
2. పేదలు అణగద్రొక్కబడుతున్నారు, మలాకీ 3:5; నెహెమ్యా 5:1-5,
3. మతాంతర వివాహాలు, మలాకీ 2:10,11; నెహెమ్యా 13:1-3, 23-24 (ఎజ్రా 9:1-2).

B. అత్యంత మంచి ఎన్నిక అర్త హషస్త I ఆస్థానము నుండి నెహెమ్యా తిరిగి వచ్చిన తరువాత క్రీ. పూ. 450-430 ల మధ్య ఉన్నట్లుంది, నెహెమ్యా 13:6.

## VI. హెబ్రీయులకు మరియు ఏదోములకు మధ్య ఉన్న చారిత్రాత్మక సంబంధము, 1:2-5

A. బంధువులుగా ఒకరినొకరు గౌరవించుకోవాలని వారు చెప్పబడ్డారు:

1. సంఖ్యాకాండము 20:14
2. ద్వితీయోపదేశ కాండము 2:4-6

B. వాటితో వీటికి అనేక విభేదాలు ఉన్నాయి:

1. సంఖ్యాకాండము 20:14-21
2. న్యాయాధిపతులు 11:16సగం
3. 1 సమూయేలు 14:47-48

C. వారి మీద ఉన్న ప్రవచనములు:

1. సంఖ్యాకాండము 24:18
2. యెషయా 34:5సగం; 63:1సగం
3. యిర్మీయా 49:7సగం
4. విలాపవాక్యము 4:21-22
5. యెహెజ్కేలు 26:12సగం; 35:13 సగం; 36:2-6
6. ఆమోసు 1:11-12

## VII. సాహిత్యభాగాలు

A. మలాకీ యొక్క బాహ్యరేఖ తన ఆరు వివాదాలు లేక నిందాస్తుతి పదజాలమును అనుసరిస్తున్నది. మలాకీ దేవుని తరుపున మాట్లాడాడు ప్రజలు సమాధనమిస్తారు, మలాకీ మళ్ళీ దేవుని తరుపున మాట్లాడాడు.

B. సంక్షిప్త బాహ్యరేఖ

1. తిరిగి వచ్చిన యూదుల పట్ల దేవుని ప్రేమ, 1:2-5
2. యాజకులను దేవుడు ఖండించుట, 1:6-2:9
3. పరిత్యాగము మరియు మతాంతర వివాహాలను దేవుడు ఖండించుట, 2:10-16
4. వారి చెడు వైఖిరిని దేవుడు ఖండించుట (న్యాయవంతుడైన దేవుడు ఎక్కడున్నాడు?), 2:17-3:6
5. దేవాలయానికి వారి మద్దత్తును దేవుడు ఖండించుట, 3:7-12
6. వారి చెడు ప్రవర్తనను దేవుడు ఖండించుట (దేవుని సేవించుట వ్యర్థము!), 3:13-4:3
7. చివరి హెచ్చరిక మరియు వాగ్దానం, 4:4-6

## VIII. ప్రధాన సత్యాలు

A. మలాకీ తిరిగి వచ్చిన యూదుల యొక్క ఉదాసీనత మరియు అయోమయ స్థితియొక్క పాపములను వ్రాశాడు.

B. ఈ గ్రంథములో అనేక విశ్వజనీనత ఉన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. లోకాన్ని రక్షించడానికి దేవుడు ఇశ్రాయేలీయులను ఉపయోగించుకొన్నాడు, 1:5, 11, 14; 3:12.

C. దేవుని ప్రజల ఆయన స్వభావ లక్షణాలను అభ్యంతరపరచుచున్నారు:

1. 2:17 – దేవుడు న్యాయముగా వ్యవహరించుట లేదు.
2. 3:6 – ఇశ్రాయేలీయులు ఇంకా ఉనికి కలిగి ఉండడానికి దేవుని యొక్క మారని స్వభావం కారణం.
3. 3:14 – దేవుని సేవించుట వ్యర్థము.

D. ఈ గ్రంథములో మెస్సయకు సంబంధించిన నిరీక్షణ ఉంది, 3:1; 4:5.

## IX. క్లుప్తముగా నిర్వచించతగ్గ పదాలు మరియు/లేక వచనాలు మరియు వ్యక్తులు

A. పదములు మరియు/లేక వచనములు

1. దేవోక్తి, 1:1 (NASB & NIV)
2. "...అని మీరందురు" 1:2 (NIV, "...అని మీరడుగుదురు")
3. "కుంటిదానినైనను మరియు రోగము గలదానినైనను మీరు తీసికొని వచ్చి," 1:8 (NIV, "కంటి లేక రోగముగల జంతువులు")
4. "అయ్యో, యెంత ప్రయాసమని చెప్పి ఆ బల్లను తృణీకరించుచున్నారు," 1:13 (NIV, దీనిని తీరస్కారముతో త్రోసిపుచ్చుతున్నారు")
5. "మీ సంతానమును చెరిపివేతును," 2:3 (NIV, మీ వంశమును చెరిపివేతును")
6. "అన్యదేవత పిల్లలను పెండ్లిచేసికొనిరి," 2:1 (NASB & NIV)
7. "మీరు వెదకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును" 3:1 (NASB & NIV)
8. "జ్ఞాపకార్థ గ్రంథము," 3:16 (NIV, "జ్ఞాపకార్థపు వ్రాత చుట్ట")
9. "మీకు నీతి సూర్యుడు ఉదయించును; అతని రెక్కలు ఆరోగ్యము కలుగజేయును," 4:2 (NASB & NIV)

B. వ్యక్తులు

1. ఏశావు, 1:2-3
2. యాకోబు, 1:2
3. లేవీ, 2:4
4. నోదెచెప్పువారు, 3:5
5. పరదేశులు, 3:5
6. ప్రవక్తైన ఏలీయా, 4:5

## X. దేశపట ప్రదేశాలు

1. ఏదోము, 1:4
2. యూదా, 2:11
3. ఇశ్రాయేలు, 2:11
4. హోరేబు, 4:4

## XI. విద్యార్థి తర్కణ ప్రశ్నలు

1. మలాకీ ఎలా నిర్మాణమై ఉంది?

2. 1:2 వచనములో ఏశావు ఎందుకు చెప్పబడ్డాడు?

3. యాజకులు మరియు ప్రజలు ఎలా యెహోవా పట్ల అమర్యాదను ప్రదర్శించారు?

4. 2:2; 3:9లోని శాపము లేఖనాలలో ఎక్కడ నుండి వచ్చింది? ఇందులో ఏమి ఇమిడి ఉంది?


5. పరిత్యాగ పత్రికలను దేవుడు అసహ్యించుకొంటాడని ఎందుకు చెప్పాడు? 2:16

6. దేవాలయములోనికి మెస్సయ ఎలా అకస్మాత్తుగా వస్తాడు?

7. 3:6 వచనము ఎందుకు ప్రాముఖ్యమై ఉంది?

8. పదవభాగమునకు దేవుడు సంపద ఇస్తానని వాగ్దానం చేశాడా?

9. యేసు కంటె ఏలీయా ముందుగా వస్తాడా?


ప్రాచీన సమీప
తూర్పుప్రాంతాలు
N
W
E
S


పాలస్తీన
0
10
20
30
40
మైళ్ళ కొలత